శ్రీ

శ్రీరామాయనమః

శూద్రకమలాకరము

అనుశూద్రధర్మతత్త్వము

శ్రీమహేంద్రాద్రిచక్రచూడామణిమహోదధీశనవలక్షధనుర్ధరేంద్రకళింగాధిపతి
మన్నెసుల్తాన్మీర్జారాజాబహదూరిత్యాద్యనేకబిరుదావళీ విరాజమానులును-
హిజ్-హైనస్-ది- మహారాజా ఆఫ్
విజయనగరం - కె - సీ - ఐ - ఇ - వారునగు

శ్రీమద్రాజాధిరాజమహారాజ
శ్రీమదానందగజపతిమహారాజులుంగారి

ఆజ్ఞచొప్పున సర్వజనసాధారణముగ శూద్రధర్మరహస్యమెల్లవారికి
దెల్లంబగునట్లు
తన్మహారాజ సంస్థానాస్థానస్థిత పండితవర్యులగు
బ్రహ్మశ్రీ కొల్లూరి, కామశాస్త్రులవారిచే
సంపూర్ణముగ దెనుగింపబడి
చెదలవాడ, సుందరరామశాస్త్రులవారిచే బరిష్కరింపబడి

శాలివాహనశకాబ్దంబులు ౧౮౦౯ వదగు సర్వజిద్వత్సరమాఘ
కృష్ణసప్తమీస్థిరవాసరంబున

ఆదిసరస్వతీనిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపంబడి
ప్రకటింపంబడియె.

మంగళమస్తు.

చెన్నపురి.

శ్రీరస్తు.

ఉపోద్ఘాతము.

విద్వజ్జనులారా యాంధ్రధర్మసింధుసారము ముఖపత్రములో సిద్ధాంతపరచినరీతిని జగదుద్ధారమునకై యవతరించినశ్రుతి స్మృతులకు బక్షపాతదోషములేకుండుటస్వాభావికమై యుండకతీరదు మరియు "నాలోడ్య సర్వశాస్త్రాణి విచార్యచపునఃపునః । పరోపకారఃపుణ్యాయ పాపాయపరపీడనం॥" అనుభారతవచనమందు స్వారసికార్థముచే బహుజనోపకారము కృతార్థతనిచ్చునని సిద్ధించినది - అందులోక్షణికమైన యీజన్మమందుమాత్రమే యుపయోగించు ధనాద్యుపకారములకంటె జన్మాంతరములందుసహితముశ్రేయస్కరమగుజ్ఞానోపకారము ప్రశస్తమని స్పష్టముగ దెలియవచ్చుచున్నది - ఇట్లుండినను ప్రాచీన నిబంధనకారులందరుస్త్రీశూద్రులకంటెలెక్కకు మిక్కిలి యుందక్కవైనద్విజులధర్మములుమాత్రము ప్రధానముగనుద్దేశించి నడచిరి-సరియేకదా - కొందరు మీదుమిగిలి "నశూద్రాయమతిందద్యాత్॥" అనువచనమునకు దాత్పర్యార్థముదెలుసుకొనంజాలక నిందింపనుసాగిరి - అనియాలోచించికరుణించి శ్రీకమలాకరభట్టాచార్యుడు శూద్రధర్మతత్వమును బ్రధానముగ నుద్దేశించి యీగ్రంథము రచించి నిందించువారిముఖముల వంచెను - అయిన నట్టి శూద్ర ధర్మతత్వము సంస్కృతభాషావగుంఠనముచే గూఢమైకుంతి దాచిన కర్ణోత్పత్తివలెనుపయోగింపకుండెను- ఇట్లనన్యగతికమైన జగమునుద్ధరించుటకై సర్వసాధారణమైనస్పష్టభాషతోదానిందెనుగించుటకు నుత్సహించి శ్రీమద్విజయనగరసంస్థాననిరతిశయోదయప్రతిష్ఠాపననిష్ఠాగరిష్ఠులును వసిష్ఠగోత్రపవిత్రీకరణధురీణవర చరిత్రులు నప్రతిమప్రతిభానికషకషితసర్వశాస్త్ర సిద్ధాంత విశేషులును శ్రీపూషవాడ్వంశ పయఃపారావారరాకాసుధాకరులును శ్రీమహేంద్రాద్రి చక్రచూడామణి మహోదధీశ నవలక్ష ధనుర్ధరేంద్ర కళింగాధిపతి మన్నెసుల్తాన్ మీర్జా బహదూర్ ఇత్యాది నానాబిరుదమండలమండితులును- హిజ్- హైనెస్- ది-హానరేబిల్ మహారాజా-ఆఫ్-విజయనగరం-కే-సి-ఐ-ఇ-వారునగు శ్రీమదానందగజపతిమహారాజచంద్రులారంభించియు నింతకుమున్నె మిస్టర్-మిల్దొరగారుచేసిన యాంగ్లేయ తర్కశాస్త్రమును దాము దెనుగించుటకు బూనియున్నందుననవకాశమునిదయచేయించి

న దత్సంస్థానసభామాన్య మానుడగు కొల్లూరికామశాస్త్రిచే సంపూర్ణముగఁ దెనుగింపఁబడిన యీశూద్రధర్మతత్త్వమైన శూద్రకమలాకరము లోకమునందాచంద్రతారకముగ వారి యుద్దేశముఫలింపఁజేయుచు సర్వోపకారకమై వెలుంగు గాక.

క్షమయుఁ సత్యము సాహసంబుదయయుఁ గాంభీర్యముఁ
ధైర్యముఁ శమముఁ జ్ఞానమునూనముఁ సమత్వమై
శ్వర్యాదులెల్లఁ సమగ్రముగాఁగఁ దనసుం
డిలోకమున కెక్కుఁ లెస్సవ్యత్యస్తయ
త్నమవద్యంబ యటన్న నీతిగతు
లానందేంద్రనికేతగుఁ.

శూద్రకమలాకరము, విషయసూచిక.

పుటసంఖ్య.	విషయములు
౧	మంగళాచరణము,
,,	చాతుర్వర్ణ్యోత్పత్తి విచారము
౩	వేదాధికారి విచారము
౪	ఉపనయనాధికారివిచారము
౫	కర్మాధికారి నిర్ణయము
౬	శూద్రులువేదము వినగూడదనుట
౭	విప్రద్వారముగ సచ్ఛూద్రులుస్మృత్యాదులు వినవచ్చుననుట
౮	విరక్తులగుస్త్రీశూద్రులకు పురాణశ్రవణమందధికారము కలదనుట
౯	శూద్రులుబ్రాహ్మణ ముఖముగబురాణాదులంజదివించి వినవచ్చుననియు అందువేదమంత్రములుచ్చరింప బడినను వానింగూడ వినవచ్చుననుట
౧౦	శ్రాద్ధాదులందును పురాణమంత్రములు విప్రుడుపఠింపగా శూద్రుడు వినవలెగాని పఠింపగూడదనుట
౧౧	బ్రాహ్మణుడుపురాణమంత్రములం బఠించుచుండగాయథావిధిగానుక్తంబులగు నన్నికర్మంబులం జేయవచ్చుననుట
,,	శూద్రులు నమస్కారమంత్రముచేతనే కర్మములుజేయవలెననుట
౧౨	శూద్రుడు నమస్కారమంత్రముచేత పంచయజ్ఞములంజేయవలయుగాని విడువ గూడదనుట
౧౪	శూద్రులకు పురాణశ్రవణమందధికారముగలదనుట
౧౭	శూద్రుడుచేయు పూర్తాది కర్మలందుద్విజుడు పురాణమంత్రమునే యుచ్చరించ వలెననుట
	శూద్రునికి కర్మాధికారము గలదనుట.
౧౮	స్త్రీశూద్రాదులకు రామాదిమంత్రములం దధికారము గలదనుట
౧౯	శివపంచాక్షర మంత్రవిషయవిచారము
౨౦	దీక్షావిషయము
,,	దేవస్థాపనప్రకారము
౨౧	దేవపూజాప్రకరణము
౨౨	విరక్తస్త్రీశూద్రులు నమశ్శబ్దాంతశివమంత్రముచే బూజింపవలయుననుట
౨౩	శూద్రులు తమకువిధింపబడనిపూజగాని స్పర్శయుక్తమగు పూజగాని చేయగూడదనుట

పుటసంఖ్య.	విషయములు
౨౪	స్త్రీశూద్రులు లింగములు సాలగ్రామములు స్పృశించి నష్టైన నిరయ పాత్రులగుదు రనుట
౨౫	ప్రతిమలందు సర్వదేవతలను సర్వవర్ణములవారు బూజింపవచ్చుననుట
”	శూద్రుడుస్వధర్మము నాచరింపుచు విష్ణుపూజచేయవచ్చును లేనిచో చేయగూడదనుట
౨౬	పార్థివలింగ పూజయందు నిట్లధికారము గలదనుట
”	శివపూజా విధానము
౨౭	స్త్రీశూద్రులకుజపహోమాదులులేకయేప్రాయశ్చిత్తమువిధింపవలెననుట
౨౮	స్త్రీశూద్రులకుహిరణ్యగర్భదానాదులయందధికారముగలదనుట
౨౯	ప్రాయశ్చిత్తమందు స్త్రీశూద్రులకుపంచగవ్య ప్రాశనముపైకల్పికమనుట
౩౨	స్త్రీశూద్రులు విప్రద్వారముగ హోమము చేయించి పుత్రస్వీకారము చేసికొనవచ్చుననుట
౩౩	శూద్రులకునుగర్భాధానాదిసంస్కారములు గావలయుననుట
”	స్త్రీలకు వివాహముమాత్రము సమంత్రకమనుట
౩౫	శూద్రులకు గర్మచేయునపుడు గోత్రముతెలియనిచో కాశ్యపగోత్ర మనియుచ్చరింపవలె ననుట
౩౬	శూద్రుడు వాజసనేయ శాఖతో పాకయజ్ఞములం జేయవలెననుట
౩౭	శూద్రశ్రాద్ధనిర్ణయము
”	శూద్రులుఆమాన్నముచే శ్రాద్ధముచేసి బంధువులను బక్వాన్నముచే భుజింప జేయవలెననుట
౩౮	పిండదాన విధానము
”	అనుపనీత స్త్రీశూద్రాదులకు నుత్తరీయముచేతనె సవ్యాపసవ్యములు గ్రహింపవలెననుట
౪౨	తిలకధారణవిధి
”	శూద్రుడుశంఖచక్రాదిధారణములు జేయవలయుననుట
”	శూద్రునకు విహితధర్మములునిషిద్ధధర్మములును
౪౪	కలియందుశూద్రులుబ్రాహ్మణాదులను నిందించి నిరయపాత్రులగుదురనుట
౪౫	కలియందునుగొందరుస్వోక్త ధర్మములాచరించి కృతార్థులగుదురనుట
”	కలిధర్మప్రశంస
౪౬	శూద్రులు బ్రాహ్మణాది ద్విజులయందుభక్తియుక్తులై ఉక్తకర్మములాచరించుచుండిరేని ధన్యులగుదురనుట

పుటసంఖ్య.	విషయములు
౫౦	మోక్షముగోరుశూద్రుఁడు బ్రాహ్మణులనే సేవింపవలెననుట
,,	జీవనార్థము క్షత్రియవైశ్యులను సేవింపవచ్చుననుట
,,	ద్విజులు తమకు సేవకులగు శూద్రులనుబోషింపవలయుననుట
౫౨	శూద్రులకగు పుణ్యాహవాచనము మొదలగు సంస్కార ప్రయోగము
౫౭	నాందీశ్రాద్ధము
౬౦	గర్భాధానపుంసవనసీమంతములు
౬౧	జాతకర్మము
౬౨	షష్ఠీపూజావిధానము
౬౩	దత్తపుత్రపరిగ్రహవిధి
౬౪	సూతికాస్నానవిధి
,,	నామకరణము
౬౬	కర్ణవేధప్రకరణము
,,	నిష్క్రమణము
౬౭	ఉపవేశనము
౬౮	అన్నప్రాశనవిధానము
౬౯	అబ్దపూర్తి
౭౩	చూడాకర్మము
,,	విద్యారంభము
౭౪	ఛురికాబంధనము
౭౫	వివాహప్రకరణము
౮౮	ఆహ్నికప్రకరణప్రారంభము
౮౯	మూత్రపురీషోత్సర్జనక్రమము
౯౦	శౌచక్రమము
౯౧	ఆచమనదంతధావనవిధులు
౯౩	స్నానప్రకరణము
౯౫	తర్పణము
౧౦౪	దేవపూజాప్రకరణము
౧౧౩	వైశ్వదేవప్రకరణము
౧౧౮	అతిథిపూజాప్రకరణము
,,	నిత్యశ్రాద్ధవిధి
౧౧౯	మనుష్యయజ్ఞవిధానము
౧౨౧	భోజనప్రకరణము
౧౨౩	పార్వణశ్రాద్ధప్రయోగము
౧౩౧	ఆశౌచనిర్ణయము
,,	గర్భస్రావాశౌచము
౧౩౨	ప్రసవాశౌచము
౧౩౩	మృతాశౌచము
,,	బాలశూద్రమృతవిషయము
౧౪౦	అస్పృశ్యత్వవిచారము
౧౪౧	సమానోదకాద్యాశౌచవిషయము
౧౬౪	ఔర్ధ్వదైహికకర్మవిధానము
౧౭౯	ఏకాదశాహకృత్యము
౧౮౦	వృషోత్సర్జనము
౧౮౩	ఏకోద్దిష్టశ్రాద్ధప్రయోగము
౧౮౪	దానవిషయము
౧౮౬	ఉదకుంభశ్రాద్ధము
౧౮౭	సపిండీకరణవిధానము
౧౯౦	శూద్రధర్మములగువారివిచారము
౧౯౨	స్త్రీధర్మములు
౨౦౪	విధవాధర్మములు
౨౦౭	కుండగోళకులనిర్ణయము
,,	కుండగోళకధర్మములు
౨౧౦	షండవిచారము
౨౧౨	వ్రాత్యాదివిచారము
౨౧౩	సంకరజాతినిరూపణము

ఇట్లు, శూద్రకమలాకరమునందలి

ప్రధానవిషయసూచిక

ముగిసినది.

శ్రీ

శుభమస్తు, అవిఘ్నమస్తు.

ఓం నమః పరదేవతాయై శ్రీదుర్గాంబాయై.

శూద్రకమలాకరము, ప్రారంభము.

శ్రీరాజితదుర్గాంబా। ధీరవ్యాదానందగజపతిమహారాజ। ప్రేరణ
మున బహుజగదుప। కారము దెనుగింతు శూద్రకమలాకరముం॥

ఇపుడు గ్రంథకర్తయగు కమలాకర భట్టుడు శ్రుతిస్మృతుల యొక్క గూఢమైన సర్వసమతను బ్రకటించుచు నవరజాతుల నుద్ధరింపగ శూద్రాదిధర్మములనిర్ణయించు నీశూద్రకమలాకరమను గ్రంథము రచింపబూని నిర్విఘ్నపరిసమాప్తి కొరకును ప్రేప్సగలవారు ప్రవర్తించుటకును మంగలాచరణ పూర్వముగఁ బ్రతిజ్ఞ చేయుచున్నాడు- "శ్రీరామచంద్రుని దనతలిదండ్రులను నమస్కరించి రామకృష్ణపుత్రుఁడైన కమలాకరభట్టుడు శూద్రధర్మము నిరూపించు నీగ్రంథము జేయుచున్నాఁ"డని. అందు శూద్రత్వము విప్రత్వాదులవలె వివాహమాడిన సవర్ణ స్త్రీయందు బుట్టుటయేయని గ్రహించవలెను- ఈలక్షణము సృష్ట్యాదిని బుట్టినవానికిని విశ్వామిత్రాదులకును బట్టదు. అయినను వారికదృష్ట విశేషముచేగల్గిన శరీరమునొందుటయే విప్రత్వము. తక్కినవారికి మీదజెప్పినలక్షణము. ఇట్లు శూద్రునకును గావచ్చును. అనగా, సృష్టిప్రలయపరంపర యనాదియగుటవలనఁబూర్వపూర్వకర్మరూపమైన యదృష్టభేదమున బ్రహ్మక్షత్రవైశ్యశూద్రజాతులు సత్వరజస్తమఃప్రధానములై ప్రతిసృష్టియందునగును- అట్టిజాతులలోవివాహితమైన సవర్ణస్త్రీయందు భర్తకుబుట్టిన వాడెల్లనాయాజాతి వాఁడగునని సమన్వయము. కనుక, "జన్మనాజాయతే శూద్రః" యనునది శూద్రసమానత్వముజెప్పునని తాత్పర్యము. ఇందులకు ప్రమాణవచనములు "ధాతాయథాపూర్వమకల్పయత్। పద్భ్యాంశూద్రోఅజాయత। శూద్రోమనుష్యాణామశ్వఃపశూనాం" అని బహ్వృచతైత్తిరీయాదిశ్రుతులును- "ముఖబాహూరుపజ్జాతాస్తస్యవర్ణాయథాక్రమం।లోకానాంతువివృద్ధ్యర్థం ముఖబాహూరుపాదతః। బ్రాహ్మణంక్షత్రియం

వైశ్యంశూద్రంచనిరవర్తయత్ । బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాంచపరంతప । కర్మాణిప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః॥" అనుమనుభగవద్గీతాదిస్మృతులునని యెఱుంగునది. ఇట్లుశూద్రు లొకవర్ణముగానున్నప్పటికిని వారికిగర్మానధికారము నిషేధవచనముచేతను న్యాయముచేతనుం గానంబడుచున్నది. ఎట్లనిన, "పద్యుహవా ఏతచ్ఛ్మశానంయచ్ఛూద్రః" అనిశతపథబ్రాహ్మణము, అనగా శూద్రుడు, పద్భ్యాంయుజ్యతే=పద్యు, పాదములతోఁగూడిన, యనగామనుష్యాకారమైన, శ్మశానమే, యనగా, నట్టియపవిత్రుఁడగుటచేఁ గర్మాధికారములేదనిభావము. మరియు "తస్మాచ్ఛూద్రోఽయజ్ఞేనవక్ల్ప్తః। నహిదేవతా అన్వసృజ్యత" యని తైత్తిరీయశ్రుతి, అనగాశూద్రుడు దేవతలననుసరించి, యనగా, దేవకర్మములు చేయుటకుసృజింపఁబడలేదు, గనుక, యజ్ఞమందుగల్పింపఁబడడనగ, నధికారిగనిర్ణయింపబడలేదనియర్థము. ఇకన్యాయము, పూర్వమీమాంసయందాద్యాధికరణసిద్ధిలో రెండవదియునారవదియు. ఎట్లనిన, ఆద్యాధికరణమందు, "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అనియధ్యయనముకర్మార్థకమైన తవ్యప్రత్యయముశ్రుతమైనందునస్వాధ్యాయప్రయోజనమెయని దెలియఁబడుచున్నదిగనుక నక్షరగ్రహణార్థమగుట వలనను దృష్టార్థమే యగుటను నంతమాత్రముచే విధిసఫలమైనందునను విచారరూపార్థము దెచ్చు నావశ్యకతలేనందున మీమాంసాశాస్త్ర మారంభించనక్కఱలేదు కనుక "వేదమధీత్యస్నాయాత్" అనువిధిలోవిచారము జేయకుండగనే సమావర్తనము జేయవచ్చును, కాబట్టి యధ్యయనవిధిచేసిద్ధమగువిద్య లేనందున గ్రమవిధులచే విద్యావశ్యకత సూచింపఁబడినను ద్విజులకువలెశూద్రునకును బుస్తకపాఠముచే విద్యసంభవించును గనుకగర్మాధికారము వానికినుండ వచ్చునని పూర్వపక్షమునందు జెప్పఁబడినది. ఇందులకు సిద్ధాంతమైన యారవదానియందు, నధ్యయనమర్థజ్ఞానమునకు హేతువగుటచే దృష్టార్థముగనుక సామగానమునకు ఋగక్షరాభివ్యక్తిద్వారమున స్తోత్రార్థత్వము సంభవించినటుల నధ్యయనవిధికిని తవ్యప్రత్యయావగతమైన స్వాధ్యాయార్థత్వము ద్వారముగ నర్థజ్ఞానార్థమగుట యావశ్యకము కాబట్టివిచారములేక యట్టియర్థజ్ఞానము సంభవించనందున మీమాంసాశాస్త్రమారంభించకతప్పదు. అనునర్థము, "అథాతోధర్మజిజ్ఞాసా" యనుసూత్రమందలి అతశ్శబ్దమునకునధ్యయనవిధిదృష్టార్థమగుటవలననని వ్యాఖ్యఁజేయుటచే శాబరభాష్యమందును సూచింపఁబడినది. కాబట్టి, విచారములేకుండగ నధ్య

యనవిధి పూర్తిగానందున, "వేదమధీత్యస్నాయాత్" అనుస్మార్తస్నానమునకున
ధికారముసిద్ధించును. అట్లయినను ప్రకృతమేమయ్యెననిన, అట్టియధ్యయనవిధియు,
"ఉపనయీత । తమధ్యాపయీత । ఉపనీయగురుశ్శిష్యంమహావ్యాహృతి పూర్వ
కం । వేదమధ్యాపయేదేనం శౌచాచారాంశ్చశిక్షయేత్॥" అనిస్మృతియుండుట
చేతను నుపనయనము దృష్టార్థమగుటచేతను, నుపనీతులైనబ్రహ్మచారుల ను
ద్దేశించియె ప్రవర్తించినది. అట్టియుపనయనము, "ఆధానేసర్వశేషత్వాత్" అ
నిద్వితీయాధ్యాయమందలి న్యాయముచేత "వసంతేబ్రాహ్మణముపనయీతగ్రీష్మే
రాజన్యంశరదివైశ్యం" అనుశ్రుతులచేమూడువర్ణములకే విధింపఁబడినందున,
శూద్రునకదిసంభవింపదు. కాబట్టియజ్ఞాదివిధు లట్టియధ్యయనవిధిచేప్రాప్తమైన
విద్యగలత్రైవర్ణికులవిషయమై వినియోగించినందున విద్యనుదోపించు నావశ్యక
తలేకుండుటచేఁబుస్తకపాఠాదులచే విద్యనుసంపాదించు శూద్రునకుయజ్ఞాదిక
ర్మలందధికారముసిద్ధింపదని, పార్థసిద్ధాంతముప్రమాణమనుట. మరియేమనిన,
శ్రుత్యంతరమందు, "అష్టవర్షంబ్రాహ్మణముపనయీత తమధ్యాపయీత"యని
యధ్యాపనమందే యుపనీతుని గ్రహించుట యున్నదిగాని, యధ్యయనమం
దులేదు, అయిననుఅధ్యాపనము జీవికానిమిత్తమగుటచే "యాజయేత్" అనున
దివలెవిధికనర్హమగుటచేతను నాచార్యనిధర్మమగుటచేమాణవకుని సంస్కా
రముకాకుండుటనుండియు, "బ్రాహ్మణముపగచ్ఛేత్సోధీయీత" యనివిధికివిపరి
ణామముజేసుకొనియర్థముగ్రహింపవలెనని వివరణకారాదులుచెప్పిరి. స్వాధ్యా
యవిధివలెను, "చమసాధ్వర్యూన్వృణీత" యనువిధివలెను నుపయనసంస్కార్యుఁ
డైన వటునికిగూడదీనిచేతనే వినియోగముగనుకను నుపాదేయత్వ, మనగ్రవిధివిష
యత్వము, సంభవించునని పార్థసారథిరాణకాదులందురు. అందువసంతాదివాక్య
ములచే నుపనయనవిధిసిద్ధించినందున బ్రాహ్మణవిశిష్టమైనయుపనయనము నను
వదించియష్టవర్షాదికాలము నీశ్రుతివిధింపుచున్నది. అట్లైనను వాక్యభేదదోష
మురాదు ఉద్దేశ్యపూర్తికానందున విశిష్టమునుద్దేశించునపుడాదోషముగాదని హే
మాద్రిచెప్పినదివాస్తవము, విచారించినచోవినిగమకములేనందున శాఖాంతరమ
గుటచే రెండిటియందువిశిష్టవిధియేసిద్ధించును, కనుకనేపుంస్త్వముగూడ విధేయ
ముగావివక్షింపఁబడినది, అట్లుగానిచో, ననగానుపనయనమందు సంస్కార్యుఁ
డగుటచే, "గృహంసంమార్ష్టి" యనువిధియందుగ్రహమునకే కర్త్వమువలెపుం

స్త్వము వివక్షింపనియెడ, స్త్రీలకుగూడ నుపనయన ప్రాప్తియెట్లు వారింపఁబడును? ఇకతంత్రరత్నమందు, "తస్యాయావదుక్తమాశీర్బ్రహ్మచర్యం" అనుస్థలమున నష్టవర్షవాక్యమందు ద్వితీయచేసంస్కార్యయగుటచేతలింగము వివక్షింపకున్నందున న్యాయముచే స్త్రీకుపనయనము ప్రాప్తించినను నిషేధమున్నందున స్త్రీకుపనయనములేదనిచెప్పఁబడినది. అదిసంగతముగాదు, ఏమనిన, "అధ్వర్యుంవృణీత" యనువిధివలెస్వాధ్యాయమునుపాదేయముగనుక వసంతాదివాక్యమందునది గ్రహింపవలయును, అనగానధ్యయనార్థమైవిధింపఁబడినయుపనయనము స్త్రీకిబ్రాప్తించదనిభావము. కనుకనే శూద్రునితోసమానుఁడగుటవలనషండునికుపనయనములేదు, కనుకనేయట్లుమితాక్షరయందు దేవలవచనము, "షండకో లింగహీనస్స్యాత్సంస్కారార్హశ్చనైవసః॥" అనగాపుంలక్షణములులేనివాఁడు షండుఁడు ఉపనయనాది సంస్కారమునకనర్హుఁడనుట. మరియుయాజ్ఞవల్క్యవచనము. "షండంతుబ్రాహ్మణం హత్వాశూద్రహత్యావ్రతంచరేత్॥" అని, యనగా బ్రాహ్మణజాతీయుఁడైనను షండునిజంపినయెడశూద్ర హత్యావ్రతముఁజేయవలెననిఅనగాషండుఁడు బ్రాహ్మణుఁడైనను సంస్కార హీనుఁడగుటచేశూద్రసమానుఁడనిభావము. ఇక, బౌధాయనసూత్రము స్మృత్యర్థసారము మొదలగువానియందుమాత్రము షండునకువచనమున్నందున నుపనయనము గావచ్చుననియున్నది. అదిముందునిర్ణయింపఁబడును, కనుకనే యుపాదేయమైనవటువునందుండుటచే నేకత్వము నష్టవర్షత్వముగూడవివక్షింపఁబడినది. ఇకనిట్లున్యాయముచేతనే శూద్రునకుఁ గర్మానధికారముసిద్ధింపుచుండగ, "తస్మాచ్ఛూద్రోయజ్ఞేఽనవక్లృప్తః" అనినిషేధము వ్యర్థమనిశంకించిన, న్యాయప్రాప్తమైనయర్థమునేయనువదించినదని భాట్టులుచెప్పిరి. వేదాంతిమతమందైనచో, తవ్యప్రత్యయముచే స్వాధ్యాయమునకు భావనావిషయత్వానుభవము ప్రథమోపస్థితమగుట నుండియు, హుంఫట్ ఇత్యాదులందావశ్యక మగుటనుండియు, ఏకరూపమగుటనుండియు, నక్షరగ్రహణమె భావనావిషయమగును, అయిననీమతమందుఁ గ్రతువిధులచే విద్యాక్షేప, మనగావాటియర్థజ్ఞానమన్యథానుపపత్తిచేవచ్చుట యావశ్యకము, గనుక పుస్తకాదులచేనట్టిజ్ఞానముసంపాదించుశూద్రు నకధికారమెట్లువారించుననిన, భాట్టమతమందధ్యయనవిధిసిద్ధమైనవిద్యను గ్రహించుటచేఁ గ్రతువిధులకు విద్యాక్షేపకత్వమెట్లు సంభవించదోయట్లనె యీమతమందునర్థజ్ఞానమక్షరగ్ర

హణోపాయముచే నధ్యయనవిధి సిద్ధమైనందున శూద్రునకు పుస్తకాద్యుపా
యాంతరము నాక్షేపింపలేదని తుల్యయుక్తిచేత నేవారించును. లేదా, శూద్రున
కట్లధికారమువచ్చినను, "పద్యుహవా ఏతచ్ఛ్మశానంయచ్ఛూద్రః" అనుశ్రుతిచేనది
నిషేధింపఁబడినది. ఇట్లునిషేధముండుటచేత నీయధ్యయనవిధికక్షరగ్రహణార్థత్వ
మేనిశ్చయింపఁబడినది, అట్లుగానిచో శూద్రునకుఁ బ్రాప్తియె లేకుండుటవలననిషే
ధము వ్యర్థమేయగునని చెప్పుదురు. కాబట్టి, యెట్లువిచారించినను శూద్రునికిగ
మాణాధికారములేదనుట సిద్ధించినది. గ్రహణవివాదమైనచో "నుపనయీత" యని
ణీఞ్ ధాతువుపై "సమ్మాననోత్సంజనాచార్యకరణజ్ఞానభృతివిగణనవ్యయేషునియః"
అనుపాణినిస్మృతిచే నాచార్యకరణత్వముభావనావిషయమగుచో నాత్మనేపదము
స్మరించినందున నుపనయనమంగమగుటచే స్వతంత్రఫలములేకున్నను, "ఉపనీయతు
యశ్శిష్యం వేదమధ్యాపయేద్ద్విజః । సకల్పంసరహస్యంచతమాచార్యంప్రచక్ష
తే॥" యనియనగా శిష్యునికుపయనసంస్కారముఁజేసి కల్పరహస్యములతోఁ గూడ
వేదమును బఠింపఁజేసినద్విజుఁడే యాచార్యుఁడనఁబడునను స్మృతివలననధ్యాపన
ఫలమేయంగమందుపచరింపబడును. ఎట్లనిన "వర్ష్మవా ఎతదాజ్ఞాయక్రియతెయత్ప్ర
యాజా ఇజ్యంతె" యనుప్రయాజయాగవిధికి ప్రధానయజ్ఞఫలముచేతనే ఫలవ
త్త్వముగల్గినట్లని తెలియునది. కనుకనధ్యాపనవిధిప్రయుక్తమైనను నధ్యయనము
మాణవకనిష్ఠమగుటచేనంతరంగమయినందుననర్థజ్ఞానార్థత్వముగూడసిద్ధించును. ఇ
కగ్రతువులునట్టి యధ్యయనసిద్ధమైనజ్ఞానముచే నుపజీవించునుగావున నుపాయాం
తరముదోపించు నావశ్యకతలేదుగనుక శూద్రున కధికారములేదని ప్రాభా
కరులుచెప్పిరిగాని, యదియసంగతము. ఎట్లనిన ఆచార్యకరణత్వముకర్తృగామిగా
వివక్షింపఁ బడెనేనిణీఞ్ ధాతువునందిత్సంజ్ఞి కఞకారమున్నందున "స్వరితఞితః క
ర్త్రభిప్రాయెక్రియాఫలె" యనుసూత్రముచేతనే యాత్మనేపదముసిద్ధించును, గను
కసమ్మానసెత్యాదిసూత్రము వ్యర్థమేయగును-కాబట్టికర్తృగామిగ క్రియాఫలము
వివక్షింపకుండునవుడాత్మనేపదము సిద్ధించుటకె యీసూత్రము కనుకనేమహాభా
ష్యమందున "కర్త్రభిప్రాయార్థే యమారంభః" అనియున్నది - కనుకక్రియాఫల
మైనప్పటికిని గర్త్రభిప్రాయము గానందున నాచార్య కరణత్వము, భావనావిష
యముగాదని గ్రహించునది - ఇక్కడివిశేషము వివరణమందును దంత్రరత్నమం
దును దెలియునది - అందుశూద్రునకు వేదశ్రవణమందు నధికారములేదు, అట్లుని

షేధవచనము - "కపిలాక్షీరపానేన బ్రాహ్మణీ గమనేనచ । వేదాక్షర విచారే
ణ శూద్రశ్చండాలతాం వ్రజేత్" అని, యనగా కపిలగోవుపాలు ద్రావినను బ్రా
హ్మణ స్త్రీసంగము జేసినను వేదాక్షరములు విచారించినను శూద్రునికిచండాల
త్వము వచ్చునని పరాశరవచనము. మఱియునుత్తరమీమాంసయం దపశూద్రా
ధికరణములో వేదశ్రవణాదులుశూద్రునకు "స్మృతేశ్చ" యనుసూత్రమందునిషే
ధింపఁబడినవి - అట్లుశంకరాచార్యులచే వ్యాఖ్యానము చేయఁబడినది-ఎట్లనిన "శ్ర
వణప్రతిషేధోభవతి - అథహాస్య వేదముపశృణ్వత స్త్రపుజతుభ్యాంశ్రోత్రపూర
ణమితి । పద్యుహవా ఏతచ్ఛ్మశానం యచ్ఛూద్రఇతి భవతిచోదాహరణేజిహ్వా
చ్ఛేదో ధారణే శరీరభేదఇతి॥" అనగాశూద్రుఁడు వేదము వినినయెడ సీసముచే
తను లక్కచేతను చెవులు నింపుట ప్రాయశ్చిత్తమనియు వేదముచ్చరించినచోజి
హ్వాగోయుటయు నావృత్తిజేసి ధరించినచో శరీరభేదము ప్రాయశ్చిత్తమనియు
నుండుటచే వేదశ్రవణాదులందు శూద్రున కధికారము లేదనివ్యాఖ్యానము-అట్లు
వేదార్థజ్ఞానముగూడ శూద్రునకునిషిద్ధము "నశూద్రాయమతిందద్యాన్నోచ్ఛి
ష్టం నహవిఃప్లుతం । నచాస్యోప దిశేద్ధర్మంనచాస్య వ్రతమాదిశేత్" అని,
అనగా శూద్రునకుజ్ఞానమీగూడదుఅనగ "నశూద్రాయపరిజ్ఞానందద్యాద్వేదము
ఖేనతు" అని పరాశరీయపురాణ వచన మున్నందున నిక్కడవేదార్థజ్ఞానమని తా
త్పర్యము- అట్లుబ్రాహ్మణోచ్ఛిష్టము హవిస్సును నీగూడదు అట్లుధర్మమును వ్ర
తమునుపదేశింప గూడదనిపాద్మస్మృత్యర్థము - ఇట్లు వేదార్థజ్ఞానమునిషేధిం
పఁబడినందున దన్మూలమైన మీమాంసాధ్యయనముగూడనిషిద్ధమే- అట్లు వేదమూ
లకమగుటచే స్మృతిపురాణాద్యధ్యయనమునిషిద్ధము- "పురాణంపంచమోవేదః-
పురాణం వేదసంమితం" అనిస్మృతి వచనములున్నవి- మఱియును "తస్మాదిదంవే
దవిద్భిరధ్యేతవ్యం ప్రయత్నతః । శిష్యేభ్యశ్చ ప్రవక్తవ్యం సద్వృత్తేష్వేవధ
ర్మతః" ॥ అనిస్మృతి కౌముదియందత్రిస్మృతి- అనగానిది వేదార్థమే గనుకవే
దవేత్తలగువారు ప్రయత్నముచేదీని జదువవలెను శిష్యులకైనను ధర్మముచే స
ద్వృత్తముగలవారికే యుపదేశింపవలెనని యర్థము-ఇట్లుమనువచనము- "నిషే
కాది శ్మశానాంతో మంత్రైర్యస్యోదితోవిధిః । తస్యశాస్త్రేఽధికారో
స్మిన్ జ్ఞేయోనాన్యస్య కస్యచిత్" అని, అనగా గర్భాధానము మొదలుగ
నంత్యేష్టివరకును వేదమంత్రములచే కర్మములువిధింపఁబడ్డవారికే యీమనుధర్మ

శాస్త్రముఁజదువుట కధికారముగాని యితరులకు లేదనియర్థము అట్లుస్మృతులు వినుటయు నిషేధింపఁబడినది- "నావేదవిద్భ్యః కథనీయమేతత్పురాణరత్నంపురశాసనస్య । నాభక్తశిష్యాయచ నాస్తికేభ్యో దత్తం హియత్తన్నరకం దదాతి"॥ యని,వాయు సంహితావచనము- అనగానీశ్వరుని మహిమను జెప్పునీపురాణరత్నమును వేదవేత్తలుగానివారికి నుపదేశింపఁగూడదు,అట్లుభక్తుఁడుశిష్యుఁడుగాకున్నవానికిని నాస్తికునికిని జెప్పఁగూడదు,అట్లుచెప్పినచో నరకమువచ్చునని. అట్లుకౌర్మవచనము-"నాధ్యేతవ్య మిదంశాస్త్రం వృషలస్యతు సన్నిధౌ । యోధీతేచైవ మోహాత్మా సయాతి నరకాన్ బహూన్"॥ అని,యనగా నీశాస్త్రమః శూద్రుని యెదుటజదువఁగూడదు మోహముచేనట్లు చదివినవాడనేకనరకములొందుననియర్థము- మఱియుభవిష్యత్పురాణ వచనము- "యాన్యేతానిత్వయోక్తాని ధర్మశాస్త్రాణిసువ్రత । నేచ్ఛామిశ్రోతుం విప్రేంద్ర గుహ్యాన్యేతానిహిద్విజ। త్రయాణామేవ వర్ణానాం ప్రోక్తాన్యేతాని పండితైః । శ్రేయసేనతు శూద్రాణామత్రమేవచనం శృణు । బ్రాహ్మణాదిషు వర్ణేషు త్రిషు వేదాః ప్రతిష్ఠితాః । మన్వాదీనిచ శాస్త్రాణితథా చాంగానిసర్వశః॥" అని,అనగా సువ్రతుఁడవైన యోద్విజశ్రేష్ఠుఁడా ధర్మశాస్త్రము లెవ్వియైననునీవుచెప్పగావినుటకు నేగోరదను-ఏమనినవిగుహ్యము లనగరహస్యములు మూడువర్ణములవారికె విధింపబడినవనిపండితులుచెప్పుదురు శూద్రులకవిశ్రేయస్కరములుగావుగనుక నావచనము వినుము బ్రాహ్మణాదులైనమూడువర్ణములందె వేదములు ప్రతిష్ఠింపఁబడియున్నవిమఱియు దన్మూలకములైన వేదాంగములును మన్వాది శాస్త్రములు నచ్చటనే యుండవలె ననియర్థము. ఇట్లుస్మృతిపురాణాదులను చెప్పుటకును వినుటకును నిషేధముసాక్షాత్తుగా శూద్రునుద్దేశించిచేసినయెడనేగాని విప్రద్వారముగ జరిగినచోలేదు- అట్లుమహాభారతవచనము "శ్రావయేచ్చతురోవర్ణాన్ కృత్వా బ్రాహ్మణమగ్రతః॥" అనియనగాబ్రాహ్మణు నెదుటనుంచుకొని నాల్గువర్ణములవారికినిభారతమువినుపింపవచ్చుననుట. ఇట్లునారదీయవచనము "యేచధర్మపరా రాజన్ దేవద్విజపరాయణాః । తేషాంమధ్యాహరేరగ్రే పఠనీయం ద్విజాతిభిః॥" అని,యనగానీపురాణము ధర్మపరులును దేవబ్రాహ్మణ భక్తులునగు వారిమధ్యమందుభగవంతునెదుటను బ్రాహ్మణులు చదువవలెననుట. ఇట్లుభాగవతమందును,"స్త్రీశూద్రద్విజ బంధూనాంత్రయీనశ్రుతిగోచరా । కర్మశ్రేయసి మూ

ఢానాం శ్రేయ ఏవంభవేదిహ । ఇతిభారతమాఖ్యానంకృపయామునినాకృతం॥” అని, యనగా స్త్రీలకు శూద్రులకునుద్విజబంధువులనగద్విజులకుశూద్రస్త్రీయం దుబుట్టినవారికిలేదావ్రాత్యులకైనను వేదమువినుటనిషేధింపఁబడినందున కర్మశ్రేయస్సునందు మూఢులైయనన్యగతికులగు వారలకు శ్రేయస్సుగలుగుటకుకృపచే భారతాఖ్యానమును మునిరచించెననియున్నది. మరియుభవిష్యపురాణ వచనము, “చతుర్ణామపివర్ణానాం యానిప్రోక్తానిశ్రేయసే । ధర్మశాస్త్రాణి రాజేంద్ర శృణుతాని నృపోత్తమ । విశేషతస్తు శూద్రాణాంపావనాని మనీషిభిః । అష్టాదశపురాణాని చరితం రాఘవస్యచ॥” అనియనగానోరాజేంద్రుఁడ నాల్గు వర్ణములవారికి శ్రేయస్సు గల్గుటకు ధర్మశాస్త్రములువిద్వాంసులచే జేయబడినవియందు శూద్రులకుమిక్కిలి పావనములైనవి-అవియేవనిన- పదునెనిమిది పురాణములును రామాయణముననియర్థము- మరియువాయవీయమందు“ఏతాని నృపశార్దూల ధర్మశాస్త్రాణిపండితైః। సాధారణాని ప్రోక్తాని వర్ణానాం శ్రేయసేసదా। చతుర్ణామిహ రాజేంద్ర శ్రోతుమర్హాణి సువ్రత॥”అని, యనగానో సువ్రతుఁడవైన రాజశ్రేష్ఠుఁడా యీధర్మశాస్త్రము లన్నియు సర్వసాధారణములై శ్రేయస్సుగలుగ జేయుననిపండితులచే జెప్పబడినవిగనుక నన్నివర్ణముల వారువినవచ్చుననియర్థము-అట్లుస్కాందసంహితయందు “అన్యేచ బ్రాహ్మణావిష్ణో రాజానశ్చతథైవచ। వైశ్యాశ్చతారతమ్యేనజ్ఞానాభ్యాసేధికారిణః । ద్విజస్త్రీణామపిశ్రౌతజ్ఞానాభ్యాసేధికారితా । అస్తిశూద్రస్య శుశ్రూషా పురాణైనైవ వేదనం । పఠంతికేచిద్విద్వాంస స్త్రీణాంశూద్రసమానతాం॥” అనియనగానోవిష్ణువాయితరమైన బ్రాహ్మణులు రాజులువైశ్యులుగూడ తారతమ్యముచే ననగగులాచారయోగ్యత ననుసరించిజ్ఞానాభ్యాస మందధికారులగుదురు. ద్విజస్త్రీలుసహితమువైదికకర్మలయొక్క జ్ఞానాభ్యాసముచేయవచ్చును, ఇకశూద్రునకు ద్విజ శుశ్రూషయుపురాణమువినుటచేజ్ఞానాభ్యాసముగావచ్చును. కొందరుద్విజ స్త్రీలకును శూద్రునికివలెనే జ్ఞానాభ్యాసమనిరి, అనియున్నది, అట్లనే“సిద్ధాంతశ్రవణం ప్రాహుర్ద్విజానాం మునిసత్తమాః । శూద్రాణాంచ విరక్తానాం తథా స్త్రీణాంమహామునే। సిద్ధాంతశ్రవణం ప్రోక్తంపురాణ శ్రవణంబుధైః॥” అనియున్నదియనగా ద్విజులకునువిరక్తులైన శూద్రులకును నట్టిస్త్రీలకును బురాణమువినుటచే సిద్ధాంతమనగ స్మృత్యర్థమంతయు దెలియవచ్చునని

మునిశ్రేష్ఠులంద్రు- అనియర్థము- ఇట్లు రామాయణమందును "పఠన్ద్విజోవాగృషభత్వ మీయాత్స్యాత్క్షత్రియో భూమిపతిత్వమీయాత్ । వణిగ్జనః పణ్యఫలత్వమీయాజ్జనశ్చ శూద్రోపి మహత్త్వమీయాత్॥" అనియున్నది యనగా నీరామాయణమును బఠించి బ్రాహ్మణుఁడు వక్తలలో శ్రేష్ఠుఁడగును క్షత్రియుఁడు భూపతియగును వైశ్యుఁడు పణ్యఫలమునొందును శూద్రుఁడుదీనివిని శ్రేష్ఠత్వమునొందునని,ఇక్కడపఠన్ అని యనువదించినను ప్రమాణాంతరమును బట్టి వినుచు నని యర్థమును వ్యాఖ్యాతలుచెప్పిరి కొన్నిటిలో"శృణ్వంశ్చ శూద్రోపి"యనిపాఠమే యున్నది - అట్లు వినుటయును బ్రాహ్మణద్వారముగ గావలెను - అట్లు భవిష్య పురాణమునందున్నది ॥ "దేవార్చాంపురతఃకృత్వా బ్రాహ్మణాంశ్చ నృపోత్తమ । శ్రోతవ్య మేవశూద్రేణ తథావైశ్యైశ్చద్విజాతిభిః" అనియనగా దేవతాప్రతిమను బ్రాహ్మణులను ముందర నుంచుకొని శూద్రుఁడును నితరద్విజులును బురాణము వినవలెను . ఇట్లు పురాణశ్రవణము విధించుటనుండి యేతదంతర్గతమైన వైదికమంత్రములు వినినను దోషములేదు - అట్లువార్తికమందు జెప్పబడినది - "తానేవవైదికాన్మంత్రాన్ భారతాదినివేశితాన్ । విహాయమంత్ర నియమం లోకబుద్ధ్యా ప్రయుంజతే ॥" యని - అనగా భారతాదులందు నుదాహరించిన యావేదమంత్రములనె స్వరాదిమంత్ర నియమములక్కరలేక లౌకిక వాక్యములను బుద్ధిచే నుచ్చరింపవచ్చును విననువచ్చుననుట- మరియేమని వేదోక్తముగానిచో నదృష్టమును పుట్టింపలేదు గనుక బురాణోక్తమైన స్తోత్రపాఠాదులును వేదమందొక్కచోనున్నదేయనికల్పించఁబడును. అయినను వచనమున్నందున దోషములేదు - అనిత్యమైనను ప్రవాహమ నాదిగ నంగీకరించుటచేఁ గల్పసూత్రాదికమువలె నిత్యత్వవిధిలో విషయముగావచ్చును - ఇకశంఖుఁడను ఋషి విద్యాస్థానములఁజెప్పి"ఏతానిబ్రాహ్మణోధికురుతెసచవృత్తిందర్శయతీతరేషా"మని బహువచనముచే విప్రద్వారముగ జ్ఞానోపదేశము శూద్రునకుగావచ్చునని చెప్పెను - అదియును శ్రవణపరమేయని తెలియవలెను ఇక్కడశూద్రులకు విధింపఁబడినవియు నిషేధింపఁ బడినవియు నగు ధర్మములు శూద్రసములైన యనుపనీతద్విజులకు స్త్రీలకు షండులకు కుండగోళకులకును సంకర జాతులకును గూడనగునని తెలియునది - వారిలక్షణము ముందు చెప్పఁబడును - కాబట్టి శూద్రునకు విప్రద్వారముగ బురాణశ్రవణముచే జ్ఞానాధికారమని సిద్ధించినది.

ఇకశూద్రునికి మంత్రవిచారము - అందువిద్యాహీనుఁ డగుటచే వేదమంత్రములం
దధికారములేదు- అట్లువ్యాసవచనము - "శూద్రోవర్ణశ్చతుర్థో౽పివర్ణత్వాద్ధ
ర్మ మర్హతి । వేదమంత్రస్వధాస్వాహా వషట్కారాదిభిర్వినా॥ " అని,అన
గా చతుర్థుఁడైన శూద్రుడును నొకవర్ణ మగుటచే ధర్మమాచరించుట క
ర్హుఁడుగాని వేదమంత్రములు స్వధాస్వాహావషట్ అనుశబ్దములు నుచ్చరింపక
చేయవలె ననుట - అట్లునృసింహతాపినీయోపనిషత్తు నందును - "సావిత్రీంప్ర
ణవంయజుర్లక్ష్మీంస్త్రీశూద్రాయ నేచ్ఛతి" అనియున్నది అనగాసవిత్రు గాయ
త్రీమంత్రము నోంకారమును యజుస్సులక్ష్మీ బీజము స్త్రీ శూద్రుల కంగీకరింప
దనుట-ఇట్లుపరాశరభాష్యమందు నున్నది - అట్లురామతాపినీయమందును-"సా
విత్రీంలక్ష్మీంయజుః ప్రణవంయ దిజానీయాత్ స్త్రీశూద్రస్సమృతో౽ధోగచ్ఛతి" అ
నియున్నది యనగా మీదజెప్పినసావిత్రీ ప్రణవయజుస్సులనులక్ష్మీబీజమనగశ్రీం అ
నునదియు విధిపూర్వముగ స్త్రీశూద్రులు గ్రహించినచో మరణానంతరమధోగ
తియగుననుట - మరియు "వ్యాహరణే జిహ్వాచ్ఛేదః"అని శ్రుతియునున్నది - అన
గానట్టివేదమంత్రములుచ్చరించినచో శూద్రునకు జిహ్వాచ్ఛేదము ప్రాయశ్చిత్తమ
నుట - తిథితత్వమను గౌడనిబంధనమందుస్కాందవచనము-"స్వాహాప్రణవ సం
యుక్తంశూద్రే మంత్రందదద్ద్విజః । శూద్రోనిరయమాప్నోతి బ్రాహ్మణ శ్శూ
ద్రతామియాత్॥" అని అనగాస్వాహాకారముతోగానియోంకారముతోగానిమం
త్రమును శూద్రున కుపదేశించెనేని ద్విజుడు శూద్రత్వమొందును శూద్రుడునన
రకము నొందుననుట - ఇట్లుపురాణము విష్ణుసహస్ర నామము చండీస్తోత్రము
మొదలగునవి పఠించుట కధికారములేదు. ఏమనిన శ్రవణమాత్రమం దధికారము
చే పాఠమునకుఁ బ్రసక్తియేలేదు - కనుకనే హరివంశమందు"సుగతిమియాచ్ఛ్ర
వణాచ్ఛూద్రజాతిః"అనిచెప్పబడినది - అనగా శూద్రుఁడు వినుటచేతనే సద్గతి
నొందుననుట - కనుకనేభారతమందు విష్ణుసహస్ర నామములలో " వేదాంత
గోబ్రాహ్మణస్స్యాత్ క్షత్రియోవిజయీభవేత్। వైశ్యోధనసమృద్ధస్స్యాచ్ఛూద్ర
స్సుఖమవాప్నుయాత్"అను శ్లోకమునందుశూద్రుడుశ్రవణముచేతనే సుఖమునొం
దునని శంకరాచార్యులవారి వ్యాఖ్యానమున్నది- ఇకననేకములువ్రాయనేల శూ
ద్రుడు చేయు స్నానదాన శ్రాద్ధాదులందు సహితము పురాణ మంత్రముల
ను విప్రుడే పఠింపవలెను శూద్రుడు వినవచ్చునుగాని పఠింపగూడదు ." శ్రావ

యేచ్చతురో వర్ణాః" అనువిధి "నిషాదస్థపతింయాజయేత్" అనునది వలెశ్శృణు
యయః అనివిపరిణామము నొందుటచే శూద్రునికి శ్రవణమువల్ల గల్గిన జ్ఞానమే
కర్మలకు పయోగించును - మరియును పురాణపఠనమం దధికారము లేనందున
పౌరాణమంత్రములు పఠించుటకు బ్రసక్తియే లేదు - అట్లువారాహమందును
"అయమేవవిధిః ప్రోక్తశ్శూద్రాణాంమంత్ర వర్జితః। అమంత్రస్యతుశూద్రస్య
విప్రోమంత్రేణగృహ్యతే॥" అనియున్నది - అనగా నీవిధానమేశూద్రులకువేద
మంత్రములుచ్చరింపకుండగ విధింపబడినది శూద్రునికి మంత్రపాఠములేదు గను
క బ్రాహ్మణుడు మంత్రముచే గ్రహింపబడును అనగావిప్రుడు పౌరాణమంత్ర
ములుపఠింపుచుండగ శూద్రుడు యథావిధిగకర్మ జేయవచ్చుననుట-ఇట్టి వచనము
శ్రాద్ధప్రకరణమందు బఠింప బడినప్పటికిని బరిభాషయనగ సంక్షేపరూపమైయ
న్ని కర్మలకు నుపయోగించును. ఇదివాక్యరూపము గనుక దుర్బలమైన ప్రకరణ
ముచే బాధింప బడనేరదు కనుక శూద్రుడుచేయుదానములు శ్రాద్ధములు మొద
లగువాని యందంతటను నర్థము గనుపించుటకు విప్రునిచే మంత్రపాఠమావశ్య
కమనిశూలపాణి చెప్పెను - ఇకవైదికమంత్రము కూడవిప్రునిచేబఠింపించవచ్చు
నని యాచార్యచూడామణి చెప్పును మాధవీయమందు నిట్లనేయున్నది - శ్రాద్ధ
మందేశాఖలో విప్రునికి మంత్ర పాఠము చెప్పబడునో యవిశూద్రుని శ్రాద్ధ
మునందును గావచ్చునని స్మృతికౌముది చెప్పుచున్నది అను మదనపారి జాత
వ్యాఖ్యాన మసంగతము వచనములో శూద్రుని కమంత్రస్యయని విశేషణ ము
న్నందున మంత్రప్రసక్తియేలేదు ఇట్లనే స్త్రీలకును దత్తుల్యులకు నగునని శూల
పాణిచెప్పెను - మరియేమనిన మంత్రజన్య నియమముచే నదృష్ట మెట్లు సిద్ధించు
నని శంకించుకొని "అనుమతోస్యనమస్కారో మంత్రః" అని గౌతమవచన మున్నం
దున నమస్కారముచేతనే సిద్ధించునని యతడే చెప్పెనుగాని యది యుక్తము
గాదు, ఏమనిన దృష్టద్వారముగగదా యదృష్టము సిద్ధించును స్వతంత్రముగనె
ట్లుసిద్ధించును మంత్రమే నిషేధించినచోనియమాదృష్ట ప్రాప్తిగా నేరదు న
మస్కారముచేతనే సిద్ధించుననుట కదిమంత్రముగాదుగదా - అట్లుగాకున్నను
సిద్ధించుననిరేని వ్రీహులను గోళ్లచే నొల్చినను నవహనన విధిచే గల్గు నదృష్ట
ము సిద్ధించుటకు నమస్కారముగూడ జేయబడవచ్చును - గనుకమంత్రములేక
నమస్కరించుటమాత్రమున నదృష్టము సిద్ధించుననుట యసంగతము- ఇకగల్పతరు

కారుడైనచో పౌరాణకర్మలు స్త్రీశూద్రులకు ప్రత్యేకముగ విధింపబడియున్నవి గనుక మంత్రవిశిష్టములై పుట్టుటచే నట్లనే వినియోగించును కాబట్టి పురాణ మంత్రపాఠముగానే వచ్చునని చెప్పెను గాని నమస్కార విధిచే బాధ గల్గుట నుండియు వారాహవచన విరోధమునుండియు నట్లనగూడదు వైదికమంత్రస్థాన మందు ప్రతినిధిగానమశ్శబ్దము నుచ్చరింపవలెనని కొందరంద్రు ఇకయథార్థము ను విచారించినచో మంత్రహీన స్థలమందే నమశ్శబ్దము గనుక “పితౄణాం నామగోత్రతః” అనిమొదలగు స్థలమందు ద్విజులకుగూడ మంత్రము విధింపనిచోట శూద్రునకు సర్వమంత్ర నిషేధము ప్రాప్తింపుచుండగ ప్రతిప్రసవమనగ బాధక ము బోగొట్టుటకు మాత్రమె గౌతమీయ వచనముగా వచ్చును అంతమాత్రముచే దిలావాపము మొదలగువానికదియె యనగూడదు - మరియుగొందరు “ఆవాహనాది కర్తవ్యం యథాశూద్రేణ తచ్ఛృణు । దేవానాం దేవనామ్నాతు పితౄణాం నామగోత్రతః ॥” అని భవిష్యపురాణ వచనము హేమాద్రిలో నున్నది అనగా శూద్రుడు శ్రాద్ధమంచావాహనాదిక మెట్లుచేయవలెనని దేవక ర్మయందు దేవనామముచేతను పితృకర్మయందు నామగోత్ర ముచ్చరించియు నని యున్నందున దైవకర్మమందు దేవేభ్యోనమయనియు పితృకర్మయందు పి తృభ్యోనమయనియు నామమంత్రము జెప్పుదురు, అనగా కేవలనామము ప్రయో గింప వలనుగాదు గనుక నమశ్శబ్దాంతముగ నుచ్చరించిరి కాబట్టి నమఃఅను నంతమాత్రమె మంత్రమని యాచార్యచూడామణి మదనపారిజాతాదులు చెప్పు ట ప్రత్యాఖ్యాతమాయెను. ఇకహరదత్తాదులు నమస్కారము పంచమహాయ జ్ఞములను గురించి విధింపబడినదంద్రు , అదిసరిగాదు అల్లైనచో శ్రాద్ధాదులం దు నమోవిధానమునకు మూలాంతరము గల్పింప వలసివచ్చును గనుక సర్వార్థ మనకతప్పదు. కనుకనే విజ్ఞానేశ్వరునిచే కృచ్ఛ్రాది వ్రతమందు నమోమం త్రజపమువిధింపబడినది. మాపితృచరణులైనచో “నమస్కారేణ మంత్రేణ పం చయజ్ఞాన్న హాపయేత్”అను యాజ్ఞవల్క్యవచనమందు యజ్ఞశబ్దముచే శూద్ర కర్మల నన్నిటి నుద్దేశించి నమస్కారము విధింప బడినది ఉద్దేశ్యములైన య జ్ఞములకు పంచత్వముగూడ విధించినచో వాక్యభేదదోషము గ్రహైకత్వ వివక్ష యందు వలె సంభవించును ; కనుకనె శూద్రుడుచేయుతులాదానాది పూర్త కర్మలందు నమస్కారమె శూద్రునికి మంత్రమనిరి. పౌరాణమంత్రము విప్రుని

కిగావచ్చును గనుక దాని విరోధములేదు - కనుక నమస్కారము పంచయజ్ఞ ములందె విధింపబడినందున శూద్రునికి వివాహ హోమాదికము లేదని మదన పారిజాతమందు జెప్పుట పరాస్తమైనది - కనుకనే "యోనమసాస్వధ్వరః" అను శ్రుతినుండియు "నమస్కారేణ వైఖల్వపినే వేదేవానమస్కారమితి యజ్ఞోవైనమ ఇతి చ బ్రాహ్మణంభవతి" యని యాశ్వలాయన ఋషిచెప్పుటనుండియునమస్కారము గూడ సర్వకర్మల కంగమగును అదియు ద్విజులకాయాకర్మలందు వైదిక మంత్రములు విధించుటచే నెట్లు బాధింపబడునో మంత్రము జెప్పని చైత్యయజ్ఞాదిక మందెట్లు ప్రవర్తించునో యట్లనే శూద్రునికిని కర్మను జెప్పి మంత్రము జెప్పనిచో నమస్కారమె ప్రవర్తించును - కనుకనె శూద్రునికి కాతీయసూత్రమందు జెప్పిన వెనిమిది సంస్కారములును వివాహమును హరిహరునిచే జెప్పబడినవి- కనుకనే "అనుమతోస్య నమస్కారోమంత్రః" అనుగౌతమీయ వచనము శూద్రుని యందుగూడ బ్రతిప్రసవమైనది - అదియాచరించుకర్మను ప్రకాశింపకుండినను వచనమున్నందున "నయథార్థమైంద్రీస్యాత్" అనున్యాయముచే నంగముగా వచ్చును- ఇట్లుసిద్ధించుటచే "దేవతాభ్యః పితృభ్యశ్చ" యనునదియైనను నమస్కారమంత్రముగా వచ్చునని విజ్ఞానేశ్వర మదన పారిజాతాదులు చెప్పుట యప్రామాణిక మగుటచే నిరస్తమైనది - ఇచ్చట గొందరు చెప్పుదురు-"విప్రో మంత్రేణ గృహ్యతే" యనునపుడు వైదికమంత్రము విప్రునికగు బౌరాణమంత్రము శూద్రునిచే బఠింపదగినది- అట్లు వచనమున॥ "నవేదేష్వధికారోహికశ్చిచ్ఛూద్రస్య విద్యతే । పురాణేష్వధి కారోమే దర్శితో బ్రాహ్మణైరిహ" ॥ అనిశూలపాణిగ్రంథమందు పాద్మవచనము - అనగాశూద్రునకు వేదమువిషయమై యే విధమైన యధికారములేదు మరియేమనిన బురాణముల యందు మాత్రమెయధికారము బ్రాహ్మణులచే నిర్ణయింపబడినదనుట - శ్రీదత్తుడుగూడనిట్లనేచెప్పెను - తిథితత్త్వమందు స్మార్తవచనము వైదికేతరమైన మంత్రముల బఠించుటకు శూద్రునికిగూడ నధికారమున్నది- ఏమనిన "వేదమంత్ర వర్జం శూద్రస్య" యని యాచారచింతామణియందును ఛందోగాహ్నికమందును జెప్పబడి యున్నదివేద మంత్ర వర్జమను నపుడు వేదశబ్దము నుచ్చరించినందున "శ్రోతవ్యమేవ శూద్రేణనాధ్యేతవ్యంకదాచన" యను పురాణనిషేధము మంత్రము తప్పదక్కిన పురాణభాగమునకని తెలియవచ్చుచున్నది - పంచయజ్ఞములందును స్నానమందును శ్రాద్ధ

మంధ్యును నైనచో పౌరాణమంత్రముగూడలేదు - ఏమనిన "నమస్కారేణ మం త్రేణ" యని పంచయజ్ఞములందుయాజ్ఞవల్క్య వచనమును "బ్రహ్మక్షత్రవిశాంత్వే వంమంత్రవత్స్నాన మిష్యతే । తూష్ణీమేవహి శూద్రస్య సనమస్కారకంమ తం॥" అని అనగా బ్రహ్మక్షత్రవైశ్యులకు మాత్రమె మంత్రయుక్తమైన స్నాన మువిధింపబడినది శూద్రునికైనచో నూరకయే నమస్కారయుక్తముగ స్నాన మువిధింపబడినదని స్నానమందున యోగి యాజ్ఞవల్క్య వచనమును॥ "అయమే వవిధిఃప్రోక్త శ్శూద్రాణాం మంత్రవర్జితః॥" అనిశ్రాద్ధమందు వారాహవచ నమును మంత్రమక్కరలేదని చెప్పుచున్నవని యుదాహరించెను - మరియు "అను మతోస్య నమస్కారోమంత్రః" అనుగౌతమవచనము గూడ పంచయజ్ఞాది తాత్ప ర్యముచే నైనను వైదికమంత్రపరమైనను గావచ్చునని చెప్పెను అదియప్రామా ణికము ఏమనిన " నాధ్యేతవ్యమిదం శాస్త్రం వృషలస్యతు సన్నిధౌ " అనికా ర్మవచనముచే ననగా నీపురాణము శూద్రుని సన్నిధియందు బఠింపగూడదనిపు రాణమునకే నిషేధమున్నపుడు వేదమునకు నిషేధము చెప్పనక్కరలేకుండ గనె సిద్ధించును - మరియును "అధ్యేతవ్యం బ్రాహ్మణేన వైశ్యేన క్షత్రియేణచ । శ్రోతవ్యమేవ శూద్రేణ నాధ్యేతవ్యంకదాచన । శ్రౌతంస్మార్తంచవై ధర్మం ప్రోక్తమస్మిన్ నృపోత్తమ । తస్మాచ్ఛూద్రైర్వినా విప్రం నశ్రోతవ్యం కదా చన"॥ యని శూలపాణి గ్రంథమందు పురాణాధికారములో భవిష్య వచనము దాహరింపబడినది - అనగా బ్రహ్మక్షత్రవైశ్యు లధ్యయనము చేయ వచ్చును శూద్రుడు వినవలెనే గాని చదువ గూడదు ఏమనిన శ్రౌతస్మార్త ధర్మములు యావత్తునిందు నిరూపింపబడినవి కనుకవిప్రునిముందరనుంచుకొనక వినునుగూడద నియర్థము - కనుకనే "విప్రోమంత్రేణగృహ్యతే" యనునది సర్వకర్మలకుగా నిశ్రాద్ధమునకే గాదని శూలపాణి యందున్నది - ఇట్లునిషేధము సిద్ధించుటచే "నాధ్యేతవ్యంకదాచన" యనునది మంత్రము తప్పదక్కిన పురాణభాగమునకని శ్రీ దత్తుడు మొదలగు మైథిలులమతము పోయినది - "వినావిప్రం నశ్రోతవ్య" మనుట చే పురాణము వినుటయు విప్రునిద్వారముగ గావలెనని విధింపబడినది - తక్కి నవిశేషము నిర్ణయసింధువునందు దెలియునది - మరియును ద్విజుల కధ్యయన విధిలో జదివిన మంత్రములచేతనే యర్థస్మృతి దెచ్చుకొనవలె గనుక కర్మ లంపుమంత్రపాఠమేయంగ మగునుగాని స్మృతిమాత్రము గాదు మంత్రము

లు క్రియాశూన్యము లనగాచలింపలేవు గనుక స్వయముగా కర్మలతో సంబంధించ నేరవు- అట్లనేశూద్రులకు "శ్రావయేచ్చతురోవర్ణాన్" అను శ్రవణవిధిలో శ్రుతములైన విధులచేతనే ప్రవృత్తిని జేయవలెను శ్రుతములైన మంత్రముల చేతనే యర్థస్మృతిని దెచ్చుకొనవలెనని యర్థమగుటచే శూద్రునికి తులాదానాది కర్మలలో మంత్ర శ్రవణమేయంగ మగును గాని పాఠముగా నేరదు- అట్లైనచో "శ్రావయేచ్చతురో వర్ణాన్" అనువిధియున్నందునద్విజులకు గూడతులాదానాదిక మందు మంత్రశ్రవణమె గావలెను గాని మంత్ర పాఠము గూడదని ప్రాప్తించు ననిన జెప్పెదము॥ "అధ్యేతవ్యం బ్రాహ్మణేన వైశ్యేన క్షత్రియేణచ॥" యనిభవిష్యవచనముచే నధ్యయనమే విధింప బడినది - మరియు "నిషేకాదిశ్మశానాంతః" అనిమొదలగు వచనముచేనధ్యయనమునకే కర్మాంగత్వము మరియును "విదుషాబ్రాహ్మణే నేదమధ్యేతవ్యంప్రయత్నతః" అని మనువచనము వలన బ్రాహ్మణుని కధ్యయన మావశ్యకము- అట్లుగానిచో "వేదాథర్వపురాణాని సేతిహాసాని శక్తితః । జపయజ్ఞ ప్రసిద్ధ్యర్థం విద్యాం చాధ్యాత్మికీంజపేత్॥" అని యనగా వేదములు నథర్వవేదము పురాణములు నితిహాసములును బ్రహ్మయజ్ఞపూర్తికై యాధ్యాత్మవిద్యయు జపింపవలె ననియు "గాథానారాశంసీరితిహాస పురాణాని యద్బ్రాహ్మణానీతిహాసాన్పురాణాని కల్పాన్గాథానారాశంసీః" అనియుబ్రహ్మయజ్ఞమందు విధించుటవ్యర్థమేయగును - మరియును "పురాణన్యాయమీమాంసాధర్మశాస్త్రాంగ మిశ్రితాః। వేదాస్థానాని విద్యానాం ధర్మస్యచ చతుర్దశ॥" యనియనగా బురాణములు న్యాయశాస్త్రము మీమాంసాశాస్త్రములు ధర్మశాస్త్రములు నంగములనగ శిక్షవ్యాకరణము ఛందస్సునిరుక్తము జ్యోతిషము కల్పమునను నారును నాల్గువేదములు నను నీపదునాల్గునుధర్మము దెలియుటకు స్థానములని యాజ్ఞవల్క్యయవచనముచే జ్ఞానార్థమైగూడ నధ్యయనము విధింప బడినది - ఇక శ్రవణము గూడ ఫలవిశేషమునకై విధింపబడినది "య ఇదంశృణుయాన్నిత్యం యశ్చాపి పరికీర్తయేత్ । నాశుభం ప్రాప్నుయాత్కించి త్సోముత్రేహచమానవః॥" అని అనగా దీని నిత్యము వినువాడును బఠించువాడును నుభయలోకము లందున మంగలము నెపుడు బొందడనియు చండీపాఠాదిక మందును ఫలము చెప్పబడియున్నది - మరియు యాజ్ఞవల్క్య వచనము "యఇదం శ్రావయేద్విద్వాన్ ద్వి

జాక్ పర్వసు పర్వసు । అశ్వమేధఫలం తస్య తద్భవాననుమన్యతాం॥" అని అనగా పర్వములందు దీని ద్విజులకు వినుపించు వాడు అశ్వమేధముజేసిన ఫలము నొందవలెనని నీవు తలంపవలెననుట - కాబట్టిద్విజులకు స్వాధ్యాయవిధిజ్ఞాన ద్వారముగ గమార్థ మయినను పారాయణాదులకై యక్షర గ్రహణార్థమగుటనుండియు నదృష్టార్థమగును సిద్ధాంతమందైనను నక్షరగ్రహణ మున కు భావనావిషయత్వము విడువబడదుగదా కనుకనె న్యాయరత్నమాలయందు "న కేవలార్థవిజ్ఞానసిద్ధి రస్యప్రయోజనం । దృష్టార్థం దృశ్యతే యద్యత్తత్స ర్వం ఫల మిష్యతే॥" యనిస్పష్టముగ పారాయణాదులకై యక్షరగ్రహణార్థ త్వముగూడ జెప్పబడినది - అట్లనె పురాణాదుల కధ్యయనము శ్రవణము గూ డ విధింపబడినను నధ్యయనము జ్ఞానద్వారముగ గమార్థమగుటచే దృష్టార్థ ము శ్రవణమైనచో నదృష్టార్థమగును శూద్రులకైనచో నిది విపరీతము అనగా శ్రవణమే జ్ఞానద్వారమున గమార్థమగుటచే దృష్టార్థము ఫలసాధక మగు టచే నదృష్టార్థమునగుననుట. అధ్యయనము శూద్రునికి నిషిద్ధమే గనుక లేదు - అట్లు వచనము॥ "శ్రోతవ్యమేవ శూద్రేణ నాధ్యేతవ్యంకదాచన॥" యని-మరియే మనిన వార్తికమందును రాణకమందును "ధర్మేచార్థేచకామేచ మోక్షేచభ రతర్షభ॥" యనుభారత వచనము చేత ధర్మాధికము యొక్క స్వీకారము నకు చకారములచే నధర్మాదుల యొక్క పరిహారమునకు నంగమైన జ్ఞాన మేఫలము గనుక దృష్టార్థమే శ్రవణమని యున్నది అయిననది శూద్రమా త్ర విషయమని తెలియునది ద్విజులకైనచో పాఠమేజ్ఞానార్థ మగును - లే దా వినిగమకము లేనందున ద్విజులకుగూడ శ్రవణము దృష్టార్థముగా వచ్చు ను అయినను మొదటవ్రాసిన "అధ్యేతవ్యం బ్రాహ్మణేన" యనుభవిష్య వచనము చేతనే ద్విజులకు మంత్రపాఠము సిద్ధించును - అట్లుగాక "శ్రావయేత్" అను వి ధిశూద్రమాత్ర విషయమె యనినయెడ శూద్రునకు మోక్షాధికార ముత్తరమీ మాంసయందు నిషేధింప బడినందున॥ "మోక్షేచ" యనుభారతవచనము విరో ధించును - ఇట్లే గ్రంథకర్త వ్రాసెనుగాని యుత్తరమీమాంసలో "వేద పూ ర్వస్తునాస్త్యధికారః" అని స్మృతి పురాణాది ద్వారముగ శూద్రునకును బ్రహ్మ విద్యాధికారము చెప్పబడినది. ఇక మొదటిపక్షముచే శ్రవణవిధిశూద్రునకు జ్ఞానా ర్థమగుటచేదృష్టార్థము గనుకనియమవిధియగును ద్విజులకు ఫలార్థము గనుక

నపూర్వ విధియగునని వైషమ్యము శంకింపఁగూడదు-అధ్యయన విధి యందువలె యచ్ఛక్యతే యని యధ్యాహరించుటచే సర్వముఁగ్రహింపఁబడును - మఱియును "సర్వత్రాపూర్వ విధిస్తత్వంఫలతోనియమా దివ్యపదేశః" అనివార్తికమందు జెప్పినట్లనగా నంతట నపూర్వవిధియే యథార్థము ఫలమునుబట్టి నియమవిధిపరిసంఖ్యావిధియని మొదలుగవ్యవహరించుట యని యున్నందున దోషములేదు- కనుక నధ్యయన విధిస్థానాపన్నమైనందున శ్రవణవిధి యందుదాని న్యాయమంతయు సంచరింపఁ జేయవలెను- ఈసంగతి యంతయు"ఏవంభారతాది వాక్యాన్యపియోజ్యాని"యని మొదలగు గ్రంథముచే వార్తికమందును సూచింపఁబడినది- గనుకనిట్లు నేనువ్రాసిన ప్రమాణ తాత్పర్యమును విద్వాంసులు గాఢముగ నాలోచింప వలెను - కాబట్టి శూద్రుడుచేయు పూర్తాది కర్మలందు బురాణములోనిమంత్రములనె విప్రుడుచ్చరింప వలెనుగాని వేదమంత్రము లుచ్చరింపఁ గూడదని సిద్ధించినది. ఇక శూద్రునికి గర్మాధికారము - అందుస్వర్గాదికామ శ్రుతులు అధ్యయన విధిసిద్ధమైనవిద్యగల ద్విజుల నుద్దేశించియే వినియోగించుటచే విద్యనుదోపించు నావశ్యకత లేనందున శూద్రునకట్టి విద్యలేనందున శ్రౌతకర్మలం దధికారములేదని యెట్లు చెప్పఁబడినదో యట్టిన్యాయముచేతనే స్మృతిపురాణములందు సిద్ధమైన గ్రహయజ్ఞ మహాదానపూర్తశ్రాద్ధాది విధులును ఫలకాముకులగుటను శ్రవణవిధిసిద్ధమైన విద్యగలవాడగుటను చతుర్వర్ణముల నుద్దేశించియే కృతార్థములగునని చెప్పవలయును గనుక యాకర్మలందు శూద్రునకుఁ గూడ నధికారము సిద్ధించును విధులకు విద్యాక్షేపము లేనందున మ్లేచ్ఛాదులకైనచో నదిసిద్ధింపదు - అట్లైనచో స్మృతి పురాణములలోఁ జెప్పిన మహారుద్ర లక్షహోమాదులందును శూద్రునకధికారముప్రాప్తించునని శంకింపఁ గూడదు. ఆకర్మలకు వైదికమంత్రము లంగములగుటచే శూద్రునకు సర్వాంగోప సంహారము వలనుగాదు గనుక నందాదులకువలె వీనికి నధికారములేదు - సర్వాంగోప సంహారము సంభవించినచోఁ బ్రధానవిధిప్రవర్తించును లేనియెడ లేదని పూర్వ మీమాంసలోషాష్ఠమందు వర్ణింపఁబడినది - అట్లైనచో వైదికమంత్రములతోఁ గూడిన గృహ్యసూత్రోక్తమైన హోమమున కంగముగుకుశకండికనపేక్షించు తులాదులందుశూద్రున కెట్లధికారమనిన వినుము న్యాయముచేతనధికారముసిద్ధమైనను గొన్నికర్మలందు బ్రతిప్రసవమనగానిషేధమునకుబాధకములై విశేషవ

చనము లున్నందున నిషాదస్థపతికిననగా నధిపతియైన కిరాతునికి రౌద్రేష్టియందువలె నధికారము రావచ్చును - ఇకగృహ్యోక్తమైన యంగజ్ఞానము లేనిచో మూడంశలనగా గర్మకరణేతికర్తవ్యతాంశలతో భావన దెలియనందున శూద్రునకెట్లధికారమనిన "వేదానధీత్య వేదౌవా వేదం వాపియథాక్రమం" అనిస్మృతియున్నందున నొక్కవేదముజదివిన పక్షమందు మరియొకవేదమందలి హోత్రము నౌద్గాత్రము మొదలగువానికివలె శ్రవణము నుపదేశము మొదలగు నుపాయముల చే వానిజ్ఞానము సంభవించును. లేదా, ఋత్విక్కు చేయుకర్మగనుక తెలియవలెనను నియమమక్కరలేదు - నియమముప్రధానమాత్రమందె కావలెను - ఈ సంగతి సవిస్తరముగ దానకమలాకరమందు నిరూపింప బడినది ఇక్కడగూడ జెప్పబడును - ఇక వైదికమంత్ర మంగముగాని కర్మలందైనచో వచనము లేకున్నను శూద్రుని కధికారమగును - ఏమనిన శ్రవణవిధిచేసిద్ధమైన విద్యగలుగుటనుండియు అనగా బురాణము వినుటచే నట్టికర్మజ్ఞానము గలిగి యదిచేయవలెనని కోరిక గల్గి యున్నందున సిద్ధించును - అవియేవనిన వినాయక శాంతి మొదలగునవి- మరియును వికల్పముచే మరియొకమంత్రము విధించిన కర్మయందునట్లనె సిద్ధించును ఎట్లనిన స్మృతిసంగ్రహమందు గ్రహయజ్ఞములో "నామమంత్రేణ శూద్రస్య కుర్యాద్ధోమాదికంబుధః ॥" అనియనగా శూద్రుని గ్రహయజ్ఞమందు నామమంత్రముచేతనే విప్రుడు హోమముచేయ వలెనని మంత్రాంతరము విధించినందున నధికారముసిద్ధించును అక్కడ వైకల్పికమంత్రము చేతనైనను సర్వాంగోప సంహారము సంభవించును - ఇట్లుసిద్ధించు నధికారముగల కర్మలు వివేచన చేయబడును. అందు విహితము లెవ్వియనిన అగస్త్యసంహిత యందువచనము "శుచివ్రతతమాశ్శూద్రా ధార్మికాద్విజసేవకాః। స్త్రియః పతివ్రతాశ్చాన్యే ప్రతిలోమానులోమజాః॥ లోకాశ్చాండాలపర్యంతం సర్వేప్యత్రాధికారిణః" అనిఅనగాద్విజశుశ్రూషచే శౌచాచారములునేర్చిధర్మబుద్ధిగలశూద్రులును పతివ్రతలైనస్త్రీలునుమరియును బూర్వపూర్వవర్ణపురుషులచే నుత్తరోత్తరవర్ణస్త్రీలయందు బుట్టినవారనులోమజులు విపరీతముగబుట్టువారు ప్రతిలోమజులు అట్టి సంకరజాతులును చండాలుని పర్యంతమైన మనుష్యులందరు నీరామమంత్రమం దధికారులని యర్థము - అట్లు విశేషవచన మక్కడనే యున్నది ఎట్లనిన "మంత్రోయ ముపదేష్టవ్యో బ్రాహ్మణాద్యనురూపతః । శ్రు

త్రిబ్రహ్మహా షడ్వర్ణానాం స్మృతి ర్వర్ణద్వయాత్మకం । షడ్వర్ణాం బ్రాహ్మణాదీనాం త్రయాణాం యద్ద్వివర్ణకం । తదన్యేషాం దేశికేన వక్తవ్యం తారకంపరం॥" అనగా నీరామమంత్రమును బ్రాహ్మణాదివర్ణముల యోగ్యతననుసరించి యుపదేశించునది - ఎట్లనిన - ఆరక్షరములుగల మంత్రము బ్రహ్మస్వరూపమైన శ్రుతిచేఁ జెప్పఁబడినది రెండక్షరములుగలది స్మృతిచేఁ జెప్పఁబడినది అందు మొదటిది బ్రాహ్మణుఁడు మొదలగు మూఁడువర్ణముల వారికి నుపదేశింప వలసినది. రెండవది తక్కినశూద్రుడు మొదలగుజాతుల కన్నిటికి నుపదేశింపవచ్చును - మీదజెప్పిన రీతి నిట్లధికారము సిద్ధించినది యది సంసార బంధము తరింపఁజేయు శ్రేష్ఠసాధనమనుట.ఇట్లు బ్రహ్మోత్తరఖండమందును శివ పంచాక్షర మంత్రము నుద్దేశించి "మహాపాతక దావాగ్ని స్సోయంమంత్ర షడక్షరః। ప్రణవేన వినామంత్ర స్సోయంపంచాక్షరోమతః । స్త్రీభి శ్శూద్రైశ్చ సంకీర్ణై ర్ధార్యతే ముక్తికాంక్షిభిః । నాస్యదీక్షా నహోమశ్చ నసంస్కారోన తర్పణం । నకాలనియమశ్చాత్ర జప్యస్సర్వై రయం మనుః॥"అని చెప్పఁబడినది అనగా నీమంత్రము ప్రణవముతోఁగలసి యారక్షరములు గలది యదిలేనిచోఁ బంచాక్షర మనఁ బడును ఇది మహాపాతకములను దావాగ్నివలె దహించును దీనిశూద్రులు స్త్రీలు సంకరజాతులైనను మోక్షాభిలాషముచేత ధరింప వచ్చును దీనికి దీక్షగాని హోమముగాని సంస్కారముగాని తర్పణముగాని కాలనియమముగాని యక్కరలేదు అట్లందరు నీమంత్రము జపింప వచ్చునని యర్థము - దీనియుపదేశ దీక్షయు నక్కడనే యొకరికిఁ జేసినట్లు చెప్పఁబడినది-ఎట్లనిన - "పుణ్యతీర్థజలేస్నాతం రాజానం సముపోషితం । ప్రాఙ్ముఖం చోప విశ్యాగ్రేనత్వా శివపదాంబుజం । తన్మస్తకే కరంన్యస్య దదౌమంత్రం శివాత్మకం॥ "అని యనగా పుణ్యతీర్థమందు స్నానముజేసి యుపవసించి తూర్పుమొగమైగూర్చున్న రాజునెదుటఁ గూర్చుండి యతని శిరస్సుపై దనహస్తముంచి శివుని పాదారవిందములు ధ్యానించి నమస్కరించి శివస్వరూపమైన పంచాక్షరమంత్రము నుపదేశించె నని యర్థము - అనగా నట్లుపదేశింపవలెనని తాత్పర్యము- అట్లు స్మృతికౌముది యందు వారాహవచనము "బ్రాహ్మణక్షత్రియవిశాంపంచ రాత్రంవిధీయతే । శూద్రాదీనాంచ తచ్ఛ్రోత్రపదవీ ముపయాస్యతి॥" అనియనగా బ్రహ్మక్షత్రవైశ్యులకు పాంచరాత్రము విధింపఁబడినది శూద్రాదులుగూడ నది

వినవచ్చును ఇక్కడ గొందరు "శూద్రాదీనాంనతచ్ఛ్రోత్రపదవీ"మనిపఠించిశూద్రునకధికారములేదంద్రు - అధికారమున్నందుననే ముందుచెప్పబడినది. "అథశూద్రస్యవక్ష్యామిగదతశ్శృణు మాధవి । దంపతీమమ భక్తౌచ మమకర్మపరాయణౌ । నమస్కార ప్రియోనిత్యం మమచింతావ్యవస్థితః । శుద్ధకర్మాణివై దేవి యోనిత్యంతు సమాచరేత్ । త్యక్త్వా ఋషిసహస్రాణి శూద్రమేవతు యామ్యహం॥" అనియనగా ఇక శూద్రునకు దీక్ష జెప్పెదను, వినుమో పార్వతీ! భార్యయు దానును శూద్రుడు నాయందు భక్తిగలిగి నన్ను నుద్దేశించివ్రతములు చేయుచు నెల్లపుడు నన్నుధ్యానించి నమస్కరింపుచు శౌచాచారపరుండై యుండెనేని వేలకొలది ఋషులుకనిపెట్టుకొని యున్నను వారివిడిచి శూద్రునకే సాక్షాత్కరింతునని యర్థము - మరియు నచ్చటనే "చాతుర్వర్ణ్యస్యవక్ష్యామి దీక్షా మద్యయశస్విని॥" యని యనగ నాల్గువర్ణముల వారికి దీక్షను జెప్పెద నని యుపక్రమించి ద్విజులకు దీక్షనుజెప్పి "శూద్రస్యాపి ప్రవక్ష్యామి మద్భక్తస్యవరాంగనే॥" యని మొదలుగ శూద్రునకును దీక్ష చెప్పబడినది - ఇట్లు వామన పురాణమందును-"తతశ్చకార భగవాం శ్చాతుర్వర్ణ్యం హరార్చనే॥"అనియనగా భగవంతుడా పైని చతుర్వర్ణముల నీశ్వర పూజకై సృజించెనని చెప్పి వసిష్ఠపుత్రుండగుశక్తికి నతనిశిష్యులకును శివదీక్షను జెప్పి యౌర్ణోదరుండను శూద్రునకు దీక్షను జెప్పి "ఏవం స భగవాన్ బ్రహ్మా పూజనాయ శివస్యతు - కృత్వాతు చాతురాశ్రమ్యం స్వమేవభవనంగతః॥" అనిచెప్పబడినది అనగానిట్లు భగవంతుండైన బ్రహ్మశివపూజ నొనర్చుటకు నాలుగాశ్రమముల నిర్ణయించి తన గృహమునొందెనని యుపసంహారము చేయబడెననుట - ఇట్లు భవిష్యమందును "బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం కులీనం శూద్రమేవచ । పురుషంవాస్త్రియంవాపి దీక్షయే త్సూర్యమండలే॥" అనియున్నది అనగా బ్రహ్మక్షత్రవైశ్యులను గాని కులీనుండైన శూద్రుని గాని పురుషుని స్త్రీనిసహితము సూర్య మండలమందు దీక్షచేయింపవచ్చుననుట-కాబట్టి యిట్లు విశేషవచనముండు కర్మలందు శూద్రునికధికారమున్నది. స్మృతికౌముదిలో మాత్రము మీదజెప్పిన వారాహవచనముచే పాంచరాత్రమం దధికార మున్నందున వైష్ణవశైవ సౌరశాక్త వైనాయకమంత్రములందు నధికారము చెప్పబడినది. ఇట్లుమంత్రదీక్షముగిసెను. ఇకశూద్రుని దేవస్థాపనము - కల్పతరువులో దేవీ పురాణవచనము - "వ

ర్ణాశ్రమ విభేదేన దేవాస్థాప్యాస్తు నాన్యథా। బ్రహ్మాతు బ్రాహ్మణై స్థాప్యో గాయత్రీ సహితః ప్రభుః । చతుర్వర్ణై స్తథా విష్ణుః ప్రతిష్ఠాప్య స్సుఖార్థిభిః । భైరవోపి చతుర్వర్ణై రంత్యజానాంతథామతః । మాతరస్సర్వలోకైస్తు స్థాప్యాః పూజ్యాస్సురోత్తమాః । లింగంగృహీయతి ర్వాపి సంస్థాప్యతు యజేత్సదా॥" అనియనగా వర్ణాశ్రమ భేదము బట్టి యథాయోగ్యముగ దేవప్రతిష్ఠజేయవలెను - ఎట్లనిన గాయత్రీమూర్తితో బ్రహ్మమూర్తిని బ్రాహ్మణుఁడే స్థాపింపవలెను విష్ణుప్రతిమను నాల్గువర్ణములవారును సుఖముగోరి ప్రతిష్ఠింపవచ్చును - భైరవప్రతిమను నాల్గువర్ణములవారును జండాలులు సహితము స్థాపింపవచ్చును - సప్తమాతృకలమూర్తులు సర్వలోకులు బ్రతిష్ఠింపవచ్చును పూజింపనువచ్చును - బాణలింగమును గృహస్థుఁడు గానిసన్న్యాసిగాని స్థాపించి పూజింపవచ్చును - త్రిస్థలీసేతువునందు పితామహచరణులు దేవప్రతిష్ఠయందు శూద్రాదుల కధికారములేదు - అట్లువచనము. "స్త్రీణామనుపనీతానాం శూద్రాణాంచ నరేశ్వర । స్థాపనేనాధికారోస్తి విష్ణోర్వాశంకరస్య చ । యశ్శూద్ర స్సంస్కృతం లింగం విష్ణుంవాపి నమేన్నరః । ఇహ వాత్యంత దుఃఖాని పశ్యత్యాముష్మికే కిము । శూద్రోవానుపనీతోవాస్త్రియోవాపతితోపివా । కేశవం వాశివం వాపి స్పృష్ట్వానరక మశ్నుతే ॥" అనియున్నది అనగా స్త్రీలు అనుపనీతులు శూద్రులు వీరికి విష్ణుస్థాపనమందు శివస్థాపనమందునధికారములేదు - కనుకశూద్రునిచే సంస్కరింపఁబడిన లింగమును గాని విష్ణువునుగాని నమస్కరించు వాఁడు ఇహలోకమందె యతిదుఃఖము లొందును పరలోకమందు జెప్పెడిదేమి - కనుక మీఁదఁజెప్పిన స్త్రీలుమొదలగుసనధికారులు విష్ణువునుగాని శివునిగాని స్పృశించినచో నరకమునొందుదురనుట- యని బృహన్నారదీయమందు స్కాంద వచనమని చెప్పిరి గాని చతుర్వర్ణైః అనుమీదివచనముచే విష్ణ్వాది ప్రతిష్ఠయందు శూద్రునికి వికల్పమనిచెప్పుట యుక్తము - కనుకనే స్పర్శనేనాధికారోస్తియని కొన్నిటిలో పాఠాంతరమున్నది. ఇట్లుదేవస్థాపనము - ఇకశూద్రునికి దేవపూజ శివసర్వస్వమందు భవిష్యవచనము "యస్తుపూజయతేలింగం దేవాదిం మాంజగత్పతిం । బ్రాహ్మణః క్షత్రియో వైశ్యశ్శూద్రోవా మత్పరాయణః । తస్యప్రీతః ప్రదాస్యామి శుభాన్లోకా ననుత్తమాన్॥" అనియనగా దేవతల కాదియు జగదధిపతియునగు నన్ను లింగరూప

మునందు పూజించువాఁడు బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు వైశ్యుఁడుశూద్రుఁడైన ను వానికి నేను బ్రీతుఁడనై శుభమైన యుత్తమలోకముల నిచ్చెదనని యున్నది. అట్లు గౌడతిథితత్త్వములో స్కాంద వచనము-"శూద్రఃకర్మాణి యోనిత్యం స్వీయానికురుతేప్రియే । తస్యాహమర్చాంగృహ్ణామి చంద్రఖండ విభూషితే" అనియనగా స్వకీయమైన కర్మలుశ్రద్ధతో నాచరించు శూద్రుఁడుచేయుపూజను స్వీకరింతునో చంద్రఖండ భూషణము ధరించుపార్వతి!యని యీశ్వరవచనము- ఇట్లులైంగమందును"అథరుద్రోమహాదేవో మండలస్థ ఉవాచహ । పూజ్యోహం బ్రాహ్మణానాంచ క్షత్రియాణాం విశేషతః । వైశ్యానాంచైవ శూద్రాణాం శుశ్రూష్యః పూజకస్యచ । స్త్రీణాంచైవాధికారోస్తి పూజాదిషునసంశయః" అని యున్నది అనగాననంతరమందు మహాదేవుఁడగు రుద్రుఁడు మండలమందుండియె పలుకుచున్నాఁడు నేనుబ్రహ్మక్షత్ర వైశ్యశూద్రులచేఁబూజింపఁబడుదును నర్చకులచే నర్చింపఁబడెదను స్త్రీలకుఁగూడ నాపూజాదిక మందధికారముగలదు సంశయములేదని - ఇట్లునృసింహపురాణమందును-"బ్రాహ్మణాఃక్షత్రియా వైశ్యాఃస్త్రియశ్శూద్రాంత్య జాతయః । సంపూజ్యతంసురశ్రేష్ఠం నరసింహ వపుర్ధరం । ముచ్యంతెచాశుభైర్పాపై జన్మకోటి సముద్భవైః" అనియనగా బ్రాహ్మణక్షత్రవైశ్యశూద్రులు నంత్య జాతులును నరసింహాకారము ధరించిన దేవశ్రేష్ఠుఁడైన భగవంతుని బూజించి కోటిజన్మములచే నార్జించిన పాపములఁ బోఁగొట్టుకొని ముక్తులగుదురనుట- అపిపాలుఁడనుగ్రంథకర్తయుదాహరించిన యందలివచనము- "అయాచితప్రదాతాస్యా త్కృషింవృత్త్యర్థ మాశ్రయేత్ । పురాణంశ్రుణుయాద్విప్రాన్నరసింహస్య పూజనం॥" అని యనగా శూద్రుఁడు యాచింపకుండ నిచ్చువాఁడుగావలెను జీవనమునకై వ్యవసాయము జేయునది విప్రుని వలనబురాణము వినవలెను నరసింహమూర్తిని బూజింపవలెననుట-సూతసంహితయందును- పంచాక్షరమంత్రముచేఁ బూజనుజెప్పి "బ్రహ్మచారీగృహస్థోవా వానప్రస్థశ్చసువ్రతాః।ఏవందినేదినేదేవంపూజయేదంబికాపతిం । నమోంతేన శివేనైవ స్త్రీణాంపూజా విధీయతే।విరక్తానాంచశూద్రాణా మేవంపూజాప్రకీర్తితా॥"అనియున్నదియనగా బ్రహ్మచారియు గృహస్థుడు వానప్రస్థుడు నిట్లుప్రతిదినమందును బరమేశ్వరుని బూజించునదిఇకస్త్రీలునువిరక్తులైనశూద్రులును నమశ్శబ్దాంతమైన శివమంత్రముచే నిట్లు పూజచేయవలయు

ననుటఅనగాబంచాక్షరమంత్రము శ్రుతిలోనమశ్శబ్దాదికమై చెప్పబడిననుస్త్రీశూద్రులకుపదేశించునపుడు నమశ్శబ్దమునంత మందుంచవలెననుట-కొందరు మొదట నట్లుండగ నంతమందు మరియొకనమ శ్శబ్దమునుంచవలెనందురు । "అన్యేషామపి సర్వేషాంనరాణాం మునిసత్తమాః । పూజాదేవాలయందృష్ట్వా ప్రణామ స్తస్యకీర్తితః । ఏవంపూజా కృతాయేన సఫలంతస్యజీవితం॥" అనియున్నదియనగాఁ దక్షిణహీన జాతులందైన నరులకందరకును దేవాలయముగనుపించగానే నమస్కరించుటయె పూజయగునని యిట్లుపూజచేయు వారిజన్మము సఫలము-ఇకమనుస్మృతియందు నిషేధవచనము- "జపస్తపస్తీర్థసేవా ప్రవ్రజ్యామంత్రసాధనం । దేవతారాధనంచైన స్త్రీశూద్రపతనానిషట్" అనియున్నది అనగాజపము తపమనగ కృఛ్రచాంద్రాయణాదివ్రతములు తీర్థాటనముసన్యాసము మంత్రపురశ్చర్యయు దేవతారాధనము నీయారును స్త్రీశూద్రులాచరించిరేనివారికి పతితత్వము నిచ్చునని దేవపూజకు నిషేధమున్నదిగాని యదివిధింపఁబడని పూజగూడదనిగాని స్పర్శయుక్త పూజకూడదనిగాని తాత్పర్యముచే జెప్పినదని తెలియవలెను - ఇట్లు స్త్రీశూద్రులకుఁ జెప్పిన యధికారము పురాణప్రసిద్ధమైన జీర్ణ లింగములపూజ విషయమై యని తెలియునది - కనుకత్రిస్థలీసేతువులో నుదాహరించిన నారదీయనిషేధవచనములు "యశ్శూద్రేణార్చితం లింగంవిష్ణుం వాప్రణమేన్నరః। నతస్యనిష్కృతిర్దృష్టాప్రాయశ్చిత్తాయుతైరపి। నమేద్యశ్శూద్రసంస్పృష్టం శంకరంహరిమేవవా।ససర్వయాతనాభోగీయావదాచంద్రతారకం । పాఖండపూజితంలింగం నత్వాపాఖండతాంవ్రజేత్ । ఆభీరపూజితంలింగంనత్వా నరకమశ్నుతే । యోషిద్భిఃపూజితంలింగంవిష్ణుంవాపి నమేత్తుయః । సకోటికులసంయుక్త ఆకల్పం రౌరవంవ్రజేత్॥" అనిమొదలగునవి-అనగా శూద్రునిచే నర్చింపఁబడిన లింగమునుగానివిష్ణువునుగాని నమస్కరించినవానికి బదివేలప్రాయశ్చిత్తములచేనైన నిష్కృతిలేదనియు నాచంద్రతారకముగ నరకయాతనల ననుభవించుననియు పాఖండులనగ వేదబాహ్యులు పూజించులింగము నమస్కరించి పాషండత్వము నొందుననియు నాభీరులనగ గొల్లలు మొదలగుశూద్రజాతిభేదమువారిచేఁబూజింపఁబడు లింగము నమస్కరించి నరకమునొందుననియు స్త్రీలచేఁ బూజితమైన లింగమునమస్కరించిన గోటికులములతో రౌరవనరకమొందునని మొదలగు నిషేధములన్నియు నూతనస్థాపిత

లింగాది విషయములని తెలియునది - ఏమనిన నాగ్రంథమునందే "యదాప్రతి ష్ఠితంలింగం మంత్రవిద్భిర్యథావిధి। తదాప్రభృతిశూద్రశ్చ యోషిద్వాపినసంస్పృ శేత్" అనియున్నది - అనగామంత్రవేత్తలచే లింగముయథావిధిగఁబ్రతిష్ఠింపఁబ డినది మొదలుగ స్త్రీలునుశూద్రులును దానిముట్టఁగూడదని స్పష్టముగ నూతన స్థాపితలింగమునకే స్త్రీశూద్రస్పర్శనిషిద్ధమైనది. మరికొందరు చెప్పినదెట్లనినలింగ మునమస్కరించువానికి దోషముండుగాక శూద్రుఁడు పూజించినచో ఫలముండ నే యున్నది - ఇకనూతనలింగమునర్చామూర్తియు సాలగ్రామము మొదల గువానియందుమాత్రము స్పృశింపకుండ శూద్రాదులును పూజింపవచ్చును - స్పర్శమాత్రమునకు నిషేధమున్నది ఎట్లనిన- "శూద్రోవానుపనీతోవా స్త్రీయోవాపతితోపివా। కేశవంవా శివంవాపి స్పృష్ట్వానరక మశ్నుతే। బ్రాహ్మణ్యాపిహ రం విష్ణుం నస్పృశేచ్ఛ్రేయ ఇచ్ఛతీ । యాతుపూజ యతేలింగంవిష్ణుంవా శి వమేవవా । సనాథామృతనాథావా తస్యానాస్తి హినిష్కృతిః । స్త్రీణామ నుపనీతానాం శూద్రాణాంచ జనేశ్వర। స్పర్శనే నాధికారోస్తి విష్ణోర్వా శంకరస్యచ॥" యని స్కాందవచనము ననగా శూద్రుఁడు నుపనయనము గాని వాడును స్త్రీయు బతితుఁడును శివలింగముగానివిష్ణువునుగానిస్పృశించిరేని నర కమగును బ్రాహ్మణస్త్రీ సహితము శ్రేయస్సును గోరెనేని వాని స్పృశింపఁగూ డదు - అట్లు స్పృశించి పూజించెనేని సువాసినియైనను విధవయైనను నిష్కృ తిలేనిపాపమునొందును - కనుక మీదఁజెప్పిన వారికి శివవిష్ణులయొక్కస్పర్శమం దుమాత్ర మధికారములేదని యర్థము - గనుక స్పృశింపక పూజింపవచ్చును గనుకనే "చత్వారోబ్రాహ్మణైః పూజ్యా స్త్రయోరాజన్యజాతిభిః । వైశ్యై ర్ద్వావేవ సంపూజ్యౌ తథైక శ్శూద్రజాతిభిః ॥" అని స్కాందవచనము అనగా బ్రాహ్మణులు సాలగ్రామములు నాల్గును క్షత్రియులు మూడునువైశ్యులు రెం డును శూద్రులొకటియు బూజింపవలెనని యున్నది. ఇకవారాహమందైనచో సాలగ్రామమునకే స్పర్శనిషేధముగాని ప్రతిమాదులకు లేదని యున్నది. ఎట్లని న "సాలగ్రామం నస్పృశేత్తు హీనవర్ణో వసుంధరే । స్త్రీశూద్రకరసంస్ప ర్శోవజ్రస్పర్శాధికోమతః । మోహాద్యస్సంస్పృశేచ్ఛూద్రో యోషిద్వాపి క దాచన । సపతేన్నరకేఘోరే యావదాభూతసంప్లవం । యదిభక్తిర్భవే త్తస్యాం స్త్రీణాంవాపి వసుంధరే । దూరాదేవా స్పృశన్పూజాంకారయే

తృ సమాహితః । సర్వవర్ణైస్తు సంపూజ్యాః ప్రతిమాస్సర్వదేవతాః।లింగా న్యపితుపూజ్యాని మణిభిః కల్పితానితు" అనియనగా నోభూదేవి! హీనజాతులు సాలగ్రామమును ముట్టగూడదు స్త్రీశూద్రుల హస్తస్పర్శము పిడుగునకంటె నధికమైనది కనుక నజ్ఞానముచే వారుముట్టిరేని ప్రలయ పర్యంతము ఘోరమైన నరకపాతము వారికిగల్గును ఒకవేళ సాలగ్రామపూజయందు వారికిభక్తిగల్గెనేని జాగరూకులై దూరమునుండి పూజింపవచ్చును. ఇక ప్రతిమలందైనచో సర్వదేవతలను సర్వవర్ణములవారును బూజింపవచ్చును - లింగములు మణులచే నిర్మించినవి పూజింపవచ్చును. ఇట్లువిష్ణుపురాణమందును "బ్రాహ్మణః క్షత్రియో వైశ్యశ్శూద్రశ్చపృథివీపతే। స్వధర్మతత్పరోవిష్ణు మారాధ యతినాన్యథా॥" అనియున్నది అనగా బ్రహ్మక్షత్ర వైశ్యశూద్రులు స్వధర్మము నాచరింపుచువిష్ణుపూజజేయునది లేనిచో గూడదనుట - ఇక ప్రయోగ పారిజాతములో నుదాహరించిన విష్ణుధర్మోత్తరవచనము "సాలగ్రామశిలాంవాపి చక్రాంకితశిలాంతథా। బ్రాహ్మణః పూజయేన్నిత్యం క్షత్రియాదిర్నపూజయేత్" అనియనగా సాలగ్రామమును ద్వారకా చక్రశిలను బ్రాహ్మణుడె పూజింపవలెను క్షత్రియాదులు పూజింపగూడదని యున్నదిగాని - అదిస్పర్శ సహితపూజా విషయమని తెలియునది - దీక్షలేనివారికి నిషేధమని కొందరు - తక్కినవిశేషము నేజేసిన పూర్త కమలాకరమందును నిర్ణయ సింధువునందును దెలియునది. ఇట్లుపార్థివలింగపూజయందును శూద్రున కధికారము గలదు - ఎట్లనిన "మృద్భస్మ గోశకృత్పిష్ట తామ్రకాంస్యమయంతు వా।కృత్వా లింగం సకృత్పూజ్యవసేత్కల్పాయుతందివి॥" యనితిథితత్వమందు భవిష్యవచనము - అనగా మృత్తికభస్మము గోమయము పిండి రాగి కంచు మొదలగువానిలో నొకదానిచే లింగము జేసి యొకమారైనను బూజించెనేని బదివేల కల్పములు స్వర్గ మందుండునని సర్వసాధారణముగ విధియున్నది మరియును వేదమంత్రము లక్కరలేకయే పూజావిధానము చెప్పబడినది. ఎట్లనిన - తిథితత్వమందె స్కాందవచనము "మృదాహరణసంఘట్ట ప్రతిష్ఠావాహ్వానమేవచ । స్థాపనం పూజనంచైవ విసర్జనమతః పరం । హరోమహేశ్వరశ్చైవ శూలపాణిః పినాకధృత్ । పశుపతి శ్శివశ్చైవ మహాదేవ ఇతిక్రమః॥" అనియనగా మృత్తిక దెచ్చుట మర్దించుట లింగము జేయుట యావాహనము స్థాపించుట యనగా ధ్యానించి లింగమందు బ్రవేశింప

జేయుటపూజించుట విసర్జించుటయునను నీయేడుక్రియలు పారుడనునది మొదలు
౧ శ్లోకమందు జెప్పిన యేడునామములు క్రమమున నుచ్చరింపుచు జేయవలెనను
ట-మరియును భవిష్యపురాణమందు "శర్వాయ క్షితిమూర్తయేనమః భవాయజ
లమూర్తయేనమః రుద్రాయాగ్ని మూర్తయేనమఃఉగ్రాయవాయు మూర్త
యేనమఃభీమాయాకాశమూర్తయేనమః పశుపతయె యజమానమూర్తయేన
మః మహాదేవాయ సోమమూర్తయేనమఃఈశానాయసూర్య మూర్తయేనమః
మూర్తయోష్టౌ భవస్యైతాః పూజ్యాః పూర్వాదితఃక్రమాత్। ఆగ్నేయాంతం
ప్రిపూజ్యాస్తు వేద్యాంలింగే శివంయజేత్॥" అనియున్నవి అనగా నిందు జెప్పిన
ట్లు నామములెనిమిదినుచ్చరింపుచు లింగమునకు చుట్టునున్న వేదికయందు నీశ్వ
రు నెనిమిది మూర్తులను దూర్పుమొదలుకొని యాగ్నేయ దిక్కున కు స
మాప్తిగ బూజించి లింగమందు బరమేశ్వరుని బూజించునది । ఇక్కడతూ
రుపనగా "నప్రాచీమగ్రతశ్శంభోః" అనిరుద్ర యామలమందు నిషేధవచన ము
న్నందున బూజ్యపూజకుల మధ్యము గ్రహింపగూడదు - మరియేమనిన బ్రసిద్ధ
మైన యెప్పటితూర్పునె గ్రహింపవలెను - అట్లు నవరాత్రమందు దేవీపూ
జాదికమందు నధికారముగలదు- ఎట్లనిన "ఏవంచ వింధ్యవాసిన్యాం నవరాత్రో
పవాసతః" । అనియుపక్రమించి "వైశ్యైశ్శూద్రై ర్భక్తియుక్తై ర్మ్లేచ్ఛైర
న్యైశ్చమానవైః" అనిహేమాద్రిలో భవిష్య వచనమున్నది అనగా నవరాత్రి
మందుపవసించి వైశ్యులు శూద్రులు భక్తిగల మ్లేచ్ఛులు మొదలగువారిచే స
హితము పూజింపబడుననుట - మరియును రూప నారాయణీయమందు భవి
ష్యవచనము "ఏవంనానామ్లేచ్ఛగణైః పూజ్యతేసర్వదస్యుభిః। వినామంత్రైస్తామ
సీస్యాత్కిరాతానాంతు సమ్మతా॥" అనియనగా నిట్లునానావిధమైన మ్లేచ్ఛగణ
ములచేతను దొంగలచేతగూడ దేవి పూజింపబడును నిట్లుకిరాతులకు సహిత
ము మంత్రములు లేకుండగ దామసపూజ విధింపబడినదనుట - అట్లువ్రతోపవా
సాదులందును శూద్రునకధికారము గలదు - శ్రవణవిధిచే సిద్ధమైనజ్ఞానముండు
టవలనను వైదికమంత్రము లక్కరలేక పోవుటవలన నని తెలియునది - ప్రాచీను
లు మాత్రము వైశ్యశూద్రులకు రెండు రాత్రులకంటె నెక్కుడుదినము లుపవాస
ము నంగీకరింపరు - ఏమనిన : వైశ్యాశ్శూద్రాశ్చయే మోహాదుపవాసంప్ర

కుర్వతే। త్రిరాత్రంపంచరాత్రం వా తేషాంవ్యుష్టి నవిద్యతే" అనిహేమాద్రిలో
భవిష్యవచనమున్నదిఅనగా వైశ్యులుగానిశూద్రులుగాని మూడురాత్రులైననునై
దురాత్రులైన నుపవాసముజేసిరేని వారికి బాపనిష్కృతిలేదని యున్నదంద్రు-కా
ని - యథార్థమాలోచించినచో ప్రకరణమును బట్టి యానిషేధముమహా తప
స్సులకని తెలియునది - నవరాత్రమం దుపవాసము తప్పదు - "నవరాత్రోపవా
సతః"అనియుపక్రమించి"బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైశ్శూద్రైరన్యైశ్చమాన
వైః। స్త్రీభిశ్చకురు శార్దూలతద్విధాన మిదంశృణు॥" అనిభవిష్య మందు శూ
ద్రునకును విధింపబడినది ఇట్లుప్రాయశ్చిత్తము శూద్రునకు జపహోమాదులు
లేకుండగ విధింపవలెను - అట్లువచనము "తస్మాచ్ఛూద్రం సమాసాద్యసదాధ
ర్మపథేస్థితం। ప్రాయశ్చిత్తం ప్రదాతవ్యంజపహోమ వివర్జితం॥" అనిమితా
క్షరలో నాంగిరస వచనము - ఇక్కడ జపహోమములులేని ప్రాయశ్చిత్తము
దానతీర్థయాత్రాదుల నుద్దేశించి శూద్రసంబంధము విధింపబడిన దనగూడదు
హావిరుభయత్వమువలె విశిష్టము నుద్దేశించినచోవాక్యభేదదోష మగును మరియు
ను ద్విజులకది సిద్ధింపకయే పోవును - కనుక శూద్రసంబంధిప్రాయశ్చిత్తము ను
ద్దేశించి జపహోమాదులు లేకుండుటను విధించినచోలాఘవముగూడ సంభవిం
చును - ఇక్కడ గొందరు ప్రధానమైన జపహోమములకే నిషేధముగానియం
గమైన వానికిగా దంద్రు కనుకనే మహార్ణవ మందు స్త్రీశూద్రులకు ప్రాయ
శ్చిత్తాంగమైన వ్యాహృతి హోమము లౌకికాగ్ని యందు విప్రునిచే జేయిం
పవచ్చునని యున్నదనిరి - అయిన నది చింత్యము ఏమనిన "ఆరంభే సర్వకృ
చ్ఛ్రాణాం సమాప్తౌచ విశేషతః। ఆజ్యేనైవచ శాలాగ్నౌజుహుయా ద్వ్యా
హృతీః పృథక్। శ్రాద్ధంకుర్యాద్వ్రతాంతేతు గోహిరణ్యాదిదక్షిణం। స్త్రీ
ణాంహోమోన కర్తవ్యః పంచగవ్యం తథైవచ ॥" అని యనగా సర్వకృ
చ్ఛ్రములకు నారంభ మందును సమాప్తియందు నాజ్యముచే గృహ్యాగ్నియం
దె వ్యాహృతులచే వేర్వేరుగ నాహుతులీవలెను మరియు వ్రతాంత మందు
గోహిరణ్యాది దక్షిణలతో శ్రాద్ధముజేయునది - స్త్రీలకైనచో హోమముబం
చగవ్యమును గూడదని జాబాలివచనముచే గృహ్యాగ్ని నియమింపబడినది అగ్ని
కి బ్రతినిధిలేదని నవమాధ్యాయమందున్నది లౌకికాగ్ని విధించు వచన మెక్కడ
నుగానరాదు గనుక విని గమకము లేనందున రెండిటికిని నిషేధము - ఇకశూ

ద్రునకు పదునొకండు సంస్కారములనియు స్త్రీలకారనియు నమోమంత్రమనియు మదనపారిజాతము మొదలగు సర్వగ్రంథములు చెప్పుచున్నవి - కనుకనే మహాదానములందు నధికారము - హిరణ్యగర్భదానమందు మాత్స్యవచనము - "స్త్రీణాంకుండాని విప్రేంద్ర యోన్యాకారాణి కారయేత్॥" అని యనగా స్త్రీలకు దానాంగహోమమునకు కుండము ముక్కోణముగ నుండవలెనని. ఇట్లు శారదాతిలక మందును - "వైశ్యానా మర్ధచంద్రాభం శూద్రాణాంచత్రికోణకం" అనియనగా వైశ్యులకు నర్ధచంద్రాకారముగను శూద్రులకు ముక్కోణముగను నగ్నికుండముండవలెననుట - స్త్రీశూద్రులకు సమానధర్మత్వమునుండియు నట్లనే యగును - కనుకనే మాత్స్యమందు హిరణ్యగర్భదానమందు "నరోవాయదివానారీసర్వం బ్రహ్మోత్థ సంభవం । యఃకరోతిమహాపుణ్యం శృణుతస్యాపి తత్ఫలం॥" అనియనగా పురుషుఁడు గాని స్త్రీగానిసర్వము బ్రహ్మోత్థనుండి పుట్టునది గనుక నెవ్వరీదానము జేతురో వారికాఫలము తప్పదు - అనియర్థము - ఇట్లు కామధేనుదాన మందాగ్నేయవచనము- "బ్రహ్మవిట్క్షత్ర శూద్రాణాం కర్తవ్యా యత్నతోనృప॥" అనియనగా నాల్గువర్ణముల వారును యత్నముచే జేయవలెననుట ఇట్లు భవిష్యోత్తరమందుహలపఙ్క్తిదానమందును "ప్రయత్నేన మహీపాల దానమేతన్నృపోత్తమ । దాతవ్యంభక్తి యుక్తేన స్త్రియావా పురుషేణవా॥" అనియున్నది-అనగా స్త్రీగానిపురుషుఁడు గాని భక్తితో నీదానము ప్రయత్నముచే జేయవలెననుట. బ్రహ్మాండమందు సప్తద్వీపదానమునందు - "సప్తద్వీపాహ్వయం దాన మేవంకృత్వాతు మానవః । నారీవా పురుషోవాపి వైరించం లోకమాప్నుయాత్॥" అనియున్నది అనగా స్త్రీగాని పురుషుఁడుగాని సప్తద్వీపదానమిట్లు చేసిరేని బ్రహ్మలోకము నొందుదురనుట-మరియు ధాన్యపర్వతదానమందును "దివ్యంవిమాన మారుహ్యానారీవాపురుషోపివా" యనియు నట్లు కార్పాసాచల దానమందు "ఇత్యుచ్చార్యనరోదద్యా న్నారీవావిధిపూర్వకం॥" అనియు తిలపర్వతదానమందు "పుణ్యక్షయాదిహాగత్య రాజాభవతి ధార్మికః । నారీవాతస్య పత్నీచ సుభగారూపసంయుతా॥" అనియునున్నది యనగా మీదజెప్పిన ధాన్యపర్వతాది దానములందధికారము స్త్రీకిని పురుషునికి నున్నదనియు దిలపర్వత దానముజేసెనేని బహుకాలము స్వర్గమనుభవించితిరుగ భూలోకమున రాజైపుట్టుననియు స్త్రీయైనచో

నట్టి చక్రవర్తికి భార్యయు బహుసౌందర్యవతియౌనగు ననుట - అట్లు "మాంధాత్రా యువనాశ్వేన కార్తవీర్యేణ చైవహి । దానమేతత్పురాదత్తం తత్పత్నీభి స్తథైవచ॥" అని యనగా పూర్వమందు మాంధాత యువనాశ్వుఁడు గార్తవీర్యుఁడు మొదలగు చక్రవర్తులు వారిభార్యలు నీదానము జేసిరనుట- అయిననిట్లు వచనమున్నందున నంతమాత్రమందే యధికారము సిద్ధించు ననగూడదు - అనువాదమగుటచే ఫలార్థమట్లు చెప్పఁబడినది - మరియేమనిన విచారించినచో "నరోవాయది వా నారీత్యాది; సామాన్యశాస్త్రమువిద్వద్విషయము గాక తప్పదు గనుక ద్విజపరమనుటయే తగును అయినను గొన్నిటిలో జతుర్వర్ణగ్రహణమున్నందున కొన్నిటిలో శూద్రునకుఁ గొన్నిటిలో స్త్రీకిని బరామర్శయున్నదని తెలియునది - స్త్రీశూద్రులకు సమానధర్మ ముండుట చేతను శ్రవణవిధిచే సిద్ధమైన విద్యగలుగుటను ఫలకామిత్వముండుట చేతను శూద్రునకుఁ గూడ నధికారము - అందువచనము "అధికారీ భవేచ్ఛూద్రః పూర్తధర్మేన వైదికే॥" అని యనగా ముందుచెప్పెడు పూర్తధర్మములందు శూద్రుడధికారి యగును వేదోక్తకర్మలందు గాడనుట అట్లు మోక్షధర్మమందునువచనము - "మంత్రవర్జం నదుష్యంతి కుర్వాణాః పౌష్టికీం క్రియాం॥" అనియనగా పౌష్టికకర్మలనుగూడ శూద్రులు మంత్రహీనముగ జేసిరేని దోషము లేదనుట - ఇక స్త్రీలకు బంచగవ్యమం దధికారము వైకల్పికము అట్లుపరాశరవచనము "స్త్రీశూద్రస్య విశుద్ధ్యర్థం ప్రాజాపత్యం సమాదిశేత్ । పంచగవ్యం తు కుర్వీత స్నాత్వా పీత్వా శుచిర్భవేత్॥" అని యనగా స్త్రీశూద్రులకుబ్రాయశ్చిత్తముగ బ్రాజాపత్యకృచ్ఛ్రము విధింపవలసినది - పంచగవ్యముచేసి దానిచే స్నానముపానము చేసెనేని శుద్ధియగునని విధియు మీఁద జెప్పిన నిషేధమున్నందున స్త్రీకి వికల్పము శూద్రునకు నిషేధమే లేదుగాని యత్రిమునివచనమొకటి యున్నది - ఎట్లనిన "పంచగవ్యంపిబేచ్ఛూద్రో బ్రాహ్మణస్తు సురాంపిబేత్ । ఉభౌతౌ తుల్యకర్మాణౌ పుమాఖ్యే నరకేవసేత్॥" అనియనగాపంచగవ్యముద్రావినశూద్రుడునుకల్లుద్రావిన బ్రాహ్మణుఁడునుసమానపాపముగలవారు పున్నామనరకమందు వసింతురని నిషేధమున్నదిగాని యది ప్రాయశ్చిత్తార్థముగాని చోనని తెలియునది - తక్కినవిశేషము ప్రాయశ్చిత్తరత్నమందుదెలియునది ఇట్లు "అధికారీ భవేచ్ఛూద్రః పూర్తధర్మే నవైదికే॥" యనివ్యా

సజాతూకర్ణ్యవచనములచేఁదటాకప్రతిష్ఠయుదేవప్రతిష్ఠయుమొదలగుపూర్తక
ర్మలందునధికారము గలదు-పూర్తకర్మ లేదనిన హేమాద్రిమదనరత్నములలో
జాతూకర్ణ్యవచనము "వాపీకూపతటాకాది దేవతా యతనానిచ । అన్నప్రదా
నమారామః పూర్తమిత్యభి ధీయతె ॥" అనియనగా బావి నూయి చెరువు
మొదలగు వాని ప్రతిష్ఠయు దేవప్రతిష్ఠయు నన్నసత్రముతోటవేయుటయుబూ
ర్తము లనబడుననుట మరియు నచ్చటనే నారదవచనము "గ్రహోప రాగే
యద్దానం సూర్యసంక్రమణేషుచ । ద్వాదశ్యాదౌచ యద్దానం తదేతత్పూర్త
ముచ్యతె॥" అని యనగా గ్రహణకాలమందును సంక్రాంతియందును ద్వాదశి
మొదలగు పుణ్యదినములందు నిచ్చుదానము గూడ బూర్తమనబడుననుట - మరి
యుశంఖవచనము "రోగిణాం పరిచర్యాచ పూర్తమిత్యభి ధీయతే॥" అనియన
గా రోగవంతులకు నుపచారము జేయుటయు బూర్తమేయన బడుననుట- మ
రియు స్మృత్యంతరము- "గ్రహోపరాగె యద్దానం సూర్యసంక్రమణేషుచ। బ
హిర్వేద్యాంచయద్దానం తత్పౌర్తిక ముదాహృతం ॥" అని యనగా గ్రహణ
సంక్రాంతులందిచ్చుదానము యజ్ఞమందు వేదికకు వెలపలనిచ్చు భూరిదానము
ను పూర్తమనబడును - కనుక కర్మవిపాకమందలి దానాదులందు నధికార
ము-అట్లుమనువచనము- "దానంధర్మంనిషేవేత నిత్యమైష్టికపౌర్తికం । శ్రౌ
తస్మార్తాదికర్మాంగం దానమిష్టంతుపౌర్తికం॥" అనియనగా దానము ధ
ర్మము నిష్టాపూర్తముల సంబంధించినవి నిత్యముజేయవలెను శ్రౌత స్మార్తక
ర్మలకంగమైనదానము పూర్తము - మరియు వ్యాస వచనము "వర్ణానా
మాశ్రమాణాంచ చాతుర్వర్ణ్యేయు ధిష్ఠిర । దానంధర్మం ప్రవక్ష్యామి య
థావ్యాసేనభాషితం ॥" అని యనగా వర్ణములు నాల్గింటికి నాశ్రమములు
నాల్గింటికి వ్యాసమనగ వేర్వేరుగ జెప్పఁబడిన దానమును ధర్మమును జెప్పెద
ననుట - తక్కిన విశేషము నే జేసిన దానకమలాకరమందు దెలియునది-ఇక్కడ
నిట్లు వచనములచే మహాదానము జలాశయప్రతిష్ఠ మొదలగు వేదమంత్రయుక్తమై
నకర్మలందు గూడ రథకారుని కాధానము మొదలగు వాని యందు వలె శూ
ద్రున కధికారము చెప్పబడినది- అక్కడ రెండు పక్షములున్నవి - ఎట్లనిన- వై
దికమంత్ర హీనముగ విప్రులచే జేయింపవలె నని యొకపక్షము ఏమనిన "మంత్ర
వర్జం నదుష్యంతికుర్వాణాః పౌష్టికీంక్రియాం॥" అని మోక్ష ధర్మమందు

వ్యాసవచనమున్నది - ఇట్లు మనువచనము "ధర్మేప్సవస్తు ధర్మజ్ఞాస్సతాం
ధర్మ మనువ్రతాః । మంత్రవర్జంనదుష్యంతి ప్రశంసాం ప్రాప్నువంతిచ" అని
యనగా ధర్మము గోరి ధర్మముదెలిసి సజ్జనులాచరించుధర్మమునననుసరింపు
చు శూద్రులు మంత్రహీనముగ ధర్మమాచరించిరేని దోషము నొందరుసరిమేక
దా స్తుతిపాత్రతనుగూడ నొందుదురనుట- ఇక్కడ మేధాతిథివ్యాఖ్యానమెట్లనిన-
మంత్రమక్కరలేని వ్రతోపవాసాదులు చేయుచుండిరేని శూద్రులకు దోషము
లేదని యర్థముగాని మంత్రయుక్తమైన కర్మలనుగూడ మంత్రహీనముగ జేసి
రేని దోషములేదని యర్థముగాదు ఏమనిన మంత్రయుక్త కర్మలుశూద్రు ను
ద్దేశించి విధింపనందునమంత్రహీనముగ నవియాచరించుట యప్రామాణిక మైన
యనుష్ఠానమై పోవునని యున్నదిగాని యదిసంగతముగాదు ఏమనిన స్థపతీష్టియం
దువలె శృంగగ్రాహికాన్యాయముచే విధానమందు మంత్రవర్జ్యత్వము విధిం
పబడినది అట్లుగానిచో మంత్రహీనవ్రతోపవాసాదికమందనధికారప్రసక్తిచే విధి
వై యర్థ్యము వచ్చును - కనుకనిది సన్నిధానము నిమిత్తమేయని తెలియవలె
ను - మరికొందరంద్రు - విప్రులు వైదికమంత్రములచేతనే హోమాదికము
చేయవలెను అట్లు పరాశర వచనము ముందువ్రాయబడును మాధవీయమందుని
ట్లనేయున్నది ఆచార్యకర్తృకములందు పౌరాణమంత్రములకు పాఠమే అట్లుయ
జమాను డుచ్చరించు పౌరాణమంత్రములుగూడ బఠింపవచ్చునని కల్పతరుప్మా
ర్తగౌడాదులు చెప్పుదురు అందుయుక్తమేదనిన శ్రవణవిధి యున్నది గనుక
శూద్రులకు శ్రవణమాత్రమే యుక్తము మీదజెప్పిన యుక్తులచే శ్రవణజన్యజ్ఞా
నమేవారికి గర్మాంగ మగునుగదా ! ఇకయాజమానము వైదికమంత్రము ప్రస
క్తించినచో నమస్కారమాత్రమే అట్లు "అనుమతోస్య నమస్కారోమంత్రః" అ
ని గౌతమవచనము మీదవ్రాయబడినది గౌడులు మైథిలులు నిట్లనె యందురు ఇ
ట్లుభయతోముఖీ దానమందు నమోమంత్రముచే హోమము "యజ్ఞోవై నమః" అ
నిశ్రుతి గూడనున్నది మరియుగౌతమవచనమందు అస్యయని శ్రుతమగు చున్న
షష్ఠి యజమానస్య యాజ్యా అనుదాని యందువలె శూద్ర సంబంధము దెలుపు
చున్నది- ఇకపౌరాణమంత్రము విప్రునకే ఏమనిన "అమంత్రస్యతుశూద్రస్య వి
ప్రో మంత్రేణ గృహ్యతే" యని వారాహవచనము మీదవ్రాయబడినది - ఇకనే
మనిన శుద్ధి వివేకమందు రుద్రధరుడను గ్రంథకర్త మాత్రము సమంత్రక

హోమము దత్తకుని ప్రతిగ్రహించుట కంగము గనుక మంత్రపాఠమందు స్త్రీశూద్రుల కధికారములేనందున వారికిదత్తకుడు సంభవింపడని చెప్పెనుగాని యదిచింత్యము ఏమనిన భర్త్రనుజ్ఞచే స్త్రీకి బ్రతిగ్రహము విధింపబడినది - అట్లు వసిష్ఠవచనము "నస్త్రీపుత్రందద్యాత్ప్రతిగృహ్ణీయాద్వాన్యత్రానుజ్ఞానాద్భర్తుః॥" అనియనగా భర్తయనుమతి లేకుండగ స్త్రీస్వయముగ పుత్రుని వ్వనుగూడదు ప్రతిగ్రహింపను గూడదనుట ఇదియు భర్తజీవించి యున్నపుడే లేనిచో స్వాతంత్ర్యముండును గనుక ననుజ్ఞయక్కరలేదు - ఇక్కడ మేధాతిథి భార్యాత్వమువలె దత్తకత్వముగూడ నదృష్టరూపము హోమసాధ్యమని చెప్పెను స్త్రీకిహోమము సంభవింపదు గదా అయినను వ్రతాదులందు వలె విప్రద్వారముగహోమాదులు చేయింప వలెనని హరినాథాదులంద్రు-గౌడనిబంధతత్వమందు నిట్లనే యున్నది. ఇట్లు శూద్రునకద్భుత రోగశాంతికర్మ విపాకములాదులందును "స్త్రీశూద్రాశ్చసధర్మాణః॥" అని స్మృతివలన నధికారమనితెలియునది. కనుకనే శూద్రుడుచేయు హోమమువిప్రద్వారముగ జేయ వలెనని పరాశరవచనము - ఎట్లనిన - "దక్షిణార్థంతు యోవిప్ర శ్శూద్రస్య జుహుయాద్ధవిః । బ్రాహ్మణస్తుభవేచ్ఛూద్ర శ్శూద్రస్తు బ్రాహ్మణోభవేత్॥" అనిదీనికి మాధవాచార్యునివ్యాఖ్యాన మెట్లనిన విప్రుడు దక్షిణకై శూద్రుని హవిస్సును శాంతిపుష్ట్యాదులకు వైదికమంత్రములచే వ్రేల్చిన యెడ విప్రునికే దోషము - శూద్రుడు హోమఫలము దప్పకపొందునని - ఇదినిర్ణయసింధువునందు సవిస్తరముగ జెప్పబడినది. కాబట్టి శూద్రులకు వైదికమంత్ర హోమమందంతటను రెండుపక్షములు - మంత్రముతోగూడ విప్రద్వారముగ జేయుటయొకటి లేదామంత్రహీనముగ నామచే జేయుట రెండవదియని సిద్ధించినది.

ఇక శూద్రునికి సంస్కారములు - అందు యమస్మృతి వచనము "శూద్రోప్యేవంవిధః కార్యో వినామంత్రేణ సంస్కృతః । నకేనచిత్సమ సృజచ్ఛందసాతంప్రజాపతిః॥" అని యనగా శూద్రుడునుగూడ నిట్లు సంస్కరింపబడవలెను గాని మంత్రములేకుండగ సంస్కారముగావలెను ఏమనిన వానినే వేదమునకైన నర్హునిగా బ్రహ్మసృజింపలేదు - ఇట్లువ్యాసవచనము గూడగలదు-"గర్భాధానంపుంసవనం సీమంతో జాతకర్మచ । నామక్రియానిష్క్రమోన్న ప్రాశనం వపనక్రియా । కర్ణవేధోవ్రతాదేశో వేదారంభక్రియావిధిః । కేశాంత

స్నాన ముద్వాహో వివాహాగ్ని పరిగ్రహః । త్రేతాగ్నిసంగ్రహ శ్చైవ సంస్కారాష్షోడశ స్మృతాః॥" అనియనగా నీపదియారును సంస్కారము లనబడునని చెప్పి "నవై తాఃకర్ణవేధాంతా మంత్రవర్జం క్రియాఃస్త్రియః। వివాహో మంత్రత స్తస్యా శ్శూద్రస్యా మంత్రతోదశ॥" యనియున్నది అనగానందు కర్ణవేధపర్యంతమైన తొమ్మిదిక్రియలును మంత్రములేకుండగ స్త్రీలకును జేయవచ్చును - వివాహము మాత్రము స్త్రీకైనను మంత్రపూర్వముగనే చేయవలెను- ఇకశూద్రునకు మంత్రములేకుండగ నీపదిసంస్కారములు గావలయుననుట- ఇకనేమనిన స్మృతికౌముదిలో మదనపాలుడు బ్రాహ్మణక్షత్రియవైశ్యులకు గర్భాధానసీమంతజాతకర్మ నామకరణాన్న ప్రాశన చూడోపనయనవ్రత చర్యాధ్యయన సమావర్తనవివాహయజ్ఞ దానములు మూడువర్ణములవారికే సమానములనియు శూద్రునికి వివాహముమాత్రమే సుమంతువచనములో ద్విజులకేయనియున్నందునను "వివాహమాత్రం సంస్కారం శూద్రోపిలభతాంసదా॥" యని బ్రహ్మాపురాణవచనమున్నందునను నని తెలియవలెనుకనుకశూద్రునికి జాత కర్మాదికములేదు అట్లుచూడాకర్మమును లేదుఏమనిన "చూడాకర్మద్విజాతీనాంస ర్వేషామేవధర్మతః" అని మనువచనము అనగాచూడాకర్మము ద్విజులకందరకేయనుట యనిచెప్పెనుగాని యదిచింత్యము-ఏమనిన సుమంతువచన ముపనయనాదిసామ్యముకొరకు జెప్పబడినది అట్లుగాక ద్విజులకేయని నియమము కొరకైనయెడలదానమందు నధికారముశూద్రునకు లేకపోవునుఇకమనువచనమునందు "ధర్మతః" అనియున్నందునశూద్రునకు హోమాదికము నిషిద్ధముగనుక మంత్రయుక్తమైనది ద్విజులకేయనవచ్చును అట్లు మనువచనము "బైజికై గార్భికై ర్హోమై శ్చూడామౌంజీ నిబంధనైః । బైజికం గార్భికంచైనోద్విజానామప మృజ్యతే॥" యనిఅనగాబీజమును గర్భమునుద్దేశించిన చూడామౌంజీహోమములచే బీజగర్భజన్యదోషముద్విజులకు నివర్తించుననుట - కనుకనట్టిహోమయుక్త సంస్కారములు ద్విజులకేదగుననుట - కనుకనే మదనరత్నమందు హిరణ్యగర్భదాన ప్రస్తావములో "గర్భాధానం పుంసవనం సీమంతోన్నయనంతథా । కుర్యుహిర్ణ్యగర్భస్యతతస్తే ద్విజపుంగవాః" అనియనగా హిరణ్యగర్భసాలగ్రామమునకు గర్భాధానపుంసవనసీమంతోన్నయనములు చేయుదురని చెప్పి "జాతకర్మాదికాః కుర్యాత్క్రియాష్షోడశచాపరాః॥" అనిజాతకర్మాది షోడశక్రియలు చేయవలెనను స్థలమం

దు మాత్స్యమందు స్త్రీకి జాతకర్మ నామకర్మ నిష్క్రమణాన్నప్రాశనచూడా
వివాహములారు సంస్కారములు శూద్రులకైనచో నీయారును పంచమహాయజ్ఞ
ములును గలసి పదునొకండని చెప్పబడినది-ఇట్లురూప నారాయణ హరిహరభా
ష్యములందుగూడ నున్నది - శూద్రుని కుపనయనము తప్ప గర్భాధానముమొ
దలుగ వివాహపర్యంతమైన సంస్కారములు తొమ్మిదనిజయపాలుడు చెప్పెను -
ఇకశార్ఙ్గధరుండైన చో "ద్విజానాంషోడశైవస్యుశ్శూద్రాణాం ద్వాదశైవహి।
పంచైవ మిశ్రజాతీనాం సంస్కారాః కులధర్మతః । వేదవ్రతోపనయన మ
హానామ్నీ మహావ్రతం । వినా ద్వాదశ సంస్కారా శ్శూద్రాణాం నామమం
త్రతః॥" అనియనగా ద్విజులకుపదారు సంస్కారములు శూద్రులకు బన్రెం
డు సంకరజాతులకైదును గులధర్మము చొప్పున సంస్కారము లనియు నందు
వేదవ్రతము లుపనయనము మహానామ్నీవ్రతము మహావ్రతము నీనాల్గుతప్పదక్కి
న పన్రెండును శూద్రునకనిచెప్పెను - అపరార్కుడైనచో"గర్భాధాన మృ
తౌపుంసః"అనుస్థలమునందు ఇదిచాతుర్వర్ణ్య పరముగాని ద్విజాతిమాత్ర పరము
గాదు అట్లైనయెడ నుపనయనము విధించియాపైని జెప్పవలసియుండునని చెప్పె
ను - కనుక నతనిమతమందు గర్భాధానపుంసవనసీమంత జాతకర్మ నామకర
ణ నిష్క్రమణాన్నప్రాశనచౌలములను నెనిమిదియగును- కల్పతరువునందు "వివా
హమాత్రం సంస్కారం శూద్రోపిలభతాం సదా" యను బ్రాహ్మవచనము వల
న వివాహమాత్రమని యున్నది - ఇట్లుమతభేదములున్నను సచ్ఛూద్రులకెక్కు
డు సంస్కారములు హీనశూద్రులకు దక్కువ సంస్కారములనిగాని దేశ భేద
ముచేతగాని వ్యవస్థ సిద్ధించునని తాత్పర్యము - ఇకమనువచనము " నశూద్రే
పాతకంకించి న్నచసంస్కారమర్హతి " యనియున్నది దానికి మేధాతిథివ్యా
ఖ్యాన మెట్లనిన సామాన్యముగా నిషేధింప బడిన చౌర్యము నసత్యము మొదలగు
నవి జేసినను జెప్పినంత పాపముశూద్రునికి గలుగ దనియు ద్విజులవలె నుపనయ
నాది సంస్కారములకు శూద్రుడు తగడనియు తాత్పర్యమని - కనుక బూర్వో
క్తయమాది స్మృతులచే సిద్ధమైన సంస్కారములు శూద్రునకును మంత్ర హీన
ముగ జేయవలయునని సంక్షేపము అందు చౌలమందు శూద్రులకు పంచ శి
ఖలుంచుట మొదలగుపక్షము లేదు - ఏమనిన నదిగోత్రచిహ్నము శూద్రునకుఁ

గోత్రములేదు గదా - ఇక "తస్మాదాహుస్సర్వాః ప్రజాః కాశ్యప్యః" అనుశతప
థశ్రుతివలనను ననగా గశ్యపసంతతి యగుటచే సర్వప్రజలు కాశ్యపులన బడుదు
రనుటను "గోత్రనాశేతుకాశ్యపః॥" అని యనగా గోత్ర మెరుగనిచో గాశ్యపగో
త్ర ముచ్చరింపవలెనని హేమాద్రిలో నుదాహరించిన వ్యాఘ్రపాద వచనము వ
లనను గాశ్యపగోత్రమున్నది కనుకనే "పిండాది నిర్వపేద్వీర నామతో గోత్రతోపి
చ॥" యని యనగా పిండదానము మొదలగునది నామముచేతను గోత్రముచేత
ను గావలెనని హేమాద్రిలో శూద్రశ్రాద్ధమునందు భవిష్యవచన మున్నది- ఐ
నను నది శ్రాద్ధ మందే యుపయోగించును - ప్రవరప్రాప్తికి ప్రమాణమేమి
యుగానరాదు ఋషిసంతతి గాదు గదా - కనుకనే మనువు ద్విజులకే వైది
క ధర్మయుక్తమని చెప్పెను శూద్రున కథార్థసిద్ధమైన కేశక్షౌరము మాత్ర
ము నివారింపఁబడదని మేధాతిథి చెప్పెను - అందు చాలమంది శూద్రులకు
ముండనమైనను సిగధరించుటనైనను వికల్పముగ నగును అట్లు వసిష్ఠ వచనము
"శూద్రస్యానియతాః కేశ వేశాః॥" అనియున్నది. కనుకనే హారీతస్మృతిలో "స్త్రీ
శూద్రౌతుశిఖాంఛిత్వా క్రోధాద్వైరాగ్యతో పివా। ప్రాజాపత్యం ప్రకు
ర్యాతాం నిష్కృతి నాన్యథాభవేత్॥" అని యనగా స్త్రీశూద్రులు కోపము
చేనైనను వైరాగ్యముచే నైనను శిఖను ఛేదించుకొనిన యెడ ప్రాజాపత్యకృచ్ఛ
ము ప్రాయశ్చిత్తము గానిచో నిష్కృతిలేదని యున్నది కనుకనే గౌడస్త్రీలలో
విధవలకు గేశక్షౌరములేదు - ఇక పాద్మవచనము - "నశిఖీనోపవీతీస్యాన్నో
చ్చరేత్సం స్కృతాంగిరం। మధ్యపత్రే నభుంజీత బ్రహ్మవృక్షస్యభామిని॥" అని
యనగా శూద్రుఁడు శిఖనుధరింప గూడదు ఉపవీతము వేసుకొనగూడదు సం
స్కృతవాక్కు నుచ్చరింప గూడదు బ్రహ్మమేడి చెట్టు రేకులు మూడిటిలో మ
ధ్యదళమందు భుజింపఁగూడదని శిఖానిషేధమున్నదిగాని - అదిముండనపక్షమం
దని తెలియునది - తక్కినవిశేషము నిర్ణయసింధువునందు దెలియవలెను-అట్లు
శూద్రులకుఁ బంచమహాయజ్ఞములునున్నవి - అట్లు యాజ్ఞవల్క్య వచనము -
"భార్యారత శ్శుచి భృత్యభర్తా శ్రాద్ధ క్రియా రతః। నమస్కారేణ మం
త్రేణ పంచయజ్ఞాన్ నహాపయేత్॥" అని యనగా శూద్రుఁడు భార్యయందత
త్పరుడై శుద్ధిగలిగి భృత్యుల బోషింపుచు శ్రాద్ధక్రియ యందాసక్తుఁడై నమస్కా
రమంత్రముచే బంచయజ్ఞను లాచరింపవలె ననుట . అట్లుభారతమందు రాజ

ధర్మములలో "తస్మాచ్ఛూద్రః పాకయజ్ఞై ర్యజేతావ్రతవాన్ స్వయం । ద
క్షిణా పాకయజ్ఞానాం హిరణ్యంతువిధీయతే॥" అని యనగా గనుక శూద్రుఁడు
తాను నియమవంతుఁడు గాకున్నను పాకయజ్ఞము లాచరింపవలెను పాకయ
జ్ఞములకు హిరణ్యము దక్షిణగా విధింపఁబడినది - అవియు వాజసనేయిశా
ఖచే జేయవలెను- ఏమనిన - "శూద్రావాజసనేయినః॥" అని దక్షస్మృతి గౌడ
నిబంధనమం దుదాహరింపఁబడినది - హరిహరభాష్యమందు వివాహప్రకరణ
మందు నిట్లు చెప్పఁబడినది - తక్కినది ప్రయోగమందు స్పష్టపడునని సంక్షేప
ము—॥ఇట్లు జగద్గురు నారాయణభట్టసూరికి బుత్రుఁడగు రామకృష్ణ భట్టుని
తనయుఁడగు కమలాకరభట్టునిచేరచియింపఁబడిన శూద్రధర్మమందుశూద్రసం
స్కారప్రకరణము॥— ఇకశూద్రశ్రాద్ధనిర్ణయము- "అందుశ్రాద్ధక్రియారతః॥"
అని మీఁద జెప్పిన వచనముచే నిత్యనైమిత్తిక కామ్యశ్రాద్ధములం దధికారము సి
ద్ధించినది - ఇట్లు స్త్రీలకునగును అట్లువచనము "స్వభర్తృప్రభృతిత్రిభ్యస్స్వ
పితృభ్యస్తథైవచ । విధవాకారయేత్ శ్రాద్ధం యథాకాల మతంద్రితా॥" యని
యనగా విధవయగు స్త్రీతన భర్తమొదలుగ ముగ్గుర నుద్దేశించియు దనపిత్రా
దుల నుద్దేశించియు శ్రాద్ధము యథాకాలముగ జేయవలెనని స్మృతి రత్నావళి
లో వృద్ధమను వచనము - అట్టిశ్రాద్ధము స్త్రీశూద్రులకు మంత్రహీనముగ నగు
ను - అట్లు హేమాద్రిలో మరీచి వచనము - "స్త్రీణామమంత్రకం శ్రాద్ధంత
థాశూద్రాసుతస్యచ । ప్రాగ్ద్విజాశ్చ వ్రతాదేశా త్తేచకుర్యు స్తథైవచ॥"
యని యనగా స్త్రీయు శూద్రుఁడు ననుపనీతద్విజుఁడును జేయు శ్రాద్ధమమం
త్రకముగ గావలెననుట - మరియును "అయమేవవిధిఃప్రోక్త శ్శూద్రాణాంమం
త్రవర్జితః । అమంత్రస్యతు శూద్రస్య విప్రోమంత్రేణ గృహ్యతే॥" అనిపాద్మ
వచనము అనగా దీని విచారముమీదజేయబడినది-ఇది శ్రాద్ధప్రకరణమైననుసంకే
తమగుటచే శూద్రునికి స్నానదానాది సర్వకర్మలందును విప్రుడె మంత్రపా
ఠముచేయవలెను అదియును పౌరాణ మంత్రముననే యని తెలియునది ఇట్లు
స్త్రీకినని శూలపాణిగ్రంథమందున్నది - ఇక ననుపనీతద్విజుఁడనగ చూడా క
ర్మలేకుండమూఁడువర్షములకు లోపువయసుగలవాఁడని తాత్పర్యము అట్లుసు
మంతువచనము - "అనుపేతోపి కుర్వీతమంత్రవత్పితృమేధికం । యద్యసౌ కృ
తచూడస్స్యా ద్యదిస్యాచ్చ త్రివత్సరః॥" అని యనగా ననుపనీతుఁడైనను చూడా

కర్మ జరిగినచో పితృకర్మను మంత్రయుక్తముగ జేయవచ్చును లేదా మూడు వత్సరములవయస్సు పూర్ణమైనను నట్లనే చేయవచ్చుననుట - స్మృత్యర్థసార మందు మాత్రమనుపనీతులు స్త్రీశూద్రులును శ్రాద్ధమును మరియొక విప్రునిచే మంత్రయుక్తముగ జేయించవలెను లేదా మంత్రహీనముగ స్వయముగానైన జేయవచ్చునని యున్నది - ప్రయోగపారిజాతమందైనచో ద్విజస్త్రీలు మాత్రము సంకల్పము స్వయముగజేసి తక్కిన శ్రాద్ధ ప్రయోగమంతయు వైదిక మంత్రముతో బ్రాహ్మణద్వారముగ జేయింపవచ్చునని యున్నది - కనుకనే హేమాద్రిలో స్త్రీ ణామమంత్రకమను నది యవివాహిత స్త్రీలకని యున్నది- అనుపనీతుడైనయెడ వైదికమంత్రముతో సర్వము స్వయముగనే చేయవచ్చును- తక్కిన విశేషము నిర్ణయసింధువునందు దెలియునది - శూద్రునికెపుడునామ శ్రాద్ధమే అట్లు సుమంతువచనము - "సదాచైవతుశూద్రాణామామశ్రాద్ధం విధీయతే॥" అనియున్నది - మరియు పృథ్వీ చంద్రోదయమందు మాత్స్యవచనము - "ఏవం శూద్రోపి సామాన్యం వృద్ధిశ్రాద్ధంచ సర్వదా। నమస్కారేణ మంత్రేణకుర్యాదామాన్న వత్సదా॥" యని అనగా నిట్లు శూద్రుండును సామాన్య శ్రాద్ధమును వృద్ధిశ్రాద్ధమునుగూడ నమస్కారమంత్రముతో నామద్రవ్యముచేతనే చేయవలెననుట- మరియునందులో వృద్ధ పరాశరవచనము - "ఆమాన్నేనతు శూద్రస్యతూష్ణీంతు ద్విజ పూజనం। ఆమశ్రాద్ధంతు నిర్వాప్య సజాతీన్ప్రాశయేదథ॥" యనిఅనగా శూద్రున కామాన్నము చేతనే శ్రాద్ధము అపుడుమంత్రహీనముగ బ్రాహ్మణ పూజనము ఇట్లామశ్రాద్ధముజేసి స్వజాతికన్నము పెట్టవలెననుట- మరియును "ఆమం శూద్రస్య పక్వాన్నం పక్వముచ్ఛిష్ట ముచ్యతె" యనియనగా శూద్రునకామాన్నమే పక్వాన్నమనబడును పక్వాన్న ముచ్ఛిష్ట మనబడునని యున్నది కనుకనే శూద్రగృహమందు బక్వాన్నహోమముగూడదండ్రు - మరియుహేమాద్రియందు భవిష్యవచనము "ధర్మేప్సవస్తుధర్మజ్ఞాయది శూద్రాః ప్రకుర్వతే । అగ్నౌకరణమంత్రశ్చ నమస్కారో విధీయతే" అని యనగా ధర్మముగోరి ధర్మజ్ఞులైన శూద్రులు శ్రాద్ధము జేయునెడ నగ్నౌకరణమంత్రము నమస్కారమని యనగా- "అగ్నయేకవ్యహానాయనమః । సోమాయ పితృ మతేనమః॥" అనిమంత్రమనుట - మరియును "ఆవాహనాదికర్తవ్యం యథాశూద్రేణ తచ్ఛృణు । దేవానాం దేవనామ్నాతు పితౄణాంనా

మగోత్రతః । పిండాని నిర్వాపె ద్వీరనామతో గోత్రత స్తథా శూద్రాణాం కాశ్యపంగోత్రం"అని హేమాద్రి - అనగాశూద్రశ్రాద్ధమందావాహనాదిక మెట్లు చేయవలె ననిన - దేవనామముచే దేవతలకును నామగోత్రములచే బితృదేవతలకును నావాహనము శూద్రులకు గోత్రమనగ కాశ్యపగోత్రమని హేమాద్రిలో నున్నది- ఇట్లుతర్పణాదిక మందును దెలియునది - కనుక ఋషిసంతతిగానందున గోత్రమేలేదనువారు మూర్ఖులేయని తెలియునది- ఇకపిండ దానమునకు హేమాద్రిలో భవిష్యవచనము "శూద్రస్తు గృహపాకేన తత్పిండాన్నిర్వపేత్తథా। సక్తుమూలం ఫలంతస్య పాయసం వాభవేత్స్మృతం॥" అనియనగా శూద్రుడు గృహపక్వాన్నముచే పిండము లీవచ్చును అట్లు సక్తుపిండి ఫలమూలములు పాయసము వీనిచే నైనను జేయవచ్చుననియున్నది - కనుక "పక్వముచ్ఛిష్టముచ్యతే॥" యనునది విహితము గాని యన్నమునకని తెలియునది-శ్రాద్ధము పక్వాన్నముతో గూడదనియైనను గావచ్చును శూద్రుడుచేయు వైశ్వదేవమునకని స్మార్త గౌడులందురు - అట్లుగానిచో ననగా నంతటను శూద్రునియన్నముచ్ఛిష్టమే యైనచో శ్రాద్ధమందామము స్వయముగ సిద్ధించును గనుక నామవిధి వ్యర్థమేయగును - కనుకనట్టివిధిచే శ్రాద్ధమందంతట నామము ప్రాప్తింపుచుండగ బ్రతిప్రసవముగ బిండదానమునకు పాయసాదికము విధింపబడినది - ఇక "దేవతాభ్యః పితృభ్యశ్చ"యని మొదలగునదియైనమస్కారమంత్రమని విజ్ఞానేశ్వర మదనపాలాదులంద్రు- హేమాద్రి మాత్రము "శూద్రోప్యమంత్రవత్కుర్యాద నేనవిధినాబుధః" అనిమంత్రమునకు నిషేధ మున్నందున నామమంత్రముచేత నేయనిచెప్పెను- ఇకపృథ్వీచంద్రోదయమందుస్కాందవచనము "రాజకార్యనియుక్తస్య బంధ నిగ్రహవర్తినః । వ్యసనేషుచ సర్వేషు శ్రాద్ధం విప్రేణకారయేత్॥" అనిఅనగా రాజకార్య వ్యగ్రుడై యున్నను కైదులోనున్నను మరియేవిధమైనవ్యసనములో నున్నను శ్రాద్ధము విప్రునిచే జేయింప వలెనని ద్విజులకు జెప్పి యున్నది అదిశూద్రులకును దుల్యమే - మరియేమనిన శూద్రునకుబ్రతినిధి మాత్రము విప్రుడు గూడదు అట్లువచనము"బ్రాహ్మణో హీనవర్ణస్య నకుర్యాద్దౌర్ధ్వదైహికం । శూద్రోపివా బ్రాహ్మణస్య వినా పారశవాత్క్వచిత్ ॥" అనియనగా హీనవర్ణునికి బ్రాహ్మణుడు ప్రతినిధియై శ్రాద్ధము జేయగూడదు-శూద్రుడైనను బ్రాహ్మణునికి బ్రతినిధిగా గూడదు మరియేమనిన - పారశవుడన

గ బ్రాహ్మణుడు వివాహమాడిన శూద్రస్త్రీకి బుట్టినవాడుమాత్రము ప్రతి నిధి గావచ్చును - అని పృథ్వీచంద్రోదయమందు పరాశరవచనము - ఇకవిష్ణుపురాణమందు "దానంచదద్యాచ్ఛూద్రోపి పాకయజ్ఞైర్యజేతవా। పిత్ర్యాదికంచ యత్సర్వం శూద్రః కుర్వీతతేనవై॥" అనియున్నది అనగా శూద్రుడును దానములీవచ్చును పాకయజ్ఞము లాచరింపవచ్చును అట్టి పక్వాన్నముచేతనే పితృకర్మలాచరింప వచ్చునని అదియుగాంతరవిషయ మని స్మార్తగౌడులు - ఇక భారతమందు రాజధర్మములలో "యవనాః కిరాతా గాంధారాశ్చీనాః శబరబర్బరాః । శకాస్తుషారాః కంకాశ్చ పహ్లవాశ్చాంధ్రమద్రకాః" అని యీజాతుల నుద్దేశించి "బ్రహ్మక్షత్ర ప్రసూతాశ్చ వైశ్యాశ్శూద్రాశ్చ మానవాః । కథంధర్మాంశ్చరిష్యంతి సర్వేవిషయవాసినః॥" అనియనగా బ్రహ్మక్షత్రవైశ్యశూద్రులును మీదజెప్పిన సంకరజాతులు నెట్లుధర్మ మాచరింపవలెనని ప్రశ్నముజేసి "వేదధర్మ క్రియాశ్చైవ తేషాం ధర్మోవిధీయతే। పిత్ర్యయజ్ఞాస్తథాకూపాః ప్రపాశ్చ శయనానివా । దానానిచయథాకాలం ద్విజేభ్యో విసృజేత్సదా । దక్షిణాసర్వ యజ్ఞానాం దాతవ్యాభూతిమిచ్ఛతా। పాకయజ్ఞా మహార్హాశ్చ కర్తవ్యా స్సర్వదస్యుభిః॥" అనియున్నది అనగావేదోక్త ధర్మక్రియలు గూడ వారికి ధర్మముగ విధింపబడినవి మరియు కూపప్రపాశయ్యాది దానములును పితృయజ్ఞములును యథాకాలముగ ద్విజులకు నీవలెను సర్వయజ్ఞములకు దక్షిణ విధింపబడినందున పూజ్యములగు పాకయజ్ఞములు గూడ నందరు సంకరజాతులు చేయవలెనని - శ్రాద్ధమువిధింపబడినది- అదియు సజాతీయులకు భోజనమిచ్చుట ద్రవ్యమిచ్చుట మొదలగు తాత్పర్యమునని తెలియవలెను - అట్లు విష్ణుస్మృతి యాశనసస్మృతియు "నపక్వంభోజయేద్విద్వాన్ సచ్ఛూద్రోపి కదాచన । భోజయన్ ప్రత్యవాయీస్యాన్న చతస్య ఫలంలభేత్॥" అని యనగా సచ్ఛూద్రుడైనను బక్వాన్నముచే శ్రాద్ధమెప్పుడును జేయగూడదు అట్లు భుజింపజేసెనేని ప్రత్యవాయము గల్గును శ్రాద్ధమువ్యర్థమునగుననుట - కనుక నామశ్రాద్ధ మేచేయవలెనని తాత్పర్యము - ఇకద్విజులకు పాకనియమము విధించు శ్రాద్ధము లందును శూద్రునకామమే గావలెను అవి యేవనిన లఘుహారీత వచనము. "ఏకోద్దిష్టంతు కర్తవ్యం పాకేనైవ సదాస్వయం॥" అని యనగానేకోద్దిష్ట శ్రాద్ధమెప్పుడును పాకముచేతనే చేయవ

లెననుట మరియు స్మృతిదర్పణమందు గాలవవచనము- "మృతాహంచ సపిండంచ గయాశ్రాద్ధం మహాలయం । ఆపన్నోపి నకుర్వీత శ్రాద్ధమామేన కర్హిచిత్॥" అని యనగా ప్రత్యాబ్దికము సపిండీకరణము గయాశ్రాద్ధము మహాలయము నీశ్రాద్ధముల నాపదగల్గు నప్పుడును నామముచేఁ జేయఁగూడదు పాకముచేతనే చేయవలెననుట - అనియిట్లున్నను శూద్రునకక్కఱలేదు - ఏమనిన "సదా చైవతు శూద్రాణా మామశ్రాద్ధం విధీయతే॥" యని సుమంతు వచనము విధింపుచున్నది- ఇకశూద్రునకు దశపిండాదిక మామముచేతనేయని హలాయుధుఁడు చెప్పినది యుక్తముగాదు మీఁదజెప్పినట్లు పాయసాదికము గూడ బ్రతిప్రసవముగ విధింపఁబడినది - అట్లు శూద్రుఁడు చేయునామశ్రాద్ధము నపరాహ్ణ మందే కావలెను ద్విజులకు వలె పూర్వాహ్ణమందు గూడదు - "మధ్యాహ్నాత్పరతో యస్తు కుతుపస్సముదాహృతః । ఆమశ్రాద్ధంతు తత్రైవ పితౄణాందత్తమక్షయం॥" అని సుమంతువచనముఁ అనగా మధ్యాహ్నము దాటినపైని దినము పదునైదు ముహూర్తములలో నెనిమిదవదికుతుపమనబడును అదియామశ్రాద్ధమునకు విహితము అపుడిచ్చునది పితృదేవతల కక్షయము - అనునది హేమాద్రియందు నపరార్కమందు నుదాహరింపఁబడినది - పుత్రజన్మయందు హిరణ్యశ్రాద్ధమే అట్లుహేమాద్రిలో సంవర్తవచనము - "పుత్రజన్మని కుర్వీతశ్రాద్ధం హేమ్నైవ బుద్ధిమాన్ । నపక్వేననచామేన కల్యాణాన్యభి కామయన్ ॥"అని యనగా పుత్రుఁడు పుట్టినపుడు బుద్ధిమంతుడగువాడు కల్యాణము గోరెనేని హిరణ్యశ్రాద్ధమె చేయవలెను పక్వాన్నముచేగాని యామాన్నముచేగాని కూడదని ఆమహేమశ్రాద్ధాదికమందు విశేషము నిర్ణయసింధువులో దెలియవలెను ఇకక్రియానిబంధనుగ్రంథమునవ్యాసవచనము-"హిరణ్యామామ శ్రాద్ధీయంలబ్ధంయత్క్షత్రియాదితః।యథేష్టంవినియోజ్యంస్యాద్భుంజీయా ద్బ్రాహ్మణాత్స్వయం॥"అని యనగా హిరణ్యముగానియామద్రవ్యముగాని శ్రాద్ధమందు దొరికినది క్షత్రియాదులవలననైనచో యథేష్టముగవినియోగము జేయవలెను బ్రాహ్మణుని వలననైనచో స్వయముగాభుజింపవలెననుట - అనగా నెవ్వరిచ్చినను నాద్రవ్యముచే శ్రాద్ధవైశ్వదేవాదికముచేయగూడదనుట - కనుకనే దేవోద్దేశముచే నిచ్చినది దేవతాంతరమున కెట్లీగూడునని దేవయాజ్ఞకుఁడు చెప్పెను - శూద్రుడిచ్చిన దాని విషయమై యక్కడనే చెప్పఁబడినది - షట్త్రింశన్మతము- "ఆమం శూద్రస్య

యత్కించి చ్ఛ్రాద్ధికం ప్రతిగృహ్యతే । తత్సర్వంభోజనాయాలం నిత్యనైమి
కే నతు" అనియనగా శూద్రుని శ్రాద్ధమందు నొకించుక యామద్రవ్యమెద్ది ప్ర
తిగ్రహించినను అదియంతయు భోజనమునకు సరిపడియుండవలెను నిత్యనైమిత్తి
కములకు గూడదనుట - గౌడశుద్ధి తత్త్వమం దంగిరోవచనము -"శూద్రవేశ్మ
నివిప్రేణక్షీరం వాయది వాదధి । నివృత్తేన నభోక్తవ్యం శూద్రాన్నంతదపిస్మృ
తం । శూద్రాద్విప్ర గృహేష్వన్నంప్ర విష్టంతు సదాశుచి॥" అనిఅనగాశూ
ద్రగృహమందు పాలుగాని పెరుగుగాని నియమస్థుడు భుజింప గూడదు అదియు
ను శూద్రాన్నమే యనబడును శూద్రునివలన విప్రగృహమందు బ్రవేశించిన య
న్నము సదాశుచియె యగును-మరియు పరాశరుడు "తావద్భవతి శూద్రాన్నం
యావన్నస్పృశతి ద్విజః । ద్విజాతికరసం స్పృష్టం సర్వంతన్నవిరుధ్యతే॥" అ
నిచెప్పెను అనగా ద్విజుడు స్పృశింపకున్నంతవరకె శూద్రాన్న మనబడును ద్వి
జుడుముట్టినచో సర్వము శుద్ధమగుననుట-అట్లువిష్ణు పురాణమందును "సంప్రోక్ష
యిత్వాగృహ్ణీయాచ్ఛూద్రాన్నం గృహమాగతం॥" అనియనగా గృహమునకు
దెచ్చిన శూద్రాన్నమును బ్రోక్షించి గ్రహింపవచ్చుననుట - అట్లంగిరో వచన
ము "పాత్రాంతరగతం గ్రాహ్యం దుగ్ధం స్వగృహమాగతం॥" అనియనగా ద
నగృహమునకు దెచ్చిన దుగ్ధమును పాత్రాంతరముచే గ్రహింపవచ్చునని - అట్ల
నుపనీత స్త్రీశూద్రాదుల కుత్తరీయము చేతనే సవ్యాపసవ్యములని తెలియవ
లెను. అట్టి యుత్తరీయము వస్త్రములేనిచో రెండుమూడు నాలుగంగులము
ల వెడలుపుగల గుడ్డ పరిమండల మైనను గావచ్చును - "షణ్ణవత్యంగులం దీ
ర్ఘ" మని జాతూకర్ణ్య వచనముచే దొంబది యారంగులముల పొడవుండ
వలసినది - అదిలేనిచో నుపవస్త్రమె యగునని బ్రహ్మవచనము "అపసవ్యంక్ర
మాద్వస్త్రం కృత్వాకశ్చిత్స గోత్రజః॥" అనియున్నదని మైథిల వాచస్పతిచెప్పె
ను స్మృతి కౌముది యందుబౌధాయనుడు - శూద్రాణామని యుపక్రమించి
ఉపనీతం వస్త్రవిన్యాసాత్ అనిచెప్పెను. శంఖవచనము"చతుర్భిర్దర్భ పుంజీ
లైర్బ్రాహ్మణస్య పవిత్రకం।ఏకైకన్యూనముద్దిష్టం వర్ణేవర్ణేయథాక్రమం॥"
అనియనగా నాలుగుదర్భ దలములతో గట్టినపవిత్రము బ్రాహ్మణుడు ధరింప
వలెను - అందొక్కొక దలము తక్కువగా దర్భలతో గట్టిన పవిత్ర ములను
క్రమముగ క్షత్రియవైశ్య శూద్రులు ధరింపవలెననుట - మండలాద్యర్చనమం

దు "శూద్రస్యాభ్యక్షణంమత" మని మొదలుగనిర్ణయసింధువునందు దెలియవలెను. శూద్రునికి తిలకవిధి పరాశర పురాణమందున్నది - "ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రం చవర్తులంచతురశ్రకం । అర్ధచంద్రాదికం లింగం వేదనిష్ఠోనధారయేత్॥ అనియనగా నుదుట మీదికి రేఖదీయుట యూర్ధ్వపుండ్రము - అడ్డముగ మూడుదీర్ఘరేఖలు త్రిపుండ్రము- వర్తులము చతురశ్రముప్రసిద్ధములే-యిట్లు నాల్గు విధములు తిలకములు ఇకనర్ధ చంద్రాద్యాకార తిలకములు వేదనిష్ఠుడు ధరింపగూడదనుట . ఇక్కడవేదనిష్ఠుడనుటచే శూద్రాదుల కనుజ్ఞయీబడినది- మదన పారిజాతమందు బ్రాహ్మవచనము - ఊర్ధ్వ పుండ్రం ద్విజఃకుర్యాత్ క్షత్రియస్తుత్రిపుండ్రకం । అర్ధచంద్రంతు వైశ్యస్య వర్తులం శూద్రజాతిషు॥" అనియున్నది అనగా నూర్ధ్వపుండ్రము విప్రుడును త్రిపుండ్రము క్షత్రియుడును నర్ధచంద్రము వైశ్యుడును వర్తులతిలకము శూద్రుడును ధరింపవలె ననుట- విష్ణువు నాశ్వలాయనుడును "శంఖచక్రాద్యంకనంచ గీతనృత్యాదికం తథా।ఏకజాతేరయం ధర్మోన జాతుస్యాద్ద్విజన్మనః॥" అనిచెప్పిరి అనగా శంఖచక్రాదిచిహ్నములు ధరించుటగీత నృత్యాదులు నేర్చుటయివి శూద్రునివి ధర్మములు ద్విజులకివి గూడదనుట - పురుషార్థ ప్రబోధము శివసర్వస్వము మొదలగువానిలో మాత్రము స్త్రీశూద్రులకు విభూతి ధారణముగూడ జెప్పబడినది - ఇట్లు రామకృష్ణ భట్టాత్మజుడగు కమలాకర భట్టునిచే రచింపబడిన శూద్రధర్మమందు శూద్రశ్రాద్ధనిర్ణయము ముగిసెను.

ఇకశూద్రులకు విహిత నిషిద్ధ ధర్మములు - అందులఘుపరాశర వచనము "విక్రీణన్మద్యమాంసాది త్వభక్ష్యస్యచ భక్షణాత్ । కుర్వన్నగమ్యాగమనం శూద్రః పతతితత్క్షణాత్। కపిలాక్షీర పానేన బ్రాహ్మణీ గమనేనచ । వేదాక్షరవిచారేణ శూద్ర శ్చండాల తాంవ్రజేత్॥" అనియనగా మద్య మాంసాదులమ్మినను నభక్ష్యవస్తువులు భక్షించినను అగమ్యస్త్రీలతో సంగము చేసినను పతితుడగును - మరియు గపిలగోవుపాలు ద్రాగినను బ్రాహ్మణ స్త్రీసంగముచేసినను వేదాక్షరముల జదివినను శూద్రులకు చండాలత్వము వచ్చునని యర్థము. మరియు నొకవచనమతనిదే యున్నది యెట్లనిన "లవణం మధుమద్యంచ దధితక్రం ఘృతంపయః । నదుష్యే చ్ఛూద్రజాతీనాం కుర్యాత్సర్వేషు విక్రయం॥" అనియనగా,నుప్పు,తేనె,మద్యము,పెరుగు,చల్ల,నేయి,పాలునివియన్నియు శూద్రులమ్మ

వచ్చును దోషములేదని యున్నదిగాని అది యాపత్కాలమందని తెలియునది.
స్మృతి కౌముదిలో నసచ్ఛూద్రులకని యున్నది - ఇట్లుహీన శూద్రులకు మద్య
మాంస భక్షణమందును దోషములేదు నిషిద్ధమాంసము దినకూడదు కనుకసురా
పానముజేయు శూద్రునిసంసర్గముదోషముగాదు-పతితసంసర్గముగదా దోష
ము- అట్టిశూద్రుడు పతితుడుగాడు.ద్విజులకదినిషిద్ధముగనుకపతితత్వముగల్గునుఅ
ట్టిద్విజసంసర్గముశూద్రునకుదోషమె-ఇకశూద్రుడదివిడిచెనేనిమహాఫలము-అట్లు
మనువచనము "నమాంసభక్షణేదోషోనమద్యేనచమైథునే । ప్రవృత్తిరేషాభూతా
నాంనివృత్తిస్తుమహాఫలా॥" అనియనగా మాంసభక్షణమందునుమద్య పానమందును
మైథునమందునుదోషములేదుఏమనినజంతుమాత్రమున కిది రాగ ప్రాప్తముగుప్రవృ
త్తి - అదివిడిచినచో మహాఫలమగు ననుట - సచ్ఛూద్రులకది నిషిద్ధమే. ఇట్లు
కాళికాపురాణమందు "విక్రయంసర్వ వస్తూనాం కుర్వన్ శూద్రోన దోషభా
క్ । మధుచర్మసురాంలాక్షాం భుక్త్వా మాంసంచ పంచమం॥" అనియనగా
శూద్రుడు సర్వవస్తువుల నమ్మినను దోషములేదు మధువును చర్మమును సురను
లత్తుకను మాంసమునీ యైదిటిని భక్షించినచో దోషియగును అని యాపదలేనపు
డు నిషేధమని కల్పతరువు - పరాశరపురాణమందును - "పిణ్యాకమాసవస్తై
లం గవ్యం తక్రాదికంతథా । శూద్రాదేవతు సంగ్రాహ్యం నద్విజేభ్యః క
దాచన" అనియనగా తెలకపిండియు పుష్పాసవమునూనెయునావుచల్ల మొదల
గునదియు శూద్రునియొద్దనె కొనవలెను ద్విజులయొద్దకొనగూడదనుట స్కాం
దము ప్రభాసఖండమందు - "నదర్భానుద్ధరేచ్ఛూద్రోనపిబేత్కపిలంపయః।మ
ధ్యపత్రేనభుంజీత బ్రహ్మవృక్షస్యభామిని। నోచ్చరేత్ప్రణవం మంత్రం పురోడా
శంనభక్షయేత్ । నశిఖీనోపవీతీస్యాన్నోచ్చరేత్సంస్కృతాంగిరం । నపఠేద్వే
దవచనం త్రిషవంనహిసేవయేత్ । నమస్కారేణమంత్రేణ క్రియాసిద్ధిర్భవే
ద్ధ్రువం । నిషిద్ధాచరణంకుర్వన్ పితృభిస్సహమజ్జతి॥" అనియున్నదిఅనగా శూ
ద్రుడు దర్భగోయ గూడదు కపిలగోవుపాలు ద్రాగగూడదు - బ్రహ్మమేడి
దళములు మూడిటిలోమధ్యదళమందు భుజింపగూడదు ప్రణవమంత్రమునుచ్చరిం
పగూడదు పురోడాశము భక్షింపగూడదు శిఖను ధరింప గూడదు ఉపవీత
మువేసుకొన గూడదు సంస్కృతవాణి నుచ్చరింపగూడదు వేదముజదువగూడదు

త్రిషవణస్నానముచేయగూడదు - మరియేమనిన నమస్కారమంత్రముచేతనే యి
తనికి సర్వ క్రియలుసిద్ధించును - కనుక నిషిద్ధక్రియలాచరించెనేని పితృదేవతలతో
నరకమందు మునుగుననుట- మరియును మాత్స్యమందు గలిధర్మములలో-"తతః
ప్రభృత్యయాం లోకస్సర్వో వ్యాపత్స్యతేభృశం॥" అనియనగా నదిమొదలుగ నీ
లోకమంతయు జెడుననియుపక్రమించి "బ్రాహ్మణాశ్శూద్రయోనిస్థాశ్శూద్రా
వై మంత్రయోనయః । ఉపస్థాస్యంతి తాన్విప్రాః వేదార్థమభిలిప్సవః॥"అని
చెప్పబడినది అనగా బ్రాహ్మణులు శూద్రజాతిలో గలియుదురు శూద్రులును
బ్రాహ్మణజాతిలో గలసి వేదార్థ విచారము జేతురనుట - ఇట్లు లైంగమం
దును "శూద్రాణాం మంత్రయోనిశ్చ సంబంధో బ్రాహ్మణైస్సహ। భవతీహ
కలౌతస్మిన్శయనాసన భోజనైః । రాజాన శ్శూద్రభూయిష్ఠా బ్రాహ్మణా
న్ బాధయంతితే। శూద్రాశ్చ బ్రాహ్మణాచారాశ్శూద్రాచారాశ్చ బ్రాహ్మ
ణాః । అక్షత్రియాశ్చరాజానో విప్రాశ్శూద్రోపజీవినః । శూద్రాభివాదినస్స
ర్వేబ్రాహ్మణైరభి వందితాః । ఆసనస్థా ద్విజాన్దృష్ట్వా నచలంత్యల్పచేతసః।
తాడయంతి ద్విజేంద్రాంశ్చ శూద్రా వైస్వల్ప బుద్ధయః।ఆస్యేనిధాయ వై
హస్తం కర్ణేశూద్రస్య వై ద్విజాః । నీచస్య చతదావాక్యం వదంతి వినయే
నతు । అధీయతే తథావేదాన్ శూద్రాధర్మార్థ కోవిదాః । యజంతే
చాశ్వమేధేన రాజానశ్శూద్రయోనయః । తస్మాదాయుర్బలం రూపం కలిం
ప్రాప్య ప్రహీయతే । తదాత్వల్పేన కాలేన సిద్ధిం గచ్ఛంతి మానవాః। ధన్యా
ధర్మం చరిష్యంతి యుగాంతే సముపస్థితే । త్రేతాయాం వార్షికో ధ
ర్మ స్తదహ్నా ప్రాప్యతే కలౌ॥" అని యనగా శూద్రులకు మంత్రయోని యగు
సనగ కలియుగమందు బ్రాహ్మణులతో శయనాసన భోజనములచేసర్వదాసం
బంధమగును - తరుచుగ శూద్రులే ప్రభువులై బ్రాహ్మణుల బాధింతురు- శూ
ద్రులు బ్రాహ్మణాచారమును బ్రాహ్మణులు శూద్రాచారమును జేయుదురు -
క్షత్రియులకంటె నితరులు రాజులగుదురు బ్రాహ్మణులు శూద్రులనాశ్రయించి
జీవింతురు - శూద్రులకు నమస్కరింతురు ఇట్లు నమస్కరింపఁబడి యున్నతా
సనమునందు గూరుచుండి యల్పబుద్ధులు గనుక ద్విజులను జూచియు లేవరు సరి
యేకదా బ్రాహ్మణోత్తముల దండింతురు - కనుక బ్రాహ్మణులు శూద్రుని
యెద్ద వినయముతో నిలువబడి చేతితో నోరుచాటుజేసుకొని మనవిజేసుకొన వ

లసివచ్చును - శూద్రులు వేదాధ్యయనము జేతురు ధర్మార్థకామముల బండితు
లగుదురు ఇట్లు శూద్రజాతిలో గలసి రాజులశ్వమేధము జేతురు దానిచే నాయు
బల రూపములు నశించును - అట్టియుగాంత సమయమందును గొందరు ధ
న్యులు ధర్మమాచరింతురు వారికి స్వల్పకాలముచేతనే ధర్మసిద్ధియగును ఎట్ల
నిన త్రేతాయుగమందుసంవత్సరమాచరించిన ఫలముకలియుగమం దొకదినము
ననే సిద్ధించునని ఇట్లు కూర్మపురాణమందు నున్నది. మరియును గౌర్మమందే
"శుక్లదంతాజినాఖ్యాశ్చముండాః కాషాయ వాససః । శూద్రా ధర్మంచ రి
ష్యంతి యుగాంతె సముపస్థితె । తాడయంతి ద్విజేంద్రాంశ్చ శూద్రా రాజో
పజీవినః । ఉచ్చాసనస్థాన్ శూద్రాంశ్చ ద్విజమధ్యే పరంతప। పుష్పైశ్చభూ
షణై శ్చైవ తథాన్యై ర్మండనై ర్ద్విజాః। వాహనస్థాన్ సమావృత్య శూ
ద్రాన్ శూద్రోప జీవినః । సేవంతె బ్రాహ్మణాస్తాంస్తు స్తువంతి స్తుతిభిః క
లౌ । అధ్యాపయంతివై వేదాన్ శూద్రాన్ శూద్రోప జీవినః । పఠంతి వై
దికాన్ మంత్రా న్నాస్తిక్యం ఘోరమాశ్రితాః॥" అని యున్నది అనగా జైన
మతముగ్రహించి ముండనము జేసుకొని కాషాయవస్త్రములు ధరించి తెల్లనిదం
డములు గలిగి శూద్రులట్టి యుగాంతమున బైరాగి ధర్మమాచరింతురు - మ
రియును రాజభటులైనశూద్రులు బ్రాహ్మణోత్తములగొట్టుదురు బ్రాహ్మణులు
ద్విజమధ్యమందు నున్నతాసనముపై గూరుచున్న శూద్రులను పుష్పవస్త్ర భూ
షణాదులచే బూజింతురు మరియు శూద్రులు వాహనములపై నుండగ జుట్టును
నిలచి సేవింపుచు స్తోత్రములచే స్తుతిజేతురు మరియును శూద్రులకు వేదము
జెప్పుచు నందువలన జీవింతురు శూద్రులును నాస్తికత్వము నవలంబించి వేద
మంత్రములు పఠింతురని. ఇట్లు కలిధర్మములం దంతట నిట్లు చేయగూడదని ని
షేధ మూహించునది - మరియును స్కాంద కౌర్మములలోగలిధర్మములం
దు - "యత్రోమాయానరో వక్తా సంవాదో నారదస్యతు । తత్రబౌద్ధంచజై
నంచ శాక్తంశైవంచ వైష్ణవం । యోగజ్ఞానమతం భ్రాంతం విరుద్ధం వేదశా
స్త్రతః । పఠిష్యంతె కలౌ బ్రహ్మన్ తన్మతేన ద్విజాతయః । స్త్రియశ్చ
శూశ్రషణం పత్యుర్విప్రాణాం శూద్రజాతయః । పిత్రోః పుత్రాః పరిత్యజ్యజ
పహోమాది సాధనం । కుర్వతె కామ్యకర్మాణి దృష్టార్థాని పఠంత్యథః।
లౌకికై ర్నామ భిర్గీతైః దేవతా రాధనంతుయత్ । శూద్రాదీనామయంధ

మోఽ నద్విజానాం కదాచన । శూద్రాణాం కృతకై గీతై ర్దేవతానాం కలౌయుగే । నృత్యంకుర్వంతి విప్రాద్యా అవజ్ఞాయ శ్రుతీరితం । గాయంతి విధవాగీతం శ్రోతౄణామపి పాపదాః॥" అనియున్నది - అనగా నుమాదేవికి నరనారదులసంవాదమందు బౌద్ధజైన శాక్తశైవవైష్ణవమతములును వేదశాస్త్ర విరుద్ధమగుటచే భ్రాంతమైన యోగజ్ఞానమతమును గల్గినది - కలియుగ మందు ద్విజులందరు నామతమున బ్రవర్తింతురు స్త్రీలు పతిశుశ్రూషయు శూద్రులు ద్విజశుశ్రూషయు బుత్రులు పితృశుశ్రూషయు జపహోమాదిశ్రౌత సాధనము విడిచి దృష్టార్థమైనకామ్యకర్మలు చేయుచు నధోగతి నొందుదురు - లౌకిక మైననామములచేతను పాటలచేతను దేవతల నారాధించుట శూద్రుల ధర్మము ద్విజులకుగాదు అట్లు శూద్రధర్మమైనపాటలు పాడుచు బ్రాహ్మణాదులు సహితము వేదధర్మము నవమానించి కలిలో నాట్యము జేయుదురు విధవలుసహితము వినువారికి బాపము గల్గునట్లు పాటలు పాడుచు భజనజేతురు అని - విష్ణుపురాణమందును - "అపహాయ నిజంకర్మ కృష్ణకృష్ణేతి వాదినః । తేహరేర్ద్వేషిణః పాపా ధర్మార్థం జన్మయద్ధరేః॥" అని యనగా స్వకీయమైన వర్ణాశ్రమకర్మను విడచి కృష్ణ కృష్ణయని భజింపుచుండువారు హరికిద్వేషులు - కనుక పాపిష్ఠులు- ఏమనిన భగవంతుని యవతారము ధర్మసంస్థాపనమునకు గదా. మరియు నచ్చటనే " ద్విజశుశ్రూషయైవైష పాకయజ్ఞాధికారవాన్ । నిజాన్యాతి చవై లోకాన్ శూద్రోధన్య తరస్తతః॥" అనియున్నది-అనగా శూద్రుడు పాకయజ్ఞాధికారము గలిగి ద్విజశుశ్రూష జేయుట చేతనే తనకు నియతమైన లోకముల నొందును - కనుక నితరులకంటె శూద్రుడు ధన్యతముడనుట - మరియును "దానంచ దద్యాచ్ఛూద్రోఽపి పాకయజ్ఞైర్యజేత చ । పిత్ర్యాదికంచ వైసర్వం శూద్రఃకుర్వీత వైనరః॥" అని యనగా శూద్రుడు దానమీవచ్చును పాకయజ్ఞములాచరింపవచ్చును పిత్ర్యాదికర్మలుసర్వము జేయవచ్చు ననుట - ఇక్కడ పాకయజ్ఞములనగ బంచమహా యజ్ఞములు ఏమనిన పాకశబ్దము "తంపాకేనమనసా" యను నట్లు ప్రశస్తార్థకము - లేదా "యోస్మత్పాకతరః" అనునట్లు అల్పార్థకమైనను గావచ్చును - మదనపారిజాతమందు బృహస్పతివచనము - "శౌచం బ్రాహ్మణశుశ్రూషా సత్యమక్రోధఏవచ । శూద్రకర్మ తథామంత్రో నమస్కారోఽస్య చోదితః ॥" అని అన

గా శుచిత్వము బ్రాహ్మణ శుశ్రూషయు సత్యము క్రోధవర్జనమునను నియమ
ములె శూద్రునికి కర్మయనబడును నమస్కారమే మంత్రమగును - సంతుష్ట
మనుట. అట్లు భారతమున నానుశాసనిక పర్వమందును - "దృష్ట్వాపితా మహః
శ్శూద్ర మభిభూతంతు తామసైః । ద్విజశుశ్రూషణం ధర్మం శూద్రాణాం
తుప్రయుక్తవాన్ । నశ్యంతితామసాభావా శూద్రస్య ద్విజభక్తితః । ద్విజ
శుశ్రూషయాశూద్రః పరంశ్రేయోధిగచ్ఛతి । అహింసక శ్శుభాచారో దేవ
తాద్విజపూజకః । శూద్రోధర్మ ఫలైరిష్టై స్స్వధర్మేణైవ యుజ్యతే।స్వా
హాకార నమస్కారౌ మంత్రౌ శూద్రోపిధీయతాం । తాభ్యాం శూద్రః పాక
యజ్ఞైర్యజేత బ్రహ్మవాన్స్వయం । సంచయాంశ్చ నకుర్వీతజాతుశూద్రః క
థంచన । పాపీయాన్హిధనం లబ్ధ్వా బాధేతాపిగరీయసః । రాజ్ఞావాస మ
నుజ్ఞాతః కామంకుర్వీత ధర్మతః॥" అని యున్నది అనగా సృష్టికర్త తామస
భావములచేనిండియున్నశూద్రునిజూచి దయచే శూద్రునకు ద్విజశుశ్రూషణమేధ
ర్మమని నిర్ణయించెనుఅట్లు ద్విజభక్తిచే తామసభావములునశించును-ఇంతియే
కాక ద్విజశుశ్రూషచే నుత్తమశ్రేయస్సునొందును - హింసజేయకశుభమైనయా
చరణము గల్గి దేవబ్రాహ్మణపూజ యొనర్చునేని దనధర్మముచేతనే యిష్టధ
ర్మఫలములొందును - మరియును స్వాహాకార నమస్కారములను మంత్రము
లు శూద్రునకు విధింపఁబడినవి- వానిచేతనే మంత్రయుక్తుఁడైపాకయజ్ఞములా
చరింపవలెను - శూద్రుఁడు ధనాది సంగ్రహములజేయగూడదు - అట్లుచేసె
నేని నొకవేళ పాపబుద్ధిచేనుత్తములబాధించునేమో - లేదా రాజాజ్ఞచేధర్మ
మార్గమున సంగ్రహము జేసినను జేయవచ్చును - అట్లాపస్తంబవచనము "శు
శ్రూషాశూద్రస్యేతరేషాంవర్ణానాంపూర్వస్మిన్ పూర్వస్మిన్ నిశ్రేయసంభూ
యః॥" అనియనగా శూద్రునకితరవర్ణముల సేవధర్మము అందుబూర్వపూర్వ వ
ర్ణములందు సేవమిక్కిలి శ్రేయస్కరమని - అట్లు బౌధాయనవచనము "శూ
ద్రాణామార్యాధిష్ఠితానాంమాసిమాసి వపనమాచమనకల్ప ఉపవీతం వస్త్రవి
న్యాసాది॥" అని అనగా - "అర్యస్స్వామివైశ్యయోః॥" అనుపాణిని సూత్రి
ముచే వైశ్యులర్యులు వారి శుశ్రూషజేయు శూద్రులకు ప్రతిమాసమందువపన
మును ఆచమనకల్పమనగా ముమ్మారాచమనము నాశౌచశుద్ధియు వైశ్యులకువ
లెనగును వస్త్రముచే నుపవీతకృత్యమనగ సవ్యాప సవ్యకరణము నగునని- అట్లు

మనువచనము - "శూద్రాణాంమాసికంకార్యం వపనంన్యాయవర్తినాం I వై
శ్యవచ్ఛౌచకల్పశ్చద్విజోచ్ఛిష్టంచభోజనం।శౌచమాచమనంసూతసూతకంచైవవై
శ్యవత్॥" అనియనగా న్యాయవర్తులైన శూద్రులకు మాసక్షౌరము వైశ్యు
లకువలె నాశౌచమనగపదునైదుదినము లాశౌచముమూడుమారులాచమనముద్వి
జభుక్త శేషము భుజించుటయువిహితకృత్యములనుట ఇకనేమనిన యాజ్ఞవల్క్య
వచనము "శుద్ధ్యేరన్ స్త్రీచ శూద్రాశ్చసకృత్స్పృష్టాభి రంతతః॥"అని యనగా
స్త్రీశూద్రులుదవడలను మాత్రము స్పృశించు నుదకములచే నొకమారాచ
మించిశుద్ధులగుదురు-అంతియేకానియోష్ఠమార్జనముఘ్రాణస్పర్శనము మొదలగున
దియక్కరలేదనియున్నదిగానిఅదిహీనశూద్రులకనిమదనపాలుడు "త్రిఃప్రాశ్యాపో
ద్విరున్మృజ్యఖాన్యద్భిస్సముపస్పృశేత్॥" అనియాజ్ఞవల్క్యునిచే ముమ్మారాచ
మించిరెండుమారులుపెదవులదుడిచిజలముతోనింద్రియములు స్పృశింపవలెనని త్రి
రాచమనమందెయాక్రియలు విధింపఁబడినవని కొందరు - ఇతరులు ఉపలక్షణ
ముగనుక స్త్రీశూద్రులకును గావచ్చుననిరి- కనుకనేస్త్రీచశూద్రాశ్చయని శూ
ద్రునకు విశేషమాత్రము చెప్పబడెనండ్రు - ఇకద్విజభుక్తశేషమనగ పాకపా
త్రలో మిగిలినదిగాని భోజనపాత్రస్థముగాదు - దానికి నిషేధవచనము "నశూ
ద్రాయ మతిం దద్యాన్నోచ్ఛిష్టం నహవిఃష్కృతం"అనిమీదవ్రాయబడినది- మరికొం
దరు యథాశ్రుతముగ సకృజ్జలపానమెయనిరి - ఇట్లుగౌతమవచనము "శూద్రశ్చ
తుర్థోవర్ణ ఏకజాతిస్తస్య సత్యమక్రోధశ్శౌచమాచమనార్థే పాదప్రక్షాల
నమేవైకే శ్రాద్ధకర్మభృత్యభరణం స్వదారవృత్తి రనుజ్ఞాతోస్య నమస్కా
రోమంత్రః పాకయజ్ఞైస్స్వయంయజేతేత్యేకే" అనియనగా శూద్రుడు నాల్గ
వ వర్ణమునొకమారు జననమనగ సంస్కార జన్మము లేదనుట అతనికి సత్యము
క్రోధవర్జనము శుచిత్వము నాచమనము నిమిత్తము పాదప్రక్షాలనము మాత్ర
మని కొందరు శ్రాద్ధముజేయుట భృత్యుల బోషించుట స్వభార్య యందె సం
గము నివిధకర్మములు మంత్రము నమస్కారమే పాకయజ్ఞములచే స్వయము
గనేయాగముచేయవలెనని కొందరు ఇక్కడ పాకయజ్ఞములనగ నష్టకాది శ్రా
ద్ధములనియు స్వయముగాజేయుట యనగ ఋత్విగాదులచే గూడదనియు నా
సూత్ర భాష్యమందున్నది స్వయమనునది పత్న్యాదులతో గూడదనుటకని లక్ష్మీ
ధరుడు - ఇక కొందరనిరనిచెప్పుటచే విప్రద్వారముగను గావచ్చునని ప్రతిష్ఠా

దులలో జెప్పఁబడినది - శక్తుఁడైనచో స్వయముగను గానిచో విప్రద్వారముగ
ను గావచ్చును. సచ్ఛూద్రుఁడు స్వయముగను హీనశూద్రుఁడు విప్రద్వారముగనని
జయపాలుఁడు - ఇక హేమాద్రిలో భారతవచనము - "శ్రాద్ధకర్మ నయశ్చై
వ సత్యమ క్రోధ ఏవచ। స్వేషు దారేషు సంతోషశ్శౌచం నిత్యానసూయతా।
ఆత్మజ్ఞానంతితిక్షాచ ధర్మస్సాధారణోనృప॥" అనియనగా శ్రాద్ధకర్మయునీ
తియు సత్యము క్రోధవర్జనము స్వదార తుష్టి శుచిత్వము నసూయ లేకుండుట ఆ
త్మజ్ఞానము క్షమయునను నివినాల్గువర్ణములకు సాధారణములు - శూద్రుల
కు బురాణశ్రవణముచేనాత్మజ్ఞానము-ఇక "వేదాంతవిజ్ఞాన సునిశ్చితార్థా" య
నియు "తంత్వౌపనిషద" మనియునున్నందున శ్రోతవ్యయను శ్రవణని "యమవిధియుపని
షత్తులచేత నేయనినియమింపబడినను అది ద్విజులకేయని వ్రతహేమాద్రిలోనున్నది-క
నుక నే భగవద్గీతా వచనము- "మాంహి పార్థ వ్యపాశ్రిత్య యేపిస్యుః పాపయోన
యః। స్త్రియో వైశ్యాస్తథా శూద్రాశ్చ తేపియాంతి పరాంగతిం" అనియనగా నోయర్జును
డా హీనజన్ములైన స్త్రీలు వైశ్యులు శూద్రులు సహితమునను నాశ్రయించి రేనియు
త్కృష్టమైన మోక్షగతినొందుదురని-కనుకనే బ్రహ్మసూత్రభాష్యమందును శూద్రాధి
కరణములో శూద్రునికి "వేదపూర్వస్తునాస్త్యధికారః" అని పురాణశ్రవణముచేనా
త్మజ్ఞానాధికారమును మతింపబడినది-మరియు హేమాద్రిలో విష్ణుస్మృతి। "క్షమా
శౌచం దమో దాన మింద్రియం సత్యసంయమా। అహింసా గురుశుశ్రూషాతీ
ర్థానుసరణందయా। ఆర్జవం లోభశూన్యత్వం దేవబ్రాహ్మణ పూజనం।
అనభ్యసూయాచతథా ధర్మస్సామాన్య ఉచ్యతే॥" అనియనగా క్షమయు
శుచిత్వము దమము దానము నింద్రియ నిగ్రహము సత్యము అహింసయు గురుశు
శ్రూషయు తీర్థాటనము భూతదయ ఋజుత్వము లోభవర్జనము దేవబ్రా
హ్మణుల బూజించుట అసూయ లేకుండుటయు నివిసర్వవర్ణములకు సాధా
రణ ధర్మములనిఁ మనుపరాశరులు శూద్రునికి వృత్తి జెప్పిరి "శుశ్రూషైవతు శూ
ద్రస్య ధర్మోనైశ్రేయసః పరః। శుచిరుత్కృష్టశుశ్రూషుర్మృదు వాగనహం
కృతః। బ్రాహ్మణోపాశ్రయో నిత్యముత్కృష్టాం జాతిమశ్నుతే। శూద్రస్తు
వృత్తిమాకాంక్షన్ క్షత్ర మారాధయేద్యది। ధనినం వాప్యుపారాధ్య వైశ్యం
శూద్రో జిజీవిషేత్। స్వర్గార్థము భయార్థంవా బ్రాహ్మణానేవ రాధయే
త్। విప్రసేవైవ శూద్రస్య విశిష్టం కర్మకీర్త్యతే। యదతోన్యద్ధికురుతే తద్భవ

త్యస్యనిష్ఫలం॥" అనియనగా- శూద్రునికి విధింపబడిన ధర్మములలో ద్విజశుశ్రూషయే మిక్కిలి శ్రేయస్కరము కనుక శుచియై ద్విజసేవజేయుచు మృదువచనములు పలుకుచు నహంకారమువిడిచి బ్రాహ్మణు నాశ్రయించి జీవించెనేని యుత్కృష్ట జాతిలోఫుట్టును - శూద్రుడు జీవనార్థము క్షత్రియునిగాని ధనికుడైనవైశ్యునిగాని సేవింపవచ్చును స్వర్గార్థమైనను లేదాయుభయలోకార్థమైనను బ్రాహ్మణులనే సేవింపవలయును విప్రసేవయే శూద్రునకు ప్రశస్త కర్మ యనబడును దానివిడిచి తక్కినస్నానదానాది కర్మలెన్ని జేసినను నిష్ఫలములే యని. శూద్రునిచే సేవింపబడువారి ధర్మము- "ప్రకల్ప్యా తస్యతై ర్వృత్తిః స్వకుటుంబా ద్యథార్హతః । శక్తించావేక్ష్యదాక్ష్యంచ భృత్యానాం పరిసంగ్రహే । తైర్ద్విజైః పుత్రవదసౌ పాలనీయః॥" అనియనగా నట్లుసేవింపుచున్న శూద్రునికి ద్విజులు తమకుటుంబమునుండి జీవనము యథార్హముగ గల్పించవలెను - భృత్యసంగ్రహమందు శక్తినిదక్షుతనునాలోచించి పుత్రునివలె పాలింపదగునని - మేధాతిథి - మరియును - "ఉచ్ఛిష్టమన్నందాతవ్యం జీర్ణానివసనానిచ । పులకాశ్చైవధాన్యానాం జీర్ణాశ్చైవపరిచ్ఛదాః॥" అనియనగా నతనికి నుచ్ఛిష్టమనగాదాము భుజింపగ బాకపాత్రమందు మిగిలిన యన్నమును జీర్ణములనగట్టివిడిచిన బట్టలుధాన్యముపంటలో లేకియు నిట్లుతాము వాడివిడిచినయుపకరణము లన్నియు దాసుని కీవలెననుట - మరియు గౌతమసూత్రము- "తేభ్యోవృత్తిం విలిప్సేతజీర్ణాన్యుపానచ్ఛత్రవాసః కూర్చాదీన్యుచ్ఛిష్టాశనంశిల్పంవృత్తిశ్చ యద్యద్యమాశ్రయేద్భర్తవ్యస్తేనక్షీణోపిశూద్రేణచోత్తర స్తదర్థోస్యనిచయస్స్యాత్" అని అనగా శూద్రుడు ద్విజులవలనజీవన మపేక్షించి యాశ్రయించి వారిచ్చుశేషాన్నము భుజించి వారిచ్చినబట్టలు చెప్పులు గొడుగు కంబళి మొదలగు వానిననుభవింపుచు బనిచేయుటయె వృత్తిగనుండునది మరియును వృత్తిచే హీనుడైవైశ్యు నాశ్రయించెనేని నతడును వానిభరించి పోషింపవలెను - ఒకవేళ వైశ్యుడు క్షీణవృత్తియైనచో శూద్రుడును వాని బోషించునది యందులకే సంగ్రహము శూద్రునికి విధింపబడినది - ఇక్కడనుచ్ఛిష్టదానముదాసుని కని తెలియవలెను - కొందరు - "ఉచ్ఛిష్టమన్నందాతవ్యం శూద్రాయ గృహమేధినే। గృహస్థాయతు దాతవ్య మన్నమేవదినేదినే॥" అనివ్యాఘ్రవచనమనగా దమగృహమందే కనిపెట్టియుండి పనిజేయు శూద్రునికి భుక్తశేషాన్నమీవలెను వేరుగృ

హోమందు గుటుంబముతోనున్న శూద్రునకు దగునంతకర్చనకీవలెనని యున్నందునను చ్ఛిష్టదాన నిషేధము గృహస్థుడగుశూద్రుని విషయమని యంద్రు- అట్లుమదన రత్నమందును "తపశ్శూద్రస్య సేవనం" అనియనగా శూద్రునకు దపస్సుద్విజశుశ్రూషయేయని - మరియు యాజ్ఞవల్క్య వచనము "శూద్రస్య ద్విజశుశ్రూషాతయా జీవన్ వణిగ్భవేత్ । శిల్పైర్వావివిధైర్జీవేద్ద్విజాతిహితమాచరన్॥" అనియనగా ద్విజశుశ్రూషచేత జీవించెనేని శూద్రుడు వైశ్యజన్మ మెత్తును లేదా నానావిధమైన శిల్పములు పనిముట్లుచేయుచు ద్విజులకు హితముగ జీవింపవచ్చునని - అట్లునృసింహ పురాణమందు "అయాచిత ప్రదాతాస్యా త్కృషిం వృత్త్యర్థ మాశ్రయేత్ । పురాణంశ్శృణుయా న్నిత్యం నరసింహస్యపూజనం॥" అనియనగా శూద్రుడు అయాచితముగ నిచ్చువాడును జీవనమునకై కృషిజేయువాడును గావలెను నిత్యము పురాణశ్రవణము జేయునది నృసింహమూర్తి పూజయు జేయవలెనని- ఔశనసస్మృతియు "శూద్రస్య ద్విజశుశ్రూషాసర్వశిల్పాని చాప్యథ । విక్రయస్సర్వపణ్యానాం శూద్రధర్మ ఉదాహృతః॥" అని అనగా శూద్రునికి ద్విజసేవయు గృహనిర్మాణము మొదలగు శిల్పములు సమస్తవస్తువులనమ్ముటయు ధర్మములనుట - దేవలస్మృతి "శూద్రధర్మ స్త్రీవర్ణశుశ్రూషాకళత్రాది పోషణం కర్షణభారోద్వహన పణ్యవ్యవహార చిత్రకర్మ నృత్య గీత వేణు మృదంగవాదనానీతి॥" అనగా ద్విజశుశ్రూషయు గుటుంబ పోషణము భూమిదున్నుట భారము మోయుట వస్తువులనమ్ముట రంగులువేయుటనృత్యముగానము వేణుమృదంగాదుల ప్రయోగించుటయు నివి శూద్రులకు ధర్మములని-మనుస్మృతి "అశక్నువంస్తు శుశ్రూషాం శూద్రః కర్తుం ద్విజన్మనాం । పుత్రదారాత్యయమె ప్రాప్తే జీవేత్కారుక కర్మభిః । యైఃకర్మభిః ప్రచరితైః శ్శుశ్రూష్యంతే ద్విజాతయః । తానికారుక కర్మాణి శిల్పాని వివిధాని చ॥" అనియనగా శూద్రుడు ద్విజులకు సాక్షాత్తుగా సేవజేసి పుత్రదారాదుల బోషింపలేనియెడ కారుకర్మలచే జీవింపవలెను. అవియేవనిన పరంపరచే ద్విజశుశ్రూషకు నుపయోగించు పనులును నానా విధమైన వస్తు రచనలు నని నృసింహ పురాణమందు "దూరాచ్ఛూద్రేణోపచార్యో బ్రాహ్మణోగ్ని రివజ్వలన్ ॥" అని యనగా శూద్రుండు జ్వలించు నగ్నినివలె బ్రాహ్మణుని దూరమునుండియే యుపచారములచే సేవింపవలెను - ఇట్లు ధర్మ

మాచరించు శూద్రునకు లోకముపై తీనసిస్మృతిలో చెప్పఁబడినది- "గాంధర్వం శూద్రస్యస్థానం॥" అని అనగా శూద్రునికి గంధర్వలోకప్రాప్తి యగునని - ఇట్లురామకృష్ణభట్టాత్మజుండైన కమలాకరభట్టునిచే రచింపఁబడిన శూద్ర ధర్మమందు శూద్రులవిహితప్రతిషిద్ధధర్మములు ముగిసెను.

——(*) ఇకశూద్రులకుసంస్కారప్రయోగము. (*)——

అందు సర్వకర్మల కంగమగుటచే నాచారము ననుసరించి పుణ్యాహవాచనము మొదట నిరూపింపఁబడును - వ్యాసవచనము"సంపూజ్యగంధమాల్యాద్యైర్బ్రాహ్మణాన్స్వస్తి వాచయేత్ । కామ్యకర్మణి మాంగల్యే సంగ్రామాద్భుత దర్శనే॥" అని అనగా గామ్యవ్రతాదులందును శుభకర్మలందును యుద్ధారంభమందును నుత్పాతములు చూచునపుడును గంధమాల్యాదులచే బ్రాహ్మణుల బూజించి స్వస్తిపుణ్యాహవాచనము జేయింప వలెననుట - మరియు యమవచనము - "సోంకారం బ్రాహ్మణే కుర్యాన్నిరోంకారం మహీపతౌ। ఉపాంశుచ తథా వైశ్యేస్వస్తి శూద్రే ప్రకీర్తయేత్॥" అని యనగా నోంకారయుక్తముగ బ్రాహ్మణునకును నోంకారహీనముగ క్షత్రియునకును నుపాంశువనగ మనసునందె సూక్ష్మోచ్చారణమట్లు వైశ్యునకును శూద్రునకును స్వస్తి పుణ్యాహమును పఠింపవలెననుట - కర్తయాచమనముజేసి "సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః॥" అని మొదలుగ ద్వాదశనామము లుచ్చరించి వినిమ్నైనను దేశకాలముల గీర్తించి"అముకకర్మ కరిష్యేతదంగతయాగణపతి పూజనం పుణ్యాహవాచనంచకరిష్యే"యని సంకల్పించి గణేశపూజను జేయవలెను. అట్లు "హేహేరంబ త్వమేహ్యేహి అంబికాత్ర్యంబకాత్మజ । సిద్ధిబుద్ధియుతత్ర్యక్ష సర్వలోక పితఃపితః । నాగాస్య నాగహారత్వం గణనాథ చతుర్భుజ । భూషితస్స్వాయుధై దివ్యైః పాశాంకుశ పరశ్వథైః । ఆవాహయామిపూజార్థంరక్షార్థం చమమక్రతోః । ఇహాగత్య గృహాణత్వం పూజాం రక్షచమేక్రతుం॥" అని పఠించి యావాహనముజేసి షోడశోప చారములచే బూజించి యొకపాత్రలోఫలముతో నర్ఘ్యమునకు జలముగ్రహించి "రక్షరక్షగణాధ్యక్ష త్ర్యక్షత్రైలోక్యరక్షక । భక్తానామభయం కర్తా త్రాతా భవమహార్ణవాత్ । ద్వైమాతుర కృపాసింధో దేవషాణ్మాతురాగ్రజ । వరదస్త్వం వరందేహి వాంఛితార్థప్రదోభవ। అనేన ఫలదానేన ఫలదోమే భవ

ప్రభో॥" అని యుచ్చరింపుచు నర్ఘ్యమిచ్చి "వక్రతుండమహాకాయ కోటిసూర్య సమప్రభ । నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥" అని యనగా మహోన్నతమైన శరీరము కోటి సూర్యులవలె తేజస్సునుగల యోవిఘ్నేశుడా సర్వ కార్యములందు నెపుడును విఘ్నములు లేకుండ జేయుమని ప్రార్థించునది - లేదా - "విఘ్నేశ్వరాయ వరదాయ గణేశ్వరాయ సర్వేశ్వరాయ శుభదాయ సురేశ్వరాయ। విద్యాధరాయ వికటాయచవామనాయ భక్తప్రసన్న వరదాయ నమోనమస్తే ॥ భక్తార్తినాశన పరాయసురప్రియాయ లంబోదరాయ సకలాయ జగద్ధితాయ।నాగాననాయసితసర్ప విభూషితాయ గౌరీసుతాయ గణనాథ నమోనమస్తే॥ "నమస్తే బ్రహ్మరూపాయ విష్ణురూపాయతేనమః । నమస్తే రుద్రరూపాయ కరిరూపాయ తేనమః॥" అని యనగా నోగణనాథుడ నీవు విఘ్నముల నిగ్రహించువాడవు వరములిచ్చువాడవు ప్రమథగణముల కధిపతివి సర్వేశ్వరుడవు శుభమిచ్చువాడవు సురలకధీశ్వరుడవు విద్యలకు స్థానము వికటము పొట్టియున్నైన యాకృతిగల్గువాడవు భక్తులందు ప్రసాదముజేయువాడవు నిట్టి నీకునమస్కారము మరియు భక్తులపీడ దొలగించువాడవు దేవతలకు బ్రియుడవు పెద్దకడుపు గలిగి సకలస్వరూపుడవై జగత్తునకు హితముజేయువాడవు గజాననుడవు సర్పములచే భూషితుడవు గౌరీసుతుడవు నిట్టి నీకు నమస్కారము మరియు బ్రహ్మవిష్ణు రుద్రస్వరూపములచే సృష్ట్యాదులు చేయునీకొరకు నమస్కారమని ప్రార్థించవలెను - ఆపైని దనయెదుట ధాన్యపుప్రోవులపై రెండుకలశములుంచి యందు గంధము దూర్వలు పంచపల్లవములు ఫలములు బంగారును పంచరత్నములు వేసి ధాన్యములతో నింపిన పూర్ణపాత్రద్వయమునుంచి యందు "పాశహస్తంచ వరుణమర్ణసాంపతిమీశ్వరం । ఆవాహయామి యజ్ఞేస్మిన్ పూజేయం ప్రతిగృహ్యతాం ॥ " అనివరుణునావాహించి పూజించి "కలశస్యముఖేవిష్ణుః॥"అని మొదలగు వానిచే బ్రార్థించి " మాతృదేవోభవపితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ ఆశిషః ప్రార్థయంతే ఏతాస్సత్యా ఆశిషస్సంతు ॥ " అనినపైని భూమియందు జానువులుమోపి తామరమొగ్గవలె నుండు దోసిలి శిరస్సుపై నుంచుకొని కుడిహస్తము సువర్ణపూర్ణకలశము దీసుకొని " దీర్ఘానాగానద్యోగిరయస్త్రీణివిష్ణు పదానిచ । తేనాయుః ప్రమాణేన పుణ్యాహం దీర్ఘమాయురస్తు శి

వా ఆపస్సంతు సౌమనస్యమస్తు అక్షతం చారిష్టంచాస్తు - గంధాః పాంతుమం గల్యంచాస్తు అక్షతాః పాంత్వాయుష్యమస్తు పుష్పాణి పాంతు సౌశ్రియ మస్తు తాంబూలాని పాంత్వైశ్వర్యమస్తు దక్షిణాః పాంతు బహుదేయంచాస్తు" అనివి ప్రహస్తమందునిచ్చి "యంకృత్వా సర్వవేదయజ్ఞక్రియాకరణ కర్మారంభా శ్శు భా శ్శోభనాః ప్రవర్తంతే తమహంన త్వాభవద్భిరనుజ్ఞాతఃపుణ్యాంపుణ్యాహం వాచయిష్యే" యనియుచ్చరించి "వాచ్యతాం" అనివారనినపైని "మావిఘ్నంమాచ మేపాపం మాసంతు పరిపంథినః। సౌమ్యాభవంతు సుఖినస్సర్వేలోకాస్సుఖా వహాః॥" అనికర్తయుచ్చరింపవలెను-విప్రులు "తథాస్తు" అనిపలికి- "కరోతుస్వస్తి తేబ్రహ్మస్స్వస్తివాపిద్విజాతయః।సరీసృపాశ్చయేశ్రేష్ఠా స్తేభ్యస్తే స్వస్తి సర్వదా। యయాతిర్నహుషశ్చైవ ధుంధుమారో భగీరథః । తుభ్యంరాజర్షయస్సర్వే స్వస్తికుర్వంతు నిత్యశః । స్వస్తితేస్తు ద్విపాదేభ్య శ్చతుష్పాదేభ్యఏవచ । స్వ స్త్యస్త్వపాదకేభ్యశ్చ సర్వేభ్యస్స్వస్తిసర్వదా । స్వాహాస్వధా శచీచైవ స్వస్తికుర్వంతు తేసదా । లక్ష్మీరరుంధతీ చైవ కురుతాం స్వస్తితేనఘ । అసి తో దేవలశ్చైవ విశ్వామిత్రస్తథాంగిరాః । స్వస్తితేద్యప్రయచ్ఛంతు కార్తి కేయశ్చషణ్ముఖః । వివస్వాన్ భగవాన్స్వస్తి కరోతు తవ సర్వశః । దిగ్గ జాశ్చైవ చత్వారః క్షితిశ్చగగనం గ్రహాః । అధస్తాద్ధరణీంయోసౌ నాగోధా రయతేసదా । శేషశ్చ పన్నగశ్రేష్ఠ స్స్వస్తితుభ్యం ప్రయచ్ఛతు॥" అని పలు కవలెను. అటుపైనికర్త - "బ్రాహ్మణామనస్సమాధీయతాం॥" అనిపలుకగా "సమాహితమనసస్స్మః" అనివారు పలుకవలెను,అట్లు "ప్రసీదంతు భవంతః" అని పలుకగా "ప్రసన్నాస్స్మః" అనివారుపలికినపైని గలశమునుండి జలమువంచుచుని ట్లుచ్చరించవలెను - "శాంతిరస్తు-పుష్టిరస్తు తుష్టిరస్తు-వృద్ధిరస్తు-అవిఘ్నమస్తు - ఆ యుష్యమస్తు - ఆరోగ్యమస్తు - శివంకర్మాస్తు - కర్మసమృద్ధిరస్తు - పు త్రసమృద్ధిరస్తు - ధనధాన్యస మృద్ధిరస్తు - ఇష్టసంపదస్తు - అరిష్ట నిరసనమ స్తు - యత్పాపంత త్ప్రతిహతమస్తు - యచ్ఛ్రేయస్తదస్తు-ఉత్తరేకర్మణ్యవిఘ్నమ స్తు- ఉత్తరోత్తరమహరహరభివృద్ధిరస్తు- ఉత్తరోత్తరాః క్రియాశ్శుభా శ్శోభనా స్సంపద్యంతాం-తిథికరణముహూర్తనక్షత్రసంపదః...తిథికరణముహూర్తనక్ష త్రగ్రహలగ్నాధి దేవతాః ప్రీయంతాం. దుర్గాపాంచాల్యౌ ప్రీయేతాం అ గ్నిపురోగావిశ్వేదేవాః ప్రీయంతాం. ఇంద్రపురోగా మరుద్గణాః ప్రీయంతాం

బ్రహ్మపురోగాస్సర్వేదేవాః వసిష్ఠ పురోగాఋషిగణాఃప్రీ...అరుంధతీ పురోగాఏకపత్న్యఃప్రీ.బ్రహ్మబ్రాహ్మణాశ్చప్రీ శ్రీసరస్వత్యౌప్రీయేతాం శ్రద్ధామేధేప్రీ.. భగవతీ కాత్యాయనీ ప్రీయతాం - భగవతీమాహేశ్వరీ ప్రీయతాం-భగవతీపుష్టికరీప్రీయతాం - భగవతీతుష్టికరీ ప్రీయతాం- భగవతీవృద్ధికరీప్రీ...భగవతీబుద్ధికరీప్రీ... భగవంతౌ విఘ్నవినాయకౌ ప్రీయేతాం...భగవాన్స్వామీ మహాసేనస్సపత్నీకస్ససుతస్సపార్షద దస్సర్వస్థానగతః ప్రీయతాం- హరిహరహిరణ్యగర్భాః- ప్రీయంతాం-సర్వగ్రామదేవతాఃప్రీ...సర్వాఃకులదేవతాఃప్రీ...సర్వా ఇష్టదేవతాః ప్రీ— హతాబ్రహ్మద్విషః -హతాఃపరిపంథినః - హతాఅస్యకర్మణో విఘ్నకర్తారః - శత్రవః పరాభవంయాంతు - శామ్యంతుఘోరాణి- శామ్యంతు పాపాని-శామ్యంత్వీతయః - శుభానివర్ధంతాం- శివాఆపస్సంతు- శివాఋతవస్సంతు-శివాఅగ్నయస్సంతు- శివాఓషధయస్సంతు - శివావనస్పతయస్సంతు- శివాఅతిథయస్సంతు- అహోరాత్రేశివేస్యాతాం- శుక్రాంగారకబుధబృహస్పతి శనైశ్చరరాహుకేతు సోమసహితా ఆదిత్యపురోగాస్సర్వేగ్రహాః ప్రీయంతాం - భగవాన్నారాయణఃప్రీయతాం-భగవాన్పర్జన్యఃప్రీయతాం-భగవాన్స్వామీమహాసేనః ప్రీయతాం"అనిపలికి"పుణ్యాహకాలాన్వాచయిష్యే"యనియడుగగా "వాచ్యతాం" అనివారు పలికినపైని."బ్రాహ్మంపుణ్యమహర్యచ్చసృష్ట్యుత్పాదన కారకం । వేదవృక్షోద్భవం నిత్యం తత్పుణ్యాహం బ్రువంతునః । దీయంతెయత్రదానాని పూజ్యంతె చ ద్విజాతయః । దృశ్యతే యత్రమాంగల్యం తత్పుణ్యాహం సదాస్తుమే । మమగృహేస్యకర్మణఃపుణ్యాహంభవంతో బ్రువంతు॥" అని కర్త ప్రార్థింపగ "స్వస్తిపుణ్యాహ"మనిముమ్మారు విప్రులుపలుకునది - అటుపైని"స్వస్తిర్యాచావినాశాఖ్యాపుణ్యకల్యాణవృద్ధిదా । వినాయకప్రియానిత్యం తాంస్వస్తింభోబ్రువంతునః । మమగృహేస్వస్తిభవంతోబ్రువంతు॥"అని ప్రార్థింపగ విప్రులు"ఆయుష్మతె స్వస్తి"యనునది - ఆపైని "సాగరస్యతు యాశుద్ధి మహాలక్ష్మ్యాదిభిః కృతా । సంపూర్ణాపూర్ణచంద్రేయా తామృద్ధిం భోబ్రువంతునః । మమగృహేఋద్ధింభవంతోబ్రువంతు॥"అని ప్రార్థింపగవిప్రులు" ఋధ్యతాం"అని ముమ్మారుపలుకవలెను-"పృథివ్యాముద్ధృతాయాంతుయత్కల్యాణం పురాకృతం । ఋషిభిస్సిద్ధగంధర్వైస్తత్కల్యాణంబ్రువంతునః । మమగృహేకల్యాణంభవంతోబ్రువంతు" అని

యాచింపగవిప్రులు"కల్యాణమస్తు"అనిపలికినపైని"క్షీరోదధి సముద్భూతా మధ్యమానేమహోదధౌ । విష్ణోశ్చైవ ప్రియానిత్యం తాంశ్రియంభోబ్రువంతునః। మమగృహేశ్రీ రస్త్వితిభవంతోబ్రువంతు॥"అని యడుగగా"అస్తుశ్రీః" అనిపలికినపైని"వర్షశతంపూర్ణమస్తు శివమస్తు వంశాభివృద్ధిరస్తు ప్రజాపతిః ప్రీయతాం"అని విప్రులు "సురాస్త్వామభిషించంతు బ్రహ్మవిష్ణుమహేశ్వరాః । వాసుదేవోజగన్నాథ స్తథాసంకర్షణోవిభుః । ప్రద్యుమ్నశ్చానిరుద్ధశ్చ భవంతు విజయాయతే । ఆఖండలోగ్ని భగవాన్ యమో వై నిరృతి స్తథా । వరుణః పవనశ్చైవ ధనాధ్యక్ష స్తథాశివః । బ్రహ్మణాసహితాస్సర్వే దిక్పాలాః । కీర్తిర్లక్ష్మీర్ధృతిర్మేధాపుష్టిశ్శ్రద్ధా క్రియారతిః । బుద్ధిర్లజ్జావపుశ్శాంతిః కాంతిస్తుష్టిశ్చమాతరః । ఎతాస్త్వామభిషించంతు దేవపత్న్యస్సమాగతాః । ఆదిత్యశ్చంద్రమాభౌమో బుధజీవసితార్కజాః । గ్రహాస్త్వామభిషించంతురాహుః కేతుశ్చతర్పితాః । దేవదానవగంధర్వా యక్షరాక్షస పన్నగాః। ఋషయోమునయోగావో దేవమాతరఎవచ । దేవపత్న్యోద్రుమానాగా దైత్యాశ్చాప్సరసాంగణాః । అస్త్రాణిసర్వశస్త్రాణి రాజానోవాహనానిచ । ఔషధానిచరత్నాని కాలస్యావయవాశ్చయే । సరితస్సాగరాశ్శైలాస్తీర్థాని జలదానదాః । ఏతేత్వామభిషించంతు సర్వకామార్థ సిద్ధయే॥" అనిమొదలుగపూర్వోక్తములైన శ్లోకములుచ్చరింపుచు గర్తకు విప్రులభిషేకము చేయవలెను - అపుడుపత్నివామ భాగమదుండవలెనుఆపైని"కరోతుస్వస్తితేబ్రహ్మా"యని మొదలగు మీదజెప్పిన శ్లోకములచే యజమానునికి నీరాజనము తిలకము నీవలెను-అక్షతాశీర్వాదమును ఇట్లు సర్వత్రపుణ్యాహవాచనము - ఇట్లుకమలాకర భట్టుని చే రచింపబడిన శూద్రధర్మమందు శూద్రుని పుణ్యాహవాచనము.

ఆపైనిగర్తబియ్యపుప్రోవులందు"గౌరీపద్మాశచీమేధాసావిత్రీవిజయాజయా। దేవసేనాస్వధా స్వాహామాతరో లోకమాతరః।ధృతిఃపుష్టి స్తథాతుష్టి రాత్మనః కులదేవతాః । గణేశేనాధికాహ్యేతావృద్ధౌపూజ్యాస్తుషోడశ।బ్రాహ్మీమాహేశ్వరీచైవ కౌమారీ వైష్ణవీతథా । వారాహీచతథేంద్రాణీచాముండాసప్తమాతరః॥" అనిగణేశుడు మొదలుగ గౌర్యాదికులదేవతాంతముగ బదియారుగురను బ్రాహ్మీమొదలగు సప్తమాతలను నావాహనము జేసిగోడపై ఘృతముచేనైదుగానియేడుగాని ధారలుచేసి "వసుధారాయైనమః"అని యావాహించిషోడ

శోపచారములచే బూజించి నాందీశ్రాద్ధము జేయునది. ఎట్లనిన- సర్వ క్రియలు సవ్యముగనే దేవతీర్థముచేతనే యవలచేతనే పిత్ర్యమందును "మాత్రాదిత్రయ పిత్రాదిత్రయ మాతా మహాదిత్రయ సంబంధినాం దీముఖ సత్యవసుసంజ్ఞకవిశ్వేదేవస్థానే భవద్భ్యాం క్షణః కర్తవ్యః ప్రాప్నుతాం భవంతౌ॥" అనికర్తప్రార్థింపగ "ప్రాప్నవావ" యనియిద్దరు విప్రులుగాని దర్భవటువులుగాని దైవస్థానమందుంచి "మాతృపితామహీ ప్రపితామహీనామముకదేవీనాం దాసీనాం" అనిచెప్పవలెనని యాచార్యచూడామణి చెప్పెను "నాందీముఖానాంస్థానే" యని మొదలగువాక్యమున నిద్దరను "పితృపితామహ ప్రపితా మహానాంనాందీము ఖానాం స్థానే" యని మొదలగు వాక్యముచేనిద్దరను "మాతామహప్రమాతామహవృద్ధ ప్రమాతా మహానాం నాందీముఖానాం స్థానే" యను వాక్యముచే నిద్దరను విప్రులను మంత్రించునది - కోకిల మతము ననుసరించినవారు మాత్రము "మాతృమాతామహప్రమాతామహ" యని మాతామహునితోడనె మాతృశ్రాద్ధము చేయుదురు - అపుడు పార్వణద్వయమే - ఈశ్రాద్ధమందు నామగోత్రములు లేవు అందు వచనము నిర్ణయసింధువునందు దెలియునది - ఆపైని "సత్యవసు సంజ్ఞికావిశ్వేదేవా ఇదంవః పాద్యం - ఏషవోర్ఘ్యః॥" అని దేవస్థానమందును అట్లు "మాత్రాదయః పిత్రాదయః మాతామహాదయశ్చ ఇదంవః పాద్యం॥" అనిమాత్రాదులకును పాద్యమును అటుపై "విశ్వేదేవా ఇదమాసన మాస్యతాం నమః॥" అని దేవులకు- నిట్లుమాత్రాదులందును - అర్ఘ్యస్థానమందు "సంకల్ప సిద్ధిరస్తు॥" అనియు, "విశ్వేదేవాఏషవోగంధః॥" అని దేవులకు నిట్లుమాత్రాదులకు అట్లు "ఇమానిపుష్పాణి-ధూపః-దీపః- ఆచ్ఛాదనం॥" అనియిచ్చి "ఏతేలముకేభ్యః గంధపుష్పధూపదీపాచ్ఛాదనాంతాస్సర్వే ఉపచారాస్సంపూర్ణా భవంతు" అనిపలికి యథర్తచంద్రమండలమైనను ప్రోక్షణమైనను జేసి పాత్రలందామాన్నముల ద్విగుణముగ నైనను లేదా సమముగ నైనను వడ్డించి ప్రోక్షించి పాత్రము ముట్టుకొనియవలజల్లి యన్నమం దంగుష్ఠమిచ్చి "సత్యవసు సంజ్ఞికా విశ్వే దేవానాందీముఖాఇదంవః యుగ్మ బ్రాహ్మణ భోజనపర్యాప్తం ద్విగుణంవాఆమంసోపస్కరం ఆమమూల్య భూతం హేమవా సంప్రదదేస్వాహానమః॥" అనియీయవలెను. ఇట్లుమాతృపితామహీప్రపితామహ్యః నాందీముఖ్యః ఇదంవః యుగ్మబ్రాహ్మణ" యని మొదలుగమీదివాక్యము నుచ్చరించియు "పితృపితామహప్రపితామహ

నాందీముఖాఇదంవఃయుగ్మ బ్రాహ్మణ"యనిమొదలుగనుచ్చరించియునిట్లు "మాతా
మహాప్రమాతామహావృద్ధప్రమాతామహాఃత్మపత్నీకానాందీముఖాఇదంవ" ఇత్యా
దివాక్యముచ్చరించియునీవలెను—ఇందుపిండదానమువైకల్పికము- చేయుపక్షమం
దువేదికజేసి యందుపూర్వదిక్కున క్రమములుగ మూడురేఖలుగీసిదర్భలు పరచి
"మాతర్నాందీముఖిఅవనేనిఙ్క్ష్వ"యని జలమువిడిచి ఇట్లు"పితామహీప్రపితామ
హీ"యనియునట్లు"పితః నాందీముఖ"యని మొదలుగనుచ్చరించిజలమిచ్చి సత్తుపిం
డిచేగాని బెల్లముచేగాని పెరుగు రేగుపళ్లుయవలుగలిపిపిండములుచేసి"ఏతత్తేమా
తర్నాందీముఖిఏష తెపిండః-ఇదమన్నం వాస్వాహానమః॥"అనియొకపిండమిచ్చి రెం
డవది యూరకయెయిచ్చి ఇట్లుఒక్కొక్కరికి రెండేసి పిండములిచ్చి "పునఃప్రత్యవ
నేనిఙ్క్ష్వ" యని ప్రత్యవనేజనమనగజలమును పూర్వము వలెనిచ్చియభ్యంజనము
అంజనమును వాసస్సులనిచ్చి శ్రాద్ధశేషము నాఘ్రాణించి పాత్రలోజలముంచి ప
రిషేచనము జేసి"శివాఆపస్సంతు"అనిమొదలుగ జేసి"ఏతన్నాందీ శ్రాద్ధకర్మణ
స్సాంగతా సిద్ధ్యర్థంద్రాక్షామలకయవాః తన్నిష్క్రయద్రవ్యంవా దక్షిణాం
తుభ్యమహంసంప్రదదే స్వాహానమః॥" అనిప్రత్యేకముగ దక్షిణలిచ్చి "అనేననాం
దీ శ్రాద్ధేననాందీముఖదేవతాః ప్రీయంతాం మాతాపితామహీచైవతథైవప్రపి
తామహీ । పితాపితామహశ్చైవ తథైవప్రపితామహః । మాతామహస్త
త్పితాచప్రమాతామహకాదయః । ఏతేభవంతుమేప్రీతాః ప్రయచ్ఛంతు చమం
గలం ॥" అనిప్రార్థించి పిండముల విసర్జింపవలెను—ఇట్లువృద్ధి శ్రాద్ధ ప్ర
యోగము ఇదియంతయు సర్వసంస్కారములలో సమానము - ఒకవేళ గ్రహ
యజ్ఞ తులాదానాదులలో ఋత్విక్కుల వరించుట ప్రసక్తించునపుడు - ఆచా
రముబట్టి మూకుడులో "ఆపఃక్షీరం కుశాగ్రాణి దధిదూర్వాక్షతాం స్తథా । స
షర్షాః కుంకుమంచేతి అర్ఘ్యోఽష్టాంగః ప్రకీర్తితః॥" అనునట్లు ఉదకముమొ
దలగు నెనిమిదివస్తువులతో నర్ఘ్యము సిద్ధముజేసి మూసి " స్వాగతంభో ద్విజ
శ్రేష్ఠా మదనుగ్రహ కారకాః । ఇదమర్ఘ్య మిదం పాద్యంభవద్భిః ప్రతిగృహ్య
తాం॥"అని పాదముల కర్ఘ్యమాచారమువలనజేసి యాచార్యుని బ్రహ్మను ఋ
త్విక్కులను వరించి బ్రాహ్మణుల నిట్లుప్రార్థింప వలెను -"బ్రాహ్మణాస్సంతు
మెశస్తాః పాపాత్పాంతు సమాహితాః । వేదానాంచైవదాతారఃపాతారస్స
ర్వ దేహినాం। జపయజ్ఞైస్తథాహోమైర్దానైశ్చ వివిధైః పునః। దేవా

నాం చపితౄణాంచతృప్త్యర్థం యాజకాఃకృతాః। యేషాం దేహేస్థితా వేదాః పావయంతి జగత్త్రయం। రక్షంతు సతతం తే మాం జపయజ్ఞైర్వ్యవస్థితాః । బ్రాహ్మణా జంగమం తీర్థం త్రిషులోకేషు విశ్రుతం। యేషాం వాక్యోదకేనైవ శుద్ధ్యంతి మలినా జనాః । పావనాస్సర్వవర్ణానాం బ్రాహ్మణా బ్రహ్మరూపిణః । సర్వ కర్మరతా నిత్యం వేదశాస్త్రార్థకోవిదాః । శ్రోత్రియాస్సత్యవాచశ్చ దేవధ్యానరతాస్సదా । యద్వాక్యామృతసంసిక్తా బుద్ధిం యాంతి నరద్రుమాః । అంగీకుర్వంతు కర్మైతత్కల్పద్రుమ సమాశిషః । యథోక్తనియమైర్యుక్తా మంత్రార్థే స్థిరబుద్ధయః । యత్కృపాలోచనాత్సర్వా బుద్ధయో వృద్ధిమాప్నుయుః। మమ యజ్ఞే జపే పూజ్యాస్సంతు మే నియమాన్వితాః । అక్రోధనాశ్శౌచ పరాస్సతతం బ్రహ్మచారిణః । దేవధ్యానరతానిత్యం ప్రసన్నమనసస్సదా । అదుష్ట భాషిణస్సంతు మాసంతు పరనిందకాః । మమాపి నియమా హ్యేతే భవంతు భవతామపి॥" అనియనగా బ్రాహ్మణులు నాచే స్తుతింపబడి సమాధానము నొందిన చిత్తముతో నన్ను పాప బాధనుండి రక్షింతురుగాక ఏమనినవారు వేదములకాధారమై సర్వదేహ ధారుల రక్షించు వారు ఎట్లనిన జపముల చేతను యజ్ఞముల చేతను స్వధాకారముల చేతను హోమముల చేతను నానావిధ దానముల చేతను దేవతలకు పితృదేవతలకును దృప్తి చేయుటకు యాజకులై వారు సృజింప బడిరి. మరియును వారియందు వేదములుండి జగత్తుల పవిత్రము జేయుచున్నవి- అట్టి బ్రాహ్మణులు జపయజ్ఞమందు వరింప బడినన్ను రక్షింతురుగాక - బ్రాహ్మణులు మనుష్యాకారము ధరించిన గంగాది పుణ్యతీర్థములె - కనుకనె వారివాక్యమనుజలము బ్రోక్షించిన మావంటి మలినులు శుద్ధులగుదురు. ఇట్లు సర్వవర్ణముల పవిత్రము జేయుటచే బ్రహ్మరూపులన బడుదురు. సర్వకర్మలు నిత్యము యథావిధిగ నాచరింపుదురు . వేదముల తత్వార్థము నిశ్చయింప గలరు అనూచానముగ దండ్రితాతలనుండి వేదాధ్యయనము జేయువారు సత్యవాక్కులు దేవతాధ్యాన మెపుడు జేయువారు వారివాక్యామృతముచే దడిసిన మనుష్యులు వృక్షముల వలె పెరుగుదురు-వారియాశీర్వాదము కల్పవృక్షము వలెనన్ని కోరిక లిచ్చును వారునే జేయుకర్మనంగీకరింతురుగాక వారికృపాయుక్తమైన ధ్యానముచే సమస్తసంపదలుగల్గును వారు నాకర్మయందు వరింపబడి యథోక్తనియమములతో బూజింప బడుదురుగాక-నియమము లేవియనిన క్రోధవర్జనము శుద్ధియందాసక్తి

యు బ్రహ్మవిచారము చిత్తమునైర్మల్యము దుష్టసంభాషణ పరనిందలు విడు చుటయు నివిమొదలగు నియమములు వారికినాకునుగూడ సిద్ధించును గాకయనిప్రా ర్థింపవలెను-ఇట్లుప్రసంగముచే స్మరించిన కృత్యము చెప్పుట చాలును—ప్రస్తు తమైన సంస్కారములునిరూపింపబడును. అందుగర్భాధానము. అపుడుమొ దటి రజోదర్శనమందు దుష్టవారము దుష్టనక్షత్రము మొదలగువానియందు నేజే సిన శాంతిరత్నమందు జెప్పినట్లుశాంతిజేసి మొదలిటినాల్గుదినములు విడిచి సమ రాత్రులందు నిర్ణయసింధూక్త కాలమునందు జేయవలెను - అపుడు కర్త భార్యతో దేశకాలముల స్మరించి"అస్యాంమమభార్యాయాం జనిష్యమాణగర్భా ణాం బీజగర్భసముద్భవైనోనిబర్హణద్వారాశ్రీ పరమేశ్వరప్రీత్యర్థంగర్భా ధానం కరిష్యే"యని సంకల్పించి తదంగముగా గణేశ పూజనపుణ్యాహవాచన మాతృకా పూజానాందీశ్రాద్ధములు మీదజెప్పిన రీతిని జేసి యలంకరించుకొనినూ తన వస్త్రముధరించి యశ్వగంధయన పిల్లిపేండ్రము దానిరసమును దూర్వల రసమును భార్యయొక్క ముక్కు కుడిచెరమలో గొంచెము పిడువవలెను- నీ రాజ నమిచ్చినపైని సూర్యునకు నమస్కరింపవలెను - ఆపైనిరాత్రియందు శయ్యపై ని"విష్ణవేనమః త్వష్ట్రేనమః ప్రజాపతయేనమః ధాత్రేనమఃసినీవాల్యైనమః స రస్వత్యైనమః అశ్విభ్యాంనమః పర్జన్యాయనమః" అని స్త్రీయోనిని స్పృశిం చి సంగమించి ఋతువునందు స్నానము చేయునది - స్త్రీకి స్నానమక్కర లేదు - ఋతువుగానిచో మూత్రత్యాగమందువలె శౌచమునాచమనముచేయున ది - ఇట్లుగర్భాధానము— ఇకపుంసవనము - రెండుమూడునాల్గు మాస ములలో నొకమాసమందు పురుషనక్షత్రమందు భర్తయభ్యంగస్నానముజేసి దే శకాలములస్మరించి "అస్యాంమమభార్యాయాం జనిష్యమాణగర్భస్య పుంరూప తాప్రాప్త్యర్థం బీజగర్భసముద్భవైనోనిబర్హణార్థం పరమేశ్వర ప్రీత్య ర్థం పుంసవనం కరిష్యే"యని సంకల్పించి గణేశపూజా పుణ్యాహవాచనమా తృకాపూజానాందీ శ్రాద్ధములజేసి - దూడకు దనకు నంతట సమానమైన రం గుగల గోవుయొక్క పెరుగు భార్యకుడిహస్తమందిచ్చి దాని మధ్యమందు దూ పూర్ణనకగ్రముగయవబీజమును దానికినిరుప్రక్కలను రెండుమినుపగింజలనుంచి"కిం పిబసి"యనిముమ్మారుముట్టి"పుంసవనంపుంసవన"మనిముమ్మారుపలికి పత్నిభక్షిం ప వలెను - ఇట్లుముమ్మారు చేయవలెను-ఇదిపుంసవనము— ఇక సీమంతము-

నాల్గు ఆరు యెనిమిది దీనిలో నొకమాసమందుగాని ప్రసవమునకు ముందుగా
ని పుంనక్షత్రమందు భర్త దేశకాలముల గీర్తించి "మమాస్యాంభార్యాయాంజ
నిష్యమాణసర్వగర్భాణాంబీజగర్భసముద్భవైనోనిబర్హణద్వారా ప్రతిగర్భం
సంస్కారాతిశయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం సీమంతోన్నయనంకరిష్యే"
యని సంకల్పించి తదంగముగ గణేశపూజన పుణ్యాహవాచన మాతృకాపూజా
నాందీ శ్రాద్ధములజేసి యలంకరించుకొని నూతనవస్త్రము ధరించి దూర్వలరస
మును భార్యకుడిముక్కులో వేయునపుడు "అగ్నయేనమః రాజ్ఞేవరుణాయనమః"
అని యుచ్చరింపవలెను - ఆపైని డెల్లనియేదు పందిముల్లు మూడుదర్భలతో
ను బొడ్డుపల్లగుత్తితోను గలపి పట్టుకొని పత్నివెనుక నిలిచి "ప్రజాపతయేనమః"
అని భ్రూమధ్యమునుండి శిరస్సునందు కొప్పురెండు భాగములుగజేయుచు మూ
డుపాపటలు దీర్చవలెను ఇట్లు ముమ్మారు చేయునది - అనంతరమంటునీరా
జనమిచ్చి భార్యతొడపై ఫలము లడ్డుకములు మొదలగు మంగళద్రవ్యము లుంచి
విప్రులకు బదుగురికి భోజన సామగ్రిని దక్షిణనీవలెను - ఇట్లు నారద వచనము
"విప్రక్షత్రియయోః కుర్యాద్ద్విధా సీమంతకర్మను । వైశ్యశూద్రకయోస్త్వే
తద్ద్వావాత్రీనితికేనచ॥" యని యనగా బ్రహ్మక్షత్రస్త్రీలకు సీమంతములు రెం
డనియు వైశ్యశూద్రస్త్రీలకు రెండుగానిమూడుగాని చేయవలెనని యర్థము-
తక్కిన విశేషము గర్భిణీ తత్పతి ధర్మములును నిర్ణయసింధువున దెలియున
ది - ఇట్లు సీమంతము—— ఇక జాతకర్మ నిరూపింపఁబడును - పృథ్వీచంద్రో
దయమందుగార్ష్ణాజిని స్మృతి । "ప్రాదుర్భావె పుత్రపుత్ర్యోశ్చం ద్రసూర్యగ్ర
హేతథా । స్నాత్వానంతరమాత్మీయాన్ పితౄన్ శ్రాద్ధెన తర్పయేత్॥" అ
ని యనగా పుత్రుఁడుగాని పుత్రికగాని పుట్టునపుడును చంద్రసూర్య గ్రహణము
ములందును స్నానముజేసి తన పితృదేవతలను శ్రాద్ధముచే దృప్తినొందింపవలె
నని - పుత్రుడుగల్గినచో నాభిచ్ఛేదమునకు మున్నుతండ్రి సచేలస్నానముజేసిదే
శకాలముల గీర్తించి "అస్యకుమారస్యగర్భాంబుపాన జనితదోష పరిహారద్వా
రాబీజగర్భసముద్భవైనోనిబర్హణద్వారాబలాయు ర్వర్చోభివృద్ధ్యర్థం
శ్రీపరమేశ్వరప్రీత్యర్థంజాతకర్మకరిష్యే"యని సంకల్పించిగణేశపూజాపుణ్యా
హవాచనమాతృకా పూజనములును హిరణ్యముచే నాందీశ్రాద్ధమును జేసినేయి
యు దేనెయు సువర్ణముచే గలపి సువర్ణముచేదినిపించి కర్ణములం దుంచి

"దేవాయసవిత్రేనమః సరస్వత్యైనమఃఅశ్విభ్యాంనమః" అనిపలికిభుజములుస్పృ శించి "ఇంద్రాయనమః॥" అనిపలికివిప్రులబూజించునదిఇట్లుజాతకర్మ — ఇక షష్ఠీపూజ - మితాక్షరలో మార్కండేయవచనము - "రక్షణీయా స్తథాషష్ఠీ ని శాతత్రవిశేషతః । రాత్రౌజాగరణం కార్యం జన్మదానాం తథాబలిః । పు రుషాశ్శస్త్రహస్తాశ్చ నృత్యగీతైశ్చ యోషితః। రాత్రౌజాగరణంకుర్యాద్దశమ్యాం చైవ సూతకే॥" అని యనగా పురిటిలో నన్నిరాత్రులు రక్షింపవలసినవే- అం దు నారవది మిక్కిలిరక్షింపవలెను. ఎట్లనిన పురుషులు శస్త్రముల ధరించియు స్త్రీలునృత్యమాడియు గీతములుపాడియు రాత్రియావత్తును జాగరణము చేయు నది జన్మదాయనుదేవతలకు బలిదానముచేయునది ఇట్లు పదియవ దినమందును జేయవలెను - మరియు వ్యాసవచనము "సూతికావాసనిలయా జన్మదానామ దేవతాః । తాసాం యాగనిమిత్తంతు శుద్ధిర్జన్మని కీర్తితా॥" అనియనగా పురుటింటిలో జన్మదలను దేవతలుండుదురు వారియాగమనగ పూజజేయుటకు మాత్రము పురిటిశుద్ధియగును "ప్రథమె దివసేషష్ఠే దశమె చైవసర్వదా।త్రిష్వే తేషునకుర్వీతసూతకం పుత్రజన్మని" అనగా మొదటిదినము నారవది పదియవది యీమూడుదినములందును జాతాశౌచమునకు శుద్ధియనుట॥ అపరార్కమందు బ్రాహ్మవచనము - "కన్యాశ్చత స్రొరాకాద్యావాతఘ్నీ చైవపంచమీ। క్రీడ నార్థాచ బాలానాంషష్ఠీచ శిశురక్షిణీ।ఖడ్గేతు పూజనీయావై వైశ్య శూద్రై ర్ద్విజాతిభిః॥" రాకాఅనుమతిసినీవాలీకుహూఅనినల్గురు కన్యలు వాతఘ్నియను నైదవదియుబాలుర రక్షించునదియు క్రీడార్థమై యుండుషష్ఠీదేవియు పూజింప బడుదురనుట - వైశ్యులు శూద్రాదులు ద్విజులును ఖడ్గమందా వాహనాదుల చేబూజించునది—ఎట్లనిన తండ్రిదేశకాలముల స్మరించి "మమాస్యశిశోస్సర్వారి ష్ట శాంత్యాయురారోగ్య సిద్ధ్యర్థంగణేశ జన్మదా జీవంతి కా రాకాదీనాం పూజనంకరిష్యే" యని సంకల్పించి కలశమును స్థాపించి యందు బూర్ణ పాత్ర మందు వస్త్రముపైని గణేశుని జన్మదాదేవతను జీవంతి కనుస్కందు నిరాకను ననుమతిని సినీవాలినికుహువును వాతఘ్నిని ప్రతిమలందావాహించి ఖడ్గమందు శిశురక్షిణిని కుడ్యమందు వ్రాయబడిన షష్ఠీదేవిని నావాహించి షోడశోపచార ములచే బూజించి మినుపపులగము మొదలగునది బలియీవలెను - ఆపైనిబ్రా ర్థింపవలెను - "గౌరీపుత్రోయథాస్కంద శ్శిశుత్వేరక్షితః పురా । తథామ

మాప్యయంబాల షష్ఠికే రక్ష్యతాంనమః॥" అనియనగానో షష్ఠీదేవి గౌరీపుత్రుడైన స్కందునిపూర్వమెం దెట్లు రక్షించితివో యట్లనే నాబాలునిగూడ రక్షింపుమని - ఇట్లు షష్ఠీపూజ—ఇక దత్తపుత్రుని గ్రహించువిధి - అందు వ్యాహృత్యాదిహోమము పుత్రస్వీకారమున కంగము గనుక స్త్రీశూద్రులకు హోమాధికారములేనందున దత్తస్వీకారము సంభవింపదని రుద్రధరాదులు - విప్రద్వారముగ హోమాదులు చేయింపవచ్చునని వర్ధమానుడు హరినాథుడు మొదలగుగౌడులు- సంబంధతత్వమనుగ్రంథమందు నిట్లున్నది - ప్రయోగ పారిజాతమందు శౌనక వచనము - "అపుత్రోమృతపుత్రోవా పుత్రార్థం సముపోష్యచ। వాససీకుండలేదత్వా ఉష్ణీషంచాంగుళీయకం । బంధూనన్నేన సంభోజ్య బ్రాహ్మణాంశ్చ విశేషతః । అన్వాధానాది యత్తంత్రం కృత్వాజ్యోత్పవ నాంతకం । దాతుస్సమక్షం గత్వాతు పుత్రందేహీతి యాచయేత్ । దేవ స్యత్వేతి మంత్రేణ హస్తాభ్యాం పరిగృహ్యాచ । అంగాదంగేత్యృచం జప్త్వా ఆఘ్రాయ శిశుమూర్ధని । గృహమధ్యేత మాధాయ చరుంహుత్వా విధానతః । యస్త్వాహృదేత్యృచాచైవ తుభ్యమగ్రేబుచైకయా । సోమోదదదిత్యేతాభిః ప్రత్యృచంపంచ భిస్తథా । స్విష్టకృదా దిహోమంచ కృత్వాశేషం సమాపయేత్॥"అనగా పుత్రోత్పత్తిలేనివాడుగాని మృతినొందినపుత్రులుగలవాడుగాని యుపవాసము జేసి వస్త్రములు కుండలములు పాగాయుంగరము నిచ్చి బంధువులకన్నముబెట్టి బ్రాహ్మణులబూజించి అన్వాధానము మొదలుగ నాజ్య సంస్కారపర్యంతముజేసి పుత్రదాత సమీపమునకువెళ్లి పుత్రునిమ్మనియాచింపవలెను-"దేవస్యత్వా"యను మంత్రముచే బ్రతిగ్రహించి "అంగాదంగాత్॥"అను ఋక్కును జపించి శిశువు శిరస్సును మూర్కొనిగృహమధ్యమునకుదెచ్చి "యస్త్వాహృదాతుభ్యమగ్నే...సోమోదదత్"అనుఋక్కులచే ప్రతిఋక్కునకై దేసి మారులచొప్పున యథావిధి హోమముజేసి స్విష్టకృదాదిహోమశేషము సమాప్తి చేయవలెననుట - మితాక్షరాదులలో వసిష్ఠునిచే నేతితో వ్యాహృతిహోమముచెప్పబడినది - అది విప్రద్వారముగజేయించునది - తక్కినవిశేషము నిర్ణయసింధువునందు దెలియునది - అట్టి దత్తకుడైదు సంవత్సరములలోపు వయస్సుగలవాడు గావలెను - "ఊర్ధ్వంతుపంచమాద్వర్షా న్నదత్తాద్యాస్సుతాన్నృప॥"యని కాళికాపురాణము అనగా నైదు వత్సరములకుపైవయస్సుగలవాని దత్తునిగ

జేయగూడదనుట - ఒకవేళ నట్టిపుత్త్రుడు తన్ను నిచ్చుటకు గోరినచోనగును-అట్లు హేమాద్రిలోవ్యాసవచనము "విక్రయంచైవదానంచ ననేయాస్స్యురనిచ్ఛవః । దారాః పుత్రాశ్చ సర్వస్వ మాత్మన్యైవతు యోజయేత్॥" అని యనగా దారయు పుత్త్రులును నంగీకరింపనపుడు వారివిక్రయముగాని దానముగాని చెల్లనేరదు - వారుతమకుదాము విక్రయింపవచ్చును దానమీవచ్చును- ఇకయాజ్ఞవల్క్యవచనము "స్వకుటుంబావిరోధేన దేయందార సుతాదృతే॥" యని యనగా దారసుతులను దప్పతక్కిన ధనమైనను స్వకుటుంబమునకు విరోధములేకుండగ నీవలెను దారను సుతునినీగూడదను నిషేధమున్నది గాని యదివారంగీకరింపనిచోగూడదని యర్థము తెలియునది - ఇట్లుదత్తకవిధి—ఇకసూతికాస్నానము - జ్యోతిశ్శాస్త్రమందు "కరేంద్రభాగ్యానిలవాసవాంత్య మైత్రేందవాశ్విధ్రువభేహ్ని పుంసాం । తిథావరిక్తేశుభమామనంతి ప్రసూతికా స్నానవిధిం మునీంద్రాః॥" అనగా హస్త-జ్యేష్ఠ-పుబ్బ-స్వాతి-ధనిష్ఠ - రేవతి- అనూరాధ-మృగశిర-అశ్విని - ధ్రువనక్షత్రములనగ స్థిరములురోహిణి ఉత్తర ఉత్తరాభాద్ర - ఈనక్షత్రములందు రిక్తతిథి తప్పదక్కినతిథిలో పగటియందు సూతికకు స్నానముపురుషులకుమంచిది - ఇకనామకరణము—మదన రత్నమందుబృహస్పతివచవము - "ద్వాదశేదశమేవాపి జన్మతోపిత్రయోదశే । షోడశేవింశతౌచైవ ద్వాత్రింశే వర్ణతఃక్రమాత్॥" అని అనగా జన్మదినము మొదలుగ ద్వాదశదినమందుగాని దశమదినమందుగాని నామకరణములేదా బ్రాహ్మణాది వర్ణక్రమముచే పదుమూడు పదారు నిరువది ముప్పదిరెండు నను దినములందును జేయవచ్చును - నారదీయవచనము "సూతకాంతేనామకర్మ విధేయం స్వకులోచితం । నామపూర్వంతుబాలస్య మంగలం సుసమాక్షరైః॥" అనియనగా పురుడు శుద్ధిమైనపైని స్వకులానుసారముగ నామకర్మజేయునది-అపుడు సమాక్షరములతో మంగలమైన పూర్వప్రసిద్ధమైన నామము బాలుని కుంచవలెను అచ్చటనే గార్గ్యవచనము "మాసనామగుణోర్నామదద్యా ద్బాలస్యవై పితా। కృష్ణోనంతో చ్యుతశ్చక్రీ వైకుంఠోథజనార్దనః । ఉపేంద్రోయజ్ఞపురుషో వాసుదేవస్తథా హరిః । యోగీశః పుండరీకాక్షో మాసనామా న్యనుక్రమాత్॥" అని యనగా నిట్లు పండ్రెండుమాసములనామములలో బాలుని జన్మమాస

కొని క్రమమని మదనరత్నమందున్నది - అట్లునక్షత్ర నామముగూడ నుంచవలెను - అట్లుశంఖవచనము"కులదేవతానక్షత్ర సంబద్ధం పితానామ కుర్యాత్॥"అని - మరియు పరిశిష్టమందును-"తదక్షరాదికం నామయస్మిన్ ధిష్ణ్యేయ దక్షరం॥" అనియున్నది యనగా జన్మనక్షత్రమునకు మొదటి యక్షరమును బ్రారంభించు నామముంచవలె ననుట - మరియు మనువచనము-"శూద్రస్య ప్రెష్యసంయుక్తం॥" అనిఅనగా శూద్రునికి దాసపదమంతమందు నుండునట్లు నామముంచవలె ననుట - కాబట్టి త్రంద్రితనయా శౌచాంతమందు గాని ముప్పదియవదినమందుగాని దేశకాలముల స్మరించి"అస్యకుమారస్య బీజగర్భ సముద్భవైనోనిబహణద్వారానామ వ్యవహార సిద్ధి ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థంనామ కరణం కరిష్యే॥"యని సంకల్పించి గణేశపూజాపుణ్యాహవాచన మాతృకా పూజా నాందీశ్రాద్ధములజేసికంచురాగిమొదలగుపళ్లెమునందుబియ్యమునింపిసువర్ణముచే మొదటగణేశనామమునాపైనికులదేవతానామమునటుపైమాసనామమునాపైనాక్షత్రనామముననంతరమున వ్యావహారికనామము అనగాశివదాసుడనిమొదలగునది వ్రాసినామదేవతలపూజించిశిశువుకుడిచెవులో"అముకభక్తాసిఅముకోసి"యనియుచ్చరించిమీదుగాదోసి లెత్తికులదేవతానామచే"అముకదాసోభవతస్సర్వాన్బ్రాహ్మణానభివాదయతే॥"యనిప్రార్థింపగ-విప్రులు"ఆయుష్మాన్భవాముకదాస॥" యని పలుకవలెను - ఇట్లుమాసనామము చేతను నాక్షత్ర నామముచేతను పలుకవలెను...అటుపైని నూగురికిగాని పదుగురికిగాని భోజనముసామగ్రి నిచ్చి యాశీర్వాదము పుచ్చుకొనవలెను - ఇట్లునామకరణము—ఇకనుయ్యాలలోనుంచుట - పారిజాతమందు బృహస్పతి వచనము - "ఖట్వారోహస్తుకర్తవ్యోదశమే ద్వాదశేపివా॥" అనిఅనగా పదియవదినమందుగాని పండ్రెండవదినమందుగాని మంచపు నుయ్యాలపై శిశువును పండుకొన బెట్టవలెను - జ్యోతిర్నిబంధమందు "ఆందోళశయనే పుంసో ద్వాదశో దివసశ్శుభః। త్రయోదశస్తు కన్యాయా న నక్షత్రవిచారణా॥" అనియనగా మొగశిశువు నుయ్యాలనుంచుటకు పండ్రెండవ దినము మంచిదికన్యకకు బదుమూడవ దినము మంచిది అపుడునక్షత్రమువిచారింప నక్కరలేదు అపైని జేయునెడ"కరత్రయె వైష్ణవరేవతీ ష్వదితిద్వయెచాశ్వినకద్విభేషు। కుర్యాచ్ఛిశూనాం నృపతేశ్చ తద్వదాందోళనం వై సుఖినో భవంతి॥" అనగా హస్తచిత్రస్వాతి శ్రవణము రేవతి పునర్వసు పుష్యమి అశ్వి

ని రోహిణి మృగశిర వీనియందు శిశువులకు నృపులకు నాందోలన మెక్కుట శుభము.

ఇకకర్ణ వేధమనగా చెవులు కుట్టుట- జ్యోతిర్నిబంధమందు గర్గవచనము - "మాసె షష్ఠేస ప్తమె వాప్యష్టమె మాసివత్సరె। కర్ణవేధం ప్రశంసంతి పుణ్యాయుశ్శ్రీవివృద్ధయె॥" అనియనగా నారునేడు నెన్మిది మాసములలోగాని వత్సరాంతమందుగాని పుణ్యాయుస్సంపత్తుల వృద్ధికై కర్ణవేధనుప్రశస్తముగజెప్పదురు - మదనరత్నమందు వసిష్ఠుడు - "మాసెషష్ఠేస ప్తమె వాష్టమె వావేధ్యౌ కర్ణౌద్వాదశె షోడశేహ్ని॥" అనియనగా బంగ్రెండు పదియారుదినములందుగాని యారునేడునెనిమిది మాసములందుగాని చెవులుగుట్టవలె నని చెప్పెను - హెమాద్రిలో వ్యాసవచనము -"కార్తికె పౌషమాసెవాచైత్రెవా ఫాల్గునెపివా। కర్ణవేధం ప్రశంసంతి శుక్లపక్షే శుభేదినే॥" అనియనగా కార్తిక పుష్యఫాల్గునచైత్రమాసములందు శుక్లపక్షమున శుభదినమందు గర్ణవేధము జేయునది - అదియును మృగశీర్ష-ఆర్ద్ర-హస్త- చిత్ర - పునర్వసు-పుష్యము- శ్రవణము- ధనిష్ఠ- రేవతి- యీనక్షత్రములందు రిక్తతిథిపర్వతిథియు దప్ప తక్కినతిథియందు చేయవలెను. మదనరత్నమందు - "సౌవర్ణీ రాజ పుత్రస్య రాజతీ విప్రవైశ్యయోః। శూద్రస్య చాయసీ సూచీమధ్యమా ష్టాంగులాత్మికా॥" అనియున్నది అనగా రాజపుత్రునికి బంగారుతీగెచేతను విప్రవైశ్యపుత్రులకు వెండితీగెచేతను శూద్రుని కినుపతీగెచేతను చెవులుగుట్ట వలయును అట్టి తీగెమధ్యమాంగుళిచె నెనిమిదివ్రేసిళులుండవలెను - చండేశ్వరుడు। "సార్ధమాసద్వయేదద్యాత్తాంబూలం ప్రథమంశిశోః॥" అనియనగా రెండు మాసములు నరమైనపైని శిశువునకు బ్రథమతాంబూలమీవచ్చునని చెప్పెను— ఇకనిష్క్రమణము- జ్యోతిర్నిబంధమంచు యమవచనము - "తృతీయెవాచతుర్థే వామాసినిష్క్రమణం భవేత్॥" అనియనగా మూడవ మాసమందుగాని నాల్గవ మాసమందుగాని శిశువు నిల్లు బయలు దేరింపవలెను - అల్లుమనువచనము - "మాసెచతుర్థే కర్తవ్యం శిశోర్నిష్క్రమణం గృహాత్। షష్ఠేన్నప్రాశనం మాసియచ్చేష్టం మంగలంకులె॥" అనియనగా నాల్గవమాసము నందిల్లు బయలు దేరించుటయు నారవమాసమందన్నప్రాశనమును శిశువునకు జేయవలెను కులాచారము చొప్పున మంగలకార్యమును జేయువచ్చును ఇక్కడ శిశువని సామాన్యముగ

జెప్పినందున శూద్రునకు ననిమేధాతిథివ్యాఖ్యానము- మదనరత్నమందుబృహస్పతి వచనము- "అన్నప్రాశన కాలే వాకుర్యాన్నిష్క్రమణ క్రియాం" అనగానన్నము ముట్టించు సమయమునందైనను నిష్క్రమణము జరిగింప వచ్చునని-విష్ణుధర్మోత్తరమందు "దిగీశానాందినే తత్ర తథాచంద్రార్కయోర్ద్విజ। పూజనం వాసుదేవస్య గగనస్య చకారయేత్ । బహిర్నిష్క్రమయేద్గేహాచ్ఛంఖ పుణ్యాహ నిస్వనైః॥" అని అనగా నాదినమందు దిక్పాలకులకును సూర్యచంద్రులకును వాసుదేవునికిని గగనమునకును బూజజేసి శంఖధ్వనులు పుణ్యాహ ఘోషము వీనితో శిశువు నిల్లుబయలు దేరించునది యనుట - కాబట్టి తండ్రి దేశకాలముల స్మరించి "అస్యశిశోర్బీజగర్భసముద్భవైనోని బర్హణ ద్వారాబలాయుర్వర్చోభి వృద్ధ్యర్థం నిష్క్రమణం కరిష్యే" యనిసంకల్పించి గణేశ పూజాపుణ్యాహవాచన మాతృకా పూజానాందీ శ్రాద్ధములజేసి ప్రతిమల యందుగాని యక్షతలందుగాని యింద్రాది దశదిక్పాలకులను వాసుదేవుని గగనమును నామమంత్రములచే బూజించి శంఖతూర్య మంగల ధ్వనులతో సూర్యచంద్ర ధేనువుల దర్శనము జేయించి యిట్లుపఠించునది - "చంద్రార్కయోర్దిగీశానాందిశాంచగగనస్యచ । నిక్షేపార్థమిదందద్మితత్త్వాం రక్షంతు సర్వదా । అప్రమత్తంప్రమత్తం వాదివారాత్ర మథాపివా । రక్షంతు సతతంసర్వే దేవాశ్శక్రపురోగమాః॥" అనియనగా సూర్యచంద్రులకు దిక్పాలురకు దిక్కులకు గగనమునకును నిక్షేపముగనిన్ను సమర్పించితిని గనుక జాగ్రదవస్థలో నుప్రమాదమునొందు నపుడును పగలుగాని రాత్రిగాని దేవతలందరు నిన్నురక్షింతురుగాక - యని ప్రార్థించిన పైని విప్రులు "కరోతుస్వస్తితే బ్రహ్మ" యనిమొదలుగనాశీర్వాదమీవలెను—ఇకనుపవేశనము. ప్రయోగపారిజాతమందు పాద్మవచనము - పంచమేచతథా మాసిభూమౌస ముపవేశయేత్ । తత్రసర్వేగ్రహాశ్శస్తా భౌమోప్యతివిశేషతః॥" అనియనగా నైదవమాసమందు శిశువును భూమియందు గూర్చుండబెట్టవలెను - అపుడన్నిగ్రహములు శుభస్థానము లందుండవలెను- అంగారకుడు మిక్కిలిశుభముగా నుండవలెను- విష్ణుధర్మోత్తరమందు- "వారాహంపూజయేద్దేవం పృథ్వీంచైవ తథాద్విజ॥" అనియున్నది అనగా నపుడువరాహమూర్తిని భూమిని బ్రాహ్మణుని పూజింపవలెననుట - కనుకతండ్రి దేశకాలములగీర్తించి "అస్యకుమారస్య సర్వారిష్టశాంత్యా ఆయురారోగ్యక్షేమార్థముపవే

శనం కరిష్యే"యని సంకల్పించి గణేశపూజనుపుణ్యాహవాచనముజేసి పీఠమందు గాని ప్రతిమయందుగాని వరాహమూర్తిని భూమిని నామమంత్రముచే షోడశోపచారముల బూజించి వారియెదుట నైదుగాని యేడుగాని ధాన్యపు ప్రోవులనుబోసివాని మధ్య భూమియందు "కరోతుస్వస్తి తె బ్రహ్మ"యను నాశీర్వచనములతో వాద్యఘోషములతోను శిశువును గూర్చుండబెట్టి మృత్యుంజయునిస్మరించి భస్మచే రక్షబెట్టి పఠింపవలెను - "రక్షైనంవసుధే దేవిసదాసర్వగతంశుభే । ఆయుః ప్రమాణం సకలం నిక్షిపస్వ హరిప్రియే । అచిరాదాయుషస్త్వస్యయే కేచిత్పరిపంథినః । జీవితారోగ్య విత్తేషు నిర్దహ స్వాచిరేణ తాన్ । ధారిణ్యశేష భూతానాం మాతాత్వమసి కామధుక్ । అజరాచాప్రమేయాచ సర్వభూత నమస్కృతా। చరాచరాణాంభూతానాంప్రతిష్ఠాచావ్యయాహ్యసి । కుమారంపాహిమాత స్త్వం బ్రహ్మతదనుమన్యతాం॥" అనిఅనగా నోభూదేవి యీశిశువు తిరిగిన చోటుల నంతటను సదారక్షింపుము ఆయుః ప్రమాణమంతయు నితనికిసంరక్షింపుము - ఇతని యాయుష్యమునకును జీవితమునకును నారోగ్యమునకును విత్తమునకును విరోధించు దుష్టభూతములను శీఘ్రముగ దహింపుము - సమస్తభూతముల ధరించి కామధేనువు వలె బోషించు తల్లివినీవుజర మొదలగువికారములులేకనిత్యురాలవు తెలియ శక్యముగాని మహిమగలదానవుసర్వభూతములకునాధారమై పూజింపబడుదువుకనుకనీశిశువునురక్షింపుముబ్రహ్మదానినంగీకరించునుగాకయని-అప్పుడొకటిసూత్రముగట్టవలెను శిష్టులన్నప్రాశనదినమందె నిష్క్రమణముపవేశనమును జేయుదురు——ఇకనన్నప్రాశనము- మదనరత్నమందు నారదవచనము "షష్ఠేవాప్యష్టమేమాసి పుంసాం స్త్రీణాంతు పంచమే । సప్తమే మాసివా కార్యం నవాన్న ప్రాశనం శుభం॥" అని యనగా నారునెనిమిది మాసములందుమగశిశువులకును నైదునేడుమాసములందు గన్యలకును నన్నప్రాశనము శుభము - లోగాక్షివచనము "షష్ఠేన్నప్రాశనం జాతేషు దంతేషువా॥" యని యనగా నారవమాసమందైనను దంతములు పుట్టినపై నైనను నన్నప్రాశనము జేయునది - విష్ణుధర్మోత్తరమందు "బ్రహ్మాణంశంకరం విష్ణుం చంద్రార్కౌచ దిగీశ్వరాన్ । భువందిశశ్చ సంపూజ్య హుత్వావహ్నౌ తథాచరుం । దేవతాపురత స్తస్య ధాత్ర్యుత్సంగగతస్యచ । అలంకృతస్య దాతవ్య మన్నపాత్రం సకాంచనం । మధ్వాజ్య దధి

సంయుక్తం ప్రాశయేత్పాయ సంతువా॥" అని యనగా బ్రహ్మవిష్ణు మహేశ్వరులను సూర్యచంద్రులను దిక్పాలురను భూమిని బూజించి చరుహోమముజేసి దేవతా సన్నిధిని బెంపుడు తల్లిదొడపైనున్న యలంకరించిన బాలునికి సువర్ణముతోఁగూడిన యన్నపాత్రనీవలెను లేదా తేనె నేయి పెరుగు గలపిన పాయసమును దినిపించవలెను - అంతటను మూలవచనములు విశేషములును నిర్ణయసింధువునందు దెలియునది - కనుక దంద్రిదేశకాలముల స్మరించి "అస్యాశిశోర్బీజగర్భ సముద్భవైనోనిబర్హణద్వారా బలాయుర్వర్చోవివృద్ధ్యర్థం అన్నప్రాశనం కరిష్యే॥" యని సంకల్పించిగణేశపూజాపుణ్యాహవాచన మాతృకాపూజననాంది శ్రాద్ధములజేసి బ్రహ్మదులను ప్రతిమలందుగాని యక్షతలందుగాని పూజించి వారినామలచే చరుహోమముజేసి నేయి పెరుగు తేనెతోఁగలపినయన్నముగాని పాయసముగాని తినిపించి తాంబూలమిచ్చి రత్నములు సువర్ణము మణిపాత్రలు మొదలగునవి యెదుటనుంచిదేని బాలుడు ముట్టునోయది యతనికి జీవికయగునని పరీక్షింపవలెను - ఇట్లన్నప్రాశనము—ఇక నబ్ద పూర్తియనగ బుట్టుదినమం దుత్సవము ఇది యేవర్ధంతియనబడును - గౌడ వ్యవహారనిర్ణయమందు - "నవాంబర ధరోభూత్వా పూజయేచ్చచి రాయుషం। మార్కండేయం నరోభక్త్యా పూజయేత్ప్రయత స్తథా । తతో దీర్ఘాయుషం వ్యాసం రామంద్రౌణిం కృపంబలిం । ప్రహ్లాదంచహనూమంతం విభీషణమథార్చయేత్ । స్వనక్షత్రం జన్మతిథిం ప్రాప్యసంపూజ యేన్నరః । షష్ఠీంచ దధిభక్తేన వర్షేవర్షే పునఃపునః॥" అనియున్నది అనగా జన్మనక్షత్రము జన్మతిథిగలసినదినమందు నూతనవస్త్రముల ధరించి చిరాయువగు మార్కండేయమునిని దీర్ఘాయుష్మంతులైన వ్యాసపరశురాములను నశ్వత్థామ కృపాచార్యులను బలిచక్రవర్తిని ప్రహ్లాదుని హనూమంతుని విభీషణుని గ్రమముగబూజింపవలెను షష్ఠీదేవిని దధ్యన్నముచే బ్రతిసంవత్సరము బూజించు నదియని - తిథితత్వమందు శిశునామముచే దిలహోమము గూడజెప్పబడినది - ఆదిత్యపురాణమందును - "సర్వైశ్చజన్మదివసే స్నాతైర్మంగలవారిభిః । గురుదేవాగ్నివిప్రాశ్చపూజ నీయాః ప్రయత్నతః । స్వనక్షత్రంచ పితర స్తథాదేవః ప్రజాపతిః । ప్రతిసంవత్సరం యత్నా త్కర్తవ్యశ్చమహోత్సవః ॥" అనియనగా ప్రతిసంవత్సరమందును జన్మదినమందు మంగళోదకములచే స్నానముజేసియంద

ఱును గురువును దేవతల నగ్నులను బ్రాహ్మణులను బూజించునది మరియు జన్మనక్షత్రమును బితృదేవతలను బ్రజాపతిదేవతను బూజించునది మహోత్సవము జేయునది - కృత్యచింతామణిలో "గుడదుగ్ధతిలాన్ దద్యా ద్ధస్తేగ్రంథౌచబంధయేత్ । గుగ్గులుం నింబసిద్ధార్థం దూర్వాగోరోచ నాదికం । సంపూజ్య భాను విఘ్నేశౌ మహర్షిం ప్రార్థయేదిదం॥" అని యున్నది అనగా బెల్లము పాలు తిలలు నీవలెను గుగ్గిలమువేము నావాలు దూర్వలు గోరోచనము మొదలగునవి ముడివేసి హస్తమునందు గట్టవలెను - సూర్యుని విఘ్నేశునిబూజించి మార్కండేయుని ప్రార్థించునదియని - జన్మతిథి యుదయవ్యాపిని గ్రహింపవలెను - అట్లువచనము కృత్యతత్వార్ణవమందు స్కాందము - "యుగాద్యావర్షవృద్ధిశ్చ సప్తమీపార్వతీ ప్రియా । రవేరుదయ మీక్షంతే నతత్రతిథియుగ్మతా॥" యని యనగా యుగాదియు జన్మతిథియు పార్వతికి బ్రియమైన సప్తమియు నీతిథులు సూర్యోదయవ్యాప్తినపేక్షించునుగనుకతిథిద్వయవిచారమక్కరలేదు- కనుక దండ్రి బాలునితో నభ్యంగస్నానముజేసి నూతనవస్త్రముల ధరించి దేశకాలముల గీర్తించి"అస్యశిశోర్దీర్ఘాయు రారోగ్యార్థంవర్షదినకృత్యంకరిష్యే"యని సంకల్పించి ప్రతిమలందుగాని యక్షతపుంజములందుగానిగణేశుని సూర్యుని మార్కండేయుని వ్యాసునిపరశురాముని నశ్వత్థామను కృపాచార్యుని బలిని ప్రహ్లాదుని హనుమంతుని విభీషణుని షష్ఠీదేవిని స్వనక్షత్రమును తల్లిదండ్రులను ప్రజాపతిని గురుని నగ్నిని బూజించి వారినామములచే దిలహోమము వికల్పముగజేసి గుగ్గిలమువేము నావాలు దూర్వలుగోరోచనము బెల్లము నివి పొట్లముగట్టి హస్తమున బంధించి మార్కండేయుని ప్రార్థించునది - "చిరంజీవీయథాత్వంభో భవిష్యామి తథామునే । రూపవాన్విత్తవాంశ్చైవ శ్రియాయుక్తశ్చ సర్వదా । మార్కండేయనమస్తేస్తు సప్తకల్పాంత జీవన । ఆయురారోగ్య సిద్ధ్యర్థం ప్రసీద భగవన్మునే । చిరజీవీయథాత్వంతు మునీనాం ప్రవరద్విజ । కురుష్వమునిశార్దూల తథామాంచిర జీవినం । మార్కండేయ మహాభాగ సప్తకల్పాంత జీవన । ఆయురారోగ్య సిద్ధ్యర్థమస్మాకం వరదోభవ॥" అని యనగానో మార్కండేయముని నీవలెచిరంజీవినై రూపము ధనము తేజస్సును గల్గి నీప్రసాదముననే నుండుదును గాక నీకునమస్కారము సప్తకల్పాంతరములు జీవించు నీవునాయందు గృపజేసియాయురారోగ్య

శ్వర్యములిచ్చి నాకువరదుడవుగమ్మనిప్రార్థించునది-తండ్రిప్రార్థించు నపు "దే
నం చిరజీవినం" అని పఠింపవలెను - అటుపైని గుడము తిలలు గలపిన చేరెడు
పాలు గ్రహించి "సతిలంగుడసంమిశ్ర మంజల్యర్ధమితం పయః । మార్కం
డేయాద్వరం లబ్ధ్వా పిబామ్యాయుర్వి వృద్ధయే॥" యని పఠింపుచుద్రాగి గురు
దేవబ్రాహ్మణుల బూజింపవలెను- గౌడతిథితత్త్వమందుస్కాందవచనము- "ఖండ
నం నఖకేశానాం మైధునాధ్వగమౌతథా । ఆమిషంకలహంహింసాం వర్ష
వృద్ధావి వర్జయేత్॥" అని యనగా నఖములు కేశములు ఖండించుటయు స్త్రీ
సంగము ప్రయాణము మాంసభక్షణముకలహము హింసయు వర్ధంతిదినము
న జేయగూడదు - మరియును "కృతాంతకుజయోర్వారేయస్యజన్మతిథి ర్భవే
త్ । అన్నక్షయోగ సంప్రాప్తావిఘ్నస్తస్యపదేపదే॥" అని యున్నది అనగా
శనివారమందుగాని మంగళవారమందుగాని జన్మతిథియయ్యెనేని నపుడు జన్మన
క్షత్రయోగమున్నచో దోషములేదు లేనిచో ప్రతికార్యమందతనికి విఘ్నమగును-
కాబట్టి యపుడతడు సర్వౌషధులచే స్నానము గురుదేవాగ్నిపూజయును జేయ
వలెనని- విశేషము నిర్ణయసింధువునందు దెలియునది - ఇక హేమాద్రిలోవ
ర్ధాపనకర్మయందు విశేషము భవిష్యవచనము "దేవదేవమహాభాగ బాలా
నాంహితకామ్యయా।వర్ధాపన విధిం బ్రూహిరాజ్ఞామపి విశేషతః॥" అనిధర్మ
రాజడుగగా ననగా దేవదేవుడవు పూజ్యుడవునైన యోశ్రీకృష్ణుడా బాలురకు
రాజులకును హితమగువర్ధంతి విధిని చెప్పుమని యడిగిన శ్రీకృష్ణుడును ప్రయా
గమందు వ్యాసుడడిగిన సనత్కుమారుడును జెప్పెను ఎట్లనిన "మాసి ప్రవిష్టే
ప్రథమే బాలవర్ధాపనం బుధైః । రాజ్ఞాంవాత న్మునిశ్రేష్ఠసమాంతేచ విధీ
యతే । కుముదామాధవీ గౌరీ రుద్రాణీ పార్వతీఉమా । కాళీసరస్వతీ చై
వ సావిత్రీ బ్రహ్మణః ప్రియా । సతీసంజ్ఞా తథామేధా పుష్టితుష్టిసమన్వితా।
నృపడింభ పరిత్రాణా జీవంతీ నామషోడశీ । పూజనీయాః ప్రయత్నేన సూర్య
మధ్యే విలిఖ్యతు । రాజనీపిష్టతోవాపిలిఖేద్వా కుంకుమేనతు। గంధపుష్పై స్స్వ
గంధైశ్చ దీపవస్త్ర నివేదనైః । పూజనీయాస్తుసంస్థాప్య కుముదాద్యాఃపృథక్
పృథక్।నామభిఃపూజనీయాస్తాః పూజయిత్వాతు బాలకం।భూపతించమునే వా
థసర్వాలం కారభూషితం । పూజయేన్మాతృ పితరౌ బాలవర్ధాపనేసతి। పు
రోధాః పూజయేద్బ్రహ్మన్ రాజవర్ధాప నావిధౌ । కుముదాద్యా స్స

ముద్దిశ్య వంశపాత్రాణి కల్పయేత్। ఏకైకస్యాథనాథ్యస్తుదద్యాత్ షోడశ షో డశ।తదర్ధానితదర్ధాని ద్వేచైకైకమథాపివా। బహుపక్వాన్నయుక్తానిబహు పుష్ప ఫలానితు । సువాసినీభ్యాంవిప్రాణాం దద్యాద్భక్తిపురస్సరం । ప్రీయం తాంకు ముదాద్యామె చాలకాయువివర్ధనాః।బలేన యశసాతుష్ట్యా బాలమ్మే వర్ధయంతువై । ప్రయచ్ఛంతు సదారోగ్యం సౌఖ్యం సౌభాగ్యమేవచ । శ్రీ శ్చతే తిచమంత్రేణ హ్యర్ఘ్యంతాభ్యః ప్రదాపయేత్ । వస్త్రతాంబూల పు ష్పాది దినేతస్మిన్ ప్రకల్పయేత్ । సువాసినీనాందేయంతు కుముదా ప్రీయతా మితి॥" అని యనగా బాలురకు ప్రతిమాసమందును రాజులకు ప్రతిసంవత్సరము ను వర్ధాపనోత్సవము చేయవలెను - అందుబాలురకు జేయునపుడువాని తలి దండ్రులును రాజులకు జేయునపుడు పురోహితుడును బూజింపవలెను ఎట్లనిన కుముదాదేవి మొదలుగజీవంతీ పర్యంతముచెప్పిన పదాగుఁరు దేవతలను వల యాకారమగు మండలముజేసి దానిలో రాజనపుపిండిచేగాని కుంకుమముచేగా ని యాదేవతలలిఖించి యానామములచేతనే గంధపుష్పదీపవస్త్రనివేదనములిచ్చి వేర్వేరుగ పూజించి బాలకునిగాని భూపతినిగాని యలంకరించి పూజింపవలె ను - ఆపైని ప్రతిదేవతకు బహుపక్వాన్నములతోఫలపుష్పాదులతోనింపినచేట లు పదారేసిగాని యెనిమిదేసిగాని నాలుగేసిగాని రెండేసిగాని యొక్కొక్క టియైనను యథాశక్తిగనర్పించి యవిసువాసినులకు బ్రాహ్మణులకు భక్తితో నీవలెను - అపుడు "ప్రీయంతాంకుముదాద్యామె" యనుశ్లోకములుపఠింప వలెను ఆపైని "శ్రీశ్చతే" యనుమంత్రముచే నర్ఘ్యమాదేవతలకీవలెను-మరియు సువాసినీ లకు వస్త్రతాంబూలాదులిచ్చి "కుముదాప్రీయతాం॥" అనియుచ్చరింపవలెను- అక్కడనే స్కాందవచనము - "ఏవంవర్ధాపనంవత్సరాంతేవై జన్మవాసరే। వ్యతీతేషుచ మాసేషు బాలానాంబలవృద్ధయె ॥ నబాలరోగాః పరిభవంతితస్య నస్కంద రోగానతుశాకినీభ్యః। భయంభవేన్నైవజలాగ్నిదిగ్భ్యోభ్యచాలస్యభూ తాది విశేషతశ్చ । సంప్రాప్యరాజ్యం నృపతిస్సమాంతె కుర్యాదిమంశాంతిమ హెూత్సవంచ। గ్రహాంస్తథాపూజ్యవినాయకంచదుర్గాంచ భక్త్యాకుముదా దిదేవీః । యఃపూజయెద్భక్తి పురస్సరంహిసహేమపూర్ణోబలవృద్ధియుక్తః॥ అనియనగా నిట్లురాజులకు వత్సరాంతమందును బాలునికి ప్రతిమాస మందును వర్ధాపనవిధిజేసినచో బాలురకు బాలరోగములును భూతప్రేతడపిశాచశాకినీ

భయములును రానేరవుగనుక రాజ్యాభిషిక్తుడగు రాజుగూడ గ్రిహములనువినా
యకుని దుర్గనుభక్తిచే బూజించి మీదజెప్పిన కుముదాది దేవతలను బూజించి
నచో సంపత్తియు బలము నధికమగును - గోపథబ్రాహ్మణమందు విశేషము -
రాజునకు నాయుష్యము వర్చస్సు తేజస్సు విజయము ప్రసిద్ధియు గలుగునట్లువ
ర్ధాపన విధిజేయు నపుడు మంగళోదకముల స్నానముచేయించి యలంకరించి
మంహేంద్ర దేవతాకమైన హవిస్సును నిరూపించిదిక్పాలురకును హవిశ్శ్రపణము
జేసి "మహాంఇంద్రోయఓజసా॥" యనిలోకపాలురకునురాజునుస్పృశించుచు "నేత్రే
ద్యిఅర్వాంచ మింద్రందాతారమింద్రం వర్ధయే॥" యనుమూడింటిచే రక్షను జేసి
'గురుణాస ఆసతే॥" యనుమంత్రముచే గోరోచనాతిలకముంచునది "ప్రజాపైతం
తుం" అనుసూక్తము సంపాతయుక్తముగజేసి "ధాతాతేయ॥" మనియు "నభివర్ధ
స్వ" యని చెప్పవలెను- ఇట్లుకమలాకరమందు శూద్రవర్ధాపనవిధి— ఇకచౌల
ము - అందుబృహస్పతి వచనము "పాపగ్రహాణాం వారాదౌ విప్రాణాం శుభ
దం భవేత్ । క్షత్రియాణాం క్షమాసూనోర్విట్ శూద్రాణాంశనౌశుభం॥" అ
నియనగా విప్రులకు బాపగ్రహములయొక్క వారముమొదలగు దానియందుచూ
డాకర్మ శుభము. క్షత్రియులకు మంగళవారమున శుభము వైశ్య శూద్రుల
కు శనివారమున శుభము - అందుగాల నిర్ణయమును దల్లికి గర్భమురజో ద
ర్శనమైనను నిషిద్ధమనియు మొదలగునవి నిర్ణయసింధువునందు దెలియునది—
శూద్రునికి విశేషమాత్రము చెప్పబడును - ఒకటిరెండుమూడు నైదువత్సరముల
లో నొకదానియందు గులాచారము చొప్పున జెప్పినకాలమందు దండ్రి దేశకాల
ములగీర్తించి "అస్యశిశోర్బీజ గర్భసము ద్భవదోషవినాశ ద్వారాబలాయుర్వ
ర్చోభివృద్ధ్యర్థం చూడాకర్మకరిష్యే॥" యనిసంకల్పించి గణేశపూజా పుణ్యా
హవాచనమాతృకా పూజావసోర్ధారానాందీ శ్రాద్ధములజేసి భద్రపీఠమందు
శిశువును గూర్చుండబెట్టి యొకశిఖనుగాని కేశపఙ్క్తినిగాని విడిచిగాని లేదాయా
వత్తునుగాని కులాచారము చొప్పున క్షౌరము జేయించునది - ఆపైనినీరాజనాది
క మీవలెను - ఇట్లు చౌలము— ఇకవిద్యారంభము - మదనరత్నమందు నృసిం
హవచనము - "అక్షరస్వీకృతిం కుర్యాత్ప్రాప్తే పంచమహాయనే । ఉత్తరాయ
ణగేసూర్యే కుంభమాసం వివర్జయేత్॥" అనియనగా బాలుని కైదవ వత్సర
మురాగానే యక్షరగ్రహణము కుంభమాసము తప్ప దక్షిణయుత్తరాయణమం

దు శుభదినమున జేయవలెను - ఇకధనుర్విద్యా దీపికయందు - "అదితిగురుయమార్క-స్వాతిచిత్రాగ్ని పిత్ర్యధ్రువహరివసు మూలెష్వెందుభాగాంత్యభేషు। శని శశి బుధవారే విష్ణుబోధెపి పౌషెను సమయతిధియోగె చాపవిద్యాప్రదానం॥" అనియున్నది యనగా గార్తీకపౌషమాసములలో శనిసోమబుధ వారములందు పునర్వసు-పుష్యము-భరణి-హస్త-స్వాతి-చిత్ర-కృత్తిక- మఘ- రోహిణి- ఉత్తరాత్రియము- శ్రవణము- ధనిష్ఠ-మూల-మృగశిర-పుబ్బ- రేవతి- ఈనక్షత్రములందు ధనుర్విద్య చెప్పుట శుభమగును. అట్టివిద్యారంభములక్ష్మీనారాయణులను సరస్వతిని బూజించి చేయవలెను "సర్వాయుధ మహామాత్ర సర్వదేవారిసూదన। చాపమాంసమరేరక్షసాకంశరవర్యై రహ । ధృతం కృష్ణేనరక్షార్థం సంహారాయహరేణ చ॥ త్రయీమూర్తిగతం దేవం ధనురస్త్రంనమామ్యహం॥" అనుశ్లోక మంత్రముచే బూజించి నమస్కరించి యొకబాణమును దూర్పుగవైచి విప్రులబూజించునది—— ఇకఛురికాబంధనమనగా బిల్లసూరకత్తి ధరించుట జ్యోతిర్నిబంధమందు - నారదవచనము - "ఛురికా బంధనంవక్ష్యే నృపాణాం ప్రాక్కరగ్రహాత్। వివాహోక్తేషు మాసేషు శుక్లపక్షేప్యనస్తగె । జీవేశుక్రేచ భూపుత్రే చంద్రతారా బలాన్వితె । మౌంజీబంధర్క్ష తిథిషు కుజవర్జిత వాసరె॥" అనియనగా రాజులకు చురకత్తి ధరించుట వివాహముగాకమున్నువివాహ యోగ్యములైన మాసములందు శుక్లపక్షమునగురు శుక్రుల కస్తమయము లేనపుడుఅంగారకుడు నట్లుండగ జంద్ర తారా బలయుక్తమై యుపనయనమునకు జెప్పిన నక్షత్రములలో నొకదానియందు మంగలవారముతప్ప దక్కినవారములందు జేయవచ్చుననుట - సంగ్రహమందు "శూద్రాణాం రాజపుత్రాణాం మౌంజ్యా భావే స్త్ర బంధనం । మౌంజీబంధోక్తతిథ్యాదౌకార్యంభౌమదినం వినా॥" అనియున్నది యనగా శూద్రులకును రాజపుత్రులకును మౌంజీబంధనమనగ నుపనయనముగాక మున్ను దానికి జెప్పిన తిథివారనక్షత్రములందు శస్త్రబంధముచేయునది - మంగలవారముమాత్రము నిషిద్ధము. విష్ణు ధర్మమందు "పూజయిత్వాహరిం లక్ష్మీంతథాదేవీం సరస్వతీం । స్వవిద్యా సూత్రకారాంశ్చస్వాంచవిద్యాం విశేషతః । ఎతేషామేవ దేవానాం నామ్నాతు జుహుయాద్ఘృతం । దక్షిణాభిర్ద్విజేంద్రాణాం కర్తవ్యం చాత్రపూజనం॥" అనియనగా లక్ష్మీనారాయణులను సరస్వతీదేవిని స్వవిద్యయొక్క సూత్రకారులను విద్యను బూజించి యాదేవ

తల నామములచేతనే ఘృతహోమముజేసి దక్షిణలచే ద్విజులను బూజించునది- మంత్రము- "సర్వాయుధానాం ప్రథమం నిర్మితాసిపినాకినా। శూలాయుధాద్వినిష్కృష్యకృత్వాముష్టి గ్రహంశుభం । చండికాయాః ప్రదత్తాసి సర్వదుష్టనిబర్హణీ । తయావిస్తారితాచాసి దేవానాం ప్రతిపాదితా। సర్వసత్వాంగభూతాసిసర్వా శుభనిబర్హణీ । ఛురికేరక్షమాం నిత్యంశాంతిం యచ్ఛ నమోస్తుతే॥" అనియనగా సర్వాయుధములు పుట్టక మున్ను పరమేశ్వరునిచే శూలాయుధమునుండి గట్టిగాపిడికిలిబట్టియాకర్షించి తీయబడియో చురకత్తి సర్వదుష్టులహరించుటకుమొదటచండికాదేవికీబడితివియటుపైనాదేవిచేవిస్తరింపబడిసర్వసత్వములకు నంగమై యశుభములన్నియు హరింపుచుంటివినన్నునిత్యమురక్షింపుము శాంతి నిమ్ము నీకునమస్కారమని యర్థముగలశ్లోకమంత్రముచేఛురికను బూజించికుడిపార్శ్వమున నడుమున గట్టుకొనవలెను - అపరార్కమందు వృద్ధశాతాతపవచనము "శిశోరభ్యుక్షణంప్రోక్తం బాలస్యా చమనంస్మృతం । జలస్థలాది సంస్పర్శే స్నానమేవకుమారకే। ప్రాక్చూడా కరణాద్బాలః ప్రాగన్న ప్రాశనాచ్ఛిశుః ।। కుమారస్సతు విజ్ఞేయో యావన్మౌంజీని బధ్యతే । బాలస్య పంచమాద్వర్షా ద్రక్షార్థం శౌచమాదిశేత్॥"అనియనగా శిశువునకుననిన నన్న ప్రాశనముకాకమున్ను శిశువునకుప్రోక్షించుటయె శౌచము చూడాకర్మకుమున్ను బాలుడనబడు నతనికినా చమనముచేశుద్ధి - ఉపనయన పర్యంతము కుమారుడనబడు నతనికి జలస్థలాది దుష్ట స్పర్శయందు స్నానముచే శుద్ధిబాలుని కైదవవత్సరము మొదలుగ శౌచాచార ముపదేశింపవలెనని మొదలగు విశేషము నిర్ణయ సింధువునందు దెలియునది.

ఇకవివాహము-అందుశూద్రులకంతటనుద్విజులకువలెనె సాపిండ్యము ఏమనిన- కూటస్థునియవయము లనువర్తించుట సమానమెకదా-యనివిజ్ఞానేశ్వరుడుచెప్పెను- అదినిర్ణయసింధువులో నిరూపించితిని గనుక నిక్కడ చెప్పలేదు - బ్రాహ్మమునార్షముదైవము ప్రాజాపత్యము గాంధర్వ మాసురము రాక్షసము పైశాచమునని యెనిమిది వివాహభేదములు - వానిలక్షణములు యాజ్ఞ్యవల్క్యముని చెప్పెను - "బ్రాహ్మోవివాహ ఆహూయ దీయతేశక్త్యలంకృతా । యజ్ఞస్థఋత్విజేదైవ ఆదాయార్షస్తు గోద్వయం । ఇత్యుక్త్వాచరతాం ధర్మం సహయాదీయతేర్థినే । సకాయః పావయేత్తజ్జషట్షట్వంశ్యాన్సహాత్మనా।

ఆసురో ద్రవిణాదానాద్గాంధర్వ స్సమయా న్మిథః। రాక్షసోయుద్ధహరణాత్పై శాచః కన్యకాఛలాత్॥" అనియనగా వరుని బిలిచి సత్కరించి యథాశక్తిగ కన్యకనలంకరించి దానముజేయుట బ్రాహ్మవివాహము - యజ్ఞముదాను జేయుచుఋత్విజునిగా వరించిన బ్రహ్మచారికి దనకన్యక నిచ్చుట దైవవివాహము - వరునివలన రెండుగోవుల బుచ్చుకొని కన్యకనిచ్చిన నార్షవివాహము - మీరిద్దరుగూడి ధర్మమాచరింపుడని పలికి కన్యకనిచ్చిన ప్రాజాపత్యము- అట్టి వివాహమునందు బుట్టిన సంతతి యాగుర్రేసి వంశ్యులతో దన్నుద్ధరింపజేయును - ధనముపుచ్చుకొని కన్యకనిచ్చేనేని యాసురవివాహము-దంపతు లిద్దరు పరస్పర మొకరినొకరు విడువకుండగ శపథమున స్వయముగానే వివాహమగుట గాంధర్వము - యుద్ధమందు గన్యాబంధువుల పైవారిని జయించి కన్యను హరించుట రాక్షసము - కపటముచేత గన్య నపహరించుట పైశాచ వివాహము . వీనిలో ప్రాజాపత్య వివాహముశూద్రులకు ముఖ్యము - ఆసుర గాంధర్వములు మధ్యమములు రాక్షసపైశాచములు గనిష్ఠములు - అట్లు మనువచనము - "ఆసురం వైశ్య శూద్రయోః । షడానుపూర్వ్యా విప్రస్యక్షత్రస్య చతురోऽవరాన్ । విట్ శూద్రయోస్తుతానేవ విద్యాద్ధర్మ్యాన రాక్షసాన్ ॥" అని యనగా వైశ్య శూద్రులకె యాసురము విప్రులకు క్రమముగా నారిటి పర్యంతమనగ బ్రాహ్మదైవార్ష ప్రాజాపత్య గాంధర్వా సురములలో బూర్వపూర్వము సంభవింపనిచో నుత్తరోత్తరమగును - క్షత్రియులకు చివరనాల్గునవగ గాంధర్వాసుర రాక్షసపైశాచములనుట. వైశ్యశూద్రులకు నవి యే రాక్షసము దప్పదక్కిన మూడును ధర్మ్యములనుట - కల్పతరువునందు బ్రాహ్మవివాహము జెప్పి " బ్రాహ్మణానాం సతామేషధర్మః ॥ " అని యనగా నిది బ్రాహ్మణులకు ధర్మమని విశేషించిచెప్పినందునను దైవముయజ్ఞసంబంధముగల్గిన ఋత్విజునకుజెప్పినందునను నారెండు దప్పదక్కినవి మూడువర్ణములవారికి సమానమేయని చెప్పబడినది - హేమాద్రిలో పైఠీనసి వచనము - "పైశాచః ప్రతిలోమానాం॥" అని యనగా సంకరజాతులకు పైశాచము ధర్మ్యమని యున్నది - ఇకనాసురవివాహనిషేధము-కాశ్యప వచనము - "శుల్కేనయే ప్రయచ్ఛంతి స్వసుతాంలోభ మోహితాః । ఆత్మ విక్రయిణః పాపా మహాకిల్బిషకారిణః । పతంతినరకేఘోరే ఘ్నంతిచాస ప్తమంకులం ॥ "అని

యనగా ధనలోభముచే మోహితులై శుల్కముగా ధనముగ్రహించి కన్యక ని
చ్చువారు తనశరీరమాంసమమ్మినవారనబడుదురు అట్టిమహాపాపులు ఘోరన
రకమందుబడుదురుసరియొకదాసప్తమపురుషునిపర్యంతముగులమును జెరుపుదురని-
అయిన నదిశూద్రులకు ధర్మ్యవివాహముగ విధింపబడినందున నాసురత్వముసి
ద్ధించుటకు గొంచెముసంతోషముతో గన్యకకిచ్చి వివాహమాడినచో దోషములే
దు - కనుకనే గాంధర్వాసురములకు సమముగ నుత్తమలోకఫలమునాదిత్య పు
రాణము చెప్పినది - "గాంధర్వేణవివాహేన యస్తుకన్యాం ప్రయచ్ఛతి। గంధ
ర్వలోకం వ్రజతి గంధర్వైః పూజ్యతేచసః । శుల్కేన దద్యాద్యః కన్యాంవ
రాయ సదృశాయచ । కిన్నరై రుపగీయేత గాంధర్వం లోకమేతిచ॥" అనియ
నగా గాంధర్వవివాహవిధిచే గన్యకనిచ్చువాడు గంధర్వలోకమున బూజింపఁబ
డును ఇక శుల్కము బుచ్చుకొనియైనను దగినవరునికి గన్యకనిచ్చెనేని యతడు
ను గిన్నరులచే స్తుతింపబడును గంధర్వలోకము నొందునని. హారీతవచనము. "ఏ
షామన్య తమేనోఢాం ధర్మపత్నీంపరే ప్రాహుః॥" అని యనగా నీయెనిమిదిం
టిలో నొకదానిచే వివాహమాడిన స్త్రీని ధర్మపత్నియందురు - విశేషముమే
ధాతిథియందును గల్పతరువునందును దెలియునది - అందుగాంధర్వరాక్షసపై
శాచములందు దప్పదక్కిన వివాహములందంతట నుదకపూర్వముగ దానము ని
యతము - వసిష్ఠవచనము - "నోదకేననవాచాచకన్యాయాః పతిరుచ్యతే। పా
ణిగ్రహణ సంస్కారా త్పతిత్వం సప్తమేపదే॥" అనగా నుదక దానముచే వా
గ్దానముచేతను బతిత్వము సిద్ధింపదు మరియేమనిన పాణిగ్రహణమైనపైని సప్త
పదముల ద్రొక్కినచో బతియనబడుననుట - గాంధర్వాదులందును హోమా
దికము చేయవలెను. అట్లువచనమపరార్కమందు వసిష్ఠుడు - "గాంధర్వాసుర
పైశాచా వివాహా రాక్షసశ్చయః । పూర్వం పరిగ్రహస్తేషు పశ్చాద్ధోమో
విధీయతే॥" అనియనగా గాంధర్వాసురపైశాచరాక్షసవివాహములందు ముం
దె పాణిగ్రహణము అనంతరమున హోమమని - కనుకనే హోమాదులుజరు
గనిచో గన్యనుమరియొకనికీవచ్చునని యపరార్కమందు వసిష్ఠబోధాయనులవచ
నము - "బలాదపహృతాకన్యామంత్రైర్యదిన సంస్కృతా । అన్యస్మై విధి
వద్దేయా యథాకన్యా తథైవసా॥" అని యనగా బలాత్కారమున నపహరిం
పబడిన కన్యకు మంత్రసంస్కారములు జరుగనియెడ మరియొకనికి యథావిధిగ

నీవచ్చును అనగా కన్యాత్వము పోలేదని. ఇక్కడ బలాత్కార మనియున్నందు నరాక్షసపైశాచములందిట్లని తెలియునది - శూద్రునకు నమోమంత్రమేయని మీదజెప్పబడినది. అట్లుమనుస్మృతియును "పాణిగ్రహణికా మంత్రా నియతం దారలక్షణం । తేషాంనిష్ఠాతు విజ్ఞేయా విద్వద్భిస్సప్త మేపదే॥" అని యున్నది అనగా పాణిగ్రహణమంత్రములే భార్యయగుట కావశ్యకమైన లక్షణము- వానికి బరిసమాప్తి సప్తపదములు ద్రొక్కినచో నని విద్వాంసులు తెలియునది- అట్టి పాణిగ్రహణము సర్వవర్ణములకు సమానము "పాణిగ్రాహ్య స్సర్వవర్ణాసు॥" అనిభేదము లేకుండగ యాజ్ఞవల్క్యవచనమున్నది - ఉదక పూర్వముగ కన్యాదానము జేయుట శూద్రులందు వైకల్పికము. అట్లుస్మృతికౌముదియందు బ్రాహ్మవచనము "యుక్తంతుపాణిగ్రహణంసర్వవర్ణేషుసర్వశః।జలపూర్వంతు విప్రాణామన్యేషామపి కామ్యయా॥" అని యనగా సమస్తవర్ణములందు పాణిగ్రహణము తప్పనిది - అది విప్రులకు జలదానపూర్వముగ గావలెను- ఇతరులకుజలదాన మైచ్ఛికము అనగా నిచ్ఛయుండెనేని జేయవచ్చుననుట-కొందరుజలపూర్వకముగ గన్యాదానము బ్రాహ్మవివాహమందే యంద్రు. అట్లాశ్వలాయనవచనము-"అలంకృత్యకన్యాముదకపూర్వాందద్యాదేష బ్రాహ్మోవివాహః॥" అని. తక్కిన విశేషములు నిర్ణయ సింధువునందు డెలియునది - స్మృతికౌముదియందు బ్రాహ్మవచనము - "ఇష్టింవై నాయకీం కృత్వా శచీయాగంచ శోభనం । నాందీముఖేభ్య శ్శ్రాద్ధంచ పితృభ్యః కార్యసిద్ధయే॥" అని అనగా విఘ్నేశపూజను శచీపూజనుచేసి నాందీశ్రాద్ధము జేసినయెడ నిర్విఘ్నముగ వివాహసిద్ధియగును - వారాహసంహితయందు - "గృహేస్థితాంవై పురుహూతపత్నీం ప్రాహ్ణమధ్యసంధ్యా స్తమయేషుకన్యా। స్రగ్గంధధూపైః ప్రతిపూజ యెత్తు పాణిగ్రహేయాసము పాగతేతి॥" అని యనగా కన్యకు వివాహముసమీపించు నపుడు గృహమందు శచీదేవిని ప్రాతఃకాలమందును మధ్యాహ్నమందును సాయంకాలమందును గంధపుష్పాదులతోగన్యక పూజింపవలెననుట—— ఇక వివాహవిధిప్రయోగము - శూద్రస్త్రీకిశూద్రునితో వివాహమగునపుడు మంత్రరహితముగ గ్రియమాత్రము చేయవలెనని హరిహరభాష్యమందు జెప్పబడినది- కనుక కాతీయసూత్రప్రకారమున కర్మ చెప్పబడును - అపుడువివాహమునకు జెప్పిన ముహూర్తమందు గన్యకతండ్రిగాని భ్రాతగాని యన్యుడుగాని కన్యబం

ధువుడు వరునిగృహమునకు వెళ్లియాచమనముజేసి దేశకాలముల గీర్తించి "కరిష్యమాణవివాహాంగత్వేన వాగ్దానంకరిష్యే॥" యనిసంకల్పించి గణేశుని వరుణుని బూజించి పాదప్రక్షాలన గంధపుష్పాదులచే వరునిబూజించి తాంబూలము నారికేళఫలము కుంకుమాదులంటించిన నూతనవస్త్రముగ్రహించి "అముకప్రపౌత్రాయాముక పౌత్రాయాముక పుత్రాయాముకదాసాయ వరాయాముకప్రపౌత్రీమముకపౌత్రీ మముకపుత్రీ మముకనామ్నీం కన్యాంతుభ్యం జ్యోతిర్విదుక్తేముహూర్తేదాస్యే" యనియుచ్చరించవలెను అన్యులు బంధువులు "అవ్యంగేఽపతితేఽక్లీబె దశదోషవివర్జితే। తత్కాలోపస్థితే కన్యాం పితాతుభ్యంప్రదాస్యతి॥" యని పలుకవలెనుతండ్రియైనచో "అహందాస్యామ్యసంశయ" మనిపఠింపవలెను "స్నాతేస్నాతామరోగిణీం॥" అని పాఠాంతరము - కొందరు కన్యాగృహమునకు వరబంధువెళ్లినపైనికన్యనుపూజించి "అవ్యంగేఽపతితేఽక్లీబేదశదోషవివర్జితే। ఇమాంకన్యాంప్రదాస్యామి దేవాగ్నిద్విజసన్నిధౌ॥" అని యనగానంగవికారములేనివాడును జాతి భ్రష్టుడుగాని వాడును నపుంసకుడుగానివాడును ఇట్లు పదిదోషములులేని మీచిన్నవానికి దేవాగ్నిద్విజులు సాక్షిగనీకన్యకనిచ్చెదనని కన్యకతండ్రి పలికి వరబంధువులహస్తమందు బ్రతిననిచ్చి "వాచాదత్తా మయాకన్యావరార్థంస్వీకృతాత్వయా। కన్యావలోకనవిధౌ నిశ్చితస్త్వం సుఖీభవ॥" యని యనగా నిపుడు నావాక్కుచే గన్యయీబడ్డది వరునికొరకునీచేప్రతిగ్రహింపబడినది గనుకకన్యనుజూచు విధియందు నిశ్చయించుకొని సుఖివిగమ్మని పలుకగావరునితండ్రియు "వాచాదత్తాత్వయాకన్యా వరార్థం స్వీకృతామయా। వరావలోకనవిధౌ నిశ్చితస్త్వం సుఖీభవ॥" యనియనగా నిట్లుకన్యనీచేత నీబడినది నాచేవరునికై ప్రతిగ్రహింపబడినది వరునిజూచువిధియందు నిశ్చితుడవు గమ్మని యూహచేశ్లోకము నుచ్చరింప వలెనంద్రు - ఆపైనివధూవరులబంధువులు పరస్పరమునర్చించుటయు విప్రపూజయు జేయునది- ఆచారమును బట్టి యదియనగా బసుపుకుంకుమగంధము మొదలగువానిచే నర్చించుట- వివాహమునకు జెప్పిన ముహూర్తమునందుగావలయును - ఇట్లు వాగ్దానము——అటుపైని బూర్వదినమందుగాని వివాహదినమందుగాని ప్రాతఃకాలమున కన్యావరులతండ్రి యభ్యంగస్నానముచేసి గ్రహవినాయకశాంత్యాదులచేసినపైని దేశకాలముల గీర్తించి "అముకస్యవివాహాంగతయాగణేశపూజా పు

ణ్యాహవాచనమాతృకాపూజా వసోర్ధారాశచీపూజా నాందీముఖాని శ్రాద్ధానికరిష్యే" యని సంకల్పించి మీదజెప్పి నట్లువిచేసి బియ్యముచేనింపిన కలశద్వయమందు నిర్విఘ్నతకై వంశపాత్రమనగ వెదురుపేళ్లజంగెడచేట మొదలగుదానిలో శాఖలందు నందిని- నలిని- మైత్రి-ఉమ - పశువర్ధని- యను దేవతలను శస్త్రమందుభగవతిని మాతృకలసన్నిధియందు స్థాపించి నాల్గవదినమందు మండపదేవతల పూజింపవలెను-పచ్చనిదారముచే గంకణముగట్టి కన్యయొక్క-మూరచే నైదుగాని యేడుగాని మూరలు పరిమితిగలదియు నైదుగాని యేడుగాని సోపానములుగలదియునగు వేదికను జేయునది - నాల్గుహస్తముల పరిమితియేయని హరిహరుడు చెప్పెను - అపైని వరునికి గ్రామసీమాంతమందు బూజజేసి గృహమునకుదెచ్చి సత్కారముతో గూర్చుండ బెట్టవలెను - అటుపైని పురోహితుడు వివాహవేదికయందు హస్తపరిమాణముగల స్థండిలమందు దర్భలచేదుడిచి గోమయముచే నలికి యజ్ఞార్హమైన మోదుగు మొదలగు కర్రచే దూర్పున క్రమములుగ మూడురేఖలుగీసి ముమ్మారు మృత్తికనెత్తి ప్రోక్షించి యగ్నిని బ్రతిష్ఠించి తూర్పుమొగమైయున్న వరునికి మధుపర్కపూజను జేయవలెను - ఎట్లనిన కన్యకతండ్రియాసనమిచ్చి దానికి వెనుకనున్నవరునితో "సాధుభవానాస్తామర్చయిష్యామో భవంతం॥" అనిపలుకగ-"అర్చయ"-యనివరుడుచ్చరించునది - ఆపైని "విష్టరో" అనియున్యుడు ముమ్మారుపలుకగదాత పశ్చిమాభిముఖుడై నిలచి "ప్రతిగృహ్యతాం" అనిపలికి యిరువదేను దర్భలచేనల్లిన కూర్చనీవలెను - వరుడునాసనము వెనుక నిలచి దానిగ్రహించి "విష్టరాయనమః" అనిపలికి యాసనమందాకూర్చము నిచ్చి గూర్చుండవలెను- ఆపైనన్యునిచేముమ్మారు పాద్యమని చెప్పబడగా గంధదూర్వాక్షతలతోగూడినపాద్యమును "ప్రతిగృహ్యతాం" అనిపలికి దాతయీవలెను - ఆయుదకముచేవరుడును మొదట నెడమ పాదము నాపైగుడి పాదమును గడగికొన వలెను - ఆపైనిట్లు మరియొకనిచే ముమ్మారు విష్టరమని తెలుపబడి దాతమరియొక యాసనము గ్రహించి వరునిపాదముల క్రిందనుంచ వలెను- ఆపైనట్లు ముమ్మారర్ఘ్యామని చెప్పినపైని గంధపుష్పాక్షత కుశతిల సర్షపదధి దూర్వలతో గూడిన యర్ఘ్యమును "ప్రతిగృహ్యతాం" అనివరునికీవలెను - వరుడును "అద్భ్యోనమః" అని పలుకుచుదోసిలిచేదాని ప్రతిగ్రహించి శిరస్సుచే నమస్కరించి భూమియందు

విడువవలెను అటుపైనన్యుడు ముమ్మారు ఆచమనీయమని పలుకగ దాతయాచమనోదకమిచ్చిన బ్రతిగ్రహించి వరుడొకమారు త్రాగియాచమించునది.

ఆపై నన్యుడు "మధుపర్కః" అనిముమ్మారుపలుకగా దాతపట్టుకొనిన కంచుపాత్రచేమూసిన కంచుపాత్రలోనున్న పెరుగు-తేనె-నేయిగాని వరుడు దాతహస్తములోనుండగనె మూతదీసి "సవిత్రేనమః" అనిచూచి "సవిత్రేనమః॥" అని ప్రతిగ్రహించి యెడమ భాగమందుంచి "మధుపర్కాయనమః" అనిపలుకుచు ననామికాంగుళిచే గలపి యనామికాంగుష్ఠములచే బైకిజిమ్మియిట్లుమరిరెండుమారులు చేసి యాత్రవేళ్లచేతనె ముమ్మారుభక్షింపవలెను - మధుపర్కాయనమః॥" అని యుచ్చరింపుచునైనను భక్షించునది - స్మృతియందు మాత్రము అనామికాంగుష్ఠములచే ద్వితీయము మధ్యమాంగుష్ఠములచే దృతీయమని యున్నది - అది చింత్యము అటుపైని మిగిలినదియసంచర స్థలమందు విడిచి రెండుమారులాచరించి తిరుగ నాచమించి " వాచేనమః ॥ " అనిముఖమందును "ప్రాణాయనమః॥" అనిముక్కుచెరమలందును "చక్షుభ్యాంనమః" అని నేత్రములందును "శ్రోత్రాభ్యాంనమః" యనికర్ణములందును "బలాయనమః॥" యనిబాహువులందును "ఓజసేనమః॥" అనితొడలందును "అంగేభ్యోనమః" అనియంగములందును" న్యసింపవలెను-అటుపైని ముమ్మారు "గౌః" అనిపలుకగ దాతయిచ్చినప్రతిగ్రహించి "రుద్రాణాం మాత్రేవసూనాందుహిత్రే ఆదిత్యస్వస్రెగవేనమః మమాచర్కస్య చ పాప్మాఉపహతః" అనిమెల్లనగానుచ్చరించి "ఉత్సృజతతృణాన్యత్తు" అనిబిగ్గనగానుచ్చరించునది-ఆపైని దాత వస్త్రాలంకార గంధాదులచే వరుని బూజించునది - ఆపైని బ్రశస్తలగ్నమందు మధ్యమున డెరవేసి వధూవరులకు ముఖదర్శనము చేయించునది- కొందరు లగ్నసమయమందు పాణిగ్రహణమని చెప్పుదురు - ఆపైని "నంతఃపట॥" మనగ తెరనుదీసి వరుడు వధూముఖమును జూడవలెను. లేదా యగ్నిబ్రతిష్ఠించి యగ్నికి వెనుక గడ్డిగానిఫలముగాని కటమనగ చాపగానియుంచికన్యా దాతయిచ్చిన నాల్గువస్త్రములలో రెంటిని "ఆయుష్మతీదం వాసః పరిధత్స్వ॥" యని రెండుమారు లుచ్చరింపుచు నీవలెను-ఆకన్యయు "వాససేనమః" అని రెండుమారు లుచ్చరింపుచు నావస్త్రముల గ్రహించికట్టుకొనవలెను-అటుపైనిదాత "వధూ ముఖమీక్షస్వ॥" యని యుచ్చరింపగ వరుడు వధువును జూచునది అటుపైని కన్యాదానమని హరిహరుడు చెప్పెను - ఇతరులు కన్యాదానమైన పైని

వస్త్రములని చెప్పిరి - ఆపైని "కరోతుస్వస్తితేబ్రహ్మ॥" యని మొదలగువానిచే నా
శీర్వాదాక్షతలు చల్లినపైనిక నాదాత యుత్తరాభిముఖుడై కుడివైపునభార్యను
గూచుండనియమించి దర్భలు ధరించియాచమించి దేశకాలముల గీర్తించి "మ
మసమస్త పితౄణాం నిరతిశయసానందబ్రహ్మలోకావాప్త్యాదికన్యాదాన కల్పో
క్తఫలావాప్తయేఽనేనవరేణాస్యాంకన్యాయాముత్పాద యిష్యమాణసంతత్యా
బ్రాహ్మపక్షేద్వాదశావరాన్ ద్వాదశపరాన్ ప్రాజాపత్యపక్షేఽ ష్టావరానష్టా
పరాన్ పురుషాన్ పవిత్రీకర్తుమాత్మనశ్చలక్ష్మీనారాయణప్రీతయే బ్రాహ్మవివా
హవిధినాప్రాజాపత్యవిధినావాఽలంకృత్యకన్యా దానమహం కరిష్యే" యనిసంక
ల్పించి యిట్లు పఠించునది "కన్యాంకనక సంపన్నాం కనకాభరణైర్యుతాం। దా
స్యామి విష్ణవేతుభ్యం బ్రహ్మలోక జిగీషయా । విశ్వంభరస్సర్వభూతాస్సాక్షి
ణ్యస్సర్వదేవతాః । ఇమాంకన్యాం ప్రదాస్యామిపితౄణాం తారణాయచ॥"
అని యనగా యథాశక్తిగ గన్య నలంకరించి బ్రహ్మలోక సిద్ధికై విష్ణుస్వరూపు
డవైన నీకిచ్చెదను విశ్వంభరుడైన యీశ్వరుడును సమస్తభూతములు సర్వదేవ
తలును సాక్షులుగా సమస్తమైన నాపితృదేవతలు తరించుటకు నీకుగన్యా దాన
ము జేసెదనని యుచ్చరించి యటుపైని గంచుపాత్రలో వరునిచేతిపై వధూహ
స్తము దానిపై దనహస్తమునుంచి "వరునిహస్తేసు ప్రోక్షితమస్తు శివాఆపస్సంతు
సౌమనస్యమస్తు" అనిపలికి "కన్యాతారయతుపుణ్యం వర్ధతాంశాంతిః పుష్టిస్తుష్టి
శ్చాస్తు తిథికరణ ముహూర్తనక్షత్ర సంపదస్తు పుణ్యాహం భవంతోబ్రువంతు"
అని ప్రార్థింపగ పుణ్యాహమని విప్రులుపలికినపైని "స్వస్తిభవంతోబ్రువంతు ఋ
ద్ధిం భవంతో బ్రువంతు శ్రీరస్త్వితి భవంతోబ్రువంతు అనిక్రమముగ ప్రతి వచన
ములొంది "అముకదాసోహం మమసమస్తపితౄణా" మనిమొదలుగ "లక్ష్మీనారా
యణ ప్రీతయె" అనుదాని పర్యంతము మీదజెప్పి నట్లుచ్చరించి "కాశ్యపగోత్రస్యబ్ర
హ్మదాసస్య ప్రపౌత్రాయవిష్ణుదాసస్యపౌత్రాయశివదాసస్యపుత్రాయకాశ్యప
గోత్రాయదేవదత్తదాసాయవరాయకాశ్యపగోత్రాంచైత్రదాసస్య ప్రపౌత్రీం
మైత్రదాసస్యపౌత్రీంభోజదాసస్యమమపుత్రీంఅముకప్రేష్యాంనామ్నీంవాకన్యాం
ప్రజాపతిదైవత్యాంయథాశక్త్యలంకృతాం" అనిమున్మూరుచ్చరించి "శతజ్యోతిష్టో
మాతిరాత్రఫలసమఫలకామఃప్రజోత్పాదనార్థంసహధర్మచరణార్థం" అనియుప్రా
జాపత్యమైనచో "సహధర్మం చరతం" అనియు నుచ్చరించి "భార్యాత్వేనతుభ్య మ

హం సంప్రదదే" అని యుచ్చరింపుచు దర్భలుయవలుగలసిన జలమును గన్యాహస్తమును వరునిహస్తమందు విడువవలెను. "మయాపిదత్తా" యని తల్లికూడ బలుకవలెనని కొందరు - గోత్రముచ్చరించుట లేదని కొందరు - ఆపైనివరుడు "ప్రతిగృహ్ణామిస్వస్తి" యనిపలికి భూమినిస్పృశింపవలెను - "గౌరీంకన్యామిమాంభో త్వంయథా శక్తి విభూషితాం। గోత్రాయచైవదాసాయతుభ్యం దత్తాంసమాశ్రియ। కన్యేమదగ్రతో భూయాః కన్యేమె దేవిపార్శ్వయోః। కన్యేమె పృష్ఠతోభూయాస్త్వద్దానాత్స్వర్గమాప్నుయాం। మమవంశకులె జాతా పాలితా వత్సరాష్టకం। తుభ్యందాసమయాదత్తా పుత్రపౌత్రప్రవర్ధినీ" యనిపఠింపవలెను అనగానావంశమందు బుట్టి యెనిమిది వత్సరములు పోషింపబడిన యీ గౌరీకన్యను యథాశక్తిగ నలంకరించి కాశ్యపగోత్రుడవు భగవద్దాసుడవైననీకు దానముజేసితిని గనుక ధర్మాచరణమునకుదీని స్వీకరింపుము పుత్రపౌత్రులచే వంశవృద్ధిజేయుము. ఓకన్యాదేవి నీవునాయెదుటను పార్శ్వములందును వెనుకను నన్నిదిక్కులనుండి రక్షింపుము నీదానమున స్వర్గమునొందెదనని యర్థము. అటుపైని "కన్యాదాన ప్రతిష్ఠార్థమిదం సువర్ణంగోమిథునంచ దక్షిణాంతుభ్యమహంసంప్రదదె" యని గోవును వృషభమును సువర్ణమును దక్షిణగా నీవలెను ఆపైని శక్తుడైనచో తామ్రపాత్రము కాంస్యపాత్రము గోవునశ్వమునుదాసీదాసాదులను దానముచేయవలెను - కన్యాబంధువులు కన్యకకు యౌతకమనగగట్నము నీవలెను. వరుడువానితండ్రి మొదలగువారును గట్నము నీవలెనని కొందరు హోమాంతమందు యౌతకమని కొందరు - ఆపైని నాల్గుచుట్టులుగాని యైదుగాని వధూవరులకు దారము చుట్టిమీదజుట్టిన దారము క్రిందికిని క్రిందజుట్టినదారముమీదినుండియు తీసిపసపురాసిముప్పిరిగాజేసిక్రిందిసూత్రము వరహస్తమందును మీదిసూత్రము వధూహస్తమందునుగంకణముగట్టవలెను- అపుడుమంత్రము - "యెనబద్ధోబలీరాజాదానవేంద్రోమహాబలః। తెనత్వామపిబధ్నామి రక్షమాచలమాచల" యని - అనగాపూర్వమంచు భగవంతుడు రక్షాబంధనముగ బలిచక్రవర్తిని గట్టినాడుగనుక నిపుడును నిన్నురక్షకొరకే బంధింపు చున్నాను చలింపకుమనుట - ఆపైని వధూవరులచే పరస్పరముదుగ్ధార్ద్రమగు నక్షతలు వేయించుట - అందుముందు వధువుచే దలబ్రాలువేయించి యనంతరమందు వరునిచే జేయింపవలెను అపుడు మంత్రములు "భగాయనమః - యజ్ఞాయనమః-

శ్రీ వైమేనమః-ధర్మాయనమః- ప్రజాపతై మేనమః-యశసేనమః-' అని తెలియునది అటుపైని తూర్పు మొగముగ గూరుచుండి కన్యకు వస్త్రములీవలెను కన్యయు "వాసోభ్యాంనమ" యని వానిగట్టుకొనవలెను- ఆపైని వరుడు "మాంగల్యతంతునానేన భర్తృజీవన హేతునా। కంఠేబధ్నామి సుభగే సాజీవశరదాంశతం॥" అనియుచ్చరింపుచు సౌభాగ్యతంతువుననగా పుస్తెతో గూడిన మంగళసూత్రమును వధూకంఠమందు గట్టవలయును-అనంతరమున "విశ్వేదేవాయు మాతవిశ్వధాతృభ్యోనమ" యని పలుకుచు వధువునుజూడవలెను- ఇక్కడకుసుంభసూత్రముచే గంకణ బంధము చేయవలెననికొందరు-ఆపైని వేదికయందు ప్రాఙ్ముఖులై యగ్నికివెనుకభాగమందు బరచిన తేజనావీరణతృణములచేనిర్మించినచాపలో గూరుచుండి వధూవరులుండగా దక్షిణమందుగాని యీశానదిక్కునగాని మంగలకలశమును భుజముపైనుంచుకొని యొకరు నిలచియుండవలెను. ఉత్తరమందేడడుగులదూరమున సన్నికల్లుపైవత్తరమునలంకరించి యుంచవలెను - వరుడు కన్య నామము జెప్పగూడదని యాచారము- ఆపైని గన్యాదాత పరస్పరమును జూడుడని చెప్పగా వధూవరులట్లు చేయవలెను అట్లుచూచునపుడు " అఘోరచక్షు రపతిఘ్నీశివాచసుమనాస్తథాసువర్చాః పుత్రిసూ దేవకామాచసుఖదాభవ॥ " అనివరుడుపలుకవలెను అనగాసౌమ్య దృష్టిగలదానవుపతికిహాని చేయనిదానవు మంగలమైనదానవు మంచిమనసుగలదానవుగొప్పయాచార తేజస్సుగలదానవు పుత్రులగను దానవు దేవభక్తిగలదానవు సుఖమిచ్చుదానవుగమ్మనియర్థముమరియు "సోమగంధర్వాగ్నిపూషభ్యోనమః" అనియునుచ్చరింపవలెను.

ఇక్కడ శూద్రులకు గృహ్యసూత్రాధ్యయనము లేనందున సూత్రోక్తమైన హోమాంగక్రియలు తెలియవు ప్రయోగించు శక్తియులేదు గనుక వివాహమందు హోమమేలేదని మదనపాలుడు చెప్పెను అన్యులుప్రధానమందధికారము సిద్ధించుచుండగస్థపతికిష్టియందువలె నంగమునందును శ్రవణముచేనుపదేశముచేతను కర్మజ్ఞానము సంభవింప వచ్చును గనుక హోమము గావచ్చునంద్రు అదియెట్లనిన ఆచార్యుడు దక్షిణ భాగమందు బ్రహ్మకాసనమిచ్చి కూర్చుండబెట్టిమృన్మయ పాత్రయందు జలమునింపికుశలనుంచియుత్తరమందుదర్భలపైనగ్నినుంచిదర్భలచేపూర్వమొదలుగబరిస్తరణముజేసి పాత్రాసాదనముజేయునదియెట్లనిన "త్రీణితృణానిద్వేపవిత్రేప్రోక్షణీమాజ్యస్థాలీంచరుస్థాలీంసం మార్జనకు

శాఃతిస్రస్సమిధఃస్రువంఆజ్యతండులాఃలాజాఃశూర్పంసంస్రవపాత్రం అశ్మాఅనడు హంచర్మగౌర్దక్షిణా॥" అని పాత్రలమర్చవలెను ఆపైనిప్రాదేశమాత్రమైనపవిత్రములు త్రుంచి ప్రోక్షణపాత్రను సంస్కరించి పవిత్రములచే నుత్పవనము జేసి యక్కడనవియుంచి దక్షిణముచే సవ్యముల జేసియు దిగనముజేసి అనగా వెతికిలవ్రేసి పాత్రలప్రోక్షించియుంచి యాజ్యమునుస్థాలియందు నిరూపించి యగ్నియందు దక్షిణభాగమున నధిశ్రయణముజేసి కొనగాల్చినదర్భలచే లాజలు నాజ్యముచుట్టుద్రిప్పి స్రువమునుగాచి కుశలచేమడిచి ప్రోక్షణోదకములచే బ్రోక్షించి తిరుగగాచి దక్షిణమందుంచి యాజ్యమున కుద్వాసనము నుత్పవనముజేసి చూచి శూకము నిరసించి తిరుగప్రోక్షణుల కుత్పవనముజేసిచూచి యుపయమన కుశలదీసుకొనిలేచి యగ్నియందు మూడుసమిధలనుంచి ప్రోక్షణులచే జుట్టును ప్రోక్షించి వరుడు తన్నుస్పృశించియుండగ నాచార్యుడు కుడిజానువు మడిచిబ్రహ్మకుడిచేతితో దన్నుస్పృశించియుండ స్రువముచే హోమము జేయునది "ప్రజాపతయేనమః ఇంద్రాయనమః॥" అని యాఘారసమిధలు - ఇదం ప్రజాపతయేనమమయని మొదలుగ వరుడు త్యాగము జెప్పునది "అగ్నయేనమః సోమాయనమః॥" అని యాజ్యభాగములు "అగ్నయేనమః— వాయవేనమః- సూర్యాయనమః-అగ్నీవరుణాభ్యాంనమః - ద్విఃఅనగా రెండుమారులు . అగ్నయే నమః వరుణసవితృవిష్ణువిశ్వేదేవమరుత్స్వర్కేభ్యోనమః॥" అని "వరుణాయాదిత్యాయాదితయెప్రజాపతయేనమః॥" అనునది వైకల్పికము- ఆపైనిముమ్మారు "అగ్నయేనమఃమృత్యవేనమః॥" అనునది వైకల్పికము- అటుపైని గన్యక దోసిలియందు ప స్తరణముజేసి వధూభ్రాతగాని యన్యుడుగాని జమ్మిపత్రములతోగలసి చేటలోనున్న పేలాలను తనదోసిలిచే రెండుమారులుంచినపైని యభిఘరించి నిలచి యుండి కన్యక "అగ్నయేనమః॥" అనివరుడు పలుకుచుండగ ముమ్మారు హోమము చేయునది- ఆపైని వరుడు వధువుకుడిహస్తము వెతికిలవ్రేసి వెతికిల వ్రేసిన తనహస్తముతో బట్టుకొనవలెను. అపుడుమంత్రము - "భాగార్యమసవితృభ్యోనమః । విత్తసౌమ్యగుణైర్యుక్తా వీరసూజీవసూర్భవ । కులేమదీయెసమ్రాజ్ఞీ మచ్చిత్తానుగతాసదా॥" అని యనగా సంపత్తితో మంచిగుణములతో గూడి నాకులమందు మహారాజ్ఞివై వీరులైన దీర్ఘాయుష్మంతులగనుము నామనసునకనుకూలముగ వర్తింపుమనుట - ఆపైనట్లు పట్టుకొని యుండియెవధువు

నుత్తరమునుండి యగ్నికి దక్షిణముగ నడిపించవలెను "కన్యాయైనమః||" అని-యాపైని"సరస్వత్యైనమః"అని గాథనుగానముజేయవలెను అటుపైని"అగ్నయే నమః||" అనియగ్ని ప్రదక్షిణముచేసి కూరుచుండి బ్రహ్మదన్నుస్పృశించియుండగ "ప్రజాపతయేనమః||" అని హోమముజేసి యుత్తరముననుత్తర సమాప్తిగ నేడు తండులపుంజములు బోసి వధువును కుడిపాదముచే వరుడు "విష్ణవేనమః" అని పలుకుచు నేడడుగులు త్రొక్కింపవలెను- అపుడు"ఇషేనమః విష్ణవేనమః||" అనియంతటనుచ్చరించునది "ఊర్జేనమః-రాయస్పోషాయ - మాయో భవ్యాయ - ప్రజాభ్యో - పాతుభ్యో - సఖిభ్యోనమః||" అని వీనిచేజేయవలె నని కొందరు - అనంతరమందు సప్తమపదమందు నాచార్యుడు వధూవరుల శిరస్సులయొద్దజేరి పూర్వముంచిన కలశోదకమును మామిడిచిగురుచే నభిషేకించవలెను వరుని సూర్యునిజూడుమని చెప్పగ సూర్యునిజూడవలెను - "మమతవ చిత్తవాగ్భ్యైనమః||" అని వధువు కుడిభుజముపైకి హస్తమునొందించి హృదయము ముట్టి యుత్తరమున వధువును గూచుండబెట్టి "వధ్వైనమః||" అని యభి మంత్రించి వధువుపాపటయందు సిందూరముంచి వరుడుగాని యన్యుడుగాని కన్యను లేవనెత్తి "గోశ్వపురుషేభ్యోనమః||" అని యానడుమరక్తచర్మమనగ నెర్రని యెద్దుతోలుపై వధువును గూరుచుండబెట్టి "అగ్నయేస్విష్టకృతేనమః||"అని హోమముజేసి సంస్రవప్రాశనముజేయవలెను - ప్రణీతాపాత్రలకు రెండుపవిత్రములచే మార్జనము - ఆపవిత్రములగ్నియందు వేయవలెను - అటుపైనాచార్యునికి గోదానమిచ్చుట ప్రణీతను విసర్జించుట బ్రహ్మకు పూర్ణపాత్రమనగ కట్నము విప్రుల కామాన్నమిచ్చుటకుసంకల్పము- ఇట్లు పగలిటివివాహము రాత్రియందైనచో ధ్రువమీక్షస్వయనివరునిచేబంపబడివధువు ధ్రువాయనమయనిధ్రువునిజూడవలెను - అటుపైని వత్సరముగాని పండ్రెండు రాత్రులుగాని యారుగాని మూడుగాని రాత్రులుకారములవణము వర్జించి భుజింపుచు దంపతులు బ్రహ్మచారులై యలంకృతులైయధశ్శయనము జేయవలెను - తైలాక్షత చందనాదికము యథాచారముగ జేయవలెను - నాల్గవదినమందు దెల్లవారుజాముననైదు భూసంస్కారములజేసి వివాహాగ్ని బ్రతిష్ఠించి బ్రహ్మోపవేశనముమొదలగు సమిదాధానము పర్యంతము మునుపటివలె జేయవలెను - అపుడాజ్యము నిరూపించి స్థాలియందు నాల్గుపిడికిళులు బియ్యము నిరూపించి అట్లనే మూడు

మూరులు ప్రోక్షించిమూడుమారులుగడగియగ్నియందువండిసమిదాధానము జేసి యగ్నిచుట్టునుబర్యుక్షణముజేసియాఘూరాజ్యభాగములైనపైని "అగ్నయే ప్రాయశ్చిత్తాయనమః" ఇట్లు "వాయవె... సూర్యాయ... చంద్రాయ... గంధర్వాయ..." అనిప్రేల్చిననాహుత్యంతమున "ప్రజాపతయేనమః"-అనిచరుహోమముజేసియుదకుంభమునుండి సంస్రవములదీసిఅగ్నివాయు సూర్యచంద్రనక్షత్రగంధర్వ ప్రజాపతిభ్యోనమయనివధూశిరస్సుపైనుంచి "మమవ్రతానుసారిణీభవ" యనిపలికి యగ్నికుత్తరముగ చరుశేషమును "ప్రాణేభ్యోనమః - అస్థిభ్యో... మాంసేభ్యో... త్వచేనమయని - వధువుచేదినిపించి- యాచమనముజేసి యగ్నయె స్విష్టకృతేనమయని యాజ్యముచే ప్రేల్చి అగ్నిమొదలుగ బ్రజాపతియంతమగు నవాహుతులు ప్రేల్చి ప్రాశనమునకై భిన్నపాత్రమందు సంస్రవములుపట్టి సంస్రవప్రాశనముమార్జనము పవిత్రప్రతిపత్తియుగురునకు దక్షిణయు బ్రహ్మకుపూర్ణపాత్రము విప్రులకునామాన్నదానముననని- స్మృతికౌముదిలోశూద్రునకు హోమమెద్దియులేదని యున్నది - యదితగదు ఏమనిన "సామృతాపిహితేనైక్యం గతామంత్రాహుతిర్వ్రతైః॥" అని యనగా నామెమృతినొందియు మంత్రాహుతివ్రతముచే వానితోనైక్యమొందెనని యర్థముగల వాక్యము శూద్రునకును సమానమై యున్నది-ఆపైనివరునికి వానిబంధువులకునుబూజయును వరునితల్లికి మూసివాయనము నీవలెను - కన్యాపితకుననికొందరు - పదారుచిన్నచేటలతోగూడిన వంశపాత్రమనగ జంగెడదాగరమొదలగువానిలో సుమామహేశ్వరుల బూజించి ప్రార్థింపవలెను - "ఐరిణీత్వ ముమాదేవీ మహేశోగిరిజాపతిః । అతస్త్వాం పూజయిష్యామి ఐరిణీంసర్వకామదాం । సవస్త్రాంచస దీపాంచ శూర్పైష్షోడశభిర్యుతాం । వరమాత్రే ప్రదాస్యామి కన్యాదానస్య సిద్ధయె॥" అని యనగా మీదజెప్పినవంశపాత్రమైరిణియనబడును - అట్టియోయైరిణీని నీవుసాక్షాత్పార్వతీపరమేశ్వర స్వరూపిణివికనుక సర్వకామముల నిచ్చు నిన్నుబూజించి వస్త్రముదీపము శూర్పములతోగూడవరుని తల్లికి కన్యాదాన సిద్ధికై దానముజేసెదనని - "కృతస్యకన్యాదానస్య పూర్ణఫలప్రాప్త్యర్థమిదంవంశపాత్రంవరమాత్రే సంప్రదదే" యని నమమయని పలికి యిట్లుపఠింపవలెను "వంశోవంశకరశ్శ్రేష్ఠోవంశోవంశవివర్ధనః । అనేన వంశదానేన తుష్టోవృద్ధింకరోతుమె । వంశపాత్రమిదంపుణ్యాం వంశజాత సముద్భవం । దానానాముత్తమందాన మత

శ్శాంతిం ప్రయచ్ఛమే॥" యని యనగా వంశవృక్షము సంతతి వృద్ధిజేయునది గ నుక వంశపాత్రదానము శ్రేష్ఠము దీనిజేయుటవలన నాకు వృద్ధియగుగాకయను ట-ఈవంశపాత్రదానము గొందరుజేయరు - అటుపైని గన్యకతండ్రి "అష్ట వర్షాత్వియంకన్యా పుత్రవత్పాలితామయా । ఇదానీంతుమ యాతుభ్యం దత్తా స్నేహేన పాల్యతాం॥" అని యనగా నెనిమిది సంవత్సరములీకన్యపుత్రుడువలె రక్షింపబడియిపుడు నీకు దానముచేయబడినది దీనిస్నేహముచేబరిపాలింపుమనివధువును వరునితొడపై గూరుచుండబెట్టవలెను - అపైని వరుడు వధువుతోయాన మెక్కి గృహమునకు వచ్చి యక్కడ శ్రీదేవినిబూజించి మున్ను స్థాపించిన మాతృకలకుమండపదేవతలకును బూజజేసి వస్త్రగ్రంధిని విప్పి కంకణములును విసర్జించి విప్రులబూజించునది - వధూగృహప్రవేశమునకును మండపోద్వాసనమునకును శుభముహూర్తముమొదలగు విశేషము నిర్ణయసింధువునందు దెలియునది - ఇట్లు గర్భాధానముమొదలగు సంస్కారములన్నియు సచ్ఛూద్రులకని తెలియునది. ఇట్లు ముందుచెప్పెడు నాహ్నికముగూడ సచ్ఛూద్రులకే నిత్యమనిమెరుంగునది - అసచ్ఛూద్రులకు వివాహమాత్రమెసంస్కారము.

ఇట్లు శ్రీమన్నారాయణభట్టసూనుడగు కమలాకరభట్టునిచే రచింపబడిన శూద్రధర్మమందు శూద్రసంస్కారములు ముగిసెను.

ఇక శూద్రునకాహ్నికము చెప్పబడును - అందువిష్ణుస్మృతి "బ్రాహ్మే ముహూర్తఉత్థాయ॥" యని యనగా నాల్గుగడియలు రాత్రియుండగలేచి-యనుట-మరియు విష్ణుధర్మోత్తరమందు - "శయనాదుత్థితో యస్తుకీర్తయేన్మధుసూదనం-కీర్తనాత్తస్యపాపానినాశమాయాంత్యశేషతః॥" అనియున్నది యనగా శయ్యనుండి లేవగానే భగవంతుని గీర్తించినచో నతనిపాపములు యావత్తును నశించుననుట - కనుకనపుడాచమించి తలిదండ్రులకు నిష్టదైవమునకునమస్కరించి యిట్లు స్మరించునది- "ప్రాతస్స్మరామి భవభీతిమహార్తి శాంత్యై నారాయణంగరుడవాహన మబ్జనాభం । గ్రాహాభిభూత వరవారణ ముక్తిహేతుం చక్రాయుధం తరుణవారిజ పత్రనేత్రం । ప్రాతర్నమామి మనసావచసాచ మూర్ధ్నా పాదార విందయుగళం పరమస్యపుంసః। నారాయణస్యనరకార్ణవతారణస్య పారాయణప్రవణ విప్రపరాయణస్య । ప్రాతర్భజామి భజతామభయంకరంతంప్రాక్సర్వజన్మకృతపాప భయాపహత్యై। యోగ్రాహ

వక్త్రపతితాంఘ్రిగజేంద్ర ఘోరశోకప్రణాశమకరోద్ధృతశంఖ చక్రః । శ్లోకత్రయమిదం పుణ్యం ప్రాతఃప్రాతస్తుయః పఠేత్ । లోకత్రయ గురుస్తస్మైద ద్యాదాత్మపదంహరిః॥" అనియనగా గరుడునిపైన ధిష్ఠించువాడును పద్మము నాభియందు గలవాడును నవుడె వికసించిన తామర రేకుల వంటి నేత్రములు గలవాడును చక్రాయుధము ధరించినవాడై మొసలిచే నాక్రమింపబడిన గజేంద్రుని మోక్షణము జేసి రక్షించినవాడునగు శ్రీమన్నారాయణుని సంసారభయపీడశాంతించుటకు ప్రొద్దుననె భజించెదను - మరియు నామకీర్తనము జేయువిప్రుల ననుగ్రహించిన వాడై నరకసముద్రము దరింపజేయు పురుషోత్తముడైనశ్రీమన్నారాయణుని పాదపద్మద్వంద్వమును నీప్రాతః కాలమున మనోవాక్కాయములచే నమస్కరించెదను - మరియును భజించువారికెల్ల నభయ మిచ్చువాడు గనుకనే శంఖచక్రధారియై మొసలిచే గరువబడిన పాదముగలిగి ఘోరశోక మొందినగజేంద్రుని రక్షించెను అట్టిశ్రీమన్నారాయణుని పూర్వజన్మముల నేజేసిన పాపమునశింపజేయుటకు నీప్రాతఃకాలమున భజించెదననియర్థముగల యీ శ్లోకత్రయమును భక్తితో ప్రాతఃకాలమునపఠించు వానికి శ్రీహరి తనలోకమిచ్చునని తాత్పర్యము॥ ఇట్లు "ప్రాతస్స్మరామిశివమేకమనేకరూపం" అనిమొదలుగదన వాసనానుసారముగ పఠించి "పుణ్యశ్లోకోనలో రాజా పుణ్యశ్లోకోయుధిష్ఠిరః। పుణ్యశ్లోకాచవైదేహీ పుణ్యశ్లోకోజనార్దనః॥" అనియనగానలచక్రవర్తియుధర్మరాజును సీతయు జనార్దనుడును వీరినామకీర్తనము పుణ్యమనుటఇట్లుస్మరించిభూమికినమస్కరించి "అంతర్ధాయ తృణైర్భూమిం శిరఃప్రావృత్యవాససా। వాచంనియమ్యయత్నేననిష్ఠీవోచ్ఛ్వాస వర్జితః । కుర్యాన్మూత్రపురీషేతుశుచౌదేశే సమాహితః॥" అనియంగిరసుడు చెప్పిన విధిచే ననగా గృహమునకు దూరమైన శుద్ధప్రదేశమందుగడ్డిచేభూమిగప్పిశిరస్సునువస్త్రముచేగప్పుకొనిమూత్రపురీషములువిడువవలెనని చెప్పిన రీతిని "దివాసంధ్యా సూదఙ్ముఖః । కుర్యాన్మూత్రపురీషేతు రాత్రౌచే ద్దక్షిణాముఖః । గ్రామాత్పదశతం గచ్ఛేన్నగరాచ్చ చతుర్గుణం" అనియాజ్ఞవల్క్యవచన ప్రకారమున ననగా గ్రామమునకు నూరడుగులును నగరమునకు నాల్గునూరడుగులును దూరమువెళ్లి యచ్చటపగలు సంధ్యయునైనచో నుత్తరాభిముఖుడును రాత్రియైనచో దక్షిణాభిముఖుడునై మూత్ర పురీషము

లువిసర్జించి "అపకృష్యచ విణ్మూత్రం కాష్ఠలోష్టతృణాదినా" యని భరద్వాజవచనముచే నెడమచేతితో మంటిగెడ్డ మొదలగువానిచే మలమూత్రద్వారముల దుడిచికొని "గృహీతశిశ్న శ్చోత్థాయ మృద్భిరభ్యుద్ధృతైర్జలైః। గంధలేపక్షయకరం శౌచం కుర్యాదతంద్రితః॥" అనియాజ్ఞవల్క్య వచనముచే ననగా నటుపైని గదలకుండగ శిశ్నము హస్తముతో బట్టుకొని నిలచి గంధములేపము పోవునంతకు మృత్తుజలమునంటించుచు పైనిజెప్పెడురీతిని శుద్ధిజేసుకొనవలెను - అందు మూత్రమునకు శాతాతపవచనము "ఏకాలింగేకరేసవ్యేత్రిస్రోద్వే హస్తయోర్ద్వయోః। మూత్రేశౌచం సమాఖ్యాతంశుక్రే తద్ద్విగుణంభవేత్॥" అనియనగా లింగమునకొకమారు మృత్తు బూసికడుగుట యెడమచేతి కట్లుముమ్మారు రెండు హస్తములగలపి గడుగుట రెండు మారులుచేయునది స్త్రీసంగముజేసినపైనియీ శుద్ధినే రెండు రెట్లుచేయవలెను - పురిషీమందు దక్షయమవచనము - "ద్వేలింగే మృత్తికే దేయెగుదె పంచకరేదశ। ఉభయోస్సప్తదాతవ్యా మృదశ్శౌచోపపాదికాః॥" అనియనగా లింగమందు రెండు మారులు గుదమందు నైదుమారులు యెడమచేతికి బదిమారులు రెండుచేతులు గలపి యేడుమారులును మృజ్జలములచేగడుగవలెననుట - శంఖవచనము "మేహనేమృత్తికాస్సప్తలింగే ద్వేపరికీర్తితే। ఏకస్మిన్వింశతిహస్తే ద్వయోర్జ్ఞేయాశ్చతుర్దశ। తిస్రస్తు మృత్తికాదేయాః కతుర్వైనఖశోధనం। తిస్రస్తుపాదయోర్జ్ఞేయా శ్శౌచకామస్యసర్వదా॥" యనునియనగా మేహనమున కేడుమారులును లింగమునకు రెండు మారులు నెడుమచేతికినిరువదిమారులు రెండుచేతులు గలపి పదునాల్గుమారులును మృజ్జలములచే గడుగవలెననుట ఆపైనిగోరుల శుద్ధికై మూడుమారులును పాదములకు ముమ్మారును గడుగుట గావలెనని - విష్ణుపురాణమందును - "ఏకాలింగేగుదేతిస్రోదశ వామకరేతథా। ఉభయోస్సప్తదాతవ్యా మృదశ్శౌచోపపాదికాః॥" అని అనగా లింగమందొకమారునుగుదమందు ముమ్మారును నెడమచేతికి బదిమారులును మృజ్జలములచే గడుగుటయని - యిట్లువివిధముగా జెప్పుటకు గంధలేపముల యెచ్చుతగ్గులనుబట్టిగాని గృహస్థునికి స్వల్పము యతికధికమనిగాని వ్యవస్థ గల్పించుకొనవలెను- మూత్రశుద్ధికి మృత్తికయెంతెంతగావలెనోయనిన దక్షుడుచెప్పెను "లింగేతు మృత్సమాఖ్యాతా త్రిపర్వం పూర్యతే యయా॥" అని యనగా మూత్రశుద్ధికి మూడుపర్వములనగ వ్రేళ్లగుంపులు మూడునిండునంత గావలె

ను ॥ పురీషమందు మనువచనము - "అర్ధప్రసృతి మాత్రాతు ప్రథమా మృత్తికా స్మృతా । ద్వితీయాచ తృతీయాచ తదర్ధార్ధా ప్రకీర్తితా ॥" అనియనగా గుదము శుద్ధి జేసుకొనుటకు మొదటిమారు చేరెడులో సగముగా వలెను రెండవమారందులో సగమును మూడవమారాసగములో సగమును గావలెనని. ఆదిత్యపురాణమందు "స్త్రీశూద్రయోరర్ధమానంశౌచంప్రోక్తంమనీషిభిః॥" అనియున్నది అనగా స్త్రీకిని శూద్రునకిని మీదజెప్పిన శుద్ధిలోసగముచే శుద్ధియగునని- ఇట్లుశుద్ధిజేసుకొనినను గంధలేపక్షయముగానిచో దేవలుడు చెప్పెను. "యావత్సాధ్విత్వమన్యేత తావచ్ఛౌచంవిధీయతే ॥" అనియనగా గంధములేపము పోవునంతవరకుశుద్ధిచేసు కొనవలెననుట-మరియు దక్షుడు "యద్దివావిహితం శౌచంతదర్ధంతు నిశిస్మృతం । తదర్ధ మాతురేప్రోక్తమాతురస్యార్ధ మధ్వని" అనిచెప్పెను అనగాపగలిటియందుమీదజెప్పినట్లు శుద్ధిపూర్ణముగ జేయునది రాత్రియైనచోనందుసగము రోగియైనచో సగములోసగము మార్గస్థుడైనయెడ రోగికి జెప్పిన దానిలోసగము జేయవలయుననుట - మరియువృద్ధపరాశరవచనము - "ఉపవిశ్యతు విణ్మూత్రంకర్తుం య స్తన్నవిందతి । సకుర్యాదర్ధశౌచంతు స్వస్యశౌచస్య సర్వదా॥" అనియనగా మలమూత్రములు విసర్జించుటకు గూరుచుండ సామర్థ్యములేనిచో శౌచము సగమే చేయునదియనుట - బాలునికి ననుపనీతునికి గంధలేపములు పోవునంతకె శౌచము - అట్లుబ్రాహ్మవచనము "నయావదుపనీయేత విప్రశూద్ర స్తథాంగనా । గంధలే పక్షయకరం శౌచంతేషాం విధీయతే। ప్రమాణంశౌచ సంఖ్యావాన శిష్టై రుపపాదితా॥" అనియనగా నుపనయనము లేకున్నంతవరకు విప్రునికి శూద్రునకు స్త్రీకిని గంధలేపములు పోవుపర్యంతమె శౌచము విధింప బడినది- ఏమనినపరిమాణము శౌచసంఖ్యయు శిష్టులంగీకరింపరనుట- శూద్రునకు వివాహముగాకమున్ననగా బండ్రెండుగాని పదారుగాని వత్సరముల పర్యంతమె యిట్లని తెలియునది యాపైని సర్వధర్మములు నిత్యములేయనిముందు జెప్పబడును భోజనకాలమందు మల ద్వారముస్రవించెనేని "భుంజానస్యతు విప్రస్యకదాచిత్ప్రస్రవేద్గుదం । పూర్వంకృత్వాతు శౌచంతు తతఃపశ్చాదుపస్పృశేత్॥" అనియనగా భుజింపుచుండగ విప్రునకట్లయ్యెనేని మున్ను మృత్తికాశౌచము జేసుకొనియాపైని గండూషము చేయునది "తతఃకృత్వోపవాసంచ పంచగవ్యేనశుద్ధ్యతి॥" అనగానపుడు చేయు

మాత్రము గడిగికొని శౌచము చేసికొని గండూషముజేసి యుపవసించి పంచగ
వ్యప్రాశనము జేసినచో శుద్ధియగుననుట-ఇక్కడవిప్రున కనునదియుపలక్షణము-
ఇట్లుశూద్రకమలాకరమందుశూద్రశౌచవిధి—ఇకనాచమనము - శుద్ధమైన దేశ
మందు దూర్పుమొగముగనైనను నుత్తరాభిముఖముగ నైనను గూరుచుండి ము
ణుకులమధ్యమందు చేయుంచుకొని గోవుచెవివలె నంగుష్ఠతర్జనులు మాత్రము
ముడిచిన హస్తముచేజలము గ్రహించి దవడలకు మాత్రమంటెడు జలము నొక
మారుద్రాగవలె-నదియెయాచమనము- మూడుమారులైన గావచ్చుననిస్మృతికౌ
ముదియందున్నది - అంగుష్ఠము మాత్రమె స్పృశింపవలెనని భట్టమతము-ఆపై
నంగుష్ఠమూలముచే రెండుమారులు పెదవులొత్తి యంగుష్ఠతర్జనులు గలపి ము
క్కు చెరమలు స్పృశించి యంగుష్ఠ మధ్యమలుగలపి నేత్రములముట్టి యంగుష్ఠా
నామి కలచే శ్రోత్రములు ముట్టియంగుష్ఠ కనిష్ఠికలచేనాభిని నరచేతిచే హృద
యమును నన్నివ్రేళ్లచేశిరసును భుజములను నంటవలెను—ఇకదంతధావనము-రేం
గు- బొడ్డ-దుచ్చేన-పనస-కడిమి-మామిడి-జాజి - మారేడు - ప్రియంగువనగ ఫ
లినీ వృక్షము- వీనిలోనొక దాని పుల్ల గావలెను "ద్వాదశాంగులకంవిప్రేకాష్ఠమా
హుర్మనీషిణః। క్షత్రవిట్ఛూద్రజాతీనాంనవషట్చతురంగులం॥" అనియనగావిప్రు
లకు బన్రెండంగులముల పొడవుగలది క్షత్రియులకు దొమ్మిదివ్రేసిళులు వైశ్యు
లకు నారుశూద్రులకు నాలుగు నంగుళముల పొడవుగలది దంతకాష్ఠమని పారి
జాతమందు విష్ణువచనము - మరియునట్టుదంతకాష్ఠముచిటికెనవ్రేలు కొన-పా
టినలమునుదాని గుంపులోసగము పాటికుంచయు గల దంతకాష్ఠము గడగి "ఆ
యుర్బలం యశోవర్చః ప్రజాః పశువసూనిచ బ్రహ్మప్రజ్ఞాంచ మెధాంచత్వం
నో దేహివనస్పతే॥" యనియనగా నాయుష్యముబలముకీర్తి తేజస్సుసంతతి ప
శువులువసువులు బ్రహ్మజ్ఞానము సూక్ష్మ బుద్ధియుమాకిమ్మని యర్థముగల మం
త్రముచే ప్రాఙ్ముఖుడై గానియుత్తరాభిముఖుడైగాని దంతకాష్ఠము నమిలి దంత
శుద్ధిజేసుకొని నాలుకగీసుకొని తనకెదురుగ బారవైచి పదారుగాని పన్రెండు
గాని గండూషములనగ పుక్కిలింతలు జలముచే జేయునది- ఇట్లుదంతధావనము
ప్రతిపద-నవమి-షష్ఠి- అమావాస్య - పౌర్ణమాసి-చతుర్దశి-అష్టమి-సంక్రాం
తి-శ్రాద్ధ-వ్రత- రవివార దినములు-వీనియందు జేయగూడదు- మరియేమనినబన్రెం
డుమారులు గండూషముమాత్రము జేయునది అటుపైని గేశసంస్కారము జేసు

కొని స్నానముజేయునది - అట్లుఛందోగ పరిశిష్టవచనము "యథాహనితథా
నిత్యం ప్రాతస్స్నాయాదనాతురః । దంతాన్ప్రక్షాళ్యనద్యాదౌ గృహేచేత్త
దమంత్రవత్॥" అనియునగా దంతధావనమైనపైనిరోగి గానియెడ నిత్యముమధ్యా
హ్నమందువలె ప్రాతఃకాలమందును స్నానముజేయునది - యదినదియందైన
చో మంత్రయుక్తముగను గృహమందైనయెడ మంత్రహీనముగను గావలెనుస్మృ
తి కౌముదిలో యోగయాజ్ఞవల్క్యవచనము - "మృత్తిలాన్ గోమయందర్భాన్
పుష్పాణి సురభీణిచ । ఆహరేత్స్నాన కాలేతుస్నానార్థం ప్రయతశ్శుచిః ।
గంగోదకాంతం గత్వాతుసంస్థాప్యైతత్పృథక్ క్షితౌ । త్రిధాకృత్వా మృదం
తాంతు గోమయంచవిచక్షణః । అథమోత్తమ మధ్యానా మంగానాంక్షాళ
నంతువై । భాగైః పృథక్పృథ క్కుర్యాత్ క్షాలనేమృద సంకరః । అద్భి
మృద్భిశ్చ చరణౌ ప్రక్షాళ్యా చమ్యవైశుచిః । అద్భిమృద్భిశ్చ గాత్రాణి
క్రమశస్త్వ వనేజయేత్ । ఏకయాశిరః ప్రక్షాళ్యద్వాభ్యాంనాభే స్తథోపరి।
కటి వస్త్యూరుజంఘేచ చరణౌ చత్రిభిస్త్రిభిః । ప్రక్షాల్యహస్తావాచమ్య నమ
స్కృత్య జలంతుతత్ । యత్కించేదంతు మంత్రేణ నమస్కృత్యప్రియతాం జ
లిః ॥" అని యనగా స్నానకాలమందు నియమముతో శుచియై స్నానము
నిమిత్తముగ మృత్తికయుతిలలు గోమయము దర్భలుమంచిపుష్పములుతెచ్చి గం
గోదకసమీపము నొందగనె వేరుగ భూమియందలి యుంచిమృత్తికను గోమయ
మును మూడేసి భాగములుచేసి వానిచే నధమోత్తమ మధ్యమాంగముల క్ర
మముగ జలముతో గడగవలెను కడుగునపుడు మృద్భాగములకుపరస్పరము సం
కరముగాకుండ గడగవలెను - ఎట్లనిన మొదటపాదముల మృజ్జలములతో గ
డగి యాచమనము జేసి శుచియై పైపైయంగములనట్లు గడుగవలెను - మూ
డుభాగములలోనొకభాగముచేశిరస్సును రెండవభాగముచే నాభికిపై దేహమును
మూడవభాగముచే గటియుపొత్తికడుపుచు దొడలు పిక్కలును పాదములును
గడుగునది - ఆపైని హస్తముల గడిగికొని యాచమించి "యత్కించేదం" అను
మంత్రముచే జలమును చేతులుజోడించి నమస్కరించవలెనని చెప్పి కాతీయసూ
త్రవిధిచేస్నానము జెప్పి "బ్రహ్మక్షత్రవిశాంత్వేవంమంత్రవత్స్నానమిష్యతే।తూ
ష్ణీమేవహిశూద్రస్యసనమస్కారకంమతం॥" అనిచెప్పబడినది అనగానిట్లుబ్రహ్మక్ష
త్రవైశ్యులకు మంత్రయుక్తముగ స్నానముచెప్పబడినదిశూద్రునికైనచో మంత్ర

ములేకుండగ నమస్కారయుక్తముగ నీవిధిచేతనే స్నానమని చెప్పినందున శూద్రులకు కాతీయసూత్రవిధిచేతనే మంత్రరహిత స్నానవిధియని తెలియునది- మైథిల శ్రీదత్తుడుమాత్రము పాద్మోక్తవిధిచే స్నానము సర్వవర్ణసాధారణమని చెప్పెను - ఎట్లనిన - "అనుద్ధృతైరుద్ధృతైర్వాజలైస్స్నానంసమాచరేత్ । తీర్థంప్రకల్పయేద్విద్వాన్మూలమంత్రేణ మంత్రవిత్ । నమో నారాయణాయేతి మూలమంత్ర ఉదాహృతః । దర్భపాణిస్తు విధినా హ్యాచాంతః ప్రయతశ్శుచిః । చతుర్హస్త సమాయుక్తం చతురశ్రం సమంతతః । ప్రకల్ప్యావాహయేద్గంగామేభిర్మంత్రైర్విచక్షణః । విష్ణోఃపాద ప్రసూతాసి వైష్ణవీ విష్ణుపూజితా । పాహినస్త్వేనస స్తస్మాదాజన్మమరణాంతికాత్ । తిస్రః కోట్యర్ధకోటీచ తీర్థానాం వాయురబ్రవీత్ । దివిభువ్యంతరిక్షేచ తానితే సంతిజాహ్నవి । నందినీత్యేవ తే నామ దేవేషు నళినీతిచ । బృందాపృథ్వీచ సుభగా విశ్వకాయాశివాసితా । విద్యాధరీ సుప్రసన్నా తథాలోకప్రసాదినీ। వేణ్యాచజాహ్నవీచైవ శాంతాశాంతి ప్రదాయినీ । ఏతానిపుణ్యానామాని స్నానకాలె ప్రకీర్తయేత్ । భవేత్సన్నిహితా తత్ర గంగాత్రిపథగామినీ । సప్తవారాభి జప్తేన కరసంపుటయోజితం । మూర్ధ్నికుర్యాజ్జలం భూయ స్త్రిశ్చతుః పంచసప్తవా । స్నానంకుర్యాన్మృదాపశ్చాదామంత్ర్యచవిధానతః। అశ్వక్రాంతె రథక్రాంతె విష్ణుక్రాంతె వసుంధరె । శిరసాధార యిష్యామి రక్షస్వమాంపదేపదే । ఉద్ధృతాసివరాహేణ కృష్ణేనశతబాహునా । మృత్తికే హరమేపాపం యన్మయా దుష్కృతం కృతం । నమస్తే సర్వలోకానాం ప్రభవారణి సువ్రతె॥" అనిఅనగా - జలాశయము నుండిపాత్రతో బైకిదీసినదిగాని తీయనిదిగానిజలమునస్నానము చేయవలెనుఅపుడు "నమోనారాయణాయ" యనుమూలమంత్రముచే దీర్థము గల్పించవలెను - ఎట్లనిన దర్భలు ధరించియాచమనముజేసి నియమముతో శుచియై నాల్గుమూరలు పరిమితిగా చతురశ్రమండలము గల్పించి యచట "విష్ణోః పాదప్రసూతాసి" యని మొదలుగ "ఏతాని పుణ్యనామాని" యను నంతమగు మంత్రములచే గంగాదేవినావాహనముజేసినచో గంగాసాన్నిధ్యముగల్గును అటుపైని మీదజెప్పిన మూలమంత్రముచేనేడుమారు లభిమంత్రించి దోసిలితో జలమును మూడునాలుగైదునేడు మారులు శిరసుపైజల్లుకొని యాపైని మృత్తికను విధిచొప్పున నామంత్రించి యనగా "నశ్వక్రాంతె" య

ని మొదలగు మంత్రములచే నామంత్రించి పూసుకొని స్నానముచేయునది-యని ఇట్లు పాద్మోక్త విధియందు పురాణమంత్రపాఠము చెప్పి యున్నది అందుశూద్రునకధికారములేకుండుట చేతను మీదజెప్పిన స్మృతికౌముదీ విధియందు శూద్రునకని విశేషము చెప్పియున్నందునను పాద్మోక్తవిధియె యనుట చింత్యము-అయినను ఒకవేళ నిది యందరకునంగీకరించినను మీదజెప్పిన విధితో దీనికి సముచ్చయమని తెలియునది - నృసింహపురాణమందు "నద్యాంస్రవత్సుచస్నాయాత్ప్రతిస్రోతస్స్థితోద్విజః । తటాకాదిషు తోయేషు ప్రత్యర్కంస్నానమాచరేత్॥" అనియున్నది అనగా నదులందును గొండకాలువలందును ప్రవాహమునకెదురుగనిలచి ద్విజుడు స్నానము జేయునది సరస్సులు చెరువులు మొదలగువాని యందు సూర్యుని కెదురుగ నిలచి చేయవలెనని - కాతీయులకు మాత్రము నదియందు సహితము సూర్యుని కెదురుగనె స్నానము - బ్రహ్మాండ పురాణమందు - "ఊర్ధ్వపుండ్రంద్విజః కుర్యాత్ క్షత్రియస్తు త్రిపుండ్రకం । అర్ధచంద్రంతు వైశ్యస్య వర్తులం శూద్రజాతిషు॥" అనియున్నది అనగా బ్రాహ్మణుల కూర్ధ్వపుండ్రము క్షత్రియులకు త్రిపుండ్రము వైశ్యుల కర్ధచంద్రము శూద్రులకువర్తులము తిలకమనిచెప్పి నందున లలాట శిరఃకంఠబాహుహృదయనాభిపృష్ఠపార్శ్వములందు దిలకముంచుకొని దర్భాసనముపైగూరుచుండిన మోనముయునిముమ్మారుజపించవలెను——ఇకతర్పణము - అందువ్యాసవచనము- "ఏకైక మంజలిందేవా ద్వాద్వౌతు సనకాదయః । అర్హంతి పితరస్త్రీంస్త్రీం స్త్రియస్త్వేకైక మంజలిం॥" అని యనగా దేవతలకు నొక్కొక దోసిలియు సనకాదిఋషులకు రెండేసిదోసిళులును పితృదేవతలకుమూడేసిదోసిళులును స్త్రీలకొక్కొక దోసిలియు తర్పణోదకమీవలెననుట - మాతృవర్గమందు మూడేసి దోసిళులీవలెను - విష్ణుపురాణమందు - "త్రిరధఃప్రీణనార్థాయ దేవానామపి నిర్వపేత్॥" అని దేవతర్పణముగూడ మూడేసి దోసిళులీవలెనని యున్నది - పాద్మమందు - "దేవాన్బ్రహ్మఋషీన్సర్వాం స్తర్పయేతాక్షతోదకైః । తర్పయేత్తుపితౄన్భక్త్యా సతిలోదకచందనైః॥" అనియున్నది- అనగా దేవబ్రహ్మఋషుల తర్పణము నక్షతలతోగూడిన జలముచేతను పితృతర్పణము తిలలుచందనము గలపిన యుదకముచేతను గావలెననుట - శంఖవచనము "సౌవర్ణేన రాజతేనౌదుంబరేణ శృంగపాత్రేణకుశేన వాప్యుదకంపితృతీర్థం

స్పృశన్దద్యాత్॥" అని యనగా బంగారు వెండి బొడ్డకత్రఖడ్గమృగము కొమ్ము వీనిలో నొకదానిచే నిర్మించిన పాత్రచేగాని కుశలచేగాని పితృతీర్థమనగనం గుష్ఠతర్జనుల మధ్యమును స్పృశించుజలముచే బితృతర్పణముజేయవలెననుట. యోగయాజ్ఞవల్క్యవచనము- "తిలానామప్యలాభేతు సువర్ణరజతాన్వితం। తదభావేనిషించేత్తు దర్భైర్మంత్రేణ వాప్యథ। తృప్యత్విత్విసముచ్చార్యతృప్యతామిత్యథాపివా । విధిజ్ఞోనిక్షిపేత్తోయం దేవాదీనామశేషతః । సవ్యంజాను తతోవాచ్యసలిలం దక్షిణాముఖః॥" అని యనగా తిలలుదొరకనియెడ సువర్ణము రజతము ధరించిగాని లేనిచో దర్భలచే మంత్రముచేగాని దేవాది తర్పణము "తృప్యతు" అనియైనను "తృప్యతాం" అనియైననుచ్చరింపుచునీవలెను పితృతర్పణము దక్షిణాభిముఖుడై యెడమకాలు మణచి యీవలెనని చెప్పినందున దేవాది తర్పణమందు గుడికాలు మణుచుట సిద్ధించును - యమస్మృతి " ద్వాహస్తౌయుగ్మతః కృత్వా పూరయేదుదకాంజలిం । గోశృంగ మాత్రముద్ధృత్యజలమధ్యేజలంక్షిపేత్॥" అనియనగా రెండుహస్తములుజోడించి దోసిలి జలముచేనింపి గోవుకొమ్ము పొడవున నెత్తి జలమధ్యమందు విడువవలెను - దక్షవచనము- అగ్రైస్తు తర్పయేద్దేవాన్ మనుష్యాన్ కుశమధ్యతః । పితౄంస్తు కుశమూలాగ్రైర్విధిఃకౌశోయథాక్రమం॥" అనియనగా దేవతర్పణము దర్భాగ్రములచేతను మనుష్యతర్పణము దర్భలమధ్యముచేతను పితృతర్పణము దర్భల మొదళ్లచేతను జేయవలెననుట - మదనపారిజాతమందు యోగయాజ్ఞవల్క్యవచనము - "బ్రహ్మాణం తర్పయేత్పూర్వం విష్ణుంరుద్రం ప్రజాపతిం । దేవాన్ ఛందాంసివేదాంశ్చ ఋషీంశ్చైవ సనాతనాన్ । ఆచార్యాంశ్చైవగంధర్వానాచార్యతనయాంస్తథా । సంవత్సరం సావయవం దేవీశ్చాప్సరసస్తథా । తథా దేవానుగాన్నాగాన్ సాగరాన్ పర్వతానపి । సరితోథమనుష్యాంశ్చ యక్షాన్ రక్షాంసిచైవహి । పిశాచాంశ్చ సుపర్ణాంశ్చ భూతాన్యథపశూంస్తథా । వనస్పతీనోషధీశ్చ భూతగ్రామం చతుర్విధం॥" అని యనగా బ్రహ్మను విష్ణును రుద్రుని ప్రజాపతిని దేవతలను ఛందస్సులను వేదములను ఋషులను ఆచార్యులను గంధర్వులను నాచార్యపుత్రులను సంవత్సరములను ఋతువులుమొదలగుదాని యంగములను నప్సరసలను దేవానుచరులను నాగులను సాగరములను పర్వతములను నదులను మనుష్యులను యక్షులను రక్షస్సులను పిశాచులను

సుపర్ణులనగ గరుడులను భూతములను పశువులను వనస్పతులను నోషధుల
ను జరాయు జాండజస్వేదజోద్భిజ్జములను నాల్గువిధముల భూతములను నుద్దే
శించి తర్పణముచేయునది- విష్ణుస్మృతి "తతః కృత్వా నివీతంతు యజ్ఞసూత్ర
మతంద్రితః । ప్రాజాపత్యేనతీర్థేన మనుష్యాం స్తర్పయేత్పృథక్॥" అని య
నగానటుపైని యజ్ఞసూత్రముగంఠమున వ్రేలాడగధరించి చిటికెనవ్రేలు మొద
లునుండి జారెడు జలముచేమనుష్యతర్పణమువేరుగ జేయవలెననుట ఎట్లనిన-కా
ర్ష్ణాజినిస్మృతి "సనకస్సనందనశ్చ తృతీయశ్చ సనాతనః । కపిలశ్చాసురిశ్చైవ
వోఢుఃపంచ శిఖస్తథా॥" అని యనగా సనకుడు సనందనుడు సనాతనుడు కపి
లుడు నాసురియు వోఢుడు పంచశిఖుడు ననువారికిని మరీచియత్రియు నంగిర
సుడు పులస్త్యుడు పులహుడు క్రతువు ప్రాచేతసుడువసిష్ఠుడు భృగువునారదుడు
నని పాద్మమందు జెప్పిన వారికిని దర్పణముజేయవలెననుట - యోగయాజ్ఞవ
ల్క్యవచనము - "అపసవ్యంతతః కృత్వాభూత్వాచ పితృదిఙ్ముఖః। పితౄన్ ది
వ్యానదివ్యాంశ్చ పితృతీర్థేన తర్పయేత్॥" అటుపై నపసవ్యముజేసుకొని దక్షి
ణాభిముఖుడై దివ్యులు నితరులునగు పితరుల నుద్దేశించి తర్పణముజేయునది - అ
నగాదివ్యాంబర ధరుడుధ్రువుడు మొదలగువసువులు అజైకపాదుడు మొదలగు
రుద్రులు ఇంద్రుడు ధాతమొదలగు నాదిత్యులును వీరిని వేర్వేరుగగాని సముదా
యములుగ గాని యుద్దేశింపవలెను మరియును "కవ్యవాలం నలంసోమంయమ
మర్యమణంతథా । అగ్నిష్వాత్తా స్సోమపాశ్చ తథాబర్హిషదోపిచ । య
దిస్యాజ్జీవపితృక ఏతాన్విద్యాత్పితౄం స్తథా॥" అనియనగాజీవించినతండ్రి గల్గు
వాడైనచో వాడుతర్పణమందు కవ్యవాలుడు నలుడు సోముడు యముడు నర్య
ముడు నగ్నిష్వాత్తులు సోమపులుబర్హిషదులను పితృగణములు వీరలనుద్దేశింపవ
లెననుట- స్మృతికౌముదిలో మాత్రము తర్పణమున కనేకవిధములు చెప్ప బడిన
ది అయినను గాత్యాయనసూత్రమం దిట్లున్నందునను "శూద్రావాజసనేయినః" అ
నిగౌడనిబంధములోనుదాహరించిన దక్షవచనమువలనను ననగా శూద్రులు యా
జ్ఞవల్క్య శాఖీయు లనుట స్నానాదికమందట్టి విధియె కానుపించి నందుననుయా
జ్ఞ వల్క్యోక్తమైన యుట్టి విధియె శూద్రులకని తెలియునది-ఇట్లు వైశ్వ దేవా
దికముగూడగాతీయసమ్మతమెయని యెరుంగునది- ఇకప్రయోగమెట్లనిన మృత్తిక
గోమయము తిలలు కుశయుపుష్పము లక్షతలును బట్టుకొని నదిమొదలగువానిదరి

కివెళ్లి కాలుసేతులు గడిగికొని యొక్కొకదర్భ రేకుచేనిర్మించిన రెండు పవిత్రములను రెండుచేతుల ననామికలందు ధరించి జుట్టు ముడివేయవలెను అపుడు మంత్రము"ఊర్ధ్వకేశివిరూపాక్షి మాంసశోణిత భోజనే।తిష్ఠదేవి శిఖాబద్ధే చాముండేహ్యపరాజితే॥" అనియనగా మీదికినిలచు కొప్పుగలదానా విషమనేత్రములనగ మూడునేత్రములు గల్గుదాన మాంసము రక్తముభుజించుదాన జయింపశక్యముగాని యోచాముండాదేవీ నాశిఖయందు గట్టబడి యుండుము - అనిశిఖముడివేసి యాచమించి దేశకాలముల స్మరించి"మమసర్వపాప క్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతస్స్నానమహంకరిష్యే"యనిసంకల్పించి తీర్థము నిట్లు ప్రార్థింపవలెను- "సాగరస్వననిర్ఘోషదండహస్తా సురాంతక।జగత్స్రష్టో జగన్మర్దిన్న మామిత్వాం సురేశ్వర । తీక్ష్ణదంష్ట్రమహాకాయ కల్పాంత దహనోపమ। భైరవాయనమస్తుభ్యమనుజ్ఞాం దాతుమర్హసి॥" అనియనగా సముద్రఘోషమువంటి సింహనాదముతో దండధరుడవై యసురులజంపి జగముల బెంపజంపసమర్థుడవగు నోదేవేశ్వరుడ నీకునమస్కారము తీక్ష్ణమైన కోరలతోప్రలయాగ్నివలె భయంకరుడవగునో భైరవుడనీకు నమస్కారము స్నానమున కనుజ్ఞనిమ్మని ప్రార్థించివరుణాయనమ యని జలముస్పృశించి యామంత్రముతో జలముత్రిప్పి దోసిలితో గ్రహించి"నమోదభ్యోమమపాపంయాతు"అనియొడ్డుపైజల్లి "అముకతీర్థాయనమ"యని చేతులజోడించి మృత్తికదీసి కటి మొదలుగ బాదములవరకు ముమ్మారుపూసి కడగి యొకపాదము జలములోను నొకపాదము స్థలమందునుంచి "విష్ణవేనమ"యని సర్వాంగమున్మృత్తుచేబూసి సూర్యాభిముఖుడై రెండుమూడుమారులుగాని పండ్రెండుమారులుగాని మునిగి "అద్భ్యోనమ"యని తోముకొని తిరుగమునిగిలేచి యాచమించి యట్లనే"రుద్రాయనమ"యనిగోమయముదీసి పూసుకొని స్నానముజేసి యాచమించి దర్భలచే మార్జనము జేసుకొనవలెను- "వరుణాయనమ"యని యెనిమిదిమారులును "పరమాత్మనేనమః అగ్నయేనమః వాయవేనమః సూర్యాయనమః సవిత్రేనమః యజ్ఞాయనమ" యనిమునిగి"అద్భ్యోనమ"యని యిరువదిరెండుమారులుమార్జనములేదా"అగ్నయేనమ" యనిముమ్మారు"జాతవేదసే-సవిత్రే.చిత్పత్యాదిభ్యోనమ" యని"సవిత్రే"యనువీనిచేనాభిపర్యంతము దర్భలచేపవిత్రముజేసుకొని"పరమాత్మనే... సవిత్రేనమః" అనునంతకునుచ్చరించి తిరుగ బవిత్రముజేసిలేక"నమః"అనిమూడుమారులు "పర

మాత్మనేనమ"యనియైననఘమర్షణస్నానముజేసి"విష్ణవేనమ"యనిస్మరించి"బ్ర
హ్మాదిదేవతా స్తృప్యంతాం"అనిగాని"నమ"యనిగాని దేవతీర్థముచే ముమ్మారు
సవ్యముగ దేవతలకును నివీతియై"కృష్ణద్వైపాయనాది ఋషయ స్తృప్యంతాం"
అని రెండేసి మారులు ఋషులకును నపసవ్యముగా"సోమపిత్రుమదాది పితర స్తృ
ప్యంతాం"అనిమూడేసిదోసిళులుముమ్మారిచ్చిమడిబట్టలుకట్టుకొనిమృత్తుచేగరము
లగడుగుకొనియాచమించివెదురాకువలెగానియర్ధచంద్రునివలెగాని వర్తులము
గ గానితిలకముంచుకొనిముద్రలుమొదలగునవిచేసిగానిలేకధరించిగాని"నమోబ్రహ్మ
ణేవిష్ణవె-సవిత్రే-మిత్రాయ-వరుణాయ-దిగ్భ్యః-దిగ్దేవతాభ్యః" అనిప్రత్యేకముగ
జలపుష్పాంజలియీవలెననియాచార్యచూడామణి-అటుపైనుదయించిన సూర్యునిన
ష్టదళపద్మమందు రక్తచందనాక్షతలుపుష్పములువీనిచేబూజించివీనితోగూడినయ
ర్ఘ్యము"వివస్వతెతుభ్యంభాస్వతే విష్ణుతేజసేనమః సవిత్రేశుచయెసవిత్రేకర్మ
దాయినే"యని యర్ఘ్యమీవలెనని కల్పతరువు నందున్నది- అపైని "సూర్యమం
డలస్థాయ పరమాత్మనేనమ"యని తిరుగనర్ఘ్యమిచ్చి "బ్రహ్మవిష్ణు రుద్రేభ్యో న
మ"యనిగానివిష్ణుశివనామాదికముగాని యథాశక్తిగజపించి..."నమస్సవిత్రేజగ
దేకచక్షుషె. జగత్ప్రసూ తిస్థితి నాశహేతవే।త్రయీమయాయత్రిగుణాత్మ ధా
రిణే విరించి నారాయణ శంకరాత్మనే। నమ"యనియనగా సత్వరజ స్తమోగు
ణము లుపాధిగా బ్రహ్మవిష్ణు రుద్రస్వరూపుడై జగత్తుయొక్క సృష్టిస్థితి లయ
ముల జేయుచు సూర్యరూపమున జగత్తునకు దృష్టినిచ్చెడు సూర్యునికి నమస్కా
రమనిచేతులు జోడించవలెను ఇట్లుమధ్యాహ్నమందుగూడ స్నాన మాచరించున
ది-అశక్తిలో మధ్యాహ్నమందైనను జేయునది గృహమందుష్ణోదకముచే స్నాన
మునిటులనేచేయవలెను-రోగియై స్నానముజేయశక్తిలేనియెడదర్భలచేమార్జన
ముగానిభస్మస్నానముగానిగోధూళిస్నానముగానితడిబట్టచే నంగము దుడుచుకొ
నుటగానిజేయునది-జాబాలివచనము "అశిరస్కంభవేత్స్నానంస్నానాశక్తౌతుక
ర్మిణాం।ఆర్ద్రేణవాససావాపిమార్జనందైహికంవిదుః।విద్వత్సరస్వతీప్రాప్తం
స్నానంసారస్వతంవిదుః॥" అనియనగాసశిరస్నానమందశక్తుడైనచోకంఠస్నాన
ములేదా తడిబట్టచే దుడుచు కొనుటగాని మార్జనముగాని చేసుకొనవలెనుఅ
దిదైహిక స్నానమనబడును లేదామానసిక స్నానము జేయవచ్చును - ఎట్లనిన -
"ధ్యాయేదాదిత్య సంకాశం వాసుదేవంచతుర్భుజం। శంఖచక్రగదాపద్మ వన

మాలావిరాజితం। తత్పాదోదకజాం ధారాం నిపతంతీం స్వమూర్ధని।చింత యేత్ బ్రహ్మరంధ్రేణప్రవిశంతీం స్వకాంతనుం। తయాసంక్షాలయేత్సర్వ మంతర్దేహగతం మలం॥" అనిఅనగా శంఖచక్ర గదాపద్మ వనమాలాదులచే నలంకృతుడై నాల్గుభుజములతో సూర్యు నతిక్రమించిన తేజస్సుగల వాసుదేవ మూర్తిని ధ్యానించి యాయన పాదములనుండి స్రవించు గంగధారనుతనశిరస్సుపైబడి బ్రహ్మరంధ్రము వెంబడి హృదయము ప్రవేశించినదానిగ జింతించి దానిచేలోపలి మాలిన్యమంతయు గడిగి కొనవలెను - అట్లనే "అపవిత్రఃపవిత్రోవాసర్వావస్థాంగతోపివా। యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః॥" అనియనగా శుచియైగాని యశుచియైగాని యెట్టియవస్థతో నున్నను బుండరీకాక్షునిస్మరించెనేని బాహ్యాభ్యంతరములందు శుద్ధుడగునని - అటుపైని గంచు పాత్రలోనే యివోసియందు దననీడజూచి యదివిప్రునికీవలెను అపుడుమంత్రము-"ఆజ్యంతేజస్సముద్దిష్టమాజ్యం పాపహరంస్మృతం। ఆజ్యంసురాణామాహార మాజ్యేలోకాఃప్రతిష్ఠితాః। కామధేనుషుసంభూతం సర్వక్రతుషు సంస్థితం। దేవానామాజ్యమాహారమతశ్శాంతిం ప్రయచ్ఛమే॥" యనియనగా నాజ్యమే తేజస్సు పాపముహరించునదియునని చెప్పబడినది దేవతలకు యజ్ఞద్వారముగ నాహారమైనది కనుకసర్వలోకములు నాజ్యమందు వశమై యున్నవి మరియునాజ్యమునకు బుట్టువు కామధేనుసంతతియందు - వినియోగమాయజ్ఞములందు - దానిఫలమా సర్వదేవతా తృప్తియేమి చెప్పను కాబట్టియట్టియాజ్యదానమున నాకుబాపశాంతియగుగాకయని దక్షిణతోదానముచేయవలెను - ఇదివిష్ణు ధర్మోత్తరమందు స్పష్టముగ నున్నది- ఆపైనిమధ్యాహ్నమందు స్నానముజేసిబ్రహ్మయజ్ఞముచేయునది-అందు"యద్బ్రాహ్మణానీతి హాసాన్ పురాణానికల్పాన్" అనుశ్రుతివలనను "వేదాథర్వ పురాణానిసేతి హాసానిశక్తితః। జపయజ్ఞప్రసిద్ధ్యర్థం విద్యాంచాధ్యాత్మికీంజపేత్॥" అనియనగా వేదత్రయమునథర్వశ్రుతియు నితి హాసములుపురాణములు యథాశక్తిగ నధ్యాత్మవిద్యను బ్రహ్మయజ్ఞసిద్ధికై పఠింప వలెననియాజ్ఞవల్క్యవచనమున్నందునను పురాణభారతాదుల పాఠమునపుడు విధించియున్నను శూద్రునికి బాఠాధి కారములేనందున శ్రవణమేయతనికి గమార్గంగముగనుక బురాణశ్రవణమే యతనికి బ్రహ్మయజ్ఞమని కొందరంద్రు - అదియుక్తముగాదు ఏమనిన "నమస్కారేణమంత్రేణ పంచయజ్ఞాన్నహాపయేత్॥" అని

యనగా నమస్కారమంత్రముచే బంచయజ్ఞములు చేయవలెను విడువగూడదని యాజ్ఞవల్క్యవచనముచే నతనికి విశేష విధియున్నందునను "యోనమసాస్వధ్వరః" అను శ్రుతిని నమోమంత్రముచే యాగము సుష్ఠుకృతమని చెప్పటచేతను "యజ్ఞోవైనమఃఇతిహి బ్రాహ్మణంభవతి॥" యని యనగా నమో మంత్రము యజ్ఞమే యనిబ్రాహ్మణశ్రుతి యను నర్థముగలవచనమున్నందునను "నమోనమః" అని ముమ్మారుచ్చరింపవలెనని స్మృతిలో జెప్పబడినది-యథార్థమును విచారించినచో వేదాదులయర్థమునకు బాధకలుగునపుడుస్వరూపమాత్రమే గ్రహింప బడుట వలననునమశ్శ్రుతికినమోంతమని యర్థముసంభవింపవచ్చును గనుకను నమోంతములైననామములచే జేయవలెను-ప్రయోగమెట్లనిన దర్భాసనమందు గూర్చుండి యాచమించి "పరమేశ్వరప్రీత్యర్థం బ్రహ్మయజ్ఞంకరిష్యే॥" యని సంకల్పించి యుపస్థముజేసియనగ గుడిపాదముచే నెడమపాదముద్రొక్కుచుదర్భలుమధ్యమందుండునటుల బ్రహ్మాంజలిజేసి యనగగుడికాలుపై వెలికిలించియుంచిన యెడమచేతిపైదర్భలతోగుడిహస్తముబోరిగిలించి "నమోనమోనమః" అని జపించునది-లేదా యపుడు "ఋగ్వేదాయనమః-యజుర్వేదాయనమః - సామవేదాయనమః- అథర్వవేదాయనమః - శిక్షాయైనమః - కల్పాయనమః - వ్యాకరణాయనమః-నిరుక్తాయనమః - జ్యోతిషాయనమః - ఛందోవిచ్ఛిత్యైనమః - అధ్యాత్మ విద్యాయైనమః - ఇతిహాసపురాణేభ్యోనమః - తర్కవిద్యాయైనమః- పూర్వమీమాంసాయైనమః-ఉత్తరమీమాంసాయైనమః" అనిజపించి "దేవతాభ్యఃపితృభ్యశ్చ మహాయోగిభ్యఏవచ।నమస్స్వధాయై స్వాహాయై నిత్యమేవ నమోనమః" అని ముమ్మారు జపించి "విద్యాధ్వరతపోయోనిరయోని ర్విష్ణురీడితః । వాగ్యజ్ఞేనార్చితో దేవః ప్రీయతాం మేజనార్దనః॥" అని యుచ్చరించి జలము స్పృశింప వలెను - ఇకతర్పణము - అది బ్రహ్మణేనమః అని నమశ్శబ్దమునంతమందుంచిన మంత్రములచే జేయవలెను శూద్రునకు నమశ్శబ్దము విధింపబడె గదా యని కొందరందురు - ఇతరులు తృప్యతామిత్యోంకారపూర్వమని కాతీయ సూత్రమందున్న "తృప్యతాం॥" అనుపదము విడుచుటకు బ్రమాణములేనందున నాశబ్దము నంతమందుంచి యేచేయవలెనందురు - కనుక విధి యెట్లనిన - ఆసనమందు కుడి మోకాలు వంచి సమదర్భలు నక్షతలుధరించిన రెండుహస్తములతో వ్రేళ్ల కొనలనుండి జారెడు జలము దేవతీర్థముచానిచే దేవతర్పణము - అదిమదన పారి

జాతమందలి యోగియాజ్ఞవల్క్యకాతీయ సూత్రానుసారముగ జెప్పబడును- ఎట్లనిన - "బ్రహ్మాతృప్యతాంవిష్ణుస్తృప్యతాం-రుద్రః - ప్రజాపతిః - దేవాః ఛందాంసి - వేదాః - ఋషయః - పురాణాచార్యాః-గంధర్వాః - ఇతరాచార్యాః - సంవత్సరస్సావయవః - దేవ్యః- అప్సరసః - దేవానుగాః-నాగాః సాగరాః - పర్వతాః - సరితః-మనుష్యాః-యక్షాః-రక్షాంసి-పిశాచాః - సుపర్ణాః - భూతాని - పశవః-వనస్పతయః - ఓషధయః-భూతగ్రామశ్చతుర్విధస్తృప్యతాం॥" అని చేయునది మరియు నాచార్య చూడామణి మతమందు "ప్రజాపతిస్తృప్యతాం"అనినపైని"దేవాయక్షాస్తథానాగా గంధర్వాప్సరసోసురాః క్రూరాస్సర్పాస్సుపర్ణాశ్చ తరవోజంభకాః ఖగాః। విద్యాధరాజలాధారాస్తథైవాకాశ గామినః।నిరాహారాశ్చయేజీవాః పాపేధర్మేరతాశ్చయే। తేషామాప్యాయనాయైతద్దీయతే సలిలం మయా॥" యని మాతోస్యుక్త ప్రకారమున దర్పణమని యున్నది - ఇకఋషితర్పణము నివీతముజేసుకొని యుత్తరాభిముఖుమైన దర్భలలోనుండి చిటికెనవ్రేలు మూలమునుండి జారెడు ప్రాజాపత్యతీర్థముచేజేయవలెను - అనగా రెండేసి దోసిళులీవలెను-ఎట్లనిన- "సనకస్తృప్యతాం-సనందనః...సనాతనః...కపిలః...ఆసురిః...వోఢః..పంచశిఖః" ఇకపితృతర్పణము - దక్షిణాభిముఖుడై యెడమకాలు మణిచివంచి ప్రాచీనావీతిగా పితృతీర్థమనగ నంగుష్ఠతర్జనులమధ్యమునుండి ద్విగుణదర్భలతోదిలమిశ్రమైనజలము మూడేసిదోసిళులీవలెను- వసవస్తృప్యంతాం-రుద్రాః-ఆదిత్యాః-మరుతః-అశ్వినౌతృప్యేతాం - కవ్యవాలనలస్తృప్యతాం - సోమః-యమః- అర్యమా - అగ్నిష్వాత్తాస్తృప్యంతాం-సోమపాః - బర్హిషదః- ధర్మరాజస్తృప్యతాం - మృత్యుః - అంతకః-వైవస్వతః - కాలః- సర్వభూతక్షయః-ఔదుంబరః-దఘ్నః - నీలః - పరమేష్ఠీ వృకోదరః - చిత్రః-చిత్రగుప్తః" అని జీవత్పితృకుడు సహితమింతవరకు నుద్దేశించునది- అటుపైని స్వపితృ తర్పణము "పితృభ్యోనమ"యని యావాహించి "కాశ్యపగోత్రోస్మత్పితా అముకదాసస్తృప్యతాం"అనిమువ్మారు - ఇట్లుపితామహునికి ప్రపితామహునికి నీవలెను- తిరుగ"పితృభ్యోనమ" యని యారుమారులుగానిమూడుమారులుగాని మధుశబ్దముచేనైనను దోసిలి విడువవలెను - "అస్మన్మాతా కాశ్యపగోత్రా అముకదేవీదాతృప్యతాం" ఇట్లు "పితామహీ - ప్రపితామహీ-సాపత్న్యమాతా" - ఇట్లు "పితృ

భ్యోనమః" అని యావాహించి "మాతామహాః-ప్రమాతామహాః-వృద్ధప్రమాతామహాః" - ఇట్లు "మాతామహీ-ప్రమాతామహీ- వృద్ధప్రమాతామహీ" ఇట్లు "స్వభార్యా-పుత్రః-కన్యా-పితృవ్యః - మాతులః-స్వభ్రాతా-తత్పత్న్యః-పితృష్వసా-మాతృష్వసా - స్వభగినీ - సాపత్న్యభగినీ-సభర్తృకా" అని ముగ్గురియందును - "శ్వశురః-గురుః-సఖా-మిత్రభ్రాతః - "అనియుచ్చరించునది- లేక "ఆబ్రహ్మస్తంబపర్యంతం దేవర్షి పితృమానవాః । తృప్యంతు పితరస్సర్వే మాతృమాతామహాదయః । అతీతకులకోటీనాం సప్తద్వీప నివాసినాం । ఆబ్రహ్మభవనాల్లోకాది దమస్తుతిలోదకం॥" అని తర్పణముజేయవలెను - ఇక మదనపారిజాతమందు హారీతవచనము - "వసిత్వావసనం శుక్లంస్థలేని స్తీర్ణబర్హిణి । విధిజ్ఞస్తర్పణం కుర్యాన్నతుపాత్రే కదాచన॥" యని యనగా శుద్ధవస్త్రము ధరించి దర్భలుపరచిన భూమియందు విధిప్రకారమున దర్పణము జేయవలెను గాని పాత్రమందు జేయగూడదనియున్నది గాని యదియనుద్ధృతజలముచే దర్పణమట్లు చేయవలెనని తాత్పర్యముచే జెప్పినది కనుకనే ఉద్ధృతజలమందు మరియొకవచనమచ్చటనేయున్నది - "పాత్రాద్వాజలమాదాయ స్వయంపాత్రాంతరేక్షిపేత్ । జలపూర్ణేథవాగర్తే నస్థలేనతు బర్హిషి॥" అని యనగా నొకపాత్రనుండి జలముదీసి మరియొక పాత్రలో విడువవలెను లేదా జలపూర్ణమైన గోతిలో విడువవలెను స్థలమందుగాని దర్భలపైగాని విడువగూడదని - యోగయాజ్ఞవల్క్యవచనము "యద్యుద్ధృతేనసించేత తిలాన్ సంమిశ్రయేజ్జలే । అతోన్యథాతు సవ్యేన తిలాగ్రాహ్యావిచక్షణైః॥" అని యనగా జలాశయమునుండి కలశముతో బైకితెచ్చినజలముచే దర్పణముచేయు నెడనుదకమందు తిలలుగలుపవలెను నద్యాదులలో నుదకముచేతనే జేయుచోదిలల నెడమచేతిలోనుంచుకొనవలెననుట - తిలతర్పణము బుత్రవంతుడు గృహామందుజేయగూడదు - అట్లుమరీచివచనము "సప్తమ్యాంరవివారేచ గృహేజన్మదినేతథా । భృత్యపుత్రకలత్రార్థీ నకుర్యాత్తిల తర్పణం॥" అని యనగా సప్తమియందును భానువారమందును గృహామందును జన్మదినమందును బుత్రభృత్యకలత్రాదులక్షేమము గోరువాడు తిలతర్పణము జేయగూడదనుట - ఆపైని "యేకేచాస్మత్కులేజాతా అపుత్రా గోత్రిణోమృతాః । తేగృహ్ణంతు మయాదత్తం వస్త్రనిష్పీడనోదకం॥" అని తీరమందు స్థలమందు వస్త్రము దడిపి

యదివిడువవలెను- ఆచార్యచూడామణియందు "యేఽబాంధవాబాంధవా వాయే న్యజన్మనిబాంధవాః । తేతృప్తిమఖిలాయాంతుయే వాస్మత్తోభికాంక్షిణః।నమో నమః-"అనియుచ్చరింపుచు బట్ట బిడువవలెననియున్నది - అటుపైని సవ్యముచేవి ష్ణుపురాణోక్త తర్పణము జేయునది "దేవాసురాస్తథానాగా యక్షగంధర్వ రాక్షసాః । పిశాచాగుహ్యకాస్సిద్ధాః కూశ్మాండాస్తరవఃఖగాః । జలే చరా భూమిలయా వాయ్వాధారాశ్చ జంతవః । తృప్తిమేతేన యాంత్వాశు మద్దత్తే నాంబు నాఖిలాః । నరకేషు సమస్తేషు యాత నాసుచ యేస్థితాః । తేషా మాప్యాయ నాయైతద్దీయతేసలిలం మయా।యేఽబాంధవాబాంధవా వాయే న్యజన్మని బాంధవాః । తేసర్వేతృప్తిమాయాంతుమయాదత్తై స్తిలోదకైః॥", అని యనగా "దేవాస్తృప్యంతాం" అని మొదలుగ జన్మాంతరబంధువుల వరకు ను దర్పణమీవలెనుట - ఇకసంక్షేపముగ "ఆబ్రహ్మస్తంబపర్యంతం జగత్తృ ప్యతు" అని యొకదోసిలి విడువవలెను - ఆపైని "బ్రహ్మణేనమః- విష్ణవేనమః- రుద్రాయనమః - సవిత్రేనమః-మిత్రాయనమః-వరుణాయనమః॥" అని జలమం దుబూజించి హస్తముచేవిరుగ "బ్రహ్మణేనమః - అగ్నయే-పృథివ్యై- ఓషధీ భ్యోనమః - వాచస్పతయే-విష్ణవే-మహద్భ్యః - అద్భ్యః - అపాంపతయే- వరుణాయనమః" యని తర్పణముజేసి ముఖము దుడుచుకొని "దేవేభ్యోనమః", అని విసర్జింపవలెను - ఇట్లుశూద్రకమలాకరమందు శూద్రునికి స్నాన తర్ప ణాది నిర్ణయము——ఇకదేవపూజ - అది విశ్వేశ్వరుడుమొదలగు పురాతనలిం గములందును తానుస్థాపించినపార్థివలింగాదులందును స్పర్శరహితముగ జే యునది - సాలగ్రామము స్ఫటికమయమైన ద్విజస్థాపితలింగముమొదలగు వాని యందు స్పర్శరహితపూజయుదూరమునుండి చేయవలెను - అట్లునిషేధవచన ము "యదాప్రతిష్ఠితంలింగంమంత్రవద్భిర్యథావిధి । తదాప్రభృతిశూద్రశ్చయో షిద్వాపి నసంస్పృశేత్॥" అని యనగాలింగముప్రతిష్ఠించినది మొదలుకొనిస్త్రీ శూద్రులుముట్టగూడదని నారదీయవచనమనుట - అదియునామముచేజేయవలెను- ఇట్లుస్త్రీకూడజేయవలెను-అట్లుమదనపారిజాతమందువిధవా ధర్మములోస్కాం దవచనము "విష్ణోస్తుపూజనంకార్యం పతిబుద్ధ్యా నచాన్యథా॥" అని యనగా వి ష్ణునిపతిబుద్ధిచేబూజింపవచ్చునని - అచ్చటనేపాద్మవచనము - "ఆదిత్యం గణ నాథంచదేవేంద్రంచయథాక్రమం। నారాయణంవిశుద్ధాఖ్యమంతేచకులదేవతాం",

అనియనగా సూర్యుని గణేశుని నింద్రుని నారాయణుని బూజించి యాపైనిగుల దేవతను బూజించునది- నిగమవచనము "బ్రహ్మాణంవిష్ణుమీశంవా సూర్యమగ్నింగణాధిపం। దుర్గాంసరస్వతీంలక్ష్మీంగౌరీంవానిత్యమర్చయేత్॥" అనగా నీచెప్పినదేవతలలో నొకరినిత్య మర్చింపవలెను-ఇట్లువిధింపబడినందున "జపస్తపస్తీర్థసేవాప్రవ్రజ్యామంత్రసాధనం । దేవతారాధనంచైవ స్త్రీశూద్రపతనానిషట్॥" అనియనగా జపముకృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సు సన్యాసము మంత్రపురశ్చరణము దేవపూజయు స్త్రీశూద్రులకు బతనహేతువులను మనువచనము విధింపని జపాదులకని తెలియునది - మాత్స్యవచనము "సౌవర్ణీ రాజతీవాపి తామ్రీ రత్నమయీ తథా । శైలీ దారుమయీవాపి లోహసంఘమయీతథా । రీతికాధాతు యుక్తావా తామ్రకాంస్యమయీతథా । శుభదారు మయీవాపి దేవతార్చా ప్రశస్యతే ॥ " అనియనగా బంగారు - వెండి- రాగి - రత్నము- శిల - కర్ర - పంచలోహములు - వీనిలో నొకదానిచే నిర్మించిన దేవప్రతిమగావలెను అందునిత్తడి-రాగి- కంచు-శుభమైన దారువుచే జేయబడినది ప్రశస్తము - "అంగుష్ఠపర్వాదారభ్య వితస్తింయావదేవతు । గృహేషు ప్రతిమాకార్యా నాధికాశస్యతే బుధైః॥" అనగా నంగుష్ఠము గుంపు పరిమితి మొదలుగ బండ్రెండంగులముల పరిమితి పర్యంతము గృహమందర్చాప్రతిమజేయవచ్చును అధికముగూడదనుట - భాగవతమందు- "వైదికస్తాంత్రికో మిశ్ర ఇతిమెత్రివిధోమఖః॥" అని యనగపూజావిధి వైదికము తాంత్రికము మిశ్రమనని మూడు విధములుగ నున్నదనుట- శివార్చనచంద్రికలో పాద్మవచనము "వైదికోమిశ్రితోవాపివిప్రాదీనాం విధీయతే । తాంత్రికోవిప్రభక్తస్య శూద్రస్యాపి ప్రకీర్తితః॥" అనియనగా వైదికవిధానము మిశ్రవిధానము విప్రాదులకు విధింపబడినది విప్రభక్తుడైన శూద్రునికి దాంత్రిక విధియని - అందుపచారము లనేక విధములుగ రాఘవ భట్టునిచే బదార్థాదర్శమందు జెప్పబడినవి- ఎట్లనిన- ఆచారచింతామణిలో- "సపర్యా వివిధాఃప్రోక్తాస్తాసామేకాంసమాశ్రయేత్।గంధాదికా నివేద్యాంతాపూజాపంచోప చారికా॥" అనియనగా పూజావిధానము లనేకవిధములుగ నున్నవి - అందొకరీతి నాశ్రయింపవలెను ఎట్లనిన గంధముమొదలునైవేద్య మంతముగ బంచోపచార పూజయనబడును ఇకదశోప చారములు "అర్ఘ్యంపాద్యంచాచమన మధుపర్కా-స నానిచ । గంధాది పంచ

కంచేతి ఉపచారా దశోదితాః॥" అనగా నర్ఘ్యపాద్యాచమన మధుపర్కాస
నములైదును మీదజెప్పినవియును గలసిపదియుపచారములు - ఇకషోడశోపచా
రములు - "ఆసనావాహనే చార్ఘ్యం పాద్యమాచమనంతథా । మధుపర్కా
చమస్నానవసనాభరణానిచ । గంధపుష్పేధూపదీపౌ నైవేద్యంచందనంతథా"
అని- ఇకబదునెనిమిదియుపచారములు - "ఆసనావాహనే చార్ఘ్యంపాద్యమా
చమనంతథా । స్నానంవస్త్రోపవీతంచ భూషణానిచ సర్వశః । గంధపుష్పే
తథాధూపందీపం నైవేద్యమేవచ। మాల్యానులేపనేచైవ నమస్కార విసర్జ
నే॥" అని-ఇకనిరువదారుపచారములు - "ఆసనాభ్యంజనే తద్వదుద్వర్తన వి
రూక్షణె । సంమార్జనం సర్పిరాదిస్నాప నావాహనేతతః । పాద్యమర్ఘ్యా
చమనీయంచ స్నానీయ మధుపర్కకౌ । పునరాచమనీయంచ వస్త్రయజ్ఞోపవీ
తకె । అలంకారో గంధపుష్పే ధూపదీపౌ తథైవచ । తాంబూలానిచ నై
వేద్యం పుష్పమాలాస్తథైవచ । అనులేపంచ శయ్యాచ చామరంవ్యజనంతథా।
ఆదర్శ దర్శనంఛత్రం నమస్కారో థవర్తనం । గీతవాద్యేచ దానాని స్తుతి
హోమప్రదక్షిణం । దంతకాష్ఠప్రదానంచ తతోదేవ విసర్జనం । ఉపచారా
ఇమేజ్ఞేయాష్షడ్వింశత్సుర పూజనే॥" అనియనగా నాసనముగంధతైలమంటుట
రుద్దుట మార్జనము ఘృతాదులచే స్నాపనము నాపైయావాహనాదులు ప్రసి
ద్ధము లిట్లిరువదారును దెలియునది - ఇట్లిరువది నాల్గుపచారములుగూడదాం
త్రిక పూజయందున్నవి - ఇందులో యథావిభవముగ నొకపక్షము నవలంబిం
చునది- బహ్వృచపరిశిష్టమందు - "ఏకంవినాయకేకుర్యాద్ద్వేసూర్యే త్రీణిశంక
రే । చత్వారికేశవె దద్యాత్సప్తాశ్వత్థేప్రదక్షిణాః॥" అనియనగా గణేశునికొ
కప్రదక్షిణము సూర్యునికి రెండును శంకరునికి మూడును విష్ణునకు నాల్గును నశ్వ
త్థమునకు నేడును ప్రదక్షిణములుచేయునది-మరియొకగ్రంథమందు "ఏకాచండ్యాం
రవేస్సప్తతిస్రోదద్యాద్వినాయకే । చతస్రోవిష్ణవే దేయాశ్శివస్యార్ధ ప్రదక్షి
ణా॥" యనియున్నది - అనగా చండీదేవి కొకటియురవికినేడును విఘ్నేశునికి
మూడును విష్ణునకు నాల్గును శివునికి ప్రదక్షిణలో సగమును జేయవలెనసుట- అ
ర్ధప్రదక్షిణయెట్లనిన "వృషంచండం వృషంచైవ సోమసూత్రం పునర్వృషం।చం
డంచ సోమసూత్రంచ పునశ్చండం పునర్వృషం॥" అనియనగా సోమసూత్రము
దాటగూడదని నిషేధమున్నందున - నీశ్వరునకెదురుగ నుండునంది యొద్దనుండి

యుత్తరమందుండు చండీశ్వరుని యొద్దకు నక్కడనుండి తిరుగనందియొద్దకు వచ్చి దక్షిణమునుండి సోమసూత్రపర్యంతము వెళ్లి తిరుగానందియొద్దకు వచ్చి చండీశ్వరుని పర్యంతము నక్కడ నుండి సోమసూత్ర పర్యంతము వెళ్లితిరి గి చండీశ్వరుని యొద్దకు వచ్చి నందియొద్దకు రావలెనని - "అపసవ్యం యతీనాంతు సవ్యంతు బ్రహ్మచారిణాం । సవ్యాపసవ్యం గృహిణా మేవంశంభోః ప్రదక్షిణా॥" అనియనగా యతులపసవ్యముగను బ్రహ్మచారులు సవ్యముగను గృహస్థులు సవ్యాప సవ్యములు గలియునట్లుగను శివాలయమందు బ్రదక్షిణ జేయవలెను అట్లాగ్నేయమందును -"ప్రదక్షిణత్రయంకుర్యాచ్ఛివస్యాయతనే బుధః॥" అనగాశివాలయమందు మూడుప్రదక్షిణలు చేయునదియనియున్నది - లైంగమందు - "సవ్యంవ్రజేత్తతో ఽసవ్యంప్రనాళంనైవలంఘయేత్॥" అనియున్నది అనగాసవ్యమనగనెడమ భాగమందు జేసి యాపైని గుడిభాగమందు బ్రదక్షిణముసోమసూత్రము దాటగూడదని - మరియును"ఉరసాశిరసాదృష్ట్యామనసావచసాతథా । పద్భ్యాంకరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే ॥" అనగా నీమెనిమిదింటిచే వంగుట యష్టాంగ ప్రణామము-పూజ దేవతీర్థముచే జేయవలెను - అట్లుహారీతవచనము "మార్జనార్చనబలికర్మభోజనాని దేవతీర్థేన"యనిమార్జనము నర్చనము బలికర్మయు భోజనమును దేవ తీర్థముచే జేయవలెననుట - బ్రాహ్మమందు - "బ్రహ్మంగలగ్నం విప్రేభ్యోవైష్ణవంచ ప్రదీయతె । రుద్రాంగలగ్నమగ్నౌతు దహేత్సర్వంచతత్క్షణాత్ । శిష్టేభ్యస్త్వథదేవేభ్యో దత్తందీనేషునిక్షిపేత్॥" అనియనగా బ్రాహ్మణ ప్రసాదమును విష్ణుప్రసాదమును బ్రాహ్మణులకీ వచ్చును - రుద్రప్రసాదమగ్నియందువ్రేల్చవలెను- మరియును శిష్టులకును దేవతలకు సమర్పించిన ద్రవ్యము వారిప్రసాదముగ దీనులకీవలెనుగాని తానుదినగూడదు - మదన పారిజాతమందుగారుడవచనము "ధాత్రీఫలేనయత్పుణ్యంజయంత్యా స్సముపోషణే । ఖగేంద్రసలభేన్మర్త్యస్తులసీ పూజనేనతత్ ॥" అనగా జయంతినుపవసించి యుసిరికెఫలము భక్షించినచో గల్గెడు పుణ్యమోగరుడుడ తులసీపూజచే సిద్ధించు ననుట - నృసింహపురాణమందు -"శతపుష్పం బిల్వపత్రంచంపకం తగరంతథా । కరవీరంతథాశ్వేతం పలాశంకుశపుష్పకం।నవమాలాప్యశోకంచ సేమంతీకుబ్జమాలతీ।త్రిసంధ్యంచతథాశ్వేతంకుందంచశతపత్రకం।మల్లికాచైవజాతీచ సర్వపుష్పావ్విశిష్యతే॥" అనగా

నీపుష్పములు దేవపూజకు ప్రశస్తములు అనగా పెద్దసదాపచెట్టు పువ్వులు - బి ల్వము - సంపంగి - తొగరు - గన్నేరు - మోదుగు - గ్రంధిపర్ణి-నవమాల-విర జాజి - అశోకము-చేమంతి - పొట్టిజాజి-త్రిసంధిపువ్వులు- బొండుమల్లె-తామర - మల్లె- జాజి- యివి-పూజార్హములగు పత్రములునచ్చటనే చెప్పబడినవి- అపా మార్గం భృంగరాజంశమీపత్రంచఖాదిరం । దూర్వాచ కుశపత్రంచచందనం మరుకంతథా । తతశ్శ్రేష్ఠం బిల్వపత్రం తతశ్చ తులసీవరా । పల్లవాన్యపిచై షాంస్యుశ్శస్తాన్యర్చావిధౌహరేః । అగస్త్య వృక్షసంభూతైః కుసుమైరసితై స్సితైః । యేచర్చయిష్యంతి దేవేశంతైఃప్రాప్తం వైష్ణవంపదం । తులసీమా లయా విష్ణుః కేతక్యావాపి పూజితః । సమాస్సహస్రం సుప్రీతోభవనే మధు సూదనః॥" అని యనగా-దుచ్చెన - భృంగరాజము-జమ్మి-చండ్ర-దూర్వ- దర్భ- చందనము- మరువకము- వీనిపత్రములునుమంచివి మారేడుపత్రము మిక్కిలిమంచి ది- తులసి యంతకంటె మంచిది- వీనిచిగుళ్లుగూడ విష్ణుపూజకు శుభములు మరి యు నగిసెపువ్వులు తెల్లనివిగాని నల్లనివిగాని పూజించెనేని విష్ణులోకము దొర కును తులసీమాలచే కేతకీమాలచేగాని విష్ణునర్చించెనేని వేయువత్సరములుపూ జించిన ఫలములభించును - ఇకనీశ్వరపూజకు వర్జ్యములు "జపాబంధూక సిం దూరం తథాత్రైసంధికేహ్యుభె । నదంతీకేతకీయూధీమాలతీకుటజానివా । ఘుసృణంచకుమారంచ ప్రమాదేనాపి నార్చయేత్ ।బర్బరీసర్జ పత్రాణితథా చకుముదద్వయం॥" అనగా దాసాని-మంకెన-వావిల-వీనిపువ్వులుత్రిసంధిపువ్వులు- రెండువిధములవి-నదంతిపువ్వులు మొగలిపువ్వులు-గులివిందలు-మాలతి-యంకుడు- కుంకుమపువ్వు-ఉలిమిరి-వాలింట-మద్దివీనిపత్రములును రెండువిధములగలువయు గూ డదు - విష్ణురహస్యమందు నిషేధవచనము - "జలంపర్యుషితంత్యాజ్యంపత్రాణికు సుమానిచ । తులస్యగస్త్యబిల్వానిగాంగం వారినదుష్యతి॥" అనియనగాగంగో దకము తప్పదక్కినజలమొకదినముదాటినచో బర్యుషితమనబడునదినిషిద్ధము ఇట్లు తులసి యగిసెపువ్వులుబిల్వముతప్పదక్కినపత్రపుష్పములునుతొలిదినమున దెచ్చిన వి మరునాడుపనికిరావు-తక్కినవిశేషమునిర్ణయసింధువునందునుబూర్తకమలా కరమందునుదెలియునది-ఇకదీర్థమహిమ-స్కాందమందు "సాలగ్రామోద్భవోదే వోయత్రద్వారవతీభవః।ఉభయోస్స్నానతోయేనబ్రహ్మహత్యానివర్తతే॥"అన గాసాలగ్రామమునకు ద్వారకాచక్రమున కభిషేకించి యాతీర్థము గ్రహించె

నేని బ్రహ్మహత్యయైననుబోవును - హేమాద్రిలో లక్షణకాండమందు స్కాం
దవచనము "కుంకుమంచందనం పత్రం నైవేద్యం కుసుమంజలం । సాలగ్రామశి
లాలగ్నం తీర్థకోటి శతాధికం"అనియున్నది అనగా కుంకుమ చందనము పత్ర
ము నైవేద్యము పుష్పము జలమును సాలగ్రామమునందు సమర్పించినదినూరుకో
ట్లతీర్థములకంటె నెక్కుడు పవిత్రము - పాద్మమందు-సస్నాతస్సర్వతీర్థేషు
సర్వయజ్ఞేషుదీక్షితః । సాలగ్రామశిలాతోయైర్యోభిషేకంసమాచరేత్ । గంగా
గోదావరీరేవానద్యోముక్తి ప్రదాస్తుయాః । తావసంతీహ సర్వత్ర సాలగ్రా
మ శిలాజలే॥" అనియనగా సాలగ్రామతీర్థముచే నభిషేక మాడుజనుడు స
ర్వతీర్థములందు స్నానముజేయు ఫలమును సర్వయజ్ఞములను జేసిన ఫలము
నొందును ఏమనిన గంగయు గోదావరియు నర్మద మొదలగు ముక్తి ప్రద
ములగు నదులన్నియు సాలగ్రామ తీర్థమందున్నవి - గౌతమాంబరీష సంవా
దమందు - " యేషాం ధౌతాంఘ్రిగాత్రాణి హరేః పాదోదకేనవై । అం
బరీష గృహే తేషాం దాసోహంవశగస్సదా । హరేస్స్నానావశేషంతు
జలంయస్యోదరేస్థితం । అంబరీష ప్రణమ్యోచ్చైః పాదపాంసుః ప్రగృహ్యా
తాం । గర్జంతి తావదన్యాని తీర్థాని భువనత్రయే । యావన్నప్రాప్యతే
తీర్థం సాలగ్రామాభిషేచనం । జన్మప్రభృతిపాపానాం ప్రాయశ్చిత్తం
యదీచ్ఛసి । సాలగ్రామశిలావారి పాపహారి నిషేవ్యతాం॥" అని అనగానో
యంబరీషమహారాజా హరిపాదోదకముచే దడిసిన గాత్రముగలవారి గృహమం
దుదాస్యముజేయుదును హరిపాదోదకము త్రావినవారికి నమస్కరించి వారి
పాదపరాగము స్వీకరించునది - సాలగ్రామతీర్థము లభించకున్నంతకునితర స
ర్వతీర్థములు గర్వించుట ఆపైనక్కరలేదు జన్మమొదలుగ జేయుపాపములకు
ప్రాయశ్చిత్తముగోరితివేని సాలగ్రామతీర్థమును సేవింపుమనుట - నృసింహపు
రాణమందు - "గంగాప్రయాగ గయపుష్కరనైమిశాని పుణ్యానియాని కురు
జాంగలయామునాని । కాలేనతీర్థ సలిలంవినిహంతి తేషాంపాదోదకంభగవ
తస్తు పునాతి సద్యః॥ బ్రహ్మచారీ సవ్రతీచ ఆశ్రమీచ సదాశుచిః । విష్ణు పా
దోదకం యస్యముఖేశిరసి విగ్రహే॥" అని యనగా గంగప్రయాగము గయ పు
ష్కరము నైమిశము మొదలగు కురుజాంగలయామున క్షేత్రములందలితీర్థజల
ము చిరకాలముసేవించినచో బవిత్రముజేయును హరిపాదోదకమపుడె పవిత్రము

జేయును విష్ణుపాదోదకమును శిరసునందును ముఖమందును గ్రహించుచో బ్రహ్మచారికి వ్రతసాఫల్యమగు గృహస్థునికి సదాశుద్ధి గలుగు ననుట - స్మృత్యర్థ సారమునందు "దేహశ్శుద్ధ్యతిచాప్యాత్మా పీత్వాపాదోదకంహరేః।నిత్యేనైమిత్తికేకామ్యే పీత్వాభుక్త్వాన దుష్యతి॥"అనగా హరిపాదోదకముద్రావినచో దేహము నాత్మయు శుద్ధినొందును నిత్యనైమిత్తిక కామ్యకర్మలందు విష్ణుపాదోదకము ద్రావి యనంతరమున భుజించెనేని దోషములేదు - ఇక్కడ కృత్వా యని పాఠాంతరము అపుడు నిత్యముకామ్యమునైన యేకాదశీ వ్రతాదికమందును నైమిత్తికమనగ సాంవత్సరికశ్రాద్ధాదికమందును పాదోదకముద్రావికర్మ చేసినను దోషములేదని యర్థము - మరియేమనిన - "జలస్యాపినరశ్రేష్ఠప్రాశనాదౌషధాదృతే । నిత్యక్రియానివర్తేత కామ్యనైమిత్తికైస్సహ॥"యని కాళికాపురాణములో నున్నందున ననగా నౌషధము తప్పతక్కిన జలపానమైనను జేసినచో నిత్యనైమిత్తిక కామ్యములు చెడుననియున్నందునను "అభుక్తేభుక్తవత్తోయం॥"అని యనగ జలముద్రావినచో భుజించినట్లేయని నిషేధమున్నందునను తీర్థపారణజేసి కర్మయెట్లు చేయుటయనిన సామాన్యనిషేధము విశేషవిధిచే బాధింపబడును - మరియును రాగప్రాప్తమైన జలపానము నిషేధించుటచేనిషేధము సఫలమగును గనుక తీర్థపానవిధినిగూడ బాధింపజాలదుమరియును "విష్ణ్వర్చాయాం శిలాధీర్గురుషునరమతిర్వైష్ణవేజాతిబుద్ధిర్విష్ణోర్వావైష్ణవానాం కలిమలమథనేపాద తీర్థేంబు బుద్ధిః । విష్ణోస్తన్నామ్ని మంత్రేసకలకలుషహే శబ్దసామాన్యబుద్ధిర్విష్ణౌసర్వేశ్వరేశే తదితరసమధీర్యస్యవా నారకీసః॥" అని యనగాభగవంతుని యర్చావిగ్రహమందు శిలాబుద్ధియుమంత్రమునుపదేశించిన గురువులందు మనుష్యలేయను బుద్ధియు విష్ణుభక్తునియందు జాతితారతమ్యబుద్ధియు విష్ణుని యొక్కగాని తద్భక్తుల యొక్కగాని కలిమలము హరించుపాద తీర్థమందు నీళ్లనియెడు బుద్ధియు సకలపాపములు హరించుభగవంతుని నామమందుగాని మంత్రమందుగాని శబ్దసామాన్యములో నిదియనుబుద్ధియు సర్వేశ్వరుడైన విష్ణునందితరసామ్యబుద్ధియు గలుగువాడు నరకపాతమునందునని నిషేధమున్నందున తీర్థపానము జలపానమేయనిన ప్రత్యవాయముగూడ సంభవించును- ఇట్లుతీర్థపారణము పూజాంతమందును గావచ్చును అదియుత్తరాంగముగదా- కాబట్టి యుపవాసదినమందును కర్మకు బూర్వమందును తీర్థము గ్రహింపని

వారు భ్రాంతులు - "అశితాన శితాహ్యేపో జలేనైవతుపారయేత్॥" అని యనగా జలపానము భోజనాభోజనరూపము గనుక దానిచే గర్మసమాప్తి జేయవచ్చునని విధిగనబడుచున్నదని విష్ణువాజపేయులు చెప్పిరి - గారుడపురాణమందును - "జలంనయేషాంతులసీవిమిశ్రంపాదోదకం చక్రశిలాసముద్భవం।నిత్యంత్రిసంధ్యం ప్లవతేనగాత్రం ఖగేంద్రతే ధర్మబహిష్కృతానరాః॥" అనియున్నది అనగా నిత్యము మూడు సంధ్యలందును స్నానముచేయక సాలగ్రామ శిలాచక్రమందలి తులసీ మిశ్రమైనపాదోదకమును గ్రహింపనివారు ధర్మమున కనహర్హులై చెడుదురనుట - ఆహ్నికప్రదీపమందు - "సూతకేమృతకేవాపి ఆశౌచం నైవవిద్యతే । యేషాంపాదోదకంమూర్ధ్ని ప్రాశనం యేచకుర్వతే" అనియున్నది - అనగావిష్ణుపాదోదకమును ద్రావి శిరస్సునందు ధరించువారికి జాతాశౌచమృతాశౌచములు సహితములేవు అనగా నట్టి శుద్ధిగలుగు ననుట . "అంతకాలేపి యస్యేహ దీయతే పాదయోర్జలం । సోపి సద్గతిమాప్నోతిపాపాచారో బహిష్కృతః। భుక్త్వాపీత్వాపిశుద్ధస్స్యాత్పీత్వాపాదోదకంహరేః" అనియు నున్నది అనగా పాపాచరణముచే జాతిభ్రష్టుడైనవానికినంత కాలమందైనను హరిపాదోదకము దొరికెనేని సద్గతినొందును అభక్ష్యము భక్షించియు నపేయముద్రావియు హరిపాదోదకము ద్రావెనేని శుద్ధుడగుననుట - స్కాందమందు శివవచనము - "దృష్టిపూతంతుయత్తోయంవిష్ణునాప్రభవిష్ణునా।తద్వై పాపహరం పుత్ర కింపునః పాదయోర్జలం॥" అనియనగావిష్ణునివేదింపబడియాయనదృష్టిచే బవిత్రమైన జలమేసర్వపాపముల నణచును సాక్షాత్తుగా నాతనిపాదోదకము పాపహరమని చెప్పవలెనా - యనుట-విష్ణురహస్యమందు- "విష్ణుపాదోదకంపీత్వా పశ్చాద శుచిశంకయా । యశ్చాచామతి సంమోహాత్ బ్రహ్మహత్యాంస విందతి॥" అనియున్నది అనగా హరిపాదతీర్థముద్రావి యాచమింపనిచో నశుచినగుదు నను సంశయముచే నాచమనముజేయునజ్ఞుడు బ్రహ్మహత్య నొందుననుట - గారుడమందును - "పాదోదకంపిబేన్నిత్యం నైవేద్యం భక్షయేద్ధరేః । శేషంచ మస్తకేధార్య మితివేదానుశాసనం॥" అనియున్నది అనగా నిత్యముహరిపాదోదకము ద్రావిహరినైవేద్యము భక్షించి శేషమును శిరసునందు ధరింపవలెనని వేదముశాసించుననుట - మరియును "సాలగ్రామ శిలాతోయమపీత్వాయస్తుమస్తకే । ప్రక్షేపణం ప్రకుర్వీత బ్రహ్మహా సనిగద్యతే। సాల

గ్రామశిలాతోయంపిబేత్సోమకరేణతు । అజ్ఞానాద్దైందవం ప్రోక్తం జ్ఞానాదబ్దం సమాచరేత్ । విష్ణోః పాదోదకం పీత్వా కోటిజన్మాఘనాశనం । తదేవాష్ట గుణంపాపం భూమౌ బిందునిపాతనాత్॥" అని యనగా సాలగ్రామతీర్థము నుద్రావకమున్ను శిరస్సునధరించెనేని బ్రహ్మహత్యాదోషము నొందును - సాలగ్రామతీర్థమునెడమ హస్తముచే గ్రహించెనేని నబుద్ధి పూర్వకమైనచో జాంద్రాయణము జ్ఞానపూర్వకమైనచో నొకవత్సరము చేయవలెను హరిపాదోదకముద్రావినచో గోటిజన్మముల పాపము నశించును - త్రాగునపుడు భూమియందొకబిందువైనబడినచో దాని కెనిమిదిరెట్టులు పాపముసంభవించుననుట- భక్తిచంద్రోదయమందును - "ఆయసేచతథాకాంస్యే కాష్ఠే వాలాబుకేతథా । ఉద్ధృత్యపాదసలిలం మద్యతుల్యం వినిర్దిశేత్ । శ్రీవిష్ణోః పాదసలిలం కరే కృత్వా ముఖేక్షిపేత్ । అదత్వా పిబతేతోయం రౌరవం నరకం వ్రజేత్॥" అని యున్నది యనగానినుపపాత్రకంచుపాత్ర కర్రపాత్ర యానబగాయడొక్క- వీనిలో సాలగ్రామ తీర్థముగ్రహించెనేని మద్యతుల్య మగును - కనుక హస్తమందుంచి త్రాగవలెను మరియును విష్వక్సేనాదులకు మున్నిచ్చి త్రాగవలెనుగానిచో రౌరవనరకమునొందుననుట- గ్రహణమంత్రము హలాయుధమందున్నది - "అకాలమృత్యుహరణం సర్వవ్యాధి నివారణం । విష్ణోఃపాదోదకంపీత్వాశిరసాధారయామ్యహం॥" అని మరియు హేమాద్రిలో మాధవీయములోను స్కాందవచనము "ఏకాదశ్యాముపోష్యాథ యోశ్నాతిద్వాదశీ దినే । నైవేద్యం తులసీమిశ్రం హత్యాకోటివినాశనం॥" అని యనగా నేకాదశి యందుపవసించి ద్వాదశి యందు దులసిగలసిన నైవేద్యముభక్షించెనేని కోటిహత్యలు నశించుననుట- ఇక శ్రీదత్తీయమందు జెప్పినదిమాత్రమనభిమతముఏమనిన- "హుత్వాభక్షయంతి"యనునట్లునివేదనమునకును భక్షణమునకు సమానకర్తృకత్వమనగా నివేదన జేసినవారె భుజింపవలెననియున్నది అన్యుడు నివేదనజేసినద్రవ్యమందు దనకు స్వత్వములేదుగదా - మరియును "దేవద్రవ్యం గురుద్రవ్యం యత్నేన పరి వర్జయేత్॥" అని నిషిద్ధము దేవద్రవ్య స్వీకారము మరియు "స్పృష్ట్వాదేవలకంచైవసవాసాజలమావిశేత్॥" అనియును "స్పృష్ట్వాయూపందివాకీర్తిం దేవద్రవ్యోపజీవినం । సవాసాజలమావిశ్య ఘృతం ప్రాశ్య విశుద్ధ్యతి॥" యనియు దేవార్చకుని స్పృశించుటకే నిషేధమున్నది - అనగా యూపస్తంభమును మంగలి

వానిని పూజారిని స్పృశించెనేని సచేలస్నానము జేసి ఘృతము భక్షించినచో శుద్ధుడగుననుట - తక్కినది శేషము నే జేసినయాచారదీపమునందు దెలియునది—

ఇకశూద్రునికి వైశ్వదేవము - అందుశంఖవచనము - "పంచయజ్ఞవిధానంతు గృహీనిత్యం నహాపయేత్॥" అని యనగా గృహస్థుడు నిత్యము పంచయజ్ఞములాచరించుటవిడువగూడదనుట యమవచనము "బ్రహ్మయజ్ఞో దేవయజ్ఞః పితృయజ్ఞస్తథైవచ । భూతయజ్ఞో౽న్యయజ్ఞశ్చ పంచయజ్ఞాః ప్రకీర్తితాః ॥" అని- అదియును లౌకికాగ్నియందు జేయునది- వివాహాగ్నియందాచారమని విజ్ఞానేశ్వరుడు - కనుకనే తంత్రరత్నమందు స్థపతీష్టి లౌకికాగ్నియందు జెప్పబడినది- కనుక లౌకికాగ్నియందైనను శూద్రునకుగాదని చెప్పువారు భ్రాంతులు - ఇట్లు విజ్ఞానేశ్వరు డపరార్కుడు మేధాతిథి మొదలగు వారంద్రు - అదియును పాకము జేసిన యగ్నియందె కావలెను - "గృహ్యాగ్నౌతుపచే దన్నం లౌకికే వాపి నిత్యశః । యస్మిన్నగ్నౌ పచేదన్నం తస్మిన్ హోమోవిధీయతే॥" యని మనువచనము - అనగా వివాహాగ్నియందుగాని లౌకికాగ్నియందుగాని పాకముజేయునది పాకముజేసిన యగ్నియందే హోమము జేయవలెననుట-సంభవింపనియెడ- శాతాతప వచనము - "లౌకికే వైదికే వాపి హుత్వోత్సృష్టే జలే క్షితౌ । వైశ్వదేవస్తు కర్తవ్యః పంచసూనాప నుత్తయే॥" అనియనగా "ఖండనీ పేషణీ చుల్లీ ఉదకుంభీచ మార్జనీ" అను నైదు హింసాస్థానముల పాపము బోవుటకు లౌకికాగ్నియందుగాని వైదికాగ్నియందుగాని హోమముజేసి శేషముచే శుద్ధభూమియందు బలియిచ్చి వైశ్వదేవము చేయునది యనుట - అదియుపక్వమైన యన్నముచే గూడ జేయవచ్చును స్థపతీష్టివలెనే అట్లుగానిచో దానికి గూడ నామాన్నమే కావలయునని కొందరంద్రు-స్మార్తగౌడులుమాత్రము "పక్వముచ్ఛిష్టముచ్యతే" యని నిషేధమున్నందున నామద్రవ్యముచేతనే కావలెనంద్రు - అపుడు వైశ్వదేవమందు నానాప్రకారములు మన్వాదులచే జెప్పబడినవి-అందు మనుస్మృతిలో జెప్పినది యగ్నిలేని ద్విజునికని తెలియునది - అతనికి గృహ్యాగ్నిలేనందున కాత్యసూత్రోక్తమం దధికారములేదని స్మృతికౌముదీకారుడు చెప్పును- అదిచింత్యము - నిరగ్నికి శాకలమంత్రములచే హోమాదికము చెప్పబడినది - అట్లు మదన పారిజాతమందు వసిష్ఠవచనము - "అనగ్నికస్తుయో విప్రస్సోన్నం వ్యాహృతిభిస్స్వయం। హుత్వాశాకలమంత్రైస్తు శేషాద్భూత బలింహరేత్॥" అనియన

గా నగ్నిహీనుడైన విప్రుడు స్వయముగ నన్నము వ్యాహృతులచే వేల్చి శాకల మంత్రములచే శేషాన్నమున భూతబలినీవలెననుట - శాకల మంత్రములనగా "దేవకృతస్యైనసో" యనునారును - శూద్రునికిగూడ మీదజెప్పినట్లు కాతీయ కర్మ చెప్పబడినందున నీదేవతానామముచే హోమముగాని మనూక్తముగాదు- శూద్రునికి వేదము వినుటలేనందున నాకర్మయం దధికారములేదుకదా - కనుక వైశ్వదేవము విధింపకుండెడు కఠశాఖ మొదలగుదానియందు మనూక్తమని తెలియునది - లేదా శూద్రులకు బురాణశ్రవణమం దధికారమున్నందున బురాణములో జెప్పిన వైశ్వదేవమే వారిచే జేయబడవలెను - ఎట్లనిన మార్కండేయ పురాణమందు "తతస్సంపూజ యేద్వహ్నిం దద్యాచ్చైవాహుతీః క్రమాత్। ప్రథమాం బ్రహ్మణే దద్యా త్ప్రజానాం పతయే తతః । తృతీయాం చైవ గృహ్యేభ్యః కశ్యపాయ తథాపరాం । తతో నుమతయే దద్యాద్దద్యాద్గృహబలిం తతః । పర్జన్యాంభోధరిత్రీణాం దద్యాత్తు మణికే త్రయం । వాయవే ప్రతి దిగ్భ్యశ్చ దిగ్భ్యః ప్రాచ్యాదితః క్రమాత్ । బ్రహ్మణే చాంతరిక్షాయ సూర్యాయ చ యథాక్రమం । విశ్వేభ్యశ్చైవ దేవేభ్యో విశ్వభూతేభ్య ఏవ చ । ఉషసే భూతపతయే దద్యాచ్చోత్తరత స్తతః । స్వధానమ ఇత్యుక్త్వా పితృభ్యశ్చాపి దక్షిణే । కృత్వాపసవ్యం వాయవ్యాం యక్ష్మైతత్రావనేజనం । తతస్తోయము పాదాయ తేషాం నామ్నాక్షిపేద్బుధః॥" అనియనగా నటుపైని వహ్నిని బూజించి క్రమముగ నాహుతు లీవలెను ఎట్లనిన మొదట బ్రహ్మనటుపైని ప్రజాపతికి నాపై గృహ్యదేవతలకు నానంతరమున గశ్యపునికి నావెనుక ననుమతికి నీవలెను - ఆపై గృహబలినీవలెను పర్జన్యునికి జలదేవతకు భూమికిని మధ్య మందీవలెను - వాయువునకు ప్రతిదిక్కులకు దిక్కులకు ప్రాచ్యాదిక్రమముగ నీవలెను బ్రహ్మకు నంతరిక్షమునకు సూర్యునికిని విశ్వే దేవులకు విశ్వభూతములకు ఉషస్సునకు భూతపతికి నుత్తరమందును స్వధానమయని పితృదేవతలకు దక్షిణమందు నపసవ్యముతోనిచ్చి వాయవ్యమందు యక్ష్మదేవతకవనేజనము ఆపైనుదకము గ్రహించి వారినామములచే భూమియందు జల్లవలెను - విష్ణుపురాణమందు నిట్లుహోమము జెప్పి బలిలో విశేషము చెప్పబడినది "తచ్ఛేషం మణికే పృథ్వీపర్జన్యాద్భ్యః క్షిపేత్తతః । ద్వారేధాతుర్విధాతుశ్చ మధ్యే చ బ్రహ్మణః క్షిపేత్ । ఇంద్రాయ

ధర్మరాజాయవరుణాయ తథేందవే । ప్రాచ్యాదిషు బుధోదద్యాద్ధుత శేషాత్మకంబలిం । ప్రాగుత్తరేచదిగ్భాగేధన్వంతరి బలింవిదుః । వాయవ్యే వాయవేదిక్షు సమస్తా సుతతో దిశాం । బ్రహ్మణేచాంతరిక్షాయ భానవే చతీపేద్బలిం । విశ్వేదేవాన్విశ్వభూతాం స్తతో విశ్వపతీన్పితౄన్ । యక్ష్మాణంచ సముద్దిశ్య బలిందద్యాన్నరేశ్వర।" అనికాతీయ సూత్రమందు నిట్లనె బలి హరణము కించిన్న్యూనముగ జెప్పబడినది - కనుకశూద్రున కీవిధియే యుక్తము - అపుడు "స్వాహాకారోనమస్కారో మంత్రశ్శూద్రేవిధీయతే" యని భారతమందున్నందున హోమమందుస్వాహాశబ్దముబలియందునమశ్శబ్దమునసిస్మృతికౌముదిఅదియుక్తముగాదు "నమస్కారేణ మంత్రేణ" యనివిశేషవచనమున్నది - అట్టిబలిదానము గృహప్రదేశములందె చేయవలెను - లేదా అగ్నికి వెనుకభాగమందైనను జేయవలెను - ఇకప్రయోగము - దర్భలు ధరించి యాచమించి ప్రాణాయామముజేసి దేశకాలముల గీర్తించి "పంచసూనాపనుత్తయెపరమేశ్వర ప్రీత్యర్థం వైశ్వదేవం కరిష్యే" యని సంకల్పించిస్థండిలమునలికితుడిచియంగుష్ఠానామికలచే మృత్తికద్రవ్వి ప్రోక్షించి లౌకికాగ్ని బ్రతిష్ఠించి "అగ్నయేనమః-ముఖంయస్సర్వదేవానాం హవ్యభుక్కవ్య భుక్తథా । పితౄణాంచ నమస్తస్మై విష్ణవే పావకాత్మనే" యనిపూజించి చుట్టును బ్రోక్షించియగ్నియందు చరువును వండి గాని గృహపాకాన్నముచేగానియాజ్యముగలపినతండులములచేగానిపళ్లచేగాని చేయవలెను-అట్టిద్రవ్యమగ్నియందుంచితీసిఘృతముగలపిహస్తముచే వ్రేల్చవలెను-ఆహుతిపరిమాణముత్రేళ్ల పండ్రెండుగుంపులనిండననగా గొణిదెడుగానియుసిరికెకాయపరిమితిగానివ్రేల్చునదిఎట్లనిన "అగ్నయేనమః-ఇదమగ్నయెనమమ" యనిత్యాగము-ఈచొప్పున "వాయవే-సూర్యాయ-ప్రజాపతయె-అగ్నయె-బ్రహ్మణె" యిట్లారును వ్రేల్చునది-యిదిశాకలప్రయోగము - యికపౌరాణము - "బ్రహ్మణె-ప్రజాపతయె - గృహ్యేభ్యః - కశ్యపాయ - అనుమతయె - విశ్వేభ్యోదేవేభ్యః - అగ్నయెస్విష్టకృతె" - అని - ఆపైనిచుట్టునుబ్రోక్షించి- విభూతిధరించినమస్కరించునది- విజ్ఞానేశ్వరమతమందు "దేవతాభ్యః పితృభ్యశ్చమహాయోగిభ్యఏవచ।నమస్స్వధాయైస్వాహాయైనిత్యమే వనమోనమః॥" అనుమంత్రముచే నొకమారు హోమము - నమః అనుమంత్రముచే నొకమారు హోమము - నమఃఅనుమంత్రముచేతనే హోమమని కొందరు - మదన పారిజాతమందు పరిశిష్టవచనము

"శాకంవా యదివాపత్రంమూలంవాయది వాఫలం । సంకల్పయేద్యదాహారే తే నాగ్నౌజుహుయాదపి॥" అనియున్నది అనగా కూరగాని యాకుగాని మూలము గాని ఫలముగాని తనకాహారముగ నిశ్చయించుకొన్న వస్తువును హోమము చేయునది - యనుట - వ్యాసవచనము -"జుహుయాత్సర్పిషాభ్యక్తం తైలక్షారవివర్జితం । దధ్యక్తంపయసాభ్యక్తంతదభావేంభసాపివా॥" అనియనగా నూనె యుక్షారము లేకుండగ నేతితోనైనను పెరుగుతో పాలతోనైనను దొరకనిచో నుదకముతోనైనగలపి హోమముజేయునది - యని - చతుర్వింశతి మతమందు - "అలాభేయేనకేనాపిఫల శాకోదకాదిభిః। పయోదధిఘృతైఃకుర్యాద్వైశ్వదేవం స్రువేణతు । హస్తేనామాదిభిః కుర్యాదద్భిరంజలి నాజలే॥" అనగా నసంభవమందు ఫలము శాకముజలము మొదలగువానిలో నొకటిచే జేయవచ్చును పాలుపెరుగు ఘృతము వీనిచే జేయునపుడుస్రువముచే వ్రేల్చవలెను - తండులములు మొదలగు నామద్రవ్యముచే జేయునపుడు హస్తముచే జేయవలెను - ఉదకములనే జేయునపుడు దోసిలిచే జలమందు జేయవలెననుట - ఇట్లు దేవయజ్ఞము - ఇకభూతయజ్ఞము - మధ్యమందు "పర్జన్యాయ నమః - అద్భ్యః - పృథివ్యై" ద్వారపార్శ్వములందు "ధాత్రేనమః-ఇదంధాత్రే-విధాత్రే-ప్రతిదిశంవాయవేప్రతిదిశందిగ్భ్యః-ఇంద్రాయ- ధర్మరాజాయ-వరుణాయ-ఇందవే"-ఈశానదిక్కు-న-"ధన్వంతరయె"వాయవ్యదిక్కు-న-"వాయవే-బ్రహ్మణెఅంతరిక్షాయ-సూర్యాయ-" ఉత్తరమున-"విశ్వేభ్యోదేవేభ్యోనమః । విశ్వేభ్యోభూతేభ్యోనమః। భూతానాంపతయేనమః-" ఆపైదక్షిణమందు ప్రాచీనావీతినై - "పితృభ్యస్స్వధానమః - ఇదంపితృభ్యః" జలస్పర్శము - ఇదికాతీయ పక్షము పౌరాణమును - స్వధాశబ్దము లేదని కొందరు - పాత్రగడగి వాయవ్యమందుయక్ష్మైతత్తేయని యుదకము విడుచునది-ఇదంయక్ష్మణేయని త్యాగము - లేదా దేవతాభ్యఃపితృభ్యశ్చ యనుమంత్రమునసె భూమియందు బలి నీవలెను దానిచేతనే పితృ యజ్ఞమునని కొందరు - ఆచార్య చూడామణిలో మాత్రము ఓంభూస్స్వాహాయని విప్రుడు పలుకుచుండ నమోనమయని తానువ్రేల్చ వలెనని- ఇట్లువ్యస్తముగను సమస్తముగను వ్యాహృతి హోమము జేసి "దేవకృత స్యైనసోవయజనమసిస్వాహా" యనివిప్రుడు పలుకగా-నమయనిహోమము - అని - యున్నదిగాని-యుక్తముగాదు-"నమస్కారేణమంత్రేణ"యనువిశేషవిధిచేవైదిక

మంత్రమునకుబాధయగును-అగ్నయఇదంఅని త్యాగముఇట్లాచును ఆపైయమునికిస్వి ష్టకృత్తునకును-భూమియందు విశ్వేభ్యోదేవేభ్యోనమ స్సర్వేభ్యోభూతేభ్యోనమః అనియుదక్షిణమందు "నమఃపితృభ్యోనమ"యనియుఈశానదిక్కున"యక్ష్మైతత్తే" యనియు పౌరాణమంత్రములచేనొకటి"చండాలాదిభ్యోవాయసేభ్య"యనిదక్షిణ మందు ధర్మరాజచిత్రగుప్తులకీవలెనని యున్నది - ఆపై శేషము గ్రహించివా కిటప్రోక్షించి- ౧౮-ధన్వంతరయే-౧౦-ప్రాచ్యైదిశే-౫-విధాత్రే-౬-వాయవే-౧౩- ఉదీచ్యై-౨౨-సూర్యాయ౧౪ఇంద్రాయ౯వాయవే-౨౭-విశ్వపతయే-౨౧- అంత రిక్షాయ౪ధాత్రే-౧౭ఇందవే-౨౬-భూతపతయే-౨౦బ్రహ్మణే-౧౧దక్షిణా-౧౮వా యవే-౨౫విశ్వేభ్యోభూతేభ్యః౩పృథివ్యై-౭వాయవే-౨౪-౧౯యక్ష్మణే-౨౩విశ్వే భ్యో-౨అన్యః౧౫ధర్మరాజ-౧౨ప్రతీచ్యై-౧౬పర్జన్యాయ-౨స్వధాపి-౮- వాయ వే-పితృభ్యః-౧౫-వరుణాయ-"ద్వౌశ్వానౌశ్యామశబలౌ వైవస్వతకులోద్భవౌ తా భ్యాంపిండంప్రదాస్యామిస్యాతామేతావహింసకౌశ్వభ్యాంనమ"యనియిచ్చి తిరు గగ్రహించి "ఇంద్రవారణవాయవ్యాస్సౌమ్యావైనైరృతాస్తథా। వాయసాఃప్ర తిగృహ్ణంతు భూమావాపిండంమయార్పితం॥"అని కాకబలినిచ్చి"ఇదం వాయసేభ్య" యనిత్యాగముజెప్పితిరుగగ్రహించివిష్ణుపురాణోక్తమంత్రములచే బలుల నీవలెను- అట్లు-"దేవామనుష్యాఃపశవోవయాంసిసిద్ధాస్సయక్షోరగదైత్యసంఘాః ప్రేతాః పిశాచాస్తరవస్సమస్తాయేచాన్నమిచ్ఛంతి మయాప్రదత్తం॥"అనిదేవులుమొదలుగ పిశాచులపర్యంతముబలినిచ్చి"ఇదందేవాదిభ్య"యనిత్యాగముచెప్పవలెను- "పిపీలి కాఃకీటపతంగకాద్యాబుభుక్షితాఃకర్మనిబంధబద్ధాః।ప్రయాంతుతేతృప్తి మిదంమ యాన్నంతేభ్యోవి సృష్టం సుఖినోభవంతు॥" అని చీమలుమొదలగు జంతువులకుని చ్చి "ఇదంపి పీలికాదిభ్యః॥" అనిత్యాగము జెప్పునది - "యేషాంనమాతానపి తా నబంధుర్నైవాన్న సిద్ధిర్నతథాన్నమస్తి । తత్తృప్త యేన్నంభువిదత్తమే తత్తేయాంతు తృప్తింముదితాభవంతు॥" అని దిక్కులేనిబంధువులకునిచ్చి"ఇదమ నాథబంధుభ్యః॥" అనిత్యజింపవలెను - "భూతానిసర్వాణితథాన్నమేత దహం చవిష్ణుర్నయతోన్యదస్తి। తస్మాదహంభూతనికాయ భూతమన్నం ప్రయచ్ఛామిభ వాయతేషాం॥" అని యనగా విష్ణునకంటె వేరుగ సత్తగలదియొకటియు లేనం దున భూతములు నన్నము నేనును విష్ణునికి వ్యతిరిక్తముగాము గనుక నట్టి దృష్టి

చే భూతములకన్నిటికి నీయన్నమిచ్చితిని వానికి తృప్తియగుగాకని యిచ్చి "ఇదం భూతేభ్యః" యని త్యాగము జెప్పునది- "చతుర్విధో భూతగణోయ ఏషతత్రస్థితామేఖిల భూతసంఘాః । తృప్త్యర్థమన్నంహిమయావిసృష్టం తేషామిదం తేముదితా భవంతు॥" అని యనగా చతుర్విధభూతగణ మందున్న భూతగణములు తృప్తినొందుట కిది యగుగాకయని - యిచ్చి "ఇదంభూత గణాదిభ్యః" యనిత్యజించునది - "ఇత్యుచ్చార్య నరోదద్యా దన్నం శ్రద్ధాసమన్వితః । భువి భూతోప కారాయ గృహీసర్వా శ్రయోయతః । శ్వచాండాలవిహంగానాం భువిదద్యా త్తతోనరః । యేచాన్యేపతితాః కేచి దపుత్రాభువిమానవాః॥" అనగాగాబట్టిగృహస్థుడుసర్వభూతములకాధారమైనందుననిట్లుచ్చరించికుక్కలు చండాలులు పక్షులు మొదలుగ నపుత్రులు పతితులవరకును శ్రద్ధాయుక్తముగబలినిచ్చి వైశ్వదేవమైన పైని యతిథిప్రతీక్షణము గోవును బిదుకునంత కాలము జేయవలెను అట్లువచనము "తతోగోదోహ మాత్రంవై కాలంతిష్ఠేద్గృహేం గణే॥" యని-ఆపైని కృమ్యాదులకు పతితులకు పాపరోగులకు చండాలాదులకు నీవలెనని రాగదేవాహ్నికమందున్నది - అట్లు హరిహర భాష్యమందును-అట్టి వైశ్వదేవము ద్విజులకు సాయంప్రాతః కాలములందు రెండిటియందు విధింపబడినది గాని శూద్రులకుమాత్రము పగటియందేకావలెను సాయంకాల మక్కరలేదు ఏమనిన పంచయజ్ఞములు మాత్రము విధింపబడినవి గనుక వైశ్వదేవవిధిలేదు-అట్లు మదనపారిజాతమందు జమదగ్నివచనము "వైశ్వదేవంతథారాత్రౌ కుర్యాద్బలిహృతిం తథా । మహతః పంచయజ్ఞాంస్తు దివైవేత్యాహ ధర్మవిత్॥" అని యనగా రాత్రియందు వైశ్వదేవము బలిహరణము కావలెను పంచమహా యజ్ఞములు పగటియందేయని యున్నందున పంచయజ్ఞభిన్నమైన వైశ్వదేవము శూద్రునకు విధింపలేదని తాత్పర్యము - ఇకనిత్యశ్రాద్ధము- అదివేరుగజేసినను జేయవచ్చును - "శ్రాద్ధంవా పితృయజ్ఞస్స్యాత్ పిత్ర్యోబలి రథాపివా॥"యని ఛందోగపరిశిష్టవచనము అనగా పితృయజ్ఞమనగ నిత్యశ్రాద్ధమైనను పితృబలియైన గావచ్చుననుట - మనువచనము - "ఏకమప్యాశయేద్విప్రం షణ్ణామప్య న్వహం గృహీ॥" అనగా పితృవర్గము మాతామహ వర్గము నీయాగురిని నుద్దేశించి యొకవిప్రునికైన నిత్యముభోజనము పెట్టవలెననుట - ప్రచేతోవచనము-"నామంత్రణం నహోమశ్చ నావాహన విసర్జనే । నపిండదానం నసురా న్నిత్యే కు

ర్యాద్ద్విజోత్తమః॥" అట్లు వ్యాసవచనము - "నావాహనంస్వధాకారఃపిండా
గ్నౌకరణాదికం । బ్రహ్మచర్యాది నియమో విశ్వేదేవా స్తథైవచ । తత్తత్ప
ట్పురుషంజ్ఞేయం దక్షిణా పిండవర్జితం॥" అని యనగా నిత్య శ్రాద్ధమందు నా
వాహనము స్వధాకారము పిండదానము నగ్నౌకరణాదులును బ్రహ్మ చర్యము
మొదలగు నియమములు నక్కరలేదు విశ్వేదేవరహితముగ నాగుఱు పితరుల
నుద్దేశించిచేయునది దక్షిణయిచ్చుటవైకల్పికము ఏమనిన "కించిద్దత్వావిసర్జయే
త్॥" అని ప్రచేతసువచనమున్నది - అనగా నిషేధవిధులకు పరస్పరబాధకత్వ
ములేనందున వికల్పము ఫలించుననుట - ఇక ప్రయోగము - ఆచమించి దేశకా
లములస్మరించి నిత్యశ్రాద్ధంకరిష్యేయని సంకల్పించి "అస్మత్పితృపితామహ ప్రపి
తామహానాంకాశ్యప గోత్రాణాంఅముకదాసానాం మాతామహ ప్రమాతామ
హవృద్ధప్రమాతామహానాం సపత్నీకానాంస్థానేక్షణః కర్తవ్యః॥" అని క్షణమి
చ్చి "పిత్రాదయోమాతామహాదయశ్చఇదంవఃపాద్యం" అని పాదప్రక్షాళనో
దకమిచ్చి యాచమించి యుత్తరాభిముఖుడై దర్భాసనమున గూరుచుండిపితౄ
ణాం మాతామహానాంచేదమాసన మని యాసనమును పిత్ర్యేక్షణఃక్రియతాం
ప్రాప్నోతు భవాన్॥" అని ప్రాప్నవానియని విప్రుడుపలుకగా పితరో మాతా
మహాశ్చైషవో గంధః ఇమాని-పుష్పాణి - ధూపః - దీపః - ఆచ్ఛాదనంచ
యని యన్నియు నిచ్చి పూర్ణతను బలికించి ద్విగుణముగా నామద్రవ్యము వడ్డిం
చి ప్రోక్షించి పాత్రము ముట్టితిలలజల్లి యన్నమందు విప్రునంగుష్ఠముంచి"పితరఇ
దంవ ఆమాన్నం ద్విగుణంసమంవాసోపస్కరంగమేయంభూగర్దాధరోవిప్రః
బ్రహ్మరూపమిదం పితృభ్యః కాశ్యపగోత్రేభ్యోఽముకదాసేభ్యోవసు రుద్రాది
త్యస్వరూపేభ్యస్తథామాతామహాదిభ్యశ్చేదమామం స్వధా సంపద్యతాం నమః।
దత్తమక్షయ్యమస్తుబ్రహ్మార్పణమస్తు-మధుమధుమధు"అనియుచ్చరించి "సుప్రోక్షి
తమస్తు శివాఆపస్సంతు సౌమనస్యమస్తు అక్షతంచారిష్టంచాస్తు దీర్ఘ మాయు
శ్శ్రేయః పితరస్స్వస్తీతి బ్రూతపితౄణాం యద్దత్తం తదక్షయ్యమస్తు"అని-ద
క్షిణవైకల్పికము ఇట్లు శ్రాద్ధముచేయలేని యెడపితృబలి చేతనే నిత్యశ్రాద్ధసిద్ధియ
గును ఇట్లునిత్యశ్రాద్ధము - ఇక మనుష్యయజ్ఞము- అందుహారీతవచనము - "స
ర్వా అస్యదేవతా గృహానాగచ్ఛంతి యస్యైవం బ్రాహ్మణోవిద్వాన్గృహ మ
ధ్యాతి తమభ్యుపతిష్ఠతః ప్రాణదేవతా ఉపశమంతి॥" అని యనగా నిట్లు వి

ప్యాంసుడను బ్రాహ్మణుడతిథిగవచ్చెనేని సర్వదేవతలితని గృహమందుండుదు రనియు నతనికి బ్రహ్మస్థానాది సత్కారముజేసెనేని ప్రాణదేవతలు సుఖింతు రనుట - బృహస్పతివచనము - "ప్రీయతే స్వాగతేనాగ్ని రాసనేన శతక్రతుః। పితరః పాదశౌచేన భోజనేనప్రజాపతిః॥" అనియనగా నతిథికి శుభాగమనమడిగనేని నగ్నిప్రీతియగును నాసన మిచ్చెనేని నింద్రుడును పాదప్రక్షాళనము జేసిన పితృదేవతలును భోజనమిడినచో ప్రజాపతియును సంతుష్టులగుదురనుట- యాజ్ఞవల్క్యవచనము - "అధ్వనీనోతిథిర్జ్ఞేయ శ్శ్రోత్రియోవేదపారగః । మాన్యావేతౌ గృహస్థస్య బ్రహ్మలోకమభీప్సతః । అతిథింశ్రోత్రియం తృప్తమాసీమాంతమనువ్రజేత్॥" అని యనగా మార్గవశముచే వచ్చిన విప్రుడతిథియును వేదపారము జూచిన శ్రోత్రియుడును గ్రహస్థునికి బూజింపదగువారు భుజించిన పైని సీమాంతమువరకును దిగబెట్టవలెను అట్లు పూజించిన బ్రహ్మలోకము నొందుననుట - యమస్మృతి-"నపృచ్ఛేద్గోత్రచరణం దేశం నామకులం శ్రుతం । అధ్వనోభ్యాగతం విప్రంభోజనార్థముపస్థితం॥" అని యనగామార్గవశముచే దనయింటికి భోజనార్థమైవచ్చి నవిప్రునికులము నామము విద్యయుగోత్రము శాఖయునెద్దియునడుగగూడదుభోజనముపెట్టవలెననుట - విష్ణుపురాణము-"దినేఽతిథౌతువిముఖేగతేయత్పాతకం నృణాం । తదేవాష్టగుణంపుంసాం సూర్యోఢేవిముఖేగతే॥"అని యనగాపగటియందు వచ్చిన యతిథికి భోజనమీకున్నగలుగు పాతకమునకు నెనిమిది రెట్లులుగా రాత్రివచ్చునతిథికి నన్నమీనిచో బాపమగుననుట-కాబట్టియతిథినిబ్రతీక్షించి పాదములగడగిపూజించియామాన్నము సమర్పించి కస్మైచిద్విప్రాయెదమనిగాని సనకాదిమనుష్యేభ్యఇదం అనిగాని త్యాగముచేయునది- ఇది నిత్యశ్రాద్ధమునకుమున్నెయని హరిహరుడు - విష్ణుపురాణమందు- "ఇష్టోవాయదివాద్వేష్యోమూర్ఖః పండిత ఏవవా । సంప్రాప్తోవైశ్వదేవాంతే సోతిథిస్స్వర్గసంక్రమః॥" అనగామిత్రుడుగానిశత్రుడుగాని మూర్ఖుడుగాని పండితుడుగాని వైశ్వదేవాంతసమయమున భోజనార్థమై తనయింటికి వచ్చిన యతిథిస్వర్గమునకు సోపానమని తెలియునది - యనుట - ఆపైని గోగ్రాసము-మదనపారిజాతమందు ఋశ్యశృంగవచనము - "గవాంగ్రాసంచ కుర్వీత నిత్యమేవసమాహితః । గవాంకండూయనం స్పర్శం గ్రాసమాహ్నిక మేవచ" అని యనగా నిత్యము గోవులకు గోకుట నిమురుట తృణగ్రాసముగాని యహూ

రాత్రములకు దగినయాహారముగాని యీవలెననుట - గ్రాసదాన మంత్రము- "సౌరభేయ్య స్సర్వహితాః పవిత్రాః పాపనాశనాః । ప్రతిగృహ్ణంత్వి మంగ్రా సంగావ_స్త్రై_ త్రిలోక్యమాతరః । సురభిత్వం జగన్మాతర్దేవి విష్ణుపదస్థితా । గాసంగృహాణ మద్దత్తం గోమాతస్త్రాతుమర్హసి" యని- శ్రీదత్తీయములో భవిష్యవచనము "తృణోదకేన సంయుక్తం ప్రదద్యాచ్చ గవాహ్నికం। కపిలాశతదానస్య ఫలంవిందే న్నసంశయః॥" అని యనగాతృణోదకములతో గలసినయాహారము గోవున కహోరాత్రులకు సరిపడునది యిచ్చినచో గపిలగోవుల నూరిటిదానముజేసిన ఫలమొందుననుట - అపుడు మంత్రము- "పంచభూతశివే పుణ్యేపవిత్రే సూర్యసంభవే । ప్రతీచ్ఛేమంమయాదత్తం సౌరభేయినమోస్తుతే॥" అని-ఇకభోజనము - బాలవృద్ధాతురగర్భిణీసఖీ బాంధవాదుల భుజింపజేసికాలుసేతులు గడిగికొని రెండుమారు లాచమించి శుద్ధప్రదేశమందు నేకాంతమున- "చతురశ్రంత్రికోణంచ వర్తులంచార్ధచంద్రకం।కర్తవ్యమానుపూర్వ్యేణబ్రాహ్మణాదిషు మండలం" అనివ్యాసవచనమున నర్ధచంద్రమండలమును "శూద్రస్యాభ్యుక్షణంమతం" అనుశంఖవచనమునప్రోక్షణమైనను జేసి "పంచాశత్పలికంకాంస్యంద్వ్యధికం భోజనాయవై । గృహస్థైస్తుసదాకార్య మభావే హేమరూప్యయోః" అని హేమాద్రిలో నత్రివచనమున్నందున గంచుపళ్లెము మొదలగువానిలో వడ్డించినయన్నమును ప్రాఙ్ముఖుడై గూరుచుండి మౌనము ధరించి యభిఘరించినపైని బ్రోక్షించి "ధర్మరాజాయనమః-చిత్రాయనమః - చిత్రగుప్తాయనమః- ప్రత్తేభ్యోనమః" అనిబలిని దక్షిణమందిచ్చి వానిపైజలమువిడిచి జలముద్రాగి దేవతీర్థమనగ వ్రేళ్లకొనలతో నంగుష్ఠము గలపి యోరకమైనను నమః అని యుచ్చరింపుచునైనను నైదుమారులన్నకబలముల భక్షించి సుఖమగునట్లు భుజింప వలెను-ఆదిత్యపురాణమందు "నోచ్ఛిష్టోగ్రాహయేదాజ్యం జగ్ధ్వాశిష్టంనసంత్యజేత్" అనియనగా నెంగిలిమైభుజింపుచు రెండవహస్తమున నాజ్యమువడ్డించుకొనగూడదు - సగముదిని శేషమును భోజన పాత్రలోనుంచగూడదనుట - పులస్త్యవచనము "భోజనంతు ననిశ్శేషం కుర్యాత్ప్రాజ్ఞః కథంచన । అన్యత్ర దధిక్షీరాజ్యక్షౌద్రసక్తుభ్యఏవచ॥" అనియనగా పెరుగు పాలు నేయి తేనె సత్తుపిండితప్ప దక్కినవస్తువులు నిశ్శేషముగ భుజింప గూడదనుట- వృద్ధమను వచనము "నైకహ

స్తేనచజలంశూద్రేణా వర్జితం పిబేత్॥" అని యనగా నొక్కచేతితో జలము ద్రావగూడదు శూద్రుడు వడ్డించినజలము ద్రావగూడదనుట - యనిమొదలగు ద్విజులనియమములు ద్విజులకువలె శూద్రునకు దెలియునది - దేవలవచనము "భుక్త్వోచ్ఛిష్టం సమాదాయ సర్వస్మాత్కించి దాచమన్।ఉచ్ఛిష్టభాగధేయేభ్యస్సోదకేనిర్వపేద్భువి॥" అనగాభోజనమైనపైని కొంచమాచమించుచు భోజన శేషమును గ్రహించి యుచ్ఛిష్టభాగులకొరకు నుదకముతో భూమిపై నుంచవలెను. భోజనాంతమందు దిరుగ జలముద్రావి శేషముభూమిపై విడువవలెనుఅపుడుమంత్రము "రౌరవేఽపుణ్యనిలయే పద్మార్బుద నివాసినాం। అర్థినాముదకందత్తమక్షయ్యముపతిష్ఠతు" అని- ఆపైనిముఖము హస్తము పాదములుగడిగికొని రెండుమారు లాచమించి కాలిముణుకులు ముట్టుకొని తిరుగ నాచమించి-"అగస్తిరగ్నిర్బడబానలశ్చభుక్తం మయాన్నం జరయత్వశేషం।సుఖంమమైతత్పరిణామ సంభవంయచ్ఛత్వరోగో మమచాస్తుదేహః । అగస్త్యంకుంభకర్ణంచ శనించబడబానలం । ఆహారపరిపాకార్థం స్మరామి చవృకోదరం॥" అనియనగా నగస్త్యముని బడబాగ్నియు నేనుభుజించిన యన్నము జీర్ణింప జేయుగాక అట్టియన్నరస సుఖము లభించుగాక దేహారోగ్య మిచ్చుగాక అట్లగస్త్యుని కుంభకర్ణుని శనిని బడబాగ్నిని భిమసేనుని నాహారపరిణామమునకు స్మరించెదనని కడుపును స్పృశించునది - తాంబూలము భక్షించి పురాణశ్రవణాదులచే పగలు వెళ్లించవలెను- అటుపైని రాత్రియందనగా రవివారము సంక్రాంతివ్యతీపాతము వైధృతి శ్రాద్ధదినము తత్పూర్వదినము తప్పదక్కిన రాత్రియందు రెండవమారు భుజించి జామురాత్రిగాగా- "అగస్త్యాయనమః మాధవాయనమః - ముచికుందాయనమః - కపిలాయనమః - ఆస్తీకాయనమః-" అని నమస్కరించి తూర్పువైపునగాని దక్షిణమునగాని శిరస్సునుంచుకొని నిద్రించునది - అపుడుస్త్రీకి ఋతుకాలమైనచో మొదటి నాల్గుదినములును పదునొకండు పదుమూడుదినములుతప్పబదారుదినముల మధ్యమున చవితి షష్ఠి అష్టమి చతుర్దశి పూర్ణిమ - అమావాస్య - శ్రాద్ధదినము- తత్పూర్వదినము తప్పదక్కిన తిథులందు శనిరవిమంగళవారములువిడిచి తక్కినవారములందును భరణి - కృత్తిక-ఆర్ద్ర-మఘ-పుబ్బ - విశాఖ -జ్యేష్ఠ- మూల-పూర్వాషాఢ - పూర్వాభాద్రపద-త్రిజన్మ-సంక్రమ-వ్యతీపాత-వైధృతులును వర్జించి సమరాత్రియందుస్త్రీసంగమముజేసి మూత్రమున

కు జెప్పినశుద్ధికి మూడు రెట్టులు శుద్ధిజేసుకొని స్నానముగూడ జేయవలెను- ఇట్లు మీదజెప్పబడినది - ఋతుకాలముదాటినయెడ స్నానముతప్ప దక్షిణశుద్ధిగావలెను - ఆపైని నిద్రింపవలెను - ఇట్లునిత్యము చేయునది - ఇట్లుజగద్గురు నారాయణభట్ట సూనుడగు రామకృష్ణభట్టుని పుత్రుడగు కమలాకరునిచే రచింపబడిన శూద్రధర్మమందు శూద్రాహ్నికము ముగిసెను.

శూద్రునికి బార్వణ శ్రాద్ధప్రయోగమెట్లనిన - అది యుపదేశించు గురుని వశమున శాఖాభేదముచే ననేక విధములుగ జేయబడునని మదనపాలుడు చెప్పెను- అదిచింత్యము - అనియమముగ జేయునది ధర్మమగునా - కాదు- కనుక "శూద్రావాజసనేయినః" అనిగౌడ గ్రంథమందు దక్షస్మృతి యున్నందు నను హారిహరభాష్యాదులందు నట్లనేచెప్పియున్నందునను నట్లుశిష్టాచారము జరుగుటవలనను మాధ్యందినశాఖచేతనే దాని ప్రయోగము చెప్పబడును - కర్త పూర్వదినమందు మాంసాదిని షిద్ధవస్తువులవిడిచి యొకమారెభోజనముజేసి యాదినమందు ప్రదోషమునగాని మరునాడు ప్రాతఃకాలమునగాని బ్రాహ్మణగృహమునకు వెళ్లి మండలమందతని గూరుచుండబెట్టి సవ్యముతో కుడిముణుకువంచి "శూద్రః ప్రణతిపూర్వకం" అనువచనమున నమస్కరించి దేశకాలముల స్మరించి "శ్వఃకరిష్యమాణ పార్వణశ్రాద్ధేపిత్రాది త్రయ మాతామహాదిత్రయ విశ్వేదేవార్థం త్వామహం నిమంత్రయే" యనిగాని లేకక్షణమిచ్చి "భవద్భిః క్షణప్రసాదఃకరణీయః" అనిగాని యుచ్చరించి ఫలమైనను తాంబూలమైన నిచ్చియొకనిగానియిద్దరనుగాని విప్రుల నిమంత్రించి "తథానిమంత్రితోస్మి" యనియంగీకారవచనము వారు పలికినపైని "అక్రోధనైశ్శౌచపరైస్సతతం బ్రహ్మవాదిభిః । భవితవ్యం భవద్భిశ్చమయాచ శ్రాద్ధకర్మణి" యనియును పూర్వదినమందైనచో "సర్వాయాస వినిర్ముక్తైః కామక్రోధవివర్జితైః। భవద్భిర్భవితవ్యం నశ్శ్వోభూతేశ్రాద్ధకర్మణి" యనిజపించునది లేదావరించునది - ఆపైనట్లనే యెడమకాలుమణిచి "శ్వఃకరిష్యమాణశ్రాద్ధే పితృస్థానేత్వామహం నిమంత్రయే-" యనిన "నిమంత్రితోస్మి" యనివిప్రుడనవలెను ఇట్లుపితామహ ప్రపితామహ స్థానములందు నూహించునది- ఇట్లుమాతామహాదిస్థానములందుముగురు- వెరసియార్గురు- విశ్వేదేవస్థానమందు నల్వురువెరసిపదుగురువిశ్వేదేవార్థమిద్దరైనచో నెనమండ్రగుదురు లేదా- దేవార్థమొకడునుపిత్రాదులకొకడునుమాతామహాదుల కొకడునని ముగురుగావచ్చునులే

చాపితృమాతామహాదురాగుర్రికినొకడును దేవార్థమొకడుననియిద్దరేకావచ్చు
నుఅపుడామాన్నము నారువిధములుగ భాగించుట - ఇకగ్రంథాంతరమందుదర్శ
శ్రాద్ధమున మాత్రాదుల మధ్యమం దుద్దేశించి తొమ్మండ్రనియును మాతామహా
దులగూడ నంతమందుద్దేశించి పండ్రెండుగురనియును పక్షభేదము లున్నవి అయి
ననువానికి దేశాచారమునుబట్టి వ్యవస్థను జేసుకొనవలెను - షడ్దైవతమనియెబ
హుగ్రంథసంమతము - బొత్తిగాబ్రాహ్మణులు దొరకనియెడ దర్భవటువులనుం
చిప్రేషప్రత్యుక్తులతో శ్రాద్ధము యథావిధిగజేసి యాయామద్రవ్యమును నావెను
క విప్రునికీవచ్చును - లేదాయగ్నిలో వ్రేల్వవచ్చును- అంతటను "నిమంత్రితోస్మి"
యనియును "అక్రోధనైః" అనియు నుచ్చరించునది - అటుపైనిమరునాడు ప్రాతః
కాలమున శ్రాద్ధస్థలము నలికి సచేలస్నానముజేసి శ్రాద్ధసామగ్రినిగూర్చి పగలా
రు ముహూర్తములనగ బండ్రెండు గడియలకు ద్విజుల బిలచివారికి నిషిద్ధముగా
ని తిథియందు క్షౌరముజేయించి స్నానార్థమైన జలము నూనెయు పిండియు
మొదలగునవి పంపించి మధ్యాహ్నమందు స్నాతులైవారు రాగానేలేచి చే
తులు జోడించి శుభాగమనమె అని యడిగి వారు సుస్వాగతమని పలుకగా
రెండు మారు లాచమించి దేశకాలముల స్మరించి - "అస్మత్పితృ పితామహ
ప్రపితామహానాంకాశ్యపగోత్రాణాంఅముకదాసానాంవసురుద్రాదిత్య రూపా
ణాంపార్వణశ్రాద్ధం సదైవంసపిండంపార్వణవిధినాऽऽమాన్నేనహవిషాసద్యః
కరిష్యే"అని సంకల్పించి గోమూత్రము గోమయముగాని ద్వార సమీపమున
లూడితెడు ప్రదేశములో నుత్తర దక్షిణములందు గ్రమముగ జతురశ్రమువర్తు
లమునగు మండలములు చేసి యందు మొదట దేవస్థానమున యవలు దర్భ
లును రెండవపిత్రుస్థానమున దిలలునుంచవలెనని మదనపాలుడు చెప్పెను - ని
జమాలోచించినచో "శూద్రస్యాభ్యుక్షణంమత"మనువచనమున బ్రోక్షించియు
త్తరమండలమున విశ్వేదేవు నిలిపిసవ్యముగా "పురూర వార్ద్రవ సంజ్ఞికా
విశ్వేదేవా స్స్వాగతం ॥" అని సుస్వాగతమని పలికిన పైని "సవ్యంశూద్రా
య"యనువచన మున్నందున మొదట నెడమపాదమునాపైగుడిపాదమును గం
ధపుష్పాదుల బూజించి "పురూరవార్ద్రవ సంజ్ఞికావిశ్వేదేవాఇదంవః పా
ద్యమర్ఘ్యంచ" యని జలమిచ్చి ఇట్లు రెండవదేవ విప్రునకునిచ్చి పితృస్థానమంద
పసవ్యముగా "అస్మత్పితః కాశ్యపగోత్రఅముకదాసవసురూప ఇదంతేపాద్యమ

ర్ఘ్యంచ" యనిజలమిచ్చి యిట్లుపితామహాదులకు నీవలెను - ఆపైని రెండుమా
రులాచమనముజేసి యాచమించిన విప్రులనుదేవార్థమిద్దరను ప్రాఙ్ముఖుల గా
ను "దేవేభ్యోనమః" యనియు "ఇదమాసనమాస్యతా" మనియు వామహస్తాసన
ముస్పృశించి దక్షిణముగ విప్రులగూరుచుండబెట్టి ఇట్లుపిత్ర్యమందు నపసవ్యము
చే నుత్తరాభిముఖులుగా గూర్చుండబెట్టి వారికి తూర్పున మాతామహాదులను
బ్రవేశించపెట్టునది "శ్రాద్ధారంభేఽవసానేచ పాదశౌచే తథార్చనే । వికిరే
పిండదానేచ ద్విరాచమన మిష్యతే॥" అనగా శ్రాద్ధము మొదటను నంతమునను
పాదక్షాళనముపైని యర్చనమైనపైని వికిరమందు బిండదానమందును రెండే
సీమారులాచమనము అటుపైనిసవ్యముచే గర్మపాత్రను జలముచే బూరించిగం
ధపుష్ప దర్భలు వేసియాజలముచే "అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపి
వా। యస్స్మరేత్పుండరీకాక్షంస బాహ్యాభ్యంతరశ్శుచిః" పుండరీకాక్షాయనమయ
ని శ్రాద్ధార్థమైన ద్రవ్యమునుప్రోక్షించి "తిలారక్షంత్వసురాన్ దర్భా రక్షం
తు రాక్షసాన్ । పఙ్క్తింవై శ్రోత్రియోరక్షేదతిథిస్సర్వరక్షకః॥" అనియనగా
తిలలసురభయమును దర్భలు రాక్షసభయమును శ్రోత్రియుడు పఙ్క్తిలో పా
పమును నతిథిసర్వపాపమును బోగొట్టుననుట- ఇట్లుచ్చరింపుచుదిలలంతట జల్లి
ప్రతివిప్రునకొక దీపమునీవలెను - "ఆమాన్నాదీనాం పవిత్రతాస్తు" అనవలెను -
కొందరు- "సప్తవ్యాధాదశారణ్యే మృగాః కాలాంజనేగిరౌ । చక్రవాకా శ్శర
ద్వీపే హంసాస్సరసిమానసే । తేపి జాతాః కురుక్షేత్రే బ్రాహ్మణా వేదపా
రగాః । ప్రస్థితా దీర్ఘమధ్వానం యూయం తేభ్యో వసీదథ । అమూర్తా
నాంచ మూర్తానాం పితౄణాం దీప్తతేజసాం । నమస్యామి సదా తేషాం
ధ్యాయినాం యోగచక్షుషాం । శ్రాద్ధభూమౌ గయాంధ్యాత్వా ధ్యాత్వా దే
వం జనార్దనం । వస్వాదీంశ్చపితౄన్ ధ్యాత్వా తతశ్శ్రాద్ధం ప్రవర్తయె"
అనిపఠింతురు - అనగా నివి హరివంశములోశ్లోకములు - మొదటనేడుగురుద
శారణ్యమందువ్యాధులై పుట్టి యాపైనికాలాంజనగిరియందు లేళ్లై శరద్వీపమం
దు చక్రవాకపక్షులై మానస సరస్సునందు హంసలై వారే కురుక్షేత్రమందు వే
దపారము జూచిన బ్రాహ్మణులై సమాధినిష్ఠులై దీర్ఘమైన మోక్షమార్గము
నొందిరి యోపితృదేవతలారా మీరునువారిమార్గము ననుసరింపుడు- మూర్తా
మూర్తరూపులై ధ్యానారూఢతచే యోగదృష్టిగల్గిన వారికి నమస్కరించెద

ను శ్రాద్ధభూమియందుగయను ధ్యానించి జనార్దనుఁ డనఁగ గదాధరుని స్మరిం
చి వసురుద్రాదిత్యరూపులగు పితృదేవతలఁదలంచి శ్రాద్ధముఁజేసెదననుట- అటుపై
ని నడుముఁబిగించి యపసవ్యముచే "దేవతాభ్యఃపితృభ్యశ్చమహాయోగిభ్య ఏవచ।
నమస్స్వధాయై స్వాహాయై నిత్యమేవనమోనమః॥" అని ముమ్మారుజపించి దే
శకాలముల స్మరించి కాశ్యపగోత్రాణామస్మత్పితృ పితామహ ప్రపితామహానా
మముకదాసానాం తథాకాశ్యపగోత్రాణాం మాతామహ ప్రమాతామహవృ
ద్ధ ప్రమాతామహానామముకదాసానాంసదైవ ముపక్రాంతంపార్వణ శ్రాద్ధ మ
హంకరిష్యే" యని యడుగఁగావిప్రులు "కురుష్వ" యన్నపైనికుడికాలుమణిచి "పి
త్రాదిత్రయమాతామహాదిత్రయసంబంధినః పురూరవార్ద్రవసంజ్ఞికా విశ్వేదే
వా ఇదమాసనంవోనమ" యని తిన్నటిదర్భదళములు రెండు తూర్పున కగ్రము
లుగనాసనమందీవలెనని థోండుపద్ధతిలోనున్నది "విశ్వేషాం దేవానా" మని షష్ఠి
యుక్తముగ దైవేక్షణః క్రియతాం" అనిదర్భదళమిచ్చి తథాయనివిప్రుడు వలికిన
ప్రాప్నోతుభవాననగా ప్రాప్నవానియని విప్రుడు పలుకునది - ఇట్లు దేవార్థ
మైనద్వితీయవిప్రునికిజేసి యాపైనపసవ్యముగ నెడమకాలుమణిచి "కాశ్యపగో
త్రాస్మత్పితరముకదాసవసురూపేద మాసనంతే స్వధానమ॥" యని తిలలతో
రెండుమణుపుల దర్భలనిచ్చి "పిత్రేక్షణఃక్రియతాం॥" అని మీదజెప్పినట్లు జే
యునది-ఇట్లుపితామహాదులందునుమాతామహాదులందును జేయునది-ఆపైనిసవ్య
ముచే "విశ్వాన్ దేవానా వాహయిష్యే॥" యనియడిగి ఆవాహయయనియనుమతిం
చినపైనిదేవవిప్రుని హస్తమునంగుష్ఠమందు బట్టుకొని "ఆగచ్ఛంతు మహాభాగావి
శ్వే దేవామహాబలాః। యెఅత్రవిహితాశ్శ్రాద్ధే సావధానాభవంతు తే॥" అనివిని
"పురూరవార్ద్రవసంజ్ఞికవిశ్వేదేవాఆగచ్ఛత" యనిపలికిపాదముమొదలుగ శిర
సువరకుతిలలుచల్లవలెనని కర్కుడుచెప్పెను- "యవైరన్వవకీర్య" యనిస్మృతియు
న్నందున యవలుచల్లవలెననియితరులు - ఆపైని హస్తోదకము- ఇట్లు ప్రతిపదా
ర్థమునకు నాపైనపసవ్యముచే "గశ్యపగోత్రాన స్మత్పిత్రాదీ నముకదాసాన్
ఏవంమాతామహాదీంశ్చఆవాహయె" యనియడుగఁగ నావాహయయనియనుమతిం
చిన పైనిశిరసుమొదలుగ పాదముల వరకును దిలలు చల్లి "అస్మత్పితరముకదాస
కాశ్యపగోత్రవసురూపాగచ్ఛ యనియు నిట్లుపితామహరుద్రరూప ప్రపితా మ
హాదిత్యరూపయనియు నట్లుమాతామహాదులందునుజేసి దేవసమీపమందు సవ్య

ముచే నొకపాత్రయందు రెండుదర్భలుంచి దేవతీర్థముచే "దేవేభ్యోనమ"యని జలమును నమయని యవలు గంధపుష్పములు నుంచవలెను ఆపై నపసవ్యముగ పిత్రుస్థానమున వెండిరాగిమోదుగాకు మొదలగు నారు గాసియొకద్రవ్యముచేతనేచేసినవిగాని పాత్రలారిటియందును రెండేసి దర్భలను దక్షిణాగ్రములుగ బవిత్రార్థముంచి "అద్భ్యోనమ" యని జలమును "తిలేభ్యోనమ" యని తిలలను గంధపుష్పములను జల్లి "అర్ఘ్యపాత్రాణి సంపన్నాని" యని యడిగి "సుసంపన్నాని" యనినపైని సవ్యముచే దేవవిప్రునిహస్తమందుపాత్రిలోదర్భలుంచి కుడిచేతితో నర్ఘ్యపాత్రబట్టుకొని "పిత్రాదిత్రయమాతామహాదిత్రయసంబంధినః పురూరవార్ద్రవ సంజ్ఞికవిశ్వేదేవా ఏషవో ర్ఘ్యనమ"యనిగాని "ఇదంవో అర్ఘ్యంనమః" అని గాని యిచ్చి "అద్భ్యోనమ" యని స్రవించుజలమునభిమంత్రించియిట్లురెండవదేవవిప్రునకును చేసియర్ఘ్యపాత్రమందుపవిత్రాదు లుంచి "విశ్వేభ్యోదేవేభ్యస్థానమసి"యనియుత్తరమందు బోరిగిలించునది- కొందరిదిచేయరు "న్యుబ్జతాన"యనిధోండుడు చెప్పెను అనగా బోరిగిలించుట లేదనుట- ఆపై నపసవ్యమున పిత్రువిప్రునిహస్తమునదక్షిణాగ్రముగ పవిత్రముంచి "కాశ్యపగోత్రాస్మత్పితరముకదాస ఏషతేర్ఘ్య స్వధానమః॥" యని పితృతీర్థమనగ నంగుష్ఠతర్జనీమధ్యమునుండి యిచ్చి "అద్భ్యోనమః" యని సంస్రవముల ననుమంత్రించి యచట పవిత్రాదులుంచి యిట్లుపితామహప్రపితామహులకు మాతామహాదులకు నీవలెను - ఆపైనిపితృపాత్రమందర్ఘ్యదకస్రావముల నన్నిటిని గలపి తండ్రికివామభాగమందు దనకు దక్షిణముగ పితృభ్యస్థానమసియనిబోరిగిలించి దక్షిణపర్యంతముగ గదలింపగూడదు - ఆపైని స్యముచే జలమిచ్చి "విశ్వేదేవా ఏషగంధోవోనమః ఇమాని పుష్పాణివోనమః" అనియిచ్చియిట్లుధూప దీపాచ్ఛాదన యజ్ఞోపవీతాలంకార తాంబూలములిచ్చిజలమునిచ్చి పిత్రుమందపసవ్యముచే "కాశ్యపగోత్రాస్మత్పితరముకదాస ఏషతేగంధోనమః" అని గంధ మిచ్చి యిట్లు పుష్పధూపదీపాచ్ఛాదన యజ్ఞోపవీతాలంకారములనిచ్చి అట్లుపితామహాదులకు నీవలెను - అట్లు మాతామహాదులకుజేసి అర్చనపూర్ణతనుబలికించి బ్రాహ్మణులయెదుట దుడిచి మోదుగాకులు మొదలగువానిచేజేసిన విస్తరుల బరచి మెర్రమృత్తికభస్మము మొదలగువానిచే జుట్టుమండలముగల్పించి "శ్రాద్ధీయాదామాన్నాదగ్రంగృహీత్వాగ్నౌ కరిష్యే"యనిపజ్క్తి మొదటివిప్రునడిగి

కురుష్వయని యతడుపలికినపైని సవ్యముచే నతని హస్తమందుబోిక్షించి దర్భ లబరచి యవదానము విధమున రెండుమారులు బియ్యముదీసి "అగ్నయెకవ్య వాహనాయనమః॥" అని ౘెప్పి "ఇదమగ్నయెకవ్యవాహనాయనమమ॥" యనిత్యజించి తిరుగ గ్రహించి "సోమాయపితృమతేనమః" అని ౘెప్పి ఇదం సోమాయపితృమతే" యని త్యజించి అపసవ్యపక్షమందు మున్ను సోమాహుతియు వెనుక నగ్న్యాహుతియు జేయునది ఇట్లుౘెప్పి హోమశేషముపిండములకై యుంచి పితామహాదిమాతామహాది పాత్రలందు నూరకె శేషము వడ్డింప వలెను- ఆపైని దేవపాత్రమందు మరియొక యామాన్నముంచి పాత్రల నభిఘరించి దైవపూర్వముగా నామద్రవ్యము చతుర్గుణముగాని ద్విగుణముగానియుంచి ప్రోక్షించి దైవస్థలమందు కుడికాలు మడిచి సవ్యముచే దక్షిణ హస్తము వెతికిలించి యెడమచేతివ్రేళ్లచే పాత్రముముట్టి "విష్ణవేనమ" యనిగాని "విష్ణోహవ్యం రక్షస్వ" యనిగాని విప్రునంగుష్ఠమునన్నమంటించి యిట్లు పిత్ర్య స్థలముననపసవ్యముచేపాత్రముముట్టి అంగుష్ఠమునివేదించి తిలలుచల్లి జలముస్పృశించి ఇట్లుప్రతి పాత్రమునకు జేసి వామహస్తముచే దైవపాత్రముబట్టి కుడిచేతిలో కుశయవ జలములధరించి "పితృపితామహాదిత్రయమాతామహాదిత్రయశ్రాద్ధ సంబంధి పురూరవార్ద్రవసంజ్ఞికా విశ్వేదేవా ఇదంవః ఆమాన్నం సపరికరంగయేయం భూర్గదాధరోభక్తా అహంబ్రహ్మ గ్రహీతాబ్రహ్మబ్రహ్మరూపమామంమనఃకల్పితసువర్ణపాత్రస్థమక్షయ్యవటచ్ఛాయాస్థంపురూరవార్ద్రవసంజ్ఞికేభ్యో విశ్వేభ్యోదేవేభ్యః అక్షయ్యతృప్త్యర్థం సంప్రదదేస్వాహానమమ ఇదమామంసోపస్కరమమృతరూపేణ సంపద్యంతాం హవ్యంనమః కాశ్యాంవిశ్వేశ్వరపాదే దత్తమక్షయ్య మస్తు గయా గదాధరఃప్రీతోభవతు" అనియీవలెనుఆపై పిత్ర్యమందపసవ్యముచే ద్విగుణముగ వంచినదర్భలు తిలలు జలము దీసుకొని యెడమచేతితో పాత్రముబట్టి యెడమకాలు మడిచి "కాశ్యపగోత్రాస్మత్పితరముకదాసపితః ఆమాన్నంసపరికరంగయేయంభూః" అనిమొదలుగ "రజతపాత్రస్థమక్షయ్యవటచ్ఛాయాస్థంకాశ్యపగోత్రాయాస్మత్పిత్రె అముకదాసాయ వసురూపాయేదమామంసో పస్కరం అక్షయ్యతృప్త్యర్థం సంప్రదదె స్వధానమః - అమృతరూపేణ స్వధాసంపద్యతాంకవ్యంనమః॥" అనియును కాశ్యామని మొదలగునది మీదజెప్పినట్లు నుచ్చరింపవలెను - ఇట్లుపితామహ ప్రపితామహులకును మాతామహాదులకు నీ

వలెను-“అసంస్కృత ప్రమీతేభ్యః ఏషపిండః”అని వికిరమిచ్చిమరియు నామపిండ ముదీసి“అగ్నిదగ్ధేభ్యోనగ్నిదగ్ధేభ్యశ్చఎషఉచ్ఛిష్టపిండోనమమ”అని జలముతోనామ పిండమిచ్చితిలోదకమిచ్చి “మధుమధుమధు” అనిజపించునది-ఇకపిండదానము-అది గృహసిద్ధాన్నముచేనైనను పాయసముచేనైనను సక్తుపిండిచేనైనను దుంపలచే గానిఫలములచేగానిచేయవచ్చును పిండములుంచుటకు వేదికజేసియెడమకాలుమణి చియపసవ్యముగా దర్భచేదక్షిణమునకు రేఖదీసియిట్లు రెండవదియుజేసిజలము స్పృశించి రేఖలకొనలను గాల్చినదర్భలుంచి మొదటి రేఖమూలమందు మధ్య మందునగ్రమందును గ్రమముగ“కాశ్యపగోత్రాస్మత్పితరముకదాసవసు రూపా వనేనిక్ష్వ”యని మొదలుగ పితామహప్ర పితామహులకునుదకము నిచ్చునది- రెం డవరేఖయందు మాతామహాదులకు నట్లిచ్చి సకృదాచ్ఛిన్నములనగ మొదటి కొ క్కమారెత్రుంచిన కొనలుగలదర్భలను దక్షిణాగ్రములుగ రెండురేఖల పైబర చిమధువునాజ్యముసర్వవ్యంజనములుగలపినయన్నము నగ్నౌకరణశేషముతోగూడ పాత్రమందుగలపి యారుపిండములజేసి పితృతీర్థమనగ నంగుష్ఠతర్జనులమధ్య మునుండి “కాశ్యపగోత్ర అస్మత్పితరముకదాసఎతత్తేన్నంస్వధా”యని“ఎషతేపిం డోనమమ”యనిగానియిచ్చియాపైగుశలద్దనుజేసి“పితామహకాశ్యపగోత్ర”యని మొదలుగముప్పురకునిచ్చి లేపభుజులకు దర్భమూలములందుహస్తముదుడిచియట్లు మాతామహాదులు ముప్పురకునిచ్చి హస్తములగడిగికొని యాచమించియుత్తరా భిముఖుడైమంత్రహీనముగ బ్రాణాయామముజేసి “వసంతాయనమః గ్రీష్మాయన మ”యనిమొదలుగనారుఋతువులకునమస్కరించియపసవ్యముచే“పితృభ్యోనమ” యనియంజలిజేసి యట్లుమాతామహేభ్యోనమయనిచేసియాపై నెడమనుండియు త్తరమునకు దిరిగియూపిరి బిగించితిరుగదిరిగి“పితృభ్యోనమః మాతామహేభ్యోన మ”యనినమస్కరించి“కాశ్యప గోత్రాస్మత్పితరముకదాస ప్రత్యవనేనిక్ష్వ”యని యారుపిండములందును బ్రత్యవనేజనజల మిచ్చినీవియనగా నడుముకట్టువిప్పి- “పి తృభ్యోనమః మాతామహేభ్యోనమ”యనినమస్కరించి“పితృభ్యోనమః మాతా మహేభ్యోనమ”యని ప్రతిపిండముగ సూత్రములనగా నూలుదారములిచ్చి “పితృ భ్యోనమ”యని అవనేజనశేషమునుగాని పిండామత్రమన బార్వణపాత్రగడగినజ లముగాని పితృపిండములందు బ్రదక్షిణముగ జుట్టునుగార్చియట్లు“మాతామహే భ్యోనమ”యని”చేసిఆపైని“దేవతాభ్యఃపితృభ్యశ్చ” యనిముమ్మారుజపించిపిండము

లను పిత్రాదినామములచే గంధపుష్పధూపదీప నైవేద్యఫలతాంబూల దక్షిణల నిచ్చి "కర్మపాత్రజలంసుప్రోక్షితమస్తు-శివాఆపస్సంతు" అనిదైవవిప్రునకిచ్చి "సౌమనస్యమస్తు" అనిపుష్పములు "అక్షతంచారిష్టంచాస్తు" అనియక్షతలునిచ్చియపసవ్యముచే "పితృభ్యోనమ" యనియు "మాతామహేభ్యో నమ" యనియువారికినిచ్చిశిరస్సునందు "దీర్ఘమాయురస్తుపుష్టిరస్తు వృద్ధిరస్తు యచ్ఛ్రేయస్తదస్తు యత్పాపం తత్పరిహృతమస్తు" భూమియందు "ద్విపదచతుష్పదేభ్యశ్శాంతిరస్తు" అనిపలుకగద్విజులు "అస్తు" అనిపలికినపైని "పురూరవార్ద్రవ సంజ్ఞికేభ్యో విశ్వేభ్యోదేవేభ్యోయద్దత్త మామాన్నాదితదక్షయ్యమస్తు" అనియునట్లు "కాశ్యపగోత్రస్యాముకదాసస్యాస్మత్పితుర్యద్దత్త" మని మొదలుగబలికియట్లు పితామహాదులకుమాతామహాదులకు నడిగినవిప్రులు "అస్త్వక్షయ్య" మనునది. "అఘోరాఃపితరస్సంతుఏవంమాతామహాః గోత్రంనోవర్ధతాం - దాతారోనోభివర్ధంతాం సంతతిశ్చశ్రద్ధా చనోమాధ్యగమత్ । బహుదేయంచ నోస్త్వన్నంచనో బహుభవేత్ - అతిథీంశ్చలభేమహి-యాచితారశ్చనస్సంతు మాచయాచిష్మ కంచన॥" అనియనగా పితృదేవతలు ప్రసన్నులగుదురుగాకయట్లు మాతామహులునుమా గోత్రము వృద్ధినొందుగాక మాదాతలుసంతతియు వృద్ధినొందుగాక మమ్ముశ్రద్ధవదలకుండుగాక చాలాద్రవ్యమిచ్చుటకు శక్తిగలుగుగాక సమృద్ధిగానన్నము నతిథులు గలుగుగాకమమ్ము యాచింపవత్తురుగాక మేముయాచింప కుండుదుముగాకయని ప్రార్థింపగవిప్రులు "తథాస్తు" అనవలెను అపైని "పిత్రాదిభ్యోమాతామహాదిభ్యశ్చ స్వధోచ్యతాం" అనిన "అస్తుస్వధా" యనివిప్రులుపలుకునది-దర్భలుపిండములందుంచి యర్ఘ్యపాత్రము వెతికిలించి దైవస్థానమునకు సువర్ణముపితృస్థానమునకు రజతము దక్షిణనిచ్చి నానానామగోత్రులైన విప్రులకామాన్నముదక్షిణనిచ్చిపిండములనెత్తియాఘ్రాణించి "విశ్వేదేవాఃప్రీయంతాం" అని "బ్రూహి" యని-చెప్పించిఇట్లుపిత్ర్యస్థానమందును జేసినసవ్యముచే "స్వస్తిభవంతోబ్రువంతు" అనిస్వస్తియన్నపైని సంపూర్ణతనుచెప్పించి కుశలచే "సుస్థితపితరఃవిశ్వేదేవైస్సహ" యని యుద్వాసనజేసి మండలమందుండగ బ్రదక్షిణముజేసి నమస్కరించి పంపవలెను—ఇట్లుశ్రీకమలాకరభట్టునిచే రచింయింపబడినశూద్రధర్మమందు శూద్రునికిపార్వణశ్రాద్ధ ప్రయోగముముగిసెను.

"రామకృష్ణతనూజేన కమలాకర శర్మణా । శూద్రధర్మాన్నిరూ

ష్యాథ తదాశౌచం నిరూప్యతే॥" అనగా రామకృష్ణ భట్టునిపుత్రుడైన కమలాకరభట్టుడు శూద్ర ధర్మముల నిరూపించి శూద్రులకు జాతాశౌచ మృతాశౌచముల జెప్పుచున్నాడు - ఇక నిర్ణయసింధువనందాశౌచవిధి సంపూర్ణముగ నిరూపింపబడినది - అయినను సంక్షేపముగ శూద్రవిషయమై కొంచెము నిరూపింప బడును - ప్రమాణవిచార మచ్చటనే తెలియునది - అందు గర్భాశౌచము మొదట జెప్పబడును - గర్భము నాల్గు మాసములలోగాజెడినయెడ స్రావమనబడును అయిదునారు మాసములలో పాతమనబడును - సప్తమ మాసము మొదలుగబూర్ణ ప్రసవమనబడును - అందు మనువచనము. "రాత్రిభిర్మాసతుల్యాభి ర్గర్భస్రావెవిశుద్ధ్యతి॥" అనియనగా గర్భస్రావ మెన్నోమాసమందగునో యన్నిరాత్రులచే శుద్ధియగుననుట - ఇదిచతుర్థమాసవిషయము - మూడు మాసములలోనైన చోరజస్వలయగుట నుండియె మూడు రాత్రులాశౌచముసిద్ధించును- మరీచివచనము- "గర్భస్రావే యథామాస మచిరేతూత్తమెత్రియః। రాజన్యేతుచతూరాత్రం వైశ్యేపంచాహమేవచ । అష్టాహేనతుశూద్రస్య శుద్ధిరేషాప్రకీర్తితా॥" అనియనగా గర్భస్రావమునకు మాససంఖ్యాదినములాశౌచము అచిరమనగా మూడుమాసముల లోగానైనచో బ్రాహ్మణునికి మూడురాత్రులు - క్షత్రియునకు నాలుగువైశ్యునకైదు శూద్రునకెనిమిదియు నాశౌచమని గ్రహించునది- ఈశ్లోకమునకర్థవిశేషము స్మృతికౌముదిలో నున్నది ఎట్లనిన- గర్భస్రావమందు మూడుమాసములు దాటినమైనచో జతుర్థమాసమునకుసమమైననాల్గు దినములాశౌచము సర్వవర్ణములకుసమము-మూడుమాసములలోగామూడు రాత్రులాశౌచమును సర్వవర్ణముల కగును-మరియేమనినబ్రాహ్మణునకుత్రి మాసమధ్యమందైనచో మరిమూడుదినము లధికముగ నాశౌచము త్రియః అనునది యేకశేషముగ నుచ్చరింపబడినది- కనుకబ్రాహ్మణున కట్లుమూడుదినములధికములు క్షత్రియునకునాల్గు వైశ్యశూద్రులకు నైదు నెనిమిదియు నధికములని తెలియునది-కొందరుప్రథమమాసము మొదలుగ నేకదినాద్యాశౌచాంతమందువర్ణక్రమమున ద్విరాత్రాదు లధికమందురు - అట్లుగానిచో నైదవమాసముమొదలగువాని యందువైశ్యాదులకు పంచదినాదికము మూడుమాసములలోగానైనచోనాల్గు దినములుమొదలుగ నాశౌచమని యనౌచిత్యము సంభవించును గర్భస్రావమందు సపిండులకు స్నానమాత్రమే- తల్లిదండ్రులకు మాససమసం

శ్యగలదినములు పిత్రాదులకుత్రిదినము-ఇదిగుణహీనులకు-గుణవంతులకొకదినమే యనిమదనపాలుడు- ఇదిసర్వవర్ణసమము-ఏమనిన "తుల్యవయసిసర్వేషామతిక్రాంతేతథైవచ" యని వ్యాఘ్రవచనము అనగావయసును బట్టివచ్చినదియనతిక్రాంతాశౌచమునందరికి సమములనుట- ఇకబ్రసవాశౌచము అంతటను "జాతేపుత్రే పితుస్స్నానంసచేలంతు విధీయతే" యని యనగాబుత్రుడు బుట్టగనేతండ్రిసచేలస్నానముజేయవలెననుట- యిక్కడబుత్రపదముచేగన్యయుగ్రహింపబడును_ఇకహారలతయందు "సూతకేతుముఖం దృష్ట్వాజాతస్య జనకస్తతః। కృత్వాసచేలంస్నానంతుశుద్ధోభవతితత్క్షణాత్" అని బ్రాహ్మోక్తి యున్నందున ముఖదర్శనమైనపైనిదిరుగ స్నానమని చెప్పబడినది- అదిచింత్యము నిమిత్తమేకమైనందున దర్శనమనగ జ్ఞానమాత్రమేయని తెలియునది- ఇకగౌడులుసవతితల్లికిస్నానముశేయకమున్నఅస్పృశ్యత్వము "సర్వాశ్చమాతరస్తద్వత్తద్గృహంనవ్రజంతిచేత్" అనిబ్రాహ్మవచనమున్నదనియంద్రు- మరియునంగిరోవచనము. "నాశౌచంసూతకేపుంసస్సంసర్గం చేన్నగచ్ఛతి।రజస్తత్రాశుచిర్జ్ఞేయంతచ్చపుంసినవిద్యతే॥" అనియనగానశుద్ధిని గలుగజేయురజస్సు పురుషునియందులేదుగనుక సంసర్గము నొందకున్నచో సూతకమందు బురుషునకాశౌచములేదనుట - ఇచటసంసర్గమనగమైథునము - శయనాసనాదికమని మాధవుడు- స్పర్శమాత్రమెయనిగౌడులు - అదిచింత్యము "సంస్పర్శేసూతికాయాస్తు స్నానమేవవిధీయతే" యని యాంగీరసవచనము అనగాసూతికనుమాత్రము ముట్టినయెడస్నానము విధింపబడినది - ఏవకారమువలనబాలునిముట్టినచో దోషములేదనుట - మరియువ్యాసవచనము "ప్రథమేదివసేషష్ఠేదశమేచైవసర్వదా। త్రిష్వేతేషునకుర్వీతసూతకం పుత్రజన్మని"-అనియనగా మొదటిదినము నారవదినము పదియవదినము వీనియందు పుత్రజననాశౌచమంటదని - ఇక్కడవిశేషము షష్ఠీపూజమొదలగునవియు మీదజెప్పబడినది - ప్రయోగపారిజాతమందు పుత్రుడుగల్గినచో బదిదినములాశౌచము- కన్యకబుట్టినచో మూడుదినములే సపిండులకగునట్లు వచనము "స్త్రీజన్మనిసపిండశ్చసోదకశ్చత్ర్యహాచ్ఛుచిః - స్త్రీషుత్రిపురుషంజ్ఞేయం సపిండత్వంద్విజోత్తమాః" అనియనగా స్త్రీసంతతిగల్గినపుడు సపిండులకు సోదకులకు మూడుదినములచే శుద్ధియగును స్త్రీసాపింద్యము ముగురుపురుషులవరకెయని తెలియునదియని యగ్నిస్మృతియని చెప్పబడినది - గౌడులైనచోవాగ్దానమైనపైని కన్యకకుగల్గినకన్యక విషయమిది

యనియంద్రుడు- ఇకమృతాశౌచము - అందుహారీతస్మృతి-"జాతేమృతేమృతెజాతే వాసపిండానాందశాహం" అనియనగామృతశిశువును గన్నను బ్రసవించినపైనిశిశువుమృతినొందిన పదిదినములనగా బొడ్డుగోసినపైని ననితాత్పర్యము అట్లు"నాడ్యాంఛిన్నాయామాశౌచ"మనియతనిచేతనేచెప్పబడినది- నాభిచ్ఛేదముగాకమున్నుమృతినొందెనేనిదల్లికస్పృశ్యతలేదని శుద్ధితత్వవివేకమందున్నది- అపుడువృద్ధమనువచనము"జీవన్జాతోయదిమృత స్తదాసూతకఏవతు।సూతకంసకలంమాతుః పిత్రాదీనాంత్రిరాత్రకం॥"అనియనగాజన్మమైన పైనిబొడ్డుగోయకమున్నె మృతినొందెనేనితల్లికి సంపూర్ణముగ జాతాశౌచము తండ్రిమొదలగువారికి మూడుదినములు మృతాశౌచమునకు స్నానమాత్రమే అట్లుశంఖవచనము-"ప్రాఙ్నామకరణాత్సద్యశ్శౌచ"మని- ఇక్కడనామకరణమనగా చాలయోగ్యమగు కాలము వరకునని మేధాతిథి హారదత్తగౌడాదులు - అట్లుగ్రహింపగూడదని మాధవాదులు- నామకరణమైన పైనిదంతములు పుట్టువరకును దహనమైనచో నొకదినము సపిండులకాశౌచము ఖననమైనయెడస్నానమాత్రమే - అట్లు- "ఆదంతజన్మనస్సద్యః" అనియాజ్ఞవల్క్యవచనము- దంతములుపుట్టినపైని మూడుసంవత్సరములలోగా చూడాకర్మలేని యెడనొకపగలు - అపుడగ్నిదాహమైనచో మూడుదినములని మాధవుడు - మూడువత్సరములలోపునగాని పైనిగాచౌడముజరిగినచో మూడుదినములే సంవత్సరముపైని చూడాకర్మలేక పోయినను మూడుదినములే ఇదిసపిండులకే - తల్లిదండ్రులకైనచో బదిరోజులైనపైనిమృతినొందినచో మూడుదినములే- అట్లుకశ్యపవచనము"బాలానామజాత దంతానాంత్రిరాత్రేణశుద్ధిః"అని- మరియు"వైజికా దభిసంబంధాదనురుంధ్యాత్త్ర్యహ"మని మనువచనముగూడ నున్నదనిమితాక్షరామాధవాదులుచెప్పిరి- శుద్ధితత్వముమొదలుగగౌడులైనచో నీత్రిరాత్రాశౌచము శూద్రపరము-ద్విజులకెట్లననదంతోత్పత్తికిమున్నొకపగలు దంతములు పుట్టినపైని మూడుదినములు - అట్లువచనము-"అజాతదంతమరణె పిత్రోరేకాహ మిష్యతె । దంతజాతె త్రిరాత్రంస్యా ద్యదిస్యాతాంతునిర్గుణౌ॥" అనికూర్మపురాణమందున్నది- మఱియును. "అనూఢానాంతుకన్యానాం తథావై శూద్రజన్మనాం॥" అనిశంఖవచనము అనగావివాహముగాకమున్న కన్యలకును శూద్రులకును త్రిరాత్రమే యనుట మరియును మాత్స్యవచనము "త్రిరాత్రంతు భవేచ్ఛూద్రే షణ్మాసె పిశిశౌమృతె॥" అని

యనగాశిశువున కారుమాసములైనను మూడురాత్రులె శూద్రున కాశౌచము
నుట- దంతోత్పత్తియైనపైని శూద్రునకైదుదినములు-అట్లంగిరోవచనము- "శూ
ద్రేత్రివర్షమాసేతు మృతేశుద్ధిస్తు పంచభిః । అతఊర్ధ్వంమృతేశూద్రె ద్వాద
శాహెనశుద్ధ్యతే । షడ్వర్షాంతమతీతోయ శ్శూద్రస్స్రియతేయది । మా
సికంతు భవేచ్ఛౌచ మిత్యాంగిరస భాషితం॥" అనియనగా మూడు వత్సరముల
లోగాశూద్రుడు మృతినొందెనేని నైదుదినములు ఆపైనారు వత్సరములపర్యం
తముపండెండుదినములు ఆపైమాసముతో శుద్ధియగును- ఇట్లునిర్గుణశూద్రుని
మృతికని తెలియునది-గుణవంతుడైనసచ్ఛూద్రుడైనచో బదియారువత్సరములపైని
వివాహము గానిచో మాసమాశౌచము- అట్లుశంఖవచనము "అనూఢభార్యశ్శూ
ద్రస్తు షోడశాబ్దోమృతోయది । మాసికంతు భవేచ్ఛౌచం॥" అనియున్నది వివా
హమైనయెడ నారువత్సరములపైని మృతినొందినను మాసము వరకునాశౌచము క
నుక "తుల్యంవయసిసర్వేషాం" అనువ్యాఘ్రవచనమువలనశూద్రునకువిప్రులకువలె
న్యూనమైన యాశౌచముజెప్పుట దాక్షిణాత్యులకని తెలియునది - అన్యదేశ
యులకుమీదజెప్పిన కూర్మవచనమున వ్యవస్థయగును - అనిచెప్పిరి - ఇకవిజ్ఞా
నేశ్వరమదన పారిజాతాదులైనచో "తుల్యంవయసి సర్వేషా" మనువచనమునం
దునను శిష్టాచార విరోధమున్నందునను నాంగిరసాదివచనముల నాదరింపగూడ
దనిరి - మరియుబదారువత్సరములలోగా వివాహముగానిచో త్రిరాత్రము వివా
హమైనచోమాసము అటుపైని వివాహము లేకున్నను మాసమెయనియపరార్క
మదనపాలాదులు - కన్యలకైనచో చూడాకర్మగాకమున్న మృతియయ్యెనేని
స్నానమాత్రము - అట్లాపస్తంబవచనము- "అచూడాయాంతుకన్యాయాం సద్య
శ్శౌచంవిధీయతే"యని - ఇదిత్రిపురుషసపిండులకని తెలియునది చూడాకర్మ
యైనపైనివాగ్దానముగాక మున్నొకదినమాశౌచము- అట్లంగిరోవచనము "అవి
శేషేణవర్ణానామర్వాక్సంస్కారకర్మణః। త్రిరాత్రాత్తుభవేచ్ఛుద్ధిఃకన్యాస్వహ్నా
విధీయతే"యనియనగాసంస్కారకర్మగాకమున్నుసవర్ణములలోనుబాలురకు
మృతిగలుగునప్పుడు త్రిరాత్రాశౌచముకన్యలకైనచో నొకదినమనుట- "అహస్త్వ
దత్తకన్యాసు" అనిమరియొక వచనముగూడనున్నది- ఇదియుత్రిపురుష సపిండులకని
తెలియునది అట్లువసిష్ఠవచనము "అప్రత్తానాం స్త్రీణాం త్రిపురుషీవిజ్ఞాయతే"య
నియున్నది-ఇదివాగ్దానము గాకమున్నని తెలియునది-అట్లైనచో- "అప్రత్తా

నాంతథా స్త్రీణాంసాపిండ్యంసాప్తపౌరుష" మనికూర్మవచనమువలనసాప్తపురుషలపర్యంతమునగునందురి-వాగ్దానమైనపైనివివాహముగాకమున్నమృతినొందెనేనిభర్తృకులమందునుబితృకులమందును సప్తపురుషులపర్యంతముత్రిరాత్రమే "అవారిపూర్వంప్రత్తాతు యానైవప్రతిపాదితా । అసంస్కృతాతు సాజ్ఞేయా త్రిరాత్రముభయోస్స్మృతం॥" అనిమరీచివచనమున రెండుకులములందును త్రిరాత్రము విధింపబడినది - ఇః సంస్కారముగాకమున్న శూద్రుడుమృతినొందెనేనివిశేషము - మాధవీయములో బ్రహ్మవచనము. "స్త్రీణాంతు పతితోగర్భస్సద్యో జాతోమృతోథవా । అజాతదంతోమాసైర్వా మృతష్షడ్భిగర్త్రైర్బహిః॥ వస్త్రాద్యైర్భూషితం కృత్వానిక్షిపేత్తంతు కాష్ఠవత్ । ఖానిత్వాశనకైర్భూమావసద్య శ్సాచంవిధీయతే॥" అనియనగా స్త్రీలకుగర్భపాతమైనను బుట్టగానెమృతినొందినను దంతములు పుట్టకమున్నగానైనను యారు మాసములపైని మృతినొందెనేని వస్త్రాదులచే నలంకరించి కర్రనువలెగర్తములోనుంచిపాతిపెట్టి యాదినముతోడనె శుద్ధియనుట. విష్ణుస్మృతి "అనివృత్తైదశాహేతు పంచత్వంయదిగచ్ఛతి । సద్యఏవవిశుద్ధిస్స్యాన్నప్రేతం నోదకక్రియా॥" అనియనగా బుట్టినపదిదినములలోగా మృతినొందెనేని ప్రేతకర్మయునుదకదానము నక్కరలేదు ఆదినముతో శుద్ధియగుననుట - యమవచనము. "ఊనద్వివార్షికేప్రేతే ఘృతాక్తంనిఖనేద్బహిః॥" అనియనగా రెండుసంవత్సరములలోగా మృతినొందినచో ఘృతము బూసిగ్రామము పైనిగర్తములో బెట్టవలెనని-కనుకనామకరణమునకు బూర్వమందుఖననమే - అటుపై మూడు సంవత్సరములలోగా చౌలముజరుగనియెడ నగ్నిదానమునకునుదకమునకు వికల్పము. ఏమనిన "జాతదంతస్య వాకుర్యున్నామ్నివాపి కృతేసతి॥" యనిమనువచనమగ్నిదాహోదకముల జెప్పుచున్నది. చూడాకర్మజరిగిన పైని మూడుసంవత్సరములలోగానైనను పైనైననునగ్నిదాహము నియతముగ జేయవలెను. "తూష్ణీమేవోదకంకుర్యాత్తూష్ణీంసంస్కారమేవచ । సర్వేషాంకృతచూడానా మన్యత్రాపీచ్ఛయాద్వయం" అనిలౌగాక్షిస్మృతియున్నది. అనగా చూడాకర్మజరిగిన పైననూరకె యగ్నిసంస్కారము నూరకెయుదకదానము జేయునది చౌడముగాకమున్నైనను నిచ్ఛగల్గినచో జేయవచ్చును- అనగా వికల్పమనుట - చూడానంతరమున దశపిండములుగూడ జేయునది - అట్లుప్రచేతోవచనము. "అసం

స్కృతానాంభూమౌపిండందద్యాత్ సంస్కృతానాంకలశేషు॥" అనియనగాసం
స్కారము జరుగనివారికి భూమియందును జరిగినవారికి దర్భలందును బిండము
లీవలెననుట. "ద్వాదశాద్వత్సరాదర్వాక్ప్రా గండేమరణేసతి । సపిండీకరణంన
స్యాదేకోద్దిష్టానికారయేత్॥" అనిహరదత్తగ్రంథములోదేవలవచనము - అన
గా బండ్రెండువత్సరములలోగా పౌగండవయస్సులో మృతినొందెనేని సపిండీక
రణముగూడదు ఏకోద్దిష్టముచేయునది- ఇక్కడబండ్రెండు వత్సరములనుటకువివా
హముగాకమున్న శూద్రునకనితాత్పర్యము- మరీచివచనము"ప్రేతపిండంబహిర్ద
ద్యాద్దర్భ మంత్రవివర్జితం॥" అనగాప్రేతపిండము దర్భయుమంత్రము లేకుం
డగవెలుపల భూమియందీవలెను ఇదిసంస్కారము జరగకున్నవాని కనివిజ్ఞానే
శ్వరుడుమూడు రాత్రులందు దశపిండములీవలెనని పారస్కరవచనము - "ప్రథ
మే దివసే దేయాస్త్రయః పిండాస్సమాహితైః । ద్వితీయే చతురోదద్యాదస్థి
సంచయనంతథా । త్రీంస్తుదద్యాత్తృతీయేహ్నివస్త్రాదిక్షాలయేత్తతః॥" అ
నియనగామొదటి దినమందుమూడు పిండములీవలెను- రెండవదినమందు నాలుగు
పిండములీవలెను అస్థిసంచయనము గూడజేయవలెను - మూడవదినమందు మూ
డుపిండము లీవలెను-ఇట్లుపది- ఇక్కడనస్థిసంచయము సంస్కారము జరిగినవాని
కేయనితెలియునది- ఇతరునికక్కరలేదు- ఇక్కడదేవయాజ్ఞికునిచేజేయబడినక్రి
యానిబంధములో విశేషమున్నది- ఎట్లనినగారుడవచనము - "శిశురాదంతజననా
ద్బాలస్స్యాత్ యావదాశిఖః । కథ్యతే సర్వశాస్త్రేషు కుమారోమౌంజిబంధ
నాత్।తథా। గర్భేనష్టేక్రియానాస్తిదుగ్ధందేయం శిశౌమృతే। పరంచపాయసం
క్షీరం దద్యాద్బాలవిపత్తితః। ఏకాదశద్వాదశాహే వృషోత్సర్గవిధింవినా।తథా।
యత్రప్రమీయతేబాల స్తత్రపాత్రయఃప్రదీయతే। కించిత్సమాన వయసేసత్కృ
త్యాన్నంయథావిధి। భక్ష్యంభోజ్యంచ దాతవ్యంతథాచ సుఖభక్షికా । తద్వ
స్త్రాణిప్రదేయానిసోపానత్కానితత్సమే । కుమారాణాంచబాలానాం భోజ
నంవస్త్రవేష్టనమ్ । యచ్చోపజీవతేబాల స్తత్తద్వైపాత్రయదీయతే ॥" అని యన
గా దంతోత్పత్తిపర్యంతము శిశువనబడును చూడాకర్మపర్యంతము బాలుడన
బడును మౌంజిబంధనమనగా నుపనయనము పర్యంతము కుమారుడనబడును
ఇట్లుశాస్త్రసంకేతములు ఇకగర్భపాతమైనచో క్రియయేమియునులేదు శిశువు
మృతినొందినచో మరియొకశిశువునకుపాలీవలెను-బాలుడుమృతినొందెనేనిపాయ

సమును క్షీరము నేకాదశ ద్వాదశదినములందు దానముచేయునది- వృషోత్సర్గ విధియక్కరలేదు - మరియును బాలుడు మృతినొందిన దినమున సమాన వయస్కుడగు బాలునికి సత్కరించి యన్నము భక్ష్యము భోజ్యము మరియు సుఖభక్షికయనగ లడ్డుకములు చక్కిలములు మొదలగు సూడిదెవంటకములును మృతినొందిన బాలుని వస్త్రములు పాదరక్షలు మొదలగునవియును సమానవయస్కులకీవలెను - మరియు బాలురకును గుమారులకును భోజనమును మిఠాయిలుపాగాలుమొదలగునవియును మృతుని సంబంధించియున్న యన్నివస్తువులు నీవలెననుట- "తధా-భూమినిక్షేపణంబాలఆవర్షద్వయమాశిఖం। తతఃపరంఖగశ్రేష్ఠదేహదాహోయధావిధిః॥" అనియనగా రెండువత్సరముల పర్యంతమును చూడాకర్మ జరిగెడు వరకును బాలుడు మృతినొందెనేని ఖననమేగావలెను అటుపైని యధావిధిగ దేహమునకు దహనమే గావలెననుట రెండువత్సరములు దాటినయెడచూడాకర్మలేకపోయినను దాహమేగాని ఖననముగాదనుటకు "నావర్షద్వయ"మనియు రెండువత్సరములలోగా చూడాకర్మ జరిగినను ఖననముగాని దాహమేయనుటకు "నాశిఖ"మనియును జెప్పబడినది.

"చూడాకర్మణి సంజాతే విపత్తిస్తు యదాభవేత్ । సూతకాంతే ప్రకర్తవ్యం వృషస్యోత్సర్జనంతదా । తత్రదాహః ప్రకర్తవ్య ఉదకం తత్ర నిశ్చితం । శ్రాద్ధానిషోడశాపిస్యు స్సపిండీకరణంవినా॥" అనియనగా చూడాకర్మ జరిగినపైని మృతినొందెనేని శుద్ధియైనపైని వృషోత్సర్గము చేయునది మరియు నపుడు దహనముచేయవలెను ఉదకదానముచేయునది- సపిండీకరణము తప్పషోడశశ్రాద్ధములును జేయవలెను - ఇట్లుచేయుట నైదువత్సరములు దాటినపైనని తెలియునది- అట్లువచనము "జన్మతః పంచవర్షాణిభుక్త్యైదత్తమసంస్కృతం । పంచవర్షోత్తరం బాలేవిపత్తిర్యదిజాయతే। వృషోత్సర్గాదికంకర్మ కర్తవ్య ముదకంతతః । అహన్యహనిసంప్రాప్తే కుర్యాచ్ఛ్రాద్ధానిషోడశ। పాయసేనగుడేనైవ పిండం దద్యా ద్యధాక్రమం । ఉదకుంభ ప్రదానంచ పదదానాని యానిచ । దీపదానాది యత్కించి త్పంచవర్షాధికే సదా । కర్తవ్యంతు ఖగశ్రేష్ఠవ్రతార్వాక్ప్రేతతృప్తయే । ఋజుదర్భైస్తిలైశ్శుక్లైః ప్రాచీనా వీతినాతధా॥" అనియనగా జన్మమొదలుగనైదు వత్సరములలోగా శిశువు మృతినొందినచో సంస్కారమేమియు లేకుండగ నిచ్చినదానినను

భవించును ఆపైని మృతి నొందెనేని వృషోత్సర్గము మొదలగుకర్మ జేయవలెను క్రమముగాదినములు ప్రాప్తించునపు డన్యైకర్మలనగ షోడశశ్రాద్ధములుచేయునది అపుడుపాయసముచేతను బెల్లము చేతను బిండము లీవలెను- ఉదకుంభదానము పదదానములు దీపదానములు మొదలుగ జేయవలెను అపుడు ఋజువైన దర్భలును తెల్లనితిలలును గావలెను ప్రాచీనావీతిగాజరపవలెను ఇట్లు పనయనములోగా మృతినొందు బాలునికి తృప్తిగజేయవలెనో గరుడుడా యనుట- ప్రత్యాబ్దికముమాత్రము లేదు ఏమనిన సపిండీకరణము లేనందున పితృత్వసిద్ధిలేదు దివోదాసీయమందు "అవ్రతేనిధనంప్రాప్తె విప్రాదౌ శూద్రజాతివత్ । క్రియాస్సర్వాస్సముద్దిష్టా స్సపిండీకరణంవినా । ఉదకం పిండదానంచ కృతచూడేవిధీయతే॥" అనియున్నది - అనగా నుపనయనముగాకమున్ను విప్రాది బాలకులు మృతినొందిరేని శూద్రునికివలె సపిండీకరణము తప్పదక్కిన క్రియలన్నియు జేయవలెను చూడాకర్మ జరిగినపైని పిండదానము నుదకమునీవలెను - వివాహము గాకమున్ను కన్యమృతి నొందెనేని పిండదానము వికల్పితము-అట్లు "స్త్రీణాంచైకె ప్రత్తానా"మని గౌతమవచనము - ఇకశూద్రునికి జాత్యాశౌచము- అందు మను పరాశరగౌతమాదులు "శూద్రోమాసేన శుధ్యతి" యని మాసపర్యంత మనిరి - యాజ్ఞవల్క్యస్మృతి- "త్రింశద్దినాని శూద్రస్యతదర్ధంన్యాయవర్తినః॥" అనిపంచయజ్ఞాది కర్మలుచేయుచున్న సచ్ఛూద్రులకు పదునైదు దినములనిచెప్పినది - అంగిరోవచనము - "సర్వేషామేవ వర్ణానాం సూతకేమృతకేతథా। దశాహాచ్ఛుద్ధిరేతేషా మితిశాతాతపోబ్రవీత్" అని సర్వవర్ణములకును జాతాశౌచమృతాశౌచములు పదిదినములేయని శాతాతప మతమని యున్నది - శుద్ధితత్వమందు దేవలవచనము- "ఆశౌచందశరాత్రంతు సర్వేషామపరే విదుః । నిధనేప్రసవేచైవ పశ్యంతః కర్మణాంఫలం॥" అని యనగా కర్మఫలమనగ సదాచారసంపత్తినిజూచి సర్వవర్ణములకును పదిదినములే జాతాశౌచ మృతాశౌచములని కొందరిమతమనుట - ఇదిమిగుల నుత్కృష్టమైన విప్రశుశ్రూషా కర్మకు విఘ్నము గల్గినదని దుఃఖపడువానికి దశరాత్రమని హారలతాగ్రంథ కారుడు చెప్పెను - మరియేమనిన దక్షవచనము- "సద్యశ్శౌచం తథైకాహస్త్ర్యహశ్చతురహస్తథా । షడ్దశద్వాదశాహాని పక్షోమాస స్తథైవచ । మరణాంతం తథాచాన్యద్దశపక్షాస్తు సూతకే॥" అనియనగా శూద్రాశౌచమునకు పక్షములు

పదివిధములు-ఎట్లనిన సద్యశ్శుద్ధియు - నొకదినము - రెండుమూడు-నాల్గు-నారు పండ్రెండు దినములు-పక్షము-మాసము - మరణముపర్యంతముననని - ఇక్కడమ రణానంతరమందు నాశౌచాదులకంటె వేరుగ సద్యశ్శౌచము మొదలుగ వడ్డిన ముల పర్యంతమైన పక్షములు యాయావరుడన భిక్షుకుడు మొదలగువారికని తెలి యునది - మరియు - "అన్యపూర్వాయస్యగేహేభార్యాస్యాత్తస్యనిత్యశః। ఆ శౌచంసర్వకార్యేషు దేహేభవతి సర్వదా॥" అనిబ్రాహ్మవచనము-అనగా పూ రుమనువు స్త్రీతనకు భార్యయై గృహమందున్నయెడ నతనికి సర్వకార్యములంను నెల్లప్పుడునునాశౌచ ముండునని యున్నందున నట్టివారల విషయు మామర ణాంతపక్షమని మొదలుగ వ్యవస్థను దెలియవలెననియపరార్కాదులు - అందు వివాహమైనపైని నంతట శూద్రునకు పూర్ణాశౌచము - వివాహము లేకున్న ను నిర్గుణులకు నారువత్సరములు దాటినపైని మాసమాశౌచమని గౌడులు - గుణవంతులకు వివాహముగాకమున్న పదారువత్సరములు దాటినచో మాసమ ని యపరార్కుడు-ఇక్కడనాపదనాపద్విషయముగగాని గుణవదగుణ విషయము గగాని దేశభేద విషయముగగాని వ్యవస్థ గల్పించుకొనవలెను - ద్విజులకు దా సుడై యుండెనేని స్వామికి సజాతీయముగనె యాశౌచ మగును "దాసీ దా సశ్చసర్వైవై యస్యవర్ణస్య యోభవేత్ । తద్వర్ణస్యభవేచ్ఛౌచం దాస్యా మాసస్తు సూతకం॥" అనియనగా నేవర్ణమునకు దాసియు దాసుడు నగునో యావర్ణమునకు విధింపబడిన పరిమితిగ నాశౌచము గల్గును లేనిచోమాసమగు ను - ఇట్లుశాతాతపవచనము "తదాశ్రితస్యతద్వత్స్యాత్॥" అని-యనగా ద్విజు నాశ్రయించెనేని ద్విజునికివలె నాశౌచమగుననుట - ఇతరులైన కుండగోళకా దులకును సూతుడు మొదలగు ప్రతిలోమజులకును మాసమువరకు నాశౌచము అట్లుమనువచనము - "శూద్రాణాంతు సధర్మాణస్సర్వేఽపధ్వంసజాస్స్మృతాః॥" అనిఅనగా వ్యభిచారమువలన బుట్టిన సంకర వర్ణులందరును శూద్రునితో సమానమగు ధర్మముగలుగు వారలనుట-మరియును శుద్ధితత్వమందుబ్రాహ్మవచనము - "శౌచాశౌచేప్రకుర్వీరన్ శూద్రవద్వర్ణ సంకరాః॥" అని-అన గాసంకరవర్ణులు శూద్రులువలె శుద్ధ్యశుద్ధులు చేయవలెననుట - మ్లేచ్ఛులు మొదలగువారికైనచో నాశౌచమక్కరలేదు - మరియేమనిన నొక్కమనస్సమాధానముకొరకుమాత్రము మూత్రపురీషములందువలె శుద్ధిజేసుకొనుటయేయనివి

జ్ఞానేశ్వరుడు అందుసూతకమందు దల్లితప్ప దక్కినవారి కస్పృశ్యత్వము లేదు- అట్లంగిరోవచనము - "సూతకే సూతికావర్జం సంస్పర్శో ననిషిధ్యతే"యని- ఇట్లుతంత్రికిని స్నానానంతరమందాశౌచమనగ పురుషులేదు - అట్లు స్మృతివచనము "మాతాశుధ్యేద్దశాహేన స్నానాత్తు స్పర్శనంపితుః॥" అని - శుద్ధిలో విశేషమునకు దేవలవచనము- "స్వాశౌచకాలాద్విజ్ఞేయం స్పర్శనంతు త్రిభాగతః॥". అనియనగా దనకు విధింపబడిన యాశౌచకాలములో మూడవభాగముదాటినపైని స్పృశించుట కర్హుడనుట - ఇదిస్వల్పాశౌచమందగును-పూర్ణాశౌచమం దంగిరోవచనము - "దశాహాదిత్రిభాగేనకృతేసంచయనే క్రమాత్ । అంగస్పర్శనమిచ్ఛంతి వర్ణానాం తత్వదర్శినః॥" అనియనగా దశదినములు మొదలగుపూర్ణాశౌచమందు మూడవభాగముదాటి యస్థిసంచయనము జేసినపైని తత్వజ్ఞులు వానిముట్టుకొనవచ్చునంద్రు—అనియిట్లస్పృశ్యత్వము తగ్గించుట కలిలోనిషిద్ధము -"అస్థిసంచయనాదూర్ధ్వమంగస్పర్శనమేవచ"యని హేమాద్రిలో నాదిత్య పురాణవచనము కలివర్జ్యములలో జెప్పబడినది - సూతికయనగా బిడ్డనుగన్నస్త్రీకిమాత్రముపదిదినములాశౌచము - అట్లువచనము"సూతికాసర్వవర్ణేషు దశరాత్రేణ శుధ్యతి । ఋతౌచనపృథక్శౌచం సర్వవర్ణేష్వయంవిధిః" అనిప్రచేతసుడు చెప్పెను - అనగాబిడ్డను గన్నప్పుడును ఋతుమతియగునపుడును సర్వవర్ణములందు నొక్కవిధముగనే శుద్ధియగుననుట - ఇకచార్విహ్మవచనము -"బ్రాహ్మణీక్షత్రియా వైశ్యాప్రసూతాదశభిర్దినైః । గతైశ్శూద్రాచ సంస్పృశ్యా త్రయోదశభిరేవచ॥" అనియనగా బ్రహ్మక్షత్ర వైశ్యస్త్రీలు ప్రసవించి పదిదినములకు శుద్ధలగుదురు శూద్రస్త్రీ ప్రసవించెనేని పదుమూడుదినములకు శుద్ధురా లగునని - ఇట్లుచెప్పుట అసచ్ఛూద్రవిషయ మని తెలియునది - కర్మజేయుటకు శుద్ధినిపై రీనసిచెప్పెను - పుత్రునిగనినచో నిరువదిదినములును కన్యనుగన్నచో మాసము నాశౌచమాపైని గర్మార్హత గల్గునని - అట్లిరువది దినములనుటయు నాశౌచాంత మందని తెలియునది - అట్లుగానిచో సపిండులకు మాసాశౌచముండగ మధ్యమందే స్త్రీకిగర్మార్హత గల్గుననియనౌచిత్యము సంభవించును-పదిరాత్రులను విధికి వైషమ్యముగూడవచ్చును- ఆపస్తంబవచనము-"క్షత్రవిట్శూద్రజాతీనాం యెస్తోమృతకసూతకే। తేషాంతుపైతృకంశౌచం విభక్తానాంతు మాతృకం॥"అనియనగా క్షత్రియవైశ్యశూద్రజాతు

లకువిభక్తులుగాని యెడ దండ్రివంకను విభక్తులైనచో దల్లివంకనువచ్చునాశౌచమె। మనువచనము - “దశాహంశావమాశౌచం సపిండేషు విధీయతే॥” అని యనగా సపిండులకు పదిదినములాశౌచము అనగా నాయా జాతులకు విధింప బడిన యాశౌచమనుట - అట్లు “శవస్పృశో విశుధ్యంతి త్ర్యహాత్తూదకదాయినః॥” అనియున్నది యనగా శవమును స్పృశించిన వారును సమానోదకులు నుమూడు దినములకు శుద్ధులగుదురనుట - అగ్ని పురాణమందు “సపిండతా తు సర్వేషాం గోత్రత స్సాప్త పౌరుషీ। సమానోదక భావశ్చ నివర్తేతా చతుర్దశాత్॥” అని యున్నది అనగా సర్వవర్ణములందును సాపిండ్యముసప్తపురుషులపర్యంతముననియు సమానోదకత్వముపదునలుగురు పురుషులవరకు ననియు తాత్పర్యము “జన్మనామస్మృతేరేకేతత్పరంగోత్రముచ్యతే। సమానోదకానాంత్ర్యహోగోత్రజానామహస్స్మృతం॥” అనగాపదునల్గురుపురుషులపైని కూటస్థుల పేరులు తెలియవుగనుక సగోత్రులనియెవ్యవహారము - అందు సమానోదకులకు మూడురోజులు సగోత్రులకు నొకదినము నాశౌచము-ప్రయోగపారిజాతమందు - అగ్నిస్మృతి॥ “స్త్రీజన్మనిసపిండశ్చ సోదకశ్చత్ర్యహాచ్ఛుచిః। స్త్రీషుత్రిపురుషంజ్ఞేయం సపిండత్వంద్విజోత్తమాః॥” అని యనగా స్త్రీ పుట్టినపుడు సపిండునకును సోదకునకును మూడుదినములతో శుద్ధియగును- స్త్రీలకు సాపిండ్యముముగురు పురుషులవరకె యని తెలియునది-అట్లువసిష్ఠ వచనము “అప్రత్తానాంతు స్త్రీణాంత్రి పురుషీవిజ్ఞాయతే॥” అని ఇటులాశౌచము నౌరసునకే - దత్తుడు మొదలగు నేకాదశపుత్రులకు జననముగాని మరణముగాని గల్గిన యెడ రెండువిధములైన తలిదండ్రులకును త్రిరాత్రమె యాశౌచము - అట్లు స్మృతికౌముదియందు బ్రాహ్మవచనము- “ఔరసోయదినో పుత్ర స్త్వథవా పుత్రికాసుతః। విద్యతేతత్ర తేషాంతు విజ్ఞేయాః క్షేత్రజాదయః। దత్తకశ్చ స్వయందత్తః కృత్రిమః క్రీతఏవచ। ఇత్యుపక్రమ్య- ఏకాదశపృథగ్గోత్రా వంశమాత్రకరాస్తుతే। శ్రాద్ధాది దాసవత్సర్వే తేషాంకుర్వంతి నిత్యశః। సూతకేమృతకేవాపి త్ర్యహాశౌచస్యభాగినః॥” అని యనగా నౌరస పుత్రుడు గాని దౌహిత్రుడుగాని లేనివారలకు క్షేత్రజాదిపుత్రులు వంశకరులగుదురు దత్తకుడు స్వయందత్తుడు కృత్రిముడు క్రీతుడు మొదలగువారని యుపక్రమించి యీపదునొకండు గురును వంశమాత్రకరులును దాసుడువలె శ్రాద్ధాదులు చేయుదు

రు జననమరణాశౌచములు మూడేసి దినములేవారి విషయమగును - శుద్ధితత్త్వమందు నిట్లనేయున్నది - అట్లు జనకునికిని త్ర్యహాశౌచమే-అట్లు మనువచనము “బైజికాదభిసంబంధా దనురుంధ్యాదఘంత్ర్యహ”మని- ఇట్లుజనకులు పాలకులునగు తల్లిదండ్రులు మృతినొందినను దత్తకపుత్రులకు మూడుదినములె యాశౌచము- ఇదియు విప్రులకె- శూద్రులకైనచో బంద్రెండు దినములు - అట్లుఋశ్యశృంగవచనము - “యత్రత్రిరాత్రం విప్రాణా మాశౌచంసంప్రదృశ్యతె। తత్రశూద్రె ద్వాదశాహం షణ్ణవక్షత్రవైశ్యయోః॥” అని యనగా విప్రులకు త్రిరాత్రాశౌచము విధించిన చోక్షత్రియుల కారుదినములును వైశ్యులకు తొమ్మిది దినములును శూద్రులకుబంద్రెండు దినములు విధింపవలెనని యర్థముగల వచనమున్నదని మదనపాలుడు చెప్పెను - కనుక వర్ణవిశేషవివక్ష యక్కర లేకుండగ త్రిరాత్రమువిధించినచోట ననగాసోదకుని విషయముదత్తకాదుల విషయము నట్లువిధింపబడినది యచ్చటనే శూద్రునికి బంద్రెండుదినములు గాని తుల్యవయోవస్థా నిమిత్తమగు నాశౌచమందట్లుగాదు మరియేమనిన “తుల్యేవయసి సర్వేషా మతిక్రాంతె తథైవచ॥” యనియాపుడన్ని వర్ణముల వారికిని సమముగనే వ్యాఘ్రపాదునిచే విధింపబడినది - ఋశ్యశృంగాది వచనములు శిష్టాచార విరోధముండుటచే నాదరింపగూడదని విజ్ఞానేశ్వరాదులుదేశాచారభేదమునవ్యవస్థయగునని మదనపాలుడు - ఇట్లువ్యభిచారిణులైన స్త్రీలకును దత్తకాదులకును యథాక్రమముగ బ్రసవించునపుడును మృతినొందునపుడును పూర్వాపర భర్తలకును జనకపాలకులగు తల్లిదండ్రులకును త్రిరాత్రమేయగును-అట్లు త్రిరాత్రాశౌచము విధించు విష్ణుస్మృతి “అనౌరసేషు పుత్రేషు జాతేషుచ మృతేషు చ। పరపూర్వాసుభార్యాసు ప్రసూతాసు మృతాసుచ॥” యనియు“సూతకెమృతకె చైవత్రిరాత్రం పరపూర్వయోః॥” అని మరీచి వచనమును గలదు- అపుడు సపిండుల కొకదినమే - “ఏకాహస్తు సపిండానాం త్రిరాత్రం యత్రవైపితుః॥” అనియున్నది - ఇకయాజ్ఞవల్క్యవచనమెట్లు చెప్పుచున్నదనిన “అనౌరసేషుపుత్రేషు భార్యాస్వన్యగతాసుచ॥” యని దత్తకాదులకును మారు మనువు భార్యలకును నొకదినమేయనియున్నదిగాని యదిసపిండులకనియైనను దేశాంతరాచారమనియైనను తెలియునది - మరియుబృహస్పతి వచనము - “అన్యాశ్రితేషుదారేషు పరపత్నీసుతేషుచ। మృతెష్వాప్యశుద్ధ్యేత్తు త్రిరాత్రేణ ద్వి

జోత్తమాః॥" అని యనగా మారుమనువుభార్యలుగాని దత్తకాది పుత్రులుగాని మృతినొందిరేని మూడు రాత్రులాశౌచమనుట - మాధవీయమందు హారీత వచనము - "పరపూర్వాసు భార్యాసు పుత్రేషు కృతకేషుచ । భర్తృణ పితౄన్ త్రిరాత్రంస్యాదేకాహస్తుసపిండతః॥" అనియనగా మారుమనువుభార్య మృతినొందినచో భర్తకును దత్తకాదులు మృతినొందిరేని తలిదండ్రులకును త్రిరాత్రము సపిండులకొక దినమనుట - ఇదియు ద్విజులకే - శూద్రునికి ద్వాదశాహముమీద జెప్పబడినది - ఇక్కడ మారుమనువుభార్యయనగా సవర్ణస్త్రీయని గ్రహించునది. హీనవర్ణస్త్రీయైనయెడ నాశౌచమే లేదు అట్లు బ్రాహ్మవచనము "ఆశౌచంతు త్రిరాత్రంస్యాత్సమవర్ణేషు నిశ్చితం॥" అనియనగా సవర్ణస్త్రీలకే త్రిరాత్రమనియున్నది మొదటివివాహమందును రెండవవివాహమందును భర్తలకు గల్గిన పుత్రులకు మరీచివచనము - "మాతురైక్యాద్ద్విపితృకౌ భ్రాతరావన్యగోత్రజౌ । ఏకాహం సూతకంతత్ర త్రిరాత్రం మృతకేతయోః ॥" అని యనగా నొకతల్లికి రెండు వివాహములలో భిన్నగోత్రులై భర్తలకు బుట్టినసోదరులకు జాతాశౌచమొకదినమనియు పరస్పరమృతాశౌచము మూడు రాత్రులనియు నర్థము - శూద్రునికైనచో వివాహము గాకున్నయెడ నారుసంవత్సరముల వయస్సుపైని మృతియయ్యెనేని జాతికి విధింపబడిన యాశౌచమేయని కొందరు - అట్లు కాశ్యపాంగిరస వచనములు - "శూద్రే త్రివర్షాన్న్యూనేతు మృతే శుద్ధిస్తు పంచభిః । అతఊర్ధ్వం మృతేశూద్రే ద్వాదశాహో విధీయతే॥" అని యనగా శూద్రుడు మూడువత్సరములలోగా మృతినొందెనేని నైదుదినములనియు నటుపైని పండ్రెండు దివములనియు దాత్పర్యము - మరియు "షడ్వర్షాంతమతీతోయ శ్శూద్రస్స మ్రియతే యది । మాసికంతు భవేచ్ఛౌచ మిత్యాంగిరసభాషితం॥" అని యున్నది యనగా నారువత్సరముల వయసుపై శూద్రుడు మృతినొందెనేని నొకమాసమాశౌచమనుట - ఇట్లు మేధాతిథియు "ప్రాగష్టమాచ్ఛుచిః ప్రోక్తోన్యైస్త్వా షోడశాద్బాలః॥" అని పదారువత్సరములవరకు బాల్యమనియంగీకరించువారికి నెనిమిది వత్సరములపైని మృతిగల్గినచో మాసమాశౌచము కనుకనే "ఊర్ధ్వంతు షడ్భ్యో వర్షేభ్యశ్శుద్ధి శ్శూద్రస్య మాసికీ" యనియు "అష్టవర్షస్య మాసః॥" అని కొన్నిటిలో నున్నదని చెప్పెను - అపరార్కమందు శంఖవచనము మాత్రము పదారు వత్సరములపైని వివాహము గాకున్నచో మాసమాశౌచమని - అట్లువచనము "అ

నాథ భార్యశ్శూద్రస్తు షోడశాద్వత్సరాత్పరం । మృత్యుంసమధిగచ్ఛేచ్చేన్స్నాసాత్తస్యాపి బాంధవాః । శుద్ధింసమధిగచ్ఛంతి నాత్రకార్యావిచారణా॥" అనియున్నది - ఇక మదనపారిజాతమందు హారీతవచనము - "ఆమౌంజీబంధనాద్విప్రః క్షత్రియశ్చధనుర్గ్రహాత్। ఆప్రతోదగ్రహాద్వైశ్య శ్శూద్రోవస్త్రద్వయగ్రహాత్॥" అనియున్నది అనగానుపనయనపర్యంతము విప్రుడును ధనుస్సునుగ్రహించుట పర్యంతము క్షత్రియుడును ప్రతోదమనగ మునికోలపట్టు పర్యంతము వైశ్యుడును వస్త్రద్వయముగ్రహించుటకు మున్నుశూద్రుడునుసములని - ఇక్కడవస్త్రద్వయగ్రహణమనగ బదియారువత్సరము లనుట- పండ్రెండవవత్సరమున వస్త్రద్వయమని మదనుడుచెప్పెను - అది నిర్మూలము- ఇట్లు పరస్పరవిరోధము గల్గువచనములకు సదసచ్ఛూద్రుల విషయముగాని యాపదనాపద్విషయముగాని వ్యవస్థగల్పించుకొనవలెను - ఇక వివాహమైనపైని కన్యకపితృగృహమందు బ్రసవించినచో నొకరాత్రియు మృతినొందెనేని త్రిరాత్రము నాశౌచమని విజ్ఞానేశ్వరాపరార్కులుచెప్పిరి - మాధవుడైనచో ప్రసవించినపుడును త్రిరాత్రమేతల్లిదండ్రులకనియు బంధువర్గమున కొకదినమనియును జెప్పెను- అట్లుబార్హస్మవచనము - "దత్తానారీపితుర్గేహే సూయేతా థమ్రియేతవా। తద్బంధువర్గస్త్వేకేన శుచిస్తజ్జనకస్త్రిభిః॥" అని యనగా వివాహితకన్య ప్రసవించినను మృతినొందినను బంధువర్గమున కొకదినమును దండ్రికి మూడు దినములు నాశౌచమనుట - అట్లుకల్పతరుశుద్ధితత్వములలో కూర్మవచనము- "దత్తానారీపితుర్గేహే ప్రధానే సూయతేయదా । మ్రియతేవాతదాతస్యాః పితాశుద్ధ్యేత్త్రిభిర్దినైః॥" అని - ఇచ్చట తండ్రిగృహమనగ కాపురమున్నయిల్లని విశేషమున్నది - పతిగృహమందు బ్రసవించినచో బిత్రాదులకాశౌచములేదు - మృతియందు మాత్రము తల్లిదండ్రులకు ద్విరాత్రము తప్పదు - అట్లుమాధవీయమందు గార్ష్ణాజనిస్మృతి "ప్రత్తాఽప్రత్తాసుయోషిత్సుసంస్కృతాఽసంస్కృతాసుచ। మాతాపిత్రోస్త్రిరాత్రంస్యాదితరేషాం యథావిధి॥" అనియనగాదత్తలైనను గాకున్నను సంస్కరింపబడినను లేకున్నను గన్యలుమృతినొందుచో దల్లిదండ్రులకు ద్విరాత్రమాశౌచమనుట - ఇక సోదరులకు భగినీ మృతియందాశౌచమునకు శుద్ధితత్వమందు గూర్మవచనము "ఆదంతాత్సోదరేసద్య ఆచూడాదేకరాత్రకం । ఆప్రదానాత్త్రిరాత్రంస్యాద్దశరాత్రమతః పరం॥" అని యనగా

దంతోత్పత్తి లోగానైనచో నాపగలును చౌడములోగా నైనచో నొకరాత్రి యును వివాహము లోగానైనచో మూడు రాత్రులును అటుపైని పది రాత్రులును సోదరుల కాశౌచమనుట - దీని కపవాదము - బృహస్పతి వచనము - "శ్వశురయోశ్చ భగిన్యాంచ మాతులాన్యాంచ మాతులె । పిత్రోస్స్వసరితద్వచ్చ పక్షిణీం క్షపయెన్నిశాం॥" అనియనగా నత్తమామల మృతియందును భగినియు మేనమామయు నతనిభార్యయు మేనత్తపినతల్లియు వీరిమృతియందును వెనుకముందుపగళ్లతో గూడనొకరాత్రి పక్షిణ్యాశౌచమనుట - తల్లిదండ్రుల మృతియందు మాధవీయములో నుదాహరించిన వృద్ధమనువచనము - "పిత్రోరుపరమెస్త్రీణా మూఢానాంతుకథంభవేత్। త్రిరాత్రేణైవశుద్ధిస్స్యాదిత్యాహ భగవాన్యమః॥" అనియనగా వివాహితలైనస్త్రీలకు దలిదండ్రుల మృతియందుమూడు రాత్రులాశౌచమనుట - అన్నచెలియలునిద్దరకు బరస్పరము మృతియందుబక్షిణ్యాశౌచము-అట్లుబ్రాహ్మవచనము-"పరస్పరంమృతౌభ్రాతృభగిన్యోః పక్షిణీభవేత్॥" అనియున్నదిమఱియు షడశీతియందునిట్లున్నది- త్రింశచ్ఛ్లోకియందును-"ప్రేతేష్వాచార్య మాతామహదుహితృసుతశ్రోత్రియర్త్విక్స్వయాజ్యస్వస్రీయెషు త్రిరాత్రం త్రిదివస మశుచిస్స్యాదకస్త్వాభయత్ర । పక్షిణ్యాశౌచమృత్విగ్దుహితృసుత సహాధ్యాయి బంధుత్రయాంతెవాసిశ్వశ్రూసుమిత్రశ్వశుర భగినికాభాగినేయప్రయాణే।మాతామహ్యాంచపిత్రోస్స్వసరిచవిరతౌ మాతులెమాతులాన్యాం బాధోసజ్యోతిరేవస్వ విషయనృపతౌగ్రామనాథెచనష్టె । శిష్యోపాధ్యాయబంధుత్రయగురు తనయాచార్యభార్యాసగోత్రానూచాన శ్రోత్రియెషు స్వగృహపరమృతౌ మాతులే చైకరాత్రం॥ రాత్రింసబ్రహ్మచారిణ్యథతుకథమపిస్వల్ప సంబంధయుక్తె స్నానంవాసోయుతంస్యాది దమపిసకలం సర్వవర్ణేషు తుల్యం॥" అనియున్నది- అనగానాచార్యుడు మాతామహుడును దౌహిత్రుడు శ్రోత్రియుడును ఋత్విజుడుననగాయజ్ఞము జేయించినవాడుయాజ్యుడనగాయజ్ఞము జేయింపబడినవాడు మేనల్లుడు వీరిమృతియందు త్రిరాత్రాశౌచము-సమానోదకునికి మృతియందును జన్మమందును మూడుదినములాశౌచము - ఇకఋత్విజుడుదౌహిత్రుడు సహాధ్యాయియుబంధుత్రియమనగా ముందుజెప్పెడు పితృమాతాత్మ బంధువులునుశిష్యుడునుఅత్తయు మిత్రుడునుమామయు చెలియలుమేనల్లుడు మాతామహునిభార్య

యుమేనత్తయు బినతల్లియు మేనమామయు నతనిభార్యయు ననువీరిమృతియందు బక్షిణ్యాశౌచము తనదేశాధిపతిగాని గ్రామాధిపతిగాని మృతినొందెనేనినక్షత్ర దర్శనపర్యంత మాశౌచముమరియు శిష్యుడు నుపాధ్యాయుడు బంధుత్రయము లోవారును గురుపుత్రుడు నాచార్యుని భార్యయు సగోత్రుడు సాంగప్రవచనా ధ్యేతయు శ్రోత్రియుడును దనయింటి పొరుగు గృహాధిపతియు మేనమామయు మృతినొందినచో నొకరాత్రి యాశౌచము అనగానిట్లుమీద జెప్పినదానికంటె ద క్కువగుటకుదేశ దూరసామీప్యములు నుపకారా నుపకారములు వానిలో వ్యవ ధానాదులును హేతువులుగా నూహించునది- మరియు సహాధ్యాయి మృతియం దొకరాత్రియు మరియేవిధమైన స్వల్పసంబంధము గల్గువాని మృతిలోనను సచేల స్నానముతప్పదు-ఇట్టియాశౌచ భేదములు సర్వవర్ణములకు సమానములు-వీనికి మూలవచములు మాధవీయమందునుమితాక్షరయందును దెలియునది-దౌహిత్రు డుగాని మేనల్లుడుగాని వివాహముగాకమున్నె మృతినొందెనేనిబక్షిణ్యాశౌచము- అటుపైనచో ద్విరాత్రము- అట్లువృద్ధవచనము "సంస్థితేపక్షిణీం రాత్రిందౌహి త్రేభగినీసుతే । సంస్కృతేతు త్రిరాత్రంస్యా దితిధర్మోవ్యవస్థితః॥"అనియున్న ది- ఇక్కడసంస్కృత శబ్దమునకుదహనసంస్కారమర్థమని గౌడులుచెప్పిరి-యది చింత్యము-సంకోచించివిశేషార్థముజెప్పుటకు బ్రమాణములేదు- శ్రోత్రియుడుత నగృహమందు మృతుడయ్యెనేనితనకుత్రిరాత్రము-అట్లువచనము "శ్రోత్రియే తూపసంపన్నే త్రిరాత్ర మశుచిర్భవేత్॥" అని-ఏకగ్రామమందైన చోనొక దినము - ఇట్లుమీదజెప్పినట్లు మేనమామ మొదలగువారికి నూహించునది - ఇక బంధుత్రయమనగ మితాక్షరయందున్నది - "ఆత్మపితృష్వసుః పుత్రా ఆత్మమా తృష్వసుస్సుతాః । ఆత్మమాతుల పుత్రాశ్చ విజ్ఞేయా ఆత్మబాంధవాః ॥ పితుః పితృష్వసుఃపుత్రాః పితుర్మాతృష్వ సుస్సుతాః । పితుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞే యాః పితృబాంధవాః ॥ మాతుః పితృష్వసుః పుత్రా మాతుర్మా తృష్వసుస్సు తాః । మాతుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా మాతృబాంధవాః॥" అనియనగాదన బంధువులును దండ్రిబంధువులును దల్లిబంధువులును బంధుత్రయ మనబడుదురు వారెవ్వరనిన - మేనమామ పుత్రులు పినతల్లి పుత్రులు మేనత్త పుత్రులు నని ఇట్లు ముగ్గురి బంధువులలో మృతిగల్గెనేని బక్షిణి యాశౌచ మగును-గౌ డులు మాత్రము "సమానోదకానాం త్ర్యహం గోత్రజానామహస్స్మృతం

మాతృబంధౌ గురౌమిత్రే మండలాధిపతౌతథా॥" యనియనగా సోదకమృతి యందుద్విరాత్రము సగోత్రమృతియందును మాతృబంధువులు గురువుమిత్రుడు దేశాధిపతియు వీరిమృతియం దొకదినమునని జాబాలవచన మున్నందున మాతృబంధువులకొక దినమాశౌచమందుట - ఇకమాధవీయమందు ప్రచేతసునివచనము "మాతృష్వస్రు మాతులయో శ్వశ్రూశ్వశురయోర్గురోః। మృతేచర్త్విజి యాజ్యేచ త్రిరాత్రేణ విశుధ్యతి॥" అనియనగా పినతల్లి మేనమామయు నత్తమామలుగురువు ఋత్విజుడు యాజ్యుడు వీరిలోమృతిగల్గెనేని ద్విరాత్రమాశౌచమనియున్నదిఅది స్వగృహమందైనచో నని తెలియునది - కానిచోపక్షిణియని వృద్ధమనువు-దేశాంతర మందైనయెడ నొకరాత్రి యాశౌచము-ఇట్లుస్యాలకునిమృతియందును స్వదేశమందైనచో నొకదినము దేశాంతర మందైనయెడ స్నానము-అట్లు మాధవీయమందు విష్ణువచనము - "ఆచార్యపత్నీ పుత్రోపాధ్యాయమాతుల శ్వశురశ్వశ్రూశ్వశుర్యసహాధ్యాయి శిష్యేష్వేకాహం॥" అని- ఇందుశ్వశుర్యుడనగబావమరిది- హరదత్తుడును గౌడులునిట్లనిచెప్పిరి - ఇట్లుషడశీతియందున్నది - "ఏవంపిత్రోర్భగిన్యాయే యేపితామహయోస్తథా । యేమాతామహయో శ్చైవ భగిన్యౌ తత్ప్రజాశ్చయాః । మాతులాస్స్వస్య పిత్రోశ్చ పత్న్యశ్చైషాం ప్రజాశ్చయాః । మాతరశ్చేతి సర్వేషు పక్షిణీ స్వగృహేత్ర్యహం । ఏవంశ్వశురజామాతృ దౌహిత్ర విపవిస్మృతం॥" అని-తలిదండ్రుల చెలియండ్రును-పితామహ దంపతులచెలియండ్రును మాతామహ దంపతుల చెలియండ్రును వారిసంతతియును తనయొక్క యుదలిదండ్రుల యొక్కయు మేనమామలు వారిభార్యలుసంతతియు తల్లులును నిట్లత్తమామలు దౌహిత్రుడునల్లుడును వీరిమృతిస్వగృహమందైన చోద్విరాత్ర మునితరస్థలమందైనచో పక్షిణియుననుట - ఇకవృద్ధమనువచనము. "భగిన్యాంసంస్కృతాయాంతు భార్యాతర్యపిచసంస్కృతే। మిత్రేజామాతరిప్రేతే దౌహిత్రేభగినీసుతే।స్యాలకేతత్సుతే చైవసద్యస్నానేన శుధ్యతి॥" అనియనగా వివాహితభగినియు వివాహితభార్యయు మిత్రుడు నల్లుడు దౌహిత్రుడు మేనల్లుడు బావమరిదియునతని పుత్రుడు మృతినొందినచో సద్యస్నానముచే శుద్ధియని యున్నదిగాని - యిచట భార్యాదులు దేశాంతర మందును స్యాలక పుత్రుడు నల్లుడును స్వదేశ మందును మృతులైనచో నట్లు చేయుట యని తెలియునది. ఇక విష్ణుపురాణమందు - అసపిండుడు

తన గృహమందు మృతినొందెనేని నొకరాత్రియు దాసు గాపురమున్నయింటిలోనైనచో త్రిరాత్రమనియున్నట్లు మాధవుడుచెప్పెను- శుద్ధితత్వమందు బృహన్మనువచనము. "శ్వశూద్రపతితాశ్చాంత్యా మృతాశ్చేద్ద్విజమందిరే । శౌచంతత్ర ప్రవక్ష్యామి మనునాభాషితంపురా । దశరాత్రాచ్ఛుని భృతేమాసాచ్ఛూద్రేభవేచ్ఛుచిః । ద్వాభ్యాంతుపతితేగేహేచాంత్యే మాసచతుష్టయాత్ । అంత్యజె వర్జయేద్గేహమిత్యేవం మనురబ్రవీత్॥" అనియనగా నిక్కడద్విజయనునది యుపలక్షణము సంబోధనమైన గావచ్చునుగనుక నేవర్ణములోనైననుదనగృహమందు బోషింపబడు కుక్కమృతినొందెనేని పదిదినములు గృహమునకాశౌచము శూద్రుడల్లైన చో మాసమాశౌచము జాతిభ్రష్టుడు మృతినొందెనేని రెండుమాస ములు- మ్లేచ్ఛుడు మృతినొందిన నాల్గుమాసములు-చండాలుడల్లైనచో నాగృహము విడుచునది-మరియుమనువచనము. "ద్విజస్యమరణె వేశ్మ విశుధ్యతి దినత్రయాత్॥" అనియనగా ద్విజుడు తనగృహమందు మృతుడైనయెడ మూడుదినములు గృహమునకాశౌచమనుట - సంవర్తవచనము. "గృహశుద్ధిం ప్రవక్ష్యామి అంతస్థశవదూషితె । ఉత్సృజ్య మృన్మయంభాండం సిద్ధమన్నంతథైవచ । గోమయె నోపలిప్యాథఛాగెనఘ్రాపయేత్తతః । బ్రాహ్మణైర్మంత్రపూతైశ్చ హిరణ్యకుశవారిభిః । సర్వమభ్యుక్షయె ద్వేశ్మతతశ్శుధ్యత్య సంశయం॥" అనియనగా మీదజెప్పినటులా శౌచాంతమందు గృహమునకు శుద్ధియెట్లనిన వెనుకటికుండలును సిద్ధాన్నములును బారవైచిగోమయముతో నంతటనలికించి మేకచేనాఘ్రాణింపజేసి బ్రాహ్మణుల పుణ్యాహవాచనమంత్ర పూతములైన హిరణ్యదర్భోదకములచే నంతయుబ్రోక్షించినచో శుద్ధియగుననుట- ఇకనితరుని ప్రేతకర్మను ధర్మార్థమయినను జేసెనేని బూర్వాశౌచము- అట్లు వచనము. "నిరన్వయెసపిండెతు మృతెసతిదయాన్వితః । తదాశౌచంపురాచీర్త్వాకుర్యాత్తు పితృవత్క్రియాం॥" అనియనగా కర్తృహీనుడై సపిండులలోనెవ్వడు మృతుడైనను దయావంతుడై యతనియాశౌచను వహించితండ్రికివలెకర్మచేయునదియనుట-"అట్లుదివోదాసీయమందును "సగోత్రోవాఽసగోత్రోవాయోగ్నిందద్యాత్సఖెనరః । సోపికుర్యాన్నవశ్రాద్ధం శుద్ధ్యేత్తుదశమెహని॥" యనియనగా సగోత్రుడుగాని యితరుడుగాని ప్రేతనుదహించువాడు శ్రాద్ధముగూడజేయకతప్పదు పదిదినములకాశౌచ నివృత్తియగును ఇకయుద్ధమందుమృతు

డైనచో మనువచనము. "ఉద్యతైరాహవే శస్త్రైః క్షత్రధర్మహతస్య చ। సద్యస్సంతిష్ఠతే యజ్ఞస్తథాశౌచమితి స్థితిః॥" అనియనగా యుద్ధమందు క్షత్రియధర్మముచే నెత్తిన ఖడ్గాద్యాయుధముల హతుడయ్యెనేని తత్కాలమందె ప్రేతకర్మ జరిగించవచ్చుననగా నాశౌచము లేదనుట. ఇక- "ఆహవే నిహతానాంచ ఏకరాత్రమశౌచకం॥" అని యుద్ధహతులైనచో నొకరాత్రియాశౌచమని యున్నదిగాని యది యుద్ధమందు దెబ్బదగిలి కాలాంతరమందు మృతినొందువారికని తెలియునది-సమీపమందైనచో నొకదినము దూరముననైనచో స్నానమని మాధవీయము- ఇక భారతమందు రాజధర్మములలో। "అశోచ్యోహి హతశ్శూరస్స్వర్గలోకే మహీయతే। నహ్యన్న ముదకం తస్య నస్నానం నాప్యశౌచకం॥" అనియనగా యుద్ధమందు హతుడైన శూరుడు వీరస్వర్గము ననుభవించునుగనుక నతని కుదకమునన్నము స్నానమైనను జేయనక్కర లేదు విచారింపగూడదని శ్రాద్ధాదులకు నిషేధమున్నదిగాని యది పుత్రాదులు లేనిచో నని తెలియునది-కనుకనే యచట కర్ణాదులకు శ్రాద్ధాదులు చేయుట వర్ణింపబడినది- కొందరు యతులకువలె పదిపిండములిచ్చుటకు నిషేధమందురు- శుద్ధితత్త్వమందగ్ని పురాణవచనము -"దంష్ట్రిభిశ్శృంగిభిర్వాపి హతా మ్లేచ్ఛైశ్చ తస్కరైః। యే స్వామ్యర్థే హతా యాంతి రాజన్స్వర్గం నసంశయః। సర్వేషామేవ వర్ణానాం క్షత్రియస్య విశేషతః॥" అనియనగా కోరలుగల జంతువులచేగాని కొమ్ములుగల జంతువులచేగాని మ్లేచ్ఛులచేగాని దొంగలచేగాని స్వామికార్యార్థమై హతులైరేని సర్వవర్ణములవారును వీరస్వర్గమనుభవింతురు క్షత్రియులైనచో జెప్పెడిదేమియనుట - ఇక బృహస్పతి వచనము- "డింబాహవే విద్యుతా చ రాజ్ఞా గో విప్రపాలనే। సద్యశ్శౌచం మృతస్యాహు స్త్ర్యహం వాన్యే మహర్షయః॥" అనియనగా యుద్ధమందుగాని పిడుగుపడిగాని రాజశిక్షచేగాని గోవిప్రుల రక్షించుటకుగాని ప్రాణత్యాగము చేయువారికాశౌచమక్కర లేదని యొక్క పక్షము మూడు దినములాశౌచమని కొందరి మతమనుట - ఇచట శస్త్రము లేకుండగగాని లేదా పరాఙ్ముఖుడై పారిపోవునప్పుడుగాని హతుడైనచో త్రిరాత్రమనియు లేనిచో సద్యశ్శౌచమనియు రాజశిక్షచే వధ్యుడై హతుడైనచో సద్యశ్శౌచమట్లు గానిచో త్రిరాత్రమనియు దెలియునది-అందు వ్యాఘ్రవచనము- "క్షతేన మ్రియతే యస్తు తస్యాశౌచం భవేద్ద్విధా। ఆసప్తాహాత్త్రిరాత్రం స్యాద్దశరాత్ర మతః పరం।శస్త్రాఘాతే త్ర్యహాదూర్ధ్వం యదిక

శ్చిత్ప్రమీయతే । ఆశౌచం ప్రాకృతంతత్ర సర్వవర్ణేషు నిత్యశః॥" అనియనగా శస్త్రక్షతుడై మృతినొందినచో నాశౌచము రెండువిధములు ఎట్లనిన - ఏడురోజుల లోగానైనచో త్రిరాత్రాశౌచము అటుపైని పదిదినములాశౌచమనియు శస్త్రఘాతమైనపై మూడు దినములుదాటి మృతినొందెనేని యెప్పటి యాశౌచ మనగ జాత్యాశౌచమనియు తెలియునది - ఇక్కడశస్త్రఘాతమనగా గాయములేని దెబ్బయనుట- శవమును స్పృశించియు మోసియు తద్గృహమందు నివసించియు తదన్నముభుజించియు నున్నవానికి శవజాతికి విధించిన యాశౌచమగును-తద్గృహవాసముమాత్రమె యైనచో త్రిరాత్రము- వాసమునన్న- భక్షణములేనిచో నొకదినము మూల్యమునకు శవము మోసెనేని మాసమాశౌచము- విజాతీయశవమును మోసెనేని దజ్జాత్యాశౌచమగును-మూల్యముగూడ గ్రహించినచో ద్విగుణము- ఆపత్కాలమనగ దనకిబ్బందిచే గ్రహించునెడ సమముగ నాశౌచము సోదరుని శవముమోసినచో బూర్ణాశౌచము బుద్ధిపూర్వముగ శవాలంకరణము జేసిన పాదకృచ్ఛ్రములేనిచోనుపవాసము - దిక్కులేనిశవమును ధర్మార్థముగ మోసిసంస్కరించెనేని ననంతఫలము- స్నానమాత్రముచే శుద్ధియునగును - అట్లపరార్కమందు వృద్ధపరాశరవచనము "వోఢాచైవాగ్నిదాతాచసద్యస్స్నాత్వావిశుధ్యతి" యని - మేనమామమొదలగు వావియున్ననుమిత్రత్వాది సంబంధమున్నను త్రిరాత్రాశౌచము - గౌతమవ్యాఖ్యలో వృద్ధాత్రివచనము. "సూతకాద్ద్విగుణం శావంశావాద్ద్విగుణ మార్తవం।ఆర్తవాద్ద్విగుణాసూతి స్తతోపి శవదాహకః॥" అనియనగా జాతాశౌచపుమైలకంటె మృతాశౌచపుమైల రెండు రెట్లులధికము దానికంటె ముట్టుమైల ద్విగుణము-దానికంటె బ్రసవించినస్త్రీమైలద్విగుణముదానికంటెశవమును దహించినవానిమైల ద్విగుణము - అనుట - శవముతో శ్మశానపర్యంతము నడిచివెళ్లుటయందు సపిండుడైనచో దోషములేదు- సపిండుడుగానిచో సజాతీయుడైన యెడస్నానము ఘృతభక్షణము పక్షిణియు - ఉత్తముడైన యెడస్నానముమాత్రమే-రోదనమనగా నాపత్కాలమందు పరామర్శించుట - అదిస్పర్శములేకుండగ శూద్రునికి శూద్రుడు సంచయనములోగా జేసినచోనొక దినము - ఆపైనసజ్యోతి యనగనక్షత్రదర్శన పర్యంతమని మాధవీయము చెప్పెను- శుద్ధితత్వమందు పారస్కరవచనము. "అస్థిసంచయనాదూర్ధ్వంమాసం యావద్ధిజాయతే । దివసేనైవశుధ్యంతి వాససాంత్యాలనేనచ ।. సజాతేర్దివసేనైవ

త్ర్యహాత్ క్షత్రియవైశ్యయోః॥" అనియనగా నస్థిసంచయనమైన పైనిమాసము లోగా సజాతీయునికిపరామర్శరోదనము జేసినచోబట్టలు దడుపుకొనియొక దిన మాశౌచము బట్టునది - క్షత్రియవైశ్యులకైన చో త్రిరాత్రాశౌచమనుట- సపిండులకైన యెడదోషములేదు-మితాక్షరలో పారస్కరవచనము మాత్రము "మృతస్యబాంధవైస్సార్ధం కృత్వాతు పరిదేవనం । వర్జయేత్త దహూరాత్రం దాన శ్రాద్ధాదికర్మచ"యని యంతటను నొకరాత్రియె యాశౌచమని చెప్పెను- ఇకనాశౌచియన్నము ప్రమాదమున భక్షించినచోనది జీర్ణమగువరకు నాశౌచము బుద్ధిపూర్వముగ భక్షించెనేని శూద్రునికి స్నానమాత్రమే - ఇకదాసాశౌచము - అందుదనదాసియందు బుట్టినదాసునికి దనసపిండునిమృతిలో స్నానమాత్రముచే స్వామికార్యకరణమునకై శుద్ధియగును- ఇకభక్తదాసుడనగ దనయింట నన్నముదినుచుజీవించు దాసునికిమాత్రము మూడుదినము లాశౌచమగును అట్లుమితాక్షరలో స్మృత్యంతరవచనము- "సద్యస్స్పృశ్యో గర్భదాసో భక్తదాస స్త్ర్యహాచ్ఛుచిః॥" అని-మరియు "మూల్యకర్మకరాశ్శూద్రా దాసీదాసాస్తథైవచ। స్నానేశరీర సంస్కారె గృహకర్మణ్యదూషితాః॥" అనియనగా కూలికిపనిచేయుశూద్రులును దాసీదాసాదులును స్నానమాత్రముననే గృహమందు బనిజేయవచ్చును - అనిశాతాతప వచనమున్నది - అచ్చటనేదత్తుడు మొదలగు పదుముగ్గురుదాసులకును స్వామ్యాశౌచ సమసంఖ్యములైన దినములపైనిమాసముపర్యంతమగుదమ యాశౌచమున్నప్పటికిని స్వామికార్యము జేయుటకు శుద్ధియగును-అట్లుబృహస్పతి స్మృతివచనము- "దాసాంతేవాసి భృతకాః శిష్యాశ్చై కత్రివాసినః । స్వామి తుల్యేన శౌచేన శుద్ధ్యంతి మృతసూతకె॥" అనిఅనగా నొక్కగృహమందునివసించిన శిష్యులును దాసులు భృత్యులునుస్వామి జాతీయాశౌచముచే మృతసూతకములందు శుద్ధులగుదురనుట అదియుస్వామి కార్యముజేయుటకే మరితమ పుణ్యకార్యమునకు మాత్రముమాసము మొదలగు నాశౌచముతప్పదు - ఇట్లుదాసికి నని తెలియునది - ప్రసవించెనేని దానికిని స్వామికార్యమందును మాసమాత్రమే- అట్లంగిరసు వచనము- "దాసీదాసశ్చ సర్వోవై యస్యవర్ణస్య యోభవేత్। తద్వర్ణస్య భవేచ్ఛౌచం దాస్యామాసస్తు సూతకం॥" అనియనగాదాసీదాసాదులకుదమస్వామి జాత్యాశౌచము గల్గునుదాసి ప్రసవించెనేని మాసమగుననుట- ఇట్లుషడశీతియందును- "స్వామిశౌచెన దాసాద్యాస్సపృశ్యామాసాత్తుక

ర్ణస । యోగ్యాస్స్వర్ణా సతోదాసీసూతీచే త్స్వవృశ్యతామియాత్॥" అనియు న్నదిఅనగా దాసుడుమొదలగు వారుస్వామిజాతికి జెప్పిన యాశౌచముచే శుద్ధులై స్పృశింప దగుదురుగాని పుణ్యకర్మ జేయుటకు మాసము పర్యంతము గావల యును దాసిప్రసవించెనేనియట్లనెమాసమాశౌచమగుననుట- దాసులుపదునైదువిధములుగ నారదునిచే జెప్పబడిరి- "గృహేజాత స్తథాక్రీతో లబ్ధోదాయాదుపాగతః । అన్నకాలభృత స్తద్వ దాహితస్స్వామి నాచయః । మోక్షితోమహతశ్చర్ణాద్యుద్ధప్రాప్తః పణేజితః । తవాహమిత్యుపగతః ప్రవ్రజ్యావసితఃకృతః । భక్తదాసశ్చ విజ్ఞేయ స్తథైవబడబాహృతః । విక్రేతాచాత్మన శ్శాస్త్రేదాసాః పంచదశస్మృతాః॥" అనియనగా గృహదాసికి బుట్టినవాడు మూల్యమిచ్చికొనబడినవాడు దొరికినవాడుదాయ భాగమందు వచ్చినవాడు నొకసమయ మందు బోషింపబడినవాడును బ్రస్తుతము తైనాతీనౌకరై యున్నవాడు గొప్పఋణము నుండి విడిపింప బడినవాడు యుద్ధమందు జితుడైనవాడు పందెములో నోడి దాసుడైనవాడు శరణాగతుడు వైరాగ్యముచే నిలువదలి చేరిన వాడు జీతమున్నకై భృత్యుడు భక్తిచేదాసుడు దాసినిమరిగిచేరినవాడు స్వయముగాయావజ్జీవముదనునమ్ముకొనిన వాడుననియీ పదునైదుగురుదాసులు - అట్టిదాసాదులకు స్వామి మరణమందును వానిసపిండుని మరణమందును విష్ణువచనము-"పత్నీనాం దాసానామానులోమ్యేనస్వామితుల్య మాశౌచంమృతేస్వామి న్యాత్మీయం॥" అనియనగా నుత్తమవర్ణమునకు దాసుడైనను పత్నియైనను స్వామిసపిండ మరణమునస్వామిజాతీయాశౌచము బట్టునది - స్వామిమరణమందు దనజాతికివిధింపబడిన యాశౌచము వహింపవలెననుట - "ఇకవర్ణానామానులోమ్యేనదాస్యోన ప్రతిలోమతః॥" అనియనగా నుత్తమవర్ణమునకు నితరజాతీయుడు దాసుడగునుగాని యితరజాతీయుని కుత్తమజాతీయుడుదాసుడుగాడని యాజ్ఞవల్క్యస్మృతిచే నిషేధింపబడినప్పటికి దాని నతిక్రమించిదాస్యము జేసినను స్వామ్యాశౌచమంటదు "ఆనులోమ్యేనాశౌచ"మని విష్ణుస్మృతిచెప్పుచున్నది-అట్టిసర్వవిధమైన యాశౌచముగాని రజోదర్శనముగాని రాత్రిదెలసినచో రాత్రిమూడు భాగములజేసి రెండుభాగములుపూర్వదినమందునునుత్తరభాగమునుత్తరదినమందునుభావించుటయొకపక్షము- లేదాయర్ధరాత్రమునకు పూర్వమైనచో పూర్వదినముపైనైనచో బరదినమని రెండవపక్షము- లేదాసూర్యోదయ పర్యంతము పూర్వదినమె యని

మూడవపక్షము - ఇట్లుమితాక్షరాదులందున్నది ఇక్కడదేశాచారము చొప్పున వ్యవస్థ జేసుకొనవలెను- ఇకనతిక్రాంతాశౌచము - అందాశౌచ మధ్యమందు దెలసినచో దాని శేషముతో శుద్ధియగును - అట్లుయాజ్ఞవల్క్యవచనము. "నాధికం ప్రోషితేకాలేశేషస్స్యాత్" అని - ప్రసవాశౌచమందతిక్రాంతాశౌచములేనేలేదు- అట్లుదేవలవచనము- "నాశుద్ధిః ప్రసవాశౌచేవ్యతీతేషుదినేష్వపి॥" యనియనగా జాతాశౌచములో దినములు దాటినయెడ నాశౌచములేదనుట-తండ్రికిస్నానము మాత్రము తప్పదు-ఇకమృతాశౌచ దినములన్నియుదాటినపైని దెలసినచో వృద్ధవసిష్ఠవచనము-"మాసత్రయె త్రిరాత్రంస్యాత్ షణ్మాసే పక్షిణీతథా । అహస్తునవమాదర్వాగూర్ధ్వం స్నానేన శుధ్యతి" అనియనగా మూడు మాసములలోగా దెలిసినచో త్రిరాత్రము నారుమాసములలోగానైనచో బక్షిణి-తొమ్మిది మాసములలోగా దెలసినచో నొకదినము నటుపైని స్నానముచే శుద్ధి యగును- అనుట - ఇదిపూర్ణమగు జాత్యాశౌచవిషయముగాని - వయోవస్థానిమిత్తమగు నాశౌచ విషయముగాదు- అట్లు మనువచనము"అతిక్రాంతె దశాహేతు" అనిమొదలగునది - ఇకమాధవీయమందు దేవలవచనము - "ఆత్రిపక్షాత్త్రిరాత్రం స్యాత్ షణ్మాసాత్పక్షిణీతతః - పర మేకాహమావర్షా దూర్ధ్వం స్నాతో విశుధ్యతి॥" యనియనగా మూడుపక్షములలోగా దెలిసెనేని త్రిరాత్రము నారుమాసములలోపున బక్షిణియునాపై సంవత్సరము వరకునొక దినమునటుపైని స్నానముచే శుద్ధియని యున్నది యది దనకిబ్బందిలేనిచో నని తెలియునది - ఇదియు స్వదేశ మందైనయెడ ననిగ్రహించునది- దేశాంతర మందైనచో స్నానమాత్రమే- "దేశాంతరమృతంశ్రుత్వాక్లీబే వైఖానసే యతౌ మృతెస్నానేన శుధ్యంతి గర్భస్రావేచ గోత్రిణః" అనివిజ్ఞానేశ్వరీయములో బరాశర వచనము- అనగా దేశాంతరస్థుని మృతి గాలాంతరమందు విన్నను నపుంసకుడు వానప్రస్థుడు సన్యాసియు వీరిలోనొకడగు బంధుడు మృతినొందినను సగోత్రులలో గర్భస్రావమైనను స్నానముచే శుద్ధియనుట- ఇకమాధవీయ మందు విష్ణుస్మృతి మాత్రము"అర్వాక్త్రిపక్షాత్త్రిని శంషణ్మాసాచ్చదివానిశం । అహస్సంవత్సరా దర్వాగ్దేశాం తరమృతెష్వపి" యని దేశాంతర మృతి విన్నపుడును మీదజెప్పిన పక్షములు చెప్పుచున్నదిగాని యిచ్చట నాపదనాపద్విషయముగ విరోధ పరిహారము జేసుకొనవలెను.

దేశాంతరమెట్టిదనిన బృహస్పతివచనము - "మహానద్యంతరం యత్రగిరిర్వావ్యవధాయకః । వాచోయత్ర విభిద్యంతే తద్దేశాంతరముచ్యతే॥" అనియనగాగొప్పనదులుగాని మహాపర్వతముగాని వ్యవధానముగనుండి దేశభాషభేదించినచో దేశాంతర మనబడుననుట - అనగానిచ్చట వాశబ్ద మొక్కటియె యున్నందున భాషాభేద ముభయవిశేషణమై రెండె పక్షము లనిగ్రహించునది తల్లిదండ్రులవిషయమైనచో దేశాంతరమైనప్పటికి బూర్ణముగనె యాశౌచము- అట్లు పారస్కరవచనము "పితరౌచేన్మృతౌస్యాతాం దూరస్థోపిహి పుత్రకః । శ్రుత్వా తద్దినమారభ్యదశాహం సూతకీభవేత్॥" అనియనగా పుత్రుడు దేశాంతర మందున్నను తల్లిదండ్రులమృతి విన్నదిమొదలుగ బదిదినము లాశౌచముబట్టకతీరదు- ఇట్లుదంపతులకును సవతులకును బరస్పర మాశౌచమని స్మృత్యర్థసారమందున్నది - సవతి తల్లికిమాత్రము త్రిరాత్రము-వ్యాఘ్రవచనము"తుల్యంవయసిసర్వేషామతిక్రాంతే తథైవచ॥" యని-ఆశౌచసంపాతమనగ నొకమైలలో మరియొకమైలవచ్చుట అందు బూర్ణాశౌచముయొక్క రెండవదినము మొదలగువానియందు సజాతీయాశౌచముగాని శవాశౌచమందు జాతాశౌచముగాని సమన్యూనాధికభావములుగల్గి పడినచో నారుపక్షములందును పూర్వాశౌచశేషముచేశుద్ధియగును-ఎట్లనిన - పదిరోజుల పురిటిలో పదిరోజులదిగాని యంతకుతక్కువదిగాని పురుడు పడినచోమొదటి పురుడుతో శుద్ధియగును ॥౧॥ ఇట్లు పదిరోజుల మృతాశౌచములో నంతటిదిగాని తక్కువదిగాని మృతాశౌచము పడెనేని పూర్వముచేశుద్ధి ॥౨॥ అట్లుపదిరోజుల మృతాశౌచమందంతటిదిగాని తక్కువదిగాని జాతాశౌచముపడెనేని నట్లనేపూర్వముతో శుద్ధి ॥౩॥అట్లుత్రిరాత్ర మృతాశౌచములో నంతటిదిగాని తక్కువదిగాని మరియొకమృతాశౌచమైనను త్రిరాత్రజాతాశౌచమైనను బడినచో బూర్వాంతమందు శుద్ధియగు ॥౪॥ అట్లుత్రిదినజాజాతాశౌచ మందంతటిదె జాతాశౌచము పడెనేని బూర్వముచే శుద్ధి ॥౫॥ అట్లుపక్షిణీ మృతాశౌచమందు మరియొకపక్షిణి గాని యొకదినముండు మృతాశౌచముగాని పడినచో బూర్వాంతమందు శుద్ధియగును ॥౬॥ అని గ్రహించునది - అట్లుయాజ్ఞవల్క్యవచనము"అంతరాజన్మమరణే శేషాహోభిర్విశుధ్యతి॥"యని గౌడులుమాత్ర మిట్లుపూర్ణాశౌచమందెకానిత్ర్యహాశౌచమందైనచో సుత్తరసమాప్తిచేతనే శుద్ధియంద్రు - హరదత్తుడు నిట్లనే చెప్పెను-ఇతరులు దానియం

దును బూర్వముచేతనే శుద్ధియంద్రు - ఇకబురిటిలో మృతాశౌచము సమమైన దిగాని తక్కువదిగాని పడెనేని మృతాశౌచాంతమందేశుద్ధిగానిపూర్వశేషముచే శుద్ధిలేదు - ఏమనిన పురిటికంటెమైలలో నశుద్ధియధికము - అట్లుషట్త్రింశన్మతవచనము "శావేనశుధ్యతె సూతిర్నసూతిశ్శావశోధినీ"-యని-మరియు కూర్మపురాణవచనము"మరణోత్పత్తి యోగేతుగరీయో మరణంభవేత్॥" అనియనగా బురిటికంటె మృతాశౌచమెక్కుడనుట- ఇకషడశీతిలోమాత్రము "స్వభావబహుసూతిస్తున్యూనశావ విరోధినీ॥" అనియనగా నెక్కుడుదినములుండు స్వభావముగలపురిటిలో దక్కువ స్వభావముగల మృతాశౌచము పోవుననియున్నది-మరియు త్రిరాత్రాశౌచమధ్యమందు సజాతీయముగాని విజాతీయముగాని దీర్ఘకాలమైన మరియొకయాశౌచము పడెనేని పూర్వముచే శుద్ధికాదని యపరార్కమతము-శుద్ధివివేకమందు"శావేనశుధ్యతెసూతిః"అనియవిశేషముగ జెప్పినందున పూర్వముచేశుద్ధియగుననియున్నది-అదిచింత్యము-రెండవదానికి కాలాధిక్యముండుటచేబూర్వమునకంటె బలవత్తరమగును-ఎట్లనిన "యదాత్రిరాత్రేప్రక్రాంతే దశాహంప్రవిశేత్తదా । ఆశౌచంపునరాగచ్ఛేత్తత్సమాప్య విశుధ్యతి॥" అనియనగా త్రిరాత్రాశౌచమందు దశాహాశౌచముపడెనేని రెండవయాశౌచము దాటెడువరకు నాశౌచముండుననని యమవచనమనిమాధవ హారదత్తమితాక్షరాదులు - ఇది"శావేనశుధ్యతె సూతిః"అనువచనమునకు బాధకము - అట్లుగానిచో వచనమువ్యర్థమగును - కనుకసూత్యాశౌచముచే ద్విరాత్రాశౌచము శుద్ధినొందినను శావ నిమిత్తమైన యస్పృశ్యత్వముండక తీరదు-ఏమనిన "గరీయోమరణంభవేత్" అని కూర్మవచనమున్నది - పూర్వశేషముచే శుద్ధియనుట కష్టవాదము శాతాతపవచనము - రాత్రిశేషేద్వ్యహా చ్ఛుద్ధిర్యామశేషే శుచిస్త్ర్యహాత్॥" అనియనగా బూర్వాశౌచమందు రాత్రిశేషమనగా నహోరాత్రులు మిగిలినయెడ రెండుదినములధికము పట్టవలెను జాముమిగిలినచో మూడుదినము లధికము బట్టునది - కనుకనే శంఖలిఖితవచనము- "అహశ్శేషే ద్వాభ్యాం ప్రభాతేతిసృభిః॥" అనియనగానొక పగలు మిగిలెనేని రెండుదినములు ప్రాతఃకాలమందె పడినచో మూడుదినములని యున్నది - మరియు బౌధాయనవచనము"అథయదిదశరాత్ర సన్నిపాతెపునరాద్యం దశరాత్రమాశౌచ మానవమా ద్దివసాదత ఊర్ధ్వం ద్విరాత్రేణవ్యుష్టాయాం త్రిరాత్రేణ"యని యనగా దశాహాశౌచమందు దొమ్మిదవరో

జులోగా మరియొక దశరాత్రాశౌచము పడినచో మొదటియాశౌచమే యటు పైని రెండుదినములు ప్రాతఃకాలమున నైనచో ద్విరాత్రమనుట - అనిపరాశరమాధవ హారలతా శుద్ధితత్త్వాదులు చెప్పును - గౌడులు నిటులనే చెప్పుదురు - రాత్రిమాత్రమే మిగిలినచో నన-విజ్ఞానేశ్వ రాదులు- ఇచటదేశాచారమునుబట్టి వ్యవస్థను గల్పించుకొనునది - తక్కినవిశేషము నిర్ణయ సింధువున దెలియునది - ఒకరాత్రి మిగిలియున్నపుడు త్రిరాత్రాద్యాశౌచము పడునేని బూర్వశేషముచే శుద్ధియగును - అట్లుపూర్వా శౌచాంతమం దధికముగబట్టు రెండుమూడు దినములలో మరియొక యాశౌచము పడెనేని వృద్ధ్యాశౌచము స్వల్పము గనుక నుత్తరాశౌచాంతము నందె శుద్ధియగును - ఇకవృద్ధి దినములు పూర్వాశౌచ శేషమనగూడదు రాత్రిమాత్రము శేషించి నపుడు పూర్వశేషశుద్ధి కపవాదముగ నైమిత్తిక న్యాయము జీవించినది - అపవాదము లేనిచో నుత్సర్గము ప్రవర్తించునుగదా - కనుక నట్టియెడపదిదినము లాశౌచముతప్పదు - మరియు నపవాదాంతరము- శంఖవచనము- "మాతర్యగ్రేప్రమీతాయా మశుద్ధౌమ్రియతేపితా । పితుశ్శేషేణ శుద్ధిస్స్యాన్మాతుఃకుర్యాత్తు పక్షిణీం॥" అని యనగా దల్లిమృతినొందిన నాశౌచ మధ్యమందు దండ్రిమృతి నొందెనేని శేషముచే దండ్రియాశౌచమునివర్తించును తండ్రిమృతిచేగల్గు నాశౌచములోదల్లిమృతినొందెనేని నాశౌచాంతమందు దల్లికిపక్షిణి బట్టవలెను - అదియు పదియవదినములోగా మాతృమరణమైనచో నని తెలియునది దశమరాత్రియందుగాని నాటిప్రభాతమందుగాని తల్లిమృతియైనచో ద్వ్యహాశౌచము త్ర్యహాశౌచము గూడ పక్షిణియగునని సముచ్చయము కొందరందురు - అదిచింత్యము-దినసంఖ్యాకాధిక్యమువచ్చును గనుక త్ర్యహాదిశ్రుతికి బాధగల్గును - కనుకనే "ఏకాదేయాషడ్దేయాః॥" అనివినిపించెడు సంఖ్యకుబాధగల్గును గనుక సముచ్చయముగూడదని పూర్వమీమాంసలో పండ్రెండవయధ్యాయమందున్నది - తల్లి సహగమనము జేసెనేని బక్షిణియక్కరలేదు - అట్లుపృథ్వీచంద్రోదయమందు లఘుహారీతవచనము - "యదానారీవిశేదగ్నిం ప్రియస్య ప్రియవాంఛయా । తదాశౌచం విధాతవ్యం భర్తౄశౌచక్రమేణహి॥" అనియనగా ప్రియుని యందు మోహముచే స్త్రీ పెనిమిటిచితిలో ప్రవేశించెనేనియామె యాశౌచముభర్తయాశౌచముతోడనె నివర్తించును - కనుక తల్లిదండ్రుల యాశౌచమునకు భర్త

యాశౌచమునకును మరియొక సపిండుని యాశౌచముతో శుద్ధికానేరదు "శ్రుత్వాతద్దినమారభ్య దశాహం సూతకీభవేత్॥" అని మీదవ్రాయబడినది భర్త యాశౌచమైనప్పైననుగమనముజేసెనేని త్రిరాత్రాశౌచము - అట్లు పరార్కమందు బ్రాహ్మవచనము - "త్ర్యహాశౌచేతు నిర్వృత్తే శ్రాద్ధం ప్రాప్నోతి శాస్త్రతః॥" అని యున్నది - సహగమనమందు సంపూర్ణాశౌచమె - యుద్ధహతునికి సద్యశ్శౌచమున్నప్పటికిని భార్యయనుగమనముజేసెనేని బ్రాహ్మవచనమున త్రిరాత్రానంతరమందె భర్తకును బిండదానము - ఒక్కచితియందెసహగమనమయ్యెనేని సద్యశ్శుద్ధియగును మరియు షడశీతిలోవచనము "పూర్వాశౌచేన యాశుద్ధి స్సూతకె మృతకేచసా। సూతికామగ్నిదంహిత్వా ప్రేతస్యచ సుతానపి॥" అని యనగా పూర్వాశౌచముతో శుద్ధిజాతాశౌచమృతాశౌచములకు రెంటికినగునుగాని సూతికాస్త్రీకి నగ్నిసంస్కారము జేసిన వానికి ప్రేత పుత్రులకు నట్లుకానేరదు - అట్లుమృతాశౌచమధ్యమందు బుత్త్రోత్పత్తిగల్గెనేని జాతకర్మాదులు చేయవచ్చును మరియు తల్లికధికముగ బట్టుపక్షిణీ మధ్యమందు దండ్రికేకాదశశ్రాద్ధము వృషోత్సర్జనము మొదలగునవి చేయవచ్చునని దేవయాజ్ఞికుడు-ఇకనాశౌచమాత్రమునకపవాదము-శుద్ధితత్త్వములోకూర్మవచనము- "సద్యశ్శౌచ సమాఖ్యాతం దుర్భిక్షేవాప్యుపద్రవె। డింబాహవహతానాంచ విద్యుతాపార్థివైర్ద్విజైః॥" అనియనగా దుర్భిక్షమందును అత్యంతమరణోపద్రవముగల్గినపుడును యుద్ధమృతునివిషయమును పిడుగుపడి మృతినొందినను రాజుబ్రాహ్మణుడు వీరిచే మృతిగల్గినను సద్యశ్శుద్ధియగుననుట- అట్లుపరాశరవచనము "ఉపసర్గమృతేచైవ సద్యశ్శౌచం విధీయతే॥" అని యుపసర్గమనగానత్యంతమారకమని శూలపాణిహారలతాదులు చెప్పను - అట్లుమరణకాలమందు దానాదుల విషయమై సద్యశ్శౌచము - "ఆపద్యపిచకష్టాయాం సద్యశ్శౌచం విధీయతే॥" యని యాజ్ఞవల్క్యవచనము అనగా నాపత్కాలమందు గరిలకాశౌచములేదనుట- శుద్ధిరత్నాకరమందు దక్షవచనము - "స్వచ్ఛకాలెత్విదంసర్వం సూతకం పరికీర్తితం। ఆపద్గతస్యసర్వస్య సూతకేపినసూతకం॥" అనగా స్వస్థుడైనపుడె యీయాశౌచముగాని - యాపత్కాలమందు లేదనుట-మరిప్రచేతసునివచనము - "కారవశ్శిల్పినో వైద్యాదాసీదాసాస్తథైవచ। రాజానోరాజభృత్యాశ్చ సద్యశ్శౌచాః ప్రకీర్తితాః॥" అనగా "కారవస్సూపకారా

వైశిల్పినశ్చైల ధావకాః" యని యున్నందునవంటవాండ్రును చాకళ్లును దాసీ దాసాదులును రాజులు రాజభృత్యులును వారివారి కార్యములకు సద్యశ్శుద్ధు ల నుట - అట్లు లఘువిష్ణువచనము - "వ్రతయజ్ఞ వివాహేషు శ్రాద్ధే హోమేచ౽ర్చనేజపే । ఆరబ్ధే సూతకంనస్యా దనారబ్ధేతు సూతకం॥" అనగా వ్రతము య జ్ఞము వివాహము శ్రాద్ధము హోమము దేవపూజయు జపము నివి ప్రారంభించిన పైని సూతకమువచ్చిన నంటదని "ఆరంభో వరణం యజ్ఞే సంకల్పో వ్రతసత్రయోః । నాందీముఖం వివాహాదౌ శ్రాద్ధే పాకపరిక్రియా॥" యని యున్నది వ్రతాదుల కారంభమెట్టిదనిన - యజ్ఞమందు ఋత్విజుల వరించుటయు వ్రతమందునన్నుస త్రమందును సంకల్పించుటయు వివాహాదికమందు నాందీశ్రాద్ధము జేయుటయు శ్రాద్ధమందు పాకముప్రోక్షించుటయు నారంభమనబడుననుట - కనుక "నవ్రతి నాంవ్రతే" యనువిష్ణువచనము నారబ్ధవిషయమేయని తెలియవలెను-మరియు త్రింశ చ్ఛ్లోకియందు "నప్రారబ్ధేషు దానోపనయనయజనశ్రాద్ధయుద్ధప్రతిష్ఠా చూడాతీర్థార్థ యాత్రాజపపరిణయ నాద్యుత్సవేష్వేత దఘం॥" అనగా దానముపన యనము యజ్ఞము శ్రాద్ధము యుద్ధము దేవప్రతిష్ఠయు చూడాకర్మయు తీర్థ యాత్రయు జపము వివాహము మొదలగు నుత్సవములు వీని ప్రారంభించిన పైని నాకార్యములందు మాత్రము సద్యశ్శుద్ధియగుననుట - మరియు బ్రాహ్మవచన ము "గృహీత నియమస్యాపి నస్యాదన్యస్య కర్హిచిత్॥" అనియనగా మరియే విధమైనపుణ్యకార్యమందు నియమము ప్రారంభించినను సద్యశ్శౌచమనుట- కనుక భారతహరివంశాది శ్రవణమందును శుద్ధి యగునని తెలియునది - మరియు చంద్రికయందు జాబాలివచనము - "సంధ్యాపంచమహాయజ్ఞా నైత్యకం స్మృతికర్మచ । తన్మధ్యే హాపయేత్తేషాం దశాహాంతే పునఃక్రియా॥" అనగా సం ధ్యయు పంచమహాయజ్ఞములు నిత్యమగు స్మృత్యుక్తకర్మయు నాశౌచమధ్య మందుమాని దశాహాంతమందు దిరుగ జేయవలయుననుట- గ్రహణకాలమందా శౌచమధ్యమందును శ్రాద్ధదానాదులుచేయక తప్పదు - "తావదేవభవే చ్ఛుద్ధి ర్యావన్ముక్తిర్నదృశ్యతే" యనిలైంగవచనము అనగావిడుపు సమాప్తియగునం తకు శుద్ధియనుట - ఇకమృతిదోషము విషయమై షట్త్రింశన్మత కౌర్మ వచన ము- "వ్యాపాదయేద్య ఆత్మానం స్వయమగ్న్యుదకాదిభిః । విహితం తస్యనా శౌచం నాపికార్యోదకక్రియా॥" అనగా నగ్నిలో నుదకములోపడి మృతినొందు

వానికి నాశౌచమునుదకక్రియయు జేయగూడదనుట - భవిష్యవచనము "స్వేచ్ఛయామరణం విప్రాశ్శృంగి దంష్ట్రిసరీసృపైః । అంత్యాంత్యజవిషోద్బంధైరాత్మనాచైవ తాడనైః । పాఖండమాశ్రితాశ్చైవ మహాపాతకినస్తథా । స్త్రియశ్చవ్యభి చారిణ్య అనూఢపతితాస్తథా। న తేషాం స్నానసంస్కారౌ న శ్రాద్ధం నసపిండనం॥" అనగా నిచ్ఛాపూర్వముగ కోరలు కొమ్ములుగల జంతువులచేగాని పాములు మ్లేచ్ఛులు చండాలులు విషము నురియు వీనిచేగాని తనుదాను కొట్టుకొనిగాని యాత్మహాని జేసుకొన్నవానికిని వేదబాహ్యుల నాశ్రయించు వానికిని బ్రహ్మహత్యాది మహాపాతకులకును వ్యభిచారిణులైన స్త్రీలకును వివాహముగాని పతితలగు స్త్రీలకును స్నానము నగ్నియు శ్రాద్ధము సపిండనము నెద్దియు చేయగూడదనుట - బ్రాహ్మవచనము - "ఏతానిపతితానాంతుయః కరోతి విమోహితః । తప్తకృఛ్రద్వయేనైవతస్యశుద్ధిర్నచాన్యథా॥" అనగా నట్టి పతితులకు బ్రేతకృత్యము జేయువాడు రెండుతప్త కృఛ్రములు జేయకున్నశుద్ధుడుగాడనుట - ఇదియు బుద్ధిపూర్వముగ జేసినచోనని తెలియునది - అజ్ఞానముచే జేసిన సగము ప్రాయశ్చిత్తము-మరియు స్పృశించినను గన్నీరుదెచ్చినను బుద్ధిపూర్వకమైనచో ద్రిరాత్రము ప్రమాదకృతమైనచో నొకయుప వాసమని నిర్ణయసింధువు నందు దెలియునది - ఇట్లుప్రేతకృత్యమునకు నిషేధము గర్వమున బుద్ధిపూర్వముగ మృతినొందినచో నగును- అజ్ఞానమున బ్రమాదముచే మృతినొందెనేని సర్వము జేయవలెను - అట్లంగిరసు వచనము- "అథకశ్చిత్ప్రమాదేనమ్రియేతాగ్న్యుదకాదిభిః । తస్యాశౌచం విధాతవ్యంకర్తవ్యాచోదక క్రియా" యని-ప్రమాద మరణమందు ద్రిరాత్రాశౌచమని శుద్ధి తత్వాదులు గౌడులు - దశాహాదులేయనిదాక్షిణాత్యులు- దీనికపవాదము హేమాద్రిలో భవిష్య వచనము - ప్రమాదాదిచ్ఛయావాపిన కుర్యాత్సర్పతోమృతే॥" అనగా నిచ్ఛచేగానిలేకగాని సర్పముచే మృతినొందెనేని బ్రేతకృత్యముచేయ గూడదనుట- అనగానాగబలిచేయక కూడదనుట - ఇకప్రమాద మృతిలో దుర్మరణ నిమిత్తమైన దానాదులు శాతాతపవచనమున జెప్పబడినవి "వ్యాఘ్రేణనిహతేవిప్రే విప్రకన్యాం వివాహయేత్ । సర్పదష్టే నాగబలిర్దేయస్సర్పశ్చ కాంచనః " అనగావ్యాఘ్రముచే విప్రుడుమృతినొందెనేని విప్రకుమారికకు వివాహముజేయ వలెను సర్పముచేమృతినొందెనేని నాగబలి చేయునది యందుసువర్ణనాగము గావలెన

ని మొదలుగ నిర్ణయసింధువునందు దెలియునది - సర్పదష్టుని విషయమైవ్యాసవచనము "సౌవర్ణభారనిష్పన్నం నాగంకృత్వా తథైవగాం । వ్యాసాయదత్వావిధివత్పితు రానృణ్య మాప్నుయాత్॥" అని యనగా నొకభారపరిమితిగలసువర్ణముచే నాగముజేసి గోవుతో వ్యాసునుద్దేశించి దానముజేసినచో పితృఋణము దీరుననుట - హేమాద్రిలో భవిష్యవచనము - "పంచమ్యాం పన్నగంహైమం స్వర్ణేనైకేనకారయేత్ । క్షీరాజ్యపాత్రమధ్యస్థంపూజ్యం విప్రాయ దాపయేత్ । ప్రాయశ్చిత్తమిదంప్రోక్తం నాగదష్టస్యశంభునా॥" అనియనగా బ.చమీతిథియందు స్వర్ణవికారమైన సర్పము నిర్మించి క్షీరము ఘృతము నింపినపాత్రలోనుంచి దానముచేయునది ఇది సర్పదష్టునికి బ్రాయశ్చిత్తమని శంభునిచే జెప్పబడినదనుట - గర్భమున సర్పముబట్టి దష్టుడైనచో నారాయణ బలిగూడజేయునది - అట్లు విద్యుత్పాతమున మృతినొందినను దోషము లేదు - "వృద్ధశ్శౌచస్మృతేర్లుప్తః ప్రత్యాఖ్యాతభిషక్క్రియః । ఆత్మానంఘాతయేద్యస్తు భృగ్వగ్న్యనశనాంబుభిః । తస్యత్రిరాత్రమాశౌచం । తృతీయేతూదకం కృత్వా చతుర్థేశ్రాద్ధమాచరేత్॥" అని వృద్ధగార్గ్యవచనము అనగా వృద్ధుడై శౌచము స్మరింపలేక చికిత్సగూడమానుకొనియున్నవాడు రాతిపైబడిగాని ప్రాయోపవేశమునగాని యుదకములోగాని మృతినొందవచ్చుననుట-అపుడు త్రిరాత్రాశౌచము మూడవదినమం దుదకక్రియయు నాల్గవదినమందుశ్రాద్ధముజేయవలెననుట - అపరార్కమందుబ్రహ్మగర్గవచనము "యోజీవితుంనశక్నోతి మహావ్యాధ్యుపపీడితః । సోగ్న్యుదకం మహాయాత్రాం కుర్వన్నాముత్ర దుష్యతి॥" అనియనగా మహారోగముచే బీడింపబడుచు జీవించుటకు శక్తుడుగానియెడనగ్న్యుదకాదులందు బడిగాని మహాపథము అనగామరణముగోరి ముక్కునకు సూటిగబోవుటజేసిగాని ప్రాణమువిడిచెనేని పరలోకహానిలేదనుట-అదియు బ్రయాగక్షేత్రముతప్పనన్యస్థలమందు రోగియగువాని కని తెలియునది - విజ్ఞానేశ్వరాదులు మాత్రము జీర్ణుడైన వానప్రస్థుని కంద్రు - ప్రయాగ మందైనచో రోగములేకున్నను గావచ్చును శూద్రునకు బ్రయాగభిన్నస్థలమందుగూడనగును - అట్లువచనము - "అబ్రాహ్మణోవాస్వర్గాది మహాఫలజిగీషయా। ప్రవిశేజ్జ్వలనందీప్తం కరోత్యనశనంతథా॥" అని యాదిపురాణ వచనము అనగా బ్రాహ్మణభిన్నుడు స్వర్గాదిఫలము నపేక్షించి మండు నగ్నిలో బడిగాని ప్రా

యోపవేశమునగాని మృతినొందవచ్చుననుట - ఇట్లువృద్ధాదులు రాయి మొదల గువానిచే మృతినొందుట "భృగ్వగ్నిపాషాణైశ్చైవ వృద్ధాదిమరణంతథా॥" యని మాధవీయమందాది పురాణవచనముచే నిషిద్ధమైనది- అయినను ప్రయాగమందు గాక తప్పదు - "యేవైతన్వాం విసృజంతి ధీరాస్తే జనాసోఽమృతత్వంభజంతే" యని యనగా గంగాయమునాసంగమస్థలమందు దేహమువిడుచు జనులు మోక్ష ము నొందుదురని శ్రుతియున్నది-అది స్మృతికంటెబలవత్తరముగదా- మరియును "నలోకవచనాత్తాతన వేదవచనాదపి। మతిరుత్క్రమణీయా తేప్రయాగమరణంప్రతి" యనిభారతమాత్స్యవచనమున్నది - అనగా లోకవచనములుగాని వేదవచనము లుగాని యెన్నియున్నను ప్రయాగమరణమునుండి నీమనసుమళ్లింపకుమని- ఏమనిన వారాహవచనము "తత్రయోముంచతి ప్రాణాన్ వటమూలేషు సుందరి। సర్వ లోకానతిక్రమ్య మమలోకం ప్రపద్యతే॥" యని యనగా నచ్చట వటవృక్షమూ లమందు ప్రాణము విడుచువాడన్నిలోకములనిరసించి వైకుంఠముజేరునని-అపుడు దశాహాదియగు పూర్ణాశౌచమే యగునని భట్టులంద్రు- త్రిరాత్రాశౌచమనుట యుక్తము - అనశనమృతియందట్లుమీదజెప్పబడినది - దివోదాసుడు నిట్లనె చె ప్పును - ఎట్లనిన మీదజెప్పినట్లు పిడుగుచేతగాని యగ్నిజలాదులచేగాని రాతిచే యుద్ధముచేగాని మృతులైన వారికిని దేశాంతరమృతులకును జాతదంతులకునుద్రి రాత్రమని కశ్యపవచనమున్నందుననని - ఇకనాత్మఘాతముజేసుకొన్నవారికాశౌ చాదినిషేధమైనను సంవత్సరపర్యంతమే- ఆపైనంతయు జేయవలెను - అట్లుహే మాద్రిలో షట్త్రింశన్మతవచనము"గోబ్రాహ్మణ హతానాంచ పతితానాం త థైవచ। ఊర్ధ్వం సంవత్సరాత్కుర్యాత్సర్వమేవౌర్ధ్వదైహికం"అని-దీని యర్థము స్పష్టము- అపుడాత్మవధ ప్రాయశ్చిత్తము నారాయణ బలియువిధింప బడినది-యచ్చటనే "కృత్వాచాంద్రాయణం పూర్వం క్రియాకార్యా యథావిధి। నారాయణబలిః కార్యోలోకగర్హాభయాన్నరైః। పిండోదక క్రియాఃపశ్చా ద్వృషోత్సర్గాదికం చయత్। ఏకోద్దిష్టాని కుర్వీతసపిండీ కరణంచయత్॥" అనియనగా మొదటచాంద్రాయణము జేసి యథావిధిగా ప్రేతక్రియజేయవలెను లేదా లోకనిందా భయమునుండి యపుడె నారాయణ బలిజేసి పిండోదకక్రియ లు చేసియటుపైని వృషోత్సర్గము మొదలుగ జేయవలెను సపిండీకరణ మేకోద్ది ష్టవిధిచే జేయవలెననుట - మదనరత్నమందు బ్రాహ్మవచనము - "ప్రమాదా

దపి నిశ్శంకస్త్వకస్మాద్విధిచోదితః। చండాలైర్బ్రాహ్మణైశ్చోరైర్నిర్హతో యత్రకుత్రచిత్। సమ్యగ్దాహాదికం కార్యం యస్మాన్నపతితస్తుసః। చాంద్రాయణంతతఃకృచ్ఛ్రద్వయంతస్య విశుద్ధయె। యద్వాకృచ్ఛ్రాణి పంచదశ కృత్వాతు విధినాదహేత్। బుద్ధిపూర్వమ్మృతానాంతు త్రింశత్కృచ్ఛ్రం సమాచరేత్॥" అనియనగా ప్రమాదము నుండి దైవప్రేరణచే చండాలులు బ్రాహ్మణులు చోరులు మొదలైనవారివల్ల హతులై మృతినొందెనేని పతితుడుగాడు గనుక చాంద్రాయణము కృచ్ఛ్రద్వయముగాని లేదా పదునైదు కృచ్ఛ్రములుగానిచేసి యథా విధిగా దహింపవచ్చును బుద్ధిపూర్వముగ మృతినొందినచో ముప్పదికృచ్ఛ్రములు చేయునది - స్మృతిరత్నావళియందును ద్విగుణప్రాయశ్చిత్తముజేసి సంవత్సరము పర్యంత మక్కరలేకుండగనే సర్వక్రియలు జరుపవచ్చునని యున్నది - ఇక నారాయణ బలి విధానము మితాక్షరయందును నిర్ణయసింధువునందును దెలియునది- ఇకవిదేశమృతియందు దొరికినయెడ నస్థుల కేదాహము-లేనిచో మోదుగు మూడికలచే ప్రేతాకృతిజేసిలేదా కుశలచే దహనము - అట్లువచనము "విదేశమరణేస్థీని ఆహృత్యాభ్యజ్య సర్పిషా। అస్థ్నామలాభె పర్ణాని శకలాన్యుక్తయావతా। దాహయే దస్థిసంఖ్యాని తతః ప్రభృతి సూతకం॥" అనియనగా నస్థులు దొరికినచో ఘృతముచే దడపి దహించునది లేనిచో నస్థిసంఖ్యచే పలాశములుంచి దహించవలెను అదిమొదలుగ నాశౌచము - హేమాద్రియందు షట్త్రింశన్మతవచనము "కుర్యాద్దర్భమయంప్రేతంకుశైస్త్రిశతషష్టిభిః। పాలాశీభిస్సమిద్భిర్వా సంఖ్యాచైవ ప్రకీర్తితా॥" అనియనగా నస్థులు దొరకనిచో కుశలచేగాని మోదుగు పుడకలచేగాని మున్నూటయరువదింటిచే ప్రేతను నిర్మించి దహించవలెను మదన రత్నమందు యజ్ఞపార్శ్వవచనము- "శిరస్యశీత్యర్ధం దద్యాద్గ్రీవాయాంతు దశైవతు। బాహ్వోశ్చైకశతం దద్యాద్దశచైవాంగుళీషుచ। ఉరసిత్రింశతం దద్యాద్వింశతిం జఠరోదరే। ద్వాదశార్ధం వృషణయోరష్టార్ధం శిశ్నఏవతు। ఊర్వోశ్చైకశతం దద్యాత్త్రింశతం జంఘయోర్ద్వయోః। పాదాంగుళీషు దశదద్యాదేతత్ప్రేతస్య కల్పనం। మస్తకే నారికేళంతు అలాబుంతాలుకే తథా। పంచరత్నం ముఖేన్యస్య జిహ్వాయాం కదళీఫలం। చక్షుషోస్తుకపర్దౌద్వౌ నాసికాయాంతు కాల్లకం। కర్ణయోర్బ్రహ్మపత్రాణి కేశేషు వటరోహకాః। నాలకం కమలానాంతు ఆం

తస్థానే వినిక్షిపేత్ । మృత్తికాతువసాధాతు హరితాలక గంధకౌ । శు
క్రేతు పారదందద్యాత్పురీషేపిత్తలం తథా । సంధిషుతిలపిష్టంతు మాంసేస్యా
ద్యవపిష్టకం । మధుస్యాల్లోహితస్థానేత్వచస్థానే మృగత్వచా। స్తనయోర్గుం
జకేదేయె వపాయాంశతపత్రకం । కమలం నాభిదేశేతు వృంతాకేవృషణా
శ్రితే । లింగేచ రక్తమూలంతు పరిధానందుకూలకం । గోమూత్రం గోమ
యంగంధం సర్వౌషధ్యాది సర్వతః । క్రియానిబంధే గారుడేత్వేతదంతే । ఘృ
తంనాభ్యాం ప్రదేయం స్యాత్కౌపీనేచత్రపు స్మృతం। మౌక్తికే స్తనయోర్మూ
ర్ధ్నికుంకుమేనవిలేపనం॥" అనియనగా ప్రేతను కుశలచేగాని సమిధలచేగాని ని
ర్మించునపుడు సంఖ్యయుస్థానము నెట్లనిన శిరమునందు నలుబది కంఠమునందు
పది బాహువులు రెండిటికినూరు - హస్తములవ్రేళ్లకు పది - గుండెపైముప్పది
కడుపుపై నిరువది - వృషణస్థానమందారు - శిశ్నస్థానమున నాలుగు రెండుతొ
డలకు నూరు-పిక్కలు రెంటికి ముప్పది-వ్రేళ్లకు పదియు-నిట్లుంచవలెను- మరియు
శిరస్సునందు కొబ్బరికాయయు దవడలందు నానబగాయచెక్కలు ముఖమందు
పంచరత్నములును నాలుకకు నరటిపండును నేత్రములకు రెండుగవ్వలు ముక్కు-
నకు దిలపుష్పము చెవులకు బ్రహ్మమేడియాకులు కొప్పునకు మర్రియూడలు తా
మరకాడలు నరములందును గుండెలోవసకు బురదయు ధాతువులకు హరిదల
ము గంధకమును వీర్యమునకు పాదరసము మలమునకు నిత్తడి సంధులందుతె
లకపిండి మాంసమునకు యవలపిండి రక్తమునకు దేనెయు త్వక్కునకు మృ
గచర్మము స్తనములందు గురువిందగింజలు వపాస్థానమున శతపత్రము నా
భియందు గమలను వృషణములకు వంగకాయలు శిశ్నమునకు నెర్ర దుంప
యు కట్టు కొనుటకు దెల్లబట్టయు పూయుటకు గోమూత్రము గోమయము
ను సర్వౌషధులు దేహమంతటను నమర్చవలెను మరియును క్రియా నిబంధ
మందు గారుడ వచనములో నాభియందు ఘృతమును గోచికై తగరమును స్త
నములపై ముత్తెములు కుంకుమచే మైపూతయునని యున్నది - దేశాంతరస్థు
ని వార్త దెలియనిచో దండ్రికి పదునైదు వత్సరములును నితరులకు బండ్రెం
డు సంవత్సరములును గనిపెట్టి చూడవలెను - అటుపైని మీదజెప్పిన కృ
త్యమని మదనరత్నము- అపుడుపత్నీ పుత్రులకు పూర్వ మాశౌచము బట్టనిచో
బూర్ణాశౌచము - పట్టినచో త్రిరాత్రము- పండ్రెండు వత్సరములు ప్రతీక్షిం

చి దాహము జేయుచో బుత్రాదుల కందరకు త్రిరాత్రమేయని కల్పతరువు. పర్ణశరదాహానంతర మందు నస్థులు దొరికినచో మదనరత్న మందు బ్రాహ్మ వచనము - "అథపార్ణశరే దగ్ధే పత్రన్యాసే కృతేసతి । గతేష్వగ్నిషు తద్దేహో యద్యాస్థ్వర్ణం లభ్యతే క్వచిత్ । తదాధర్మ దగ్ధ కాష్ఠాని తాని నిమర్థ్య తందహేత్ । యద్యర్థదగ్ధకాష్ఠంతు తదీయంనైవ లభ్యతే । తదా తదస్థి ఖండంతు నిక్షేప్తవ్యం మహాజలే॥" అని యనగా పర్ణశరదాహానంతర మందు ప్రేతదేహము దొరికిన యెడ పూర్వచితి చల్లారి పోయినను దాని కర్రె ముక్కలుమథించి యగ్నిచేదహించవలెను అదియు దొరకనిచో మహాజలమందు స్థాపించవలెను - ఇకప్రేతనుదహించుటకు కాలము - ప్రత్యక్షశవము దహించునపుడు యోగ్యకాల విచార మక్కరలేదు ఆశౌచమధ్యమందు నవకాశమున్నచో విచారింపవలెను ఆశౌచాంతమందైనచో విచారింపకతప్పదు సంవత్సరాంతమైనయెడ నుత్తరాయణము శ్రేష్ఠము అందును కృష్ణపక్షము - ఇకభరణి-కృత్తిక - రోహిణి - ఆర్ద్ర - మఘ-ఆశ్లేష - మూల - త్రిపాదనక్షత్రము - జ్యేష్ఠ - ధనిష్ఠ - మొదలుగ నైదును - జన్మనక్షత్రము - దానికి పదియవదిపందొమ్మిదవదియు నను నీనక్షత్రములును - చతుర్థాష్టమద్వాదశచంద్రులును దినక్షయమును-వైధృతి - వ్యతీపాత-పరిఘ - విష్టియనునీకరణములును నంద-భద్ర-త్రయోదశీ-చతుర్దశీ - యీతిథులును శుక్రభౌమశనివారములును- గురుశుక్రాస్తములు పుష్యమాసము మలమాసము నివి సర్వథావర్జ్యములు మన్వాది-యుగాదిసంక్రాంతి - దర్శయునైనచో నేమియు విచారింప నక్కరలేదు - ఇట్లు మూలవచనములు విశేషమును నిర్ణయసింధువున దెలియునది - ఇట్లునారాయణభట్టసూనుడగు రామకృష్ణభట్టునికి బుత్రుడైన కమలాకరభట్టునిచేరచింపబడినశూద్రధర్మతత్త్వమందు నాశౌచ నిర్ణయముముగిసెను.

ఇక శూద్రుల కౌర్ధ్వదైహికకర్మవిధానము - అందు గర్మాధికారులు నిర్ణయసింధువునందు జెప్పబడిరి - ఎవ్వరులేనియెడ ధర్మపుత్రుని జేసుకొనవలెను - అట్లు వ్యాసవచనము "అపుత్రేణసుతఃకార్యో యాదృక్తాదృక్ప్రయత్నతః । పిండదానక్రియాహేతో ర్ధర్మసంస్థాపనాయచ॥" అని అనగా పుత్రుడు లేనిచో నెట్టివాని నైననొకపుత్రాభి మతునిజేసుకొనవలెను అట్లైనచోపిండదానపు ధర్మస్థాపనము నగుననుట- దివోదాసీయమందు "దృష్ట్వాస్థాన

స్థమాసన్నమధో౽న్మీలితలోచనం । భూమిస్థం పితరం పుత్రో యద్ధిదానం ప్ర
దాపయేత్ । తద్విశిష్టం గయాశ్రాద్ధాదశ్వమేధశతాదపి॥" అని యున్నది అన
గా నాసన్నమరణుడై భూమియందు బండుకొన్నతండ్రినిజూచి పుత్రుడపుడే దా
నముజేసిన నదిగయాశ్రాద్ధమునకంటెను నశ్వమేధశతమునకంటె నధికపుణ్యమిచ్చు
ననుట - భారతమందు - "శుక్లపక్షే దివా భూమౌ గంగాయాం చోత్తరాయ
ణే । ధన్యాస్తాత మరిష్యంతి హృదయస్థే జనార్దనే॥" అనియున్నది అనగాను
త్తరాయణములో శుక్లపక్షమందు పగటియందు భూమిపైని గాని లేదా గం
గాప్రవాహమధ్యమందుగాని భగవంతుని ధ్యానించుచు మృతినొందువారు ధన్యు
లనుట - హేమాద్రిలో వారాహవచనము "వ్యతీపాతోథ సంక్రాంతి స్తథైవ
గ్రహణం రవేః । పుణ్యకాలాస్తదా సర్వే యదా మృత్యురుపస్థితః॥" అనియున్నది
అనగా వ్యతీపాతము సంక్రాంతియు సూర్యగ్రహణము మొదలగు పుణ్యకాలము
లన్నియు మరణకాలమునకు సమములగును అనగా నదియంతటి పుణ్యకాలమను
ట - అప్పటనే వ్యాసవచనము "ఆసన్నమృత్యునా దేయా గౌస్సవత్సాతుపూ
ర్వవత్ । తదభావేతు గౌరేవ నరకోత్తారణాయవై॥" అని యనగా మరణ
కాలమందు వత్సతోగూడిన గోవును గాని లేదా గోవునైనను నరకము దరించుట
కు దానముచేయవలెననుట - మదనరత్నమందు జాతూకర్ణ్య వచనము- "ఉ
త్క్రాంత్యాదీని దానాని దశదద్యాన్మృతస్యతు । గోభూతిల హిరణ్యాజ్య
వాసో ధాన్యగుడానిచ । రూప్యం లవణమిత్యాహు ర్దశదానాన్యనుక్రమాత్ ।
ఏతాని దశదానాని నరాణాం మృత్యుజన్మనోః । కుర్యా దభ్యుదయార్థంతు
ప్రేతేపిహి పరత్రవై॥" అని అనగా గోభూతిలహిరణ్యాదిదానములు పదియు
జన్మకాలమందభ్యుదయముకొరకును మరణకాలమందు సుగతి కొరకును జేయవ
లెను - బ్రాహ్మవచనము - "తామ్రపాత్రం తిలైః పూర్ణం ప్రస్థమాత్రం ద్వి
జాయతు । సహిరణ్యంచ యోదద్యా చ్ఛ్రద్ధావిత్తానుసారతః । సర్వ పాప
విశుద్ధాత్మాలభేతగతిముత్తమాం । ఉత్క్రాంతివైతరణ్యోచ దశదానాని చైవ
హి । ప్రేతేపికృత్వాతం ప్రేతంశవధర్మేణ దాహయేత్॥" అని యనగా రా
గిపాత్రను నువ్వులతో నొకసేరుబట్టునట్లు నింపియథాశక్తిగహిరణ్యముతో బ్రా
హ్మణునికి దానముజేసిన సర్వపాపములుపోయి యుత్తమగతి జెందునుమరియు
నుత్క్రాంతివైతరణీగోదానములును దశదానములును జేసి యథావిధిగ దహ

నాదికృత్యములు చేయునది - క్రియానిబంధములో గారుడవచనమందు మాత్ర మెనిమిది దానములనియున్నది - "తులసీంసన్నిధౌకృత్వా సాలగ్రామ శిలాంతథా । తిలాలోహం హిరణ్యంచ కార్పాసం లవణంతథా । సప్తధాన్యంక్షితిర్గావ ఏకైకం పావనంస్మృతం । తిలపాత్రం యథాశక్తి శయ్యాదానంచ కారయేత్॥" అని యనగా మరణకాలమందు తులసియు సాలగ్రామము సన్నిధినుంచి తిలలు లోహము హిరణ్యము ప్రత్తియు నుప్పునుసప్త ధాన్యములు భూమియు గోవులునను నీ యెనిమిదింటిలో నొకొక్కటి దానము జేసినను పాప హర మగుననుట తిలపాత్రదానము శయ్యాదానము గూడ జేయవలెను ఇట్లు పరిశిష్టమందునున్నది - "మ్రియమాణస్య కర్ణేతుపుణ్యమంత్రాన్ జపేత్తతః ॥" అని యనగా మరణకాలమందు పుణ్యమంత్రముల నతని కర్ణమందు జపించవలెననుట - వారాహమందు మరణ కాలమున మధుపర్కదానము చెప్ప బడినది - "దృష్ట్వా సువిహ్వలంహ్యేనం యమమార్గానుసారిణం । ప్రయాణ కాలేతు నరోమంత్రేణ విధిపూర్వకం । మధుపర్కం త్వరన్ గృహ్య ఇమంమంత్ర ముదీరయేత్ । గృహాణచేమం మధుపర్క మాద్యం సంసార నాశనకరం త్వమృతేనతుల్యం । నారాయణేన రచితం భగవత్ప్రియార్ణాందాహేనశాంతి కరణం సురలోకపూజ్యం । అనేనైవతు మంత్రేణదద్యాచ్ఛ మధుపర్కకం । నరస్యమృత్యుకాలేతు పరలోక సుఖావహం॥" అనియనగా మరణకాలమందు ప్రాణవ్యాకులత నొందువానిజూచి పుత్రాదికము త్వరగా మధుపర్కముదెచ్చి గృహాణచేమమను శ్లోకమంత్రము నుచ్చరింపుచు బరలోకసుఖమునిచ్చు మధుపర్కము దినిపించునది - దైవజ్ఞానీయమందు నిట్లున్నది - ఇక ప్రయోగము - పుత్రాదులు పిత్రాదుల మరణకాలము సమీపించుట దెలసియారుసంవత్సరములుగానిమూడుసంవత్సరములుగానిసంవత్సరమునరగానిప్రాయశ్చిత్తముజేయవలెనుఎట్లనిన-ఏడుగురుగానియైదుగురుగానిముగురుగానియొకరుగాని బ్రాహ్మణులందు సభజేసి తడిబట్టలతోసువర్ణముగానివెండిగానియొకవరా పరిమితిగల గోమూల్యము దానికి నాల్గు రెట్టులు వృషభమూల్యమును సమర్పించి సాష్టాంగప్రణామముజేసి వారేమికార్యమని యడిగినపైని "మమజన్మప్రభృత్యద్యయావత్ జ్ఞానాజ్ఞాన కామాకామసకృదసకృత్కాయికవాచిక మానసిక సాంసర్గిక స్పృష్టాస్పృష్టభుక్తాభుక్తపీతాపీతజ్ఞాతాజ్ఞాతసకలపాతకాతిపా

తకోపపాతకసంకలీకరణాపాత్రీకరణజాతిభ్రంశకరప్రకీర్ణపాతకానాం నిరాసార్థమనుగ్రహంకృత్వా ప్రాయశ్చిత్తముపదిశంతుభవంతః" అనిపలికి "సర్వేధర్మవివేక్తారోగోప్తారస్సకలాద్విజాః । మమదేహస్య సంశుద్ధిం కుర్వంతు ద్విజసత్తమాః । మయాకృతం మహాఘోరం జ్ఞాతమజ్ఞాత కిల్బిషం । ప్రసాదఃక్రియతాంమహ్యాం శుభానుజ్ఞాం ప్రయచ్ఛత । పూజ్యైః కృతః పవిత్రోహంభవేయం ద్విజసత్తమైః॥" అని యనగా ధర్మవిచారణజేసి రక్షించునోద్విజులార నాయందనుగ్రహించి జన్మమొదలుగ జ్ఞానాజ్ఞానములచే నేజేసిన పాపము నివర్తించునట్లు ప్రాయశ్చిత్తముపదేశించి నన్నుపవిత్రుని జేయుడని ప్రార్థించి తానైనను నశక్తిలోనొకరు చెప్పుచుండగ వినయముతో విని యంజలి జేయవలెను- పుత్రాదులు చేయునపు "దస్య జన్మప్రభృతి" యనియుచ్చరించునది - అటుపైని సభ్యులు వానిశక్తికను సారముగ ప్రాయశ్చిత్తము ననువాదకుడు విప్రుని ద్వారమున దెలియజేయవలెను -- ఆపైని ప్రార్థించినవాడు గంధాదులచేసభ్యుల ననువాదకుని బూజించియతనికి పాపానుసారముగ దక్షిణనీవలెను - అనగానిబంధపూజకు గోనిష్క్రియమూల్యముపుస్తకముపై నుంచుటయాచారసిద్ధము-ఆపైని సభ్యులు అముకప్రాయశ్చిత్తెన పూర్వోత్తరాంగయుతేన యథాశక్తి ప్రత్యామ్నాయద్వారా చీర్ణేనత్వంశుద్ధోభవిష్యసి॥" యని యనువాదకునిచె తెలియజేసిన పైని "అను గృహీతాయ" మనిపలికిరిక్తతిథియందు నదిమొదలగు జలాధారమున్నొంది ఆచమనముజేసి దేశకాలముల గీర్తించి "మమజన్మప్రభృతి" యని మొదలుగ నిరాసార్థమను పర్యంతము మీదజెప్పినట్లు సంకల్పించి "సభ్యోపదిష్టమముకప్రాయశ్చిత్తం పూర్వోత్తరాంగయుతమముక ప్రత్యామ్నాయద్వారాయథాకాలం కరిష్యే" యనియుచ్చరించి "యానికానిచపాపానిబ్రహ్మహత్యాసమానిచ। కేశానాశ్రిత్యతిష్ఠంతి తస్మాత్కేశాన్వపామ్యహం ॥" అనిపలికి కక్షోపస్థములు వర్జించితక్కిన కేశములు మీసముగడ్డము గోళ్లును దీయించుకొని "యాయుబల"మని దంతధావనముజేసియూరకేస్నానము ప్రాయశ్చిత్తాంగత్వేన "భస్మస్నానంకరిష్యే" యని "రుద్రాయనమ" యనుచుభస్మ బూసుకొనియిట్లు - గోమయము మృత్తికయు గోమూత్రము గోక్షీరము పెరుగు నేయి కుశోదకము వీనిచే స్నానముజేసి మడిబట్టకట్టుకొనిబొట్టునుంచుకొని "గవామంగే షుతిష్ఠంతి భువనాని చతుర్దశ । యస్మాత్తస్మాచ్ఛివం మేస్యాదిహాలోకే పరత్రచ" య

సుమంత్రముతో గోదానముజేసి పాపహరుడగు విష్ణునకు బ్రీతిగ నాల్గుమొదలగు యుగ్మములకన్న మనగ బియ్యముమొదలగునవియిచ్చి పంచగవ్యముభక్షించిగాని లేకగాని యాదినముపవాసము జేయునది ఇక్కడ శూద్రున కాజ్యహోమములేదు "ఆజ్యేనైవహి శూలాగ్నౌజుహుయాద్వ్యాహృతీఃక్రమాత్" అను జాబాలివచనమందాజ్యహోమముగృహాగ్నియందేయని నియమింపబడినది అగ్నికి ప్రతినిధిలేదుగదా-మరియు "తస్మాచ్ఛూద్రంసమాసాద్యసదా ధర్మపథేస్థితం। ప్రాయశ్చిత్తంప్రదాతవ్యంజపహోమవివర్జితం॥" అనిపరాశరవచనములో హోమము నిషేధింప బడియున్నది గనుకవిప్రద్వారముగ హోమమనుట చింత్యము - అటుపైని మౌనముతో నారాత్రి వెళ్లించి తీర్థయాత్రయు ద్వాదశాహస్నానదానములు గోదానము ద్వాదశస్నానములు మొదలగునవి ప్రత్యామ్నాయములచే బ్రాయశ్చిత్తముజేసి విష్ణుశ్రాద్ధాంతమందు గోదానములు పూర్వమువలెజేసిమీద జెప్పిన దశదానములు చేయవలెను - దానమంత్రములు దాన కమలాకరమందు దెలియునది - ఆపైని వైతరణీదానము-ఎట్లనిన దేశకాలములు స్మరించి "మమయమద్వారస్థనద్యాః సుఖోత్తరణార్థం దివ్యమానుష్య సర్వసుఖప్రాప్త్యర్థం వైతరణీదానంకరిష్యే॥" యని యుచ్చరించి ద్రోణమనగ కుంచముపాడవు ప్రత్తిప్రోవుపై రాగి పళ్లెమందు మహిషమెక్కినయముని సువర్ణముచే నిర్మించిలోహదండము పాశముకుడియెడమల ధరించి నట్లునిల్పి పూజించి యచ్చట చెరుకు కర్రలచే నిర్మించిన నావనుపట్టుదారములచే గట్టి యక్కడనున్న నల్లని గోవును వత్సతోగూడ స్వర్ణశృంగము వెండి డెక్కలు కంచుగిండియునీలవస్త్రములు రెండును సప్తధాన్యములు గొడుగుపాదరక్షలు వీనితోగూడు నట్లలంకరించి పూజించి యధివాసనము జేసి మరునాడు యోగ్య విప్రుని వరించి పూజించి తూరుపు మొగమగు గోవుతోకను ఘృతము క్షీరము తిలలుకుశలు సువర్ణము వీనితోబట్టుకొని దేశకాలములస్మరించి "పూర్వోక్తమైనఫలమునుచ్చరించి ఇమాం కృష్ణాంగాం ద్రోణప్రమాణ కార్పాస శిఖర హైమయమస్వర్ణశృంగ రూప్యఖురకాంస్య దోహకృష్ణ వస్త్రయుగ సప్తధాన్యచ్ఛత్రోపానదాద్యుపస్కరయుతామము కగోత్రాయ తుభ్యమహం సంప్రదదే నమమ" యనిపలికిమంత్రము పఠించునది - అశక్తిలో నొక్కగోవునే స్పృశించి యిచ్చునది "యమద్వారే మహాఘోరే కష్టాం వైతరణీం నదీం। తర్తుకామో దదామ్యేతాం

తుభ్యం వైతరణీంచగాం॥” అని - యీమంత్ర మధి వాసనకని కొందరు - “విష్ణురూప ద్విజశ్రేష్ఠ భూదేవ పఙ్క్తిపావన। సదక్షిణా మయా తుభ్యం దత్తా వైతరణీచగాః। యమద్వారే మహాఘోరేయాసావైతరణీనదీ। తాం తతుర్ణంగాందదామ్యేనాం తుభ్యం వైతరణీ మహం॥” అనిపఠించి జలము విడిచి దక్షిణనిచ్చి గోవునకు యమునకు విప్రునకు ప్రదక్షిణముజేసి సర్వముస మర్పించి“ధేనుకేత్వం ప్రతీక్షస్వయమద్వారె మహాభయే। ఉత్తితీర్షుర హం దేవి వైతరణ్యై నమోనమః॥” అనివిసర్జింపవలెను - అనగా నోధేనువు యమద్వారమందు భయంకరమగు వైతరణి యను నిప్పులయే ’రున్నది దానిదాటుటకు నిన్నుదానముజేసితి నన్నుప్రతీక్షించు మనుట - ఇట్లువైతరణీదానము - దివోదాసీయమందు మరికొన్నిదానములు చెప్పబడినవి ఎట్లనిన “ మోక్షం దేహి హృషీకేశమోక్షం దేహిజనార్దన। మోక్షధేను ప్రదానేనముకుందః ప్రీయతాం మమ॥” యనుమంత్రముతో మోక్షధేనుదానము - “ఐహికాముష్మికం యచ్చ సప్తజన్మార్జితం ఋణం। తత్సర్వంశుద్ధిమాయాతు గామేతాం దదతోమమ॥”యనుమంత్రముతో ఋణధేనుదానము - “ఆజన్మోపార్జితం పాపంమనోవాక్కాయకర్మభిః। తత్సర్వం నాశమాయాతు గోప్రదానేనకేశవ॥”యనుమంత్రముతోపాపధేనుదానము॥” ఇత్యాదులు-ఇక దుర్మరణమందు ప్రాయశ్చిత్తము - అందుచండాలాదిహతుడై మృతినొందినను బట్టబయలున మృతినొందినను కృచ్ఛ్రమునతికృచ్ఛ్రము చాంద్రాయణమైనను జేయునది రజస్వలయు సూతికయగుస్త్రీయు శవమును ముట్టినచోలేదామ్లేచ్ఛునిచే మృతినొందినను సంవత్సర కృచ్ఛ్రములుచేయునది - ఎంగిలితోగాని మూత్రపురీష విసర్జనముచే నశుచియైగానిమంచముపైనిగాని మృతినొందెనేని చండాలులుమాంసము దినుజంతువులు ముట్టినను శవమునకు క్రిమికీటాదులు పుట్టినను మూడునారునైదు పదిగాని కృచ్ఛ్రములైనను రెండు చాంద్రాయణములైననుజేసి దహించునది - చండాల స్పర్శమైనచో సంవత్సర కృచ్ఛ్రములు - గాలివిసిరినను వర్షముగురిసినను దొమ్మిది కృచ్ఛ్రములు - కొమ్ములుగల జంతువులు విప్రుడు శస్త్రము చోరుడుమొదలగు వానిచే నాత్మఘాతమైనచో సంవత్సరకృచ్ఛ్రములు - శవమొకదినముండిపోయినచో మూడుకృచ్ఛ్రములు ఆశౌచముతో మృతినొందిన నటులనేచేయవలెను - అట్లుమూలవచనములు నిర్ణయసింధువునందు దెలియునది - అటుపైపుణ్యాస్త్రో

త్రములుగాని రామకృష్ణాది నామజపముగాని చేయునది - లేదావినునది - ఆపైని ప్రాణోత్క్రమణముగాగానె పుత్రుడుక్షౌరము జేయించుకొనిస్నానముజేసి క్రొత్తవస్త్రఖండము గట్టుకొనిమిగిలిన ఖండమునుత్తరీయమునగ పైబట్టజేసుకొని ప్రేతకుక్షౌరము స్నానముజేయించి వస్త్రమునగప్పి పుష్పమాలాదులచే నలంకరించునది - అట్లుగాలవవచనము. "ప్రథమేహనికర్తవ్యంవపనం చానుభావినాం । ప్రేతస్యకేశశ్మశ్రూణిదివాపయిత్వాథ దాహయేత్॥" అనియనగా ప్రథమదినమందు కర్తక్షౌరముజేసుకొని ప్రేతకుకేశములు మీసముగడ్డము మొదలుగక్షౌరముజేసి యటుపై దహించవలెనని- మనువచనము "దక్షిణేనమృతం శూద్రం పురద్వారేణనిర్హరేత్॥" అనియున్నది అనగాశూద్రుడు మృతుడైన యెడ గ్రామమునకు దక్షిణముగదీసుకొని పోవలెననుట - ఇచటక్రియానిబంధమందుగారుడవచనమున నారుపిండములు చెప్పబడినవి ఎట్లనిన "మృతస్యోత్క్రాంతి సమయేషట్పిండాన్ క్రమశోహరేత్। మృతిస్థానేతథాద్వారి చత్వరేతార్క్ష్యకారణాత్ । విశ్రామేకాష్ఠచయనే తథాసంచయనేచషట్॥" అనియనగా మృతునకుత్క్రాంతి సమయమందు క్రమముగనారుపిండము లీవలెను ఎట్లనిన మృతిస్థానమందొకటియు ద్వారమందొకటియు నంగణమందొకటియు త్రోవలోనొకటియు చితివద్ద నొకటియు నస్థిసంచయన స్థానమందొకటియును గృధ్రికాకాదులకీవలెను - అట్లు- "ఆదౌదేయాస్తుషట్పిండా దశపిండాదశాహికాః । స్థానేచార్ధపథేతీతే చితాయాంశవహస్తకే । శ్మశానవాసిభూతేభ్యష్షష్ఠం సంచయనేతథా॥" అనియనగా నారుపిండములు క్రమముగ మృతిస్థానమందు నర్ధమార్గమందును చితియొద్దను శ్మశానమందుండు జంతువులస్థానమందును సంచయనస్థానమందును ఇట్లుపదిదినములు పదిపిండములీవలెననుట- ఛందోగపరిశిష్టమందు - "దుర్బలంస్నాపయిత్వాతు శుద్ధచేలాభిసంభృతే । దక్షిణాశిరసం భూమౌ బర్హిష్మత్యాం నిధాపయేత్ । ఘృతేనాభ్యక్తమాప్లావ్య శుద్ధవస్త్రోపవీతినా। చందనోక్షిత సర్వాంగే సుమనోభిర్విభూషయేత్ । హిరణ్యశకలాన్యస్యక్షిప్త్వాఛిద్రేషుసప్తసు। ముఖేష్వథాపిధాయైనం నిర్హరేయుస్సుతాదయః। కర్ణేనేత్రేముఖే ఘ్రాణేహిరణ్యశకలంన్యసేత్॥" అనియనగా ప్రాణములు క్షీణించగానే స్నానముజేయించి శుద్ధమైనబట్ట బరచిదర్భలతో గూడినభూమియందు దక్షిణముదలయుంపిగా బండుకొనబెట్టి శుద్ధవస్త్రముపవీతముగ ఘృతముచే

బూసి చెవులు నేత్రములు ముఖము ఘ్రాణరంధ్రములనను నేడిటియందు సువర్ణ
శకలములనుంచి ముఖముగప్పిసుతుడు మొదలగువారుగొని పోవలెననుట - "ఆ
మపాత్రేణాన్న మాదాయ ప్రేతమగ్ని పురస్సరం। ఏకోనుగచ్ఛేత్తస్యార్ధమర్ధప
థ్యుత్సృజేద్భువి। ఊర్ధ్వమాదహనంకార్యమాసీనో దక్షిణాముఖః। సవ్యజాన్వా
చ్యశనకైస్సతిలం పిండదానవత్ । అథపుత్రాదిరాప్లుత్యకుర్యాద్దారూచ్చయం మ
హత్। తత్రోత్తానంనిపాత్యైనం దక్షిణాశిరసంముఖే॥" అనియనగా క్రొత్తకుండ
తో నన్నము నగ్నియు బట్టి ప్రేతకుముందగ్నియగునట్లునడువగా నతని వెనుక
నొకడు నడచుచు నర్ధమార్గమందు గూర్చుండి దక్షిణముఖముగా నెడమ
కాలు మడిచితిలలతో పిండదానవిధిగా సగమన్నమిచ్చి యిట్లుదహనస్థానపర్యంత
మునిచ్చుచు జేరిపుత్రాదికము స్నానము జేసియచ్చటకట్టెలు చాలాచితిగా చేర్చి దా
నిపైదక్షిణ శిరస్సుగాశవమును వెతికిల బండుకొనబెట్టి ముఖమందగ్ని నిచ్చునదియ
నుట- ఇక్కడనగ్నికి పాత్రన్యాసము జెప్పినందున వెతికిలవేయుట సాగ్నికుని క
గును- శూద్రుడైనచో బురుషుని నధోముఖముగాను స్త్రీనూర్ధ్వ ముఖముగా
నుదహించవలెను- అట్లుశుద్ధితత్వమందు హారలతయందు నాదిపురాణవచనము-
"స్వగోత్రజైర్గృహీత్వాతుచితా మారోప్యతేశవః । అధోముఖో దక్షిణాది
క్చరణస్తు పుమానపి। ఉత్తానదేహానారీతు సపిండైరపిబంధుభిః॥" అనియనగాతన
గోత్రమువారు శవమునుచితిపై బెట్టునపుడు పురుషుడైనచో నధోముఖముగ ను
త్తరశిరస్సుగను స్త్రీయైనచో వెతికిలగాను నుంచవలెననుట - ఇట్లునిరగ్నిద్విజుల
కు గూడనగుననిగౌడులు స్మృతికౌముదియందుమదనపాలుడు- "సదగ్ధవ్యఉపేత
శ్చేదాహితాగ్న్యావృతార్థవత్॥" అనియగ్నిరహితునికిగూడనాహితాగ్ని
కివలె దహనమనియున్నందున-నదియెకాత్యాయనునిచే- "తత్రోత్తానంనిపాత్యై
న॥" మనివెతికిలవేయుట చెప్పబడినదిగనుక నిరగ్నికినట్లనేయగునని చెప్పెనుగా
ని యతిదేశముచేనుపదేశమునకు బాధజెప్పుట యుక్తముగాదుగనుకచింత్యము
కొందరువాచనికమైన యతిదేశముపదేశతుల్యము "ఉపేతశ్చేత్" అనువచనము
ద్విజపరముగనుక "తత్రోత్తానం నిపాత్యైన" మనుబ్రాహ్మవచనమందు నట్టిపద
ము లేనందున శూద్రపరమే యనిద్విజులకుత్తాన శయనము లేదంద్రు-ఇతరులుఛం
దోగద్విజులకెయుత్తాన శయనము తక్కినవారి కధోముఖత్వమంద్రు - ఇట్లు
నిరగ్నిద్విజుల వివాదమటుండనిమ్ము- అనుపనీతద్విజ శూద్రులకధో ముఖత్వము

ను_త్తరశిరస్కత్వము నిర్వివాదముగదా - శూద్రునికిదహనము మంత్రహీనమే- "నిషేకాదిశ్మశానాంతోమంత్రైర్యస్యోదితోవిధిః॥" అనివచనమున్నదనిమదనపాలుడు-యథార్థమైనచో వైదికమంత్రమునకేనిషేధము పౌరాణమంత్రములు పఠింపవచ్చును - అవిప్రయోగమందుజెప్పబడును- కనుకనేవారాహమందు "చతుర్వర్ణేషు సంస్థానమేవంభవతిపుత్రికే॥" అనియున్నది అనగా నాల్గువర్ణములందును మరణవిధియిట్లనేయగుననుట- ప్రచేతసువచనము- "నగ్నదేహందహేన్నైవ కించిద్దేయంపరిత్యజేత్॥" అనగా ప్రేతను దిగంబరునిగా దహింపగూడదు తీసివేయవలసినది మరియేదైనను పరిత్యజింపవచ్చును- "యమస్మృతి "ప్రేతందహేచ్ఛుభైగంధైస్స్నాపితం స్రగ్విభూషితం॥" అనగా ప్రేతనుమంచిగంధోదకములచే స్నానముజేయించి పుష్పమాలలచే నలంకరించి దహించునది- క్రియానిబంధమందుగారుడవచనము- "ఉదధారామవిచ్ఛిన్నాంసించేత్కర్తా ప్రదక్షిణం। స్కంధావసక్త కుంభేనపాదతఃపరితశ్చితేః॥" అనగానీళ్లతోనిండిన కుండను కర్త భుజముపైనుంచుకొని పాదములవైపు మొదలుకొని యనగాదక్షిణము మొదలుగచితిచుట్టునునీళ్ల ధారపడునట్లు ప్రదక్షిణముజేయవలెను దంపతులొకమారెమృతినొందిరేని బౌధాయనస్మృతిలో దాహాంతమొక్క తంత్రము-సంచయనము నొకతంత్రమె ఉదకపిండదానాదికము వేర్వేరుగజేయునది- అనుగమనమందు నిటులనెయున్నది - ఉదకదానవిధికిబ్రాహ్మవచనము-"ఆహౌతువస్త్రం ప్రక్షాళ్యతైనైవాచ్ఛాదితైస్తతః। కర్తవ్యంతైస్సచేలంతు స్నానం సర్వమలాపహం। తతః పాషాణపృష్ఠేతు సర్వైర్దేయం తిలోదకం । త్రిశశ్చాదాయదేయాస్స్యుః ప్రేతభూమిగతాయచ । విశేషోనిర్ణయసింధౌజ్ఞేయః॥" అనగా మొదటబట్టలు తడపికట్టికొని యాపైనాబట్టతోడనె సర్వమలములు పోగొట్టెడి సచేలస్నానముజేసి రాతిపైనందరు ప్రేతనుద్దేశించి మూడేసిమారులుదకమీవలెననుట- ఇకప్రయోగము - పుత్రాదులపసవ్యముగా దేశకాలములస్మరించి "కాశ్యపగోత్రస్యాముకదా సస్యాస్మత్పితుః ప్రేతస్యప్రేతత్వనివృత్త్యాఉత్తమలోక ప్రాప్త్యర్థమౌర్ధ్వదైహికం కరిష్యే" యనియుచ్చరించి మృతినొందినస్థానమందు దర్భలచే- "కాశ్యపగోత్ర అముకదాసప్రేత ఇదంతే అవనేజనం ఎషతేపిండఃప్రత్యవనేజనంచ॥" అనియుత్థాపన పిండమిచ్చి ప్రేతవస్త్రమందుపిండముగట్టి దక్షిణద్వారమున గొనిపోవలెను - అపుడుద్వారమందును నా

ల్లుత్రోవలు గలసినచోటను చితియందునిల్పవలెను - ఆపైశుద్ధదేశమందు బంచ
భూసంస్కారముల జేసిక్రవ్యాద సంజ్ఞగలయగ్నిని జ్వలింపజేసి గంధమాల్యము
లచే బూజించిప్రేతకక్షౌరము జేయించిగంధమాల్యముల నలంకరించిసప్తము
ఖచ్ఛిద్రములందుస్వర్ణశకలములుంచిలేదా ఆజ్యముప్రేసినేయి పూసికొత్తబట్ట
గప్పి చితియందుత్తరశిరస్కుగ పురుషుడైన యెడనధోముఖముగను స్త్రీయైనచో
వెలకిలనుంచి "సంస్కార్యలోకాయస్వాహా" అనిగానియూరకెకాని యాజ్యా
హుతినిచ్చి శిరస్సువైపున నగ్నినీవలెను - మంత్రమువారాహమందు -"కృత్వా
తుదుష్కృతం కర్మజానతావాప్యజానతా । మృత్యుకాలవశం ప్రాప్యనరం
పంచత్వమాగతం। ధర్మాధర్మసమాయుక్తం లోభమోహసమావృతం । ద
హేయం సర్వగాత్రాణి దివ్యాన్లోకాన్సగచ్ఛతు॥" అని"జ్వలమానంమహావ
హ్నింశిరస్థానే ప్రదాపయేత్ । చతుర్వర్ణేషు సంస్థానమేవం భవతిపుత్రికే॥"
అని నాల్గువర్ణములకనుట- యనుపనీతద్విజులకని తాత్పర్యము. క్రియానిబంధ
మందుగారు డవచనములో మరియొకమంత్రమున్నది- "త్వంభూత కృజ్జగద్యో
నేత్వంలోకపరిపాలకః। ఉక్తస్సంహారకస్తస్మాదేనం స్వర్గంమృతం నయ॥"య
ని - అటుపైనిగొంచెముశవము దహింపబడగా నుదకుంభముధరించిరాయిచే
దానికి రంధ్రముజేసి పాదస్థానము మొదలుగ ధారతోచితి చుట్టు ప్రదక్షిణమేగి
యిట్లు ముమ్మారు జేసిన పైనిఘటము భిన్నముగ బారవైచి మరితిరిగి చూడక
బాలురు ముందు నడువగ నందరు జలస్థానముజేసి పూర్వవస్త్రముల దడు
పుకొని కట్టి యెడమ ముక్కురంధ్రముచే జలమునాలోడించి వృద్ధులు మొద
లుగ స్నానముజేసి తీరమందు దర్భలపై పాషాణముంచి తిన్నగదర్భలు తి
లలును దోసిలిలోనుంచుకొని కాశ్యపగోత్ర - "అముకదాసప్రేత ఏష తేతిలాం
జలిరుపతిష్ఠతు॥" అనిగాని" ఉపతిష్ఠతా"మనిగాని యందరుదక్షిణముఖులై యొక
మారుగానిముమ్మారుగాని జలాంజలు లిచ్చితిరుగస్నానము జేయవలెను-మిత్రు
నికి వివాహమైనను లేకున్నను గన్యలకును మేనల్లుడు నత్తమామలు మాతా
మహుడు నతనిభార్యయు మేనమామయు రాజునువీరికిని నుదకదానము వైకల్పిక
ము- నపుంసకుడు గర్భిణిపతితుడు వీరలుదకమీగూడదు- వీరికన్యలునీగూడదు-ఇ
ట్లుముప్పదిగాని పదునైదుగాని పదిగానిదినములు ప్రతిదినము నీవలెను- ప్రతిదిన
మునవొకరెట్టి రెండురెట్టులు మూడురెట్టులుగాని చేయునది- అటుపైని జలము

నుండి యొడ్డునకుజేరి క్రిందికిగొనలు గలుగునట్లు వస్త్రము పిడిచి గృహద్వారము నకువచ్చి మూడవేపాకులుకొరికి యాచమనముజేసి గోమయము నావాలు వృషభమునుదకము దూర్వలునగ్నిని ముట్టిరాతి పైకాలుంచి గృహములో ప్రవేశించునది- అపుడువృద్ధులు వారినూరడింపవలెను- ఆపైనిమంటి మూకుడులలో "ప్రేతాత్రస్నాహి" యని జలమును "అత్రపిబ" యనిక్షీరమును నొకదినముగాని మూడుదినములుగాని యుంచవలెను- పదిదినములని హేమాద్రిలోనున్నది ప్రతిదినమునుగర్తభోజన సమయమందన్నము భూమియందు విడువవలెను - అపుడుమూడుదినములుపవాసమైనను లేదాకొని తెచ్చిన వస్తువులచే భోజనమైనను జేయునది- అందరాశౌచులుక్రిందనె పండుకొనుటయు గూర్చుండుటయు జేయునది - ప్రథమ తృతీయ సప్తమదశమ దినములందైనను జ్ఞాతులతోగూడ భుజించునది - అదియు పగటి యందుమాత్రమే - ప్రతిదినమును ప్రేతకుపైని దీప ముంచవలెనని మొదలగునియమములు నిర్ణయసింధువున దెలియునది- ఇకసంచయనము - అదియొకటి రెండుమూడు నాల్గునేడు తొమ్మిదిదినములందును శూద్రులకైనచో విశేషముగ బదియవదినమందును జేయునది- అటుపైని జేయునెడ మంగళరవిశనివారములను తిథిద్వయము నేకపాదద్విపాదత్రిపాదజన్మనక్షత్రములను వర్జించిచేయవలెను- ఎట్లనిన- కర్తదేశకాలములస్మరించి- "అస్మత్పితుఃకాశ్యపగోత్రస్యాముకదాస ప్రేతస్య ప్రేతత్వ నివృత్త్యా ఉత్తమలోక ప్రాప్త్యర్థమస్థి సంచయన శ్రాద్ధం కరిష్యే" యనియుచ్చరించి దర్భవటువునుంచి "ఇహలోకం పరిత్యజ్య గతోసి పరమాం గతిం । మనసా వాయు రూపేణ విప్రేత్వాహం నియోజయే" ॥ అని యావాహనముజేసి "అముకప్రేత ఇదం తేఆసనముపతిష్ఠతాం" అని యాసనమునిట్లర్ఘ్యము గంధపుష్పధూపదీపాచ్ఛాదనములనిచ్చి క్రవ్యాదదేవతలకు ప్రేతకుదత్సఖులకుమూడామాన్నములిచ్చిఘృతక్షీరోదకములచేజితిదడిపి మోదుగుశాఖచేభస్మనుదుడిచి చిటికెనవ్రేలు బొట్టనవ్రేలు నీరెంటితో శిరస్సుగుండెలు హస్తములు పార్శ్వములు పాదములు వీనియస్థులు తీసి పంచగవ్యము గంగోదకముబెట్టికడిగి గంధాదులచేనలంకరించి పట్టువస్త్రమున గట్టి క్రొత్తకుండలో బెట్టిమూకుడుపై మాసివనమందు వృక్షము మొదటనైనను భూమియందు బాతి శ్మశానభస్మను నదిలోచారవైచి చితిస్థలమందు వేదికనుగట్టి యందు శమీపత్రచ్ఛత్ర పతాకలతోగూడిన ఘటద్వయమునుంచి క్రవ్యాదదేవతలకు ప్రేతకు దత్సఖుల

కు నివేదించి పిండముల ఘటములందు వేయవలెను-అపుడుమంత్రము "నమఃక్ర వ్యాద ముఖ్యేభ్యోదేవేభ్య ఇహసర్వదా । శ్మశాన వాసినోదేవాః శవానాం ప రికీర్తితాః। తేభ్యోన్న ముదకంకుంభ మక్షయ్య ముపతిష్ఠతు । యేత్రశ్మశానదే వాస్స్యుర్భగవంత స్సనాతనాః । తేస్మత్సకాశా ద్గృహ్ణంతు బలిమష్టాంగమ క్షయం । ప్రేతస్యాస్య శుభాన్ లోకాన్ ప్రయచ్ఛంతు చశాశ్వతాన్ । అస్మాక మాయురారోగ్యం సుఖంచ దదతాచ్చిరం॥" అనియుచ్చరింపుచు ప్రథమపిండము శ్మశానవాసులకును మధ్యమపిండము ప్రేతకునుదక్షిణమందు దత్సఖులకును నిచ్చి స్నానముజేయవలెను-తక్కినయస్థులుగంగలోవేయవలెను-దానివిధియెట్లనిన, హి రణ్యశ్రాద్ధమును దర్పణమునుజేసియస్థులు పంచగవ్యముచే దడిపిసువర్ణము ముత్తె ములువెండియు బగడములు నందువేసి తీర్థమునకువెళ్లి స్నానముచేసి పంచగవ్య ముచేబ్రోక్షించి హిరణ్యము మధువునాజ్యము తిలలుగలపి మృత్పిండ మందుంచి దక్షిణ ముఖుడై"నమోస్తుధర్మాయ"యనిజలము ప్రవేశించి"సమేప్రీతోస్తు"అనివిడి చివిప్రులకు దక్షిణలిచ్చి తిరుగశ్రాద్ధముతర్పణము జేయునది అపుడు దశదానము లుగోదానముమొదలగునవి చేయుదురు - ఇదిమలమాస శుక్రాస్తాదులయందు గూడదు- దశాహ మధ్యమందైనచో దోషములేదు-ఇకపాథేయశ్రాద్ధము-"కశ్య పగోత్రస్యాముకదాసప్రేతస్య మనుష్యలోకాత్ప్రేతలోకంగచ్ఛతః పాథేయసి ద్ధ్యర్థం పాథేయశ్రాద్ధంకరిష్యే" యనియుచ్చరించి దర్భవటువునందు "ఇహ లోకంపరిత్యజ్య"యనుమంత్రమునుచ్చరించి"ఇదంతె ఆసనముపతిష్ఠతాం"అనియా సనము గంధముపుష్పధూపదీపములాచ్ఛాదనమునామాన్నమునిట్లీవలెను అటుపై ని- "ఇదంతెపిండాసనం అవనేజనం పిండఃప్రత్యవనేజనం॥" అనియు పిండపూజ యు దక్షిణయునని సర్వప్రేతశ్రాద్ధములకు నిట్లుప్రయోగము - ఇట్లునగ్నప్రచ్ఛా దనశ్రాద్ధమును జేయునది - అన్నవస్త్రదానము - ఆపైనవశ్రాద్ధము - అదివిష మసంఖ్యయనగ నొకటి మూడునైదునేడు తొమ్మిదిపదునొకండు దినములందు జేయునది - "అముకప్రేతస్యప్రేతత్వ ముక్త్యాఉత్తమలోక ప్రాప్త్యర్థ మా ద్యేహ్ని విషమశ్రాద్ధంకరిష్యే॥" అనిసంకల్పము ఇక్కడ విప్రనిమంత్రణమం దు మంత్రమువారాహమందున్నది- "గతోసిదివ్యలోకంత్వం కృతాంతవిహితా త్పథః । మనసావాయుభూతెన విప్రెత్వాహంనియోజయే।పూజయిష్యామి భో గైస్త్వామేవంవిప్రం నియోజయేత్॥" అనియావాహనము తక్కినది మీదజెప్పిన

రీతినే చేయునది- భవిష్యమందు "నవసప్తవిశాం రాజ్ఞాం నవశ్రాద్ధాన్యనుక్రమాత్ । ఆద్యంతయోర్వర్ణయోస్తు షడేత్యాహుర్మహర్షయః॥" అనియున్నదిఅనగా క్షత్రియవైశ్యులకు క్రమముగా దొమ్మిదియు నేడును నవశ్రాద్ధములు విప్రశూద్రులకారేయగుననుట-ఇక ప్రేతపిండములు-అవియామాన్నముచేత నేయనిహలాయుధుడుచెప్పుచేనని కొందరు - ఇక హేమాద్రిలో పారస్కరవచనమందు "శూద్రెత్రింశత్ప్రకీర్తితాః" అనిముప్పదిపిండములనియున్నది యైనను "ప్రేతేభ్యస్సర్వవర్ణేభ్యఃపిండాన్దద్యాద్దశైవతు॥" అనియతని చేత నే సర్వవర్ణములందు "ప్రేతలకుపదిపిండములేయని చెప్పబడెనుగనుక పదియెయీావలెను- ఇతరులు ఆశౌచదినములన్నిటిలోపిండము నుదకమునీవలెనని విష్ణుస్మృతివలన ముప్పదియిరువది పదునైదనుపక్షములచే దినసంఖ్యకు సరిగాపిండములంద్రు- ఇక్కడ హేమాద్రిలో బ్రాహ్మవచనమున విప్రాతిరిక్తుల కంత్యపిండమున కుత్కర్షము చెప్పబడినది- "దేయస్తుదశమః పిండో రాజ్ఞాంవై ద్వాదశేహని । వైశ్యానాంవై పంచదశే మాసేశూద్రేషు దీయతే॥" అనియనగా దశపిండపక్షమందు పదియవపిండము క్షత్రియులకు పండ్రెండవ దినమందును వైశ్యులకు పదునైదవ దినమందును శూద్రులకుమాసాంతమందు నీవలెనని- త్రిరాత్రాశౌచమందు సద్యశ్శుద్ధియందును-అపుడు- "సద్యశ్శౌచె ప్రదాతవ్యా స్సర్వేపి యుగపత్తథా । త్ర్యహాశౌచె ప్రదాతవ్యాః ప్రథమే హ్యేకఏవహి । ద్వితీయేహానిచత్వార స్తృతీయే పంచచైవహి॥" అనియనగా సద్యశ్శుద్ధియైన యెడనన్నిపిండములొక్కమారె యీావలె త్రిరాత్రాశౌచములో మొదటిదినమం దొకటియు రెండవదినమందు నాల్గును మూడవదినమందునైదును నీవలెననుట- శాతాతపవచనము-"ఆశౌచస్య చహ్రాసేపి పిండాన్దద్యాద్దశైవతు॥" అనగా ఆశౌచోత్తరమందు పర్ణశరాది దహనమైనచోనాశౌచప్రసంగము- అపుడును పదిపిండము లీవలెననుట- ఇచట దేశకర్తృ ద్రవ్యములకైక్యమనగా ప్రథమదినమం దెవ్వ డేద్రవ్యము చే నెచ్చట పిండమువిడుచునో పదిదినములు నతడట్లనేపిండము లీవలెననుట- అట్లుక్రియా నిబంధనమందు వ్యాసవచనము- "ప్రథమేహని యద్ద్రవ్యంతదేవ స్యాద్దశాహికం । యత్రాద్యేదీయతేపిండ స్తత్రసర్వం సమాపయేత్॥" అనిఇట్లు బ్రాహ్మమందు "ప్రథమేహనియోదద్యా త్ప్రేతాయాన్నం సమాహితః । అన్నం నవసుచాన్యేషు సఏవ ప్రదదాత్యపి॥" అనియనగా దాహకర్తయె పిండములీవలెను- శుద్ధితత్త్వమందు

వాయవీయ వచనము- "అసగోత్ర స్సగోత్రోవా యదిస్త్రీ యదివాపుమాన్ యశ్చాగ్నిదాతా ప్రేతస్య పిండం దద్యాత్సఏవహి॥ " అనియనగా సగోత్రుడు గాని యితరుడుగాని పురుషుడుగాని స్త్రీగాని దాహకర్తయే పిండము లీవలె ననుట - కర్తమృతి నొందెనేని బృహస్పతివచనము - "ఏవంక్రియాప్రవృత్తానాం యదికశ్చిద్విపద్యతె । తద్బంధునాక్రియా కార్యాసర్వంవా సహకారిభిః॥" అని యనగా కర్మజేయుచు గర్తమృతి నొందెనేని నతని బంధువుడుగాని యన్యుడు గాని చేయవచ్చును అపుడు శేషించినది చేయవచ్చునని గౌడులు- తిరుగమొదలిటి నుండి సర్వము జేయవలెనని యితరులు "ఉపతిష్ఠతామయంపిండః ప్రేతాయేతి సముచ్చరేత్" అని ఆదిపురాణవచనము - ఇకప్రయోగము- ఈశాన దిక్కునందు వేదికజేసి లోహపాత్రయందుగాని కుండలోగాని చరువును వండి వైనెనుసత్తు పిండిచేనైనను తిలమధుఘృతములు గలపి వెలగపండు పరిమితిగల పిండమునుజేసి దేశకాలముల స్మరించి "కాశ్యపగోత్రస్యాముకప్రేతస్యమూర్ధాక్షి దంతావయవసంభూత్యై ప్రథమాహ్నిక దేహపూరక పిండదానం కరిష్యే" యని యుచ్చరించి రెండవదినము మొదలగువానియందును "ద్వితీయాహ్నికదేహపూరక పిండదానం" అనిసంకల్పము- ఆపైని పాషాణాగ్రమున విష్ణుని బూజించి దర్భాసనమవనేజనముజేసి "అముకప్రేత"యని మొదలుగ "మూర్ధావయవ సంభూత్యై దేహపూరకః ప్రథమాహ్నికఏషతేపిండ ఉపతిష్ఠతాం" అనిప్రత్యవనేజనము భృంగరాజపత్రము తులసీమాలయునిచ్చి పిండమును జలమందు విడువవలెను - అంజలి దానముమీద జెప్పబడినది - ఇట్లుపదిదినములు చేయునది అందుసంకల్ప విశేషము "చక్షుశ్శ్రోత్రనాసాముఖావయవనిష్పత్త్యర్థం" అనిద్వితీయమందును "గళాంసభుజవక్షోనిష్పత్త్యర్థం" అని తృతీయమందును-అపుడు "విషమశ్రాద్ధంచ" యనునది యధికము- "నాభిలింగగుద నిష్పత్త్యర్థం" అని చతుర్థదినమందు "జానుజంఘ పాదావయవసిద్ధ్యర్థం" అనియు "విషమశ్రాద్ధంచ" యనియు బంచమదినమందును "సర్వమర్మావయవనిష్పత్త్యర్థ"మనిషష్ఠమందును "మజ్జామేదోమాంసస్నాయు నాడీరూపావయవ సంభూత్యై" యనియు విషమశ్రాద్ధంచయనియు సప్తమదినమందును "దంతలోమనఖావయవసిద్ధ్యర్థ"మని యష్టమమందును "వీర్యావయవసిద్ధ్యర్థ"మనియు "విషమశ్రాద్ధంచ" యనియు నవమమందును "దేహపూర్ణత్వ తృప్తతాక్షు ద్విపర్యయ సిద్ధ్యర్థ"మని దశమ దినమందును ప్రతిదినమునంజ

లి సంఖ్యచే నుదకుంభములు నీవలెను - అత్యశక్తిలో "పిండయజ్ఞావృతే దేయం ప్రేతాయాన్నం దినత్రయం॥" అనగా పిండశ్రాద్ధవిధి లేకుండగ మూడుదినములు ప్రేతకన్నమీవలెననుట - అపరార్కమందు వ్యాసవచనము "ఆశౌచాంత్యది నేక్షౌరం జనన్యాంచ గురౌమృతే॥" అనగా జననీజనకుల మృతిలో నాశౌచాంతదినమందు క్షౌరముగావలెననుట- ఆపస్తంబ వచనము "అనుభావినాంచపరివాపనం" అను భావులనగ గనిష్ఠులని మితాక్షర రత్నాకరము మొదలగునవి - ఆశౌచమనుభవించు నందరకు నని శుద్ధితత్వాదులైన గౌడులు- అట్లు రత్నమాలయందు-"ఆజ్ఞయానరపతేర్ద్విజన్మనాందారకర్మమృతసూతకేషుచ।బంధమోక్షమఖదీక్షణేష్వపిక్షౌరమిష్టమఖిలేషుచోడుషు"అనగాద్విజులయాజ్ఞనురాజాజ్ఞచేతను వివాహమందును మృతాశౌచమందును జాతాశౌచమందును ఖైదు వదలినపుడును యజ్ఞదీక్షయందును సమస్త నక్షత్రములలో క్షౌరము జేయవచ్చును- అపరార్కమందు వ్యాసవచనము - "పుత్రః పత్నీచవపనంకుర్యాదంతేయథావిధి। పిండదానోచితోన్యోపి కుర్యాదిత్థం సమాహితః॥" అనగాపుత్రుడు పత్నియు పిండదానకర్తయన్యుడును నాశౌచాంతమందుయథావిధిగక్షౌరముజేసుకొనవలెననుట - ఇక్కడ పుత్రులకాద్యంతములందు రెండిటియందునని సముచ్చయము దశమదినమందవయవ పిండము నిచ్చి ముమ్మూలగ వేదికజేసి ప్రేతకు దత్సఖులకును యమునికిని మూడుపిండము లిచ్చి అపూపములు ధ్వజచ్ఛత్రోదకుంభములు నివేదించి శాకబలినిచ్చి రాతికి దైలముబూసి జలమందువిడిచి ప్రేతను స్పృశించిన వస్త్రములు త్యజించి పుత్రుడు పత్నియు ప్రేతకంటె గనిష్ఠులును క్షౌరము జేసుకొనవలెను - అటుపైని స్నానముజేసి యందరుముమ్మారు ధర్మోదకాంజలియిచ్చి యావపిండిచేగాని తిలలు నుసిరికె పప్పు వీనిపిండిచేగాని స్నానము జేసి గృహమునకు వెళ్లవలెను - దశాహమధ్యమందు నమావాస్య పడినచో మాధవీయమందు ఋశ్యశృంగవచనము - "ఆశౌచమంతరాదర్శోయది స్యాత్సర్వవర్ణానాం। సమాప్తింప్రేత తంత్రస్య కుర్యాదిత్యాహ గౌతమః॥" అనగానాశౌచ మధ్యమందు దర్శవచ్చునెడ మిగిలినప్రేత కర్మయావత్తును దంత్రముచేసమాప్తి సేయునది - మరియుశ్లోక గౌతమవచనములో విశేషము - అంతర్దశాహేదర్శశ్చేత్తత్రసర్వం సమాపయేత్ । పిత్రోస్తుయావదాశౌచం దద్యాత్పిండాన్ జలాంజలీన్॥" అనగా దశాహమధ్యమందు దర్శవచ్చునపుడు తలి

దంప్రులకైనచో నాశౌచాంతము వరకును పిండములు జలాంజలులు నీవలెను ఇతరులకైనయెడ దర్శలోపునసమాప్తిజేయవలెననుట ఇట్లుచేయుటమూడుదినములలోగా దర్శవచ్చునపుడె ఆపైనైనచోదలిదంప్రుల కర్మయు దంత్రముచేనంతపుచ్చకతప్పదు అట్లుగాలవవచనము "పిత్రోరాశౌచమధ్యేతుయది దర్శస్సమాపతేత్ । తావదేవోత్తరం తంత్రంపర్యవస్యేత్త్ర్యహాత్పరం॥" అనియనగా తలిదంప్రుల యాశౌచమధ్యమందు మూడుదినములపైని దర్శవచ్చినచో నుత్తర తంత్రము యావత్తును సమాప్తినొందించవలెను ఇతరులకైనచో మూడుదినములలోగా దర్శవచ్చినను నపకర్షము చేయునది- కాలామృతమందును నిర్ణయామృతమందు నిట్లనేయున్నది - మదనరత్న పారిజాతములందు మాత్రముగాలవవచన మాపత్కాలమం దనౌరసపుత్రుడు కర్తయగునపుడునని చెప్పబడినది కను కతలిదంప్రులకు మూడుదినములపైని దర్శవచ్చినను నపకర్ష లేదని యున్నది - గానియందు మూలము చింత్యము-ఇట్లుకమలాకర భట్టునిచే రచింపబడిన శూద్రధర్మమందుశూద్రాశౌచనిర్ణయము—— ఇకనేకాదశాహ కృత్యము - అందు మనువచనము "విప్రశ్శుధ్యత్యపస్స్పృష్ట్వాక్షత్రియోవాహనాయుధే । వైశ్యఃప్రతోదంరశ్మీన్వాయష్టింశూద్రః కృతక్రియః॥" అనగా విప్రుడు కర్మాంతమునందు నుదకము స్పృశించె నేని శుద్ధు డగును క్షత్రియుడు వాహనము నాయుధమును స్పృశించి శుద్ధు డగును - వైశ్యుడు ప్రతోద మనగా మునికోలను గాని పగ్గములగాని ముట్టినచో శుద్ధుడగును శూద్రుడైనచో చేతికర్రను స్పృశించి శుద్ధుడగుననుట - శుద్ధితత్వ దేవలవచనము - "ఆద్యాహస్సు నివృత్తేషు సుస్నాతాః కృతమంగలాః । ఆశౌచాద్విప్రముచ్యంతె బ్రాహ్మణాన్ స్వస్తి వాచ్యచ॥" అనగా నాశౌచమునకు విధింపబడిన దినములు దాటగనే సుస్నాతులై మంగలాలంకారములు ధరించి బ్రాహ్మణులచే స్వస్తిపుణ్యాహవాచనముజేయించినచో శుద్ధులగుదురనుట- ఇది సాపిండ్యమైన పైనని శిష్టాచారము - హేమాద్రిలో శంఖవచనము "ఆద్యం శ్రాద్ధ మశుద్ధోపి కుర్యా దేకాదశేహని । కర్తుస్తాత్కాలికీశుద్ధి రశుద్ధః పునరేవసః॥" అనగా కర్తయశుద్ధుడైనను నాద్యమాసికము నేకాదశ దినమందే చేయవలెను- అపుడుతత్కాలశుద్ధియగును అదిచేసినపైనితిరుగనశుద్ధివచ్చుననుట- ఇట్లుశూద్రునకునని తెలియునది - అట్లుపైఠీనసివచనము- "ఏకాదశేహ్నియచ్ఛ్రాద్ధంతత్సామాన్యముదాహృతం।చతుర్ణామపివ

ణ్ణానాంసూతకంతుపృథక్పృథక్॥"అనగా నాల్గువర్ణములవారికినాశౌచము వే
ర్వేరుగనున్నను నేకాదశశ్రాద్ధముమాత్రముసమానమే యనుట-ఇకమరీచివచనము-
"ఆశౌచాంతేతతస్సమ్యక్పిండదానం సమాప్యతే।సర్వశ్రాద్ధం ప్రదాతవ్యం సర్వ
వర్ణేష్వయం విధిః॥" అనగా సర్వవర్ణములం దాశౌచాంతమందె సర్వశ్రా
ద్ధము చేయవలెనని యున్నదిగాని యిదియందరికి దశాహ మాశౌచమనుపక్షమం
దని తెలియునది - మరియు మాత్స్యమందు "ఏకాదశేహని తథావిప్రా నేకాద
శైవతు । క్షత్రాదిస్సూతకాంతేతు భోజయేదయుజో ద్విజాన్॥"అనగానే కా
దశదినమందు పదునొకండు విప్రులను భుజింపజేయవలెను క్షత్రియాదులైనచో
నాశౌచాంతమందు విషమ సంఖ్యగల ద్విజులను భుజింపజేయవలెనని యున్నదిగా
ని యిదిరుద్రగణశ్రాద్ధపరము కనుకనే "రుద్రముద్దిశ్య కర్తవ్యం ప్రేతప్రీతికరంహి
తత్॥" అనియున్నదని మదనపారిజాతము-కల్పతరు శూలపాణి వాచస్పత్యాదు
లుమాత్రము "అస్మాద్వచనాదప్యాశౌచాపగమః" అనివిష్ణువచన మున్నందునను
పూర్వోక్తశంఖాది వచనములు నిర్మూలములని యైనను శూద్రాదులకు నాశౌ
చాంతమందె శ్రాద్ధమంద్రు - ఇతరులు రెండువిధములుగా వాక్యములున్నందు
న దేశాచారముచే వికల్పమంద్రు - సత్యవ్రత వచనము"సద్యశ్శౌచేపిదాతవ్యం
ప్రేతస్యైకాదశేహని॥" అనగా సద్యశ్శౌచమందు నేకాదశదినమందె చేయవ
లెననుట - ఉశనసువచనము"త్ర్యహాశౌచేపికర్తవ్యమాద్యమేకాదశేహని॥" అ
నగాత్ర్యహాశౌచ మందును నాద్యశ్రాద్ధ మేకాదశదినమందే చేయునది-"అతీత
విషయేసద్యస్త్ర్యహోర్ధ్వంవాత దిష్యతే॥" అనగా నతిక్రాంత విషయమందు
సద్యస్కాల మందైననుత్ర్యహానంతరమైనను గావచ్చును - బౌధాయన వచన
ము "ఏకోద్దిష్టంశ్వఏవస్యా ద్ద్వాదశేహని వాపునః । అతఊర్ధ్వమయుగ్మేషుకు
ర్వీతాహస్సుశక్తితః । అర్ధమాసేథవామాసి ఋతౌసంవత్సరేపివా॥" అనగా
నేకోద్దిష్టమురునాడే కావలెనులేదాపండ్రెండవదినమందుఅది దాటినచో బేసి దిన
ములందుఅర్ధమాసమందైననుమాసమందైనను గావచ్చును-ఇకవృషోత్సర్గము-హే
మాద్రిలోమాత్స్యకౌర్మవచనము- "నకరోతివృషోత్సర్గంసుతీర్థేవాజలాంజ
లిం।నదదాతి సుతోయస్తు పితురుచ్చారఏవసః।ఏష్టవ్యాబహవః పుత్రాయద్యేకో
పిగయాంవ్రజేత్ । యజేతవాశ్వమేధేన నీలంవావృషముత్సృజేత్॥" అనగా
వృషోత్సర్గముగాని తీర్థమందు జలాంజలిగాని పుత్రుడీనిచో తండ్రి నతిక్రమిం

చినవాడే ఏమని బహుపుత్రులను గోరుట-యెందుల కనిన నొకడైనను గయకు వెళ్లును లేదా యశ్వమేధముచేయును లేదా నీలవృషభము నచ్చువిడుచు ను-షట్త్రింశన్మతమందు - "పతిపుత్రవతీనారీభర్తుఃరగ్రే మృతాయది । వృషోత్సర్గఃంనకుర్వీతగాందద్యాచ్చపయస్వినీం।ఏకాదశేహ్ని ప్రేతస్యయస్యనోత్సృజ్యతేవృషః।ప్రేతత్వంసుస్థిరంతస్యదత్తైః శ్రాద్ధశతైరపి॥" అనగాపతిపుత్రులు గల స్త్రీభర్తకంటెముందుమృతినొందెనేనివృషోత్సర్గఃముచేయగూడదుమరేమనినమంచిపాలగోవునీవలెనుభర్తమృతినొందినచోవృషోత్సర్గఃముచేయనియెడనూరు శ్రాద్ధములుచేసిననువానికిప్రేతత్వముపోనేరదు - ఇకహేమాద్రిలోభవిష్యవచనము "చైత్ర్యాంవాపితృతీయాయాం వైశాఖ్యాం ద్వాదశేహ్నివా ॥" యనియు విష్ణుధర్మఃమందు "విషువద్వితయే చైవ మృతాహే బాంధవస్యచ॥" యనియు ననగా చైత్రశుక్లపూర్ణిమయందుగాని తృతీయయందుగాని వైశాఖ శుక్లపూర్ణిమయందుగాని ద్వాదశాహమందుగాని మేషతులాసంక్రాంతి ప్రవేశమందుగాని వృషోత్సర్గఃమని వికల్పము చెప్పుట మరణకాలమందు జరుగనిచోనని తెలియునది - బ్రాహ్మవచనము - "లోహితోయస్తు వర్ణేన ముఖేపుచ్ఛేచపాండరః । శ్వేతఃఖురవిషాణాభ్యాం సనీలోవృష ఉచ్యతే॥" అనగా దేహమంతట నెఱుపురంగును ముఖపుచ్ఛములందు పాండరవర్ణమును డెక్కలు కొమ్ములను శ్వేతవర్ణముగల వృషభముసీలవృషమనబడుననుట-దేవీపురాణమందు "చతస్రోవత్సికాభద్రే ద్వేహ్యాసంభవతోపివా॥" అని యున్నది అనగానాల్గు గోవత్సములు గానియసంభవమందు రెండువత్సములైనగాని యాడుదూడలు కావలెననుట-ఇకప్రయోగము-అందుమొదట విష్ణుస్వరూపునిగా నుద్దేశించితర్పణముచెప్పబడినదియు దినిమూర్ఃలము-దేశకాలముల స్మరించి"అముకవాసప్రేతస్యప్రేతత్వనివృత్త్యారుద్రలోకప్రాప్త్యర్థఃంవస్వాదిలోకప్రాప్త్యర్థఃం వావృషోత్సర్గఃం కరిష్యే" యని యుచ్చరించి "నందాహి సుమనాశ్చైవ సుశీలాచపయస్వినీ।సురభిః పంచమీప్రోక్తా॥" యని యీయైదునామములచే వృషభమాతకు పూజ వైకల్పికము అటుపై నీశానదిక్కునకుంభమందు రుద్రుని బూజించి యగ్నిప్రతిష్ఠించి బ్రహ్మసనముజేసి ప్రణీతాపాత్రలయందు రెండు భాగములలోజలక్షీరములుంచి పాయసమునుపిండి చరువును జేసి "ఆదావిహరతిష్టచ్చఆజ్యభాగావతఃపరం॥" అనిస్మృతియున్నందున - "అగ్నయేస్వాహా" యనియారాహుతులును ఆపైనాఘార

ములు నాజ్యభాగములను ఆపైని "ప్రజాపతయే- ఇంద్రాయ- అగ్నయే-సోమా
యస్వాహా" యని యాజ్యముల్వేల్చి - "అగ్నయే - రుద్రాయ-శర్వాయ- ప
శుపతయే - ఉగ్రాయ-అశనయే-భగాయ-మహాదేవాయ - ఈశానాయ॥" అ
ని పాయసముల్వేల్చి "పూష్ణేస్వాహా" యని పిష్టచరువును వ్రేల్చి యిద్దరికినిస్విష్ట
కృత్తువ్రేల్చి ఆజ్యముచే ప్రజాపత్యంతముగనవాహుతులు వ్రేల్చి వృషభమును నా
ల్గుగాని రెండుగాని యొకటిగాని గోవులను నలంకరించునది - ఇక్కడ హో
మము వేదమంత్రములతో నున్నందున శూద్రునకు లేదనిమదనపాలుడు-ఇతరులు
నామమంత్రములచే గావచ్చునంద్రు - ఆపైనివృషభమునకు నగ్నికిని నాల్గుమా
రులు ప్రదక్షిణముజేసి రుద్రకుంభజలముచే నభిషేకించి వృషభమును గోవులను
గంధమాల్యవస్త్రాదులచేనలంకరించి "రుద్రరూపవిప్రా మైత త్పాద్యమాసనం" అ
ని పాద్యాసనగంధములు నాలుగింటికి నిచ్చి రుద్రరూపప్రేతరూపులగు విప్రులకు
నల్గురికామాన్నము లిచ్చి "వృషోత్సర్గశ్రాద్ధప్రతిష్ఠార్థ"మని దక్షిణనిచ్చి వృషభ
పాదమందు పిండము లీవలెనని కొందరు - ఆపైని నెడమప్రక్కను త్రిశూలము
చేతను కుడిప్రక్కను చక్రముచేతను గాని విపరీతముగగాని వృషభమునకు గో
వులకును చిహ్నముల్వ్రేసి కుశతిలస్వర్ణజలములతో దోకను బట్టుకొని "కాశ్య
పగోత్రస్యాస్మత్పితురముకదా సస్యప్రేతత్వవిముక్తిద్వారారుద్రలోక ప్రాప్త్య
ర్థం ఇమంవృషంవత్సతరీసహితం రుద్రదైవతమముకగోత్రాయాముక ప్రేతా
యోత్సృజామియుష్మభ్యం పతిందదామ్యేతేన పతినాస్వచ్ఛందం చరత తేన శ్రీరు
ద్రః ప్రీయతాం॥" అని యుచ్చరించి యపసవ్యముగ తిలలుగలసిన పుచ్ఛోదకము
బట్టి "అముకప్రేత ఇదంతే వృషవత్సతర్యోః పుచ్ఛోదకము పతిష్ఠతాం॥" అని యి
చ్చియిట్లు పఠించునది - "ధర్మత్వం వృషరూపేణ జగదానందకారక । అష్ట
మూర్తేరధిష్ఠాన మతఃపాహి సనాతన । వృషోహి భగవాన్ ధర్మశ్చతు
ష్పాదః ప్రకీర్తితః । వృణోమితమహం భక్త్యా ప్రేతం స్వర్గం నయత్వసౌ।
అయంహివోమ యాదత్త స్సర్వాసాంపతి రుత్తమః । తుభ్యంచైతా మయా
దత్తాః పత్న్యస్సర్వామనోరమాః । వృషఏషమయాదత్త స్తంతార యతుసర్వ
దా॥" అని - ఆపైని బ్రహ్మకుపూర్ణపాత్రమునాచార్యునికిహిరణ్యముతో గో
మిథునమునిచ్చి విసర్జించి కర్మనీశ్వరుని కర్పించునది ఇట్లువృషోత్సర్గము- అ
టుపైని నవశ్రాద్ధమువలె ధరుడు ధ్రువుడు మొదలగునష్టవసువుల నుద్దేశించియె

సమందుగ్రిగాని యొకనిగాని విప్రునివరించి వసుశ్రాద్ధము పదునొకండుగురికిగా
ని యొకనికిగాని రుద్రగణశ్రాద్ధమును జేసి యాచమించి దేశకాలముల స్మరించి
"కాశ్యపగోత్రస్యాముకప్రేతస్యాస్మత్పితుః ప్రేతత్వనివృత్త్యావస్వాది రూప ప్రా
ప్త్యర్థ మాద్యశ్రాద్ధమేకాదశేహ్న్యేకోద్దిష్టవిధినా కరిష్యే॥" యని యుచ్చ
రించి "ఆద్యశ్రాద్ధే అముకప్రేతస్థానే క్షణః కర్తవ్యః॥" అనియు నట్లు "ప్రాప్నో
తుభవా"ననియు బదునొకండు గురుగానియొకనిగాని విప్రుని నిమంత్రించిగాని ద
ర్భవటువునుంచిగాని "యక్రోధనై శ్శౌచపరై"రిత్యాది మంత్రములతో సవర్ణన
వశ్రాద్ధమును పార్వణ విధిచే జేయునది - అపుడు ద్వారమందు మండలముజే
సి యర్చించి "యముకప్రేత ఏతత్తేపాద్యము పతిష్ఠతాం॥" అని పాద్యమిచ్చి
యాచమించి యుత్తరముఖముగ గూర్చుండబెట్టి "అముకప్రేతాముకగోత్ర ఏష
తేగంధః పుష్పాణి ధూపః దీపః ఆచ్ఛాదనం ఛత్రాలంకారాది ఉపతిష్ఠతాం॥" అ
ని యిచ్చి సంపూర్ణత్వము బలికించి అగ్నౌకరణము లేదని బహుమతము - గృ
హ్యాభాష్యమతమందు మాత్రమున్నది - అపుడు "అముకప్రేతాయస్వాహా"య
ని యొకయాహుతినామద్రవ్యముచే నీవలెను అటుపైనుదకుంభముతో నుపస్కా
రములతో గూడిన యామాన్నము - "అముకప్రేతాయ ఆద్యశ్రాద్ధే ఉపతిష్ఠ
తాం॥" అని యిచ్చునది - వికిరమందు వికల్పము - ఆపైని వేదియందు రేఖ
గీసి ఉచ్ఛిష్టపిండమునకు "ఇదంపిండాసనం అవనేజనంఅయంపిండః ప్రత్య వనేజ
నం"అని యిచ్చి పిండపూజయు సూత్రమునాపైని ప్రోక్షణాదులు చేసి "గోత్రం
నోవర్థతా" మని పలికి యక్షయ్యోదకములిచ్చి దక్షిణనిచ్చి పదు నొకండుగు
రైన యెడ మొదటివానికి ప్రేతాలంకారవాహనాదు లివ్వవలెను - అట్లు వచ
నము - బృహస్పతిస్మృతి - "ప్రేతాలంకారవస్త్రాది పితుర్యద్వాహనాదికం।
సంపూజ్యగంధమాల్యైస్తు శ్రాద్ధభోక్త్రే ప్రదాపయేత్॥" అని-ఆపైని "అభిర
మ్యతాం॥" అని విసర్జించునది - తక్కినది నవశ్రాద్ధమువలెనగును - అనంత
రమున నాద్యమాసికము చేయునది - దానితో సమానతంత్రములైన షోడశ
శ్రాద్ధములైనను జేయునది - ఆద్యాబ్దికముగూడ జేయవలెనని కొందరు అపు
డు పదదానముదేవజానీయమందు గారుడవచనములో జెప్పబడినది - ఎట్లనిన -
ఏకాదశాహము నుపక్రమించి "తదహ్నాదీయతె సర్వం ద్వాదశాహే విశేషతః। ప
దాని సర్వవస్తూని వరిష్ఠాని త్రయోదశ । యోదదాతి మృతస్యేహ జీవన్నప్యా

త్మ హేతవే । సుఖీభూత్వా మహామార్గే వైనతేయసగచ్ఛతి । ఆసనోపా
నహాచ్ఛత్రం ముద్రికాచ కమండలుః । భోజనం భోజనాధారో వస్త్రాణ్యష్ట
విధంపదం । భాజనాసనదానేన ముద్రికా భోజనేనచ । ఆజ్యాయజ్ఞోపవీతేన
పదంసంపూర్ణతాం వ్రజేత్ । మహిషీరథగోదానా త్సుఖీభవతి నిశ్చితం। స
ర్వోపస్కార యుక్తాని పదాన్యత్ర త్రయోదశ । యోదదాతి మృతస్యేహజీవ
స్యప్యాత్మహేతవే । సగచ్ఛతి పరంస్థానం మహాకష్ట వివర్జితః । త్రయోద
శపదానీత్థం ప్రేతాయైకా దశేహని । దాతవ్యాని యథాశక్తి తేనాసౌ ప్రీణి
తోభవేత్ । అన్నంచైవోదకం చైవో పానహౌచ కమండలుః। ఛత్రంవస్త్రం
తథాయష్టిం లోహదండం తథాష్టమం । అగ్నిష్టకాంచదీపంచ తిలాన్ తాం
బూల మేవచ । చందనంపుష్పదానంచో పదానాని చతుర్దశ । యోశ్వం
రథం గజంవాపి బ్రాహ్మణే ప్రతిపాదయేత్ । స్వమహిమ్నాను సారేణ తత
స్సుఖ మవాప్నుయాత్॥" అని - అనగాజీవించియున్నపుడెతనమేలుకొరకునుమృ
తునికొరకును శ్రేష్ఠవస్తువులు అనగా పీట గొడుగుసుంగరముకమండలువు భోజ
నపదార్థము భోజనపాత్ర వస్త్రములు నేయి యజ్ఞోపవీతము గేదెబండి-గోవు
నను నీపదుమూడును వానివాని యుపకరణములతో మృతునకేకాదశ దినమందు
దానముజేసెనేని మార్గములో కష్టములేకుండగప్రేతయుత్తమలోకము నొందు
ననుట మరియు నన్నోదకములు పాదరక్షలుకమండలువు ఛత్రము వస్త్రము చేగ
ర్రలోహదండము దీపపుశమ్మదీపము తిలలు తాంబూలము చందనము పుష్పము
లు వీనిదానములు నుపదానములు పదునాల్గుమరియు రథగజాశ్వాది దానములు
యథాశక్తిగజేసినచో సుఖమగును ఈదానములకుమంత్రములు దానకమలాకర
మందు దెలియునది - వీటిమూలము చింత్యము - ఇక శయ్యాదానము హే
మాద్రిలో భవిష్యవచనము - "తస్మాచ్ఛయ్యాంసమాసాద్య సారదారుమయీం
దృఢాం । దంతపత్రచితాంరమ్యాం హేమపట్టైరలంకృతాం । హంసతూలీ
ప్రతిచ్ఛన్నాం శుభగండోపధానికాం । ప్రచ్ఛాదన పటీయుక్తాం గంధధూపా
ధివాసితాం । తస్యాంసంస్థాపయేద్ధైమం హరింలక్ష్మ్యా సమన్వితం । ఉ
చ్ఛీర్షకేఘృతభృతం కలశంపరికల్పయేత్ । విజ్ఞేయఃపాండవశ్రేష్ఠసనిద్రాకల
శోబుధైః । తాంబూలం కుంకుమక్షోద కర్పూరా గురుచందనం । దీపికో
పానహచ్ఛత్ర చామరాసనభాజనం । పార్శ్వేషుస్థాపయేద్భక్త్యా సప్త ధా

న్యాని చైవహి । శయనస్థస్య భవతి యదన్య దుపకారకం । భృంగారుకనకా ద్యంచ పంచవర్ణ వితానకం॥" అనగా ప్రశస్తమైన పనసటేకు చందనము మొదలగుసారమైన దారువుచే నిర్మింపబడి దంతపుపత్రముల చేతను స్వర్ణాదళముల చేతను నలంకరింపబడి హంసతూలికా తల్పముతోడను మంచితోడులు తలాడలుదుప్పటులుగలిగినశయ్యపై లక్ష్మీనారాయణ రూపముగ బంగారుచేనిర్మించినప్రేతరూపముంచితలయంపిని ఘృతపూర్ణమైన నిద్రామంగళకలశమును పార్శ్వములందుతాంబూల సామగ్రియు కుంకుమచూర్ణము కర్పూరమునగరువు చందనము నుంచినడబ్బీలు దీపము పాదరక్షలు ఛత్రచామరములునాసనముపాత్రలు సప్తధాన్యములుమరియు శయ్యపైనుండువారి కుపయోగించునవి యన్నియు యథాశక్తిగనుంచికూజాలు గిండీలునైదురంగులుగల జూలుచాందినీ మొదలగువానితో దానముచేయునది- అపుడుమంత్రము "యథా నకృష్ణశయనం శూన్యంసాగరజాతయా । శయ్యాతస్యాప్య శూన్యాస్తు తథాజన్మని జన్మని । యస్మాద శూన్యం శయనం కేశవస్య శివస్యచ । శయ్యాతస్యాప్యశూన్యా ఇత్యాది పూర్వవత్॥" అని- "దత్త్వైవంసకలంతస్య ప్రణిపత్యవిసర్జయేత్ । ఏకాదశాహేపితథా విధిరేష ప్రకీర్తితః । విశేషం చాత్రరాజేంద్ర కథ్యమానం నిశామయ । తేనోపభుక్తంయత్కించిద్వస్త్రవాహన భాజనం । యద్యదిష్టం చతస్యాసీత్తత్సర్వంపరికల్పయేత్ । తమేవ పురుషం హైమం తస్యాంసంస్థాపయేత్తదా । పూజయిత్వాప్రదాతవ్యా మృతశయ్యా యథోదితా॥" అనగానిట్లు శయ్యాదానము జీవించి యున్నపుడుదా నిచ్చిబ్రాహ్మణుని పంపించవలెను ఇట్లు శయ్యాదానము మృతినొందినవానికై యేకాదశదినమందు నీవిధిచొప్పుననే చేయునది- అపుడువిశేషమికనేమనిన వానిచేభుక్తమైనవియును వానికిష్టమైనవియునగు వస్త్రవాహన భాజనాదులుగూడనుంచి స్వర్ణమయమైన ప్రేతప్రతిమనుంచి బ్రాహ్మణుబూజించి దానముజేయునది - మరియు పాద్మ వచనము "మృతకాంతే ద్వితీయేహ్నిశయ్యాం దద్యాత్సలక్షణాం । కాంచనం పురుషంతద్వత్ఫలవస్త్రసమన్వితం । సంపూజ్య ద్విజ దాంపత్యం నానాభరణ భూషితం । ఉపవేశ్యతు శయ్యాయాం మధుపర్కం తతోవదేత్ । రజతస్యతు పాత్రేణ దధిదుగ్ధసమన్వితం । అస్థిలాలాటికంగృహ్య సూక్ష్మంకృత్వాతు పాయసం । భోజయేద్ద్విజదాంపత్యం విధిరేషసనాతనః । ఏషఏవ విధిదృష్టః పార్వతిమై ర్ద్విజోత్త

మైః॥" అనియనగా నాశౌచాంతమందు రెండవదినమున శుభలక్షణమైన శయ్యాపై కాంచనప్రతిమనుంచి ఫలవస్త్రములతోఁగూడ ద్విజదంపతుల నానాభరణములచే నలంకరించి శయ్యాపైనుంచి మధుపర్కమిచ్చి మృతునిలలాటాస్థి చూర్ణముగలపి నపాయసము రజతపాత్రలోనుంచి దంపతులచే దినిపించవలెను ఇదిపార్వతీయులైన బ్రాహ్మణోత్తములచే నిర్ణయింపబడిన ప్రాచీనమైన విధియనుట- శయ్యాదాన ప్రతిగ్రహమందు దోషమచ్చుటనే చెప్ప బడినది - "గృహీతాయాంతు తస్యాంవై పునస్సంస్కార మర్హతి॥" అనగాశయ్యాదానము బట్టినవానికిబునరుపనయనము గావలెననుట- ఇకమృతునికిఫలము - భవిష్యమందున్నది - "స్వర్గే పురందరపురే సూర్యపుత్రాలయే తథా । సుఖం వసత్య సౌజంతు శ్శయ్యాదానప్రభావతః । ఆభూతసంప్లవంయావ త్తిష్ఠత్యాతంకవర్జితః"॥ అని యనగా శయ్యాదానమహిమవలన మృతుడు స్వర్గమందునుసూర్యలోకమందును ప్రళయపర్యంతమునడ్డులేకుండ సుఖముగనివసించి యుండుననుట - ఇట్లుశయ్యాదానము- క్రియానిబంధమందుస్మృత్యంతరము- "సూతకేమృతకే చైవద్వితీయం మృతకం యది । పిండదానంప్రకుర్వీత వృషోత్సర్గంతథైవచ। నహన్యాత్సూతకం కర్మ ద్వాదశైకాదశాదికం॥" జాతాశౌచ మృతాశౌచములలో మరియొకమృతాశౌచమువచ్చినయెడ పిండదానమువృషోత్సర్గము మొదలగునవియథావిధిగఁజేయవచ్చును సూతకమైనచో నేకాదశద్వాదశాహాది కర్మను ప్రతిబంధింపనేలేదు- "ఇకనుదకుంభశ్రాద్ధము హేమాద్రిలో స్మృతి సముచ్చయమందు "ఏకాదశాహాత్ప్రభృతి ఘటస్తోయాన్నసంయుతః । దినేదినేప్రదాతవ్యో యావత్సం వత్సరంసుతైః॥" అనగా పదునొకండవదినముమొదలుగ నుదకుంభముతోఁగూడినయన్నముప్రతిదినమున సంవత్సరపర్యంతము నొకవిప్రునికిశ్రాద్ధము చేయవలెననుట- మదనరత్నమందు గౌతమవచనము- "అదైవం పార్వణశ్రాద్ధే సోదకుంభమధర్మకం । కుర్యాత్ప్రత్యాబ్దికాచ్ఛ్రాద్ధా త్సంకల్ప విధినాన్వహం॥" అనగా ప్రత్యాబ్దికపర్యంతము పార్వణశ్రాద్ధ ధర్మములన్నియు నక్కరలేకుండగ దైవహీనముగ సంకల్పవిధిచే నుదకుంభశ్రాద్ధము ప్రతిదినమున జేయునది - ఇక్కడపిండమువికల్పితము- "అహరహరన్నమస్మైబ్రాహ్మణాయోదకుంభంచ దద్యాత్పిండమప్యేకేనిగృహ్ణంతి" యనిహేమాద్రిలోపారస్కరవచనము తక్కినవిశేషమునిర్ణయసింధువున దెలియునది - దేవజానీయ మందు గారుడ వచనము "ప్రత్యహందీ

పకోదేయోమార్గేతు విషమేనరైః । యావత్సంవత్సరం వాపి ప్రేతస్యసుఖలిప్సయా । కుర్యాద్వ్యాప్యే సుఖంపిత్ర్యే మద్భిస్సంకల్ప్య సుస్థితం॥” అనగా సంవత్సర పర్యంతము ప్రతిదినమును విషమమార్గమందు ప్రేతకుసుఖమునకు సంకల్పించిదక్షిణాభిముఖముగ దీపదానముచేయునది- ఇకమాసికములు- అవిసపిండనమునకు మున్నెచేయునది-“శ్రాద్ధానిషోడశా దత్వానైవ కుర్యాత్సపిండనం”అనిలౌగాక్షిస్మృతియున్నది- అనగా షోడశశ్రాద్ధములు చేయకసపిండీకరణముచేయగూడదు-సపిండీ కరణమైన పైనవితిరుగ జేయవలెను-“యస్య సంవత్సరాదర్వాక్సపిండీకరణంకృతం । మాసికంచోదకుంభంచ దేయంతస్యాపివత్సరం॥” అని యచ్చటనే యున్నది అనగాసంవత్సరములో సపిండీకరణమైనచోదిరుగ మాసికము లుదకుంభశ్రాద్ధమునువత్సర పర్యంతము జేయునది-మరియు గాలవవచనము- “సపిండీకరణాదర్వాగపకృష్య కృతాన్యపి । పునరప్య పకృష్యంతె వృద్ధ్యుత్తరనిషేధనాత్॥” అనియనగా సపిండీకరణములోగా నపకర్షించి మాసికములు చేసినను అనగావృద్ధిశ్రాద్ధముపైని నిషేధింపబడినందున నట్లుచేసినను దిరుగ నపకర్షించి చేయబడవలెననియర్థము- విశేషమేమనిన సపిండనమునకు మున్నేకోద్దిష్ట విధిచేతను నటుపైని పార్వణవిధిచేతను జేయునది- అనిమొదలుగ నిర్ణయ సింధువున దెలియునది- అవియేవనిన కాత్యాయన వచనము-“ద్వాదశప్రతిమాస్యాని ఆద్యషాణ్మాసికేతథా । సపిండీకరణంచైవ ఇత్యేతచ్ఛ్రాద్ధషోడశం । త్రిపక్షీ కాబ్దికేచేతిశ్రాద్ధాన్యేతాని షోడశేతి జాతూకర్ణ్యపాఠః॥” అనగా పండ్రెండు మాసికములు ఆద్యషాణ్మాసికములును సపిండీకరణమునివి పదారు శ్రాద్ధములు త్రైపక్షికాబ్దికములని జాతూకర్ణ్యపాఠము- ఆద్యమనగా నూనమాసికము షాణ్మాసికమనగనూనషష్ఠము ఆబ్దికమనగ నూనాబ్దికము- కాబట్టి-“అముకదా సప్రేతత్వ నివృత్త్యాపితృలోక ప్రాప్త్యర్థమాద్యమాసిక ద్వితీయత్రైపక్షిక తృతీయచతుర్థపంచమషష్ఠఊనషష్ఠ సప్తమ నవమ దశమ ఏకాదశద్వాదశ ఊనాబ్దికాని శ్రాద్ధానిస్వకాలకర్తవ్యాని సపిండీ కరణాధికార సిద్ధ్యర్థంఏకాదశె ద్వాదశేవాహ్ని అపకృష్యకరిష్యే” - యనియుచ్చరించి “ఆద్యమాసికేఅయం తెక్షణఉపతిష్ఠతాం” అని మొదలుగపదార్గురు విప్రులనుగాని దర్భవటువులగాని నిమంత్రించి “ఆద్యమాసికె ఇదంతె పాద్య”మనిమొదలుగ సర్వము నవశ్రాద్ధవిధిగాజేసిపదారు భోజనసామగ్రులను పిండములనీవలెను- ఇక సపిండనము - అందుభవిష్యవచనము- “ద్వాద

శేహని షణ్మాసే త్రిపక్షే వా త్రిమాసి వా । ఏకాదశేథపూర్ణే బ్దే మంగలస్యాప్యు పస్థితే" అనగా సపిండనము పండ్రెండవదినమందైనను నారవమాసమందైనను మూడవపక్షమందైనను మూడవమాసమందైనను పదునొకండవమాసముననైనను వత్సరాంతముననైనను మంగళకార్యమనగా వివాహోపనయనాదులుప్రాప్తించునపుడునుసపిండనము జేయవలయు నని - విష్ణుస్మృతి - "మాసికార్థం వద్వాదశాహంకృత్వాత్రయోదశేహ్నికుర్యాత్ । మంత్రవర్జంహిశూద్రాణాం ద్వాదశేహనికీర్తితం" అనగా మాసికముల సగమువలె ద్వాదశాహశ్రాద్ధము జేసి త్రయోదశదినమందుజేయునది శూద్రులకుమంత్రహీనముగ ద్వాదశదినమందుజేయునది- అనిచెప్పుటదర్శశ్రాద్ధాదులుచేయుశూద్రునకని యపరార్కమందును కల్పతరువునందు నున్నది - ఆశౌచానంతరమందు ద్వాదశ దినములందు ద్వాదశమాసికములజేసి ద్వాదశమందుసపిండనము - అధికమాసమైనచో త్రయోదశమందనియర్థము - తక్కినవిస్తరము నిర్ణయసింధువునందు దెలియునది- ఇకప్రయోగము - దేశకాలములస్మరించి "కాశ్యపగోత్రస్యాస్మత్పితు రముకదాసస్య ప్రేతత్వనివృత్త్యావస్వాది పితృలోకప్రాప్త్యర్థ మేకోద్దిష్ట పార్వణోభయాత్మకం సపిండీకరణశ్రాద్ధంకరిష్యే" యని యుచ్చరించి "అస్మత్పితురముకప్రేతస్య స్థానేక్షణంకృత్వాభవద్భిః ప్రసాదః కరణీయః" అనియొక విప్రునినటుపైని సవ్యముచే "కామకాలసంజ్ఞిక విశ్వేదేవస్థానేక్షణ" మనియిద్దరు విప్రులను లేదా దేవనిమంత్రణమైన పైని నపసవ్యముగ ప్రేతనిమంత్రణము- ఇట్లు "నస్మత్పితుఃపితామహస్యఅముకదాసస్యరుద్రరూపస్యస్థానే" యనిమొదలుగనట్లు "అస్మత్పితుఃప్రపితామహస్యస్థానే" యని మొదలుగ నిమంత్రించునది- ఇట్లాగుఱువిప్రులుగానిదర్భవటువులుగాని నిమంత్రింపబడునది- "అకోర్ధనైశ్చాచపద్రై" అనునది యంతటతుల్యమే- ప్రేతస్థానమందు నవశ్రాద్ధమందువలె పిత్రాదులందు పార్వణమందువలె జేయునది - ఆపైని పరదినమందు సంకల్పించి క్షణమునిచ్చి దేవార్థమై చతురశ్రమండలమనగానలుపలకలుగను వానికి దక్షిణముగ ప్రేతకైవతుర్లలముగగాని ముక్కోణముగగాని మండలముజేసి క్రమముగ బాద్యమిచ్చి "కామకాల సంజ్ఞికా విశ్వేదేవాస్సమాధ్వం ప్రేతసమాధ్వంప్రేతస్య పితృపితామహ ప్రపితామహాస్సమాధ్వం" అనియాసనములపైగూర్చుండబెట్టి నీవీయనెడు బంధముజేసి "ఉపక్రాంతంశ్రాద్ధకర్మకరిష్యే" యనగా "కురుష్వ" యనివారుపలికిన పైని "కామకాలసంజ్ఞి

కానాం విశ్వేషాం దేవానామిదమాసనం - సుఖాసనం - అత్రాస్యతాం- ధర్మోసి- దైవేక్షణః క్రియతాం- తథా - ప్రాప్నువాని" అని చేసియిట్లు ద్వితీయ దైవవిప్రునికి ని జేసి యటుపైని రెండర్ఘ్యపాత్రములు సంపన్నముల జేసి యిట్లు పలికించి "కామ కాలసంజ్ఞికాన్ విశ్వాన్ దేవాన్ భవత్స్వావాహయిష్యే-" అని- "ఆవాహయ" యన్నపైని "కామకాలేభ్యో నమః- ఆగచ్ఛంతు మహాభాగా విశ్వేదేవా మహాబలాః॥" అనియావాహించి "కామకాలసంజ్ఞికా విశ్వేదేవా ఇదం వోర్ఘ్యం" అని యిద్దరకునిచ్చి యర్ఘ్యపాత్రను బోరగిలించి - గంధపుష్ప ధూపదీపములు నాచ్ఛాదనమునిచ్చి సంపూర్ణతను జెప్పించి యపసవ్యముచే "అస్మత్పితుః కాశ్యపగోత్రస్యాముకదాసస్య ఇదమాసన ముపతిష్ఠతాం స్వాసనం ప్రాప్నువానియని మొదలుగ జేసి పితుః పిత్రాదులకు పార్వణశ్రాద్ధమందు వలెనాసనములు నాలుగర్ఘ్యపాత్రలు అందు మొదలిటి దానియందు నాల్గు పవిత్రములు తక్కిన మూడిటియందు మూడునుంచియటుపైని "కాశ్యపగోత్ర అముకప్రేత ఏష తేర్ఘ్య ఉపతిష్ఠతాం" అనియిచ్చి అద్యయని మొదలుగ "కాశ్యపగోత్రస్యాముక ప్రేతస్యార్ఘ్యం తత్పితృపితామహ ప్రపితామహార్ఘ్యైస్సంయోజయిష్యే" అని "సంయోజయ" అనినపైని నొకపవిత్రము పితృపాత్రమందుంచి "కాశ్యపగోత్రాముక ప్రేతస్వపిత్రాముకదాసేనసహ సంసృజ్య స్వసాయుజ్యం గచ్ఛ" యనితదర్ఘ్యమందుగలపనిట్లుతని "పితామహేన రుద్ర రూపేణ" యని ద్వితీయునితోగూడను "ప్రపితామహేనాదిత్యరూపేణ" యని తృతీయునితో గూడనుగలపి "ఏషవోనుగతః ప్రేతః పితరస్సం దదామి వః । శుభంభవతు శేషాణాం జాయంతాంచిరజీవినః॥" అనిస్పృశింప వలెను సంసర్గమైనపైని ప్రేతకర్ఘ్యమని మదనపాలుడు ఆపైని ప్రేతయొక్క పిత్రాదులకు పార్వణశ్రాద్ధమందు వలెనర్ఘ్యమిచ్చి పాత్రనుబోరగిలించి గంధపుష్పధూపదీపాచ్ఛాదనాలంకారములను ప్రేతకు నతని పిత్రాదులకునిచ్చి పూర్ణతను బలికించి "ప్రేతాయయమాయచ ఇయమాహుతి రుపతిష్ఠతాం" అని పాణిహోమము జేసిగాని తత్పిత్రాదుల కగ్నౌకరణము జేసి దైవమందు ప్రేతకును దత్పిత్రాదులకునామాన్నములువడ్డించియిచ్చియుచ్ఛిష్టపిండమువికిరమునిచ్చి గృహసిద్ధాన్నముచేగాని పాయసముచేగాని సత్తుపిండిచేగాని ప్రేతకు దత్పిత్రాదులకును బిండములిచ్చి అద్యేత్యాదికముచ్చరించి "కాశ్యపగోత్రస్యాముక దాస ప్రేతస్య ప్రేతత్వవిముక్త్యావసాది పితృలోకప్రాప్త్యర్థం తత్పిండంతత్పితృ పితామహ ప్రపితామ

హానాం కాశ్యప గోత్రాణాంమముకదాసానాంవసురుద్రాదిత్య స్వరూపాణాం పిండైస్సహసంయోజయిష్యే"అనిపలికి సంయోజయ అనినపైని ప్రేతపిండమును మూడువిధముల భాగించియొక భాగముమధువును గ్రహించి "కాశ్యప గోత్రాముక ప్రేత త్వత్పిండంత్వత్పిత్రాముక గోత్రేణాముకదాసేనవసురూపేణ సంయునజ్మి- ఏష తేపిండః తస్మైతేస్వధానమః" అనియిచ్చియిట్లు "ద్వితీయంభాగం త్వత్పితామహేనరుద్రరూపేణయనియు"తృతీయంభాగం ప్రపితామహేనాదిత్యరూపేణ"యనియుగలిపియిచ్చియాపైని"ఏషవోనుగతః ప్రేత" యనుమీద జెప్పినదిపఠించి ప్రత్యవనేజనపిండ పూజాదికముజేసి దక్షిణనిచ్చి దశదానములువైతరణీదానములుచేసి శేషసమాప్తిజేయవలెను- అటుపైనిపాథేయ శ్రాద్ధముజేసి వర్షాంతపర్యంతమునుదకుంభశ్రాద్ధములును-స్వస్వకాలములందుమాసికములును చేయునది- ఇట్లుకమలాకరభట్టునిచే రచింపబడినశూద్రధర్మతత్వమందు నౌర్ధ్వదైహికప్రయోగముముగిసెను——ఇకశూద్ర ధర్మములు-అందునుపనయనముగాకమున్ను ద్విజులునుశూద్రసమానులు- అట్లుమనువచనము "శూద్రేణహి సమస్తావ ద్యావద్వేహేనయుజ్యతే॥"అనగాదేహమాత్రముతో సంబంధించి కర్మకర్తృత్వమునొందకున్నంతవరకును శూద్రసముడనుట-ఇట్లుసామ్యమును గర్మానధికారము చేతనేకాని స్నానపంచయజ్ఞాదులు ద్విజునకులేవు- ఏమనిన ప్రాగుపనయనాత్కామచారవాదభక్షాః"అని గౌతమవచనము అయినను శ్రాద్ధముజేయునపుడు మంత్రాదియుక్తముగనే చేయవలెను - అట్లు మనువచనము "నాభివ్యాహారయేద్బ్రహ్మస్వధానినయనాదృతే" యని - అనగా దండ్రిమొదలగువారికిశ్రాద్ధముజేయునపుడు తప్ప దక్కినకాలమందు వేదము ననుపనీతుడు పఠింపగూడదనుట- పాద్మములోసృష్టిఖండమందును - "అమావాస్యాష్టకాకృష్ణపక్షపంచదశీషుచ । ఏతచ్చానుపనీతోపి కుర్యాత్సర్వేషుపర్వసు । శ్రాద్ధంసాధారణంనామ సర్వకామఫలప్రదం । భార్యావిరహితోప్యేతత్ప్రవాసస్థోపినిత్యశః । శూద్రోప్యమంత్రవత్కుర్యాదనేనవిధినాబుధః" అనియున్నది అనగా నమావాస్యయు నష్టకయు కృష్ణపక్షాష్టమి పూర్ణిమయు మొదలగు సర్వపర్వములందు ననుపనీతుడు నీశ్రాద్ధము చేయునది- ఇది సర్వకామముల నిచ్చును నందరకుసాధారణమైనది దీనిప్రవాసమందున్నవాడును విధురుడును జేయవచ్చును శూద్రుడునుమంత్రహీనముగజేయవచ్చుననుట - ఇట్లు తీర్థమందువిశేషమునిర్ణయసింధువునందు

శ్రాద్ధాధికారములో దెలియునది - ఇట్లు ద్విజస్త్రీలును శూద్రతుల్యులు "తా
సామపియావదుక్తమాశీ ర్బ్రహ్మచర్యమతుల్యత్వాత్" అను షష్ఠాధ్యాయము
లో పూర్వమీమాంసాన్యాయముచే గర్మాధికారము వారికినిలేదు - అయిన
ను నగ్నిసాధ్యమైన శ్రౌతస్మార్తకర్మలందధికారము వారికినిగలదు "స్వర్గ
కామోయజేత"యనుశ్రుతియందలి యుద్దేశ్యమునొందిన పుంస్త్వము షష్ఠాధ్యా
యములో జెప్పిన న్యాయముచేతనే యవివక్షితము - "పాణిగ్రహణాద్ధిసహ
త్వంకర్మసు తథాపుణ్యఫలేషుచ" అని యాపస్తంబ వచనముగలదు అనగా వి
వాహసంస్కారమునుండి గదా కర్మలందు పుణ్యఫలములందును స్త్రీలు తోడ
గుటయని - మరియు సూతసంహితయందును"ద్విజస్త్రీణామపి శ్రౌతజ్ఞానా
భ్యాసేఽధికారితా।వదంతికేచిద్విద్వాంసస్త్రీణాంశూద్రసమానతాం" అని అ
నగా ద్విజస్త్రీలకును శ్రౌతకర్మజ్ఞానాభ్యాసమం దధికారమున్నది కొందరు
విద్వాంసులు స్త్రీలకు శూద్రతుల్యతను జెప్పుదురు అట్లు "స్త్రీశూద్రాశ్చ స
ధర్మాణః" అని స్మృతియుం గలదు - మరియు స్త్రీలకు సంస్కారములు
ను శూద్రునికి వలె మంత్రహీనముగనె కావలెను - అట్లు మనువచనము -
"అమంత్రికాతు కార్యేయం స్త్రీణామావృదశేషతః॥" అని - కాబట్టి "అధి
కారీ భవేచ్ఛూద్రః పూర్తధర్మేణ వైదికే॥" అనియు "బహిర్వేది చయద్దా
నంతత్పూర్తక మువాహృతం" అనియు అనగాశూద్రుడు వేదమంత్రసాధ్యమగు
కర్మలందధికారి కాడుగాని పూర్తధర్మ మందధికారి యగును పూర్తమన
గాయజ్ఞాదులు తప్పదక్కిన వ్రతాదులందుదానము పూర్తమనబడునని జాతూ
కర్ణ్యవ్యాసవచనము లున్నందునశూద్రునికివలె తులాదిషోడశమహాదానములం
దును దేవాలయజలాశయోత్సర్గాదులందును స్త్రీలకధికారముగలదు - దానిఫల
వాక్యములందలి పుంస్త్వము షష్ఠాధ్యాయన్యాయముచే నవివక్షితము- కనుక
సభర్తృక స్త్రీలకు భర్తనుమతిచే ప్రత్యేకముగ నధికారము- ఏమనిన నది
యగ్నిసాధ్యముగాదు విధవలకైనను స్వాతంత్ర్యమున్నందుననధికారము - ఇది
యు విజ్ఞానేశ్వరీయమందు వ్యవహారాధ్యాయమందు సవిస్తరముగ నిరూపింప
బడినది - కనుకనేతులాదిదానములలో "పుమాన్ప్రద్యుమ్నవత్స్యాన్నారీస్యా
త్పార్వతీసమా" అనిస్త్రీలకును ఫలశ్రవణమున్నది - అట్లయినచో శూద్రులతో
సమానధర్మములున్నందున స్త్రీలకును పంచయజ్ఞాదులు చేయుటప్రసంగించు

ననిన - వినుము - "పంచయజ్ఞవిధానంతు గృహీనిత్యం నహాపయేత్" అని శంఖాదిస్మృతియనగా గృహస్థుడగు పురుషుడు పంచయజ్ఞవిధిని నిత్యమును చేయక తప్పదనియున్నది యజేతయని మొదలగు విధివాక్యములందు గర్తకేకత్వము పుంస్త్వము వివక్షింప బడినది కనుక స్త్రీకి వానియాచరణమందు ప్రసక్తి లేదు - నిత్యకర్మవిషయము శ్రుతిలేదుగదా అట్లున్నయెడనచ్చటపుంస్త్వము వివక్షింపకస్త్రీలకధికారము సిద్ధించును కనుక స్త్రీలకు నిత్యములు కానందున నవిచేయకున్నను ప్రత్యవాయములేదు మరేమనిన వచనమున్నయెడ నిత్యమందు నధికారముండవచ్చును ఎట్లనిన మదనరత్నమందు స్కాందవచనము - "ప్రత్యహంతర్పణం కార్యంభర్తుః కుశతిలోదకైః॥" అనిఅనగా పుత్రహీనురాలగుస్త్రీ భర్తకు నిత్యముకుశ తిలోదకములచే తర్పణము చేయునదియనుట - ఇట్లునిత్యనైమిత్తికకామ్యశ్రాద్ధములందునధికారముగలదు - "భార్యాపిండంపతిర్దద్యాద్భర్త్రేభార్యాతథైవచ" అని శంఖవచనము - మరియును "అపుత్రాశయనం భర్తుః పాలయంతీ వ్రతేస్థితా । పత్న్యేవదద్యాత్తత్పిండం కృత్స్నమంశం లభేతచ॥" అనగా పుత్రహీనురాలగు భార్యభర్తయొక్క శయ్యను పరిపాలింపుచు పాతివ్రత్యమందుండి యతనికి శ్రాద్ధము దానేచేయుచు నతనిధనము దానే వినియోగించునది యని వృద్ధమనువచనమున్నది - ఇది సవిస్తరముగనిర్ణయసింధువునందు జెప్పబడినది - ఇకవిష్ణుశివపూజాదికమునకు ఫలశ్రవణమున్నందున స్త్రీలకుదానియం దధికారముగలదు - ఇట్లువ్రతాదు లందునుగలదు- కనుక శూద్రతుల్యత్వమున్నను పంచయజ్ఞాధికారములేదు మరి యేమనిన భోజనకాలమందు నొకయన్నకబలము ఘృతముతో నగ్నియందు వేయవలెను - అట్లు పృథ్వీచంద్రోదయమందు గోబిల వచనము - "యస్యతేషామగ్రతోన్నం సిద్ధ్యేత్సవహ్నౌకృత్వా అశ్నీయాత్" అనియున్నది - విస్తరభయమున నింతతోనిది ముగింపబడును-

ఇక స్త్రీధర్మములు - అందుమనువచనము- "ఉత్పాదన మపత్యస్య జాతస్య పరిపాలనం । ప్రత్యహం లోకయాత్రాచ ప్రత్యక్షం స్త్రీనిబంధనం । అపత్యం ధర్మకార్యాణి శుశ్రూషారతి రుత్తమా । దారాధీనా స్తథాస్వర్గః పితౄణామాత్మనశ్చహ । తస్మాద్యత్నేనరక్ష్యాస్తాభర్తవ్యా మనురబ్రవీత్"॥ అని యనగా సంతతిగనుటయు గన్నసంతతిని సంరక్షించుటయుప్రతిదినమునలోకయాత్ర

యనగ దనసజాతీయులతో పాటుగ సదాచారము నడుపుటయు ననునివిస్త్రీసంప్రదాయములు ప్రత్యక్ష సిద్ధములు మరియు పురుషునకు వంశము ధర్మాచరణము సేవయునుత్తమరసానుభవము పితృదేవతలకు దనకు నంతమున స్వర్గమునననునివి భార్యాధీనములు గనుక ప్రయత్నముచే భార్యల బురుషులు సంరక్షించి భరింపవలెనని మనుశాసనము-ఎట్లనిన- "అస్వతంత్రాస్స్త్రియః కార్యాః పురుషైస్స్వైర్దివానిశం । విషయేషుచ సజ్జంత్యః సంస్థాప్యాహ్యాత్మనోవశే । పితా రక్షతి కౌమారే భర్తారక్షతియౌవనే । పుత్రాస్తుస్థావిరేభావేనస్వాతంత్ర్యం క్వచిత్స్త్రియాః। సూక్ష్మేభ్యోపి ప్రమాదేభ్యస్స్త్రియోరక్ష్యా విశేషతః। ద్వయోర్హి కులయోశ్శోకమావహేయు రరక్షితాః । కాలేదాతా పితా వాచ్యోవాచ్యశ్చానుపయన్పతిః। మృతేభర్తరిపుత్రస్తు వాచ్యోమాతు రరక్షితా" అనగా స్త్రీలను పురుషులు సర్వదా స్వాతంత్ర్య హీనురాళ్లగానుంచవలెను-ఎట్లనిన వారిముద్దు ముచ్చటలు జరుపుచు స్త్రీలను తమ యాజ్ఞకు నడుగు దాటనివారిగా నుంచవలెను - అట్లుబాల్యావస్థయందు దండ్రియు యౌవనమందు భర్తయు వార్ధకమందు పుత్రులును స్త్రీకి రక్షకులు గనుక స్త్రీకెపుడును స్వేచ్ఛ చొప్పున నడుచుటకూడదు - అనగా నాటలు పరిహాసములు మొదలగుసూక్ష్మవ్యసనములనుండియు దప్పించి యదవుగా నుంచవలెను అట్లుసంరక్షింపనియెడ నత్తింటికి పుట్టింటికి గూడహాని దెత్తురుకాలమందు వివాహము చేయనిచోతండ్రిదోషియగును క్రమముగా సంరక్షించి భరింపనిచో భర్తదోషియగును భర్తమృతి నొందెనేని దల్లిని రక్షింపని పుత్రుడు దోషియగును - కల్పతరువు నందు పైఠీనసివచనము - "అప్రమత్తారక్షతతంతుమేనం మాపరక్షేత్రేపరబీజానివాప్సుభార్యాంరక్షత కౌమారేబిభ్యతః పరరేతసః స్త్రియోగృహదేవతాస్తాసాంనవ్రతం నశౌచం నోపవాసః పతిశుశ్రూషయాగచ్ఛంతి పరమాంగతిం॥" అనగాజాగరూకులైదమ సంతతి రూపమైన తంతువును సంరక్షించుకొనవలెనుగాని పరునిభూమిలో నుదకమందు పరబీజముల జల్లినట్లుపేక్షింప గూడదు గనుక పరబీజభయమునుండి యౌవనమందు భార్యను రక్షించుకొనునది లేనియెడ వంశసంకరమగును - స్త్రీలు గృహదేవతలు వారికి శుద్ధియక్కరలేదు వ్రత మక్కరలేదు ఉపవాసము నక్కరలేదు పతియాజ్ఞచే మెలగిన మాత్రముచే స్వర్గము నొందుదు రనుట - అట్లు బ్రాహ్మమందును - "అమీమాంస్యాని శౌచాని స్త్రీ

షు బాలాతురేషుచ॥" అనగా స్త్రీలకు బాలురకు రోగులకును శుద్ధియథా
విధిగా నక్కర లేదనుట - భారతమందును - "పానం దుర్జన సంసర్గః ప
త్యాచవిరహోఽటనం । స్వాపోన్య గేహేవాసశ్చ స్త్రీణాం వైదూషణాని
షట్॥ నైతారూపం పరీక్షంతే నాసాంవయసిసంస్థితిః । సరూపంవాకురూపంవా
పుమానిత్యే వభుంజతే । శయ్యాసన మలంకారం కామంక్రోధ మనార్జవం ।
ద్రోహభావం కుకార్యంచ స్త్రీభ్యోమను రకల్పయత్ । నాస్తి స్త్రీణాంక్రియా
మంత్రైరితి ధర్మోవ్యవస్థితః । నిరింద్రియాహ్యా మంత్రాశ్చ స్త్రియోనిత్యమి
తిస్థితిః । నకశ్చిద్యోషితశ్శక్తః ప్రసహ్యాపరిరక్షితుం । అర్థస్య సంగ్రహే
చైనవ్యయేచైనాం నియోజయేత్ । గ్రామ్యధర్మేచ పత్న్యాంచ పరిగ్రాహ
స్య రక్షణే॥" అనగా మద్యపానము దుర్జన సంగము భర్తను విడిచి యుండు
ట యొంటిగ దిరుగుట పరగృహమందు నిద్రించుట యచ్చట నివసించుటయు నీ
యారును స్త్రీకినింద్యములు - స్త్రీలురూపము నెంచరు యౌవనము నపేక్షించ
రుమరేమనిన సురూపుడైనను లేదా కురూపుడైనను పురుషుడైనయెడ చాలును-అ
నుభవించెదరు - ఏమనిన శయ్యయు నాసనము నలంకరించుకొను వస్తువులును
కామము క్రోధము వంకరచేష్టయు ద్రోహబుద్ధియు పాపాచరణము- నివి స్త్రీల
కసాధారణముగ మనువు సృజించెను- ఇకస్త్రీలకు మంత్రసహితముగ నేకర్మ
యులేదు ఏమనిన స్త్రీలు దుర్బలమైన యింద్రియములు గలవారు గనుకనిత్యము
మంత్రధారణమున కయోగ్యలని సిద్ధము - అట్టిస్త్రీలనెవ్వడును బలాత్కారము
గ రక్షింపలేడు- గనుక ధనముయొక్క రక్షణమందును కర్చుపెట్టడమందును ర
తియందును భృత్యుల పాలించుటయందును నియోగించి యవకాశము లేకుండగ
జేయవలెను - మనువచనము "బాలయావాయువత్యావా వృద్ధయావాపియోషి
తా । నస్వాతంత్ర్యేణ కర్తవ్యం కించిత్కార్యం గృహేష్వపి । పిత్రా భ
ర్త్రాసుతేనాపి నేచ్ఛేద్విరహ మాత్మనః । ఏషాంహి విరహేణస్త్రీ గర్హి
తాస్యాత్కులద్వయే॥" అనగా బాల్యయౌవనవార్ధకావస్థలలో నెప్పుడును
స్త్రీస్వతంత్రముగ గృహకార్యమైనను జేయగూడదు మరియు తండ్రిగాని భర్త
గాని సుతుడుగాని తనకునొకడు సంరక్షకుడుండవలెనుగాని వారినివిడిచి తాను
స్వతంత్రముగా నుండగూడదు - అట్లున్నచో నత్తింటను పుట్టింటను నిందితురా
లగును- విష్ణువచనము-"భర్తరిప్రోషితే నప్రతికర్మ క్రియా పరగృహేషు నాభి

గమనం ద్వారదేశ గవాక్షేష్వ నవస్థానం॥" అనగా భర్త ప్రయాణము వెళ్లినపుడు స్త్రీయలంకరించు కొనగూడదు పరగృహమునకు వెళ్లగూడదు వీధిద్వారమందు గవాక్షములందును నిల్చియుండగూడదు - యాజ్ఞవల్క్యవచనము-"రక్షేత్కన్యాం పితావిన్నాం పతిఃపుత్రాస్తు వార్ధకే । అభావేజ్ఞాతయస్తేషాం న స్వాతంత్ర్యంక్వచి త్స్త్రియాః । భర్తృభ్రాతృ పితృజ్ఞాతి శ్వశ్రూశ్వ శురదేవరైః । బంధుభిశ్చస్త్రియః పూజ్యాభూషణాచ్ఛాదనాశనైః । సంయతోపస్కారదక్షాహృష్టావ్యయ పరాఙ్ముఖీ । కుర్యాచ్ఛ్వశురయోః పాదవందనం భర్తృ తత్పరా।స్త్రీభి భర్తృవచఃకార్యమేష ధర్మస్సనాతనః । ఆశుద్ధేస్సంప్రతీక్ష్యోహి మహాపాతక దూషితః । క్రీడాంశరీర సంస్కారం సమాజోత్సవదర్శనం । హాస్యం పరగృహేయానం త్యజేత్ప్రోషిత భర్తృకా॥" అనియనగా కన్యావస్థలో దండ్రియు వివాహమైన పైనిపతియు వార్ధకమందు పుత్రులును వారులేనిచో జ్ఞాతులు సంరక్షించునది గనుకస్త్రీకి స్వాతంత్ర్య మెపుడును లేదు భర్తయు సోదరులు తండ్రియు జ్ఞాతులు న త్తమామలు మరుదులు మొదలగు వారందరు భూషణాచ్ఛాదన భోజనములిచ్చి స్త్రీనిమన్నించునది - ఆమెయు నియతురాలై గృహరక్షణమందు నేర్పునొంది కచ్చు చేయక య త్తమామలయదపులోనుండి భర్తకు వశురాలైయుండునది భర్త్రాజ్ఞలో నుండుటమె స్త్రీకిముఖ్య ధర్మము- ఒకవేళభర్త బ్రహ్మహత్యాదులచేబహిష్కృతుడై ననునతనిశుద్ధి పర్యంతము న త్తింటకని పెట్టియుండునది - భర్త ప్రయాణము వెళ్లినపుడలంకారము నాటలు సమాజోత్సవముల జూచుటయు పరిహాసములు పర గృహమునొందుట మొదలగునవి విడువవలెననుట- బృహస్పతి వచనము "ప్రసాధనం నృత్యగీతే సమాజోత్సవ దర్శనం । మాంసమద్యాభిభోగంచ నకుర్యాత్ప్రోషితే ప్రభౌ॥" అనగా నలంకరించుకొనుట నృత్యగీత సేవయు సమాజోత్సవముల జూచుట మాంస మద్యము లనుభవించుటయు భర్త ప్రయాణము వెళ్లినపుడు స్త్రీకిగూడవు - శంఖలిఖిత స్మృతులు "ప్రోషితేభర్తరి ప్రేంఖా తాండవ విహారచిత్ర దర్శన వాహనోద్యాన మానవికృతశయనోత్కృష్ట పానభోజన కంచుకక్రీడాగంధ మాల్యాలంకార దంతధావనాం జనాదర్శ ప్రసాధనాదీనామ నారంభః॥" అనగా భర్త దూరమందున్నపుడు స్త్రీకుయ్యాల లూగుట నాట్య విహారము చిత్రదర్శనము వాహనము లెక్కుట యుద్యానవిహారము నలుకపుష్ప

శయ్యాదులు మంచిపాన భోజనములు బంతులాట గంధమాల్యాదు లలంకరించు కొనుట దంతధావనము కాటుక యద్దముజూచుట కేశసంస్కారము మొదలగు వాని విడువవలెను- కల్పతరువునందె భారతవచనము-"ఎతాశ్శ్రియస్స్త్రియో నామ సత్కార్యా భూతి మిచ్ఛతా । లాలితా నిగృహీతాచ స్త్రీశ్రీర్భవతి భారత॥" అనగా స్త్రీలు ప్రత్యక్షమైన సంపత్తులు గనుక శ్రేయస్సును గోరువాడు వారిని మన్నింప వలెను అట్లుమన్నించి సంరక్షించినచో స్త్రీశ్రీదేవియగునో భరతవంశ్యుడా - అట్లుమనువచనము "యత్రనార్యస్తుపూజ్యంతె రమంతేతత్ర దేవతాః । యత్రైతాస్తు నపూజ్యంతె సర్వాస్తత్రా ఫలాః క్రియాః । శోచంతి జామయోయత్ర వినశ్యత్యాశుతత్కులం । నశోచంతితు యత్రైతావర్ధతె తద్ధిసర్వదా । తస్మాదెతా స్సమభ్యర్చ్యా భూషణాచ్ఛాదనాశనైః॥" అనగానే గృహమందు స్త్రీలుసమ్మానింప బడుదురో యచ్చట సర్వదేవతలు ప్రసాదమొందుదురు అట్లుగానిచో నచ్చటజేయు సర్వకర్మలువిఫలము లగును-మరియును కోడండ్రు నాడుపడుచులు మొదలగువారు సమ్మానములేక శోకించి రేని నాకులము శీఘ్రముగనశించును అట్లుకానిచో వృద్ధినొందుననుట - కనుక - భూషణాచ్ఛాదన భోజనములచే వారిమన్నించునది - కల్పతరువునందు దక్షవచనము - "జలౌకెవచసర్వా స్త్రీభూషణాచ్ఛాదనాశనైః । సుభృతాపి కృతా నిత్యం పురుషంహ్యాప కర్షతి । జలౌకారక్తమాదత్తె కేవలం సాతపస్వినీ। ఇతరాతు ధనంవిత్తం మాంసం వీర్యంబలంసుఖం । సాశంకా బాలభావేతుయౌవనేభిముఖీభవేత్ ।తృణవన్మన్యతేనారీవృద్ధభావేస్వకంపతిం। అనపత్యాభవేత్పశ్చాద్వ్యధావ్యాధిరుపేక్షితః॥" అనగా భూషణవస్త్రభోజనాదులచేబోషింపబడినను స్త్రీయెవ్వతైనను పురుషుని నిత్యము జెలగవలెపీడించునుఅయ్యాయో జెలగచేయ నేరక యొకరక్తమునే త్రాగును స్త్రీయైనచో ధనము జ్ఞానము మాంసము వీర్యము బలము సుఖము నన్నిటిని నపహరించును బాల్యమందు జంకు గల్గినను యౌవనమం దెదిరించును- వార్ధకమందు తృణముగా నెంచును-ఇట్లుపేక్షించినవ్యాధివలె నపత్యహీనురాలై బాధించుననుట - మనువచనము"విధాయవృత్తింభార్యాయాః ప్రవసేత్కార్యవాన్నరః । అవృత్తికర్శితాహిస్త్రీ ప్రదుష్యేత్స్థితి మత్యపి॥" అనగా భర్తకార్యవశముచే ప్రవాసము వెళ్లునపుడు భార్యకు జీవనార్థమై ద్రవ్యమిచ్చి వెళ్లవలెను లేనిచో మర్యాదగలదైన నొకవేళ జీవనో

పాయములేక కృశించి శీల భంగమునొంది పోవును - యాజ్ఞవల్క్యః "సత్యామన్యాం సవర్ణాయాం ధర్మకార్యం నకారయేత్ । సధర్మాసు విధా ధర్మ్యే జ్యేష్ఠయా న వినేతరా॥" అనగా సవర్ణస్త్రీ భార్యయై యుండగనన్య వర్ణస్త్రీతో ధర్మకార్యము నడుపగూడదు - ఒకవేళసజాతీయ భార్యలనేక లున్నయెడ జ్యేష్ఠపత్ని వినాజేసి యితరస్త్రీతో ధర్మకార్యము నడుపగూడదు - ఛందోగ పరిశిష్టమందును "అగ్నిశిష్టాదిశుశ్రూషాం బహుభార్యస్సవర్ణయా। కారయేత్తద్బహుత్వంచేజ్జ్యేష్ఠయా గర్హితా నచేత్ । యావాస్యాద్వీర సూరా సా మాజ్ఞాసంపాది నీచయా। దక్షా ప్రియంవదా శుద్ధా తామత్రవినియోజయేత్॥" అనగానగ్నిసేవయుశిష్టసేవయు మొదలగుధర్మకార్యములు బహు వర్ణభార్యలున్నయెడసవర్ణభార్యతోడనే జేయవలెనుసవర్ణభార్యలలో వీరులగనియాజ్ఞలో మెలగుచు ప్రియవాదినియై శుద్ధురాలగు జ్యేష్ఠభార్యతోడనేచేయవలెననుట-కల్పతరువునందుదక్షవచనము "ధర్మపత్నీసమాఖ్యాతా నిర్దోషా యదిసా భవేత్। దోషే సతినదోషస్స్యాదన్యా కార్యా గుణాన్వితా॥" అనగా స్త్రీదోషహీనురాలైనచో ధర్మపత్ని యనబడును దుష్టురాలైనచో గుణవతియగు మరియొకతెను వివాహమాడవచ్చును దోషములేదు - మనువచనము "సంవత్సర ముదీక్షేత ద్విషంతీం యోషితంపతిః । ఊర్ధ్వం సంవత్సరాదన్యాం కృత్వా తాంతునసంవసేత్ । అతిక్రామేత్ప్రమత్తం వామత్తం రోగార్తమేవవా। సాత్రీన్మాసాత్పరిత్యాజ్యా విభూషణ పరిచ్ఛదా । ఉన్మత్తంపతితంక్లీబమబీజం పాపరోగిణం । నచద్విషంత్యాస్త్యాగోస్తి నచదాయప్రవర్తనం॥" అనగా దనపై ద్వేషించుభార్యను పతి సంవత్సరపర్యంతము ప్రతీక్షించవలెను అటుపైని మరియొకతెను వివాహమై దానివిడువవలెను - పతిప్రమాదమనగ వెర్రెత్తియున్నపుడు మదించియున్నపుడు రోగార్తుడై యున్నపుడును స్త్రీయతిక్రమించెనేని దాని మూడుమాసములలోగానె విడువవలెను - దానిభూషణాచ్ఛాదనములు దానికిచ్చి వేయవలెను-ఉన్మత్తాద్యవస్థలలో ద్వేషింపక పతిసేవజేసెనేని దాని విడువగూడదు- దాయమునివ్వ నక్కరలేదనుట - మనుకాత్యాయన వచనము - "విశీలః కామవృత్తో వాగుణైర్వాపరివర్జితః । ఉపచర్యస్త్రియాభర్తా సతతం దేవవత్పతిః। నాస్తిస్త్రీణాంపృథగ్యజ్ఞోన వ్రతంనాప్యుపోషణం । పతింసంసేవతే యాతు తేన స్వర్గేమహీయతే। పత్యౌజీవతి యానారీ ఉపోష్య వ్రతచారిణీ । ఆయుష్యం

హరతే భర్తుర్నరకంచైవగచ్ఛతి॥" అనగా పతిశీలములేనివాడైనను స్వేచ్ఛా సంచారియైనను గుణవర్జితుడైనను స్త్రీ వానిదేవునివలె సేవింపవలెను- స్త్రీలకు వేరుగ యజ్ఞము వ్రతమునుపవాసమును లేవు-పతిశుశ్రూషచేతనే స్వర్గము గల్గును- పతిజీవించి యుండగ భార్య యుపవాస వ్రతములు చేసెనేని భర్త యాయుష్యము హరించును నరకముగూడ నొందును - కల్ప తరువునందు హారీత వచనము- "నప్రోషితేఽలం కుర్యాన్న వేణీం ముంచేత॥" అనగా భర్తవిదేశమందున్నపుడు స్త్రీయలంకరించు కొనగూడదు కొప్పు దువ్వను గూడదు- మదనరత్నమందు స్కాంద వచనము " ప్రసుప్తంచ సుఖాసీనం రమమాణం యదృచ్ఛయా । ఆతురేష్వపి కాలేషు పతింనోత్థాపయేత్క్వచిత్ । రజోవతీత్రిరాత్రంతు స్వముఖంనైవ దర్శయేత్ । స్వవాక్యంశ్రావయేన్నాపి యావత్స్నాతా నశుధ్యతి । సుస్నాతాభర్తృవదన మీక్షేన్నాన్యస్య కస్యచిత్ । అథవామనసిధ్యాత్వా పతింభానుం విలోకయేత్ । హారిద్రాం కుంకుమంచైవ సిందూరం కజ్జలంతథా । కూర్పాసకంచతాంబూలం మంగల్యాభరణంశుభం। కేశసంస్కారకబరీకరకర్ణవిభూషణం । భర్తురాయుష్యమిచ్ఛంతీ దూరయేన్నక్వచిత్సతీ । నచదుర్భగయానార్యా సఖిత్వం కురుతేతుసా । భర్తుర్విద్వేషిణీం నారీం నసంభాషేత కర్హిచిత్ । నైకాకినీక్వచిద్భూయా న్ననగ్నాస్నాతివైక్వచిత్ । నోలూఖలేనముసలె నవర్ధిన్యాం దృషద్యపి । నయంత్రికేనదేహల్యాం మధ్నినోపవిశేత్క్వచిత్ । ఉక్తాప్రత్యుత్తరందద్యా ద్యానారీక్రోధతత్పరా । సాశునీజాయతె గ్రామె సృగాలీ నిర్జనేవనే । అపవాదో నవక్తవ్యః కలహం దూరతస్త్యజేత్। గురూణాం సన్నిధౌచాపినోచ్చైర్బ్రూయాన్నవాహసేత్ । తాడితా తాడితుం యేచ్ఛే త్సావ్యాఘ్రీ ద్వీపదంశికా । భర్తారం యాసముత్సృజ్య మృష్టమశ్నాతికేవలం । గ్రామేసా సూకరీవాస్యాద్గర్దభీ వాశ్వవిడ్భుజా॥" అనగా నిద్రించునపుడు సుఖముగాగూర్చుండినపుడు స్వేచ్ఛగా నాడుచున్నపుడును తాను పీడనొందినప్పటికిని పతిని లేపగూడదు - రజస్వలయైన మూడురాత్రులను దనముఖముజూపగూడదు తనమాటనైన వినుపింపగూడదు స్నానముజేసి శుద్ధురాలై భర్తముఖమునే చూడ వలెను- సంభవింపనిచో భర్తనుధ్యానించి సూర్యునిజూడవలెను - పసపుకుంకుమ సిందూరముకాటుక రైక తాంబూలము మంగళసూత్రము కొప్పుదువ్వుకొనుట చే

తుల చెవులభూషణములు నివి భర్తాయుష్యము గోరెనేని నెప్పుడునువిడువ
గూడదు - దుష్టస్త్రీలతో గురూపులతో స్నేహముగూడదు భర్తనుద్వేషించు
స్త్రీతో మాటలాడనేగూడదు ఎపుడు నొంటిగనుండగూడదు దిగంబరమైస్నాన
ము సేయగూడదు . రోలు-రోకలి-సన్నెకల్లు-తిరగలి-గడప-కవ్వము-వీనిపైనెపు
డు గూర్చుండగూడదు - పతియొకమాటాడినచో గోపముచే బ్రత్యుత్తర మిచ్చె
నేని గ్రామములో కుక్కయైపుట్టును లేదావనమందు నక్కయైపుట్టును-ఒకరిపై
నిందలాడగూడదు కలహము చేయగూడదు పెద్దల సన్నిధిని బిగ్గనగా బలుకకూ
డదు నవ్వకూడదు - పతిగొట్టిన దిరుగగొట్టనిచ్ఛగించునది వ్యాఘ్రియైపుట్టును
భర్తను వినాగా మృష్టాన్నము భుజించెనేని నది పందియైగాని గాడిదె
యైగాని పుట్టి కుక్కపురీషము దినును - కల్పతరువునందు యమవచనము-"ఋ
తుస్నాతాతు యానారీ భర్తారం నోపసర్పతి । తాంగ్రామమధ్యే విఖ్యాయ
భ్రూణఘ్నీంతు వివాసయేత్॥" అనగా ఋతుస్నానముజేసి భర్తను గలియ
కున్నచో నాస్త్రీని భ్రూణహత్యజేసినదానిగా చాటివెళ్లగొట్టవలెను - బౌధా
యనవచనము "అశుశ్రూషా కరీంవంధ్యాం బంధకీం పరిహింసకీం । త్యజంతి
పురుషాః ప్రాజ్ఞా స్సద్యస్త్వప్రియవాదినీం । అప్రజాం దశమేవర్షే స్త్రీప్ర
జాంద్వాదశేతథా । మృతప్రజాంపంచదశే సద్యస్త్వప్రియవాదినీం॥" అనగా
పతిసేవచేయనిదాని గొడ్డురాలిని రంకులాడిని ఘాతుకురాలిని నెదిరించుదానిని
ప్రాజ్ఞులు విడుతురు గర్భాధానము మొదలు పదివత్సరములపైని సంతానము
గననిచో విడుతురు - స్త్రీసంతతియే గల్గునెడ పండ్రెండువత్సరములపైని విడు
తురు మృతినొందు స్వభావముగల శిశువులనేగన్నయెడ బదునైదువత్సరములపై
విడుతురు భర్తకు ప్రతికూలముగ నడచునేని నప్పుడె విడుతురనుట - వసిష్ఠ
వచనము "వ్యావాయెతిర్థగమనె ధర్మేభ్యశ్చ నివర్తతే॥" అనగా స్త్రీవ్యభి
చరించెనేని సంభోగమునకును ధర్మాచరణమునకును తప్పిపోవుననుట- హారీత
స్మృతి "ధనధాన్యక్షయకరీం స్త్రియంసద్యోవిసర్జయేత్ ॥" అనగా ధనధా
న్యాది సంపదలునశింపజేయునిభార్యరాలినప్పుడె వర్జింపవలెననుట-నారదవ
చనము "వ్యభిచారేస్త్రియామౌండ్య మధశ్శయనమేవచ । కదన్నంచకువాసశ్చ
కర్మచావస్కరోద్గతం॥" అనగా స్త్రీవ్యభిచరించెనేని క్షౌరమునధశ్శయనము
యింపుచు కైదులోనుంచి గంజిబోయించుచు మలినవస్త్రమిచ్చి పెంటలెత్తిం

చవలెననుట - శంఖవచనము "నానుక్త్వాగృహాన్నిర్గచ్ఛేన్నానుత్తరీయానత్వరి తంవ్రజేన్న పరపురుషంసంభాషేత ననాభింసందర్శయే దాగుల్ఫాద్వాసః పరిదధ్యాన్నస్తనౌవివృతౌకుర్యాన్నహసేదపావృతంనభర్తారం తద్బంధూన్ వా ద్విష్యాన్నగణికాధూర్తాదిభిస్సహైకత్ర తిష్ఠేత్॥" అనగా భర్త్రాదులయాజ్ఞలేకయిలువెడలగూడదు ఆజ్ఞపై వెడలినను పై బట్టగప్పుకొనకకూడదు పరుగెత్తగూడదు పరపురుషునితో మాటలాడగూడదు నాభిప్రదేశము జూపగూడదుమడమలవరకు చీరెగట్టవలెను స్తనప్రదేశముపోల్చబడగూడదు నోరుమూసుకొనక నవ్వగూడదు భర్తనునతని బంధులను ద్వేషింపగూడదు వేశ్యలు ధూర్తస్త్రీలు మొదలగువారి సహవాసముచేయగూడదు స్కాందవచనము "యాప్రియం ప్రీణమేత్ప్రితా త్రిలోకీప్రీణితాతయా । భుక్తేభుక్తే తథాపత్యౌ తస్మింస్తిష్ఠతి తిష్ఠతి । నిద్రితేచ వినిద్రాతి ప్రథమం పరిబుధ్యతి । అనలంకృతమాత్మానం పత్యుర్నోదర్శయేత్క్వచిత్ । కార్యార్థంప్రోషితేపత్యౌ సర్వమండన వర్జితా । నచతన్నామగృహ్ణీయాత్తస్యాపుణ్యా వివృద్ధయె । ఆక్రుష్టాపినచాక్రోశేత్తాడితాపిప్రసీదతి । ఏవంకురుకృతంస్వామి న్మన్యతామితివక్తిచ । ఆహూతాగృహకార్యాణి త్యక్త్వాగచ్ఛతి సత్వరం । పూజోపకరణం సర్వముప్ససం శోధయేత్స్వయం । నియమోదకవహ్నీశ్చ యత్రపుష్పాదికంచయత్ । సేవేతభర్తురుచ్ఛిష్టమిష్ట మన్నంఫలాదికం । మహాప్రసాద ఇత్యుక్త్వా పతి దత్తంప్రతీచ్ఛతి" అనగాతానుసంతుష్టురాలై భర్తనుసంతోషింప జేసెనేని త్రిలోకములకు సంతుష్టియగును పతిభుజించినపైని భుజింపవలెను అతడు నిల్చియున్నపుడు తానునునిలువ బడియుండవలెను అతడునిద్రించిన పైని నిద్రింపవలెను అతనికంటె ముందు మేల్కొనవలెను తానలంకరించుకొనక యతనియెదుట బడగూడదు కార్యవశమున ప్రవాసమువెళ్లెనేని అలంకారము విడువవలెనుఅతనిపేరునెప్పుడును చ్చరింప గూడదు అట్లైనచో నతనికి పాపము వచ్చును భర్తదన్నుగ సిరినను దానుగోపింప గూడదు కొట్టినను ప్రసన్నురాలై యుండవలెను ఓస్వామీ యిట్లుచేయవలెను ఇట్లుచేసితినితాముచిత్తగించి యాలోచింపుడని పలుకవలెను తన్నుబిలచినపుడు జేయుగృహకార్యమువిడిచి పరుగెత్తవలెనుపూజా సాధనములైన పుష్పగంధాదులుంచు పాత్రలన్నియు నిత్యము స్వయముగాగడుగవలెను భర్తభుజించినపైని శేషము భక్ష్యఫలాదులు భుజింపవలెను భర్తయిచ్చునదిమహా

ప్రసాదము గ్రహింపవలెను-కల్పతరువునందు ఋశ్యశృంగ వచనము "గృహమే ధాభవేన్నిత్యం భూషణానిచ పూజయేత్ । గృహకార్య పరా నిత్యం పూజ యేన్మార్జయేద్గృహం । నిత్యంస్నాన కృతావేణీం పూజయేత్పుష్ప వాససా। పూర్వమేవర హాగచ్ఛే ద్యావన్నాన్యః ప్రబుధ్యతే । దేవతారాధనం కుర్యా ద్ధూపపుష్పబలింహరేత్॥" అనగా గృహస్థురాలగు స్త్రీ నిత్యము భూషణములు పూజింపవలెను గృహకార్యమందాసక్తితో నిత్యమును గృహముదుడిపించి యలి కించి ముగ్గులచేనలంకరించి స్నానముజేసిన కొప్పును పుష్పమాలికలచే నలంక రించుకొని యితరులు మేల్కొనకమున్నెలోనింటిలో ప్రవేశించిధూపముపుష్ప బలిమొదలగువానిచే దేవతారాధనము జేయవలెను - వేలానుత్సవమందు శంఖ లిఖితులవచనము - "గంధమాల్యాభరణాని వికృతాని వాసాంసి బిభృయాన్నప రపురుషమభిభాషె తాన్యత్రవణిక్ప్రవ్రజితవృద్ధేభ్యః॥" అనగా నిత్యము గంధ మాల్యాభరణములు రంగుదారీచీరలును ధరింపవలెను వణిక్కులనగా బేహారు లు సన్యాసులు వృద్ధులు తప్పదక్కిన పరపురుషులతో మాడలాడగూడదు- హారీ తవచనము- "స్నాత్వాశుక్లేవాససీపరిధాయ దేవాగారంప్రవిశ్య నమస్కృత్వా న్నాద్యభిఘార్య తత్రహుతే దేవేభ్యఉద్వాహాగ్నౌ దేవపత్నీభ్యాంహుత్వాబలిం హరేత్ - కృతేదేవాతిథ్యేయథాస్వం గృహాణ స్తర్పయిత్వా శేషంపత్నీగుప్తేభు క్త్వాభాండాని నిర్ణేజ్యప్రక్షాళ్యబహిరుత్తరపూర్వస్యాం దిశి వాస్తుపతిభూతప తయెరుద్రాయనమ ఇతి నినీయైవంసాయం కృతాది యథార్థసంవిష్టేషునమో భువనపతయెరుద్రాయభస్మసదె భస్మనారక్షాంకరోమీతి భస్మనాద్వార మపి ధాయస్వామిసుతాదీనాత్మానంచాలయేత్॥" అనగా మడిబట్టలు కట్టుకొని దేవ గృహముప్రవేశించి నమస్కరించియన్నాదుల నభిఘరించి వివాహాగ్నిలోభర్తదే వతలకిచ్చినపైని దేవపత్నులకుద్రేల్చి బలిహరణముచేయవలెను ఇట్లు దేవారాధ నమైనపైని గృహస్థులదృప్తినొందించి శేషమును గుప్తస్థలమందు పత్నిభుజించి పాకపాత్రలుతోమికడిగి వెలపలనీశానదిక్కున "వాస్తుపతిభూతపతయెరుద్రాయ నమః॥" యని యాజలమువిడిచి యిట్లుసాయంపాకాదికమునైన పైని యథా పూర్వముగనుంచినపాత్రలకు "నమోభువనపతయె రుద్రాయభస్మసదె భస్మనార క్షాంకరోమి॥"యని భస్మచే ద్వారముగప్పి స్వామియు సుతులు మొదలగువారికి దనకును భస్మరక్షను జేయునది - మరియును - "ఆనమ్యభర్తృపాదౌసం విశే

న్నోపవిష్టాస్థిత ఆసీతనోచ్చైనర్ విత ర్కస్థానేనావీక్షణమీక్షేత్ పరిమృజ్యసం వాహయిత్వోపాసీతవ్యజనేనోష్ణె వర్షఘర్మాంభోస్యగాత్రేభ్యః పరి మృజ్యాత్ గ్రామాంతరాగతంభారాక్రాంతంశయనముద్యచ్ఛేద్ధృష్టమనా అర్ఘ్యే నాచరే మేత్ తథాపరశయనాసనవస్త్రాభరణాని మనసాపినాధ్యవస్యేత్ తద్వైక పాత్యాం మద్యమాంసోచ్ఛిష్ట నిర్మాల్యం చాన్యత్రగురుభర్తృసుతేభ్యః॥" అని అనగా భర్తపాదములకు నమస్కరించి కూర్చుండవలెను భర్తనిలువబడి యున్నపుడు గూడదు భర్తయాసనమునకంటె నున్నతాసనమునగూడదుభర్త శంకించుస్థానమున దొంగిచూడగూడదు - తుడిచి పాదములు పట్టుచు సమీపమునసుండవలె చెమ్మట గల్గునపుడు వీవనచే విసరి సేవింపవలెను గ్రామాంతరమునుండి వచ్చునపుడు భారము దెచ్చునపుడు నెదురేగి సంతోషముతో నర్ఘ్యాదులచేనుపచరింపవలెను అట్లు పరులశయనము నాసనము వస్త్రభూషణాదులను మనసుచేనైన స్పృశింపగూడదు అట్లుగురువును భర్తయు సుతులును వీరుతప్ప దక్కినవారి భుక్తశేష మగు మద్యమాంస నిర్మాల్యముల గ్రహింపగూడదు-స్కాందవచనము - "తీర్థస్నానార్థినీ నారీ పతిపాదోదకం పిబేత్ । శంకరాదపి విష్ణోర్వాపతిరేకోధిక స్త్రియాః॥" అనగా స్త్రీ తాను పుణ్యతీర్థ స్నానముగోరెనేని భర్తయొక్క పాదోదకము ద్రాగవలెను దానిచే నది సిద్ధించును ఏమని న స్త్రీకి భర్త హరిహరులకంటె నధికుడు - పరశురామ ప్రతాపమందు రత్నావళియందును స్కాందవచనము- ప్రాతఃకాలేతు యానారీదద్యాదర్ఘ్యం వివస్వతే । సప్తజన్మానివైధవ్యం సానారీనైవపశ్యతి । కృత్వాతు మండలం బాహ్యే సూర్యంతత్రాక్షతాదిభిః । పూజయేత్సతతం యావైతస్యాస్తుష్యంతి దేవతాః । ప్రాతఃకాలేతు యానారీ శుచిర్భూత్వా సమాహితా। పూజయేద్ద్వారదేశంతు సర్వాన్ కామాన్ సమశ్నుతే । నదదాతి యదానారీ జ్యేష్ఠాయై ప్రత్యహంబలిం । భోజ్యాచ్చైవయథాశక్తి సాప్రేత్య నరకంవ్రజేత్ । అవశ్యమేవనారీభిర్జ్యేష్ఠాయా బలికర్మణా। ప్రీణనం ప్రత్యహంకార్యంపుత్రపౌత్రధనేప్సుభిః॥" అనియనగా స్త్రీ ప్రత్యహము ప్రాతఃకాలమున సూర్యునికర్ఘ్యమిచ్చెనేని సప్తజన్మముల పర్యంతము వైధవ్యము నొందదు కనుక నిరాచ్ఛాదన ప్రదేశమందుసూర్యునావాహించియక్షతాదులచే నిత్యము పూజించెనేని సర్వదేవతలు ప్రసాదింతురు - మరియును ప్రాతఃకాలమందు శుద్ధురాలై ప్రతిదినము

జ్యేష్ఠాదేవికి బలిగా ద్వారదేశము ముగ్గులచే పుష్పములచే బూజించెనేని సర్వ
మనోరథములు సిద్ధించును అట్లుచేయకున్నను యథాశక్తిగభోజనము పెట్ట కు
న్నను నంతమున నరకమనుభవించును - కాబట్టి పుత్రపౌత్ర ధనాదులను గోరు
స్త్రీలు జ్యేష్ఠాదేవీపూజను నిత్యము జేయునది - కల్పతరువునందు భారత వచ
నము - "యద్దైవభర్తార్జానీ యాన్మంత్రమూల పరాం స్త్రియం। ఉద్విజేత
తద్దైవాస్యాః సర్పాద్వేశ్మగతాదివ॥" అనగా భార్యమంత్రములు నోషధులుసం
పాదించు శీలము గలదియైనచో భర్తగృహమందు బ్రవేశించిన సర్పమువలెదా
నిజూచి భయపడ వలెననుట - కల్పతరువులో భూమికి విష్ణుడు చెప్పినలక్ష్మీవా
క్యము - "నారీషునిత్యం శుచిభూతికాసు స్వభర్తృభక్తప్రియవాదినీషు। అ
ముక్తహస్తాసుసుతాన్వితాసు సుగుప్తభాండాసు బలిప్రియాసు।సుమృష్టవేశ్మాసు
జితేంద్రియాసు కలివ్యపేతాసు విలోలుపాసు। ధర్మవ్యపేక్షాసు దయాన్వితా
సుస్థితా సదాహం జగతాం విధాత్రీ॥" అనగా నిత్యము శౌచాచార తత్పరలు
ను భర్తకు బ్రియముగ భక్తితో బలుకువారును సొమ్ముపాడుచేయని వారును
పుత్రసంపత్తిగల వారును గృహోపకరణముల యథార్హముగ రక్షించు వారు
ను పూజోపహారములుచేయువారును గృహము నిర్మలముగ నుంచువారునునై
యింద్రియ జయము గలిగి కలహము వర్జించి వ్యసనములు విడిచి ధర్మమునం
దె యాసక్తినొంది భూతదయగలస్త్రీలయందు నిత్యము లోకమాతనగునే నుం
దునని - వ్యాసవచనము-"ద్వారోపవేశనం నిత్యం గవాక్షేణ నిరీక్షణం। అస
త్ప్రలాపోహాస్యంచ దూషణం కులయోషితాం॥" అనగానిత్యము వీధిద్వారము
న నిల్చియుండుట గవాక్షములలోనుండి చూచుట అయోగ్యవచనములు పలుకుట
పరిహాసములాడుటయు నిపికుల స్త్రీలకు నింద్యములనుట- భారతమందు గలియు
గధర్మములు-"అట్టశూలాజనపదాశ్శివశూలాశ్చతుష్పథాః। ప్రమదాః కేశశూలి
న్యోభవిష్యంతికలౌయుగే" దీనికర్థము పరశురామ గ్రంథమందున్నది"అట్టమన్నం
శివోవేదశ్శూలం విక్రయ ఏవచ । కేశశ్చభగమిత్యాహుర్వేద తత్వార్థదర్శి
నః॥" అని అనగా కలియుగమందు శౌచాచార హీనముగ నన్నము విక్రయింతు
రు బ్రాహ్మణులు వేదము విక్రయింతురు స్త్రీలు జాతిభేద మక్కరలేక తమదే
హములను విక్రయింతురనుట - మనువచనము - "భర్తాదైవంగురుర్భర్తాధ
ర్మతీర్థవ్రతానిచ । తస్మాత్సర్వం పరిత్యజ్య పతిమేకం సమర్చయేత్ ॥ భు

ర్జైకృ-భుక్తేపతౌయాతు స్వాసీనా చాపివాసితే। వినిద్రితే వినిద్రాతి సాస్త్రీజ్ఞే
యా పతివ్రతా॥" అనగాపతి భుజించినపైని భుజించుటయు నతడు గూచుండి
న యనంతరమున గూచుండుటయు నతడు నిద్రించిన వెనుక నిద్రించుటయు ని
విపతివ్రతకు లక్షణము లనుట - అంగిరో వచనము "ఆర్తార్తే ముదితే హృష్టా
ప్రోషితే మలినాకృశా। మృతేమ్రియేత యానారీ సాస్త్రీజ్ఞేయాపతివ్రతా" అ
నగా భర్త దుఃఖించునపుడు దుఃఖించుటయు నతడు సంతోషించు నపుడు దా
నును సంతోషించుటయు ప్రయాణము వెళ్లినపుడు మలినాంగియై కృశించుటయు
నతడు మృతినొందిన దానును మృతినొందుటయు నివి పతివ్రతకు ధర్మము లను
ట - ఇకరజస్వలకు గర్భిణికి ధర్మములు సహగమనాను గమనవిధులును నిర్ణ
యసింధువునందు దెలియునది—— ఇకవిధవా ధర్మములు - మదనరత్న పారి
జాతములందు స్కాందవచనము - "పత్యౌమృతేపి యాయోషిద్వైధవ్యంపరిపా
లయేత్ । సాపునః ప్రాప్యభర్తారం స్వర్గలోకం సమశ్నుతే । విధవా కబ
రీబంధో భర్తృబంధాయ జాయతే । శిరసోవపనం తస్మాత్కార్యం విధవ
యాసదా । ఏకాహారస్సదాకార్యో నోద్వితీయః కదాచన । త్రిరాత్రం పం
చరాత్రంవా పక్షవ్రతమథాపివా । మాసోపవాసం వా కుర్యాచ్చాంద్రాయణ
మథాపివా । కృచ్ఛ్రంపరాకం వాకుర్యాత్తప్తకృచ్ఛ్రమథాపివా । యవాన్నే
నఫలాహారైః శాకాహారైః పయోవ్రతైః । ప్రాణయాత్రాం ప్రకుర్వీత యా
వత్ప్రాణస్స్వయంవ్రజేత్ । పర్యంక శాయినీనారీ విధవాపాతయేత్పతిం । త
స్మాద్భూశయనంకార్యం పతిసౌఖ్య సమీహయా।నైవాంగోద్వర్తనంకార్యంస్త్రి
యావిధవయాక్వచిత్।గంధద్రవ్యస్యసంయోగోనైవకార్యస్స్వయంపునః।తర్పణం
ప్రత్యహంకార్యం భర్తుః కుశతిలోదకైః । తత్పితుశ్చాపి కర్తవ్యం నామ
గోత్రాది పూర్వకం । విష్ణోస్తు పూజనం కార్యం పతిబుద్ధ్యా నచాన్యథా ।
పతిమేవ సదా ధ్యాయే ద్విష్ణురూప ధరంపరం । యద్యదిష్టతమంలోకే య
ద్యత్పూర్వ సమీహితం । తత్తద్గుణవతేదేయం పతిప్రీణన కామ్యయా । వై
శాఖే కార్తికేమాఘే విశేష నియమం చరేత్ । స్నానందానం తీర్థయా
త్రాంవిష్ణోర్నామగ్రహంముహుః । వైశాఖే జలకుంభాశ్చ కార్తికేఘృతదీపకాః।
మాఘేతిలధనోత్సర్గాస్స్వర్గలోకేవిశిష్యతే।ప్రపాకార్యాచవైశాఖే దేవే దేయా
గలంతికా । ఉపానద్వ్యజనంఛత్రం సూక్ష్మవాసాంసిచందనం।దేయాని ద్విజము

ఖ్యేభ్యః పతిర్మే ప్రియతామితి । ఏవంవిధైశ్చవిధవా వివిధైర్నియమైర్వ్రతైః ।
వైశాఖాన్ కార్తికాన్ మాఘానేవమేవాతివాహయేత్ ।నాధిరోహేదనడ్వాహం
ప్రాణైఃకంఠగతైరపి।కంచుకంనపరిదధ్యాద్వాసోనవికృతం వసేత్।ఏవంధర్మస
మాయుక్తావిధవాపి పతివ్రతా । పతిలోకమవాప్నోతి నభవేత్క్వాపి దుఃఖినీ”
అనగా స్త్రీయొకవేళ పతితోసహగమనాను గమనములు చేయనశక్తయైనయెడ
వైధవ్యమును పరిపాలించవలెను-అట్లైనచో నంతమందు పతితో స్వర్గలో
కమనుభవించును - అదియెట్లనిన - విధవస్త్రీకొప్పుముడిచినయెడ భర్తకుబం
ధమగుకనుక క్షౌరముజేయించు కొనవలెను - నిత్యమునొంటిపూట భోజనము-
త్రిరాత్రముగాని పంచరాత్రముగాని పక్షవ్రతముగగాని మాసోపవాసవ్రతము
గగాని యుపవసింపుచుండవలెను లేదా చాంద్రాయణము కృచ్ఛ్రము పరాకకృ
చ్ఛ్రముతప్తకృచ్ఛ్రముమొదలుగ జేయవలెను - లేదా యవాన్నము ఫలాహారము
లు శాకాహారములు పయోవ్రతములు వీనిచే యావజ్జీవము ప్రాణయాత్ర నడుప
వలెను - మంచముపై బండుకొనగూడదు అట్లైనచో బతికి నధోగతియగును క
నుక భూమియందేశయనింపవలెను అభ్యంగస్నానముగూడదు సుగంధద్రవ్యము
లు భోగింపగూడదు - పుత్రుడులేనిచో ప్రతిదినమును కుశతిలోదకములచే భ
ర్తకును నతని పిత్రాదులకును నిత్యము తర్పణముజేయునది - పతిబుద్ధితో వి
ష్ణుని పూజింపవలెను ఇతరబుద్ధిచే గూడదు ఎల్లపుడు పతినెవిష్ణునిగా ధ్యానింప
వలెను మంచిమంచివస్తువులు దెప్పించి పతికి బ్రీతిగా బ్రాహ్మణులకు దానముచే
యునది - వైశాఖమందు కార్తికమందు మాఘమందును మాసోక్తవిశేష ని
యమము లాచరింపవలెను అవియేవనిన స్నానము దానము తీర్థయాత్రయు వి
ష్ణునామస్మరణము మొదలగునవి మరియు వైశాఖమందు జలకుంభదానములు కా
ర్తికమందు నేతిదీపదానములు మాఘమందు తిలధనదానములుచేసినచో స్వర్గ
మందు బూజింపబడును - వైశాఖమందు చలివెందరలుంచుట రుద్రాభిషేకము
నకు ధారాపాత్రలు గట్టించుటపాదరక్షలు వీవనలు గొడుగులు సన్నపు బట్టలు
చందనమును బతికిబ్రీతిగా బ్రాహ్మణోత్తముల కిచ్చుటయు జేయవలెను - ఇట్లు
నానావిధనియమములతో ప్రతివైశాఖకార్తికమాఘముల వెళ్లింపుచునుండ వలె
ను- ఎడ్లుపూన్చిన బండిపై నెక్కగూడదు రైకయురంగుచీరెయు నెప్పుడు ధరిం
పగూడదు - ఇట్లుధర్మాచరణము జేయువిధవయు బతివ్రతయే గనుక పతిలో

కమునొంది యెపుడు నట్టిదుఃఖముననుభవింపదు - శ్రాద్ధము నారుపిండములతో జేయునది - అట్లు స్మృతిరత్నావళిలో వృద్ధమనువచనము "స్వభర్తృప్రభృతి త్రిభ్యః స్వపితృభ్యస్తథైవచ । విధవాకారయేచ్ఛ్రాద్ధం యథాకాలమతంద్రితా॥" అని అనగా భర్త్రాదులకును దనపిత్రాదులకును పిండము లీవలెననుట- "తాసాంసులోకాః పతిభిస్సమానాగోమాయులోకావ్యభిచారిణీనాం॥" అనగా నట్టి ధర్మనిష్ఠగల స్త్రీలకు బతిలోకమేవచ్చును వ్యభిచారిణులకు నక్క జన్మము వచ్చుననుట - హారీతవచనము "పతివ్రతాతుసాధ్వీయానిష్ఠాంయాతి ప్రభామృతే । సాహిత్వా సర్వపాపాని పతిలోక మవాప్నుయాత్॥" అనగా పతి మృతినొందినను మీదజెప్పినట్లు ధర్మనిష్ఠగలపతివ్రత సర్వపాపములుపోయిపతిలోకమునొందుననుట - బృహస్పతివచనము - "వ్రతోపవాసనిరతా బ్రహ్మచర్యే వ్యవస్థితా । దమదానరతానిత్యమపుత్రాపిదివంవ్రజేత్॥" అనగా వ్రతోప వాసములుచేయుచు నింద్రియములజయించి బ్రహ్మచర్యనిష్ఠనొంది దానములు చేయుచు నడచెనేని పుత్రహీనురాలైన విధవయు స్వర్గమునొందుననుట-మనువచనము "కామంతుక్షపయేద్దేహం పుష్పమూలఫలోదకైః । నతునామాపిగృహ్ణీయాత్పత్యౌప్రేతే పరస్యతు॥" అనగా విధవ స్త్రీపుష్పమూలఫల జలములాహారముగ దేహమును కృశింపజేయుచు పరపురుషునినామమైనసుచ్చరింపగూడదనుట - మనుయమవచనములు - "ఆసీతామరణాత్క్షాంతా నియతా బ్రహ్మచారిణీ । ధర్మేణైవచ కాంక్షంతీ సత్పతిత్వమనుత్తమం । స్త్రియాశ్శ్రౌతవాశాస్త్రీవాప్రవ్రజ్యానాభిధీయతే।ప్రజాహితస్యాస్యాస్స్వధర్మస్సవర్ణాదితిధారణా।అష్టాశీతి సహస్రాణి మునీనామూర్ధ్వరేతసాం । దివం గతాని విప్రాణా మకృత్వాకుల సంతతిం । మృతేభర్తరియానారీ బ్రహ్మచర్యే వ్యవస్థితా । స్వర్గంగచ్ఛత్యపుత్రాపి యథాతేబ్రహ్మచారిణః॥" అనగా మరణపర్యంతము క్షమావంతురాలై బ్రహ్మచారిణియై ధర్మముచేతనే సత్పతినిగోరి నిష్ఠతో నుండవలెను స్త్రీకి శ్రుతియందుగాని శాస్త్రమందుగానిసన్యాసమువిధింపలేదు సవర్ణభర్తనుండి సంతతిగనుటయె యసాధారణధర్మమని నిశ్చయము అట్టిభర్తమృతినొందెనేని బ్రహ్మచర్యనిష్ఠతో యావజ్జీవముండినయెడపుత్రులులేకున్నను నైష్ఠిక బ్రహ్మచారులవలె స్వర్గమునొందును అట్లుమునులై ద్విజులునూర్ధ్వరేతస్కులై పుత్రులులేకున్నను నెనుబదెన్మిదివేలునైష్ఠికబ్రహ్మచారు

లు స్వర్గమునొందిరి-ఇట్లు విధవాధర్మములుముగిసెను.

అట్లుకుండగోళకులునుశూద్రసములు-అట్లుస్మృతికౌముదియందు దేవలవచనము- "ద్వితీయేనతుయఃపిత్రాసవర్ణాయాంప్రజాయతే।సవర్ణోఢఇతిజ్ఞేయశ్శూద్రధర్మాచజాతితః।వ్రతహీనాస్త్వసంస్కార్యాస్సవర్ణాస్వపియేసుతాః। ఉత్పాదితాస్సవర్ణేనవ్రాత్యాఇతిబహిష్కృతాః॥"అనగాసవర్ణస్త్రీయందుభర్తకంటెనన్యునిచే బుట్టింపబడినవాడుసవర్ణోఢుడనబడునుజాతిచేశూద్రతుల్యుడగునుసవర్ణస్త్రీయందట్లు మరియొకసవర్ణునిచే బుట్టింపబడినవారు వ్రతహీనులు సంస్కారమునకు దగనివారు వ్రాత్యులని బహిష్కరింపదగినవారు - అచ్చటనేమనువచనము "పరదారేషుజాయేతే ద్వౌసుతౌ కుండగోళకౌ । అమృతేజారజః కుండోమృతేభర్తరిగోళకః॥" అనగా పరునిభార్యయందు భర్తమృతి నొందక మున్నె జారుని వలనబుట్టినవాడు కుండుడనబడును మృతినొందినపైని జారునికి బుట్టినవాడు గోళకు డనబడును - ఇట్లు కుండగోళకులు జాతిబహిష్కృతులైనయెడశ్రాద్ధమందు వారికి నిషేధమెట్లు సందర్భించును-ఏమనిన "బ్రాహ్మణశ్రాద్ధ సంపదే"యని బ్రాహ్మణమాత్రునికి ప్రాప్తింపుచుండగగొందరికి నిషేధముగ దావిధింపబడినది-ఎట్లనిన యాజ్ఞవల్క్యుడు చెప్పెను "రోగీహీనోతిరిక్తాంగః కాణః పౌనర్భవ స్తథా । అవకీర్ణీకుండగోళౌ కునఖీశ్యావదంతకః ॥" అనగా రోగియు నారుద్రేళ్లుమొదలగునధికావయవముగలవాడు గుడ్డి పునర్వివాహిత పుత్రుడు బ్రహ్మచర్యభ్రష్టుడగునవకీర్ణియు కుండగోళకులు పుప్పిగోళ్లుగలవాడు మలినదంతములవాడు ననువీరుశ్రాద్ధనిమంత్రణమునకనర్హులనుట- ఇచ్చటకుండగోళకులకు బ్రాహ్మణ్యమే లేనందున నిషేధము వ్యర్థము - ఇట్లు స్మృత్యర్థసారమందు "కేచిదాహుర్ద్విజశ్రేష్ఠా స్సంస్కార్యాకుండగోళకౌ"అని వారికి సంస్కారార్హత్వము చెప్పబడినది-అదియునయుక్తమే యనిన-వినుము- "బ్రాహ్మణ్యాం బ్రాహ్మణాజ్జాతో బ్రాహ్మణః॥ " అనగా బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణునికి బుట్టినచో బ్రాహ్మణుడేయగుననుభ్రాంతిచే నిషేధమని విజ్ఞానేశ్వరీయము- కుండగోళకులకు సంస్కార్యత్వమును శ్రాద్ధమందు నిషేధమును క్షేత్రజుని విషయము- ఏమనిన నతనికి శాస్త్రానుజ్ఞయున్నది - ఇతరులైనకుండగోళకులకు బ్రాహ్మణ్యములేనందున ప్రాప్తియె లేదు-ఉపధేయులగుపుత్రులకుసాంకర్యమున్న నుపాధులైన నియోగజత్వతదభావరూపములైన యుపాధులకుసాం

కర్యము లేదని యపరార్కమతము - కల్పతరువునందు గాత్యాయన వచనము-
“సుఖార్థంయాప్రవృత్తాస్త్రీనభర్తుస్సుతకామ్యయా । పుత్రంతు జనయే దే
వం నింద్యాపాపాచ సాస్మృతా । భర్తృగోత్రం సముత్సృజ్యనారీయద్యన్య
మాశ్రయేత్ । నింద్యైవసాస్మృతాలోకే పరపూర్వేతి చోచ్యతే । పరపూ
ర్వాతు యత్రస్యా త్తత్రస్యాన్నా శ్రితఃప్రభుః । క్రయాద్భృతేతుధర్మార్థం
లబ్ధావాస్వామినోభవేత్ । నిరోద్ధవ్యాచతాడ్యాచ పరపూర్వాపరాధతః।చోర
హస్తాన్నదీవేగా ద్దుర్భిక్షాద్దేశవిప్లవాత్ । విని స్త్రీర్యస కాంతారా ల్లబ్ధాత్య
క్త్వాసమాగతా । ఆసాంభోగేనదోషస్స్యాదితిశాస్త్రవినిశ్చయః। స్వామిదత్తా
తుగృహ్ణీయాద్దేయాచేన్నత్వతోన్యథా । దీయమాన మథాత్మానం యానారీ
నానుమోదతే। నసాదేయానచగ్రాహ్యావిధిరేషస్మృతోబుధైః । నచోత్తమాం
నచాకామాం తథాపుత్రవతీంనచ । ఈదృశీత్వనురూపేణ నిష్క్రయేణ ప్రమీ
లయేత్॥” అనగా భర్తకు వంశవృద్ధికావలెనని యుద్దేశింపక కామ సుఖమున
కై స్త్రీ పరపురుషునాశ్రయించి పుత్రునిగన్నచో నింద్యురాలు పాపిష్ఠురాలు
నగును భర్తృగోత్రమువిడిచి యితరగోత్రముజెందినందున మారుమనువు దనబ
డును - లోకనిందితురాలగు నట్లుపరపూర్వయగునపుడుభర్త దాని నేలుకొన
గూడదు - లేదా నిష్క్రయమక్కర లేకుండగ ధర్మాపేక్షచే వచ్చెనేని భర్త
యంగీకరింపవచ్చుఅపుడుదాని కైదుచేసి యపరాధమునకుదగిన శిక్షజేయవలెను-
చోరులకువశమై తిరుగవచ్చినదియునదిలో గొట్టుకొనిపోయి కాలాంతరమందు
దొరికినదియు కరువుపెట్టినపుడు జీవనార్థమెచ్చటనైన దిరిగివచ్చినదియు దేశో
పద్రవమనగ యుద్ధములుమొదలగువానియందొకరొకరిగానక పారిపోయితిరుగ
వచ్చినదియునడవిలోమార్గముదప్పిపోయి కాలాంతరమున దొరికినదియు నిట్టి
భార్యలను భర్తయేలుకొనినను దోషములేదని శాస్త్రసిద్ధాంతము - భర్త యి
చ్చినచో స్త్రీనిబరిగ్రహింపవచ్చునుగాని యివ్వదగినదో లేదో విచారింప వలె
ను ఎట్లనిన దన్నునొకరికిచ్చుటకు నంగీకరింపని స్త్రీనివ్వగూడదు గ్రహింపనుగూ
డదు మరియు నుత్తమురాలిని కామములేనిదానిని బుత్రవతిని నీగూడదు తక్కిన
దియుతగిన నిష్క్రయద్రవ్యమిచ్చి విడాకు పుచ్చుకొన వలెను - యమస్మృతి-
“జారజాతస్సవర్ణాయాంకుండోజీవతిభర్తరి । మృతేగోళకనామాతుజాతిహీ
నౌచతౌస్మృతౌ । అసవర్ణాసునారీషుద్విజైరుత్పాదితాశ్చయే । పరపత్నీ

షుసర్వాసు కుండాస్తేగోళకాస్స్మృతాః । మాతృవర్ణేనతే ప్రోక్తాః పితృవర్ణేనచస్మృతాః । అవివాహ్యాస్సుతాశ్చైషాంబంధుభిఃపితృమాతృతః"॥ అనగాసవర్ణస్త్రీయందుభర్తజీవించునపుడుజారునికిబుట్టినవాడుకుండుడుభర్తమృతినొందినపైని బుట్టినవాడుగోళకుడు ఇట్లువిజాతీయస్త్రీలయందుద్విజులకుబుట్టినవారును పరభార్యలలోనెవ్వతెకుజారునిచేబుట్టినను కుండులు గోళకులనబడుదురు వారుతల్లిజాతిలోజేరరు తండ్రిజాతిలోనైనజేరరు కనుక పితృమాతృ బంధువులువారితోవివాహసంబంధముచేయగూడదు - మరియును - "కృఛ్రంసాంతపనంకుర్యాద్ధత్వాసంకీర్ణయోనిజం । సూతంహత్వాతికృఛ్రంతు కుండంగోళకమేవచ"॥ అనగాసంకరజాతివానిజంపెనేని సాంతపనకృఛ్రమునుసూతునిగాని కుండుని గోలకునిగానిచంపెనేనినతికృఛ్రముచేయవలెననిస్వల్ప ప్రాయశ్చిత్తము విధింపబడినది - అయిననుమనువచనము - "జాతోనార్యామనార్యాయామార్యాదర్యోభవేద్గుణైః । జాతోప్యనార్యాదర్యాయామనార్యఇతినిశ్చయః" ॥ అనియనగా నుత్తమజాతీయునిచే దక్కువజాతిస్త్రీయందుబుట్టినవారు సంస్కారమున కర్హులు నీచజాతిపురుషున కుత్తమజాతిస్త్రీయందుబుట్టినవారు సంస్కరింపదగరనుట - స్మృతికౌముదిలోనాదిత్యపురాణము - "సవర్ణాసుసవర్ణేస్తుయేజాయంతేపరైరపి । అవరోధకసంజ్ఞాస్తే వ్రతసంస్కారవర్జితాః"॥ అనగా బ్రాహ్మణభిన్నజాతులందును సవర్ణస్త్రీకి సవర్ణజారునికిబుట్టినచో నవరోధకులనబడుదురు వారికుపనయనాదిసంస్కారములుకూడదు - విప్రస్త్రీయందువిప్రునికిబుట్టినచో గూడుననుట - మరియును - "చతుర్ణామపివర్ణానాంజీవతామన్యసంభవః । కుండస్తుసంకరోజ్ఞేయో మృతానామథగోళకః । జాతిహీనస్సమాత్యానాం గ్రాహమేత్కర్మనామనీ"॥ నాల్గుజాతులందును భర్తజీవించి నపుడు పుట్టువాడు కుండుడు లేనిచో బుట్టినవాడు గోళకుడు వారు సంకరజాతులు కనుక తల్లిజాతి కనురూపమైన పనియు నామము నుంచవలెను - "యోజ్యోదేవపురేరాజ్ఞా వర్ణసంకరభీరుణా"॥ అనగా వర్ణసంకరముగాకుండగ రాజువారిని ప్రభుద్వారమునందు నౌకరుల జేయునది - "కుండోవాగోలకోవిప్రస్సంధ్యోపాసనమాత్రవిత్ । స్నానభోజనసంధ్యాసుదేవేషుసపఠేచ్చతత్" ॥ అనగాకుండుడుగాని గోళకుడుగానినైన విప్రుడుసంధ్యావందనమునుమాత్రము దెలియును గనుక ప్రభువులస్నానభోజన సంధ్యాదులందు వందిమాగధులవలెస్తుతిపాఠముల

బఠింపవలెననుట అనగానిచ్చట విప్రుడనియున్నందున నతనికే సంధ్యయునుపనయ
నమునననుట-అట్లుమితాక్షరయందును-"కుండగోళకౌయథాహర్ణంసంస్కార్యౌ"
అనియున్నది - అనగాకుండగోళకులయోగ్యతనుబట్టిసంస్కారముచేయవలయు
ననుట - స్మృత్యర్థసారములో ప్రయోగ పారిజాతమందు బ్రాహ్మవచనము-
"ఏవమేవద్విజైర్జాతౌసంస్కార్యౌకుండ గోలకౌ"॥ అని-ఇట్లుకుండగోళకనిర్ణ
యము—అట్లుద్విజునకుబుట్టినషండుడునుశూద్రసముడు- "వసంతే బ్రాహ్మణము
పనయీత"యను నుపనయన విధివాక్యమందు"చమసాధ్వర్యునివలె బ్రాహ్మణుడు
పాడేయుడుగనుక పుంస్త్వమును వివక్షించినందున స్త్రీకివలెనతనికి నుపనయన
ప్రాప్తిలేదు- అష్టవర్షవాక్యమం దుద్దేశ్యమైనప్పటికిని ప్రాప్తియుండు వానికె
యనువాదము గనుక పుంస్త్వమున్నవానినే యనువదించును-మితాక్షరయందు దే
వలవచనము- "షండకో లింగహీనస్స్యాత్సంస్కారార్హశ్చనైవసః॥" అనగా
పురుషలక్షణము లేనివాడుషండుడు వానికుపనయనము చేయగూడదు - కనుకనే
యచ్చటవృద్ధ మనువచనము- "షండంతు బ్రాహ్మణంహత్వా శూద్రహత్యా వ్ర
తంచరేత్॥" అనిఅనగా నపుంసకుడగు బ్రాహ్మణుని జంపెనేని శూద్రునిజంపిన
ప్రాయశ్చిత్తము జేయవలెననుట - అయినను- స్మృత్యర్థసారమందు బౌధాయ
నసూత్రములో వచనమునుబట్టి యుపనయనమని యున్నది-ప్రయోగ పారిజాత
మందు బ్రాహ్మవచనము - "బ్రాహ్మణ్యాం బ్రాహ్మణాజ్జాతో బ్రాహ్మణస్సఇతి
శ్రుతిః । తస్మాచ్చ షండ బధిర కుబ్జవామన పంగుషు॥" అని మొదలుగ పఠించి
"తస్మాచ్చ ధ్వస్తపుంస్త్వేషు సంస్కారాస్స్యుర్యథోచితం॥" అనియనగాబ్రా
హ్మణస్త్రీకిని బ్రాహ్మణునికిని బుట్టినవాడు బ్రాహ్మణుడేయగునని శ్రుతియున్నం
దున నపుంసకుడు చెవిటివాడు మరుగుజ్జువాడును పొట్టివాడును సొట్టవాడును
మొదలగువారికిని యథార్హముగ సంస్కారములు సేయవలెననుట- ఇదిమున్నే
చెప్పబడినది- షండులుసప్తవిధములు- అట్లుగౌడధృత దేవలవచనము-"షండకో
వాతజష్షండః షండఃక్లీబో నపుంసకం । కీలకశ్చేతి సప్తైవ క్లీబభేదో వ్యవస్థి
తః॥" అనగాషండకుడు వాతకుడు షండుడు షండుడుక్లీబుడు నపుంసకుడు కీలకు
డునని యేడువిధములు- "తేషాంస్త్రీతుల్య వాక్చేష్ట స్త్రీతుల్యష్షండకోభవేత్॥"
అనగా స్త్రీతుల్యమగువాక్కులు చేష్టలుగలిగి పొడవైనకుచములు పేడిగడ్డముగ
లుగువాడు షండకు డనబడును- "పుమాన్కృత్వా సలింగాని పశ్చాచ్ఛింద్యాత్త

థైవచ । స్త్రీచపుంభావ మాస్థాయ పురుషా చారవద్గుణా । వాతకోనామ షండస్స్యాత్ స్త్రీషండో వాపినామతః॥" అనగా స్త్రీపున్నపుంసక చిహ్నముల లోనొకొక్కటి కొంత కాలమను భవించు వాడనగా శిఖండివలె నుండువాడును స్త్రీమైయుండియు పురుషునికివలె శుక్రములేకున్నను మరియొకస్త్రీని వాతవశము చేనను భవించునదియును వాతజషండు డనిగాని స్త్రీషండుడనిగానియనబడును- "అసల్లింగోథషండస్స్యాత్ షండస్తుమ్లానమేహనః। అమేధ్యాశీపుమాన్ క్లీబో నష్టరేతానపుంసకః" అనగా మేహనములేనివాడు షండుడనబడును అదియుండి నను మేకమెడచన్నువలె వ్యర్థమైనచో షండుడనబడును - అమేధ్యమనగా గళ రోగముచే నన్యుని శుక్రము దినువాడు క్లీబుడనబడును - చెడిపోయిన రేతస్సు గలవాడు నపుంసకుడు - మీదజెప్పిన క్లీబుడు వైద్యమందాసేక్యుడని చెప్పబడు ను - అట్లు సుశ్రుతమందున్నది- "ఆసేక్యోనామభవతిదంపత్యోరల్పవీర్యయోః। సశుక్రంప్రాశ్యలభతేలింగోచ్ఛ్రాయమసంశయం"॥ అనగా దంపతులలో స్వల్ప వీర్యముగల పురుషుడాసేక్యుడు వాడుపరుని శుక్రముదిని మేహనదృఢత్వము గల వాడగును- "సకీలకఇతిప్రోక్తోయఃక్లైబ్యాదాత్మనస్త్రియం। అన్యేనసహసంయో జ్యపశ్చాత్తా మేవసేవతే॥" అనగా తానుక్లీబుడగుటచే తనభార్యనొకరికొప్ప గించివారి సంభోగాంతమందు దానిగ్రిడించువాడు కీలకుడనబడును- సుశ్రుతమం దుమరికొందరు షండులుచెప్పబడిరి- ఎట్లనిన "యఃపూతియోనౌజాయెత ససౌ గంధిక సంజ్ఞికః । సయోనిశేఫ సౌర్గంధ మాఘ్రాయ లభతేబలం॥ అనగా దుర్గంధయోనిలో బుట్టినవాడు సౌగంధిక షండుడు వాడు భగమేహనముల గం ధము నాఘ్రాణించిన పైని కామోద్రేకము నొందును- "స్వేగుదె మైథునాద్యస్తు స్త్రీషుపుంవ త్ప్రవర్తతె । కుంభీకస్సతు విజ్ఞెయ ఈర్ష్యకం శృణుచాపరం । దృష్ట్వా వ్యవాయమన్యేషాం వ్యవాయేయఃప్రవర్తతె । ఈర్ష్యకస్సతు విజ్ఞే యష్షండకంశృణుపంచమం । యోభార్యాయామృతౌమోహాదంగనేవ ప్రవర్త తే । తతస్స్త్రీచేష్టితాచారో జాయతేషండసంజ్ఞితః"॥ అనగా తన గుదమందు మైథునమువలన స్త్రీకామమునొందువాడు కుంభీకుడనబడును - ఇతరులసంభో గము జూచిగాని కామోద్రేకము గలుగనివాడు ఈర్ష్యకుడనబడును - ఋ తుకాలమందు భార్యచేనుపరతిజేయించినందున బుట్టినవాడు స్త్రీచేష్టా చారము లుగలషండుడగును - మరియు మాధవీయమందు పదునేనిమిది షండభేదములు

చెప్పబడినవి-యనియిచ్చుటనే దెలియునది- అట్టిషండులకుపనయనము వేదవ్రతము
లు సమావర్తనము వివాహము నివితప్ప దక్కినసంస్కారములు మంత్రహీన
ముగనగును-"కుమారంజాత"మనుజాతకర్మాదివిధులలో నుద్దేశ్యగతమైన పుం
స్త్వమువివక్షింపకుంటచే స్త్రీకివలెనతనికిని ప్రాప్తింపవచ్చును - అట్లుయాజ్ఞవ
ల్క్యవచనము - "తూష్ణీమేతాఃక్రియాస్స్త్రీణాం వివాహస్తుసమంత్రకః"॥ అనియ
నగాస్త్రీలకువివాహము తప్ప దక్కిన సంస్కారములు మంత్రహీనముగానగున
నుట - అట్లువృద్ధమనువచనము- "తేచస్త్రీతుల్యవాక్చేష్టాస్త్రీస్సధర్మాణః ప్రకీ
ర్తితాః"॥ అనగాస్త్రీతుల్యమైన వాక్చేష్టలుగలషండులుస్త్రీలవలెనుసంస్కరింప
బడుదురనుట - ఇట్లుచెరువులు యంత్రదేవాది స్థాపనములు మహాదానములు
మొదలగువానియందు నధికారమున్నది - షష్ఠాధ్యాయమందైనన్యాయముచేకా
మశ్రుతియందలి పుంస్త్వముద్దేశ్యగతమైనందున వివక్షింపకుండుటచే స్త్రీలకువ
లె వీరికినధికారముండవచ్చును - ఇట్లుసర్వదానములందు దెలియునది-అహింసాది
కము సర్వసాధారణమేకదా - "పితృశ్రాద్ధాదులందు మాత్రమధికారము లేదు
"యశ్చార్థహరస్సపిండదాయీ" యనిద్రవ్యస్వత్వముగల పుత్రునికె పిండాధికార
మాపస్తంబునిచే జెప్పబడినది - షండునుకి"అనంశౌక్లీబపతితౌపంగురున్మత్తకో
జడః" అనిమన్వాదులచే పితృద్రవ్యమందు స్వత్వము నిషేధింప బడినది - అట్లు
యాజ్ఞవల్క్యుడును "క్లీబాద్యానోదకంకుర్యుస్తేనావ్రాత్యావిధర్మిణః"అని య
నగా క్లీబుడు మొదలగు షండులును-చోరులు జాతిభ్రష్టులుధర్మహీనులును పితృ
కృత్యము జేయనక్కర లేదనుట-ఇట్లుషండులకు నిర్ణయము——మరియుగొందరుశూ
ద్రసములుకల్పతరువునందు యమస్మృతి- "ప్రవ్రజ్యోపనివృత్తాశ్చ వృధాప్రవ్రజి
తాశ్చయే।యశ్చప్రవ్రజితాజ్జాతః ప్రవ్రజ్యావసితశ్చయః।ఏతేశూద్రసధర్మా
ణోమనునాపరికీర్తితాః॥" అనగా సన్న్యాసమునుండి భ్రష్టుడును వ్యర్థముగ
సన్న్యసించినవాడునుసన్న్యాసికి బుట్టినవాడునుబైరాగి వేషముగలవాడును శూద్ర
సములుయాజ్ఞవల్క్యవచనము- "ప్రవ్రజ్యావసితోరాజ్ఞో దాసఆమరణాంతికః॥"
అనిఅనగాబైరాగులలో గలసినవాడుయావజ్జీవము రాజునకు భృత్యుడు గావలె
ను-మరియు శూద్రసములను యాజ్ఞవల్క్యుడుచెప్పెను- "సద్యఃపతతిమాంసేనలా
క్షయాలవణేనచ । మాసేన శూద్రోభవతి బ్రాహ్మణః క్షీర విక్రయాత్"॥ అన
గామాంసము విక్రయించెనేని బ్రాహ్మణుడు తత్క్షణమందె పతితుడగునులక్కయు

లవణము విక్రయించిననట్లనెయగును క్షీరమునమ్మెనేని మాసములో శూద్రుడగున
ని- ఇట్లుచెప్పుటచేనాధర్మమునకు నిందామాత్రమేయని భట్టాచార్యులు వార్తి
కమందనిరి - ద్విజాతికర్మహానిపరమని విజ్ఞానేశ్వరుడు - కనుకవారు శూద్రస
ములు- అట్లువ్రాత్యులుగూడ శూద్రసములు - మనువచనము- "బ్రాహ్మణాఃక్ష
త్రియావైశ్యాస్స్వవధేరూర్ధ్వమబ్దతః । అకృతోపనయాస్సర్వే వృషలా ఏవతే
స్మృతాః" అనగాబ్రహ్మక్షత్రవైశ్యులకు విధింపబడిన కాలమందుపనయనముగాక
సంవత్సరముదాటినచోవ్రాత్యులనబడుదురు వారుశూద్రసములు - వ్రాత్యస్తోమ
మనుక్రతువునందుమాత్రమధికారులు- అట్లు యాజ్ఞవల్క్యవచనము. "ఆషోడశా
ద్ద్వావింశాచ్చతుర్వింశాచ్చవత్సరాత్ ।బ్రహ్మక్షత్రవిశాంకాలఔపనాయనికస్స్మృ
తః । అతఊర్ధ్వంపతంత్యేతేసర్వధర్మబహిష్కృతాః । సావిత్రీపతితా వ్రా
త్యావ్రాత్యస్తోమాదృతేక్రతోః"॥ అనగా బ్రహ్మక్షత్రవైశ్యులకు క్రమముగా ప
దారునిరువదిరెండు నిరువదినాల్గువత్సరములవరకు నుపనయనకాలము విధింపబ
డినది - ఆపైని గాయత్రీభ్రష్టులై వ్రాత్యులనబడి వ్రాత్యస్తోమమనుక్రతువుతప్ప
దక్కినకర్మలందనధికారులగుదురనుట - ఇకశూద్రసములజెప్పుటకు సంకరజాతు
లుచెప్పబడును - కల్పతరువునందు దేవలవచనము - "నష్టఃప్రవ్రజితః క్లీబఃపతితో
రాజకిల్బిషీ । లోకాంతరగతోవాపి పరిత్యాజ్యస్త్రియాపతిః।మృతేభర్తరి జీవే
ద్వాస్త్రీవిందేతాపరంపతిం । సంతత్యనాశార్థతయానస్వాతంత్ర్యేణయోషితః"॥
అని యనగా తనభర్తదేశాంతరమునకుబోయి వార్తయైనవినబడకున్నను లేదా
సన్యసించినను నపుంసకుడైనను జాతిభ్రష్టుడైనను రాజశిక్షచే యావజ్జీవము కై
దులోబడినను మృతుడై లోకాంతరమునొందినను వానిభార్యయైన స్త్రీతానతని
విడిచి యన్యునిభర్తగా జేసుకొనవచ్చును - సంతతి నశింపకుండుటకునియోగము
విధింపబడినదిగాని స్త్రీస్వాతంత్ర్యముచేగాదు - నారదవచనము "అష్టౌవర్షా
ణ్యుదీక్షేతబ్రాహ్మణీప్రోషితంపతిం। అప్రసూతాతుచత్వారిద్వేసమేహ్యా ప్రసూ
తికా । నశూద్రాయాస్స్మృతః కాలో నచధర్మవ్యతిక్రమః । విశేషతోఽప్ర
సూతాయాఃస్త్రియాః సంవత్సరావధిః"॥ అనగా బ్రాహ్మణస్త్రీతనభర్త దే
శాంతరగతుడైనచో నెనిమిదివత్సరములు ప్రతీక్షించి యుండవలెను - సంతతిలే
కున్నచో నాల్గువత్సరములు గర్భముగాక మున్నె యట్లయినచో రెండువత్సరము
లు ప్రతీక్షింపవలెను - శూద్రస్త్రీకి కాలప్రతీక్షయక్కరయేలేదు - ధర్మాతిక్ర

ణము గాదు-సంతతి గనుటకు మున్నె యైనచో బొత్తిగా నక్కఱలేదు తక్కిన స్త్రీకి సంవత్సరము ప్రతీక్షించునది - ఇదియు వార్త దెలియని యెడనని గ్రహించునది - జీవించిన వార్త దెలియుచుండెనేని రెండువత్సరములు మాత్రము ప్రతీక్షించునది-అటుపైని మరియొక భర్తనాశ్రయింపవచ్చును- ఏమనిన స్త్రీలు సంతతి కొఱకే సృష్టికర్తచే సృజింప బడిరి- కనుక నన్యునిగూడినను వారికిదోషములేదు-ఇట్లు నియోగనిర్ణయము - యాజ్ఞవల్క్యవచనము - 'విప్రాన్మూర్ధావసిక్తోహి క్షత్రియాయాం విశస్త్రియాం । అంబష్ఠశ్శూద్ర్యాం నిషాదోజాతః పారశవోపివా। వైశ్యాశూద్ర్యోస్తు రాజన్యాన్మాహిష్యోగ్రౌసుతౌస్మృతౌ । వైశ్యాత్తుకరణ శ్శూద్ర్యాంవిన్నాస్వేషవిధిస్స్మృతః॥" అనగావిప్రునికి క్షత్రియవైశ్య స్త్రీలయందు బుట్టినవాడు క్రమముగ మూర్ధావసిక్తుడు నంబష్ఠుడనబడుదురు - శూద్రస్త్రీయందు బుట్టినవాడు నిషాదుడనిగాని పారశవుడుగాని యనబడును - ఇక క్షత్రియునికి వైశ్యశూద్రస్త్రీలయందు బుట్టినవారు క్రమముగ మాహిష్యుడు నుగ్రుడు ననబడుదురు - ఇక వైశ్యునికి శూద్రస్త్రీయందుబుట్టినవాడు కరణుడనంబడును - ఇట్లు మూర్ధావసిక్తాంబష్ఠ పారశవమాహిష్యోగ్రకరణులార్గురును అనులోమజులనఁ నుత్తమజాతి పురుషునికిని నీచజాతి స్త్రీకిని బుట్టినవారు కనుక తల్లిజాతి కనురూపమైనకర్మగలవారు - ఇకవిపరీతముగా నుత్తమజాతి స్త్రీలయందు నీచజాతి పురుషులకుబుట్టినవారు ప్రతిలోమజులనబడుదురు - మనువచనము- "బ్రాహ్మణాదుగ్రకన్యాయామావృతోనామజాయతే"- అనగా క్షత్రియునికి శూద్రస్త్రీయందుబుట్టిన యుగ్రకన్యయందు బ్రాహ్మణునికి బుట్టినవాడావృతుడన బడును-యాజ్ఞవల్క్యవచనము - "మాహిష్యేణకరణ్యాంతు రథకారః ప్రజాయతే"॥ అనగాక్షత్రియునికివైశ్యస్త్రీయందుబుట్టినమాహిష్యునికిని వైశ్యునికిశూద్రస్త్రీయందుబుట్టిన కరణజాతి స్త్రీకిని బుట్టినవాడురథకారుడు అనగాసూతజాతి - వీరలనగాననులోమజుడుమొదలుగ నందరకునువృత్తులు స్మృతికౌముదిలోవసిష్ఠవచనము - మూర్ధావసిక్తులకు హస్త్యశ్వ రథశస్త్రశిక్షలును - శస్త్రధారణమును - మణిమంత్రౌషధముచేబ్రాణిరక్షణ మంబష్ఠులకును - మాహిష్యులకు నృత్యనక్షత్రములచే జీవనమును సస్యరక్షయు - పారశవోగ్రకరణులకు రాజశుశ్రూషయు ధనాధికారము రాజసేవయు కోటకునంతఃపురమునకుద్వారపాలకులగుటయును - రథకారునకు నిధిజ్ఞానము హస్త్యశ్వములసారథ్యము

పెంచుటయు శిశుజెప్పుటయు - శంఖవచనము - క్షత్రియ వైశ్యులకు స్వోత్తరజాతిస్త్రీలయందు బుట్టినవాడు రథకారుడు వానికి నధ్యయనము యజ్ఞము దానము నుపనయనమును సంస్కారములు నిషిద్ధములు కావు - రథము పన్నుట వాస్తువిద్యాధ్యయనము వీనిచే జీవన మని జాతివివేకమందున్నది-"శూద్రాం శయన మారోప్య బ్రాహ్మణశ్చే త్కథంచన । జనయేద్బ్రామ్యధర్మేణ తస్యాం పారశవంసుతం । మహాశూద్రస్స విఖ్యాతః శూద్రేభ్యః కించిదుత్తమః । స్వర్ణకారస్య తస్యేహ స్నానం ధౌతం పవిత్రకం । సర్వంశూద్రస్వధర్మేణ వర్తనంతస్యజీవికా । తథా- కూటస్వర్ణ వ్యవహారీ విమాంసస్యచవిక్రయీ । రాజ్ఞావిప్రస్తు కర్తవ్యో దాప్యశ్చోత్తమ సాహసం"॥ అనగానొకవేశబ్రాహ్మణుడు కర్మవశముచే శూద్రస్త్రీని సంభోగించి పుత్రునిగన్నచో వాడు మహాశూద్రుడనబడును శూద్రజాతికంటె కొంచె ముత్తముడు అట్టిస్వర్ణకారుడనగ కంసాలికిస్నానము శుద్ధవస్త్రము పవిత్రముసర్వము శూద్రునిధర్మముచే జీవనము- అట్లుబంగారుక్రయవిక్రయములనుమాంసముతప్పదక్కినవస్తువులనమ్ముడుచేయువిప్రునివలన నుత్తమసాహస మనగా మొదటితరగతిధనదండము రాజు చెల్లింపించ వలెననుట- ఉశనస్మృతి- "క్షత్రియావిప్ర సంయోగాజ్జాతో మూర్ధావసిక్తకః । రాజన్యః క్షత్ర ధర్మేభ్యో భ్యధికస్సం ప్రకీర్తితః । అధర్వణ క్రియాంకుర్వ న్నిత్యనైమిత్తికీంక్రియాం । అశ్వంరథం వాస్తినంవా వాహయేద్వైనృపాజ్ఞయా । సైనాపత్యంచ భైషజ్యం కుర్యాజ్జీవేచ వృత్తిషు । ఆయుర్వేదమథాష్టాంగం తంత్రోక్తం ధర్మతశ్చరేత్ । జ్యోతిషంగణితంవాపి కాయికీంవృత్తి మాశ్రయేత్ । వైశ్యాయాం విధినావిప్రా జ్జాతోహ్యంబష్ఠఉచ్యతే। కృష్యాజీవో భవేత్తస్య తథైవాగ్నే ప్రనర్తకః । నరవాజిగజాదీనాం చికిత్సాతస్యజీవికా"॥ అనగా క్షత్రియ జాతిస్త్రీయందు విప్రునికి బుట్టినవాడు రాజపుత్రులై నక్షత్రాదిజాతికంటె కొంచెముత్తముడు వానికథర్వణశాఖచే నిత్యనైమిత్తికములుచేయుటయు రాజాజ్ఞచే నశ్వగజాదిశిక్షయు సేనాధిపత్యము జీవికలు మరియు నెనిమిదంగములుగల యాయుర్వేదమును ధర్మార్థము నడిపించవలెను జ్యోతిషముగాని లెక్కలుగాని దేహయాత్రకు వృత్తిగా జేసుకొనవలెను - అట్లువైశ్యస్త్రీయందు విప్రునికిబుట్టినవాడం బష్ఠుడనవలెను వానికి వ్యవసాయము నృత్యగీతాదికము నరులుగుఱ్ఱములు గజములుమొదలగు వాని వైద్యము జీవనములు- వా

గ్భట్టవచనము - "సప్తవాపంచవాతిస్రో యోనవేత్తిహి సంహితాః । రాజ్ఞా తస్యకువైద్యస్య చ్ఛేత్తవ్యోదక్షిణఃకరః" ॥ అనగా నేడుగాని మైదుగాని మూడుగాని సంహితలు చదువక వైద్యముచేయువాని కుడిచేయిఖండించి రాజు శిక్షింప వలెననుట - మనువచనము - "ప్రాయశ్చిత్తంచికిత్సాంచజ్యోతిషం ధర్మనిర్ణయం । వినాశాస్త్రేణయోబ్రూయా త్తమాహుర్బ్రహ్మఘాతకం" ॥ అనగా ప్రాయశ్చిత్తమును ఔషధమును జ్యోతిషమును వివాదను దీర్చుటయు శాస్త్రమెరుగక సేయువాడు బ్రహ్మహత్య జేసినవాడగును - "వైశ్యాయాం క్షత్రియాజ్జాతో మాహిష్య స్త్వనులోమజః । అష్టాధికారనిరత శ్చతుష్షష్ట్యంగకోవిదః । వ్రతబంధా దికా స్తస్య క్రియాస్స్యుస్సకలావిశః । జ్యోతిషంశాకునం శాస్త్రం స్వరశాస్త్రంచ జీవికా॥" అనగా వైశ్యస్త్రీయందు క్షత్రియునికిబుట్టినవాడు మాహిష్యుడనబడును వానికష్టాంగ వైద్యమందును నరువదినాలుగు కళలయందు నధికారము ఉపనయనము మొదలగుకర్మలు వైశ్యునికివలె వానికినగును మరియుజ్యోతిషము శకునశాస్త్రము స్వరశాస్త్రము వానికి జీవనోపాయములు- విశ్వంభరశాస్త్రమందు- "శూద్ర్యాంక్షత్రా దుగ్రజాతి ర్యుద్ధశస్త్రాదిజీవికా । శస్త్రాస్త్రన్యాసకుశలః సంగ్రామకుశలోభవేత్ । తయా వృత్త్యాహ్యాజీవన్నైవ శూద్రధర్మాంశ్చ పాలయేత్ । శూద్ర్యాంజాతస్తు వైశ్యాద్వై కరణోలిపిలేఖకృత్॥" అనగా శూద్రజాతిస్త్రీయందు క్షత్రియునికి బుట్టినవాడు ఉగ్రుడనబడును వానికియుద్ధము శస్త్రవిద్యయుజీవిక - దీనిచేజీవనము సంభవింపనిచోశూద్రధర్మము లాచరింపవలెను - మరియుశూద్రస్త్రీయందు వైశ్యునికిబుట్టువాడుకరణుడు వానికి లిపులు వ్రాయుటజీవిక- యాజ్ఞవల్క్య వచనము- "జాత్యుత్కర్షో యుగేజ్ఞేయః సప్తమే పంచమేపివా । వ్యత్యయే కర్మణాంసామ్యంపూర్వవచ్చా ధరోత్తరం॥" అనగా జాత్యుత్కర్షమున నుత్కృష్టజాతిలో గలియుటసప్తమ పురుషాంతరమందుగాని అపిశబ్దముచే నారవ పురుషునిలోగాని మైదవ పురుషునందుగాని క్రమముగానగును - ఎట్లనినవిప్రుడు శూద్రస్త్రీని వివాహమాడి కన్యనుగన్నచో నదియువిప్రుని వివాహమాడికన్యనుగని యిట్లు సప్తమ సంతతి బ్రాహ్మణుడగును - ఇట్లువిప్రుడు వైశ్యకన్యను వివాహమాడి కన్యనుగన్నచో క్రమముగ నారవసంతతి విప్రుడగును అట్లు విప్రుడు క్షత్రజాతిస్త్రీని వివాహమాడి కన్యనుగనినచో నిట్లుక్రమముగ నైదవ సంతతి విప్రుడ

గును మరియును క్షత్రియునికి శూద్రస్త్రీయందు బుట్టినకన్య క్రమముగనారవసంతతిలో క్షత్రియుని గనును - వైశ్యునికి బుట్టిన కన్యయైనచో నైదవవాని వైశ్యుని గనునని పూర్వార్థమున కథనము - ఇట్లువిప్రుడు క్షత్రవృత్తిచే జీవించినచో పుత్రపరంపరచే నట్టివృత్తియె నడచినయెడ నైదవవాడు క్షత్రియుడె యగును - వైశ్యవృత్తిచే జీవించినచో నారవవాడు వైశ్యుడగును - శూద్రవృత్తిచే నట్లు నడచినచో నేడవవాడు శూద్రుడగును - అట్లుక్షత్రియునికి వైశ్యవృత్తి నడచినచో క్రమముగనైదవవాడు వైశ్యుడగును శూద్రవృత్తి నడచినచో నారవవాడు శూద్రుడగును - అట్లు వైశ్యునికి శూద్రవృత్తి నడచినచో నైదవవాడు శూద్రుడగునని యర్థము - ఇక ప్రతిలోమజులు - కల్పతరువు నందు కాత్యాయనవచనము - "నియోగోత్పాదనంకుర్యాద్యథోక్తంతద్విశుద్ధయె। ద్విజస్త్రీషు చధర్మోయం శూద్రస్యైతత్సదాభవేత్॥" అనగా నియోగ విధిగా పుత్రుని గనుట ద్విజస్త్రీలకు సంభవించును శూద్రులకట్లు సంభవింపదనుట- బృహస్పతివచనము - "ఉక్తోనియోగోమనునానిషిద్ధస్స్వయమేవతు।యుగహ్రాసాదశక్యోయం కర్తుం మర్త్యైర్విధానతః । అనేకధాకృతాః పుత్రా ఋషిభిర్యే పురాతనైః । నశక్యంతేధునాకర్తుం శక్తిహీనైరిదంతనైః ॥" అనగా మనువుచే నియోగ మనగ నన్యపురుషునిచే సంతతి గనుట విధించియు కాలము పిదపయగుటచే ముందుమనుష్యులు విధిగా నడుపలేరని తిరుగ నిషేధించెను ప్రాచీనులైన ఋషులు సమర్థులు గనుక ననేకవిధములుగ బుత్రులగనిరి - ఇప్పటివారట్లు దోషములేకుండగ పుత్రులగనుటకశక్తులు గదా-అచటహారీతవచనము - "స్వైరిణీచ పునర్భూశ్చరేతోధాఃకామచారిణీ।సర్వభక్షాచ విజ్ఞేయాః పంచైతాశ్శూద్రయోనయః । ఏతాసాంయాన్యపత్యాని ఉత్పద్యంతే కదాచన।నతాన్పఙ్క్తిషుయుంజీత నతేపఙ్క్త్యర్హాః కాస్స్మృతాః॥"అనగా వ్యభిచారిణియు మారుమనువు నొందినది జారుని వలన సంతతి గన్నది వేశ్యావృత్తిచే జీవించునది కల్లుద్రాగునదియు నేజాతిదైనను శూద్రయోనియగును వారిసంతానమును గులములోగలపగూడదువారుపఙ్క్తిబాహ్యులు - యాజ్ఞవల్క్య వచనము "బ్రాహ్మణ్యాం క్షత్రియాత్సూతో వైశ్యాద్వైదేహకస్తథా। శూద్రాజ్జాతస్తు చాండాలస్సర్వధర్మబహిష్కృతః । క్షత్రియామాగధం వైశ్యాత్ శూద్రాత్ క్షత్తారమేవచ । శూద్రాదాయోగవంవైశ్యా జనయామాస వైసుతం॥"అ

నగా బ్రాహ్మణస్త్రీయందు క్షత్రియునకు బుట్టువాడు సూతుడనబడును వైశ్యునకు బుట్టెనేని వైదేహకుడనబడును శూద్రునికి బుట్టెనేని చాండాలుడు సర్వకర్మల కనర్హుడు క్షత్రియస్త్రీయందు వైశ్యునకు బుట్టువాడు మాగధు డనగ స్తుతి పాఠకుడు - శూద్రునికి బుట్టెనేని క్షత్తయనగ కిరాతుడు - వైశ్యస్త్రీయందు శూద్రునికిబుట్టువాడు ఆయోగవుడనగ పుల్కసుడనెడుచండాలభేదము-అట్లుహారీత వచనము-"క్షత్రియాయాంవైశ్య శూద్రావంది నిషాదౌ వైశ్యాయాం శూద్రః పుల్కసాః॥" అనిఅర్థము మీదజెప్పబడినదే - మరియొక నిషాదుడు వ్యాసవచనమందు - "శూద్రాన్నిషాదోమత్స్యఘ్నఃక్షత్రియాయాంవ్యతి క్రమాత్॥" అనగా విపరీతముగ క్షత్రియస్త్రీయందు శూద్రునికి బుట్టువాడు మత్స్యఘాతుకుడు జాలరివాడు - కనుక నిద్దరు నిషాదులు మీదజెప్పిన వాడొకడును వీడొకడును - జాతివివేకమందును"క్షత్రియాశూద్రసంయోగాత్ క్షత్తారం జనయేత్సుతం । నిషాదఇతి విఖ్యాత స్సర్వవర్ణ బహిష్కృతః । వాగురాపాశపాణిస్తు మృగబంధనకోవిదః । ఆరణ్యా పశుజాతీనా మంతకశ్చవనేచరః । క్రోధాన్వితో మాంసవృత్త్యాతయాజీవే త్సదైవహి । ఘంటాం పాపర్ధికాం కుర్యాద్రాత్రౌ విస్మయ కారిణీం । ద్విధాచమృగయాప్రోక్తావ్యోమభూచారిణామిహ । విక్రయంమధునఃకుర్యాద్ధన మిచ్ఛన్ సమృద్ధయే॥" అనియున్నదియనగా క్షత్రియజాతిస్త్రీయందు శూద్రునికి బుట్టినవాడు నిషాదు డనబడును సర్వవర్ణములకు వెలియైనవాడు వలలునురులుపట్టి మృగముల వేటాడుచు నరణ్యమృగములకంతకుడై యడవినుండుచు క్రోధస్వభావముతో రాత్రియం దాశ్చర్యమగునట్లు ఘంటవ్రాయించుచు బక్షులను మృగములను బట్టుచు జీవించును మరియు ద్రవ్యలాభమునకు పట్టులుగొట్టితేనె నమ్మును- యమస్మృతిలో మాగధనిషాదులకు వేరునామములున్నవి "క్షత్రియాయాంతు వైశ్యేనముచిపో నామజాయతే। శూద్రేణజాయతే మద్గుః క్షత్రియా యత్రముహ్యతి॥" క్షత్రియస్త్రీయందు వైశ్యునికిబుట్టినవాడుముచుపు డనబడునుశూద్రునికి బుట్టెనేని మద్గుడనబడును -స్మృత్యంతరమందు - "క్షత్రియామాగధంవైశ్యాజ్జనయామాస వైసుతం।సవందీజనఇత్యుక్తోవ్రత బంధ వివర్జితః । శూద్రేభ్యోభ్యధికః కించిత్తస్య జీవనముచ్యతె। కావ్యాలంకార గద్యాదిషడ్భాషాసు కలాత్తమః । గద్యపద్యాది చిత్రాణి విరుద్ధాని మహీభృతాం । క్షత్రియాయాం వైశ్యజాతః క్షత్తా వేత్ర ధరోభవేత్॥" అ

నియున్నది అనగా క్షత్రియస్త్రీయందు వైశ్యునికి బుట్టినవాడు మాగధుడనగవం
ది జనుడు వానికుపనయనాదులు లేవు శూద్రులకంటె గొంచెముత్తముడు కా
వ్యాలంకారములు గద్యములు చదువుటయారుభాషలందు పాండిత్యము రాజులకు
విరుద్ధమగు గద్యపద్యముల చదువుచు బెత్తము పట్టుకొని నౌకరిచేయును - వీడె
క్షత్తయు ననబడును - లఘుజాతి వివేకమందు - "సూతాస్తేయేపురాణస్థా ను
చ్చరంతి నృపాన్సదా । యేల్పకాలగతాన్ శూరాన్ వర్ణయంతిచ మాగ
ధాః । వర్తమానాం స్తథాసమ్యఙ్నృపాన్ సంగ్రామకారిణః । వర్ణయం
తిప్రబంధైర్యేవందినస్తే ప్రకీర్తితాః॥" అనగా సూతులనువారు పురాణము
లందున్న ప్రాచీన నృపుల వర్ణింతురు - మాగధులు స్వల్పభూతకాలములో
యుద్ధములుచేసిన శూరుల వర్ణింతురు వందులు ప్రస్తుతమందు యుద్ధములు సే
యునృపులను ప్రబంధములచే వర్ణింతురు - మనువచనము "కారావరం నిషా
దాత్తు చర్మకారం ప్రసూయతే । వైదేహకాదంధ్రమేదౌ బహిః గ్రామవ్య
వస్థితౌ॥" అనగామీదజెప్పిన విదేహజాతిస్త్రీయందు నిషాదునికిబుట్టినవాడు చ
ర్మకారుడనగా చెమారీవాడు - విప్రస్త్రీకి వైశ్యునికినిబుట్టినవాడు వైదేహు
డు అట్టివైదేహస్త్రీయందు చెమారీవానికి బుట్టినవాడంధ్రుడనుట చండాలభేద
మునిషాదస్త్రీయందు బుట్టేనేని మేదు డనబడును - ఇద్దరును గ్రామములోనివ
సించగూడదు అనిమేధాతిథివ్యాఖ్యానము - అంగిరసుడు మరికొందరి చండా
లులజెప్పెను "యస్తుప్రవ్రజితాజ్జాతో బ్రాహ్మణ్యాం యశ్చశూద్రజః । తావు
భావిద్ధి చండాలౌ సగోత్రాద్యశ్చ జాయతే॥" అనగా సన్యాసికి బుట్టినను బ్రా
హ్మణస్త్రీయందు శూద్రునికి బుట్టినవాడునుసగోత్రస్త్రీయందు బుట్టినవాడును
చండాలులే యనుట - యమస్మృతి "ఆరూఢపతితాపత్యం బ్రాహ్మణ్యాం య
శ్చశూద్రజః । సగోత్రోఢా సుతశ్చైవ చండాలాస్త్రయ ఈరితాః॥" అన
గా మీదజెప్పినట్లే యర్థము - మనువు పుల్కసునిగూడ జెప్పెను "జాతోని
షాదాచ్ఛూద్రాయాంజాత్యా భవతిపుల్కసః । శూద్రాజ్జాతోనిషాద్యాంతు
సవైకుక్కుటకస్స్మృతః । క్షత్తుర్జాతస్తథోగ్ర్యాంతు శ్వపాకఇతిచోచ్యతే।
వైదేహకేన త్వంబష్ఠ్యాముత్పన్నో వేన ఉచ్యతే॥" అనగా క్షత్రియస్త్రీ యందు
శూద్రునికి బుట్టినవాడుక్షత్త - శూద్రస్త్రీయందు క్షత్రియునికి బుట్టినదియుగ్ర
స్త్రీ - ఆక్షత్తకు నీయుగ్రస్త్రీయందుబుట్టినవాడు శ్వపాకుడను చండాలుడు -

విప్రస్త్రీయందు వైశ్యునికి బుట్టినవాడు వైదేహుడు - వైశ్యస్త్రీయందు విప్రు
నికి బుట్టినది యంబష్ఠి యనబడును - ఆవైదేహకునికి నంబష్ఠికిని బుట్టినవా
డు వేనుడనబడును - వీరికి జీవనోపాయములు వసిష్ఠవచన మందున్నది - సూ
తులకు మంత్రిత్వము కాయస్థత్వ మనగా ముత్సద్దిపని దూతికపనియు కుట్టుపని
యనగును - వైదేహకులకు నాటకాంగములలోనటవృత్తి - వేనులకుకర్రలు
చెక్కుట - సానబట్టుట మణిముక్తాదులకు రంధ్రములు వ్రేయుటయును - ఆ
యోగవులకు రాగి యినుము తగరము సీసము వీనిపనియు నాయుధములుచేయు
టయు వానికూపుణను పట్టణములు గట్టుటయును - సైరంధ్రి జాతికి సురయు
మద్యము సీధువు మొదలగు నాసవములు సేయుటవాని నమ్ముటపుష్పఫలాదులన
మ్ముటయును - విశ్వంభరశాస్త్రమందు "విప్రాయాంయస్సుతః క్షత్రాత్సూ
తాఖ్యో గజబంధకృత్ । దమనం తురగాణాంచకుర్యాత్తజ్జీవనంపరం । నృ
పాద్బ్రాహ్మణకన్యాయాం వివాహేషు సమన్వయాత్ । జాతస్సూతస్తునిర్ది
ష్టః ప్రతిలోమవిధిర్ద్విజ ॥" అనగా క్షత్రియుడు పెండ్లాడిన బ్రాహ్మణకన్య
యందు బుట్టినవాడు సూతు డనబడును వానికి గజముల నశ్వముల శిక్షసేయుట
వృత్తియగు ననుట- మరియు వేదమున కనహుఁడైన వానిధర్మములు తెలుసుకొ
ని బోధించును "బ్రాహ్మణ్యాంతు సుతోజాతో వైశ్యాద్వైదేహకస్స్మృతః। పా
షాణకాష్ఠయో శ్శిల్పంతస్య జీవనముత్తమం॥" అనగా బ్రాహ్మణజాతి స్త్రీ
యందు వైశ్యునికి బుట్టినవాడు వైదేహకుడు వానికి రాళ్లు కఱ్ఱలు చెక్కుటప
నియగును - మనువచనము "సూతానామశ్వసారథ్య మంబష్ఠానాంచికిత్సితం।
వైదేహకానాం స్త్రీకార్యం మాగధానాం వణిక్పథః । మత్స్యఘాతో ని
షాదానాం తష్టిరాయోగవస్యచ ॥" అనగా సూతజాతికి గుఱ్ఱముల శిక్షించి
తోలుటయు నంబష్ఠులకు వైద్యము జేయుటయు వైదేహకులకు స్త్రీకార్య
మనగా నంతఃపురమందు నౌకరీ నిషాదులనగా జాలారి వాండ్రకు చేప
వేట ఆయోగవునికి కఱ్ఱలుచెక్కుటయు వృత్తులనుట - ఉశనముని వచనమం
దు "నృపాయాంవైశ్యసంసర్గా దాయోగవఇతిస్మృతః। తంతువాయా భవం
త్యేతే వస్త్రకాంస్యోప జీవినః । శాలికాః కేచిదత్రైవ జీవనం వస్త్రనిర్మి
తం। క్షత్త్రుగ్రపుల్కసానాంతుబిలౌకోవధబంధనే । ధిగ్వణానాంచమర్మకార్యం
వేణానాం భాండవాదనం।చైత్యద్రుమ శ్మశానేషు శైలేషూపవనేషుచ।వసేయు

"రేతేవిజ్ఞాతావర్ణయంతస్స్వకర్మభిః॥" అనగా క్షత్రియస్త్రీయందు వైశ్యునికిబు
ట్టినవాఁడాయోగవుఁడనఁబడును వారే తంతువాయులనఁగ దేవరులు బట్టలునేయు
టవారికివృత్తి - ఇందుశాలికులనఁగ సాలెవాండ్రును గలరువారికినదియె వృత్తి
క్షత్రియస్త్రీయందు శూద్రునికిబుట్టినవాఁడుక్షత్తయనఁబడును శూద్రస్త్రీయందు
నిషాదునికి బుట్టినవాఁడు పుల్కసుఁడు ఇట్లువీరిద్దరువిలోమజాతులగుటచే మధ్య
మందున్నయుగ్రుఁడు నిక్కడవిలోమజాతుఁడేయని స్మృతిమంజరియందున్నది. ఈ
మూఁడుజాతులకును సర్పాదులనువధించుట బంధించుటయు వృత్తియరియు-ధిగ్వ
ణులను నీచజాతులకు చర్మములమ్ముటమొదలగునదియు తుడుములు డప్పు
లుమొదలగునవివాయించుటయు వృత్తియగును - ఇట్టి నీచజాతులు రథ్యా వృ
క్షములయొద్దను కొండలయొద్దను వనములందును తమజాతిచిహ్నములచే సంకేతు
లై నివసింపవలెను - "చండాలశ్వపచానాంతు నిర్గామస్స్యాత్ప్రతి శ్రయః।
అపపాత్రాశ్చ కర్తవ్యాః ధనమేషాంశ్వగర్దభం ॥" అనగా చండాలురకును
శ్వపచులకును గ్రామమునకు వెలిగానివాసము కుక్కలు గాడిదలు వాండ్రకుధన
ము-వారు అపపాత్రులనగా భిన్నపాత్రులుగావలెననగా పెంకులు మొదలగునవి
వాడుకచేతురనుట లేదా వంటపాత్రలు మొదలుగవాండ్రకుండఁగూడదనుట అట్లు
ముందుచెప్పబడును"అన్నమేషాంపరాధీన"మని- లేదా వారిచేతిలో నున్నపా
త్రమందన్నాదులీఁగూడదు మరేమనిన భూమిపైనుంచిన నీవచ్చుననుట "వాసాం
సిమృతచేలాని భిన్నభాండేచ భోజనం। కార్ష్ణాయసమలంకారః పరివ్రజ్యాచ
నిత్యదా॥"అనగా శ్మశానమందిచ్చుశవవస్త్రములుగట్టుట పెంకులు మొదలగువా
నిలో భోజనమునినుముచే నిర్మించిన నగలు నిత్యమునొకచోనుండకతిరుగుటయు
వృత్తులు - "నతైస్సమయమన్విచ్ఛేత్పురుషోధర్మమాచరన్ । వ్యవహారోమి
థస్తేషాం వివాహస్సదృశైస్సహ । అన్నమేషాంపరాధీనం దేయంస్యాద్భిన్న
భాజనే । రాత్రౌనవిచరేయుస్తే గ్రామేషు నగరేషుచ । కార్యార్థం విచరే
యుర్వాచిహ్నితారాజశాసనైః । అబాంధవంశవంచైవ నిర్హరేయు రితిస్థి
తిః।వధ్యాంశ్చహన్యుస్సతతం యథాశాస్త్రం నృపాజ్ఞయా । వధ్య వాసాంసి
గృహ్ణీయుశ్శయ్యాశ్చాభరణానిచ । బ్రాహ్మణార్థేగవార్థేవా దేహత్యా
గోనుపస్కృతః । స్త్రీబాలాభ్యవపత్తౌచబలినాంసిద్ధికారణం॥" అనగాధర్మా
చరణము జేయుపురుషుడు వారితో వ్యవహారము చేయగూడదు వ్యవహారము

గాని వివాహముగాని వాళ్లలో పరస్పరముసమానులతోగావలెను వాళ్ల కన్న మునితరులీవలెను ఇచ్చునపుడు భిన్నపాత్రయందీవలెను రాత్రులందువాళ్లు గ్రామములలో దిరుగుటయెకూడదు లేదా రాజాజ్ఞచే చిహ్నములధరించి కార్యార్థముతిరుగవచ్చును దిక్కులేని శవములవాళ్లుతీసుకొనిపోవలెను రాజాజ్ఞచేనురిదీయవలసినక్రైదీలను జంపవలెనుఅట్లు చంపబడినవారి వస్త్రములు శయ్యలు నాభరణములును వాళ్లుపుచ్చుకొనవలెను - ఇకవాళ్లకు సుగతియెట్లనిన బ్రాహ్మణునికిగాని గోవుకుగాని స్త్రీబాలురకుగాని యుపద్రవమువచ్చునపుడు వారి రక్షించుటకు ధనాదులపేక్షింపకయే దేహత్యాగముజేసిరేనిసుగతిగల్గుననుట- ఉశనసు వచనము - "సీసమాభరణం తేషాంకాలాయసమథాపివా । వధ్రీం కంఠే సమాబధ్య ఝల్లరీకచ్ఛతోపివా । మలాపకషణంకుర్యుః పూర్వాహ్ణాపరి శుద్ధికం । పిండీభూతావసెయుస్తెనోచేద్వ్యాధ్యావిశేషతః॥" అనగా సీసము నుక్కును వీనిచే జేయబడినవస్తువులలంకారము కంఠమందుతోలుపట్టిధరింపవలెను లేదా ఝల్లరియనువాద్యము మొలను గట్టుకొనవలెనునిత్యముప్రాతః కాలమందు గ్రామములోని రోడ్లుపాయఖానాలుతుడువవలెను వాళ్లు గ్రామములోనున్నపుడునొకవైపు ప్రోగుగానుండవలెనుగాని చెదిరియుండగూడదు అట్లున్నచో శిక్షింప వలెను - అట్లువ్రాత్యులకు బుట్టినవారును శూద్రసములు- వారెవ్వరనినమనువచనము - "వ్రాత్యాత్తు జాయతేవిప్రాత్ పాపాత్మాభృజ్జకంటకః । ఆవంత్యవాటధానౌచ పుష్పశేఖరఏవచ॥" అని అనగా గాయత్రీపతితుడైన వ్రాత్యుడైన విప్రునికి విప్రస్త్రీయందుబుట్టినవాడు భృజ్జకంటకుడు ఆవంత్యవాటధానాది సంజ్ఞలచేనతడె పిలువబడునని మేధాతిథివ్యాఖ్యానము ఇతరులు భృజ్జకంటకునికి విప్రస్త్రీయందుబుట్టినవాడావంత్యుడు వానికట్టి స్త్రీయంబుట్టినచో వాట ధానుడనబడును వానికివిప్రస్త్రీయందు బుట్టినవాడుపుష్పశేఖరుడనియంద్రు-ఇట్లుముందును దెలియునది - విశ్వంభరశాస్త్రమందు వీరి జెప్పి "ఏతైస్తు జీవనార్థాయ కార్యంవిష్ణ్వాదిపూజనం । నృత్యగీతాది వాదిత్రశంఖవీణాది వాదనం॥" అనగా వీరలకు దేవాలయమందు శివవిష్ణ్వాది పూజయు నృత్యముగానము వాద్యములు శంఖవీణాదులువాయించుటయు నివిజీవనార్థమైన వృత్తులు - "ఝల్లోమల్లశ్చరాజన్యా ద్వ్రాత్యాద్విచ్ఛిబిరేవచ । నటశ్చకరణశ్చైవ ఖసోద్రమిడ ఏవచ॥" అనగా వీరువ్రాత్యుడైన నక్షత్రియునికి క్షత్రియస్త్రీయందుబుట్టినవారనితా

త్పర్యము-ఇచ్చటకరణుడనగా మీదజెప్పిన శూద్రస్త్రీయందు వైశ్యునికిబుట్టినయ
సులోమజునికంటెభిన్నుడు - "వైశ్యాత్తుజాయతేవ్రాత్యాత్సుధన్వాచార్యఏవచ।
కారూషశ్చ విజన్మాచ మైత్రస్సాత్వత ఏవచ॥" అనగా వ్రాత్యుడైన వైశ్యునికి
వైశ్యస్త్రీయందుబుట్టినవాండ్రు సుధన్వుడు నాచార్యుడు కారూషుడు విజన్ముడు
మైత్రుడు సాత్వతుడు ననబడుదురు - ఆదిత్యపురాణమందు "బ్రాహ్మణ్యాం
బ్రాహ్మణాద్వ్రాత్యాజ్జాయతే భృజ్జకంటకః । ఆవంత్యవాటధానౌచ పు
ష్పశేఖర జాతయః । ఆభిచారిక కర్మాణ్యత్ర భృజ్జకంటకి నోశనం । మంత్రౌ
షధీశాస్త్రవాణాం సంముఖీకరణాన్యతె । కుర్వంతి రాజ్ఞాంహితతస్తైనైవావిక్రి
తాఃపరె॥" అనగా వ్రాత్యుడైన విప్రునికి విప్రస్త్రీయందుబుట్టినవాడు భృజ్జకం
టకు నావంత్యవాటధానులు పుష్పశేఖరుడు ననుజాతులువీనికిరాజాజ్ఞచే నభిచా
రమనగనితరుల బాధించు ప్రయోగములు సేయుటయు మంత్రౌషధాదులచే శ
త్రువులను ననపరాధులైన యితరులను వశీకరించుటయు వృత్తులు "రాజ్ఞీషుక్ష
త్రియాద్వ్రాత్యాజ్ఝల్లమల్లనటాఝషాః । అవిద్ధిబీకాః కరణాద్రమిడాస్సంతి
భూరిశః । విజ్ఞేయాః పరరాష్ట్రాణాం తైశ్చరాజాజ్ఞ యాక్రియాః। ఖసోమల్ల
స్తథావృత్తం మిత్రామిత్రత్వమేవచ। వైశ్యస్త్రీషుతథావ్రాత్యాద్వైశ్యాత్కా
రూషకోభవేత్ । చతుష్పథేశ్మశానేచ సభవేన్మిత్రమండలం॥" అనగా వ్రా
త్యుడైన క్షత్రియునికి క్షత్రియస్త్రీయందు ఝల్లుడు మల్లుడు ఝషుడు అవిద్ధిబీకు
లు కరణులుద్రమిడులునని యనేకులు పుట్టిరి - వారికిరాజాజ్ఞచే శత్రురాజ్య
ములక్రియలు తెలియుటవృత్తి - ఖసజాతికి మల్లజాతికిని వృత్తాంతములు దెచ్చు
టయు మిత్రత్వము విరోధము ఘటించుటయు వృత్తులు - వ్రాత్యుడైన వైశ్యు
నికి వైశ్యస్త్రీయందుబుట్టినవాడు కారూషకుడు వానికి చతుష్పథములందుశ్మ
శానములందును జరిగెడు వృత్తాంతములరాజాజ్ఞచే దెలుసుకొనుటవృత్తి"మా
తృమండనః" అనుపాఠమందు దేవీపూజవృత్తియనుట - "సుధన్వాచార్యస్త్వప
రోభవేద్రుద్రస్యపూజకః । తృతీయశ్చ విజన్మాఖ్యస్సూతికావేశ్మపూజకః।భూత
ప్రేతపిశాచాంశ్చ పూజయేద్రాజశాసనాత్ । సాధ్యానాంపూజకోమైత్రశ్చై
త్యాదీనాం చతుర్థకః । పంచమస్సాత్వతోనామ విష్ణోరాయతనార్చకః॥"అ
నగా సుధన్వాచార్యుడను మరియొకడు రుద్రపూజకుడగును - విజన్ముడను మూ
డవవాడు సూతికాగృహదేవతను బూజించువాడు రాజాజ్ఞచే భూతప్రేత పి

శాచాదులనుగూడను బూజించును - మైత్రుడనునాల్గవ వాడు సాధ్యులను రథ్యావృక్షములందున్నయక్షులను బూజించువాడు - సాత్వతుడనునైదవవాడు విష్ణుదేవాలయమందర్చకుడు గావచ్చును - మరియునిట్టివ్రాత్యజుల కన్యోన్యసంకరమైనచో మరియు నీచజాతులు పుట్టును-అట్లుమనువచనము "యథైవ శూద్రో బ్రాహ్మణ్యాం బాహ్యంజంతుం ప్రసూయతే । తథాబాహ్యంతరంబాహ్యశ్చాతుర్వర్ణ్యే ప్రసూయతే." అని యనగా శూద్రుడు బ్రాహ్మణస్త్రీయందువర్ణబాహ్యుడైన చండాలుని గన్నట్లు ఆబాహ్యుడునుచతుర్వర్ణస్త్రీలయందు మరి కొందరు బాహ్యులగునునట- వర్ణజులకన్యోన్యసంకరమైనచో భేదములసంఖ్యనుమనువు చెప్పెను - "ప్రతికూలం వర్తమానా బాహ్యాబాహ్యంతరాత్పునః । హీనాహీనాత్ప్రసూయంతేవర్ణాఃపంచదశైవతు॥" అనగా బాహ్యులైనచండాలాదులు నాల్గువర్ణముల స్త్రీలయందుదమకంటెనీచజాతుల బుట్టింతురు తిరుగవారునుచ్చనీచస్త్రీలయందు నీచజాతులనుచ్చజాతులగంద్రు-అవి పదునైదగుచుండును ఎట్లనిన - విప్రునికనులోమజులేయగును శూద్రునకు విలోమజులేయగును - మధ్యములైన క్షత్రియవైశ్యులకు రెండువిధములును గలవు-అందు క్షత్రియునికి వైశ్యశూద్రస్త్రీలయందనులోమజులిద్దరు - విప్రస్త్రీయందు విలోమజుడొక్కడే వైశ్యునకు విప్రక్షత్రస్త్రీలయందు విలోమజు లిద్దరు శూద్రస్త్రీయందనులోమజుడొక్కడే - ఇకశూద్రునకు విప్రాదిస్త్రీలయందు క్రమముగ చండాలుడు క్షత్తయునాయోగవుడునని మువ్వురు చండాలునికి విప్రాదిస్త్రీలయందు నల్గురు - ఇట్లుక్షత్తకునాయోగవునికిని నల్గురేసి వెరసి పండ్రెండుగురు పుత్రులు తండ్రులు ముగ్గురునని పదునైదుగురు - అట్లు వైశ్యునికి క్షత్రియస్త్రీయందు మాగధుడు విప్రస్త్రీయందు వైదేహకుడు శూద్రస్త్రీయందు కరణుడనననులోమజుడునని ముగ్గురు సంకరులు వారిచే విప్రాది స్త్రీలు నల్గురి యందును ప్రత్యేకముగబుట్టినవారు నల్గురేసి గనుక వెరసి పండ్రెండుగురుపుత్రులు తండ్రులు ముగ్గురు గలసి పదునైదుగురు - అట్లుక్షత్రియునికి వైశ్యస్త్రీయందు మాహిష్యుడు శూద్రస్త్రీయందునుగ్రుడు విప్రస్త్రీయందు విలోమజుడు సూతుడు ఈముగ్గురికి ప్రత్యేకముగ చతుర్వర్ణస్త్రీలయందు బుట్టినవారు నల్గురేసి గనుక పండ్రెండు గురుపుత్రులు తండ్రులుముగ్గురుగలసిన పదునైదుగురు - అట్లువిప్రునికిముగ్గురనులోమజపుత్రులుమూర్ధావసిక్తుడునంబష్ఠుడు పారశవుడుననునీసంక

రులకు నాల్గువర్ణముల స్త్రీలయందు ప్రత్యేకముగ నల్గురేసీ పుత్రులుగాన పం
డ్రెండుగురు తండ్రులుగలసి పదునైదువిధములు- ఇట్లిరువదిసంకరజాతులు-మొద
టినాల్గువర్ణములతోనరువదినాల్గుజాతులు - జాతివివేకమందుమరియొకరీతి ను
న్నది - “అనులోమ్యేన వర్ణానాం షణ్ణారాస్సం ప్రకీర్తితాః । ప్రాతిలోమ్యే
న తేషట్ స్యురిక్కి ద్వాదశ భేదతః । ఏతేద్వాదశ మిశ్రాస్తుచత్వారింశ ద్విమిశ్రి
తాః । అష్టౌచయేస్యుర్భేదాస్తేషష్టిర్ద్వాదశసంయుతాః । హతాస్తే షష్టి
సంఖ్యాత్తైష్షట్త్రింశచ్ఛాతసంఖ్యయా। భేదాస్సం కరజాతీనాం బహవస్స్యుస్తతః
పరే॥ ” అనగా బ్రహ్మక్షత్రవైశ్యులకనులోమజులాగుఱరు క్షత్రవైశ్యశూద్రుల
కు విలోమజు లాగుఱరుబెరసి పండ్రెండుగురు వీరుప్రత్యేకముగ నాల్గుజాతుల
స్త్రీలయందు నల్గురేసి పుత్రులగనినచో నలుబది యెనిమిది భేదములు తండ్రులు
పండ్రెండుగురును గలసి యరువది భేదములు ఈయరువదిభేదములకు సంకరము
చే నొకొక్కటి యరువదియైనచో మూడువేలయారునూరు భేదములగును అటు
పైని బహుభేదములగును- వీరందరు శూద్రసములు - అట్లుమనువచనము “శూ
ద్రాణాంతు సధర్మాణస్సర్వేఽపధ్వంసజాస్స్మృతాః॥” అనియపధ్వంస జా
అనగా వ్యభిచారముచే బుట్టిన సంకర జాతులందరు శూద్రునితో సమాన ధర్మ
ము గలవారనుట - సంకరజాతులస్వరూపము జీవికలు నాదిపురాణ మందున్న
వి - “మూర్ధావసిక్తో విప్రాద్యః క్షత్రియాయాం ప్రసూయతే । సకరోతి మ
నుష్యాణాంచికిత్సాంరోగిణామపి। బ్రాహ్మణాచ్ఛూద్రకన్యాయాం భవేత్పారశ
వస్తుసః । నిషాదోమత్స్యఘాతిత్వంచక్రే రాజాజ్ఞయాసదా । బ్రాహ్మణేనో
గ్రకన్యాయామంబష్ఠోనామ జాయతె । సకరోతి మనుష్యాణాం చికిత్సాం రో
గిణామపి । బ్రాహ్మణేన తథాంబష్ఠ్యామాభీరోజాయతే సుతః । గోజీవిర
క్షాంకురుతె సచరాజ గృహేష్వపి । ఆయోగవ్యాం బ్రాహ్మణాత్తు జాయతే
ధిగ్వణోనరః । సచర్మకారో విజ్ఞేయోగహీతశ్చర్మజీవనః। ఏతేమాతృ సధ
ర్మాణోన పితుః పుత్రకాశ్చషట్॥” అనగా విప్రునికి క్షత్రస్త్రీయందు మూ
ర్ధావసిక్తుడు వానికి రోగుల చికిత్సయు నాయుధ జీవనమును వృత్తులు । బ్రా
హ్మణునికి శూద్రస్త్రీయందు పారశవుడు వీడే నిషాదుడనగ జాలరి , చేపల
వేటచే జీవించును।బ్రాహ్మణునకుగ్రకన్యయందంబష్ఠుడు గల్గును వానికి వైద్యము
వృత్తి - బ్రాహ్మణునికి వైశ్యస్త్రీయందును క్షత్రియునికి శూద్రస్త్రీయందు

ను గల్గువారు గూడనంబష్ఠు లనబడుదురు - బ్రాహ్మణునకం బష్ఠ స్త్రీయందు
బుట్టిన వాడు ఆభీరుడనబడును ఇదిఆలగొల్ల జాతి గోజీవనమును రాజగృహరక్ష
ణమును వృత్తులు। బ్రాహ్మణున కాయోగవియనగా వైశ్య స్త్రీయందుశూద్రున
కు బుట్టినగన్య దానియందు బుట్టె నేని ధిగ్వణజాతి యనబడును వాడే చెమారీ చ
ర్మములపనిచేజీవించును - నింద్యజీవనుడు। ఈయాగుర్గురు ననగామూర్ధా
వసిక్తపారశవాం బష్ఠాభీర చర్మకారులును మీదజెప్పిన యవరోటుడును వీరు
తల్లిజాతిలో జేరుదురుతండ్రికి పుత్రులుగానేరరు-అందుమూర్ధావసిక్తాంబష్ఠని
షాదులు ముగ్గురునాల్గు వర్ణముల స్త్రీలయందును ప్రత్యేకముగ నల్గురేసిపుత్రు
లగనిరేని బన్డ్రెండుగురగుదురు తండ్రులుముగురు గలసి పదునైదుగురు మొదటి
విప్రుడొకడు జెరసి పదారుగురు। అందుమూర్ధావ సిక్తునికి విప్రస్త్రీయం
దు విలోమజుడొకడు క్షత్రియాదులం దనులోమజులు ముగ్గురు వెరసి నల్గురు - ఇ
ట్లంబష్ఠనిషాదులకునైనచో బన్డ్రెండుగురు - తండ్రులుముగ్గురు జెరసి పదునై
దుగురు - వ్రాత్యుడైన విప్రుడుగాని యవరోటుడుగాని కలసి పదారుగురు-"ద
స్యుసంజ్ఞాభవంత్యేతె మాతృవత్కర్మ కారిణః" వీరందరు దస్యువులనబడుదు
రు తల్లిజాతిలో జేరుదురు- "రాజ్ఞో బ్రాహ్మణకన్యాయాం సూతో వర్ణస్తుజా
యతే। సరాజ్ఞామశ్వసారథ్యం చక్రేదక్షశ్చ నిత్యశః। సూతః ప్రజాపతి స్త్వ
న్యో మాయారూపీజనార్దనః। వక్తా వేదాది శాస్త్రాణాం పురాణానాంచ
సస్మృతః॥" అనగా శౌనకాది ఋషులకు బురాణములు వేదార్థములు చెప్పు
సూతుడు సూతజాతికాడుమాయచే నవతరించిన భగవంతుడు - ఉగ్ర సంజ్ఞ
యు నట్లనెరెండు విధములుగా నున్నది "సూతపుత్ర ఉగ్రశ్రవాస్సౌతిః పౌరాణి
కోపిచ॥" అని అనగా సూతపుత్రుడు ఉగ్రశ్రవుడను వాడును పౌరాణికుడు న
గును - అట్లు "క్షత్రియాద్వైశ్యకన్యాయాం మాహిష్యోనామజాయతే। నక్షత్ర
గాన నృత్యజ్ఞో ధనానాం పరిరక్షితా। రాజ్ఞస్తుశూద్రకన్యాయా ముగ్రాఖ్యో
నామజాయతే। మగాంతః పురకోశానాం రక్షాంవిప్రేషు వాచనం। ఉగ్రో
దుష్టశ్చదస్యూనాం కశ్చిదన్యోపివిద్యతే। సూతమాహిష్యకోగ్రాస్తు త్రయో వ
ర్ణచతుష్టయాత్। ఏకైకశస్తుచతురో జనయంతి సుతానపి। ఆత్మనాసహరా
జ్ఞాతు తత్రషోడశసంతితే॥" అనగాక్షత్రియునికి వైశ్యకన్యయందు బుట్టినవాడు
మాహిష్యుడు వానికి నక్షత్రజ్ఞానము నృత్యగీతములును ధనరక్షణమునువృత్తులు -

అట్లుక్షత్రియునకు శూద్రకన్యయం దుగ్రుండుగల్గును వానికి కోట యంతఃపురము ధనము వీనిరక్షణము విప్రులచే జదివించుటయుపని - మరియుదొంగలలో దుష్టుడగునుగ్రుడొకడు గలడు - అట్టిసూత మాహిష్యకోగ్రులు ముగ్గురును నాల్గు వర్ణముల స్త్రీలయందు నల్గురేసి పుత్రులగనిరేని పంద్రెండుగురు తంద్రులుముగ్గురు తాతయగు క్షత్రియుడును గలసి పదారుగురు- దేవలవచనము - "దేవబ్రాహ్మణబాలస్త్రీదీనాంధ కృపణైస్తుయత్ । ఉపార్జితంధనంతస్య పరిత్యాగాత్తు దస్యవః॥" అనగా దేవతలు బ్రాహ్మణులు బాలురుస్త్రీలు దీనులునంధులుకృపణులు వీరిచే నార్జింపబడిన ధనము వారియనంతరమున దస్యువులకుజేరును - "బ్రాహ్మణ్యా మథవైశ్యేన వైదేహోనామజాయతే।రక్షితారాజదుర్గాణాం తద్వృత్తి పరసంయుతః । క్షత్రియాయాంతు వైశ్యేనముచుకోనామతోభవేత్। జలేస్థలేచయోమార్గ స్తత్రరక్షాంకరోతిసః । రాజదూతో వాద్యజీవో భవేత్కీర్తి ప్రకాశకః । వైశ్యేనశూద్ర్యాంకరణో వర్ణస్యాన్యత్వ్రికరోతిసః। దుర్గాంతః పురగంజానాం రక్షాం బ్రాహ్మణసంగ్రహం।వైదేహమాగధావేతా కరణశ్చైతితేత్రయః । వర్ణేభ్యః పూర్వవత్పుత్రాన్ జనయంతివిమోహితాః । ఏతేద్వాదశ విద్యంతే మూలప్రకృతిభి ర్యుతాః । భవంతి పంచదశవైవైశ్యాష్షోడశకోభవేత్ । దుష్టానివైశ్యకర్మాణి తేపికుర్వంతి దస్యవః॥" అనగా బ్రాహ్మణస్త్రీయందు వైశ్యునకు వైదేహుడు - వానికిరాజాజ్ఞచే గోటసంరక్షించుటవృత్తి। అట్లుక్షత్రియస్త్రీయందు వైశ్యునికి ముచుకుడుగల్గును వానికిజలస్థలమార్గములందు రక్షణము దూత్యము వాద్యముస్తుతి పాఠమును జీవికయగును।అట్లుశూద్రస్త్రీయందు వైశ్యునకు బుట్టువాడు కరణుడు వానికి బ్రాహ్మణులు గోటయు నంతఃపురము సొరాయిల్లు వీనిరక్షణమువృత్తి - ఈవైదేహమాగధ కరుణులు ముగ్గురును నాల్గుజాతుల స్త్రీలయందు బ్రత్యేకము బుత్రులగనిరేని బండ్రెండుగురగుదురు - మొదటితంద్రులతో బదునైదుగురు తాతయగు వైశ్యునితో బదారుగురు - వీరుదుష్టమైన వైశ్యవృత్తి జేతురు - ఇకశూద్రునికి బ్రాహ్మణస్త్రీయందు బుట్టెనేని చండాలుడగును అట్లువచనము "బ్రాహ్మణ్యామథ శూద్రేణ చండాలస్స్యాజ్జుగుప్సితః । సచక్రే రాజమార్గాది శోధనం చకుకర్మచ । రాజస్త్రియాంచశూద్రేణ క్షత్తామైందశ్చజాయతే । శ్వావిధ్య మధగోధానాంసచక్రేవధ బంధనం । ఆయోగవస్తుశూద్రేణ వైశ్యాయాంతు భ

వేత్తునః । తక్షాస్థపతిరిత్యుక్తో రాజ్ఞాంవేశ్మ కరస్సదా । ఆయోగవ స్తథాక్షుత్తాచండాల శ్చేతితే త్రయః । చతుర్వర్ణాసు తనయాన్ జనయంత్యథ పూర్వవత్ । శూద్రేణ సహితాస్తేషు సంతిషోడశసంఖ్యయా । దుష్టానియాని కర్మాణితేపి కుర్వంతి దస్యవః ॥ " అనగానట్లు విప్రస్త్రీయందు శూద్రునకు బుట్టిచండాలుడగు వానికి నిందితమైన రోడ్లుదుడుచుట మొదలగు కర్మవృత్తి- అట్లు క్షత్రియస్త్రీయందు శూద్రునికి బుట్టినవాడు క్షత్తయుమైందుడనబడును ఉడుములు నేదు బందులు మొదలగువాని బట్టుటయు వధించుటయు వానికివృత్తులు అట్లు వైశ్యస్త్రీయందు శూద్రునికి బుట్టువాడా యోగవుడువాడు తక్షయనగా కఱ్ఱలుచెక్కుడువాడు స్థపతియనగ రాతిపని జేయువాడు ననబడును రాజగృహములుకట్టుట వానికివృత్తి - ఇట్టియాయోగవుడు క్షత్తయు చండాలుడును ముగ్గురు నాల్గువర్ణములస్త్రీలయందు బుత్రులగనిరేని పండ్రెండుగు రదురు తండ్రులు ముగ్గురు తాతయగు శూద్రుడును గలసి పదారుగురు - వీరుదస్యువులైదుష్టకర్మలు చేయుదురు - "ఏతేవిప్రాదయోజ్ఞేయా శ్చతుష్షష్టిషుయోనిషు। ఉత్పాదయంతి సదృశాన్ సంకీర్ణానన్య యోనిషు॥" అనగా మీదజెప్పినవిప్రక్షత్రవైశ్యశూద్రులు కూటస్థులుగాగల సంకీర్ణభేదములు పదారేసియు గలసియరువది నాలుగుభేదములలో నొక్కొక్కడు భిన్నజాతిస్త్రీలయందరువది ముగురియందు బుత్రులగనినచో నరువదిమూడు భేదములగును తనజాతిస్త్రీలయం దితరులరువది ముగ్గురును బుత్రులగనిరేని మరియు నరువది మూడగును ఇట్లొకొక్కనికి నూటయిరువదారుభేదములువచ్చినవి గనుక నరువది నాల్గింటిచే నూటయిరువదారురెట్టించినచో దొమ్మిదివేలయారుదూటయరువదెనిమిది సంకర జాతులగుచున్నది-వారలకునన్యోన్యసంకరముచే నగుభేదములనంతము గనుక విస్తరభయమునుండె విచారింపబడవు - మనువచనము "శనకైస్తుక్రియాలోపాదిమాః క్షత్రియజాతయః । వృషలత్వంగతాలోకే బ్రాహ్మణాతిక్రమేణచ । వ్యభిచారేణ వర్ణానా మవేద్యావేదనేనచ।సంగేన ధర్మత్యాగేన జాయతేవర్ణ సంకరః॥" అనగా క్రమముగా కాలదౌర్బల్యముచే గర్మలోపము గలిగి వర్ణధర్మములు నడిపించుటకు సమర్థులైన క్షత్రియులు సహితము బ్రాహ్మణులమన్నింపక శూద్రత్వమునొందిరి కనుక వర్ణముల కన్యోన్య వ్యభిచారము చేతను దుష్టవివాహములచేతను మ్లేచ్ఛాదుల సాంగత్యముచేతను ధర్మ మాచరింపకుం

డుటచేతను వర్ణసంకరము గల్గినదనుట - అందుగొందరు మనువుచే జెప్ప బడిరి “ప్రసాధనోపచారజ్ఞ మదాసందాసజీవినం । సైరంధ్రిం వాగురావృత్తిం సూతేదస్యుమయోగవీ॥” అనగా శూద్రునకు వైశ్యస్త్రీయందుబుట్టినకన్యఆయోగవియనబడునది యలంకరించుట పాదసేవయు మొదలగు నౌకరీచేయనేర్పు గలసైరంధ్రిజాతిని వలచే జీవించుజాలరిని దస్యువునుగన్నది - దస్యువులనగవర్ణసంకరజులు మనువుచే చెప్పబడిరి - “పౌండ్రకాశ్చౌండ్రద్రమిడాః కాంబోజాయవనాశ్శకాః । పారదాః పల్హవాశ్చీనాః కిరాతాదరదాస్తథా। ముఖబాహూరుజాతానాంయాలోకే జాతయోబహిః । మ్లేచ్ఛవాచోర్యవాచోవా సర్వేతేదస్యవస్స్మృతాః॥” అనగా పౌండ్రకులు మొదలుగదరదుల పర్యంత మగు వేదబాహ్యమగు మ్లేచ్ఛ భాషగలవారును బ్రహ్మక్షత్ర వైశ్యులకు భిన్నులైన యయ్యర్ణవాక్కులనగ లేదా విరుద్ధభాషగలవారునుదస్యువులనబడుదురు. వసిష్ఠుడు వృత్తివేరుగజెప్పెను. “సైరంధ్రీణాం సురామద్యసీధుకరణం తద్విక్రయః పుష్పఫలశాకవిక్రయశ్చ॥” అనగా సురామద్యసీధువులను మద్యభేదములనిర్మించుటయు నమ్ముటయు పుష్పఫలశాకాదులమ్ముటయు వృత్తులు సైరంధ్రజాతినడుచుననుట - మనువచనము- “మైత్రేయకంతువైదేహూమాధూకంసంప్రసూయతె । నౄన్ప్రశంసత్యజస్రం యోఘంటావాదోరుణోదయే।భవంత్యాయోగవీష్వేతే॥” అనగా వైశ్యస్త్రీయందు శూద్రునకుబుట్టినయయోగవియను స్త్రీయందు విప్రస్త్రీయందు వైశ్యునికిబుట్టిన వైదేహకుడు పుత్రుని గనె నేనివాడుమాధూకుడనబడును వానికి నరులనెల్లపుడు ప్రశంసించుటయు సూర్యోదయమునందు ఘంటమ్రోయించుటయువృత్తులు - నిషాదోమార్గరంసూతె దాశనౌకమర్జీవనం । కైవర్తమితియంప్రాహు రార్యావర్త నివాసినః॥” అనగా క్షత్రియస్త్రీయందు శూద్రునికి బుట్టునిషాదునికినయోగవియందుబుట్టినవాడు మార్గరుడు దాశుడు కైవర్తుడు ననబడును నావలు నడిపించుటజీవనము- మరియు మనువచనము - “ఆభీరోంబష్ఠకన్యాయామాయోగవ్యాంతు ధిగ్వణః ॥” అనగా వైశ్యస్త్రీయందు విప్రునికిబుట్టినస్త్రీ అంబష్ఠిదానియందు విప్రునకు బుట్టువాడు ఆభీరుడు అనగా ఆలగొల్లజాతి ఇది పూర్వమనులోమజాతిప్రసంగములో మీదజెప్పబడినది - జాతివివేకమందు “వర్తనంగోమహిష్యాది పోషయేత్తృణవారిభిః । పయోదధిఘృతంతక్రం విక్రేతవ్యం ధనార్థిభిః॥” అనగా గో

వులు గేదెలు మొదలగువాని తృణజలములచే బోషించుచు వానిపాలుపెరుగునే యి చల్లమొదలగునవి విక్రయించుట యాభీరజాతికి వృత్తి మరియు వీనియన్నము దినవచ్చునని యాజ్ఞవల్క్యుడు చెప్పెను "శూద్రేషు దాసగోపాల కులమిత్రార్ధసీరిణః । భోజ్యాన్నానాపి తస్యైవ యశ్చాత్మానం నివేదయేత్॥" అనగా శూద్రులలో దాసుడు గోపాలకుడు మిత్రుడు వ్యవహారప్రయోజనము గలవాడు- రైయతు- అనగా దనభూమిదున్నువాడు నాపితుడనగ - మంగలియు ఆత్మనివేదనము అనగా నీవాడనని సమర్పించువాడునువీరియన్నము దినవచ్చునుట - శూద్రాన్నభక్షణమందు మనువచనము - "రాజాన్నంతేజ ఆదత్తేశూద్రాన్నం బ్రహ్మవర్చసం । ఆయుస్సువర్ణకారాన్నం యశశ్చర్మావకర్తినః । భుక్త్వాతోన్యతమస్యాన్న మమత్యాక్షపణంత్ర్యహం । మత్యాతుభక్షణే కృచ్ఛ్రంరేతోవిణ్మూత్రమేవచ॥" అనగా రాజాన్నము దినినచో తేజస్సుపోవును శూద్రాన్నముభుజించెనేని బ్రహ్మవర్చసమనగ నాచారమునధ్యయనము జెడును స్వర్ణకారుడనగ కంసాలియన్నముదిన్నయెడ నాయుష్యమేతరుగునుచండాలునియన్నము భక్షించెనేని జన్మమేవ్యర్థమగును కనుక వీరిలో నొకరి యన్నమునజ్ఞానముచే భక్షించెనేని మూడుదినములుపవాసము బుద్ధిపూర్వముగభక్షించెనేని కృఛ్రవ్రతము సేయవలెను- ఇకశంఖస్మృతిమాత్రము "శూద్రాన్నంబ్రాహ్మణోభుక్త్వా తథారంగావతారిణః । చికిత్సకస్యక్రూరస్య తథాస్త్రీమృగజీవినః । చండాలాన్నం భూమిపాన్న మజజీవిశ్వ జీవినాం । శౌండికాన్నం సూతికాన్నం భుక్త్వామాసం వ్రతంచరేత్॥" అని యున్నది అనగా శూద్రాన్నమునటునియన్నము వైద్యునియన్నము ఘాతకునియన్నము స్త్రీసంపాదించిన జీవించువానియన్నము మృగములచే జీవించువాని యన్నము చండాలు నన్నము రాజాన్నము మేకలు కుక్కలు మొదలగువానిచే జీవించువారియన్నము కల్లునమ్మువానియన్నము సూతికాన్నమనగ నాశౌచము గలవారి యన్నముభుజించెనేని నొకమాసము గోమూత్రయావకములు భక్షించుచు వ్రతముజేయవలెనని విశేషమున్నదిగాని యది యనేకావృత్తులు భుజించినచో నని యెరుంగునది - ఆమాన్నము భక్షించెనేని నందుమూడవభాగము చేయవలెను ఏమనిన మాధవీయమందు విష్ణువచనములో చండాలాన్నము బియ్యముమొదలగు నామద్రవ్యము దిన్నచో త్రిరాత్రోపవాసము సిద్ధాన్నముదిన్నచో పరాకకృఛ్రమని ఆమమందుస్వల్ప

ప్రాయశ్చిత్తము జెప్పబడినది- ఆపత్కాలమందు బరాశరవచనము-"ఆపత్కాలేతువిప్రేణ భుక్తంశూద్రగృహేయది।మనస్తాపేనశుధ్యేతద్రుపదానాంశతం జపేత్॥" అనగా నాపత్కాలమందు విప్రుడు శూద్రగృహమందన్నముదినినను పశ్చాత్తాపము నొందెనేని శుద్ధియగును లేదా ద్రుపదాదివయను మంత్రము నూరు మారులు జపించునది - అనునిదియామద్రవ్యపరము ఏమనిన "నాద్యాచ్ఛూద్రస్యపక్వాన్నం విద్వాన్న శ్రాద్ధినోద్విజః । ఆదదీతామమేవాస్మాదవృత్తావేకరాత్రకమని॥" మనువచనము - అనగా శూద్రుని గృహమందుశ్రాద్ధాతిరిక్త కాలమున బక్వాన్నము ద్విజుడు భక్షింపగూడదు శ్రాద్ధమందైనను నామాన్నమునే గ్రహింపవలెను ఆపత్కాలమందుభక్షించెనేనినొకరాత్రియుపవాసమనుట- ఇట్లుండగా మీదవ్రాసిన యాజ్ఞవల్క్యవచనము"శూద్రేషుదాస గోపాలకుల మిత్రార్ధసీరిణః । భోజ్యాన్నానాపితశ్చైవ యశ్చాత్మానం నివేదయేత్॥" అనియుమరియు దేవలవచనము - "స్వదాసోనాపితోగోపఃకుంభకారః కృషీవలః । బ్రాహ్మణైరపిభోజ్యాన్నాః పంచైతే శూద్రయోనయః॥" అనియునుభోజ్యాన్నత్వము విధించుట యన్నమునకు దగినద్రవ్యము గ్రహింపవచ్చు ననుటగాని సిద్ధాన్నము భుజింపవచ్చుననుటగాదు - ఇకభవిష్యవచనము"ఉపక్షేపణ ధర్మేణ శూద్రాన్నంయఃపచేద్ద్విజః । అభోజ్యంతద్భవేదన్నం సచ విప్రః పురోహితః॥" అనగాదనకుగా వండుటకు శూద్రుడు వస్తువులిచ్చినపుడు ద్విజుడు వండెనేని నదిభుజింపగూడదు అట్టిశూద్రపురోహితుడైన విప్రుడు నభోజ్యాన్నుడనియన్నదిగాని - అదిద్విజ శుశ్రూషజేయని శూద్రుని పరముకనుకనే"త్రిషు వర్ణేషుకర్తవ్యం, పక్వభోజనమేవచ । శుశ్రూషామభిపన్నానాం శూద్రాణాంచ వరాననే"యని వరాహపురాణ వచనము అనగా బ్రాహ్మణాదులగుమూడు వర్ణములందును పక్వాన్నమైనను భుజింపవచ్చును అట్లుద్విజశుశ్రూష జేయు శూద్రులయింటనుగూడ భుజింపవచ్చునని యున్నది - కనుక దేవతలకు నివేదనముగూడ బక్వాన్నముచేతనేయని గంగావాక్యావళిలో నున్నది శుద్ధితత్వమందుమాత్ర మిదియంతయు పూర్వయుగాచరణమనిగాని కలిలో నిషిద్ధమేయనియున్నది - మరియు నపరార్కమందు శూలపాణి గ్రంథమందును సుమంతు వచనము"సంసృష్టదుష్టభోజ్యాన్నాయని విశేషము జెప్పుచున్నది - అనగాజలాది సంసర్గముచే శూద్రునన్నము దుష్టమగుననుట అట్లువచనము"గోరసంచైవసక్తూం

శ్చతైలంపిణ్యాకమేవచ । అపూపాన్భక్షయేచ్ఛూద్రాద్యచ్చాన్యత్పయసా కృతం॥" అనగా గోక్షీరము మొదలగునవియు సత్తుపిండియు నూనెయు తిలకపిండియు నప్పములను మరియు కేవలముగ పాలచేతనే జేయబడువస్తువులును శూద్రునియొద్ద గ్రహింపవచ్చును ఇక్కడ పయసాయను తృతీయచే జలాదిసంసర్గము పాకమును నివర్తించును శూద్రజలమునకు నిషేధముగూడనున్నది కనుకన పూపములును క్షీరములచే జేసినవేయని గ్రహించునదికాబట్టిపాయసాన్నముగాని జలముచే వండుపోలెలు మొదలగునవిగాని నిషిద్ధములే - ఇక్కడనిదియథార్థము - రాజులు రెండువిధములు శూద్రాన్ననివృత్తియెందు నియమముగలవారును అట్టి నిష్ఠలేని వారును - అందు రెండవవారు మీదజెప్పినట్లుశూద్రాన్నము భుజింపవచ్చును - ఇతరులకుగూడదు- కనుకనే యపరార్కమందు శూలపాణిగ్రంథమందునుహారీతవచనము - "కందుపక్వంస్నేహపక్వం పాయసందధి సక్తవః । ఏతానిశూద్రాన్నభుజోభోజ్యాని మనురబ్రవీత్॥" అనియనగా మంగలములోవేచిన పేలాలు పప్పులు మొదలగునవియు తైలముచే వండినవియు పెరుగు సత్తుపిండి పాయసమనగా బియ్యము జలమువేయక చిక్కగమరిగించిన పాలు నివి శూద్రాన్నత్యాగ నిష్ఠలేనిద్విజులు భుజింపవచ్చును - తక్కవారుభుజింప గూడదు - "ఆమంశూద్రస్యపక్వాన్నం పక్వముచ్ఛిష్ట ముచ్యతే॥" యని నిషేధము ను "యచ్చాన్యత్పయసాకృతం॥" అని విధియునున్నందున నిట్లు నిర్ణయింపబడినది - ఇది కోవా మొదలగునది-శూద్రగృహమందునుభుజింపవచ్చును- అట్లుశూలపాణిగ్రంథమందు బాహ్మవచనము - "రాజ్ఞాంపర్వణివైశ్యానా మశ్నీయాన్మంగళే గవాం । వాసోభూరత్నహేమాన్నం సచ్ఛూద్రస్యగృహేతథా। రాజులయొక్కయు వైశ్యులయొక్కయు సచ్ఛూద్రులయొక్కయు గృహమందుత్సవములందును గోవులకు మంగళమందును వస్త్రములు భూమిరత్నములుసువర్ణము నన్నము గ్రహింపవచ్చునని ఇదియును కలియుగమందు వర్జ్యము - అట్లు వచనము - "శూద్రేషుదాసగోపాలకుల మిత్రార్ధ సీరిణాం । భోజ్యాన్నతాగృహస్థస్య తీర్థసేవాతి దూరతః । బ్రాహ్మణాదిషు శూద్రస్య పక్వతాది క్రియాపివా॥" అనగా శూద్రులలో దాసగోపాలాదులయన్నముదినుట గృహస్థుడతిదూరముగ దీర్ఘయాత్రకు వెళ్లుట ద్విజులకుశూద్రుడు వండుటమొదలగునవి కలివర్జ్యములని మాధవీయమందున్నది - శూద్రాన్నముత్యజించు నిష్ఠగల

వారికి శూలపాణిలో నంగిరసు వచనము - "పాత్రాంతర గతంగ్రాహ్యం శూ
ద్రాత్స్వగృహమాగతం । శూద్రవేశ్మని విప్రేణ క్షీరంవాయది వాదధి । నివృ
త్తేననభోక్తవ్యం శూద్రాన్నంతదపిస్మృతం॥" అనగాశూద్రునివలన దనయిం
టికివచ్చిన క్షీరాదివస్తువులను మరియొకపాత్రలోవేయించి గ్రహించవలెను క్షీర
ముగాని పెరుగుగాని నిష్ఠగలవాడు శూద్రునింటిలో భుజింపగూడదు అదియును
శూద్రాన్నమేయనబడును - విష్ణుపురాణమందును- "సంప్రోక్షయిత్వా గృహ్ణీ
యాచ్ఛూద్రాన్నం గృహమాగతం॥" అనగా దనయింటికివచ్చిన శూద్రునిబియ్య
ము శాకము మొదలగునవి ప్రోక్షించి గ్రహింపవలెననుట - ఇకయాజ్ఞవల్క్య
వచనము "వికర్మస్థాన్ ద్విజాన్‌శూద్రాన్ సవాసా జలమావిశేత్॥" అనికర్మ
హీనులైన ద్విజులను శూద్రులను స్పృశించెనేని సచేలస్నానము చేయవలెనని
నిషేధవచనమున్నదిగాని , యదిదాసుడు మొదలగుశూద్రులుతప్ప దక్కిన వా
రికని తెలియునది - లేదా యంతటినిష్ఠగలవానికైన గావచ్చును - అట్లు గాని
చో "మూల్యకర్మకరాశ్శూద్రాదాసీదాసాస్తథైవచ।స్నానే శరీరసంస్కారే
గృహకర్మణ్యదూషితాః । సద్యస్స్పృశ్యో గర్భదాసో భక్తదాస స్త్ర్యహా
చ్ఛుచిః।" అనువిధి వచనములకువిరోధమువచ్చునుఅనగాకూలికి పనిజేయు శూద్రు
లు దాసీదాసాదులును స్నానమందును శరీరమును దోముటయు పాదసేవజేయు
ట మొదలగువానియందును గృహములో గావలసినపనులు జేయుటయందునుశు
ద్ధులని జన్మమొదలుగ దమయింటిలో దాసుడైయున్న శూద్రునికి సద్యశ్శుద్ధి య
గు భక్తదాసుడైనచో మూడుదినములతో నాశౌచ శుద్ధియగునని మొదలగునది
మనువచనము "అభోజ్యానాంతు భుక్త్వాన్నం స్త్రీశూద్రోచ్ఛిష్టమేవచ । భు
భుక్త్వామాంస మభక్ష్యంచసప్తరాత్రం యవాన్‌పిబేత్ ॥" అనగా భుజిం
పగూడని వారియన్నము దిన్నను స్త్రీశూద్రాదుల యుచ్ఛిష్టముదినినను తిన గూ
డని జంతువుల మాంసము దిన్నను నేడుదినములు యవోదక పానముజేసి యు
పవసించునది బుద్ధి పూర్వముగ జేసినచో ద్విగుణము - విశ్వంభర శాస్త్రమం
దును - "మాహిష్యాయాం ద్విజాజ్జాత ఆభీరః క్షీరవిక్రయీ । ఉదవాహ
స్సుతో విప్రాద్వైదేహ్యాం వ్యభిచారతః । సహస్రం ధారయే త్కుర్యా న్న
రాణాం విక్రయం తథా ॥" అనగాక్షత్రియునికి వైశ్యస్త్రీయందు బుట్టినది
మాహిష్య యనబడును వైశ్యునికి విప్రస్త్రీయందు వైదేహి యనబడును - అట్టి

మాహిష్యయందువిప్రునికి బుట్టువాడు ఆభీరుడు వానికి క్షీరమునమ్ముటవృత్తియగును అట్లువైదేహియందు వ్యభిచరించుటచే విప్రునికి బుట్టువాడు ఉదవాహుడనబడును - అనగా నీళ్లుమోసెడువాడు - ఛత్రము ధరించుటయు నరులనమ్ముటయు వృత్తులు "విప్రాన్నిషాద్యాం యోజాతః పౌష్టికస్స్కంధ వాహకః॥" అనగాశూద్రస్త్రీయందు విప్రునికి బుట్టునది నిషాదిదానియందు విప్రునికి బుట్టినవాడు పౌష్టికుడును స్కంధవాహకు డనబడును అనగా సవారిమొదలగునవిమోసెడు బోయీలనుట - అంబష్ఠాయాం ద్విజాజ్జాతః పుత్రఃకాంస్య స్వకర్మకృత్ । కాంస్యపాత్రాణి చిత్రాణిరచయేజ్జీవనాయసః । శూద్రధర్మేణ సర్వత్రస్థితిరస్యవిధీయతే । ఉగ్రాయాంయోద్విజాజ్జాతః కుంభకారస్స ఉచ్యతే । సశూద్రాద్ధియతే ధర్మేఘటయేన్మృణ్మయాన్ ఘటాన్॥" అనగా అంబష్ఠ స్త్రీయందు ద్విజునికి బుట్టువాడు కాంస్యు డనగ కంచుపనివాడు చిత్రమైనకంచు పాత్రలుచేయుట వానికివృత్తి - శూద్రసముడు. ఉగ్రస్త్రీయందు ద్విజునికి బుట్టువాడుకుంభకారుడు అనగాకుమ్మరి - కుండలుచేయుట వానివృత్తి - శూద్రజాతికంటె దక్కువజాతి ధర్మము గలవాడు - జాతివివేకమందు -"వ్రాత్యాః క్షత్రియతశ్శూద్ర్యాం జాతశ్శూద్ర విధానకృత్ । సకుర్యాద్రాజపుత్రాంశ్చశస్త్రాస్త్ర కుశలాన్ధనం । తేభ్యోలబ్ధ్వాత్మవృత్త్యర్థం స్వధర్మ మనుపాలయేత్॥" అనగాక్షత్రియునికి శూద్రస్త్రీయందు బుట్టినవాడు వ్రాత్యుడనబడును వాడుశూద్రకర్మజేయువాడు రాజపుత్రులకు శస్త్రాస్త్రవిద్యలనగ సాముగరిడీలు నేర్పుచు దానిద్రవ్యమున స్వధర్మ మాచరించుట వానికివృత్తి । రాజగురుడనబడును"తస్మాన్మల్లిస్సుతో జాతః క్షత్రిణ్యాం వ్యభిచారతః । రాజ్ఞాంకౌతుకమాపాద్యనియుద్ధేనార్జయేద్ధనం । వైశ్యాచ్ఛూద్ర్యామథాంబష్ఠ్యాంజాతోవైతాళికాభిధః । జీవనంకామ శాస్త్రైస్తుత్యావా వంది కర్మణా। క్షత్రాత్పారసవీ పుత్రోవిన్నాట స్త్రావకుందకః । వణిగ్జనాత్తు విప్రాయాం జాతోంతః పురపాలకః । బ్రాహ్మణ్యాం జాయతేవైశ్యా దోసౌవైదేహకాభిధః । శుద్ధాంతరక్షణంరాజ్ఞాం కుర్యాదనుపమం హిసః॥" అనగామీదజెప్పిన వ్రాత్యునికిక్షత్రియస్త్రీయందు వ్యభిచారము గల్గినవాడు మల్లు డనబడును వాడురాజుల కుల్లాసము బుట్టించుచు జెట్టీపట్లచే ధనమార్జించును - వైశ్యునికి శూద్రస్త్రీ యందుగాని యంబష్ఠస్త్రీయందుగాని పుట్టినవాడు వైతాళికు డనబడును వాడు కామ

శాస్త్రజ్ఞానముచేగాని వందులు చేయునట్లుస్తుతిపాఠములచేగాని జీవించునుక్షత్రి
యునికి పారసవస్త్రీయందు బుట్టువాడు విన్నాటుడుస్తావకుందకుడు ననబడును
వైశ్యునికి బ్రాహ్మణస్త్రీయందు బుట్టిన వైదేహకుడు రాజులయంతఃపురమందు
ద్వారపాలకుడై జీవించును - "సామాన్యవనితాః పోష్యాస్తాసామాద్యాచ జీవి
కా । పణ్యాంగనానాంరాజ్ఞాంచ కుర్యాత్సంగం తదిచ్ఛయా । రూపాజీవసు
తాస్త్వేవ విశిష్యాసంగతోవిటః । సఏవ తా సాంప్రాణేశోనాన్యః కాంతోపితత్ప
తిః । చతుష్షష్టికలాః కామశాస్త్రంతదుపజీవనం॥" అనగాసానిజాతిపోషింప
దగినది వాళ్లకు ముఖ్యజీవనమేదనిన రాజులకును పణ్యాంగనలకును సంగము వా
రియిచ్ఛచేగావలెను - అట్టివేశ్యాస్త్రీలయందు విశేషాసక్తితో దిరిగెడువాడువి
టుడనబడును అతడె సానులకు ప్రాణేశ్వరుడు తక్కినవారెంత సుందరులైనను
వాళ్లకు బ్రియుడు కానేరడు - అతనికి కామశాస్త్రమును నరువదినాల్గు విద్య
లలో నేర్చినంతమట్టుకును జీవనము - ఆవిద్యలేవనిన - "వేదాంగాగమనీతిశా
స్త్రకవితావక్తృత్వతౌర్యత్రికద్యూతాస్త్రాద్భుత వాదసూపరచనాచిత్రంపణో
వైద్యకం । నానారత్నపురాణలేఖపురుషస్త్రీధాతు భాషాలిపిప్రజ్ఞానాటకకే
లిదండి తురగ ప్రజ్ఞాచసాముద్రికం । శయ్యాభోజన యుద్ధమర్దన విభూషా
బంధ సర్వేంగితజ్ఞానంరజ్జు తరీకలారథ కృతిస్సాఖ్యేష్టభోగేషుధీః॥" వేదములునం
గములు నాగమములు నీతిశాస్త్రము కవిత్వము వాచాలత్వము నృత్యగీత వాద్య
ములు ద్యూతము నస్త్రవిద్యయు నాశ్చర్య కథలు పప్పుమొదలగువాని పాకవిద్య
చిత్తరువుల వ్రాయుట క్రయవిక్రయవ్యవహారము వైద్యము రత్నజ్ఞానము పురా
ణజ్ఞానము పత్రికలువ్రాయుట పురుషభేదజ్ఞానము స్త్రీభేదజ్ఞానము దేహధాతుభేద
జ్ఞానము భాషలు తెలియుట లిపులనేకములు వ్రాయుట నాటకములు క్రీడలు గ
జతురగాముల భేదజ్ఞానము సాముద్రికము శయ్యాభేద జ్ఞానము భోజన విశేష
ముల దెలియుట యుద్ధ భేదములు నంగ మర్దనములు అలంకరించు నేర్పుస
మస్తజనుల హృదయముల పోల్చుట త్రాళ్లపై నడచుట పడవలునడిపించుట ర
థముదోలుట మొదలుగ నెరుగుట సౌఖ్య మెరుగుట యెనిమిది భోగముల చా
తుర్యము మరియును - " త్రాణేచారి విషాగ్నివారిషు తథారేఖాంగ శీర్షే
షుయ ద్దుర్గారామకృతిః పశుద్వీప చమత్కార శ్శివాచార్దయః ॥ " అ
నగాశత్రువు-విషము-అగ్నియు-ఉదకములువీనినుండి రక్షించు నేర్పు అవయవములం

దుశిరస్సులందునుండు రేఖలగ్రహించుట కోటలు తోటలునిర్మించునేర్పు పశువులు యేనుగులు మొదలగువానియందు చమత్కృతిదెలియుట శివార్చన లుమొదలగునవి యెఱుంగుటయనునవికళలు-భోగములెవ్వియని న- "సుగంధంవనితావస్త్రం గీతం తాంబూలభోజనం । శయ్యావిభూషాసురతం భోగాష్టకముదాహృతం॥" అనగానీ యెనిమిదింటి ననుభవించు నేర్పు- "శూద్రాద్వైశ్యస్త్రియాంజాతో వణిగ్జన ఇతిస్మృతః । పారసవ్యాంచ మాహిష్యాం మాలాకారస్స ఉచ్యతే । కుసుమాని సశాకాని వర్ధయేద్ధనవృద్ధయే । సహీనశ్శూద్రధర్మేభ్యస్సమూహేపద్మకేప్రభుః॥" అనగాశూద్రునికి వైశ్య స్త్రీయందుబుట్టువాడువణిగ్జను డనబడును- అట్లుపారసవస్త్రీయందును మాహిష్యస్త్రీ యందును బుట్టువాడు మాలాకారుడనగ తోటమాలి యతనికి పుష్పములు శాకములు పెంచుట జీవనము అతడు శూద్రధర్మములతో హీనుడైతన వర్గములో ప్రభువగును "సూతాజ్జాతస్తువైదేహ్యాం సూతకారస్స జాయతే । ఆయోగవ్యాంతు వైదేహాజ్జాతోమైత్రేయకోభవేత్ । ఘంటావాదన కృత్ప్రాతస్తథా మంగళగానకృత్॥" అనగా వైదేహస్త్రీయందు సూతునికి బుట్టువాడు సూతకారుడు - ఆయోగవియందువైదేహునికి బుట్టువాడు మైత్రేయు డనబడును - వాడుప్రాతఃకాలమందు ఘంటలు వాయించుటమంగళగానము పాడుటయు వృత్తిగానడుచును - "ఆయోగవ్యాంతు కరణాత్సైరంధ్రో గంధ కర్మకృత్ । పుష్పచందన పణ్యాదిశృంగారైస్తస్యజీవనం । పాదయోఃక్షాలనంచైవ ధమ్మిల్లానాంప్రసాధనం । ప్రత్యంగ మర్దనంచైవ చందనేనాను లేపనం । మృగనాభశ్చంద్రయోగం శృంగార రచనాంనవాం । ఆజీవనంతు తస్యోక్తం తత్స్త్రీసైరంధ్రికాస్మృతా॥" అనగా నాయోగవస్త్రీయందు కరణునికి బుట్టినవాడు సైరంధ్రుడు మైపూతలిచ్చి జీవించువాడు పుష్పచందములు మొదలగుశృంగారవస్తువు లమ్మును పాదములదోముట కొప్పులలంకరించుట - యవయవముల మర్దించుట చందనముబూయుట కస్తురికర్పూరము గలుపుట క్రొత్తశృంగారము చేయుటయు నతనికివృత్తులు అతనిస్త్రీసైరంధ్రి యనబడును- విశ్వంభర శాస్త్రమందు "ప్రసాధనోప చతురాసైరంధ్రీతిప్రకీర్తితా॥" అనగానలంకరించుటకు నేర్పుగలది సైరంధ్రియనబడును - "శైవః పాశుపతః కశ్చిదారూఢః పతితోయది। తస్మాజ్జాత శూద్రపత్న్యాం పుత్రోభస్మాంకురస్మృతః। శివార్చనంతు

తత్కార్యం శివచార్యేణజీవనం। సజటాభస్మధారీచ శివలింగంప్రపూజయేత్ । తాంబూల మక్షతాద్రవ్యం గావఃక్షేత్రాణి కాకిపి । శివాయప్రాణిభి ర్దత్త మన్యత్కిమపి భక్తితః । చండీశేయత్ప్రితా ఖ్యాతం తేనతస్యోహజీవికా ॥" అనగా శివారాధనపరుడగు పాశుపతదీక్షితుడు దీక్షాభంగమొందెనేని జంగమై పుట్టును వానికి శూద్రపత్నియందు బుట్టువాడు భస్మాంకురుడనబడును-శివపూజనమును శివుని నైవేద్యభక్షణమును జటలు భస్మముధరించుటయు శివలింగ పూజనమును వృత్తులు తాంబూలము నక్షతలు ద్రవ్యము గోవులుభూములుగాని యొక గవ్వగాని శివునకు భక్తులు సమర్పించునది చండీశ్వరునకని జగత్ప్రసిద్ధమైన వస్తువంతయు నితనికి జీవనము - "కుశీలవస్సుతోంబష్ఠా ద్వైదేహ్యాం నర్తనాదికృత్॥" అనగా నంబష్ఠునికి వైదేహియందు బుట్టువాడు కుశీలవుడు నృత్యముగానముమొదలగునదివానివృత్తి - జాతివివేకే-"మహిష్యామాగధా చైవ శుద్ధమార్గకసంజ్ఞికం । జనయేత్తనయంసోపి శూద్రధర్మవినాకృతః।గీతంచతుర్విధంవాద్యమభ్యసే జ్జీవనాయసః॥" అనగా మాహిష్యగానిమాగధగాని శుద్ధమార్గకుడనువాని గనును వాడు శూద్రధర్మహీనుడై గానముచతుర్విధవాద్యము లభ్యసించి జీవించును - సంగీతశాస్త్రమందు- "తత్రాదౌత్రివిధం గీతం వాద్యంచాపి చతుర్విధం । చతుర్దశవిధంనృత్యం గీతపూర్వంవిచక్షణైః॥" అనగా గానము మూడువిధములు వాద్యమునాల్గువిధములు నృత్యము పదునాల్గువిధములని ప్రాచీనవిద్వాంసులచే జెప్ప బడినది - చతుర్విధవాద్యములమరసింహునిచే జెప్పడెను - "తతంవీణాదికంవాద్యమానద్ధం మురజాదికం । వంశాదికం తు సుషిరం కాంస్యంతాళాదికం ఘనం॥" అనగావీణెఫిడేలు మొదలగునవి తతవాద్యములు మద్దెల మొదలగునవి యానద్ధవాద్యములు వాసికర్రలు ముఖవీణమొదలగునవి సుషిరవాద్యములని నాల్గువిధములు వాద్యములు - అందు మీదజెప్పిన శుద్ధమార్గకుడు మృదంగవాదనముచే జీవించుననుట - "సమర్గండలక ఆభీరాజ్జాతో సౌ బాణపిచ్ఛకృత్ । శరాణాం శరపత్రైశ్చ రచనాతస్యజీవికా॥" అనగా నాభీరునికి బుట్టినవాడు నిమర్గండలకు డనబడును వాడు బాణములకు పింఛములనగా రెక్కలు కట్టుట బాణములునిర్మించుటయు తనజీవిక గానడచును - "ఉగ్రాయాంమాగధాజ్జాతః కుంతలశ్శ్మశ్రుకర్మకృత్ । సనాపిత ఇతిప్రోక్తః క్షౌరకర్మ విధానకృత్॥" అనగా క్షత్రియునికి శూద్రస్త్రీయందుబుట్టినస్త్రీయు

గ్రయనబడును దానియందు మాగధునికి బుట్టినవాడు తలయు గడ్డము క్షౌరము జేయు నాపితుడనగ మంగలియనబడును - "శ్మశ్రుకర్తనకృచ్చైవ నఖకర్తన కోవిదః । వృత్త్యానయాగ్రామమధ్యే తిష్ఠేద్వర్ణేషు సేవకః । నరాణాం నాపితో ధూర్తః శూద్రేభ్యోభ్యధికస్మృతః॥" అనగా క్షౌరము జేయుటకును గోళ్లుతీయుటకును నేర్పుగలిగి అదియేవృత్తిగా వర్ణములకు సేవకుడై గ్రామమధ్యమందుండవలెను నరులలో నాపితుడు ధూర్తుడు శూద్రులకంటెనధికుడని చెప్పబడెను - వృద్ధమనువచనము "శూద్రకన్యాసముత్పన్నో బ్రాహ్మణేనతుసంస్కృతః । అపరోనాపితఃప్రోక్త శ్శూద్రధర్మాధికోపిసః ॥" అనగా శూద్రకన్యయందు బ్రాహ్మణునకు బుట్టి సంస్కరింపబడినవాడు నాపితుడనబడును వాడు శూద్రధర్మము గల్గియు నధికుడు - యాజ్ఞవల్క్యుడు మాత్రము నాపితుడు శూద్రుడేయని చెప్పెను - "శూద్రేషుదాసగోపాల కులమిత్రార్ధసీరిణః । భోజ్యాన్నానాపి తశ్చైవ॥" యని విలోమజుడు మీదజెప్పబడెను-ఇకసూతసంహితయందు మూర్ధనాపితుడునధోనాపితుడునని రెండువిధములుచెప్పబడెను అవి వ్యవస్థచే దెలియవలెను - ఇకకాయస్థుని యుత్పత్తి క్రమము - పాద్మములోసృష్టిఖండమందు - "సృష్ట్యాదౌసదసత్కర్మజ్ఞప్తయే ప్రాణినాం విధిః । క్షణంధ్యానేస్థిత స్తస్యసర్వకాయాద్వినిర్గతః । దివరూపః పుమాన్ హస్తే మషీపాత్రం చలేఖనీం । చిత్రగుప్తఇతిఖ్యాతోధర్మరాజసమీపతః॥ప్రాణినాంసదసత్కర్మ లేఖనాయనియోజితః । బ్రహ్మణాతీంద్రియజ్ఞానీ దేవాగ్న్యోయజ్ఞభుక్సదా । భోజనాచ్చసదాతస్మా దాహుతిర్దీయతే ద్విజైః । బ్రహ్మకాయోద్భవోయస్మా త్కాయస్థోజాతి రుచ్యతే । నానాగోత్రాశ్చ తద్వంశ్యా కాయస్థాభువి సంతివై॥" అనగా సృష్ట్యాదియందు సర్వప్రాణులయొక్క పుణ్యపాపములు తెలియజేయుటకు గోరి బ్రహ్మ క్షణమాత్రము ధ్యానింపగనతనిదేహమునుండి దివ్యరూపముగ నొకపురుషుడు సిరాబుడ్డియు కలముపట్టుకొని బయలుదేరిన నతని యమునియొద్ద చిత్రగుప్తుడని ప్రసిద్ధుడుగా ప్రాణి కర్మల వ్రాయుటకు దివ్యజ్ఞానమిచ్చి నిలిపెను అతనికి దేవతలలో శ్రేష్ఠుడుగా యజ్ఞభాగమీబడెను ద్విజులుప్రతిదినమున భోజనసమయమందు చిత్రగుప్తునికాహుతి నిత్తురు అతడు బ్రహ్మకాయమునుండి పుట్టెను గనుక కాయస్థుడనబడెను వాని వంశస్థులందరు నిప్పటికి కాయస్థజాతి యనబడిరి ఇదిమహారాష్ట్రీలలో ప్రసిద్ధ

ముగానున్నది - స్కాందములో రేణుకామాహాత్మ్యమందు - "ఏవం హత్వా
ర్జునం రామ స్సంధాయ నిశితాన్ శరాన్ । అన్వధావత్సతాన్ హంతుం
సర్వానే వాతురాన్నృపాన్ । కేచిద్గహనమాశ్రిత్య కేచిత్పాతాళమావిశన్।
సగర్భా చంద్రసేనస్య భార్యా దాల్భ్యాశ్రమంయయౌ । తతోరామస్సమాయా
తో దాల్భ్యాశ్రమమనుత్తమం । పూజితో మునినారామో హ్యర్ఘ్యపాద్యా
సనాదిభిః । దదౌమధ్యాహ్నసమయే తస్మైభోజన మాదరాత్ । రామస్తు
యాచయామాస హృదిస్థం స్వమనోరథం । యాజయామాస రామాచ్చ కా
మం దాల్భ్యమహామునిః । తతోద్వౌపరమప్రీతౌ భోజనం చక్రతుర్ముదా।
భోజనానంతరం దాల్భ్యః పప్రచ్ఛ భార్గవం తదా । యత్త్వయా ప్రార్థితం
దేవ తత్త్వం శంసితుమర్హసి॥" రామఉవాచ "తవాశ్రమే మహాభాగ సగర్భా
స్త్రీ సమాగతా । చంద్రసేనస్య రాజర్షేః క్షత్రియస్య మహాత్మనః । తన్మే
త్వం ప్రార్థితం దేహిహింసేయం తాం మహామునే । తతో దాల్భ్యః ప్రత్యు
వాచ దదామి తవ వాంఛితం । యన్మయా ప్రార్థితం దేవ తన్మే దాతుం త్వమ
ర్హసి । తతస్స్త్రీయం సమాహూయ చంద్రసేనస్య వై మునిః । రామాయప్ర
దదౌభీతాం రామః ప్రీతమనా అభూత్ - రామఉవాచ - "యత్త్వయా ప్రా
ర్థితం విప్ర భోజనావసరే పురా । తన్మే శంస మహాభాగ దదామి తవ వాంఛి
తం - దాల్భ్యఉవాచ "స్త్రీయాగర్భమముం బాలం తన్మే త్వం దాతుమర్హ
సి । తతో రామో బ్రవీద్దాల్భ్యం యదర్థమహమాగతః । క్షత్రియాంతకరశ్చా
హం తం త్వం యాచితవానసి । ప్రార్థితశ్చ త్వయా విప్ర కాయస్థో గర్భ ఉత్తమః।
తస్మాత్కాయస్థ ఇత్యాఖ్యా భవిష్యతి శిశోశ్శుభా। ఏవం రామో మహా బాహు
ర్హిత్వా తం గర్భముత్తమం । నిర్జగామాశ్రమాత్తస్మాత్క్షత్రియాంతకరః ప్ర
భుః।కాయస్థఏష ఉత్పన్నః క్షత్రిణ్యాం క్షత్రియాత్తతః। రామాజ్ఞయా సదాల్భ్యేన
క్షాత్ర ధర్మాద్బహిష్కృతః । దత్తః కాయస్థధర్మోఽస్మై చిత్రగుప్తస్య య
స్స్మృతః । తద్గోత్రజాశ్చ కాయస్థా దాల్భ్యగోత్రాస్తతోభవన్। దాల్భ్యో
పదేశతస్తేవై ధర్మిష్ఠాస్సత్యవాదినః । సదాచారపరానిత్యం రతాహరిహరా
ర్చనే । దేవవిప్రపితౄణాంవై అతిథీనాంచపూజకాః॥" అని ప్రకారాంతము
న్నది - అనగా పరశురాముడు కార్తవీర్యార్జునుని జంపితక్కిన రాజులవధిం
చుటకు బయనెత్తునపుడు కొందర డవులకు బారిరి కొందరు నేలమాన్యములలో డా

గిరి కొందఱుచచ్చిరి అందుచంద్రసేనమహారాజు భార్యగర్భిణి దిక్కులేక పరు గెత్తుచు దాల్భ్యముని యాశ్రమముజొచ్చెను వెంటనే పరశురాముడునువచ్చెను ఆపైని దాల్భ్యమునిచే నాతిథ్యమునుగ్రహించుటకు ప్రార్థింపబడి నాకొకకోరి కయున్నది అదితీర్చెదవేని భుజించెదనని పలుకగ దాల్భ్యుడు నాకు నొకకో రికయున్నది యదియిచ్చితివేని నీకోరికచెల్లింతునని యిద్దరుసంతుష్టులై భుజించి న పైని దాల్భ్యుడు తమకోరికయేదనిన నీయాశ్రమములో చంద్రసేన మహారా జు భార్యయున్నది యిచ్చితివేని దానివధింతు క్షత్రియులకంతము జేయప్రతిజ్ఞ జే సితిననిన యామెను బిలచి భీతిచేదీనురాలై యుండగ నామెను సమర్పించెను ఆ పైని సంతోషించి పరశురాముడు మీకోరికయేదనిన నీమెగర్భమందున్న శిశువు ను దయచేయవలయుననిన నేనుకోరినదే మీరునుగోరితిరి అయిననేమాయెను ఆ శిశువును క్షత్రియధర్మము లేకుండగదొలగించికాయస్థునిగ జేయవలెనని చెప్పి పోయిన దాల్భ్యుడు నట్లనే యతని కాయస్థునిగ జేసి క్షత్రియధర్మము దప్పిం చెను అతని వంశస్థులందరు కాయస్థులు దాల్భ్యగోత్రులు నైరి-వారికిచిత్ర గు ప్తునికివలె వ్రాతపని ప్రధానవృత్తిగానడచును - ధర్మిష్ఠులు సదాచారము హ రిహర పూజనము నిత్యము దేవవిప్రపూజయు నతిథిపూజయు జేయుదురు వీరు మహారాష్ట్రిలలో బ్రాహ్మణులై కూడనుండిరి - "మాహిష్యవనితా సూనుం వైదేహాద్యం ప్రసూయతె । సకాయస్థ ఇతిప్రోక్తస్తస్యకార్యంవిధీయతే॥" క్షత్రి యునకు వైశ్యస్త్రీయందు బుట్టునది మాహిష్యయనబడును విప్ర స్త్రీయందు వైశ్యునికి బుట్టువాడు వైదేహుడు వానికి నామాహిష్యయందుబుట్టువాడు కా యస్థుడనబడును - అతనికి వృత్తియేదనిన "లిపీనాందేశజాతానాంలేఖనం సస మాచరేత్ । గణకత్వం విచిత్రంచ బీజపాటిప్రభేదతః । అధమశ్శూద్ర జాతి భ్యః పంచసంస్కారవానసౌ । చాతుర్వర్ణ్యస్యలేఖాహి లిపిలేఖన సాధనం । వ్యవసాయశ్శిల్పకర్మ తజ్జీవన ముదాహృతం । శిఖాంయజ్ఞోపవీతంచ వస్త్ర మారక్తమంభసా । స్పర్శనందేవతానాంచ కాయస్థాహ్యోవివర్జయేత్॥" అ నగా నిట్లుసంకరజాతియగు కాయస్థుడు అనగా కరణపుజాతి దేశములలో నుం డు లిపులునేర్చుట ఆశ్చర్యమైనలెక్కదారుడై బీజగణితపరిపాటిగలిగి శూద్ర జాతికంటె నధముడై యైదు సంస్కారములుగల్గి నాల్గువర్ణముల వారికి నుత్త రపత్రికలు మొదలగునవి వ్రాయుచు వ్యవసాయమును బహువిధరచనాజ్ఞానము వృ

త్తిగానడుచును - మరియును శిఖను యజ్ఞోపవీతము నీరుకావిపంచెలు గట్టుట దేవతామూర్తుల ముట్టుటయు వర్జింపవలెను - ఇతడీదేశమందు ప్రసిద్ధుడు- ఇట్లుకాయస్థుని నిర్ణయము - "మాలాకారాచ్చలావద్యః కరణ్యాం మణిరంధ్రకృత్ । మణిహారకరః ప్రోక్తస్సమంజురితి చోచ్యతే॥" అనగామాలాకారునికి కరణస్త్రీయందు చలావద్యుడను పుత్రుడుపుట్టును మణులకు రంధ్రములువేయుటవృత్తి - మణిహారకరుడును మంజుడు ననబడును - "కులాల్యాంశాల్మలోమంజోర్నాగపల్ల్యాస్తు విక్రయీ । తాంబూలక్రీతసంభూతం ద్రవ్యంతస్యోపజీవనం॥" అనగా కుమ్మరిదానియందు మీదజెప్పిన మంజునికి శాల్మలుడను పుత్రుడు గల్గును - వానికితమలపాకు లమ్ముటయె వృత్తిదానిచే జీవించును ఇదియె అగురుజాతి "మాలాకారాత్క్షత్రియాయాం శిలీంధ్రో మర్దనక్రియః । హీనస్స శూద్రధర్మేభ్యో జీవికాస్యాంగమర్దనం॥" అనగా మాలాకారునికి క్షత్రియస్త్రీయందు శిలీంధ్రుడనువాడు పుట్టును అంగమర్దన మతనికి వృత్తి వాడు శూద్రధర్మములతో హీనుడై దేహముపట్టి సుఖపెట్టుటచే ధనమార్జించి జీవించును ఇదె దిడ్డె మంగలిజాతి— "శిలీంధ్రాత్క్షత్రియాయాంచ కోల్హాటీనామ జాయతే॥" అనగా నాశిలీంధ్రునికి క్షత్రియస్త్రీయందు కోల్హాటియను జాతి పుట్టును బహురూపియని ప్రసిద్ధము - "వైశ్యాత్కరణ్యాంయోజాతో గోచారీ వత్సపాలకః । నామ్నాభాగలకం పుత్రంఘటధానాద్వ్యజీజనత్ । మంజుభార్యాసవై లోకేఅజాపాలఇతిస్మృతః" - అనగా వైశ్యునికి కరణస్త్రీయందు వత్సపాలకుడను గోపాలుడుపుట్టును - మీదజెప్పిన మంజునిభార్యయందుఘటధానునికిబుట్టువాడు అజాపాలుడు అనగామేకల గొల్లజాతి - "కర్మచండాలభార్యాయాంయోజాతః పుష్పశేఖరాత్ । సవైమండలకోనామ శునాం మండలపోషకః। యుగళంశునకానాం స ధర్తుం యోజ్యోమహీభృతా। విధవాయాంయతేర్జాతః కర్మచండాల ఉచ్యతే।వాపీకూపాదిమృత్కర్మ కర్తాచాస్పృశ్యఏవసః॥" అనగావిధవస్త్రీయందు యతికి బుట్టినవాడు కర్మచండాలు డనబడును వాపీకూపాదులత్రవ్వుట వానికివృత్తి వానిభార్యయందు మీదజెప్పిన పుష్పశేఖరునికి బుట్టువాడుమండలకు డనబడును కుక్కలబోషించుటవానికివృత్తి కనుకరాజు వానికివేట కుక్కల జోడు పోషించుట కధికారమీవలెను - జాతివివేకమందు - "అంబష్ఠాచ్చైవవైదేహ్యాం జాతః పుత్రః కుశీలవః । సంగీతజ్ఞోనృత్యకర్తాదేశాద్దేశాం

తరంవ్రజేత్ ॥ " అనగానంబష్ఠునికి వైదేహస్త్రీయందు బుట్టువాడు కుశీలవుడు వానికి సంగీతజ్ఞానమున్నృత్య మాడుటయు వృత్తులు దేశమునుండి మరియొక దేశమున దిరుగును - "ఆయోగ వాన్మాగధ్యాయాంభ్రికుంసఇతి జాయతే। సవర్ణబాహ్యధర్మేషుసమ్యక్ సంగీతకోవిదః। కాంతానాంన్నృత్యశాలాయాంన్నృత్యంలాస్యంచ శిక్షయేత్।రంగావతారః కర్తవ్యోనాట్యేచ నృపసంసది।చతుర్విధై రంగభావైర్దేశభాషాంగ సంభవైః। కాయికోవాచికశ్చైవ ఆహార్యస్సాత్త్వికస్తథా। చత్వారోభినయాః ప్రోక్తాః నాట్యశాస్త్రవిశారదైః । గీతంవాద్యంచనృత్యంచ త్రియంసంగీతముచ్యతే । సంగీతశబ్దో నృత్యేతు కేవలేనైవగీయతే । సుకుమారంభ వేల్లాస్యముద్ధతం తాండవంవిదుః । తాండవంపదఘాతాద్యైర్లాస్యంరససమన్వితం । దృష్టిహస్తకభాషాద్యైర్భ్రామరీచోరికాదిభిః । కుచబాహూరుదృక్పాతైస్తరుణీనాంతదద్భుతం ॥ " అనగా నాయోగవునికి మాగధయందు భ్రికుంసుడని పుట్టును స్త్రీవేషధారిపురుషుడు వాడువర్ణబాహ్యములైనధర్మములజేయుచు సంగీతమందనగా నృత్యగీత వాద్యములందు మిక్కిలినేర్పుగలిగి నృత్యశాలయందు స్త్రీలకు నృత్యలాస్యముల నేర్పును- అవి యేవనిన సుకుమారమనగ మృదుపాదన్యాసములుగలదిలాస్యమనబడును అదిరసయుక్తమగును పాదఘట్టనములతోగూడు నృత్యము తాండవమనబడును అవినేర్పి రాజసభయందు రంగావతారమన మేళము గట్టించి కాయికవాచికాహార్య సాత్త్వికములను నాల్గువిధములయభినయములచే నాడించునపుడుదృష్టిభేదములుహస్తభేదములుభాషాభేదములు భ్రామరీచోరిక మొదలగువానిచేకుచములందు బాహువులందునూరువులందుదృష్టులువడుటచేజవ్వనుల యాటచూపరులకతిమనోహరముగ నుండును"కాయస్థవనితాయాంతుమాలాకారేణసంగతా । తస్యాంయస్తేనపుత్రస్స్యాత్సశాకల్యఇతిస్మృతః । కాంతాకరేషు రచయేద్గజ దంతకలాపికాః । సహీనశ్శూద్రజాతిభ్యో మణీన్విరచయేత్సదా । స్ఫాటికాన్బదరాదీంశ్చ కుర్యాత్తద్ద్రివ్యజీవికాం ॥ " అనగా, మాలాకారునికి మీద జెప్పినకాయస్థస్త్రీయందు బుట్టినవాడు శాకల్యుడనబడును స్త్రీలహస్తాభరణములు గజదంతముచే జేయును మరియు మణులు స్ఫటికపుపూసలు మొదలైనవికూర్చి వానివలన జీవించును శూద్రధర్మములచే హీనుడై యుండును - "వైదేహాచ్ఛూద్రకన్యాయాంజాతస్త్వాం ధనికాభిధః। కుర్యాదన్నాని భక్ష్యాణి విక్రయార్థం స సంధితం। అతోవిక్రయతోలబ్ధంతద్ధనం

తస్యజీవనం॥" అనగా వైదేహునికి శూద్రకన్యయందు బుట్టువాడు ఆంధ్రసికుడన
బడును వాడు బహువిధాన్నములను భక్ష్యములను విక్రయించి జీవించును ...
కాంస్యకారజాతి యని యుత్తర దేశమందుప్రసిద్ధము-"కరణీవైశ్యసంయోగా జ్జాతో
వత్సకసంజ్ఞికః । సహీనశ్శూద్రధర్మేభ్యశ్శ్వేద్వలెగాశ్చ చారయేత్॥" అనగా
కరణస్త్రీయందు వైశ్యునికి వత్సకుడనిపుట్టునువాడు శూద్రధర్మములచే హీను
డై గోవులపచ్చికమేపుచుండును- "వైశ్యస్త్రీ శూద్రసంయోగాదాయోగవకసం
జ్ఞికః । సశూద్రాద్ధీయతే ధర్మైః పాషాణేష్టక కర్మకృత్ । సకుర్యాత్కు
ట్టిమాంభూమించూర్ణేనాస్యచ జీవనం॥" అనగా వైశ్యస్త్రీయందు శూద్రు
నికాయోగవకుడని పుట్టును వాడు శూద్రధర్మములచే హీనుడై రాతిపనియు ని
టికలపనియు సున్నపు పనియుజేయును - "నిషాదకన్యకా శూద్రసంగాద్యం జన
యేత్సుతం । సక్రోధకః కుక్కుటక ఇతిప్రోక్తో ద్విసంజ్ఞకః । టంక శాలాసు
సర్వత్రనాణకానాం విధాయకః॥" అనగానిషాదకన్యయందు శూద్రునికిబుట్టువా
డు క్రోధకుడు కుక్కుటకుడు ననబడును వాడుటంకశాలలో నాణ్యములన్నియు
జేయును-"యోమాగధీక్షత్రియయోజాత ఉల్మకసంజ్ఞికః। సలోహకర్మణా
జీవే దుత్తమస్త్వంత్యజాతితః । లోహకారఇతిఖ్యాతో లౌహంకర్మాస్యజీవ
నం । తేషాంతు గుణసంయోగం జ్ఞాత్వాశస్త్రవిధాయకః॥" అనగామాగధి
యందు క్షత్రియునికి బుట్టువాడు ఉల్మకు డనబడును వాడుఅంత్యజాతికంటె ను
త్తముడులోహములపనిచే జీవించును అనగాలోహముల నాణెము తెలిసిశస్త్ర
ములు నిర్మించును - లోహకారస్మృతిలో లక్షణకాండమందు"శస్త్రాంగులం
షట్సమేతంసప్తహృచ్ఛేదకాభిధం । శస్త్రంస్వామిశయోర్వైరం మృత్యుకార్య
స్యధాశుభం"అనగాశస్త్రమారంగులములుగాని యేడంగులములుగాని యున్న
చోహృచ్ఛేదకమనబడును అదిరాజునకు బంటునకు వైరము మృత్యువుజేయును త
క్కినదిశుభము- "తైలభ్రమణయంత్రాణాం యావచ్ఛబ్దః ప్రవర్తతే । తావ
త్కర్మ నకుర్వీతశూద్రాంత్యజ సమీపతః॥" అనగా తెలుకుల గానుగయొక్కధ్వ
నివినుపించుప్రదేశములోగాను శూద్రునంత్యజుని సమీపమందును గమనచేయగూ
డదు -"కుక్కుటస్యేహభవతి కుంభకారేణ సంగతా । తస్యాస్సూనుస్తువిఖ్యా
తఃకువిందక ఇతిస్ఫుటం॥" అనగాకుక్కుటజాతిస్త్రీయందు కుమ్మరవానికిబుట్టిన
వాడు కువిందుడనబడును - "కౌశేయానిసవస్త్రాణిరచయేదాత్మవృత్తయేత

ల్యోసావంత్యజాతీనాం స్వధర్మంసతుపాలయేత్॥" అనగా కువిందకుడు పట్టు బట్టలు పొత్తిపంచలు నేయును అంత్యజాతులకు సమానధర్మముగలవాడుస్వధర్మము నడచును - వీడెసట్టుసాలి - "సంగతా వేన వనితావర్తకేనయదారహః । తస్యాశ్శాబరికాభిఖ్యఃపుత్రో సాలోకసంమతః । సహీనస్త్వంత్యజాతిభ్యఃశుచివాసో విధాయకః॥" అనగా వేనస్త్రీయందు వర్తకునికి బుట్టిన వాడు శాబరికుడనబడును అంత్యజాతికి హీనుడు శుద్ధవస్త్రములు నేసిజీవించును- "ఆభీరీకుక్కుటాభ్యాంయోజాత స్సోఖిరసంజ్ఞకః । సకుర్యాత్తు సవీణాంహివాసాంసిస్వాత్మవృత్తయే॥" అనగా నాభీరస్త్రీయందు కుక్కుటునికి బుట్టినవాడు అఖిరుడనబడునువాడుతోగరుపట్టు నార మొదలగువానిచే బట్టలు నేయును-"తద్వై వపరీత్యాజ్జాతో యో నీలీకర్తా సకథ్యతే॥"అనగా కుక్కుటస్త్రీయందాభీరునికిబుట్టువాడు నీలిపనిజేయువాడు అనగారంగురీజు- "మాగధనాపితయోర్జాతో యో సౌసాఖిల్య సంజ్ఞకః । హీనస్సగుహ్యకేశానాం కుర్యాద్వపనమంజసా॥" అనగామాగధస్త్రీయందు నాపితునకు బుట్టువాడు సాఖిల్యు డనబడును వాడు హీనుడు అధోరోమముల క్షౌరముజేయును- "జలూకాతుంబిశృంగాణి రక్తస్రావేప్రయోజయేత్॥" అనగా జెలగయు నానబగాయతుంబయు కొమ్ములను ప్రయోగించి శరీరమందు రక్తముదీయును - "జాతోమైత్రేయ శుక్లేన జాంధికాయాం స్వయంసుతః । అసౌబంధుల సంజ్ఞోత్ర అధమ స్సర్వ జాతిషు । సువర్ణకారవిపణౌధూల్యాం హేమాదిపశ్యతి॥" అనగామైత్రేయునికి జాంధికస్త్రీయందు బంధిలుడనగా జలగడుగుల జాతిపుట్టును కంసాలులకుంపట్లలో బుగ్గి గడిగి స్వర్ణము వెండిమొదలగునవి తీయుటవృత్తి - "నిషాదనారీసంయోగా త్పౌష్టికం జనయేత్సుతం । సచ పాంసుల సంజ్ఞోహి శణసూత్ర విధాయకః । కర్తాచగోణీ పట్టానాం జీవికాతస్య తద్ధనం॥" నిషాదస్త్రీ సంయోగముచే పౌష్టికుడనగా పెరికె జాతిపుట్టును పాంసులజాతి యనబడును త్రాళ్లు వేయుటయు గోనెపట్టలు నేయుటయు వృత్తిగా జీవనము- "పుల్కసస్త్రీ పాంసులకా త్సూతేయావాసికాభిధం । కుర్యాత్సతురగాదీనాం శష్పైర్వైవచ వర్తనం॥" అనగా పుల్కసస్త్రీయందు పాంసులకునికి బుట్టువాడుయావాసికు డనబడును గుఱ్ఱములు మొదలగువానికి గడ్డి తెచ్చుటవాసికివృత్తి యగును - "మేదస్యవనితాకార్యా త్సంగతాం ధ్వేణచేద్రహః । సాసూతయవనంపుత్రం తురుష్క-

స్యప్రకీర్తితః । ప్రసిద్ధోమ్లేచ్ఛదేశేయోగోవధే నాస్యజీవనం॥" అనగా మేద స్త్రీకి నాంధ్రునికిబుట్టువాడుతురష్కుడు యవనుడువానికి గోవధవృత్తి-"వందిస్త్రీ శూద్రసంయోగా జ్జాతస్స్వందాలికాభిధః । చతుర్వర్ణవిహీనోసౌ మంజిష్ఠా రంగకారకః । తేనరంగేణ వాసాంసి చిత్రాణి రచయేత్సదా । హస్తలేఖ్యం విచిత్రంచ ద్విధాతచ్చిత్రసాధనం । సఏవ శుచికః ఖ్యాతఃకర్తరీ సూచికాజనకః॥" అనగా వందిస్త్రీయందు శూద్రునికిబుట్టినవాడు స్వందాలికుడనువాడు చతుర్వర్ణములకు హీనుడై మంజిష్ఠచే బట్టలకు చిత్రమైన రంగు వేయును హస్తముతోశలాకచేగాని అచ్చుగుద్దుటగాని రెండువిధముల పనిజేయును అట్లుపుట్టినవాడే శుచికుడనబడును వాడుకత్తెరతో సూదితోపనులుచేయును . "మాగధ్యాం క్షత్రియాజ్జాత ఉల్ముకోలోహ కర్మకృత్ । ఉగ్రాత్పారసవీపుత్రోమాకళిస్తైలికోభువి । రజకో వర్ణతోహీనః ప్రథమశ్చాంత్యజేషుసః । వస్త్రానిర్ణేజనంకుర్యా దాత్మవృత్త్యర్థమేవచ॥" అనగా మాగధియందు క్షత్రియునికి బుట్టినవాడు ఉల్ముకుడనబడును లోహకర్మనుజేయువాడు ఉగ్రునికిపారసవస్త్రీయందు బుట్టునవాడు మాకళియనగా తిలఘాతకుడును రజకుడనగ చాకలియు వర్ణములకుహీనుడు అంత్యజులకు ప్రథముడునగను - వస్త్రముల నుదుకుటయేవానికి వృత్తియగును - "ఉగ్రజాతంతు వైదేహ్యాం మంజూషంరజకం విదుః । వహేందసౌతైలయంత్రముత్తమశ్చాంత్య జాతితః । తైలహింసాయంత్రరవాకర్షణాత్పాపసంభవః । అతోమాకళికోనిత్యంనిర్వాస్యోనగరాద్బహిః" అనగా విప్రస్త్రీయందువైశ్యునకు బుట్టినస్త్రీవైదేహిదానియందు (శూద్రస్త్రీకిని క్షత్రియునికి బుట్టిన)యుగ్రునికి బుత్రుడుగల్గెనేని వాడు మంజూషరజకుడనబడును అంత్యజులకుత్తముడు తైలయంత్రముచే పనిజేయుతిలలుగానుగలో నాడుటచే పాపియగును కనుక పట్టణమునకు వెలిగా గాపురముంచవలెను- "రథకారస్యదుహితా సాయోగవసమాగతా । సూతేయంతనయంసోపి సూత్రధార ఇతీరితః । జాయాజీవశ్చశైలూషో నాట్యశాస్త్ర విశారదః॥" అనగా రథకారుని కన్యయందాయోగవునికి బుట్టినవాడు శైలూషుడు సూత్రధారుడువానికినాట్యశాస్త్రజ్ఞానమువృత్తి తనభార్యనొకరికిదాచిన జీవించును "వేన్యామావర్తకాజ్జాత స్సచార స్సూత్రవాయకః । ఛాగలీభృజ్జకంతాత్తు ఔరభ్రోమేషపాలకం । కుర్యాదూర్ణాపటాంశ్చిత్రాన్ మేషాణాం పరిపాలనం॥" అనగావేన

స్త్రీయందావర్తకునికి బుట్టినవాడు చారుడు సూత్రములనేయువాడు - ఛాగలస్త్రీయందు భృజ్జకంఠునికి బుట్టువాడౌరభ్రిషు గొర్రెలగాచును గొర్రెరోమములచే చిత్రకంబళులనేయును - "ఆవర్తకస్యభార్యాయాం క్షేమకాదుష్ట్రిపాలకం । రౌమికం దేశికామల్లా ద్యుక్తంలవణ కర్మణి॥" అనగా నావర్తకుని భార్యయందు క్షేమకునకు బుట్టినవాడు ఉష్ట్రిపాలకుడు వీడెరౌమికుడు దేశికామల్లుడనబడును ఒంటెలకు లవణక్రియజేయును - "ఆయోగవ్యాం ద్విజాజ్జాతో ధిగ్వణః కవచాదికృత్ । సచర్మణాశ్వపల్యాణం యథాశోభం ప్రకల్పయేత్॥" అనగా ఆయోగవస్త్రీయందు ద్విజునికి బుట్టువాడు ధిగ్వణుడనబడును వాడుకవచనములును నశ్వములకు చార్జామా మొదలగునవి నిర్మించును "ఆయోగవీచకైవర్తం జజ్ఞేపారస వాత్సుతం । సహీనస్సర్వజాతిభ్యో జాలం స్వీకృత్య సర్వదా । మత్స్యాన్ జలచరానన్యాన్ ఘాతయే దాత్మ వృత్తయె । నావ్యం కర్మప్రహారణం నద్యాంవర్షాసు వాహయేత్ । నదీముత్తారయేల్లోకాం స్తేభ్యశ్చ ఛ్ఛేద్ధనం సదా॥" అనగా నాయోగవస్త్రీయందు పారసవునికి బుట్టువాడుకైవర్తుడు జాలరివాడు వలచే మత్స్యములను దక్కినజలజంతువులను హింసించును ః మరియు నదులలో వర్షాకాలమందు పడవచే నందరదాటించి ద్రవ్యముపుచ్చుకొని జీవించును - "ధిగ్వణ్యాంతు నిషాదాద్య శ్చర్మకారస్స తు స్మృతః । గోచర్మణామహిష్యాశ్చ చర్మణాతస్య జీవనం॥" అనగా ధిగ్వణియందు నిషాదునికి చర్మకారుడు పుట్టునువానికిగోచర్మలుగేదెచర్మములు నమ్ముటచే జీవనము - "ఆభీర స్త్రీలభేద్వైనా త్పుత్రం శౌండిక సంజ్ఞికం । సురాం సకృత్వావిక్రీయ కు ర్యాత్తేనచ వర్తనం॥" అనగా నాభీరస్త్రీయందు వేనునకుబుట్టినవాడు శౌండికుడనబడును - వాడుమద్యముచేసియమ్మి జీవించును- "కర్మచండాలకా త్పుత్రం వైదేహీపాండుశోపకం । లేభే బురుడ జాతిత్వం సదావంశవిదారణం॥" అనగా భ్రష్టసన్యాసికి వైదేహస్త్రీయందు పాండు శోపకుడని పుట్టును వీడె బురుడజాతియనగ మేదరివాడు వానికి వెదురు బద్దలచేపనిజేయుటవృత్తి- "జాతోనిషాదా ద్వైదేహ్యాం గారుడీడిండి మోత్తమః॥" అనగా వైదేహస్త్రీయందు నిషాదునికి గారుడి జాతి పుట్టును దానికి డిండిమవాద్యముజీవనము ః ఇవిమొదలగునవి - మనుస్మృతి - "చండాలాత్పాండు శోపాక స్త్వక్సారవ్యవహారవాన్ । ఆహిండకోనిషాదేన వైదేహ్యామేవజాయతే॥"

అనగా చండాలునికి వైదేహియందు పాండుశోపకుడు పుట్టివెదురుబ్రద్దలుచే జీవించును మరియు దానియందే నిషాదునికాహిండకుడను వాడు పుట్టును - వెదురుపేళ్లచే బనిజేయుటయే వృత్తిఇదెమేదరిజాతి - "చండాలేనతు సోపాకో మూలవ్యసన వృత్తిమాన్ । పుల్కస్యాం జాయతేపాప స్సదాసజ్జన గర్హితః॥" అనగా చండాలునికి పుల్కసస్త్రీయందు శ్వపాకుడనుచండాల భేదముపుట్టును వానికపరాధుల నురిదీయుటవృత్తి - పుల్కసియనగా క్షత్రియ స్త్రీయందు శూద్రునికి బుట్టిన నిషాదునికి శూద్రస్త్రీయందుబుట్టినది - "నిషాదస్త్రీతు చండాలా త్పుత్రమంత్యావసాయినం । శ్మశానగోచరంసూతె బాహ్యానామపి గర్హితం॥" అనగా నిషాదస్త్రీయందు చండాలుని కంత్యావసాయిజాతిపుట్టును - దానికి శ్మశానమందుండుట వృత్తిచండాలజాతికంటె నీచమైనది- అట్లు కొందరాదిపురాణమందు జెప్పబడెరి - "నిషాద్యామథశూద్రేణ కుక్కుటస్యాత్కరోతిసః । చక్రతోమరశూలాసీ లకుటప్రాసతోమరాన్ । చక్రాణిశస్త్రజాలాని భిండిపాలాంశ్చ భూభుజాం । కుక్కుటానాం ప్రహర్తాచ రాజకుక్కుటఖేలనః । అంబష్ఠ్యాం జాయతేవేనో వైదేహేన కరోతిసః । పటహం వాదయన్ఖ్యాతం రాజాదేశం ప్రజాస్వపి॥" అనగా నిషాదస్త్రీయందు శూద్రునికి కుక్కుటుడని పుట్టను చక్రములు తోమరములు శూలములు కత్తులు లకుటములు ప్రాసములుతోమరములు భిండిపాలములు మొదలుగజేయును కోళ్లను జంపుటయు పుంజులచే పందెములాడుటయువృత్తి - అంబష్ఠియందు వైదేహునికి వేనుడుబుట్టును డప్పువాయింపుచు రాజాజ్ఞను ప్రజలకుదెలుపుట వాని వృత్తి- "పుల్కసః కుక్కుటోవేన స్త్రియఆరణ్యవాసినః॥" అనగా పుల్కసుడు మొదలుగ ముగ్గురు నడవియందుండవలెననుట - "ఆయోగవ్యాం దస్యునాచ సైరంధ్రోనామజాయతే । మృగాదివధజీవీచ పాశబంధేన నిత్యశః । రాజ స్త్రీణాం సూతికానాం ద్వారరక్షాంకరోతిసః॥" అనగా మీదజెప్పిన దస్యునికాయోగవియందు సైరంధ్రిడనువాడు పుట్టి పాశబంధాదులచే మృగాదుల వధింపుచు రాజస్త్రీలుప్రసవించునపుడు ద్వారపాలకుడై జీవించును "ఆయోగవ్యాం నిషాదాత్తు ధీవరోనామ జాయతే । నావోనదీనాం కర్తాస తాంచసంవాహయేత్సదా । నిషాదాదథవైదేహ్యాం కారావారఃకరోతిసః । చర్మణాంఛేదనం నిత్యం సీవనం క్రయవిక్రయం॥" అనగా నాయోగవస్త్రీయందు నిషాదునకు ధీ

వరుడని పుట్టును వాడు నదులపడవలచే దాటించుచు జీవించును - నిషాదునికి వైదేహీయందు కారావారుడని పుట్టును వాడుచర్మములు ఛేదించుట కుట్టియమ్ముటవృత్తిగా జీవించును - "నిషాద్యామథవైదేహా జ్జాయతే చంద్రమేచకః । ఆరణ్యానాం పశూనాంస కరోతి చవధంసదా । తస్య(స్త్రీ)గమనాత్కత్తా శ్వపాకం జనయేత్సుతం । శ్వమాంసాదమరణ్యస్థం పాపశూపోణప జీవినం॥" అనగా నిషాద(స్త్రీ)యందు వైదేహునకు చంద్రమేచకుడుపుట్టును కుక్క మాంసము భక్షించుచు నడవిలోని వసించి గ్రామములో పెంటలనెత్తుచుండును - "చండాలాదపి వైదేహ్యాం పాండుసోపాక సంజ్ఞికః । ఉపానచ్చర్మవేణూనాంవిక్రియంహికరోతిసః॥" అనగా వైదేహ(స్త్రీ)యందు చండాలునికి- పాండుసోపాకుడనువాడు పుట్టి చెప్పులు చర్మములు వెదుళ్లునమ్ముటచే జీవించును "ఆహిండకోనిషాద్యాంచ వైదేహా దపిజాయతె । యోదస్యూనాంతువధ్యానాంపరి రక్షాంకరోతిచ॥" అనగా నిషాద(స్త్రీ)యందు వైదేహునికి ఆహిండకుడను వాడు పుట్టును వాడుదొంగలకును వధార్హులకును రక్షకుడు - అంత్యావసాయీ చండాలాన్నిషాద్యాం జాయతేనరః । శ్మశానవాసీ తద్వృత్తిశ్చండాలేష్వపి గర్హితః । అనాథంనగరాచ్ఛావం దూరంతేచనయంత్యపి । శయ్యాభరణవస్త్రాణి వధ్యానాం రాజశాసనాత్ । నిర్దిష్టం వధదండంతు కృత్వా గృహ్ణంతి నిత్యశః । వివాహాది ప్రకుర్వంతి సమానే వర్ణసంకరే । మృతాగో బ్రాహ్మణార్థంతు కదాచిత్సంతరంతి తే॥" అనగా నిషాదియందు చండాలునికి బుట్టువాడు అంత్యావసాయియనబడును వాడుచండాలజాతికె నీచుడుశ్మశానమందు వసింపుచు పట్టణములో దిక్కులేనిశవములమోసి పారవైచుచు రాజాజ్ఞచే వధ్యులగు వారిజంపుచువారి శయ్యాసనవస్త్రాదులగ్రహించి జీవించును - వసిష్ఠస్మృతిలో సంకరులకుజెప్పినవృత్తులు - కైవర్తులకు నావలచే జీవించుట-నిషాదులకు మృగపశుపక్షులజంపిమాంసమమ్ముట - ఆవృత్తులకు గజాశ్వములరక్షించుట- ఆభీరులకు గోవులు మేకలు గొర్రెలు మొదలగువానిరక్షించుటధిగ్వణులకు చర్మములపనియమ్ముకొనిజీవించుట- కారావరులకు చర్మములుదీయుట దీపాసనములరక్షించుట సవారీలు మోయుటయు - కుక్కుటజాతికి బట్టలునేయుట వృక్షములఛేదించుటతోటలు వేయుటయు - ఆంధ్రులకు మేదులకును- వీధులలో బెంటదుడుచుట పాయఖానులు దుడుచుట గుహ్యావయవము స్పృశించుటయనగా

శుద్ధిజేయుటగాని క్షౌరముజేయుటగాని యగును- సూనెగానుగ నాడుటయు- మధూకులకు రాజగృహమందు ప్రాతఃకాలమున స్తుతి పాఠముల జదువుట మేలు కొలుపుట- ప్రవ్రజ్యావసితులకు యావజ్జీవముగ దాసవృత్తి- పుల్కసులకనోష ధులద్రవ్వెల్లమ్ముకొనుట చేటలుచేయుట- చండాలులకు నంత్యావసాయులకునువన శ్మశానముల రక్షించుట గరళము నగ్నివిషమూలికలు ప్రయోగించుట-స్త్రీలకుభ ర్తను సేవించుట వృత్తి మరియు నన్నవ్యంజనపాన సంస్కారమున్నృత్యగీతములు కామసూత్రము నభ్యసించుటయు భర్తకుపయోగించునట్లు చేయుటయేవృత్తి - చారణస్త్రీలకు గీత నృత్యాదికమువృత్తి - వర్ణసంకరులందరును వర్ణములకు జెప్పిన ధర్మముతోహీనులై యుందురుకాయహింసాది ధర్మములుమాత్రమం దరకును గావలసినవి - ఏవనిన"అహింసా సత్యమస్తేయం శౌచమింద్రియని గ్ర హః । దానందమోదయాశాంతి స్సర్వేషాం ధర్మసాధనం" అని యాజ్ఞవ ల్క్యస్మృతి - అనగాప్రాణిహింస జేయకుండుట - సత్యవచనము - చౌర్య ములేకుండుట - శుచిత్వము - ఇంద్రియముల వ్యసనము లేకుండ నిగ్రహించు ట-యథాశక్తిగదానము- ఓరుపు - కనికరము - తృప్తి - యనునివి యన్ని జాతులకు సుగతి నిచ్చుననుట - తల్లిదండ్రుల మృతతిథియందు సజాతీయుల క న్నముబెట్టుట వస్త్రహిరణ్యాది దానమునని మీదజెప్పబడినది - శంఖ స్మృతి లోమాత్రము - వృత్తులు వేరుగ జెప్పబడినవి - సూతజాతికి కేశశ్మశ్రు నఖ లోమాదుల క్షౌరముజేయుటయు స్నానము జేయించుట గంధాభరణాదుల నలంకరించుట గుర్రములందృణాదులచే బోషించుటయు వృత్తి - క్షత్తకుద్వార పాలకత్వమువార్తలు దెచ్చుటయు - మాగధులకు మృదంగ వేణువీణాదివాద నము నృత్యగీతాదులు కోపాది వికారములందు జయశబ్దము లుచ్చరించుచు స్తు తించి శాంతిజేయుట మేలుకొల్పుటయువృత్తి - అంబష్ఠులకు దేహమందుగ్రుచ్చు కొన్నశల్యాదులదీసివేయుటఉన్మాదముక్లీబత జ్వరము నపస్మారము మొదలగు వాని చికిత్సయు వృత్తి-వైదేహకులకు వస్త్రములచింపికుట్టుటరంగువేయుటయు దుకుటవాపీకూపాదులజలము దెచ్చుట తోటల దుడుచుటయు వృత్తులు - ఉగ్రు లకు గజశిక్షయు రాజచ్ఛత్రము బట్టుట పురముగాచుట కైదుఖానా రక్షించుట మొదలగునదివృత్తి - వేనులకు దూరముదాటుట వేగముగబరుగెత్తుట మల్లయు ద్ధముజేయుట యింద్రజాలము మొదలగు గారిడీలుచేయుటయువృత్తులు - కుక్కు

టులకు ఖడ్గపరశుభిండివాలతోమర ముద్గ రాద్యాయుధములను లోహకవచముల
ను జేయుటవృత్తి - ఆయోగవులకు నినుపపనిచేయుట కర్రలుచెక్కుట కుంభ
ములజేయుటయువృత్తి - సువర్ణరజతలోహములపనియు డాలుతరవారుపట్టి
పనిచేయుటయు వృత్తులు - పుల్కసులకు నగరవీధుల సంరక్షించుట దిక్కులే
నిశవముల మోయుట చిత్తరువులు వ్రాయుట పత్రముల ఛేదించుట తేనెపట్టులు
గొట్టి తేనెదెచ్చుట- బిలములుచేయుట కూపాదులు త్రవ్వుటయు వృత్తులు-చం
డాలులకు శ్మశానము రక్షించుట కొరతదీయుట వధ్యులజంపుటయు వృత్తులు -
శ్వపచులకు నివియెవృత్తులు - ఇందునొక జాతికి నానావృత్తులజెప్పుట వికల్ప
మనిగాని సముచ్చయమనిగాని తెలియవలెను - తక్కినవి జాతి వివేకములో గ్ర
హించునది - ఇకకలియుగమందు క్షత్రియ వైశ్యులు లేరని భాగవతములోనవ
మస్కంధమందు జెప్పబడినది - ఎట్లనిన "ఇక్ష్వాకూణామయంవంశ స్సుమిత్రాం
తోభవిష్యతి । యత స్తం ప్రాప్యరాజానం సంస్థాంప్రాప్స్యతివైకలౌ। దేవా
పిర్యోగమాస్థాయ కలాపగ్రామమాశ్రితః । సోమవంశం కలౌ నష్టం కృతాదౌ
స్థాపయిష్యతి॥" అనియనగా నీసూర్యవంశము సుమిత్రుడంతముగ నశించిపోవు
ను - దేవాపియనువాడు శంతనుని తమ్ముడుమాత్రము కలాపగ్రామమందు గూ
ఢమైయుండి తిరిగి కృతయుగమందు క్షత్రియులలో చంద్రవంశము వృద్ధి నొందిం
చుననుట - ద్వాదశస్కంధమందును " ఏతేషాంనామలింగానాంపురుషాణాం
మహాత్మనాం । కథామాత్రా వశిష్టానాం కీర్తిరేవస్థితాభువి । దేవాపిశ్శం
తనోర్భ్రాతామరుశ్చేక్ష్వాకువంశజః । కలాపగ్రామఆసాతేమహాయోగ బలా
న్వితౌ । తావిహైత్యకలేరంతే వాసుదేవాను శిక్షితౌ । వర్ణాశ్రమ యుతం
ధర్మంపూర్వవత్ప్రథయిష్యతః॥" అనగా ఇట్లుపూర్వయుగములందు ప్రసిద్ధు
లైనమహాత్ములందరకును నామలింగములచే గీర్తిమాత్రమె కలిలో నిల్చునుగాని
వంశములుండవు మరియేమనిన శంతనుని తమ్ముడు దేవాపియు నిక్ష్వాకు వంశస్థు
డు మరుడనువాడును యోగబలముచే జీవించి కలాపగ్రామమందుండి కలియుగాం
తమందు భగవంతునిచే బోధితులై తిరుగ వర్ణాశ్రమధర్మములనడిపింతురని -
అట్లువిష్ణుపురాణమందును "దేవాపిః పౌరవో రాజామరుశ్చేక్ష్వాకువంశజః। కృతే
యుగఇహాగత్యక్షత్రప్రావర్తకౌహితౌ - తథా - మహాపద్మపతిః కశ్చిన్నం
దఃక్షత్రవినాశకృత్ । ఆరభ్యభవతోజన్మయావన్నందాభిషేచనం । ఏతద్వర్ష

సహస్రంతుశతంపంచ దశోత్తరం॥” అనగాపూరువంశోత్పన్నుడగు దేవాపియు
నిక్ష్వాకువంశమందుబుట్టినమరుడను రాజును కృతయుగమందు దిరుగవచ్చిక్షత్రియ
జాతిని బ్రవర్తింపజేయుదురు-మరియును మహాపద్మపతియగునందుడనువాడుక్ష
త్రియవంశనాశకు డొకడుపుట్టును ఇతడు పరిక్షిత్తునకుపైని కలియుగాది యం
దుండెడురాజు - నీజన్మము మొదలుకొని నందునిపట్టాభిషేక పర్యంతమగుకాల
మువేయునూటపదునైదు వత్సరములుండునని పరిక్షిత్తునితో జెప్పుట - పురా
ణాంతరమందును - “బ్రాహ్మణాః క్షత్రియావైశ్యాశ్శూద్రవర్ణాః స్త్రయో
ద్విజాః । యుగేయుగే స్థితాస్సర్వే కలావాద్యంతయో స్థితాః ॥ ” అని
అనగా యుగాంతరము లందున్న బ్రహ్మక్షత్ర వైశ్యులను ద్విజులందరు కలి
యుగాది యందు నంతమందును శూద్ర వర్ణులగుదురు - అనియిట్లు ద్విజులే
లేని యెడ ద్విజులవలన సంకరజాతులు పుట్టునని యెట్లుమీదజెప్పబడెనదనిన విను
ము విష్ణుపురాణమందే-“కలౌతు బీజభూతాస్తుకేచిత్తిష్ఠంతి భూతలే । యద్దైవ
దేవాపి పురూ సాంప్రతంసమవస్థితౌ॥”అనియున్నది అనగామీదజెప్పినదేవాపి పు
రువు లిద్దరివలె బీజభూతులై ద్విజులు కలియుగమందు నుండుదురనుట - మరి
యు మత్స్యపురాణమందును - “బ్రహ్మక్షత్ర విశశ్శూద్రా బీజార్థేయ ఇహ
స్థితాః । కృతేయుగేహితైస్సార్థం నిర్విశేషాస్తదాభవన్॥ ” అని యున్న
ది అనగా బ్రహ్మక్షత్ర వైశ్యశూద్రులు ముందు విత్తనముకొరకు గలియుగ మం
దును నిలుతురు తిరుగ కృతయుగమందు వారితోసమానులగు వారు పుట్టిరి అని
యున్నందున ప్రచ్ఛన్నరూపులై స్వకర్మభ్రష్టులైన క్షత్రియులువైశ్యులును క్వ
చిత్తునుండే యున్నారని మాతండ్రిగారగు రామకృష్ణ భట్టులు చెప్పిరి - “యో
భాట్టతంత్రగహనార్ణవకర్ణధార శ్శాస్త్రాంతరేషునిఖిలేష్వపి మర్మభేత్తా।
యోత్రోత్తమః కిలకృతః కమలాకరేణ ప్రీతోమునాస్తు సుకృతీబుధరామ కృష్ణః॥”
అనగాదుర్గ్రహమైనపూర్వమీమాంసాతంత్రమనుసముద్రమునకర్ణధారుడువలె
నందరినిదాటించెడువ్యాఖ్యానముజేయుచుతక్కినశాస్త్రములలోగూడ సిద్ధాంత
ములనిర్ణయించునేర్పుగల్గినమహాపండితుడగురామకృష్ణభట్టాచార్యుడను మా
తండ్రిగారు నేనుజేసినగ్రంథములోనుత్తమాంశచేతృప్తి నొందుగాకయనుట ఇట్లు
జగద్గురు నారాయణభట్ట సూనుడగు రామకృష్ణ భట్టుని పుత్రుడగు కమలాకర
భట్టునిచే రచింపబడిన శూద్రధర్మమందు సంకర జాతినిరూపణము ముగిసెను.

ఇది శ్రీమదఖిలభువనమండల మండనాయమాన శ్రీవిజయనగరసంస్థాననిర
తిశయోదయప్రతిష్ఠాపననిష్ఠాగరిష్ఠులును వసిష్ఠగోత్రపవిత్రీకరణధురీణ వరచరిత్రు
లును శ్రీపూషవాడ్వంశపయః పారావారరాకాసుధాకరులును శ్రీ మహేంద్రా
ద్రిచక్రచూడామణిమహాదధీశనవలక్షధనుర్ధరేంద్రకళింగదేశాధిపతి మీర్జామ
న్నెసుల్తాన్ బహదూరిత్యాదిబిరుదభూషితులును-హిజ్, హైనెస్, ది, హానరేబిల్
మహారాజాఆఫ్ విజయనగరం కె-సి-ఐ-ఇ- వారునగు శ్రీమదానందగజపతిమహా
రాజచంద్రులుదమ జగదుపకారైకశీలముచే శూద్రకమలాకరము దెనుగించుట
నుత్సహించిప్రారంభించియు-మిష్టర్ మిల్ వారగారిచే రచియింపబడినయాం
గ్లేయ తర్క-శాస్త్రము దెనుగించుటకై మున్నెప్రారంభించియుండిరిగనుక
నవకాశములేదని తత్సభామాన్యమానుడనగు కొల్లూరు కామశాస్త్రి
యనబడు నాకుదయచేయించిన నేనును వారియాజ్ఞా ప్రభా
వముచే బూరించిన యీయాంధ్రరూపమైన శూద్ర
ధర్మ నిర్ణయముగల శూద్రకమలాకర
మాచంద్రతారకముగవారియుద్దేశ
ముఫలింపజేయుచు సర్వోప
కారకమై వెలుంగుగాక.
శూద్రకమలాకరము
ముగిసెను.